
ప్రపంచానికి ఉత్తేజమిచ్చిన ప్రసిద్ధ నవల

# కాకలు తీరిన యోధుడు



926914

ప్రజాశక్తి బుక్‌హౌస్

# కాకలు తీరిన యోధుడు

## నికొలాయ్ ఓస్ట్రోవ్‌స్కీ

ప్రజాశక్తి బుక్‌హౌస్

ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణ మండపం దగ్గర

హైదరాబాద్-20. ఫోన్ : 27660013

891-73

C No 92694

హైదరాబాద్ 500

C-11770

తెలుగు : మహీదర రామమోహనరావు

ప్రచురణ సంఖ్య . 1162

ప్రథమ సంక్షిప్త ముద్రణ  అక్టోబరు, 2010

వెల . రు 100/

టైటిల్ . శ్రీరాం కారంకి

ప్రతులకు

ప్రజాశక్తి బుక్‌హౌస్

1 1 187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్ 20 ఫోన్ . 27608107

బ్రాంచీలు

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ఖమ్మం,

హన్మకొండ, నల్గొండ, గుంటూరు, ఒంగోలు

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

# మా మాట

ప్రజా విముక్తికోరే చైతన్యవంతులైన వారందరికీ నిరంతర ఉత్తేజం కాకలుతీరినయోధుడు నవల రచయిత నికొలాయ్ ఓస్ట్రోవ్‌స్కీ సాహసిక జీవితపు కధా రూపమైన ఈ నవలను ప్రసిద్ధ తెలుగు రచయిత మహీధర రామమోహనరావు అనువదించారు మొదట రెండు భాగాలుగా తర్వాత అవి రెండు కలిపి వెలువడ్డాయి కాకలుతీరినయోధుడు అన్న ఈ పదబంధం కమ్యూనిస్టు ఉద్యమంలో బాగా పాతుకు పోవడానికి కూడా ఈ పుస్తకం కారణమైంది తర్వాతి కాలంలో ఏలూరుకు చెందిన లెనిన్ బుక్‌సెంటర్ వారు కూడా దీన్ని పునర్ముద్రించారు దాదాపు పదిహేనేళ్ల అనంతరం ఈ పుస్తకాన్ని ప్రజాశక్తి బుక్‌హౌస్ పునర్ముద్రిస్తున్నది ఇటీవలనే ఇంద్రధనుస్సు, దిటవుగుండెలు, ఉక్కుపాదం వంటి ప్రసిద్ధ గ్రంధాల కోవలోనే ఇది కూడా పాఠకుల ఆదరణకు పాత్రమవుతుందని ఆశిస్తున్నాం కధాక్రమం దెబ్బ తినకుండా ఈ పుస్తకాన్ని కొంత సంక్షిప్తం చేశాము కాపీరైట్ సమస్య లేకుండా తన అనువాదాలు రచనలు ఎవరైనా ముద్రించుకోవచ్చని ప్రకటించిన పెద్దలు మహీధర రామమోహనరావు గారికి ఈ సందర్భంగా జోహార్లర్పిస్తున్నాము

ప్రజాశక్తి బుక్‌హౌస్

# సాటిలేని సాహస గాథ

సోవియట్ సాహిత్యంలో నికొలాయ్ ఓస్ట్రోవ్‌స్కీ నవల 'కాకలు తీరిన యోధుడు'కు ప్రత్యేక స్థానం వుంది. ఈ పుస్తకం రాయడం ఒక్కటే కాదు, అసలు ఆయన రచనా వ్యాసంగమే ఒక వీరకృత్యం.

రోవ్నో రాష్ట్రంలోని ఓస్ట్రోజ్‌స్కీ జిల్లాలోని విలియా అనే గ్రామంలో 1904లో ఓస్ట్రోవ్‌స్కీ పుట్టాడు. ఆయన తండ్రి పనిఎద్దడి రోజుల్లో కూలీపనికి పోతుండేవాడు. ఆయన ఆదాయం చాలేదికాదు. తల్లీ, చెల్లెళ్లూ జమీందార్ల సేరీలలో కూలీకి పోతుండేవారు. ఆయన అన్నగారు తాళాలుచేసే వాని వద్ద పని నేర్చుకొనేందుకు కుదిరేడు. ఆ యజమాని తన పనివాళ్లని నానాహింసలూ పెట్టేవాడు. గర్భదరిద్రమూ, కఠినపీడనా మధ్య ఆయన బాల్యం గడిచి వర్గశత్రువుల యెడల పరమ ద్వేషాన్ని రగిల్చింది. సాంఘిక అన్యాయాలు, మానవుని అవమానాల పట్ల తీవ్ర వ్యతిరేకతను రేకెత్తించింది. ఆయన తొమ్మిదేళ్లప్పుడు గొర్రెల్నికాచేడు. పదకొండోయేట షెపెటోవ్కా అనే యూక్రేనియన్ నగరంలోని రైలుస్టేషన్‌లోని హోటల్‌లో పనికి కుదిరేడు. మొదటి ప్రపంచయుద్ధం ప్రారంభమైనాక ఆయన కుటుంబంవాళ్ళు ఆ పట్టణానికి చేరుకొన్నారు.

హోటల్‌లో జరిగే అన్యాయాలు, మోసాలు చూడలేక ఆయన అక్కడే రైల్వే కర్మాగారంలో మెకానిక్‌గా పనిచేస్తున్న అన్నగారివద్దనే తీరుబడి సమయం అంతా గడిపేవాడు.

అక్కడే మానవహక్కుల కొరకు కార్మికులు పోరాడాలనే విషయం నేర్చుకున్నాడు. బోల్షివిక్కులు చెప్తూంటే లెనిన్‌ను గురించీ, ఆయన అభిప్రాయాల్ని గురించీ విన్నాడు.

తమ ఊళ్ళో ఉన్నప్పుడు బళ్ళో చాలా తెలివిగలవాడని పేరు తెచ్చుకున్నాడు. కానీ షెపెటోవ్కాకు చేరాక తల్లిదండ్రులు ఆయనను మళ్లీ బళ్ళోకి పంపారు. కాని ఆయనవేసే ప్రశ్నలకు చికాకుపడి మతాచార్యుడు బళ్ళోంచి తరిమేసేడు.

1917 విప్లవం వచ్చేకగాని ఆయన చదువు వృద్ధిపొందే అవకాశాలు కలగలేదు నగరంలోని పవర్ హౌస్‌లో పనిచేస్తూనే స్వయంగా చదువుకోసాగేడు పాఠశాలలో ఒక సాహితీసమితిని స్థాపించాడు దానికో సాహిత్య పత్రిక ఏర్పడింది వాటిలో తలమునకలయ్యేవాడు వయస్సు వస్తున్న రోజుల్లో ఆయన గారిబాల్డీనీ, గాడ్‌ఫ్లైనీ, మహావీరుల్నీ కొలిచేవాడు అస్తమానమూ ఏదో ఒకటి చదువుతూనే ఉండేవాడు యూక్రేనియన్ విప్లవకవి తారాస్ షెవ్‌చెంకో రచనలన్నా, గోగోల్ రాసిన తారాస్‌బుల్బా అన్నా చెవికోసుకునేవాడు

యూక్రెయిన్‌లో అంతర్యుద్ధం మహాభయంకరంగా నడిచింది ఆనాటి అంతర్జాతీయ జీవితానికి యూక్రెయిన్ కేంద్రం అయిందన్నాడు స్టాలిన్ ఇది యూక్రేనియిన్ యువజనుల్ని వర్గపోరాటాలవైపు ఆకర్షించింది దేశానికి ద్రోహం చేసి యుద్ధరంగంలో జర్మన్లకు దారి ఇచ్చేసిన యూక్రేనియన్ బూర్జువాజీతోనూ, విదేశీ దురాక్రమణదారులతోనూ పోరాడుతున్న రహస్య విప్లవ కమిటీకీ ఓస్త్రోవ్‌స్కీ, అతని మిత్రులూ సాయపడసాగేరు షెపెటోవ్కా విముక్తి పొందగానే అతడు నగర జీవితం దారిన పెట్టడంలోనూ, దొంగవర్తకుల్నీ, విప్లవ వ్యతిరేకుల్నీ పట్టుకోవడంలోనూ విప్లవకమిటీకి బాగా తోడ్పడ్డాడు

షెపెటోవ్కాలో మొట్టమొదటచేరిన 'కామ్‌సోమాల్' (యువజన సంఘం) సభ్యులు అయిదుగురిలో ఓస్త్రోవ్‌స్కీ ఒకడు 1919 ఆగస్టులో అతడింటి నుంచి పారిపోయి ఎర్రసేనలలో చేరాడు సేనలలో మంచి సాహసిగా పేరు పడ్డాడు పోలీష్ (తెల్ల) సేనలతో యుద్ధాలలో పేరుపడ్డ మొదటి గుర్రపు సైన్యంతో కలిసి అతడు 1920 వేసవిలో తన పట్టణానికి తిరిగి వచ్చాడు అప్పటికింకా యుద్ధం ముగియలేదు మళ్ళీ అతడు సైన్యాలలో పనిచేస్తానని సిద్ధం అయ్యాడు ఆనాటికాతని వయస్సు 15 ఏళ్ళు ల్వోవ్ వద్ద జరిగిన యుద్ధంలో గాయపడ్డాడు కుడి కన్ను పోయింది రెండు నెలలు హాస్పిటల్‌లో ఉండి, విడుదలయి షెపెటోవ్కాకు చేరుకున్నాడు

1921లో అతడు కీవ్ వెళ్లాడు అక్కడ 'కామ్‌సోమాల్' నిర్మాణానికి నాయకత్వం వహించాడు రెండో వైపున రైల్వే వర్కుషాపులో ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తూనే సాంకేతిక పరీక్షలకు చదువుకోసాగేడు అవి మహాగడ్డురోజులు పొయ్యిలోకీ, పొయ్యిమీదికీ కూడా కరువొచ్చింది

నగరంలో వంటచెరుకు దొరక్కుండాపోతే, దానిని తీసుకొచ్చేటందుకై చిన్న రైలు మార్గాన్ని వేసేటందుకు కొంతమంది కార్మిక యువకుల్ని తీసుకుని నికొలాయ్ ఓస్త్రోవ్‌స్కీ సిద్ధం అయ్యేడు ఎన్నో చిక్కుల మధ్య ఆ పని పూర్తి అయింది కాని ఆ శ్రమతో అతని ఆరోగ్యం చెడిపోయింది ఇంకా జబ్బు నుంచి పూర్తిగా తేరుకోకుండానే మరుసటి ఏడాది ఆకురాలు కాలంలో అతడు కామ్‌సోమాల్‌లోని కామ్రేడ్స్‌తో కలిసి కలపతెప్పలు వరదల్లో

కొట్టుకుపోకుండా గట్టుకు లాగడానికి వెళ్ళేడు ద్నీపర్ నది నీటిలో మోకాలిబంటిలోతున నిలబడి అతడాపని ముగిసేవరకూ కష్టపడ్డాడు

యుద్ధంలో తగిలిన గాయం, టైఫస్ జ్వరం, బహు తీవ్రంగా వచ్చిన కీళ్ల నొప్పుల వ్యాధి అతడు కీవ్‌లో పనిమానుకోవాల్సినంత బలహీన స్థితికి తెచ్చేయి కాని, అవధ్యుడుగా పరిగణించబడి, దేశ రాజకీయ జీవితానికీ, నిర్మాణాత్మక కృషికీ దూరం కావడం అతనికి ఇష్టం కాలేదు ఏదో ఒక పని చేస్తానంటాడు చివరకు ఆయన పట్టుదల మీదనే పశ్చిమ సరిహద్దులోని యూక్రేనియన్ నగరం బెరెజ్దోవ్‌కు పంపేరు అక్కడ పార్టీ, కామ్‌సోమాల్ కార్యక్రమాల్లో చాలా గట్టిగా పనిచేసేడు

1924లో ఓస్ట్రోవ్‌స్కీ కమ్యూనిస్టు పార్టీ సభ్యుడుగా చేరేడు ఆనాటికి పని ఏమీ చెయ్యలేనంతటి అనారోగ్యం వచ్చింది ప్రత్యేక నిపుణులు మందులిచ్చేరు శానిటోరియంలో ఎంతోకాలం చికిత్స చేసేరు కాని, రోగం తగ్గలేదు (Onkylosic Polyarthritis) పైగా ఎక్కువయింది ఈ వీరయువకుడు జీవితాంతం వరకూ మంచం మీద గడపవలిసిన వాడేనని 1926 ఆఖరుకు స్పష్టం అయింది మరో మూడేళ్లకి పూర్తిగా గుడ్డితనం వచ్చేసింది 1930లో కీళ్ళన్నీ పూర్తిగా బిగిసిపోయేయి ఒక్క చేతులూ, మోచేతులూ మాత్రమే స్వాధీనంలో ఉన్నాయి

ఆరోగ్యం చిక్కుతుందనే ఆశపోయింది ఇంక ఓస్ట్రోవ్‌స్కీ తన జీవితానికి ఒక గమ్యాన్ని, సార్థకాన్ని కూర్చుకొనేటందుకు ఒక పథకం వేసుకొన్నాడు కదల మెదలలేకపోయినా ప్రజలూ, వారి పోరాటాలకూ దూరంగా వుండడం అతనికి సాధ్యం కాలేదు ఈమారు మరోకొత్త ఆయుధంతో రంగంలో దిగబోయేడు రచనలను ఈ మారు తన ఆయుధం చేసుకోదలచేడు కొత్తగా వస్తున్న యువకులకు నూతనోత్తేజాన్నీ, కమ్యూనిస్టు శిక్షణనూ అందించగల రచన సాగించాలనుకొన్నాడు ఆ విధంగా పార్టీకి సేవ చేయబూనుకొన్నాడు

ఈ దీర్ఘవ్యాధి ప్రారంభమైన కొత్తలో, బహుశా 1925లోనో 26లోనో మొట్టమొదటిమారు ఆయనకీ ఆలోచన కలిగింది ఆ ప్రారంభదినాలలో కామ్‌సోమాల్ సభ్యుల కార్యకలాపాలూ వాటిని గురించి కథలు కథలుగా చెప్పడం అతనికీ బహుసరదాగా ఉండేది ఈ కథలు చెప్పటంలో మంచి నేర్పుచూపేవాడు కాని, ఆనాటికి వానిని పుస్తకరూపంలో పెట్టాలనే ఆలోచన ఏర్పడలేదు కమ్యూనిస్టు యూనివర్సిటీలో పోస్టు ద్వారా విద్యాభ్యాసం పూర్తిచేసేకగాని తన దేశాన్నీ, ప్రజలనీ, తననూ కూడా మార్క్సు లెనిన్‌ల ఉపదేశాలు ఎంతగా మార్చివేయగలిగేయో అర్థంకాలేదు లెనిన్, స్టాలిన్‌లు నిర్మించిన పార్టీ తన దేశాన్ని విముక్తి చేయడంలో ఉన్న గొప్పతనమూ, తన అనుభవాల్లోని విశేషమూ అతనికి స్పష్టంగా అర్థమైంది అప్పుడే

పుష్కిన్, గోగోల్, తర్జినేవ్, టాల్‌స్టాయ్, చెహోవ్, గోర్కీ మొదలైన సుప్రసిద్ధ రష్యను రచయితల రచనలనాతడు జాగ్రత్తగా చదివేడు గోర్కీ వ్రాసిన 'అమ్మ' నవలా, కథలూ అంటే అతడు చెవికోసుకునేవాడు తర్వాత కళ్ళుపోయినాక మిత్రులచేతా, బంధువులచేతా గోర్కీ రచనలను చదివించుకొని వినేవాడు సాహిత్యం గురించీ, శ్రామికవర్గ రచయితల బాధ్యతలను గురించి ఆయన వ్రాసిన భాగాలను విడిగా వ్రాయించి పెట్టుకొనేవాడు అంతర్యుద్ధకాలాన్నీ, ఆనాటి పోరాటాలన్నీ గురించి వచ్చిన రచనలను చదివ్వేడు ముఖ్యంగా డిమిట్రీఫర్మానోవ్ వ్రాసిన ఛాపయేవ్ తిరుగుబాటులన్నా, ఎ సెరాఫిమోవిచ్ వ్రాసిన 'లావా'(ఐరన్ ఫ్లడ్) అన్నా, ఫెడయేవ్ వ్రాసిన 'డిబకుల్' అన్నా అతడెంతో ప్రియంగా వినేవారు

ఆ తర్వాత మొదటి పంచవర్ష ప్రణాళిక, బ్రహ్మాండమైన పరిమాణంలో పరిశ్రమల నిర్మాణం సాగిపోయింది నూతనాభివృద్ధిని సాధించడానికై ప్రజలు విపరీతమైన ఉత్సాహాన్ని ప్రదర్శించేరు లక్షల సంఖ్యలో కార్మికవర్గం అసమానమైన వీరత్వాన్ని ప్రదర్శించారు

మాగ్నిటోగోర్‌స్కీలోని ఇనుము ఉక్కు కర్మాగారాలన్నీ, దినీపర్ నది మీద జలవిద్యుదుత్పత్తి కేంద్రాన్నీ, స్టాలిన్‌గ్రాడ్‌లో ట్రాక్టర్ కర్మాగారాన్నీ, మొదటి ప్రణాళిక కింద ఎత్తుకున్న పరిశ్రమల్నీ నిర్మించడంలో దేశం అంతటితోపాటు కామ్‌సోమాల్ సభ్యులు లక్షల సంఖ్యలో అసమాన త్యాగసాహసాల్ని ప్రదర్శించేరు సమిష్టి వ్యవసాయక్షేత్రాల ఉద్యమంలో కోట్లకొలది రైతాంగం చేరింది

ఈ ఘటనల మధ్య ఓస్ట్రోవ్‌స్కీ కథనాయకుడు పరిణతి పొందేడు

1930లో ఆయన రెండు కళ్లూ పోయేయి మనిషి మంచం మీది నుంచి దిగలేదు ఈ దశలో ఉండి అతడు శరీరబాధలకు మూలుగుతూనే 'కాకలు తీరిన యోధుడు' వ్రాతకు ఉపక్రమించేడు కొంత వ్రాసేక మరిసాధ్యం అయింది కాదు చెప్పి భార్యచేత వ్రాయించేడు ప్రియమిత్రులు కొంత వ్రాసేరు ఆ విధంగా 1933జూన్ నాటికి రచన పూర్తి చేసేడు

ఇది కేవలం రచయిత ఆత్మకథ మాత్రమే కాదు ఓస్ట్రోవ్‌స్కీ చెప్పినట్లు "కామ్‌సోమాల్ సభ్యుడు ఓస్ట్రోవ్‌స్కీ జీవితమే కాదు ఇదో నవల"

ఆయన ఈ నవలలో తన జీవితంతోపాటు తన సమకాలీన యువజనుల జీవితాన్ని కూడా దీనిలో చిత్రించేడు వ్యతిరేక వాతావరణంలో నూతనతరం ఏ విధంగా రూపాన్ని కూర్చుకొంటుందో, ఆ వాతావరణాన్ని తనకనుకూలంగా తీర్చిదిద్దుకొనేటందుకు సాగిస్తున్న పోరాటాన్నీ, సోషలిస్టు సమాజ నిర్మాణానికై ప్రజానీకం సాగిస్తున్న కృషినీ దీనిలో వివరించేడు నూతన మానవుని విలువలను, నూతన సామాజిక, నైతిక విలువలను చిత్రించేడు

ఓస్ట్రోవ్‌స్కీ గొప్ప కళాకారుడు జీవితంలో కనబడే సునిశితమైన వైరుధ్యాల్ని గాని, నూతన సమాజ నిర్మాణంలో ఎదుర్కోవాల్సిన కష్టనిష్ఠురాల్నిగాని, శిధిలమైపోతున్న పాత

సమాజంలోని పీడన, తాడనలను గురించిగాని అతడు చెప్పకుండా దాటెయ్యలేదు దాచిపెట్టనూ లేదు తన కథానాయకుని లోపాల్ని చూపించడానికి సందేహించనూ లేదు తన కథానాయకుని పరిణామాన్ని చిత్రించడంలో పెట్టుబడిదారీ విధానావశేషాలను మానవుల మనస్సుల నుంచి తొలగించడం ఎలాగో చూపించడం చేతనే ఓస్ట్రోవ్‌స్కీ రచనకింత ప్రాముఖ్యతా ప్రజాదరం లభించింది

1935లో ఆయనకు లెనిన్ పథకం బహూకరించేరు ఆ సందర్భంలో అతను స్టాలిన్‌కు అభివందనలు తెలుపుతూ ఇల్లా రాసేడు.

"నేను కామ్‌సోమాల్ సభ్యుడుగా పెరిగేను మన సోవియట్ మాతృభూమిలోని కొత్తతరం యువకుల విద్యాభివృద్ధికై నాబొందిలో వూపిరి ఉన్నంతవరకు కృషిచేస్తాను "

ఆయన తన మాట నిలబెట్టుకొన్నాడు

"కాకలుతీరిన యోధుడు" మలిముద్రణకు తయారుచేస్తూనే ఆయన తన రెండో నవలను రాయడానికి పూనుకొన్నాడు "అగ్ని గుండంలో" అనే ఆ నవలను రాస్తున్న కాలంలోనే రెండో ప్రపంచయుద్ధపు ఛాయలు పాకుతూ వస్తున్నాయి బ్రిటిష్, అమెరికన్ సామ్రాజ్యవాదుల ప్రోత్సాహంతో జపాను, జర్మనీలు సోవియట్ మీదికి యుద్ధసన్నాహాలు చేస్తున్నాయి

ఆ కొత్త నవలలో మొదటి భాగాన్ని మాత్రమే ఓస్ట్రోవ్‌స్కీ పూర్తి చేయగలిగేడు ఆ పుస్తకం ప్రచురించబడి వెలువడిన రోజునే 1936 డిసెంబరు 22న నికోలాయ్ ఓస్ట్రోవ్‌స్కీ మరణించేడు

"మరణించేక కూడా మానవజాతికి సేవచేయగలగడంకన్న మనుష్యుడు కోరతగింది ఏముంది?" అన్నాడు ఓస్ట్రోవ్‌స్కీ

నిజంగా అంతే అంతకన్న కోరదగిందీ ఏం ఉంది? ఓస్ట్రోవ్‌స్కీ కోరిక నెరవేరుతుంది ఈ నాటికీ ఆయన రచనలు దేశదేశాలలో కోట్ల కొలదీ యువకులకి ఉత్సాహానందాల్ని కలిగిస్తున్నాయి

**- మహీధర రామమోహనరావు**

# మొదటి భాగం

## ప్రకరణం 1

'ఈస్టర్ సెలవులకి ముందు పరీక్షల్లో మా ఇంటికి వచ్చిన వాళ్లెవర్రా, మీలో."

ఉపాధ్యాయుడు తరగతి వైపు గుచ్చిగుచ్చి చూస్తూ ప్రశ్నించేడు. ఆయన లావుపాటి మనిషి, మతాచార్యుడి దుస్తుల్లో ఉన్నాడు. మెళ్లో క్రాస్ ఒకటి బరువుగా వేళ్లాడుతూ ఉంది.

ఆరుగురు పిల్లలు-నలుగురు బాలురూ, ఇద్దరు బాలికలూ గబగబా లేచి నిల్చున్నారు. ఆయనవేపు హడలిపోతూ చూస్తున్నారు. మతాచార్యుడు ఆ ఆరుగురినీ కోపంగా చూసేడు.

ఆడపిల్లల వేపు తిరిగి ఆయన "కూర్చోండి" అన్నాడు.

అమ్మయ్య అనుకొని వాళ్లిద్దరూ చటుక్కున కూర్చున్నారు.

ఫాదర్ వాసిలీ కళ్లీమారు మిగిలిన నలుగురివేపూ తిరిగేయి.

"ఇలా రాండిరా !"

ఫాదర్ వాసిలీ లేచి నిలబడి కూర్చున్న కుర్చీని వెనక్కి తోసేడు. హడలిపోతూ ఒకరినొకరు ఒత్తుకుని నిల్చున్న ఆ నలుగుర్నీ ఆయన సమీపించాడు.

"మీలో చుట్టకాల్చే బడుద్ధాయి ఎవరు ?"

ఒకరి పక్కకొకరు ఒత్తుకుంటూ నలుగురూ ఒకే పర్యాయం సమాధానం ఇచ్చేరు.

"మేమెవ్వరం కాల్చమండి !"

ఫాదర్ ముఖం జేపురించింది.

"ఒక్కరూ కాల్చరేం ? అయితే మా ఇంట్లో రొట్టె పిండిలో పొగాకు పొడుం పోసిందెవరురా ? మాట్లాడరేం ?"

ఎవ్వరూ మాట్లాడలేదు

"నేనే చెప్తా ఉండండి జేబులేవీ, దగ్గరిగా రాండి తిరగేయరేం ?"

వాళ్లల్లో ముగ్గురు ముందు కదుగేశారు తమ జేబులో వున్నవన్నీ టేబులు మీద పెట్టేసేరు

జేబులు తిరగేసి కుట్టు మడతల్లో పొగాకు రజను కనబడుతుందేమోనని ఫాదరు బహు పరీక్షగా చూసేడు ఏమీ కనిపించలేదు

ఈ మారు నాలుగో కుర్రవానిని పిలిచేడు

"మొద్దులా అలా నిల్చున్నావేం రా"

కుర్రవాడు చూపుల్లో ద్వేషం వెలిగక్కుతూ నిశ్శబ్దంగా నిల్చున్నాడు

"నా చొక్కాకి జేబుల్లేవు" మోకాళ్ల వద్ద టాకీలు వేసిన నీలిరంగు ట్రౌజరూ, బూడిదరంగు చొక్కాను తడిమి చూపేడు

"జేబుల్లేవేం ? అలాంటి వెధవ పని ఎవరు చేస్తారో నాకు తెలియదనుకున్నావు కదూ! ఇదివరకటల్లే వదలిలేస్తాననుకోకు నీకు ఓ మారు శాస్తి జరగాలిసిందే వెనకటిసారి మీ అమ్మ వచ్చి బ్రతిమాలుకుంటుందని వదిలేశాం, ఇంక అదేం సాగదు పో"

ఫాదర్వాసిలీ ఆ కుర్రవాణ్ని చెవి మెళేస్తూ గది బయటకు తోసేసి తలుపు వేసేడు

తరగతిలో పిల్లలంతా వణికిపోతూ నిశ్శబ్దంగా కూర్చున్నారు వాళ్లల్లో ఒక్కడికీ పావెల్ కోర్చాగినును ఫాదరు క్లాసులోంచి ఎందుకు పంపేసేడో తెలియదు సెర్జీబ్రూజక్ ఎరుగును వాడూ, కోర్చాగినూ ప్రియమిత్రులు ఆ రోజున పాఠాలు రాని పిల్లల్ని ఫాదర్ ఇంట్లోని వంటగదిలో కూర్చోబెట్టేరు కోర్చాగిన్ తనతో తెచ్చిన పొగాకు నలిపి ఆ పొడుం పిండిలో కలిపేడు

ఫాదర్ వాసిలీ మీద పావెల్ కోపం ఈనాటిది కాదు ఒక రోజున మిష్కాలెవ్ చుకోవూ వాడూ దెబ్బలాడుకున్నారు టీచరు దానికి శిక్షగా పాఠాలయిపోయేక కూడా ఇంటికి పోనివ్వలేదు ఎవ్వరూ లేకుండా క్లాసుగదిలో అట్టేపెడితే ఏదన్నా అల్లరి చేస్తాడని ఆయన వాడిని తనతో రెండో క్లాసుకు తీసుకుపోయి కూర్చోపెట్టేడు

ఆ రోజున టీచరు భూమిని గురించి ఇతర గోళాలను గురించి పాఠం చెప్తున్నాడు పావెల్‌కి అదంతా ఆశ్చర్యంగా ఉంది

పావెల్‌కు బైబిల్ అంతా కంఠోపాఠమే పాత, కొత్త నిబంధనలు రెండూ తుదివరకూ చదివేసేడు దేవుడు ఏ వారంనాడు ఏమేమిటి సృష్టించేడో వానికి నాలిక చివరనే వున్నాయి బైబిలు పాఠంలో మంచి మార్కులు తెచ్చుకొనేవాడు

అతడు నేర్చుకొన్నదానికి ఇక్కడ టీచరు చెప్పేది విరుద్ధంగా వుంది అదేమిటో ఫాదర్ వాసిలీని అడిగి తేల్చుకోవాలనుకొన్నాడు మళ్లీ పాఠంనాడు ఆయన వచ్చి కుర్చీలో కూర్చున్నాడో లేదో పావెల్ చెయ్యి ఎత్తేడు ఆయన అనుజ్ఞ తీసుకొని లేచి నిలబడ్డాడు

“ఫాదర్ ! రెండో తరగతి మేస్టారు భూమి పుట్టి కొన్ని కోట్ల ఏళ్లయిందన్నారు మరి బైబిల్‌లో అయిదువేల ఏళ్ల ”

“ఏమిట్రా అన్నావు పుండాకోరా! బైబిల్‌లో నువ్వు చదివింది ఇదిట్రా?”

మళ్లీ సమాధానం చెప్పేలోపుగానే ఫాదర్ వానిని ఎడాపెడా వాయించి తలకాయ గోడనేసి కొట్టేడు

ఆ సంగతి విన్నప్పుడు వాళ్ళమ్మా తిట్టింది మర్నాడు వెళ్లి కొడుకుని బళ్లోకి రానివ్వమని ఫాదర్ వాసిలీని బ్రతిమలాడుకొంది ఆ రోజు మొదలుకొని పావెల్‌కు ఫాదర్ మీద తగని కోపమూ, అసహ్యమూనూ రెండోవైపున భయమూ లేకపోలేదు

* * *

రైల్వేస్టేషన్ హోటల్ యజమాని పావెల్‌వేపు ఒక్క క్షణం చూసేడు

“ఎన్నేళ్లున్నాయి”

“పన్నెండు”

“సరే, ఉంచు, పనిచేసిన రోజుల్లో అన్నం పెడతాం నెలకెనిమిది రూబుళ్లిస్తాం రోజు విడిచి రోజు రాత్రీ, పగలూ పనిచెయ్యాలిసి వుంటుంది చేతిదెబ్బ కొట్టే గుణంగాని లేదుకదా?”

తల్లి ఆదుర్దాగా భయపడుతూ అటువంటిదేమీ చెయ్యడంది

యజమాని కౌంటరువద్దనున్న పడుచుకు పావెల్‌ను చూపించేడు

"జినా! ఈ కుర్రవాడిని వంటింట్లోకి తీసుకెళ్లి ఫ్రోశ్యాకు వప్పచెప్పు గ్రిష్కాకు బదులు వీడిని పనిలో వుంచమను "

పాత్రలు కడిగేచోట మహా హడావిడిగా వుంది ప్లేట్లు, ఫోర్కులు, చాకులు బల్లమీద దొంతరులుగా పేరుకుంటూంటే చాలామంది ఆడవాళ్లు భుజాలమీద తుండు గుడ్డలతో వాటిని తుడుస్తున్నారు

ఒక పెద్దతొట్టెలో సలసల మరుగుతున్నాయి ఆవిరి గది అంతా కమ్ముకొని మసక మసకగా వుంది మసులుతున్న నీళ్ళలో పళ్ళేలూ అవీ కడుగుతున్నారు

జినా ఫ్రోశ్యాను పావెల్‌కు చూపింది

ఏం చెయ్యమన్నావన్నట్లు పావెల్ ఫ్రోశ్యా ముఖం వంక చూసేడు ఆమె ఒక్క క్షణం వానిని ఆపాదమస్తకం పరీక్షగా చూసింది నుదుటిచెమట ఒత్తుకొంటూ దిగజారిన చొక్కా చేతిని పైకిమడుచుకొంది ఆమె గొంతులో ప్రేమ, మాధుర్యం వినిపించాయి

అంట్లుతోమే గదితలుపు తెరుసుకొని ముగ్గురు 'వైటర్లు' ఒకరి తర్వాత ఒకరు లోపలికి వచ్చేరు వాళ్ళ చేతుల్లో వున్నతట్టలలో ఎంగిలిపళ్ళేలు దొంతర దొంతర్లుగా వున్నాయి

తలుపుచెక్కలా వెనుపెట్టి, మెల్లకన్ను వున్న ఒకడు గదమాయిస్తూ పని త్వరగా జరగాలన్నాడు

వాడు పావెల్ భుజంమీద చెయ్యేసి సామోవర్ల వేపు తోసేడు

"వాట్లల్లో నీరు ఎప్పుడూ మసలుతుండాలి మంట చూస్తూండాలి చూసేవా దీని క్రింద మంట దిగజారిపోయింది ఈ వేళకేదో అయిపోయింది కాని, రేపూ ఇలాగే జరిగిందా ముక్కు బద్దలు కొట్టేస్తా, చూసుకో"

ఆ విధంగా చాకిరీ ప్రారంభమయింది, పనిలో చేరిన రోజున పడ్డంత కష్టం పావెల్ జీవితంలో ఎరగడు అమ్మమాట వినకుండా పని ఎగెయ్యడానికి ఇదేం స్వంత ఇల్లుకాదు

గట్టిగా విసిరి సామోవర్ల క్రింద మంటలు క్షణంలో లేపేడు చెత్తడబ్బా చేతుల మీద ఎత్తుకొని ఒక్క పరుగున వీధిలోకి ఉరికి చెత్తకుండీలో పారపోసి వచ్చేడు వేడి నీళ్ళ గుండిగ క్రింద కట్టెలు వేసేడు పళ్ళేలు తుడిచిన తడి తువాళ్ళని సామోవర్ల మీద చుట్టి క్షణంలో ఆరబెట్టి ఇచ్చేడు ఒక్క మాటలో చెప్పాలంటే, చెప్పిన పనల్లా చేసేడు

ఆ వెనకటి రాత్రంతా పనిచేసిచేసి, తెల్లవారి ఏడు గంటలవేళకి పావెల్ బాగా అలసి పోయేడు తనకు బదులుగా పని చేయడానికి వచ్చిన కుర్రవాడికి సామోవర్లు వప్పచెప్పి బయలుదేరేడు ఆ బుంగ మొహం కుర్రాడు వికారంగా చూసేడు సామోవర్ల క్రింద మంటలు భగభగ మండుతున్నాయి పెద్దమేస్త్రీలా రెండుచేతులూ జేబుల్లో పెట్టుకొని, పళ్ళసందునుంచి ఉమ్మివేస్తూ తల ఎగరేసేడు మహాపొగరుబోతుతనంగా గదమాయించేడు

"ఒరే చప్పిడిముక్కూ ! ఇల్లాచూడు రేపు తెల్లవారి ఆరుగంటలయ్యేసరికి యిక్కడుండాలి తెలుసా?"

"ఆరింటికెందుకు? షిఫ్టు మారడం ఏడింటికిగా?"

"దానికేంలే నువ్వు ఆరింటికిక్కడికి వచ్చితీరాలి వాగేవంటే పళ్ళు రాలిపోతాయి నిన్న పనిలోకి వచ్చేవో లేదో అప్పుడే నీలుగుతున్నావు "

రెండోకుర్రాడి బెదిరింపూ, దబాయింపూ చూస్తే పావెల్‌కి మంట పుట్టింది

"అట్టేవాగకు కొంచెం తగ్గు మరీ తెగనీలిగితే ఒళ్ళుమర్ధనా అవుతుంది రేపు ఏడుగంటల కొస్తాను నీపాటి నాకు చేతకాకపోలేదు ఏం ? ఓ చూపు చూసుకొందామంటా వేమిటి?"

రెండో కుర్రాడికి పావెల్ ముఖంవంక చూసేసరికి భయం వేసింది ఆశ్చర్యమూ కలిగింది జంకుతూ నీళ్ళ కాగు ప్రక్కకి తప్పుకొన్నాడు

మొదటిరోజున ఏమీ గొడవలు లేకుండానే పావెల్ పనిముగించుకొని ఇంటికి చేరేడు తానూ పనివాడయ్యేడు వట్టినే కూర్చుండి తింటున్నాడని ఎవ్వరూ ఆతడిననలేరు

"అమ్మ ఇప్పుడే లేచి వుంటుంది " అనుకొంటూ ఆతడు వడిగా అడుగులు వేసేడు

"బళ్ళోంచి తరిమేస్తే మరేం కొంపమునిగిపోలేదు ఆ దిక్కుమాలిన ఫాదిరీ నా ప్రాణాలు ఎలాగూ కొరుక్కుతినేవాడు ఇప్పుడు గింజుకుచావమను "

పావెల్ వచ్చేసరికి ఆతనితల్లి ముంగిట్లో సమోవర్ క్రింద నిప్పు రాజేస్తూంది కొడుకును చూడగానే ఆతురతతో లేచింది

"పనెలా వుందిరా నాయనా ?

"బాగానే వుంది "

తల్లి ఏదో అనబోతూంది ఇంతలో కిటికీవద్ద నిలబడ్డ అన్నను చూసేడు

"ఆర్టెమ్ వచ్చేడా ?"

"నిన్న రాత్రి ఇంక ఇక్కడే వుంటాడు . రైల్వే యార్డులో పని చూసుకొంటాడు "

పావెల్ నెమ్మదిగా వీధి తలుపు తెరిచేడు

అతని అన్న గుమ్మానికి వీపుతిప్పి బల్లవద్ద కూర్చుని వున్నాడు తలుపు చప్పుడుకాగానే వెనుతిరిగిచూసేడు దట్టమైన కనుబొమ్మల్లోంచి అతని చూపులు చాలా గంభీరంగా కనపడ్డాయి

"ఇక్కడికి చదువు పూర్తి అయిందన్న మాట. ఇంక చెత్తాచెదారం ఎత్తుతావు అంతేనా?"

పావెల్ అమ్మయ్య అనుకొన్నాడు "దెబ్బలు తప్పేయి" తర్వాత భోజనం వేళ ఆర్టెమ్ బళ్ళో జరిగిన గొడవ గురించి అడిగేడు పావెల్ జరిగిందంతా చెప్పేడు,

"ఇప్పుడే ఇంత అల్లరైతే పెద్దవాడయ్యేక ఎల్లా వుంటాడు ? ఎవరి పోలిక వచ్చిందో, ఏమో వీడితో ఎల్లాగ ? కొంపమీదికి ఏం తెస్తాడో యనే భయం "

ఆర్టెమ్ చేతిలోవున్న ఖాళీకప్పు క్రింద పెట్టేసి తమ్ముడికేసి చూసేడు

"ఒరేయి ! అయిందేదో అయిపోయింది. ఇంకనుంచేనా జాగ్రత్తగా వుండు ఒళ్లు వొంచి పని చెయ్యి అల్లరిచిల్లర వేషాలేయకు ఈపని పాడుచేసుకొన్నవా తాట తీస్తా జ్ఞాపకం వుంచుకో ఇప్పటికే అమ్మ నీ మూలంగా బెంగపెట్టుక్కూర్చుంది ఎప్పుడూ ఏదో పేచీ తీసుకొస్తూనే వున్నావు ఇంకేనా జాగ్రత్తగా వుండు ఓ ఏడాది పనిచెయ్యి తర్వాత రైల్వేడిపోలో అప్రెంటిస్‌గా చేర్పిస్తా అమ్మని పనికి పోనివ్వొద్దు వెధవ కొంపల్లో చేసిన చాకిరీ చాలు పావ్కా ! ఇల్లాచూడు అల్లరి చిల్లరగా వుండకూడదు పెద్దమనిషి కావాలిగాని, తెలుసా?"

ఆర్టెమ్ లేచేడు కుర్చీమీద వేసిన కోటు తీసి తొడుక్కుంటూ, "ఓ గంటా అల్లా తిరిగొస్తానమ్మా !" అన్నాడు

వెడుతూ వెడుతూ కిటికీ వద్ద నిలబడి పావెల్‌ను పిలిచేడు

"నీ కోసం బూట్లూ, ఓ చాకూ తెచ్చేను అమ్మనడుగు ఇస్తుంది "

* * *

స్టేషన్‌లో, హోటలు రాత్రీపగలూ తెరిచేవుంటుంది

అదో జంక్షన్ అక్కడ ఆరువేపుల నుంచి రైలుమార్గాలు కలుస్తాయి రాత్రివేళ గంటో, రెండుగంటలోతప్ప ఆస్తమానం బళ్ళు వస్తూపోతూనే వుంటాయి స్టేషను ఎప్పుడూ హడావిడిగానే వుంటుంది వందలకొద్దీ రైళ్ళు ఆ స్టేషన్ గుండా నలుమూలలకీ పోతుంటాయి ఒక యుద్ధరంగమునుంచి మరోరంగానికి సైన్యాల్ని చేరవేస్తూ రైళ్ళు వస్తూ, పోతూనే వుంటాయి గాయపడ్డ వాళ్లని వేలకొద్ది మందిని మోసుకు వస్తుంటాయి బూడిదరంగు దుస్తుల్లో సైనికులు ప్రవాహంలా స్టేషన్ మీదుగా పోతుంటారు

పావెల్ అక్కడ రెండేళ్ళు పని చేసేడు ఆ రెండేళ్ళూ అంట్లుతోమే చోటా వంటవండే చోటా తప్ప వాడు మరోపని ఎరగడు వంటశాల నేలమాళిగ గదిలోవుంది దాంట్లో ఇరవైమంది పనివాళ్ళు ఊపిరి తిప్పుకునేటందుకు లేకుండా పని చేస్తుంటారు వంటశాలకీ, హోటలుహాలుకీ మధ్య పదిమంది వైటర్లు ఒకటే ఉరుకులూ, పరుగులూ మీద వుంటారు

ఇప్పటికి పావెల్ జీతం ఎనిమిది నుంచి పదికి పెరిగింది ఈ రెండేళ్ళలోనూ మనిషీ బాగాసాగేడు ఒళ్ళు గట్టిపడింది ఈ మధ్యకాలంలో చాలకష్టమూ పడ్డాడు

వంటశాలలో చీకటి మూలల్లోనూ, సామాన్లగదిలోనూ అర్థరాత్రివేళ సాగే కామకలాపాలకూ్డా పావెల్ అలవాటుపడిపోయేడు అక్కడి పెత్తందార్లకి మానం అమ్ముకోని ఆడవాళ్లెవ్వరూ అక్కడ ఒక్క రోజు పనిచేయలేరని అతడు గ్రహించేడు

ప్రతి చిన్న విషయాన్నీ ఎంతో ఆసక్తితో, ఆశ్చర్యంతో పరిశీలించే పావెల్‌కు ఆ జీవితంలోని నిగూఢమైన లోతులు తెలియడం కష్టంకాదు దుర్వాసన అతని మనస్సును వ్యాకులపరచేది

హోటలునుంచి ఫ్రోశ్యా పని మానుకు పోయేక అతడికి మరీ ఒంటరితనం అనిపిస్తుంది ఆమెకూ తనకూ మధ్య ఏర్పడిన స్నేహం ఎంతగాఢమైనదో అప్పుడుగాని తెలియలేదు

. శనివారం నాడు పావెల్ వంటశాలలోకి వెడుతూ, వైటర్లు సాధారణంగా పేకాడే ఆటకేసి తొంగిచూసేడు

వెనకాల మెట్లమీద అడుగులు చప్పుడయ్యేయి వెనక్కి చూసేసరికి ప్రోఖోష్కా వస్తున్నాడు పావెల్ మెట్ల క్రిందికి తప్పుకొన్నాడు అక్కడ కటిక చీకటి ప్రోఖోష్కా వానిని చూడలేదు

"ప్రోఖోష్కా ! ఉండు" పావెల్‌కది పరిచితమైన గొంతుకే

ఫ్రోశ్యా మెట్లు గబగబ దిగివచ్చి, వైటర్ రెక్కపట్టుకొంది ఆమె నోట మాట పెగిలిరావడంలేదు

ఫ్రోశ్యా వెక్కి వెక్కి ఏడుస్తూ మాట్లాడుతుంది

"ఆయన మూడువందల రూబుళ్ళివ్వలేదూ ?"

ప్రోఖోష్కా వెటకారంగా గదిమేడు

"మూడు వందలట ! ఏం ఇస్తేనం ? అంతా నీకే కావాలేం ? గిన్నెలు కడుక్కునేముండ పెద్ద పోకిళ్ళు పోతూందే నీకిచ్చిన ఏభయ్యే ఎక్కువ నీకంటె అందమైనవాళ్ళూ, బాగా చదవుకున్న వాళ్ళూ కూడా అంతకంటే చవగ్గా దొరుకుతారు

ఫ్రోశ్యా అక్కడున్న కట్టెలరాశినానుకొని వెక్కి వెక్కి ఏడ్చింది

కట్టెల్ని పెట్టి తలకొట్టుకొని ఫ్రోశ్యా ఏడుస్తుంటే పావెల్ గుండె తరుక్కు పోయింది కాని అతడు చీకట్లోంచి బయటికి రాలేదు

ఆతనికి ప్రోఖోష్కా మీది కోపం పదింతలయింది ఆ పరిసరాలు పరమసహ్యంగా అనిపిస్తున్నాయి

"నాకే ఆర్టెమ్ కున్నంత బలంవుంటే నా కొడుకుని చచ్చేటట్లు కొడుదును " అని మళ్ళీ ఇంకోమారు అనుకొన్నాడు

క్లిమ్‌కా మిగిలిపోయిన ఒక్క గిన్నెతోమి తీసుకొచ్చేడు మెరిసేటట్లు గుడ్డతో రుద్ది తుడిచేడు దానిని అరపమీద పెట్టి చేతులుతుడుచుకొన్నాడు ఆపూట డ్యూటీలో వున్న వంటవాడూ, వానితోడు మనిషీ నిద్రపోతున్నారు ప్రతిరోజూ ఈ వేళటప్పుడూ మూడుగంటల సేపుపనుండదు క్లిమ్‌కావచ్చి పావెల్‌తో కూర్చుంటాడు ఆ ఇద్దరికీ బాగా స్నేహం కలిసింది

కళ్ళల్లో విచారం తొణుకుతూంది

పావెల్ చర్రున లేచాడు

ఇంతకంటే వీధుల్లో మంచు ఎత్తి పోయడం నయం ఇదో దొంగల మడుగు వాళ్ళ చేతుల్లో వున్న డబ్బు చూడు మనని ఎల్లాచూస్తారో చూడ్డం లేదూ" ఇక్కడున్న ఆడపిల్లల పాట్లుచూడు ఎవరేనా వాళ్ళు చెప్పినపనికి వొప్పుకోకపోతే గెంటెస్తారు పోవడానికి దారిలేని ఆ కాందిశీక స్త్రీలని పనిలో పెట్టుకొంటారు ఏదో ఇంత తినడానికేనా దొరకుతుందని వాళ్లొస్తారు ఇంత రొట్టె కోసం ఎంత ఏ నీచానికేనా దిగక తప్పని స్థితి వాళ్ళది "

ఆ మాటలు ఎవరన్నా వింటున్నారేమోనని క్లిమ్‌కా తలుపుదగ్గిరికి పరుగెత్తి వెళ్లి చూసేడు అయినా పావెల్ ఆగలేదు

"ఒరేయ్ వాళ్ళల్లా కొడుతూంటే ఒక్క మాటకూడా లేకుండా అల్లా పడతా వేం రా?"

పావెల్ అక్కడున్న బల్లమీద చతికిలబడి ఎదురుగావున్న టేబిల్ మీద తల ఆనించి కూర్చున్నాడు క్లిమ్‌కావెళ్ళి కాగుక్రింద మంట ఎగసనతోసేడు

"ఈవేళేం చదవొద్దూ"

"బుక్‌స్టాల్ మూసేసేరు చదవేందుకేంలేదు" అన్నాడు పావెల్

"ఎందుకు మూసేసేరు?"

"షాపులో వుండేవాడిదగ్గర ఏదో వుందని పోలీసోళ్ళు లాక్కు పోయేరు"

"లాక్కు పోయేరూ ? ఎందుకూ ?"

"ఏదో రాజకీయాలట"

అదేమిటో అర్థంగాక క్లిమ్‌కా పావెల్ వంక కళ్ళప్పగించి చూసేడు

"రాజకీయాలంటే ?"

పావెల్ భుజాలు కుదిలించుకొన్నాడు

"దేవుడికెరక జార్ వద్దనటం రాజకీయాలంటారు" క్లిమ్‌కా వులికిపడ్డాడు

"ఎవరన్నా అల్లాంటి పని చేస్తారూ ?"

"ఏమో"

గ్లాషా తలుపుతోసుకుని లోపలికి వచ్చింది నిద్రబరువుతో ఆమెకళ్ళు పొంగివున్నాయి

"మీరిద్దరూ మేలుక్కూర్చున్నా రేమర్రా ! ఇంకా గంటకిగాని బండేదీ రాదు పడుకోండి పావ్కా ! ఓ నిమిషం కన్ను మూయి పొయ్యి నే చూస్తుంటాలే"

* * *

పావెల్ అనుకున్న దానికన్న త్వరగా, ఒక పొరబాటు జరగడంతో ఎన్నడూ అనుకోని విధంగా పని మానుకు పోవలసివచ్చింది దాన్ని ఆసరా చేసుకొని ప్రోఖోష్కా బాగా కొట్టాడు

తన మీద పడి దబదబా బాదేస్తూంటే పావెల్ ఏమిటో, ఎందుకో అర్ధంకాలేదు ఒళ్ళంతా దెబ్బలతో కమిలి సలుపు పుట్టింది

ఎల్లాగో ఇంటికి చేరేడు

పొద్దున్నే ఆర్టెమ్ వచ్చేడు ఏం జరిగిందేమిటన్నాడు

జరిగినదంతా పావెల్ పూసగుచ్చినట్లు చెప్పేడు

"నిన్ను కొట్టిందెవరు ?"

"ప్రోఖోష్కా"

"సరే పడుకో ఎక్కడికీ కదలకు "

ఆర్టెమ్ ఇంకేమీ అనలేదు వంకెనున్న కోటుతొడుక్కుని తిన్నగా హోటలు కెళ్ళేడు ప్రోఖోష్కాను చావబాదాడు పోలీసులు పట్టుకెళ్లారు

ఆరు రోజుల తర్వాత ఓనాడు అర్ధరాత్రివేళ ఆర్టెమ్ ఇంటికొచ్చేడు తల్లి నిద్రపోతూంది పావెల్ లేచి మంచం నడుమ కూర్చునివున్నాడు ఆర్టెమ్ వానిపక్కన కూర్చున్నాడు

"ఎల్లావుంది ? చంపేద్దును అయితే అయిందిలే ఎలక్ట్రిక్‌స్టేషన్ వాళ్ళతో మాట్లాడేను రేపటినుంచి అక్కడి కెదుదువుగాని, ఏదన్నా మంచి వృత్తి నేర్చుకోవాలి ఇల్లా, ఎంతకాలం ?"

పావెల్ అన్నను కౌగిలించుకున్నాడు

# ప్రకరణం 2

జార్‌ను గద్దెదించేసేరన్న వార్త తుపానులావచ్చి పడింది

నగర ప్రజలు మొదట దానిని నమ్మలేదు

మంచుతుపాన్ వినురుతున్న ఒక రోజున రైలొకటి స్టేషన్‌లోకి తడుములాడుకుంటూవచ్చి ఆగింది సైనికులు వేసుకొనే బరువుకోట్లు తొడిగిన ఇద్దరు కాలేజీ కుర్రాళ్ళూ, చొక్కా చేతులకు ఎర్రపట్టీలున్న ఓ విప్లవ సైనికుల దళమూ బండిదిగేరు దిగుతూనే స్టేషన్‌లోని పోలీసుల్నీ వారి అధిపతి అయిన ఒక ముసిలి కర్నలును ఆరెస్టుచేసేరు అప్పుడు నగర ప్రజలంతా తాము విన్న వార్త నిజమే అనుకొన్నారు

స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం గురించి ఎన్నడూ వినని మాటలు చెప్తూంటే చెవులు దోరపెట్టుకు విన్నారు

అటు తర్వాత అంతా గంద్రగోళం, ఓమూల హుషారు, మరోవేపున ఆదురు తర్వాత అంతా చల్లబడింది టౌను హాల్‌మీద ఎర్రజెండా రెపరెపలాడింది మార్పేదో వచ్చిందనుకోటానికి గుర్తుగా మెన్షెవిక్కులు, బండిస్టులూ టౌన్‌హాలులో ఆఫీసుల నాక్రమించేరు

శీతాకాలం ఆఖరురోజుల్లో గుర్రపు సైన్యదళం ఒకటి పట్టణంలో మకాం పెట్టేరు తెల్లవారేసరికి చిన్నచిన్న స్క్వాడ్రన్లుగా చీలి రైలుపెట్టెలన్నీ వెతికి యుద్ధం నుంచి పారిపోయివస్తున్న వారినందరినీ పట్టుకొంటున్నారు

గుర్రపు సైన్యంలో వాళ్ళంతా ఆజానుబాహులు తిండి లోపం ఏమిలేదేమో బాగా బలిసివున్నారు వాళ్ళ ఆఫీసర్లంతా రాజకుమారులూ, జమీందారీ కుటుంబాల వాళ్ళూను జార్‌ల కాలంనాడున్నట్లే పటకాలూ, అవీ బంగారు, వెండి నీటిపూత పూసివున్నాయి అవన్నీ చూస్తే అసలు దేశంలో విప్లవం అనేది వచ్చిందా అనిపిస్తుంది

పావెల్, క్లిమ్‌కా, సెర్జీ బ్రూజక్ మొదలయినవాళ్ళ కంటికి మార్పేమీ కనబడ్డంలేదు. యజమానులు వెనకటివాళ్ళే నవంబరుదాకా పరిస్థితులలో మార్పేమీ లేదు మళ్ళీ స్టేషన్‌కి

కొత్తకొత్త జనం వస్తున్నారు మళ్ళీ హడావిడి బయలు దేరింది ఆ వస్తున్న వాళ్ళల్లో చాలా భాగం సరాసరి యుద్ధరంగం నుంచి వస్తున్నవారే వాళ్ళని బోల్షివిక్కు లని పిలుస్తున్నారు

వాళ్ళు రావడం ప్రారంభించేక యుద్ధంనుంచి పారిపోయి వచ్చిన వాళ్ళని పట్టుకోవడం గుర్రపు సైన్యాల వాళ్ళకి సాధ్యం కావడంలేదు

వాళ్ళని ఆపడానికి ఒకరోజున గుర్రపు సైన్యదళం యావత్తూ స్టేషన్‌లోకి వచ్చింది కాని మిషన్‌గన్ గుళ్ళు వాళ్ళని ముసురుకున్నాయి రైలులోవచ్చిన సైనికులకు చావంటే భయంలేదు

యుద్ధ రంగాలనుంచి వస్తున్న వాళ్ళు గుర్రపు సైన్య దళాన్ని పట్టణం ఆవలికంటా తరిమివేసి తిరిగి వచ్చారు

* * *

1918 వసంతంలో ఓ రోజున మన ముగ్గురు మిత్రులూ బ్రూజక్ ఇంట్లో పేకాట ఆడిఆడి విసుగుపుట్టి వీధిలోకి బయలుదేరేరు ఆరోజు ఎల్లాగడపటమా అనుకొంటూంటే గుర్రపు డెక్కల చప్పుడు వినిపించింది ఒక గుర్రం మీద ఎవరో ఉరుకులమీద వస్తున్నాడు రౌతు కోరడి దగ్గర గుర్రాన్ని నిలబెట్టి, టోపీ విసిరి వాళ్ళని పిలిచేడు,

"అబ్బాయిలూ ! ఓ మాటు ఇల్లా వస్తారా ?"

పావెలూ, క్లిమూ ఒక్కగంతువేసి కోరడికేసి పరుగెత్తేరు రౌతు దుమ్ము కొట్టుకొని వున్నాడు తల వెనక్కి అదిమిన టోపీమీద, కోటుమీద దుమ్ము, ఆట్టలు కట్టివుంది నడుము పటకాని ఒక రివాల్వరూ, రెండు జర్మనీ చేతిబాంబులూ వ్రేలాడుతున్నాయి

"మీ పట్టణం అధికారి ఎవరో చెప్పగలరా?"

సెర్జీ గబగబ ఆయాసపడుతూ వూళ్ళో కబుర్లన్నీ చెప్పేడు

"రెండు వారాలనుంచి అధికారి అంటూ ఎవరూలేరు హోమ్‌గార్డుందీ వాళ్ళే అన్నీ చూస్తున్నారు రాత్రిపూట వంతుల వారీగా పట్టణంలో వాళ్ళంతా గస్తీ తిరుగుతున్నారు అంతే మరి నువ్వెవరు?"

రౌతు నవ్వేడు

"అన్నీ ఒక్క మాటే తెలుసుకొంటే పెద్దతనం ఇప్పుడే వచ్చేస్తుంది సుమీ "

ఇంతలో ఒక చెంబునిండా మంచినీళ్ళు తీసుకొని పావెల్ వచ్చేడు రౌతు ఒక్క గుటకలో చెంబెడు నీళ్ళూ తాగేసి, చెంబు ఇచ్చేసేడు ఒక్క వురుకులో పైన్ అడవికేసి అదృశ్యమైపోయేడు

"ఎవరతడు ?" పావెల్ క్లిమ్‌ను అడిగేడు

క్లిమ్ భుజాల కుదుపుకుంటూ "నాకేం తెలుసు" నన్నాడు

సెర్గీ రాజకీయ వ్యహారాలన్నీ తెలిసినవాడిలాగ మాట్లాడేడు

"మళ్ళీ ఆధికారులు మారుతారని తోస్తుంది అందుకే నిన్న లెస్టింకీలు వెళ్ళి పోయేరు డబ్బున్న వాళ్ళు పారిపోతున్నారంటే పార్టీజాన్‌లు(గెరిల్లాలు) వస్తున్నారనుకోవాలి

ఆ మాటలు నమ్మదగినవిగా కనబడ్డంచేత పావెలూ, క్లిమ్మూ అంగీకరించేరు

ఇంతలో మళ్ళీ వీధిలో గుర్రపు డెక్కల చప్పుడు వినిపించింది ముగ్గురూ కోరడి దగ్గిరికి పరుగెత్తేరు

దూరాన ఆడివి, కాపాలాదారు ఇంటి ప్రక్కగా ఆడవిలోంచి మనుష్యులూ, బళ్ళూ రావడం లీలగా కనిపించింది అంతకంటే దగ్గరగా దండు బాటమీద రైఫిళ్ళు, తీసుకొని పదిపదిహేనుమంది గుర్రపురౌతులు కనిపించేరు వాళ్ళముందు ఆఫీసర్లు ధరించే దుస్తులలో ఒక నడికారు మనిషి వున్నాడు అతని మెడలో దూరదర్శిని వ్రేలాడుతుంది అతని ప్రక్కనే తమకంతకు ముందు కనిపించిన అతడున్నాడు నడికారతని గుండెలమీద కోటుకు ఎర్రటి పట్టీ వ్రేలాడుతూంది

"నే చెప్పలేదూ" అంటూ సెర్గీ పావెల్‌ను వేలితో పొడిచేడు ఆ ఎర్రపట్టీ చూసేవా? వీళ్ళు పార్టిజాన్లే, కాకుంటే చెవి కదపా

సెర్గీ "హూప్" అంట ఒక్కగంతులో కోరడిదాటి రోడ్డుమీదికి పరుగెత్తేడు మిగిలినవాళ్ళు కూడా అతని వెంట బడ్డారు ముగ్గురూ రోడ్డు ప్రక్క నిలబడి గుర్రపు రౌతులు వస్తూంటే చూస్తున్నారు

రౌతులు దగ్గరకు వచ్చేరు వాళ్ళతోవున్న వెనకటి రౌతు కుర్రవాళ్ళని చూచి తలవూపేడు, కొరడాతో లెస్టింకీ ఇంటివేపు చూపించేడు

"ఎవరిదాయిల్లు ?"

పావెల్ గుర్రం ప్రక్కనే నడక ప్రారంభించేడు

"లాయర్ లెస్టింకీది నిన్ననే వాళ్ళు వెళ్ళి పోయేరు బహుశా మీరు వస్తున్నారని భయపడ్డారు "

నడికారు అతడు చిరునవ్వు నవ్వేడు



92694

"మే మెవరమో నీకేం తెలుసు? "

పావెల్ అతని చొక్కా నున్న పట్టీవేపు చూపించేడు

"అదేం ? ఎవరేనా చెప్పేస్తారు "

రౌతులు పట్టణంలోకి వస్తూంటే ఇళ్ళల్లో జనం వీధుల్లోకి వచ్చి వింతగా చూస్తున్నారు దుమ్ముకొట్టుకొని, అలసిపోయివున్న రెడ్‌గార్డ్‌లు నడుస్తూంటే మన ముగ్గురు మిత్రులూ వాళ్ళని చూస్తున్నారు రౌతుల వెనక ఒక ఫిరంగీ, కొన్ని మరతుపాకులూ బళ్ళమీద వచ్చేయి వాటివెనకాల వీళ్ళుపడ్డారు ఆ దళం చౌకిలో చేరి మకాం ఏర్పాట్లు చేసుకోసాగేరు

ఆరోజు సాయంకాలం లెస్జింకీల ఇంటిసావిట్లో బల్లముందు నలుగురు కూర్చున్నారు వాళ్ళల్లో ఒకడు రెడ్‌గార్డ్ దళం నాయకుడు బుల్గాకోవ్ అతడు నడికారువాడు జుట్టప్పుడే నెరసింది మిగిలిన ముగ్గురూ కూడా దళంలోని నాయకులే

ఆ జిల్లా మ్యాపు ఒకటితీసి బుల్గాకోవ్ బల్లమీద పరిచేడు

"కామ్రేడ్ యెర్మా చెంకో ! మనం ఇక్కడ నిలబడాలంటావు కదూ ! కాని ప్రొద్దునే పోవడం అవసరం అని నా అభిప్రాయం రాత్రివేళ వెళ్ళిపోగలిగితే మరీ మంచిది కాని మనవాళ్ళకి ఆ మాత్రం విశ్రాంతి వుండాలి జర్మన్లు ఆక్రమించక ముందే మనం కజాటిన్ చేరుకోవాలి మనకున్న బలంతో ఇక్కడ ఎదుర్కోడానికి చూడడం తెలివితక్కువ, మనకున్న దొక్క ఫిరంగి, దానికున్నది ముప్పయి రౌండ్ల మందు మన బలగం మాత్రం ఎంత? రెండువందలమంది కాల్బలం, అరవై మంది రౌతులూ, జర్మన్లు ఉక్కుగుండులా నెట్టుకు వస్తూంటే మనం ఆపగలమా? మనలాగే తిరోగమిస్తున్న రెడ్‌గార్డు దళాల్ని మరికొన్నింటిని కలుపుకొంటే తప్ప నిలబడలేం పైగా దారిపొడవునా విప్లవ వ్యతిరేక ముఠాలు మనకి అడ్డం తగులుతాయనేది మరిచిపోకూడదు పొద్దున్నే బయలు దేరిపోదాం వెళ్ళే ముందు స్టేషన్ అవలవున్న వంతెనను కూలగొట్టి మరీ పోవాలి దానిని బాగుచేసుకొనేసరికి రెండు మూడు రోజులవుతుంది అది బాగయ్యేవరకూ వాళ్ళు ముందుకురాలేరు మీరేమంటారు? మనం ఏదో ఒకటి తేల్చుకోవాలి "

బుల్గాకోవ్‌కు ఎదురుగా కూర్చున్న స్త్రజ్కోవ్, పెదిమలు తడుపుకుంటూ మ్యేప్‌కేసి చూసేడు

"బుల్గాకోవ్ చెప్పిందే సరి "

ఆ రోజున మొదట పావెలూ వగైరాలతో మాటాడిన యెర్మాచెంకో తల అడ్డంగా తిప్పేడు

"ఈ దళాన్ని మనం చేర్చింది ఎందుకేం ? ఒక్కమాటేనా చెయ్యి కలపకుండా జర్మన్లకు దూరంగా పోతుండడానికా? వాళ్ళతో ఇక్కడ కలబడ్డం మంచిదని నా అభిప్రాయం ఊరికే పరుగెత్తడం అసహ్యంగా వుంది నన్నడుగుతే ఇక్కడే నిలబడి యుద్ధం చెయ్యాలంటాను " యెర్మాచెంకో ఆవేశంతో లేచి గదిలో పచారు ప్రారంభించేడు బుల్గాకోవ్ అతనివంక అనంగీకారంగా చూసేడు

యెర్మాచెంకో ! మనం కాస్త బుర్రవుపయోగించాలి ఓడిపోతామని తెలిసీ, సర్వనాశనం అవుతుందని ఎరిగీ మనవాళ్ళని యుద్ధంలోకి పంపకూడదు అది వర్ఠి తెలివి తక్కువ ఒక డివిజన్ సైన్యం భారీ ఫిరంగులూ, సాయుధ శకటాలతో మన వెంటబడింది చిన్నపిల్లలాగ మొండితనం చేయడం మంచిదికాదు కామ్రేడ్ యెర్మాచెంకో ! ఇంక నిర్ణయం అయిపోయినట్లే రేపు ప్రొద్దునే నగరం వొదిలి పోతాం ఇంక తర్వాత విషయం పౌరసంబంధాలు గురించి

" మనమే అందరికన్నా చిట్టచివర పోతున్నాం జర్మనీవాళ్ళ వెనక భాగంలో పని చేసేవాళ్ళని ఏర్పాటు చేసే బాధ్యత మనదే ఇదో పెద్దజంక్షను పట్టణంలో రెండు రైలుస్టేషన్లున్నాయి రైల్వేలో నమ్మకంగా పనిచెయ్యిగల కామ్రేడ్‌ని చూడాలి ఆ పని చేసేటందుకు మనిషిని ఆలోచిద్దాం మీ దృష్టిలో ఎవరన్నా వున్నారా?"

"కళాసీ ఫ్యోడోర్ జకరయ్‌ను వదలడం మంచిది " అన్నాడు యెర్మాచెంకో

"ముఖ్యమైనది అతడిక్కడివాడు పైగా ఫిట్టర్ పని తెలిసినవాడు, మెకానిక్ అందుచేత స్టేషన్‌లో ఏదో పని సంపాధించుకోగలడు ఫ్యోడోర్ మనదళంలో వుండగా ఎవ్వరూచూడలేదు ఈవేళ రాత్రికిగాని ఇక్కడికిరాడు నిదానంగల మనిషి ఎనిచక్కగా జరుగుతుంది అతడే సరయినవాడు "

బుల్గాకోవ్ అంగీకరించేడు

"ఔను బాగా చెప్పేవు మీ కేమన్నా అభ్యంతరం వుందా?

"లేదు అయితే అదీ తేలిపోయినట్లే జకరయ్‌కి కొంత డబ్బూ, పని సాగించడానికి అవసరమయ్యే కాగితాలూ ఇచ్చిపోదాం ఇంకొక్కటుంది పట్టణంలో నిలవవున్న తుపాకుల మాటేమిటి? ఇంచుమించు ఇరవై వేల రైఫిళ్ళున్నాయి జార్ ప్రభుత్వం జాగ్రత్త చేసింది వాటిమాటే అంతామరిచేరు వాటి నో రైతు మకాం పాకలో దాచేరు ఆ రైతు వాటిని వొదుల్చుకొందామని నాకామాట కాస్తా చెవినేసేడు వాటిని జర్మన్లకి వదలవద్దు తగల పెట్టేద్దాం తెల్లారేలోపున ఆ పని పూర్తవాలంటే ఇప్పుడే ప్రారంభించాలి ఆ పాకకినిప్పుపెడితే చుట్టు ప్రక్కల ఇళ్ళు కూడా తగులడతాయోమో అదో ఇబ్బంది ఆ పాక బీదాబిక్కీ వుండేచోట

వూరు చివరుంది ” స్త్రజ్కోవ్ ఈమారు కదిలేడు భారీ అయిన మనిషి. అతని గడ్డం కొన్ని వారాలుగా కత్తి మొహం చూసినట్లులేదు మనిషి మంచి దృఢకాయుడు

“ఎందుకు తగులబెట్టడం పట్టణంలో పంచి పెట్టేద్దాం ”

బుల్గాకోవ్ చటుక్కున అతనివేపు తిరిగేడు

“అద్భుతమైన ఆలోచన కార్మికులందరికీ, అడిగిన వారికల్లా ఇచ్చేద్దాం జర్మనువాళ్ళ మీద కసితీర్చుకొనేటందుకు చేతుల్లో ఏదన్నా వుండనేనా వుంటుంది వాళ్లు ఎన్ని అఘాయిత్యాలు చేయాలో అన్నీ చేస్తారు సమయం రాంగానే మనవాళ్లు తుపాకీ తియ్యడానికి వుంటుంది స్త్రజ్కోవ్ చెప్పిందే బాగుంది తుపాకులు పంచిపెడదాం చుట్టు ప్రక్కల పల్లెల్లో ఇవ్వడం కూడా మంచిది రైతులు జాగ్రత్త పెడతారు జర్మనీవాళ్లు చేతికందినదల్లా పట్టుకుపోవడం ప్రారంభించి నప్పుడు చేతిలో ఆయుధ వుండడం ఎందుకేనా మంచిది ’

బుల్గాకోవ్ ఆనందపడ్డాడు

ఏమంటారన్నట్లు మిగిలిన వాళ్ళ వేపు చూసేడు

“ఆయుధాలు పంచిపెడదాం” కార్మిక యువకుడు ఆ ప్రతిపాదనను సమర్థించేడు

“అయితే అల్లాగేచేద్దాం ”

* * *

మర్నాడు ప్రొద్దుటే పావెల్ ఎలక్ట్రిక్ స్టేషన్ నుంచి తిరిగివస్తూ పట్టణం అంతా మహా హడావిడిగా వుండడం గమనించేడు

వెళ్ళిన కొద్దీ ఒకటే జనరద్దీ ప్రతివారి భుజానా ఒకటీ, రెండూ, ఒక్కొక్కప్పుడు మూడు కూడా రైఫిళ్లున్నాయి అదంతా ఏమిటో అతనికి అర్థంకాలేదు హడావిడిగా ఇంటికి పరుగెత్తేడు లెస్జింకీల ఇంటివద్ద యెర్మాచెంకో గుర్రం ఎక్కబోతూ కనిపించేడు

పావెల్ ఇంట్లోకి పరుగెత్తేడు కాళ్ళూ చేతులూ మొహం కడుక్కున్నాడు ఆర్టెమ్ ఇంకా ఇంటికిరాలేదని తల్లి చెప్పింది ఆ మాట పూర్తిగా వినిపించుకోకుండానే పట్టణం రెండో మూలనున్న సెర్జీబ్రూజక్ ఇంటికి పరుగెత్తేడు

సెర్జీ తండ్రి ఇంజన్ డ్రైవర్‌కి అసిస్టెంటు వాళ్ళకో చిన్నయిల్లూ, చేరెడునేలా వున్నాయి

పావెల్ వెళ్ళేసరికి సెర్జీఇంట్లోలేదు వాళ్ళమ్మ లావుగా పాలిపోయినట్లున్న మొహం ఆవిడా పావెల్ వైపు ఎంతో రుసరుసలాడుతూ చూసింది

"వాడెక్కడికిపోయేడో దేవుడికి తెలియాలి ఇంకా సరిగ్గా తెల్లవారనేనాలేదు పిశాచం పూనినవాడిలా పరుగెత్తేడు ఎక్కడో రైఫిళ్ళు పంచి పెడుతున్నారట అక్కడికే పోయేడనుకుంటున్నాను మహాపెద్ద వీరాధివీరులై పోయేరు నాలుగు వుతికితే తప్పు చెప్పిన మాట వినేలా లేరు

సెర్గీ తల్లిమాటలింకా ఆమె నోట్లో వుండగానే పావెల్ వీధి కడ్డంవడి పరుగెత్తిపోతున్నాడు

పెద్దబజారులోకి వెళ్ళేసరికి ఒక అతను రెండు భుజాల మీదా రెండు రైఫిళ్లు పెట్టుకొని ఎదురయ్యేడు

ఎమండి ! అ వెక్కడివి?"

వెర్ఖోవినాలో పంచిపెడుతు.న్నారు

పా.ఎల్ మళ్ళీ పరుగు లంకించుకున్నాడు రెండు వీధుల అవల ఒక కుర్రవాడు ..రు 'గా ;ండే రైఫిల్ ..ఒటి ఈడ్చుకొంటూ వస్తున్నాడు

ఇదెక్కడిదిరా ?'

'నిన్న వచ్చినవాళ్ళు ఆదిగో అ న్కూలు కెదురుగావున్న ఇంటిదగ్గర పంచిపెడుతున్నారు కాని అయిపోయేయి ఇంకేమీలేవు రాత్రంతా పంచి పెడుతూనే వున్నారు ఇంకక్కడ పట్టి పట్టెలు మాత్రం వున్నాయి కాని, నేను.దీనితో రెండు సంపాందించేను" అన్నాడు ఆ కుర్రవాడు సగర్వంగా

"నీకు రెండెందుకోయ్ ! తే ఇల్లాతే ఇది నాకు

పావెల్ కుర్రవాడి చేతిలోంచి తుపాకీ లాక్కున్నాడు

కుర్రాడికి మహాకోపం వచ్చింది పావెల్ మీదికి ఉరకబోయేడు కాని, అతడు వెనక్కి జరిగి సన్నీ మీదికి తిప్పేడు

"జాగ్రత్త ! గుచ్చుకొంటుంది "

ఏమీ చెయ్యలేక ఆ కుర్రాడు ఏడుస్తూ వెళ్ళిపోయేడు పావెల్ బ్రహ్మానందపడుతూ ఇంటికెళ్ళేడు గుమ్మంలోంచి వెళ్ళకుండా ఇంటివెనక కంచెదాటి తిన్నగా పాకలో కెళ్ళేడు వెనుపట్టె మీద కనబడకుండా దాచి, దిగివచ్చేడు చేతులు దులుపుకొని, నవ్వుకొంటూ ఇంట్లో అడుగుపెట్టేడు

* * *

ఆరోజున సాయంకాలంలో ఎంతో ఆనందమయంగా వుంది పావెల్ ఇంటిముందున్న కర్రదుంగల మీద చాలమంది పడుచువాళ్ళు చేరేరు పొరుగింటి తాపీ మేస్త్రీ కూతురు గాలోచ్కా వాళ్ళల్లో మహాహుషారుగావుంది

ఆవిడంటే పావెల్‌కు కాస్త భయం ఆమెకు నోటి చురుకు ఎక్కువ అతని ప్రక్కన కూర్చుని కౌగిలించుకొని పకాపకానవ్వుతూంటుంది

"ఆకార్డియన్ ఎంతబాగా వాయిస్తావు? కాస్త చిన్నవాడివై పోయేవుగాని, నిన్ను పెళ్ళి చేసుకొనేదాన్నే, ఆకార్డియన్ వాయించేవాళ్ళంటే నాకెంతో యిష్టం"

పావెల్‌కు ఎంతో సిగ్గేసింది చీకటిపడిపోయింది కనకగాని, మిగిలిన వాళ్ళు చూస్తే ఆటపట్టించేవారే కొంచెం పక్కకి జరిగేడు కాని, ఆమె వదలలేదు

"మహదొడ్డవాడివే అల్లాపారిపోతావేమిటి? అంటూ ఆమె పకపక నవ్వింది ఆమె రొమ్ములు అతని భుజాన్ని గట్టిగా వెచ్చగా అదుముకొన్నాయి పావెల్ మనస్సు ఎల్లాగో అయిపోయింది వాకిట్లో జనం అంతా గొల్లున నవ్వుతున్నారు

మారూస్యావచ్చి పావెల్‌ని అడుకొంది

"మనస్సుకలిచివేసే పాటనేదన్నాపాడు పావెల్"

పావెల్ అంగుళులు ఆకార్డియన్ మెట్లమీద సున్నితంగా ✓
ఒక జానపదగీతం సాయంకాలపు పిల్లగాలులలో తే

మధ్యలో ఆర్టెమ్ కంఠం వినిపించింది

"పావ్కా"

ఆకార్డియన్ ఆపి పావెల్ భుజాన వేసుకొన్నాడు

"పోవాలి నన్ను పిలుస్తున్నాడు"

మాట పూర్తి చేయకుండానే పావెల్ ఇంట్లోకి పరుగెత్తేడు

గదిలో తన అన్నతోపాటు మరో ఇద్దరు కూర్చున్నారు వారిలో ఒకడు ఆర్టెమ్ స్నేహితుడు రోమన్ మరొక రెవరో కొత్తవాడు

"మనం ఇప్పుడనుకున్నాం మా తమ్ముడు వీడే" అని కొత్త వ్యక్తికి పరిచయం చేసేడు

"పావ్కా ! మీ పవర్ స్టేషన్‌లో ఎలక్ట్రీషియన్ జబ్బుగావున్నాడని చెప్పేవు కదూ ? పని బాగా చేతనైన వాడున్నాడు. కావాలేమో తెలుసుకో. ఆడిగిచెప్తావు కదూ."

కొత్తవ్యక్తి మధ్యలో అందుకున్నాడు.

"అదంతా అనవసరం. ఇతనితో వెళ్ళి, ఆ యజమానితో నేనే మాట్లాడేస్తే తీరిపోతుంది."

"వాళ్ళకి మనిషి కావలసినమాట నిజమే. స్టాంకో విచ్ జబ్బుగా వుండడం చేత ఈ వేళ స్టేషన్‌లో యంత్రాలు కదలడంలేదు. యజమాని రెండు మాట్లు ఎవరన్నా ఆ పని తెలిసినవాళ్ళన్నారేమోనని అడిగి తిరిగి వెళ్ళేడు. బొగ్గేసే వాడొక్కడినీ పెట్టుకొని యంత్రం చేత పనిచేయించడానికి భయపడ్డాడు. ఎలక్ట్రీషియనుకి టైఫస్ తగిలింది."

"ఇహనేం. తీరేపోయింది. రేపుప్రొద్దున్నే పనా[illegible]

"అల్లాగే."

[illegible] ఆతని మిత్రుడు [illegible] పట్టలేదు. కత్రా కంపా, చెత్తా చెదారమూ పడేసే [illegible]తున్న ఒక పాత పాకలో ఓ మూల బాగాలోతుగా గొయ్యి తీసేడు. వాడు సరికొత్త [illegible] మూడు పట్టుకొచ్చేడు. వాటిని పాతగుడ్డల్లో చుట్టబెట్టి పాతేసి ఆ ప్రదేశంలో అంతా [illegible]దనుగా తొక్కేసేడు.

* * *

జుకరయ్ పవర్ స్టేషనులో పనికి కుదిరి నెలరోజులు పైగా అయింది. ఆతనితో [illegible]ల్‌కు గాఢమైన స్నేహం కుదిరింది. ఆతడు డైనమో ఎల్లా తయారయిందీ. ఎల్లా [illegible] నేర్పేడు.

[illegible] కుదిరింది. పని లేనిరోజుల్లో అర్టెమ్ ఇంటికి [illegible] వినేవాడు. చిన్న [illegible]

"జర్మన్లొస్తున్నారు" — అనేవార్త వాళ్ళకి ముందే [illegible] పట్టణం అంతా పాకింది. [illegible] కదిలించినట్లు పట్టణం అంతా కలతపడింది. ఆ జర్మన్ రాక్షసులు ఎప్పుడో రావడం [illegible] అప్పుడే వచ్చేశారు. పట్టణంలో అడుగుపెట్టేరు.

బాగా లేత ఆకుపచ్చరంగు యూనిఫారాలు తొడిగేరు. రైఫిళ్ళు సర్వ సిద్ధం[illegible] పట్టుకొన్నారు. వాని చివరన వెడల్పాటి కత్తుల్లాంటి సన్నీలు తగిలించివున్నాయి. బరువై[illegible] ఉక్కుటోపీలు పెట్టుకొన్నారు. వీపుల్ని పెద్దపెద్ద మూటలు మోస్తున్నారు. అంతూపొంత[illegible] లేకుండా ఓ ప్రవాహంలాగా వాళ్ళు స్టేషన్లోంచి పట్టణంలోకి వచ్చేరు.

ఆరోజున సాయంకాలంలో ఎంతో ఆనందమయంగా వుంది పావెల్ ఇంటిముందున్న కర్రదుంగల మీద చాలమంది పడుచువాళ్ళు చేరేరు పొరుగింటి తాపీ మేస్త్రీ కూతురు గాలోచ్కా వాళ్ళల్లో మహాహుషారుగావుంది

ఆవిడంటే పావెల్‌కు కాస్త భయం ఆమెకు నోటి చురుకు ఎక్కువ అతని ప్రక్కన కూర్చుని కౌగిలించుకొని పకాపకానవ్వుతూంటుంది

"ఆకార్డియన్ ఎంతబాగా వాయిస్తావు? కాస్త చిన్నవాడివై పోయేవుగాని, నిన్ను పెళ్ళి చేసుకొనేదాన్నే, ఆకార్డియన్ వాయించేవాళ్ళంటే నాకెంతో యిష్టం "

పావెల్‌కు ఎంతో సిగ్గేసింది చీకటిపడిపోయింది కనకగాని, మిగిలిన వాళ్ళు చూస్తే ఆటపట్టించేవారే కొంచెం పక్కకి జరిగేడు కాని, ఆమె వదలలేదు

"మహదొడ్డవాడివే అల్లాపారిపోతావేమిటి? అంటూ ఆమె పకపక నవ్వింది ఆమె రొమ్ములు అతని భుజాన్ని గట్టిగా వెచ్చగా అదుముకొన్నాయి పావెల్ మనస్సు ఎల్లాగో అయిపోయింది వాకిట్లో జనం అంతా గొల్లున నవ్వుతున్నారు

మారూస్యావచ్చి పావెల్‌ని అదుకొంది

"మనస్సుకలిచివేసే పాటనేదన్నాపాడు పావెల్ "

పావెల్ అంగుళులు ఆకార్డియన్ మెట్లమీద సున్నితంగా నృత్యం చేసేయి మధురమైన ఒక జానపదగీతం సాయంకాలపు పిల్లగాలులలో తేలుతూ వినిపించింది

మధ్యలో ఆర్టెమ్ కంఠం వినిపించింది

"పావ్కా"

ఆకార్డియన్ ఆపి పావెల్ భుజాన వేసుకొన్నాడు

"పోవాలి నన్ను పిలుస్తున్నాడు "

మాట పూర్తి చేయకుండానే పావెల్ ఇంట్లోకి పరుగెత్తేడు

గదిలో తన అన్నతోపాటు మరో ఇద్దరు కూర్చున్నారు వారిలో ఒకడు ఆర్టెమ్ స్నేహితుడు రోమన్ మరొక రెవరో కొత్తవాడు

"మనం ఇప్పుడనుకున్నాం మా తమ్ముడు వీడే " అని కొత్త వ్యక్తికి పరిచయం చేసేడు

"పావ్కా ! మీ పవర్ స్టేషన్‌లో ఎలక్ట్రీషియన్ జబ్బుగావున్నాడని చెప్పేవు కదూ ? పని బాగా చేతనైన వాడున్నాడు కావాలేమో తెలుసుకో అడిగిచెప్తావు కదూ "

కొత్తవ్యక్తి మధ్యలో అందుకున్నాడు

"అదంతా అనవసరం ఇతనితో వెళ్ళి, ఆ యజమానితో నేనే మాట్లాడేస్తే తీరిపోతుంది "

"వాళ్ళకి మనిషి కావలసినమాట నిజమే స్టాంకో విచ్ జబ్బుగా వుండడం చేత ఈ వేళ స్టేషన్‌లో యంత్రాలు కదలడంలేదు యజమాని రెండు మాట్లు ఎవరన్నా ఆ పని తెలిసినవాళ్ళున్నారేమోనని అడిగి తిరిగి వెళ్ళేడు బొగ్గేసే వాడొక్కడినీ పెట్టుకొని యంత్రం చేత పనిచేయించడానికి భయపడ్డాడు ఎలక్ట్రీషియనుకి టైఫస్ తగిలింది "

"ఇహనేం తీరేపోయింది రేపుప్రొద్దున్నే వస్తాను ఇద్దరం కలిసేపోదాం "

"అల్లాగే "

పావెల్‌వంక కొత్తమనిషి ఎంతో పరిశీలనగా చూసేడు ఆ చూపులతో పావెల్‌కు ఎలాగో అనిపించింది కొత్తమనిషి బూడిదరంగు పొడుగు కోటు తొడుక్కున్నాడు దానిని బొత్తాలు పైనుంచి క్రిందకల్లా బిగించేడు అది సరిగ్గా సరిపడదు కాబోలు వీపుమీద-కుట్లు పిటపిటలాడుతున్నాయి మెడ ఆంబోతు మెడలాగ మంచి బలంగా వుంది మనిషిని చూస్తేనే మంచి బలిష్టుడనిపిస్తుంది

ఆర్టెమ్ అతనిని గుమ్మందాక సాగనంపేడు.

"మరి దిగబడు జకరయ్ ! రేపు వెళ్ళిరా "

* * *

పార్టిజాన్ దళం వెళ్ళిపోయిన మూడు రోజులకి జర్మనులు పట్టణంలో అడుగు పెట్టేరు

"జర్మన్లొస్తున్నారు" అనేవార్త వాళ్లకి ముందే పట్టణం అంతా పాకింది చెదపుట్ట కదిలించినట్లు పట్టణం అంతా కలతపడింది ఆ జర్మన్ రాక్షసులు ఎప్పుడో రావడంకాదు, అప్పుడే వచ్చేశారు పట్టణంలో అడుగుపెట్టేరు

బాగా లేత ఆకుపచ్చరంగు యూనిఫారాలు తొడిగేరు రైఫిళ్ళు సర్వ సిద్ధంగా పట్టుకొన్నారు వాని చివరన వెడల్పాటి కత్తుల్లాంటి సన్నీలు తగిలించివున్నాయి బరువైన ఉక్కుటోపీలు పెట్టుకొన్నారు వీపుల్ని పెద్దపెద్ద మూటలు మోస్తున్నారు అంతూపొంతూ లేకుండా ఓ ప్రవాహంలాగా వాళ్ళు స్టేషన్‌లోంచి పట్టణంలోకి వచ్చేరు

నగరమధ్యంలో వున్న చౌక్‌లోకి జర్మన్ సేనలు చేరేయి బ్యాండ్ మోగింది కాస్త ధైర్యంవున్న నగరవాసులు నలుగురూ ఆ చుట్టూచేరేరు

(1) నగర ప్రజలంతా తమ దగ్గరున్నతుపాకులనూ, ఇతర ఆయుధాలనూ ఇరవై నాలుగు గంటలలోపున వప్పచెప్పాలి, ఈ ఆజ్ఞ మీరితే కాల్చి చంపుతాము

ఇది నా యాజ్ఞ

(2) పట్టణంలో సైనిక శాసనం ప్రకటించబడింది రాత్రి ఎనిమిదిగంటలు దాటేక వీధుల్లో ఎవరూ తిరగకూడదు

మేజర్ కెర్ఫ్

పట్టణ సేనా నాయకుడు

వెనకటి రోజుల్లో పురపాలక సంఘంవున్న భవనంలోనే విప్లవానంతరం నగర సోవియట్ కార్యాలయం పెట్టేరు ఇప్పుడు దానినే జర్మన్ సేనాధిపతి తన కార్యాలయంగా వుపయోగించేరు గుమ్మంలో ఒక సైనికుణ్ణి కాపలా పెట్టేరు ఆ భవనం వెనకవేపు సావిట్లో ప్రజలు స్వాధీనపరిచే ఆయుధాలను జాగ్రత్తపెట్టడానికి ఏర్పాట్లు చేసేరు

కాల్చి చంపేస్తామనేసరికి భయపడి పౌరులు తమవద్దనున్న ఆయుధాలన్నింటినీ తేవడం ప్రారంభించేరు పెద్దవాళ్ళెవరూ రావడం లేదు చిన్నపిల్లలూ, పడుచువాళ్ళూ పట్టుకొస్తున్నారు జర్మన్లెవ్వరినీ పట్టుకోలేదు

స్వయంగా పట్టుకురావడానికి ఇష్టంలేని వాళ్ళు ఎవరూ చూడకుండా తమ యింట్లో వున్న ఆయుధాల్ని రాత్రిపూట రోడ్డుమీదపారేసి ఏమీ ఎరగనట్లూరుకొంటున్నారు ప్రొద్దుటే జర్మన్ గస్తీదార్లు వాటిని పోగుచేసి బళ్ళలోవేసి కమాండరు కార్యాలయానికి చేరేస్తున్నారు

మధ్యాహ్నం ఒంటగంటకు సేనాధిపతి ఇచ్చిన గడువు పూర్తి అయింది వసూలయిన తుపాకులు లెక్కచూసేరు పద్నాలుగువేలు లెక్కతేలేయి అంటే ఇంకా ఆరువేల దాగేయన్నమాట వరుసపెట్టి సోదాలు ఆ కొస నుంచి ఈ కొసకు సాగించేరు కాని లాభం లేకపోయింది

మర్నాడుదయమే ఇద్దరు రైల్వేకార్మికుల్ని తీసుకుపోయి యూదుల గోరీల దొడ్డిదగ్గర నిల్చోపెట్టి కాల్చేసేరు వాళ్ళ యిళ్ళలో తుపాకులు దొరికేయి

* * *

సేనానాయకుడి ఆజ్ఞ వినగానే ఆర్టెమ్ హడావిడిగా ఇంటికి వచ్చేడు వాకిట్లో పావెల్ కనిపించేడు రెక్క పట్టుకొని నిలేసేడు

"తుపాకులున్నా ఏవన్నా తెచ్చావా?"

తాను తెచ్చిన తుపాకీనిగురించి ఎవ్వరికీ చెప్ప:ాడదనుకొన్నా, పావెల్ అన్నగారివద్ద అబద్ధం ఆడలేకపోయేడు అన్నీ చెప్పేసేడు

ఇద్దరూ పెరటిపాకలోకెళ్ళేరు వెనుపట్టె వెనుక దాచిన రైఫిల్‌ను దింపేరు ఆర్టెమ్ దాని చివరవున్న సన్నీనీ, మొదట వున్న బోల్టునీ తీసేసేడు బేరల్ పట్టుకొని బలం కొద్దీ కోరడి రాటని పెట్టి బాదేడు రైఫిల్ మడమ తుంపులయిపోయింది దానిని దొడ్డికావలవున్న ఖాళీజాగాలో విసిరిపారేసేడు బైనెట్‌నీ, బోల్డ్‌నీ పాకీగొతిలో పారేసేడు

వాళ్ళిద్దరూ పెరట్లోంచి ఇంట్లోకి వస్తూంటే లెస్జింకీల గుమ్మంలో బండి ఆగింది లాయరు లెస్జింకీ, భార్యా, ఇద్దరు పిల్లలు నెల్లీ, విక్టరూ బండిదిగేరు

"మళ్ళీ పక్షులు గూటికి చేరుకుంటున్నాయి వీళ్ళ దుంపతెగ ! ఇంక నానా అల్లరీ ప్రారంభిస్తారు " అంటూ ఆర్టెమ్ గొణుక్కున్నాడు

ఆ రోజంతా రైఫిల్ పోయినందుకు పావెల్ విచారంగానే వున్నాడు అతని మిత్రుడు సెర్జీమాత్రం తన రైఫిల్‌ను బయట పెట్టలేదు కర్రా కంపా, చెత్తా చెదారమూ పడేసే కూలిపోతున్న ఒక పాత పాకలో ఓ మూల బాగాలోతుగా గొయ్యి తీసేడు వాడు సరికొత్త రైఫిళ్ళు మూడు పట్టుకొచ్చేడు వాటిని పాతగుడ్డల్లో చుట్టబెట్టి పాతేసి ఆ ప్రదేశంలో అంతా చదనుగా తొక్కేసేడు

* * *

జకరయ్ పవర్ స్టేషనులో పనికి కుదిరి నెలరోజులు పైగా అయింది అతనితో పావెల్‌కు గాఢమైన స్నేహం కుదిరింది అతడు డైనమో ఎల్లా తయారయిందీ ఎల్లా పనిచేసేదీ నేర్పేడు

జకరయ్‌కి పావెల్ మీద అభిమానం కుదిరింది పని లేనిరోజుల్లో ఆర్టెమ్ ఇంటికి తప్పకుండా వస్తున్నాడు ముసలమ్మ ఇంటిగొడవలన్నీ చెప్తూంటే ఓపిగ్గా వినేవాడు చిన్న కొడుకు చేసే చిలిపిపనులకు గురించి ఆమె మహావిచారం తెలిపేది జకరయ్ మంచి ఆలోచనాపరుడు ఓపిక గలవాడూను అతనితో మాట్లాడితే మేరియా యాకొవ్ లేవ్నాకు ఎంతో సంతృప్తి అనిపించేది మనసుమీది బరువు తీసేసినట్లనిపించేది ఒక్క గడియసేపు తన వ్యధలన్నీ మరచిపోయేది

పవర్ స్టేషన్ దొడ్డిలో నిలవచేసిన కఱ్ఱలాట్లమధ్యగా పోతూంటే ఓ రోజున పావెల్‌ను జకరయ్ ఆపేడు

“నీకు పేచీయంటే మహాయిష్టమటగా ? మీ అమ్మ చెప్పింది కోడిపుంజులా ప్రతివాళ్ళ మీదికీ వెడతావట ”

ఆ మాటంటూ జకరయ్ చిరునవ్వు నవ్వేడు

“పేచీకోరుతనం వుండడం తప్పేంకాదు కాని, ఎవరితో, ఎందుకు పేచీపడాలో తెలిసివుండాలి ”

జకరయ్ వేళాకోళం చేస్తున్నాడో, నిజంగానే అంటున్నాడో పావెల్‌కి అర్థం కాలేదు

జకరయ్ అక్కడికక్కడే బాక్సింగ్ మీద చిన్నపాఠం చెప్పేడు

ఆ విద్య పావెల్‌కు అంతత్వరగా పట్టుబడలేదు చాల మాట్లు జకరయ్ గుద్దులకు పడిపోయాడు అయినా పట్టుదల వదలకుండా నేర్చుకున్నాడు

* * *

ఒక రోజున పావెల్ అప్పుడే క్లిమ్‌కా ఇంటినుంచి వచ్చేడు ఏమీ చెయ్యడానికి కనబడలేదు వెళ్ళి పెరట్లో మూలగావున్న షెడ్డుమిద్దెపై నెక్కేడు అక్కడ కూర్చోడం అంటే ఆతడికి చిన్నప్పటినుంచీ మహాసరదా షెడ్డుచుట్టూ చెఱ్ఱీచెట్లు గుబురుగా పెరిగివున్నాయి కనక దానిమీద కూర్చుంటే ఎవ్వరూ చూడకుండా చుట్టూవున్న పెరళ్ళలో ఏం జరుగుతున్నా చూడొచ్చు

షెడ్డును ఆనుకొనే లెష్జింకీల పెరడువుంది ఆ పెరడూ, ఇంట్లో కొంత భాగమూ మిద్దెనుంచి చూస్తే కనిపిస్తుంది పావెల్ అడ్డంగావున్న చెట్టు కొమ్మలు తప్పించి అటు చూసేడు, గుమ్మంలో ఒక బండివుంది లెష్జింకీల యింట్లో జర్మన్ లెఫ్టినెంట్ ఒకడు మకాం చేస్తున్నాడు అతని పనివాడు యజమాని దుస్తుల్ని దుమ్ము దులుపుతున్నాడు

ఇదివరకే లెఫ్టినెంట్ ఆ గుమ్మాన వస్తూపోవడం పావెల్ చాలామార్లు చూసేడు లెఫ్టినెంట్ లావుగా, పొట్టిగా వుంటాడు ఎఱ్రటి మొగం, కత్తిరించిన చిన్నమీసం పిన్స్ నెజ్ పెడతాడు నెత్తిన మెరుస్తున్న టోపీ గుమ్మానికి పక్కనున్న గదిలోనే అతడుంటాడు గదికి తోట వేపున కిటికీవుంది షెడ్డుమిద్దెనుంచి చూస్తే ఎదురుగావున్న కిటికీలోంచి గది అంతా కనిపిస్తుంది

టేబిల్ వద్ద కూర్చుని లెఫ్టినెంట్ ఏదో వ్రాసుకొంటూ కనబడ్డాడు ఆ కాగితం తీసుకొని గదిబయటికి వచ్చేడు అది పని వాడి చేతిలో పెట్టి తోటలోంచి గేటు వేపు బయలు దేరేడు చలవపందిరి దగ్గరకొచ్చి ఒక్క క్షణం నిలబడి ఎవరితోనో మాట్లాడేడు ఓ నిమిషం పోయేక లెస్జింకీ కూతురు నెల్లీ బయటికి వచ్చింది లెఫ్టినెంట్ ఆమె చెయ్యిపట్టుకున్నాడు ఇద్దరూ గేట్లోంచి వీధిలోకి వెళ్ళేరు

కొంచెంసేపున్నాక లెఫ్టినెంటు బంట్రోతు గదిలో కెళ్ళేడు దులుపుతున్న యూనిఫారం చిలకకొయ్యని తగిలించేడు కిటికీ తలుపులు బారుగా తెరిచి గది అంతా సర్దేడు ఆ పని పూర్తి అయ్యేక గది తలుపులు మూసి ఎక్కడికో బయలు దేరేడు

కిటికీకి ఎదురుగావున్న టేబిల్ మీద బెల్టూ, దాని ప్రక్కన మెరుస్తున్న వస్తువొకటీ పావెల్‌కి కనిపించాయి

అదేమిటో చూడాలనిపించింది నెమ్మదిగా చప్పుడు చేయకుండా చెట్టు కొమ్మలమీదుగా లెస్జింకీల పెరట్లోకి దిగేడు వొంగి వొదిగి పెరటికడ్డంబడి పరుగెత్తేడు టేబిల్ హోల్డర్ మేలురకం రివాల్వరు కనిపించింది

ఒక్క నిముషం స్తంభించిపోయేడు కొంత సేపు తటపటాయించేడు కాని, మంచి రివాల్వరును వొదిలిపెట్టాలనిపించలేదు కిటికీలోకెక్కి రివాల్వరు అందుకున్నాడు హోల్డరక్కడే పారేసేడు క్షణంలో పరుగెత్తివచ్చి చెట్టుమీదుగా మిద్దె ఎక్కేశాడు దూరాన గుర్రాల శాలలో సైసుతో లెఫ్టినెంట్ బంట్రోతు మాట్లాడుతూ కనిపించేడు పెరడంతా నిశ్శబ్దంగా వుంది పావెల్ చడీచప్పుడూ లేకుండా తన పెరట్లోకి దిగి ఇంట్లోకి వెళ్ళేడు

తల్లి వండుతూంది ఆమె తిరిగైనా చూడలేదు

పెట్టె వెనకాలనున్న పాతగుడ్డ ఒకటితీసి కోటు జేబులో కుక్కుకున్నాడు రెండోకంటివాడి కనబడకుండా ఇంట్లోంచి బయటికి వచ్చేడు వాకిలి గేటులోంచి వెళ్ళకుండా కోరడిమీద ఎక్కి బయటికురికేడు రోడ్డు తిన్నగా చిట్టడవి కేసి బయలుదేరేడు పరుగెత్తుతూంటే జేబులో బరువుగా ఉన్న రివాల్వరు కాళ్ళకు అడ్డుపడకుండా ఎత్తిపట్టుకొని అడవి దగ్గరలో వున్న ఇటికావం చేరుకోన్నాడు

ఆవం దగ్గరెవరూలేరు పేర్చిన ఆవం కూలిపోయివుంది కానులన్నీ పడిపోయేయి ఇటికలు చెల్లాచెదురుగా పడి, పాచి మొలచి వున్నాయి పావెలూ, అతని స్నేహితులిద్దరూ తప్ప దాని చుట్టుప్రక్కలకు కూడా ఎవరూపోరు వాళ్ళు ఆటలకు ఆచోటు ఏరుకొన్నారు ఆ చుట్టుప్రక్కల ప్రదేశాలన్నీ అతనికి కొట్టిన పిండే

* * *

లెస్లింకీల యిల్లంతా చాల అల్లకల్లోలంగా వుంది

తన ఆయుధం కనబడకపోయేసరికి లెఫ్టినెంట్ తన బంట్రోతు నడిగేడు వాడు గది అంతా వెతికి ఎవరో ఎత్తుకుపోయి వుంటారన్నాడు ఆ మాట వినేసరికి లెఫ్టినెంట్ తామసం పట్టలేక శక్తి కొద్దీ ఊచిపుచ్చుకొని ఒక్క లెంపకాయ కొట్టేడు ఆ దెబ్బకి కళ్ళు తిరిగిపోతున్న బంట్రోతు ఎటెన్షన్‌లో నిల్చోక తప్పలేదు

లాయర్ని పిలిపించేరు ఆయన ఆ వార్త వినగానే చాలా మండిపడ్డాడు తన యింట్లో అటువంటి అపచారం జరిగినందుకు క్షమార్పణ చెప్పుకొన్నాడు

పొరుగింటివాళ్ళు దొంగిలించివుంటారని విక్టర్‌లెస్లింకీ అందించేడు వాడి అనుమానం పావెల్ కోర్చాగిన్ మీదికిపోయింది కొడుకు అనుమానాన్ని వకీలు వెంటనే లెఫ్టినెంటుకు చెప్పేడు చెప్పడం తరువు సోదా జరిగింది

కాని ఏమీ దొరకలేదు ఆదిచూసేక ఎంత ప్రమాదమైన పనులు చేసినా ఒక్కొక్కప్పుడూ ఏమీ బాధలేకుండా బయటపడవచ్చునని పావెల్‌కి ధైర్యం కలిగింది

# ప్రకరణం 3

తోన్యా కిటికీ దగ్గర నిలబడి గాలికి వూగుతున్న పోస్టర్లవంక దీక్షగా చూస్తుంది చిన్నప్పుడెప్పుడో పుట్టిపెరిగిన్న ఈ ప్రాంతానికి మళ్ళీ వచ్చి అప్పుడే ఏడాది అయింది నిన్న వెళ్ళి ఈవేళ తిరిగొచ్చినట్లేవుంది

తాను చదువుతున్న నవల చేతబట్టుకొని, తలుపు తీసుకొని వరండాలోకి వచ్చింది మెట్లుదిగి తోటలోకి వెళ్ళింది నెమ్మదిగా వికెట్‌గేట్ తోసుకొని పవర్ స్టేషన్‌కు నీళ్ళుపంపే కోనేరు కేసి నడిచింది

బ్రిడ్జి దాటింది రోడ్డు కిరుప్రక్కలావున్న చెట్లను చూస్తూ నడుస్తుంది కుడి చేతివేపున కోనేరుంది దాని గట్ల వెంబడి రెల్లూ, జమ్మూ దట్టంగా పెరిగివుంది రోడ్డుకి ఎడంవేపున అడవి

క్వారీ గుంటల కేసి వెడదామని బయలుదేరుతూంటే కోనేటి నీటిమీద చేపల గాలం వూగుతూ కనబడి ఆగింది

దగ్గరేవున్న విల్లోచెట్టు వంగల కొమ్మల్లో కెక్కిచూసింది నీటి దగ్గరగా ఒక కుర్రవాడు కూర్చుని కనబడ్డాడు అతని రాకేతెలియదు

"ఇక్కడ చేపలు పడతాయా ?"

పావెల్ కోపంగా వెనుతిరిగి చూసేడు

విల్లో కొమ్మమీదుగా నీటిలోకి వంగిచూస్తూన్న ఆ అమ్మాయి నాతడెన్నడూ చూడలేదు ఓడకళాసులు తొడుక్కునే తెల్లబ్లౌజు తొడిగింది బంగారురంగు జుట్టు పెద్దముడిగా వేసుకొంది

అతని చేయి వణికింది ఎరను తేల్చివుంచే బెండుముక్క కదిలింది

"చేప పడింది, పడింది" అంటూ ఆమె వెనకనుంచి కేకపెట్టింది

పావెల్‌కి కోపం వచ్చి ఒక్క విదుపులో గేలంపైకి విసరేడు ఎరతో సహా బెండు గాలిలోకి తేలివచ్చింది

"పాడు ! చేపలు కూడా పట్టుకోనివ్వరు ఇదెక్కడినుంచి వచ్చిందిరా" అను కొంటూ పావెల్ విసుగుతో గేలం దూరంగా వేసేడు కాని అనువైనచోటు కాదు అటూయిటూ వున్న గాంధారిదుంపలమధ్య పడి గేలం వాటిలో చిక్కుకుంది తను చేసిన పొరపాటు తెలిసేక మరీ విసుగుపుట్టింది చర్రున వెనక్కి తిరిగి ఆ అమ్మాయి మీద బుస్సుమన్నాడు

"నోరు మూసుకు కూర్చోలేవు నువ్వల్లా కేకలెడితే చేప లీచుట్టు ప్రక్కల కూడా వుండకుండాపోతాయి "

తోన్యా ఎగతాళిచేసింది

"నీ ధుమధుమలు చూసే చేపలు పారిపోతాయి, మధ్నాహ్నం పూట మతివున్న వాడెవ్వడూ గేలంపుచ్చుకు బయలుదేరడు "

పావెల్ మర్యాదగా మాట్లాడాలనే అనుకొన్నాడు కాని, ఆమె మాటలు వినేసరికి మహాకోపం వచ్చింది

"నువ్విక్కడి నుంచి వెళ్ళిపోతే బ్రతుకుతా, తల్లీ "

తోన్యా కళ్ళు చిలిపితనంగా నవ్వేయి

"నీ దారి కడ్డున్నానా?"

ఈ మారామె స్వరంలో అపహాస్యం కన్న స్నేహభావం ఎక్కువ కనబడింది నాలుగూ చెడామడా అనేసి తరిమేద్దామనుకొన్న పావెల్ ఆ స్వరం వినబడ్డాక ఏమీ అనలేకపోయేడు

"నీకు చూడాలనుంటే ఉండు చూడు ఉన్నా, వెళ్ళినా నాకు పోయేదిలేదు "

అద్దంలా వున్న నీళ్ళల్లో ఆమె ప్రతిబింబం కనిపిస్తూంది పుస్తకం చదవడంలో మునిగి తన్ను గమనించడం లేదని తోచినప్పుడు నెమ్మదిగా తాడులాగేడు బెండు నీటిలో మునిగిపోయింది తాడు బిగువయింది

"చిక్కడింది " అనుకొన్నాడు ఓరకంట తనవంక చూస్తూ చిరునవ్వు నవ్వుతున్న ఆమె ముఖం నీటిలోంచి తొంగిచూస్తూంది

ఆ సమయంలో పంపుగొట్టాలున్న చోటికి దగ్గరగా వున్న వంతెనమీద ఇద్దరు పడుచువాళ్ళు వస్తూ కనిపించేరు ఇద్దరూ కాలేజీ విద్యార్థులు ఒకడు రైల్వేయార్డులలో పని చేస్తున్నాడు ఇంజనీరు సుఖార్కో కొడుకు అందమైన జుట్టు, ముడతల మొగమూను, పిల్లలంతా వానిని మచ్చల మొగం ఖార్కా అంటారు వానిచేతిలో మంచి అందమైన గేలం కర్రవుంది పెదవుల మధ్య ఒక వేపుగా సిగరెట్టు దోపేడు వానితో వున్న రెండోవాడు లెస్జింస్కీ కొడుకు విక్టర్ అతడు పొడుగ్గా, నాజూకుగా వుంటాడు

"చూసేవూ, అక్కడా పిల్ల ? సీడ్‌పండులా వుంది " అన్నాడు ఘూర్కా తన మిత్రుడికేసి తిరిగి

"మంచిసరదా అయిన పిల్లలే కీచ్‌లో ఆరోఫారం చదువుతూంది వేసవి కాలపు సెలవులకని వచ్చింది వాళ్ళ నాన్న ఇక్కడ ఫారెస్టరు మా చెల్లెలు లిజాకు ఆవిడ తెలుసు ఓ మాఱు ఓ చిన్న ప్రేమలేఖ కూడా వ్రాసేనులే నువ్వంటే నాకెంతో ఇష్టం నీ సమాధానం కోసం ఎంతో ఆతురతతో ఎదురు చూస్తున్నా"నంటూ ఏమిటో తెగవ్రాసేను నాడ్సన్ వ్రాసిన పద్యాలుకూడా దాంట్లో దూర్చేనులే

"ఆవిడేమంది ?" అని ప్రశ్నించేడు విక్టర్

ఘూర్కా దిగులు మొఖం పెట్టేడు "ఆవిడకి తగని అతిశయంలే వెర్రిమొర్రివుత్తరాలు వ్రాసి కాగితాలు పాడు చెయ్యకండి అయితే అంతా మొదట అల్లాగే అంటారులే ఈ సంగతులన్నీ మనకి కొట్టినపిండే వెధవది ఈ శృంగార తతంగం అంటే నాకు మహా చెడ్డ చిరాకు నెలలతరబడి ఏడుస్తూ అస్సురుస్సురంటూ కూర్చోడం నాకసహ్యం సుఖంగా సాయం కాలంపూట చల్లగాలిలో తిరక్క యీ తగులాటం ఏమిటి? అల్లా రకాసులబాకెడితే బోలెడంత మంది పడుచుపిల్లలు మూడురూబుల్లు మనవి కావనుకొంటే కావలసినంత సుఖం వాళ్ళతో యీ గొడవలే వుండవు వాల్కాతిఖోనోవ్‌ను ఎరుగుదువా ? వాడూ నేను వెడుతూంటాం "

విక్టర్ అసహ్యంతో మొగం చిట్లించుకొన్నాడు

ఇద్దరుమిత్రులూ తోన్యాను సమీపించేరు, సుఖార్కో నోట్లోంచి సిగరెట్టుతీసి, ఆమెకు అభివాదం చేసేడు

"తుమనోవా ! బాగున్నావా ? వేటకొచ్చేవా ?"

"ఏం లేదు ఊరికేచూస్తున్నా" అంది తోన్యా

సుఖార్కో విక్టర్ చేయిపట్టుకొని ముందుకులాగేడు

"మీరొకరి నొకరు ఎరగరనుకొంటా ఈయన నామిత్రుడు విక్టర్ లేస్జింస్కీ"

విక్టర్ కంగారుగా చెయ్యిచాచేడు

సంభాషణ తెగకుండా నడవడంకోసం సుఖార్కో తాపత్రయ పడుతున్నాడు

"ఈవేళ చేపలు పట్టకుండా వట్టినే కూర్చున్నావెం ?"

"గేలం మరిచివచ్చా "

"నే నింకోటి తెస్తా ఈలోపున ఇది తీసుకో ఇప్పుడే వస్తా"

విక్టర్ కోరినట్లు పరిచయంచేసేక వాళ్ళిద్దర్నీ ఏకాంతంగా వదిలిపోదామని సుఖార్కో ఆలోచన కాని, తోన్యా ఆటంకపరచింది

"వద్దు ఇక్కడొకాయన గేలం వేసేడు మనం ఎందుకు అడ్డం ?"

"అడ్డం ఎవరికి ? అతనికా ?" అంటూ సుఖార్కో పావెల్ వంక చూసేడు తోన్యా చెప్పేవరకు అతనిని చూడనేలేదు

"ఉండు ఒక్క క్షణం తోలిపారేస్తా"

తోన్యా వద్దనే లోపునే సుఖార్కో పావెల్ దగ్గరికి పరుగెత్తేడు

"గేలం తీసేసుకుని లేచిపో ఊ లే "

సుఖార్కో ఆరుస్తున్నా పావెల్ లెక్క చెయ్యలేదు గేలం తియ్యలేదు చురచురా ఒక్క మారు చూసే దంతే

"నోరుముయ్యి ఏమిటాగొడవ"

"ఏమిట్రా ఎదురుకూడా చెప్తున్నావే ఓరి దద్దమ్మా! పోతావా, పోవా " అంటూ సుఖార్కో గంతులేసేడు ఎర్రలతోవున్న డబ్బాను ఒక్క తన్నుతన్నేడు అది ఒక్క ఎగురులోపోయి నీళ్ళల్లో పడింది నీళ్ళు చింది తోన్యా మీద పడ్డాయి

తోన్యా కోప్పడింది

"సుఖార్కో ! ఏమిటా పని సిగ్గులేదూ ?

పావెల్ ఒక్క ఉదుటున లేచేడు పావెల్‌కు తన అన్న అర్టెమ్ పని చేస్తున్న రైల్వేయార్డు ఇంజనీరు కొడుకు సుఖార్కో తెలుసు రెండుతన్నితే పోయి తండ్రితో చెప్తాడు తన అన్నగారు ఇరుకునపడతాడు ఆ ఆలోచనతో పావెల్ పస్తాయించేడు

ఊరుకుంటే ముందుదెబ్బ పావెల్‌ది అవుతుందనిపించి సుఖార్కో తానే చర్రున ముందుకెళ్ళేడు గుండెలమీద చెయ్యేసి వెనక్కితోసేడు పావెల్ నీటి అంచున వున్నాడు తోపుతో నీటిలో పడిపోయేవాడే కాని చేతులాడించి, ఒకవేపుగా వొరిగీ ఆపుకొన్నాడు

పావెల్ కన్న సుఖార్కో రెండేళ్ళు పెద్ద జగడగొండియనీ, రౌడీయనీ పేరున్నవాడు గుండె మీద దెబ్బపడడంతో పావెల్ కళ్ళు జేగురుముద్దలయ్యేనాయి

"అలాగేం మరికానియ్ " అంటూ పావెల్ ఊతంగా సుఖార్కో ముఖం మీద ఒక్క గుద్దుగుద్దేడు ఆ దెబ్బనుంచి తేరుకొనేలోపున చొక్కా మెడపట్టీ పట్టుకొని నీళ్ళల్లోకి ఈడ్చుకు పోయేడు

మోకాలు లోతు నీళ్ళల్లో బూట్లూ, పాంటూ తడిసిపోయేయి పావెల్ చేయిపట్టు విడిపించుకొనేందుకు సుఖార్కో మహా ప్రయత్నం చేసేడు తనపని నెరవేరడంతో పావెల్ వానిని వదిలేసి గట్టెక్కేడు సుఖార్కో వాని వెంటబడ్డాడు

గట్టెక్కేక పావెల్ తాచుపాములా బుస్సుమంటూ వెనక్కి తిరిగేడు జకరయ్ చెప్పిన పాఠం గుర్తు తెచ్చుకొన్నాడు

"ఎడమకాలు ఊనుకో కుడిమోకాలు వంచు కాలు బిగపట్టు బలం కొద్దీ పిడికిలి బిగించి ఎదుటి వాని గడ్డం క్రింద తగిలేలా ఒక్క పూపులో గుద్దు"

ధబ్బుమని చప్పుడైంది సుఖార్కో నాలుక కరుచుకొన్నాడు గడ్డమూ, నాలుకా విపరీతంగా బాధపెడుతుంటే గొల్లుమన్నాడు చేతులు ఆకాశంలోకి ఎగిరేయి వెల్లకిలా వెనక్కి నీటిలో దబ్బున పడ్డాడు

తోన్యా విరగబడి నవ్వింది

"భేష్ ! మంచిపని చేశావు "

పావెల్ గేలం తాడు పట్టుకొని ఒక్క ఊపున లాగేడు తెగిపోయింది చేతిలో మిగిలిన ముక్కతోనే కోనేరుగట్టెక్కి రోడ్డుమీదికి వెళ్ళి పోయేడు వెనక నుంచి విక్టర్ తోన్యాతో చెప్తున్న మాటలు వినిపించేయి

"వాడో పచ్చిరౌడీ పావెల్ కొర్చగిన్ అని "

* * *

రైలు స్టేషనువద్ద గంద్రగోళంగా వుంది రైలు మార్గం పొడుగునా కార్మికులు సమ్మె ప్రారంభించినట్లు వార్తలు వస్తున్నాయి పక్కనేవున్న మరో పెద్ద స్టేషన్‌లో కార్మికులంతా సమ్మెకన్నా పెద్దదేదో ప్రారంభిస్తున్నారట ఏదో ప్రకటనలు వెంట తీసుకుపోతున్నారని చెప్పి ఇద్దరు డ్రైవర్లను జర్మనీవాళ్లు అరెస్టు చేసేరు రైల్వే పనివాళ్ళల్లో కొందరికి పల్లెటూళ్ళల్లో సంబంధ బాంధవ్యాలున్నాయి జర్మనీవాళ్ళ వెంట వెనకటి జమీందార్లు గ్రామాల్లోకి రావడమూ, రైతుల పంటల్నీ, పశువుల్నీ ఊడ్చుకుపోవడమూ ప్రారంభమయ్యేసరికి వాళ్ళల్లో ఆవేశాలు పుట్టుకొచ్చేయి

హెట్మన్ సైనికులు వచ్చి రైతుల వీపులు చిట్లగొడుతున్నారు జిల్లా అంతట పార్టిజాన్ల వుద్యమం క్రమంగా అలుముకొంటూంది బోల్షివిక్కులప్పుడే ఓడజను పైచిలుకు పార్టిజాన్ దళాలను తయారు చేసేరు

జకరయ్ పవర్ స్టేషన్‌లో పనిమానుకొని రైల్వే యార్డులో కుదిరేడు అక్కడ ఆతని పని సులువు అయింది పవర్ స్టేషన్‌లోన వున్నప్పుడు రైల్వేవాళ్ళతో పరిచయం పెంచుకోవడం చాల కష్టంగా వుండేది

రైలు మార్గం మీద బళ్ళ రాకపోకలు విధీవిరామం లేకుండా సాగుతున్నాయి యూక్రెయిన్ గ్రామాలలో దోచుకున్న వస్తువుల్ని బళ్ళకెక్కించి జర్మను సైనికులు తమ దేశం పంపుతున్నారు వేలకొద్దీ పెట్టెలనిండా ధాన్యం, గోధుమ, జొన్న, సజ్జ పశువులు ఎగుమతి అయిపోతున్నాయి

స్టేషన్‌లో టెలిగ్రాఫరు ఫోనోమరెంకోను హెట్మన్ సైనికులు అరెస్టు చేసేరు. తలవని తలంపుగా జరిగిందది. గార్డురూమ్‌కి లాక్కుపోయి చితకకొట్టేరు. ఆర్టెమ్ తోడిపని వాడు రోమన్ సిదోరెంకోపేరు బయట పెట్టినది అతడే అయివుండాలి.

పని వేళప్పుడు రోమన్ కోసం ఇద్దరు జర్మన్లూ, హెట్మన్ అంగరక్షకుడొకడూ స్టేషన్ కమాండెంటు అసిస్టెంటూ కలిసివచ్చేరు. కమాండెంట్ అసిస్టెంటు ఓమాటా మంతీ లేకుండా తిన్నగావెళ్ళి చేతిలోవున్న కొరడా కర్రతో రోమన్ మొగంమీద కొట్టేడు.

"లంజకొడకా, లేచిరా ! నీ వ్యవహారం చూస్తాం."

కమాండెంటు అసిస్టెంటు రోమన్ జబ్బపట్టుకొని గుంజేడు.

"ప్రచారాలు గిచారాలూ చెయ్యడం ఏమిటో చూపిస్తాం."

ప్రక్కనే పని చేస్తున్న ఆర్టెమ్ తన చేతిలో పనిముట్టు నేలని పారేసి చరాచరా వచ్చేడు.

"తొత్తుకొడక ! చెయ్యివదులు."

ఆర్టెమ్ తనను నిగ్రహించుకొనేటందుకు అతికష్టపడుతున్నాడు.

అసిస్టెంట్ కమాండెంట్ వెనక్కి అడుగేస్తూ రివాల్వరు తీసేడు. ఒక జర్మన్ సైనికుడు తుపాకీ తీసి బోల్టువేసి సిద్ధం చేసేడు. కదిలితే కాల్చేయడానికి సిద్ధపడ్డాడు.

"ఆగు."

అంతమనిషీ ఆ చిన్న సైనికుడి ముందు ఏమీ చెయ్యలేక పోయేడు.

రోమన్‌నూ, ఆర్టెమ్‌నూ అరెస్టు చేసేరు. ఒక గంటపోయేక ఆర్టెమ్‌ను వదిలి పెట్టేరు. రొమన్‌ను సామాన్లగదిలో పెట్టి తాళం వేసేరు.

ఈ అరెస్టులు జరిగేక ఒక్క మనిషికూడా పనిలో మిగలలేదు. డిపో పనివాళ్ళంతా స్టేషన్ ఎదురుగా పార్కులో సమావేశం అయ్యారు. స్విచ్‌మెన్, స్టోర్ హౌస్ పనివాళ్ళూ వచ్చిచేరేరు. ఆవేశాలు తీవ్రమైనాయి. రోమన్‌నూ, పోనో మరెంకోనూ విడుదల చేయాలని కోరుతూ ఎవరో ఒక మెమోను వ్రాసుకొచ్చేరు.

అసిస్టెంట్ కమాండెంటు కొందరు హెట్మన్ గార్డులను తీసుకొని రివాల్వరు ఝళిపిస్తూ మీటింగు చోటికి పరుగెత్తి వచ్చేడు.

"నడవండి. పనిలోకి రానివాళ్ళందర్నీ అరెస్టు చేయిస్తా. మీలో కొందర్ని కాల్చేస్తేగాని బుద్ధిరాదు."

ఆ అరుపులకు పనివాళ్ళలో ఉద్రేకాలు మరింత ఎక్కువైనాయి. ఒక్క పెట్టున గర్జించేరు. పరిస్థితి తప్పివచ్చిందని స్టేషన్ కమాండెంటు నగరంలో వున్న జర్మన్ సైన్యాలకు కబురుపంపేడు. ట్రక్కులలో వాళ్ళు బయలు దేరేరు.

పని వాళ్ళంతా ఆ వార్తవిని తిన్నగా ఇళ్ళకు పోయేరు స్టేషన్ మేష్టరు కూడా నిలబడలేదు జకరయ్ ప్రయత్నాలు ఫలోన్ముఖం అయినాయి స్టేషన్‌లో కార్మికులు మొత్తం కార్యరంగంలో దిగడం ఇదే ప్రథమం

జర్మన్లు ప్లాట్‌ఫారమ్‌మీద ఒక భారీమరతుపాకిని నిలిపి సిద్ధం చేసేరు ఒక సైనికుడు గుర్రంమీద వేలు పెట్టి సిద్ధంగా కూర్చున్నాడు

స్టేషన్‌లో ఒక్క మనిషి కూడా లేకుండా వెళ్ళి పోయేరు

రాత్రివేళ్ళ అరెస్టులు ప్రారంభమైనాయి ఆర్టెమ్‌ను కూడా అరెస్టు చేసేరు ఇంటికి వెళ్ళక పోవడం చేత జకరయ్ ఆరెస్టు తప్పించుకొన్నాడు

అరెస్టు చేసిన వారందరినీ గూడ్సు షెడ్‌లో పెట్టేరు పనిలోకి వస్తారా, కోర్టు మార్షల్ చేయమంటారా అని అడిగేరు

రైలు దారిపొడుగునా కార్మికులు సమ్మెచేస్తున్నారు ఒక రాత్రీ పగలూ రైలు బండి ఒక్కటి కూడా అటూయిటూ వెళ్ళలేదు నూటయిరవై కిలోమీటర్ల దూరంలో ఒక పెద్ద పార్టి జాన్ దళం బ్రిడ్జీలు పేల్చేసింది, రైలుపట్టాలు పీకేసింది తుపాకులను తీసుకొని యుద్ధం సాగిస్తుంది

రాత్రివేళ జర్మన్ సేనల్ని తీసుకొని ఒక రైలు వచ్చింది స్టేషన్‌లోకి వచ్చేక డ్రైవరు, అతని సహాయకుడు, ఫైర్మనూ ఇదిగో వస్తున్నామని మళ్ళీ కనబడకుండా వెళ్ళి పోయేరు దానిని కదిలించే మార్గంలేదు సైడింగులలో మరో రెండు బళ్ళు సిద్ధంగా వున్నాయి వాటిని తీసుకెళ్ళేవారు లేరు

స్టేషన్ కమాండెంటు కొందరు జర్మన్ సైనికుల్ని వెంటబెట్టుకొని గూడ్సు షెడ్ తలుపులు తెరచుకొని లోపలికి వచ్చేడు

వస్తూనే పేర్లు పిలిచేడు

"కోర్చాగిన్, పోలెన్‌టోవ్‌స్కీ, బ్రూజక్, మీరు ఒక రైలుబండిని నడిపించుకుపోవాలి కాదంటే కాల్చేస్తాం ఏమంటారు "

ముగ్గురూ నిశ్శబ్దంగా తలవూపేరు వారి వెంట తగిన బందోబస్తు ఇచ్చి ఇంజన్ దగ్గరికి తీసుకెళ్ళేరు రెండోబండికి కావలసిన మనుష్యుల్ని ఏరుతూ అసిస్టెంట్ కమాండెంట్ అక్కడే నిలిచిపోయేడు

ఇంజన్ రొప్పుతూ, హొగరుస్తూ చీకట్లో పరుగెత్తి పోతుంది ఆర్టెమ్ పారతో ఇంత బొగ్గు ఇంజన్‌లోకి కొట్టి తలుపు మూసేడు పరికరాల పెట్టెమీద వున్న డబ్బాలో నీళ్ళతో గొంతు తడుపుకొని పోలెన్ టోవ్ స్కీని పలకరించేడు పోలెన్ టోవ్ స్కీ ఇంజన్ డ్రైవర్‌గా రిటైరయినవాడు ఆతడే ఇప్పుడు డ్రైవరు

"ఏం తాతా! బండిని తీసుకెళ్ళవలసిందేనా ?"

పాలెన్ టోవ్స్కీ కళ్ళల్లో చిరాకు కనబడింది

"చంపుతానంటే ఏం చేస్తావు "

"తన్నేసి లేచిపోతేసరి " అన్నాడు. బ్రూజక్, ఒరకంట బొగ్గుపెట్టె మీద కూర్చున్న జర్మన్ సైనికుణ్ణి కనిపెట్టి చూస్తూ

"ఆ వెధవ అక్కడే లేకపోతే నేను అంతుచూద్దును" అన్నాడు ఆర్టెమ్

"అంతేలే " అన్నాడు బ్రూజక్ ఆ మాట అని కిటికీలోంచి తల బయట పెట్టి తొంగిచూసాడు

పోలెన్ టోవ్స్కీ ఏదో పనివున్నట్లు ఆర్టెమ్ ప్రక్కకి చేరేడు రహస్యంగా తన అభిప్రాయం చెవిని వేసేడు

"ఈ బండిని ముందుకి పోనియ్యకూడదు అక్కడ యుద్ధం జరుగుతుంది మనవాళ్ళని చంపడానికని వీళ్ళని మనం తీసుకెడుతున్నాం ఒరే అబ్బాయి ! జార్ పాలించిన రోజుల్లో కూడా సమ్మె జరుగుతుందంటే నేను ఇంజను ముట్టుకొనేవాడిని కాను ఇప్పుడు దీనిని సరిగ్గా తీసుకెడతాననుకోకు మన వాళ్ళకి మనమే నష్టం తెచ్చి పెడితే మరి బ్రతికుండగా తలఎత్తుకోగలమా? దీనితో వచ్చిన ఇంజన్ డ్రైవరూ, వాళ్ళూ లేచిపోయేరు ఔనా! చస్తేచచ్చేమని వాళ్ళు సాహసం చేసేరు ఈ బండిని తీసుకెళ్ళడం మన పనికాదు ఏమంటావు?"

నిజమే తాతా ! కాని వాడిమాటేమిటి ?"

పోలెన్ టోవ్స్కీ ఆలోచనలో పడ్డాడు పక్కనున్న పాత గుడ్డపెట్టి నుదుటి చెమట తడుచుకొన్నాడు ఏం చెయ్యడమా అని ఆలోచిస్తున్నట్లు "ప్రెషర్‌గాజ్" వంక తదేక దీక్షగా చూస్తూ నిలుచున్నాడు మహోవ్రేకంతో బండ బూతులు తిడుతున్నాడు

ఆర్టెమ్ మళ్ళీ గొంతుతడుపుకొని డబ్బాక్రింద పెట్టేడు ఇద్దరూ దీర్ఘాలోచనలో వున్నారు ఆర్టెమ్‌కు జకరయ్ మాటలు జ్ఞాపకం వచ్చేయి

"బోల్షివిక్ పార్టీని గురించీ, కమ్యూనిజం గురించీ నీ అభిప్రాయం ఏమిటి ?" అవసరం వస్తే నేను మీ తరఫే అనుకోమని తాను ఆనాడు అన్నాడు

ఆ మాటలు గుర్తువచ్చి మంచి సాయమేచేస్తున్నా అనుకొన్నాడు

"ఊళ్లార్పేటందుకు సైన్యాల్ని తీసుకెడుతున్నా మంచి సాయమే "

ఆర్టెమ్ ప్రక్కనేవున్న పరికరాల పెట్టెమీద పోలెన్‌టోవ్స్కీ వొంగి ఏదో వెతుకుతున్నట్లు నటిస్తూ నెమ్మదిగా అన్నాడు

"వాడి పని పట్టెయ్యాలి"

ఆర్టెమ్ ఉలికిపడ్డాడు

"మరోదారిలేదు వాడితల పగలేసి, లివర్లు నిప్పుల్లో పారేద్దాం ఆవిరి వదిలేసి లేచిపోదాం "

ఆర్టెమ్‌కు పెద్దబరువు దిగిపోయినట్లనిపించింది

జర్మన్ సైనికుడు బొగ్గుపెట్టె అంచున సిగరెట్టు కాల్చుకుంటూ కూర్చున్నాడు కాళ్ళమధ్యన రైఫిల్ నొక్కి పట్టుకొని వున్నాడు క్షణానికోమాటు ఇంజన్‌లో పని చేస్తున్నారో లేదో తొంగిచూస్తున్నాడు

ఆర్టెమ్ టెండరులోకి రావడం చూచినా వాడాట్టే లెక్కచేయలేదు వాడు కూర్చున్న చోటనున్న పెద్ద బొగ్గులు తియ్యాలిసివుందన్నట్లు పోలెన్‌టోవ్‌స్కీ సంజ్ఞచేసేడు జర్మనీవాడు లేచి దిగివచ్చేడు

గునపం దెబ్బతో వానితల గుమ్మిడిపండులా టప్పుమంది ఆ చప్పుడికి ఆర్టెమ్, బ్రూజకూ ఆదిరిపడ్డారు సైనికుడి శరీరం ఇంజన్‌లో పొర్లాడింది

పోలెన్‌టోవ్‌స్కీ గునపం క్రింద పారేసేడు

"ఖతం, ఇంక పని ఆపడానికి వీలులేదు

అతని కంఠం వణికింది "ఆవిరిగొట్టం స్క్రూలు వూడతియ్యండి "

పది నిముషాలలో ఆ పని పూర్తి అయింది ఇంజన్ వశం తప్పుతూంది క్రమంగా వేగం తగ్గిపోతూంది

దూరాన కాటిక పోగుల్లా కనిపిస్తున్న చెట్లు ఇంజన్ హైడ్ లైట్ వెల్తుర్లో జిగేల్ మంటున్నాయి ఇంజన్‌లోని మంటల వెల్తుర్లో ఒక్క క్షణం మసకగా కనిపించి మళ్లీ కాటుక ముద్దలయి పోతున్నాయి క్రమంగా ఇంజన్ బలం ఇంకా ఇంకా క్షీణిస్తూంది

"ఉరుక్కు"

పోలెన్‌టోవ్‌స్కీ ఆజ్ఞ వినబడగానే ఆర్టెమ్ తానుపట్టుకొన్న కమ్మీవదిలి చీకట్లోకి వురికేడు ఇంజను విసురుతో కొంతదూరం అంతమనిషీ గాలిలో ప్రయాణం చేసేడు నేల కాళ్ళకు తగిలింది ఆ వేగంతోనే నాలుగడుగులు వేసేడు బొక్కబోర్లా పడిపోయేడు

అతని వెనుకనే మరో రెండు నీడలు ఇంజన్ చెరోవేపు నుంచీ చీకట్లోకి దిగిపోయేయి

* * *

సెర్జీ తల్లి ఆంటోనినా వాసిలీవ్నా గత నాలుగురోజుల నుంచి ఒకటే బెంగగావుంది ఆమె మగడిసంగతి ఏమీ తెలియదు కోర్చాగిననూ, పోలెన్‌టోవ్‌స్కీని జతచేసి జర్మన్ వాళ్లు అతనిని ఇంజను నడపడానికి పంపేరనేంతవరకే ఆమెకు తెలుసు నిన్న హెట్మన్ గార్డులు ముగ్గురొచ్చి నానా మాటలూ అని తిట్టిపోయేరు

వాళ్ళ మాటల్ని పట్టి ఏదో తిరకాసు జరిగిందని ఆమెకు అర్థం అయింది చాలా కంగారుపడింది వాళ్లు అల్లా వెళ్ళగానే తిన్నగా బయలుదేరి మేరియానికోల యేన్నా వద్దకు బయలు దేరింది

వంటింట్లో పని చేస్తున్నా పెద్దకూతురు వాల్యా తల్లి ఎక్కడికో బయలు దేరడం చూసింది

"ఎక్కడికమ్మా!"

"కోర్చాగిన్ల యింటికి నాన్న సంగతి వాళ్ళ కేమన్నా తెలుసేమో, సెర్జీవస్తే అల్లా స్టేషన్ కేసివెళ్ళి పోలెన్ టోవ్స్కీల యింటికిపోయి కనుక్కురమ్మను "

వాల్యా తల్లిని కౌగలించుకొంది

"ఏం భయం లేదమ్మా "

మేరియానికోలయేవ్నా మామూలుగానే ఆంటోనినాను ఆహ్వానించి కూర్చో పెట్టింది ఆమెకు తెలుసని యీామె, ఆమెకు తెలుసునని ఆమె ఇంతవరకూ అనుకొంటున్నారు కాని మొదటి మాటలోనే ఇద్దరూ నిరుత్సాహపడ్డారు

రాత్రి కోర్చాగిన్ల ఇల్లు కూడా సోదాచేసేరు వాళ్లు ఆర్టెమ్ కోసం వెతుకుతున్నారు అతడు ఇంటికి రాగానే కమాండెంట్ ఆఫీసుకు కబురు చెయ్యమని మేరియాకి పది మాట్లు చెప్పి వెళ్ళేరు

సైనికులను చూసేసరికి మేరియాకు పై ప్రాణాలు పైనే పోయేయి వాళ్లు వచ్చేసరికి ఇంట్లో ఆమె ఒక్కర్తేవుంది పావెల్ రాత్రిషిఫ్ట్ కెళ్ళేడు

పొద్దుటే రాగానే రాత్రి తమ యిల్లు సోదాజరిగిన మాట పావెల్ విన్నాడు తన అన్న ఏమయ్యేడోనని కంగారుపట్టుకొంది ఆర్టెమ్ అట్టే చనువుగా వుండకపోయినా, ఇద్దరి స్వభావాలూ వేరయినా అన్నదమ్ములకి ఒకరంటే మరొకరికి చాల ప్రేమ, పైకి అలా కనబడదుగాని, తనకోసం ఆర్టెమ్ ఎంత త్యాగానికైనా సిద్ధపడతాడని పావెల్ ఎరగును

ఆ వార్త విన్నాక అతడు ఒక్క క్షణం కూడా నిలబడలేదు జకరయ్‌కోసం స్టేషన్‌నుకు పరుగెత్తేడు కాని అతడక్కడ లేదు ఎరిగినవారు కొందరు కనిపించేరు కాని తన అన్నవాళు ళ్ళ ఏమయ్యేరో వాళ్ళెవ్వరికీ తెలియదు ఇంజన్ డ్రైవరు పోలెన్ టోవ్స్కీ ఇంట్లో వాళ్ళెవరికీ అతనికి విషయం తెలియదు పావెల్ వాళ్ళ గుమ్మంలోకి వెళ్ళే సరికి చిన్నవాడు 'బోరిస్' ఎదురయ్యేడు రాత్రి వాళ్ళయిల్లు కూడా సోదా చేసేరని వాడు చెప్పేడు పోలీసులు పోలెన్‌టోవ్స్కీ కోసం వెతుకుతున్నారట!

పావెల్ ఇంటికి తిరిగి వచ్చి వాళ్ళెవరికీ తెలియదట అని తల్లితో చెప్పేడు

* * *

తలుపుచప్పుడు విని వాల్యా తల ఎత్తి చూసింది

"ఎవరక్కడ?"

తలుపు తీయగానే క్లిమ్‌గా మార్చెంకో ఇంట్లోకి వచ్చేడు వాడి జుట్టంతా చెరిగిపోయి అట్టలు కట్టివుంది ముఖం అంతా కందిపోయింది పరుగెత్తి వస్తున్నాడేమో తెగవగరుస్తున్నాడు

"మీ అమ్మవుందా?"

"లేదు, ఎక్కడికో వెళ్ళింది" అని వాల్యా సమాధానం చెప్పింది

"ఎక్కడికి?"

"బహుశా కోర్చాగిన్ల యింటికెళ్ళి వుంటుంది "

ఆ మాటవినగానే క్లిమ్‌గా గిర్రున తిరిగి పరుగెత్తిబోయేడు కాని వాల్యా చటుక్కున వాని చొక్కా చెయ్యి అందుకొని నిలబెట్టింది

"మీ అమ్మ వనుంది " అంటూ క్లిమ్‌కా ఆమె ముఖంవేపు చూస్తూ తటపటాయించేడు

"ఏమిటాపని ? ఏమిటో చెప్పు చంపకు "

జకరయ్ నిషేధాన్ని క్లిమ్‌కా మరిచిపోయేడు ఆంటోవినావాసిలియేన్నాక తప్ప మర్వెరికీ ఇవ్వవద్దని అతడు ఒక జాబు ఇచ్చేడు ఆ జాబును కాస్తా క్లిమ్‌కా వాల్యా చేతుల్లో పెట్టేడు సెర్జీ చెల్లెలు అంటే వానికోవిధమైన అభిమానం ఆమె సుందరమైన ముఖం చూస్తూంటే ఆమె అడిగిన దానిని కాదనగల శక్తి అతనిలో లేదు కాని వాల్యా యెడ తనకు ప్రేమవున్నట్లు చెప్పగల ధైర్యమూ అతనికిలేదు మెతక మనిషి

వాల్యా ఒక్క చూపులో ఆ కాగితం చదివేసింది

తోన్యా! బెంగపడకు మరేమీ ప్రమాదం లేదు అంతా బాగున్నారు త్వరలోనే వివరాలు వ్రాస్తాను మిగిలిన వాళ్ళకుకూడా ఈమాటచెప్పు ఈ జాబు కాల్చెయి జఖార్

వాల్యా క్లిమ్‌కాను ప్రశ్నలలో ముంచెత్తింది

"నీకిది ఎక్కడిదిరా ఎవరిచ్చేరు ?"

ఆమె భుజాలు పట్టుకొని కుదిపేసరికి క్లిమ్‌కాకి వున్న మతికూడా ఎగిరి పోయింది అనుకోకుండానే ఆ మాటకొస్తా బయట పెట్టేసేడు

"స్టేషన్ దగ్గర జకరయ్ ఇచ్చేడు "

అంతలో ఆ వుత్తరం ఎవ్వరికీ ఇవ్వవద్దన్న మాట జ్ఞాపకం వచ్చిందీ

"మీ అమ్మకితప్ప ఎవరికీ చూపించవద్దన్నాడు "

వాల్యా నవ్వింది

"మంచిదే ఎవరికీ చెప్పనులే పావెల్ ఇంటికి పరుగెత్తు అమ్మ అక్కడుంది

వాల్యా వానిభుజం మీద చెయ్యేసి ఒక వూపు ఇచ్చింది

ఆ రోజున వెళ్ళిన రైల్వే పని వాళ్ళు ముగ్గురిలో ఒక్కడూ యింటికి తిరిగి రాలేదు సాయం కాలం జకరయ్ కోర్చాగిన్ల యింటికి వచ్చేడు రైలులో జరిగిన సంగతులు మేరియానికోల యేవ్నాకు చెప్పేడు ఆమె హడలిపోయింది జకరయ్ ఆమెకు ధైర్యం చెప్పేడు

దారినపోతూ వచ్చినట్లుగా ఓ రోజున జకరయ్ పోలెన్‌టోవ్‌స్కీల ఇంటికి వచ్చి, ఆమె చేతికి కొంతడబ్బు ఇచ్చేడు

"ఇంట్లో ఖర్చుకోసం మీ ఆయన పంపేడమ్మోయ్ ! ఆయనగారు పంపించేడని మాత్రం మళ్ళీ ఎవరికేనా చెప్పేవు గనక "

అంటోనినా ఎంతో నిండుమనస్సుతో అతని చేతులు పట్టుకొంది,

"అల్లాగే ఇంట్లో ఏమీలేదు పిల్లలకి ఏం పెట్టాలో అర్ధంగాక తన్నుకుంటున్నా"

జకరయ్ తాను జాగ్రత్త చేసిన డబ్బులోంచే ఆ డబ్బు తెచ్చేడు

డబ్బు ఇచ్చేసి అతడు స్టేషన్ వైపు బయలుదేరేడు

"సరే ఏమవుతుందో చూద్దాం చంపేస్తామని బెదిరించి సమ్మెను పాడు చేయొచ్చు పనివాళ్ళని పనిలోకి లాక్కుపోవచ్చు కాని, ఒక మాటు నిప్పు అంటుకొన్నాక అది ఆరిపోదు వీళ్ళు మూగ్గురూ మంచి గట్టిపిండాలు "

వాళ్ళ గట్టితనం తలుచుకొని జకరయ్ ఎంతో ఉత్సాహపడ్డాడు

* * *

వోరోజ్యోవాబాల్కా గ్రామంలో చిట్టచివరన రోడ్డునానుకొని ఒక చిన్న కమ్మరం దుకాణం వుంది పొడుగుపాటి పట్టుకారుతో ఎర్రగాకాలిన ఒక ఇనుపకడ్డీని దిమ్మెమీద పెట్టి పట్టుకొని పోలెన్ టోవ్‌స్కీ కూర్చున్నాడు

పైన కట్టిన అడ్డదూలానికి వ్రేలాడుతున్న తిత్తుల్ని అర్టెమ్ లాగుతున్నాడు

"పనిచేతనైన వాడెవ్వడికి ఈ రోజుల్లో వూళ్ళల్లో తిండిలేకపోవడం వుండదు చెయ్యగలంత పనివుంటుంది " అంటూ పోలెన్‌టోవ్‌స్కీ నవ్వుకొన్నాడు

"ఒకటి రెండు వారాలిల్లా పనివుంటే ఇంటికింత పిండీ, పిష్టం పంపగలుగుతాము రైతువాడికి కమ్మరి అంటే ఎప్పుడూ అభిమానమే చూసుకో జమీందారీ తిండి తింటున్నాము బ్రూజక్ ధోరణి అంతావేరు అతడెప్పుడూ రైతులో, రైతులో అంటాడు పినతండ్రి ద్వారా వాళ్ళతోటే అతనికి సంబంధాలున్నాయి వాడి నేమనడానికీ లేదనుకో నీకూ నాకూ ఓనాగలీ, ఓ గొర్రూ అంటూలేవు ఈ చేతులుతప్ప మనకేమీ లేవు వాళ్ళు శ్రామికులంటారే అచ్చంగా మనమే కాని బ్రూజక్ అల్లాకాదు వాడిదోకాలు రైలు ఇంజనులోనూ వేరోకాలు పల్లెటూళ్ళోనూ '

పట్టకారుతో ఇనపకడ్డీని మంటల్లో తిప్పేడు

"మన పని అంత బాగులేదనుకో జర్మనీవాళ్ళ వ్యవహారం త్వరలో తేలకపోతే మనం యెకటారినోస్లావ్‌కో రాస్తోవ్‌కో చేరుకోవలసివుంటుంది లేకపోతే ఒక రోజున పట్టుకొని ఉరితీసినా తీసేస్తారు "

"బాగా చెప్పేవు" అంటూ ఆర్టెమ్ గొణిగేడు

"మనవాళ్ళేం చేస్తున్నారో ఏమో హెట్మన్ గార్డులు వాళ్ళని వదిలిపెట్టేరో లేదో "

"ఔను, బాబాయ్ ! మన పని గందరగోళంలో పడింది ఇంక ఇంటికిపోయే ఆశ వదులుకోవలసిందేననుకొంటా "

ఇంజన్ డ్రైవర్ కొలిమిలోంచి ఎర్రగా కాలిన ఇనుపముక్క తీసి నాగలి మీద పెట్టేడు

"కానీ రెండు దెబ్బలెయ్యి "

కమ్మరంపాక గుమ్మంలోంచి వెచ్చనిగాలి వస్తూంది బయట రాత్రి కటిక చీకటిగావుంది

* * *

దూరాన సరస్సు విశాలంగా నల్లగా కనిపిస్తుంది దానిచుట్టూ పైన్ చెట్లు వొత్తుగా ఎత్తుగా పెరిగివున్నాయి

నీటిలో తపతప చప్పుడు వినిపించి తోన్యా తల ఎత్తింది ఎదురుగా వున్న దుబ్బుల్ని తప్పించి ధ్వని వినవస్తున్న వేపు తొంగిచూసింది ఎవరో బలంగా బారవేస్తూ చెరువులోకి ఈదుకుపోతున్నారు ఈతగాని వీపూ, తల మాత్రం కనబడుతున్నాయి ఎనుబోతులా బుసలు కొడుతున్నాడు

వంచిన కొమ్మని తొన్యా వదిలిపెట్టింది "చూడ్డం మర్యాదకాదు" అనుకొని నవ్వుకొంటూ, మళ్లీ పుస్తకం మీదికి వంగింది

ఆమె తల ఎత్తేసరికి ఎదుట పావెల్ కోర్చాగిన్ నిలబడివున్నాడు అంతవరకూ అతడు కూడా ఆమెను గమనించనే లేదు ఆమెను చూడగానే కంగారుపడ్డాడు వెళ్లిపోవడానికని వెనక్కి తిరిగేడు

అతని తల తడిగావున్నదనీ తోన్యా చూసింది

"ఈతలాడిందితడే నన్నమాట" అనుకుంది ఆమె

పావెల్ తోన్యాను గుర్తుపట్టి ఆగేడు

"నువ్విక్కడున్నావని ఎరగను హడలు పెట్టలేదు కద !"

"ఏమీలేదు నీకేం అక్షేపణలేకుంటే ఓ నిముషం కూర్చుని కబుర్లు చెప్పు "

పావెల్ ఆశ్చర్యంతో ఆమెవంక చూసేడు

"నీతో ఏం మాట్లాడను ?"

"నీ పేరేమిటి?"

"పావెల్ కోర్చాగిన్"

"నా పేరు తోన్యా "

పావెల్ బిడియపడుతూ తలమీది టోపీని చేతుల్లో తిప్పేస్తున్నాడు

"నిన్ను పావ్కా అంటారా? పావ్కా కన్న పావెల్ అన్నదే బాగుంది నేనల్లాగే పిలుస్తా నువ్వు తరుచుగా "

'ఈతలాటకి' అనేమాట నాలుక చివరకంటా వచ్చింది కాని, తానాతనిని చూసినట్లు చెప్పడం ఇష్టంలేక మాట సర్దుకుంది

" షికారు వస్తుంటావా?"

"తరుచుగా రాను తీరుబడి దొరికినప్పుడు "

"అయితే ఎక్కడేనా పని చేస్తున్నావా ?"

"పవర్ హౌస్‌లో బొగ్గేస్తా "

"అంతనేర్పుగా కుస్తీపట్టడం ఎక్కడ నేర్చుకొన్నావు ? అని తోన్యా ఉన్నట్లుండి అడిగింది

"నా కుస్తీమాట నీకెందుకు ?" అనేశాడు పావెల్ తనకు తెలియకుండానే తన ప్రశ్నకు అతనికి కోపం రావడం చూసి తోన్యా సర్దెయ్యడానికి పూనుకొంది

"కోపం ఎందుకు, కోర్చాగిన్, సరదా కడిగేను అంతే ఆరోజున ఎంత గుద్దు గుద్దేవో అంత నిర్దయ పనికిరాదు " అంటూ పకపకా నవ్వింది

నీకు కష్టంగా వుందా?"

"నాకేం లేదుసుమా సుఖోర్కోకి మంచి శాస్తి జరిగిందంటాను బలేపని చేసేవు అవును కాని, రోజూ ఇల్లాగే ఎవరితో ఒకరితో పేచిపడుతుంటావటగా "

"ఎవరన్నారు?"

"నువ్వు వట్టిపేచీ కోరువని విక్టర్ లెస్జిస్కీ అన్నాడు"

పావెల్ ముఖం నల్లబడింది

"విక్టర్ వట్టి వెధవ అడారి అసలు తగలవలసింది వాడికి వాడన్న మాటలు నేనూ విన్నా ఎందుకని వూరుకున్నా గాని "

"అలా తిట్టకు అది మంచిదికాదు " అంది తోన్యా

పావెల్ చిరచిరలాడేడు "ఈ పిల్లతో నాకు మాటలేమిటి అనుకొన్నాడు ముందు పావ్కా పేరు బాగులేదు ఇప్పుడు నామాటల్లో తప్పుపడుతూంది "

తనకు తెలియకుండానే పావెల్ ఆమె మాటల్లోపడి, తానిక వెళ్ళి పోవాలనుకొన్న మాట కూడా మరిచేడు

"చదువెందుకు మానేసేవు?"

"స్కూల్లోంచి పొమ్మన్నారు "

"ఏం ?"

పావెల్ సిగ్గుపడ్డాడు

"ఫాదిరీయింట్లో రొట్టెపిండిలో పొగాకు బూడిద పోసేను అందుకని ఆ ఫాదిరీ ఓ దరిద్రుడు ప్రాణాలు తీసేసాడు " అంటూ అతడా కథనంతనూ చెప్పేడు

తోన్యా శ్రద్ధగా అన్నీవింది పావెల్‌కు క్రమంగా సిగ్గు తగ్గిపోయింది ఎంతకాలంనుంచో పరిచయం వున్నట్లు ఆమెతో మాట్లాడేసేడు అన్నింటితోబాటు అతడు తన అన్న కనబడ్డం లేదని కూడా చెప్పేడు ఆ కబుర్లలోపడి వారు గంటలు గడిచిపోతున్నట్లు కూడా గమనించలేదు చివరకు పావెల్ ఉలికిపడ్డట్లు లేచినిలబడ్డాడు

"పనిలోకిపోయే వేళయింది కబుర్లు చెప్తూకూర్చుంటే వీల్లేదు పోయి బాయిలర్ల క్రింద బొగ్గువెయ్యాలి దానిలో ఈపాటికి గొడవచేస్తుంటాడు సెలవు పట్టణంలోకింక పెరుగెత్తాలి పోతా"

తోన్యాకూడా లేచింది

"నేనూ పోవాలి ఇద్దరం కలిసే పోదాం "

"అబ్బే కుదురదు నే పరుగెత్తిపోవాలి "

"కానీ, పందెం వేద్దాం ఎవరు ముందెడతారో చూద్దాం "

పావెల్ ఆమెవంక నిరసనగా చూసేడు

"నాతో పందెమా ? నెగ్గలేవు "

"చూద్దాంగా ముందిక్కడినుంచి నడు "

పావెల్ తాను కూర్చున్న రాతిమీదినుంచి క్రిందికురికేడు తోన్యాకూడా దిగడానికి చెయ్యి అందించేడు ఇద్దరూ అడవిలోంచి బయటికివచ్చి స్టేషన్ వైపుగా వున్న మైదానంలోకి వచ్చేరు తోన్యా రోడ్డు మధ్య నిలబడింది

"పరుగేద్దాం ఏం ? ఒకటీ రెండూ మూడు రా పట్టుకో నన్ను "

తోన్యా రయ్‌మని పరుగు ప్రారంభించింది పావెల్ ఆమెవెనకనే పరుగెత్తేడు

"రెండు అడుగుల్లో ఆమెను అందుకుంటా " అని పావెల్ భావించేడు కాని, స్టేషన్ దగ్గరలోకి వచ్చేవరకూ ఆమెను అందుకోనేలేకపోయేడు ఆఖరు క్షణంలో ఒక్కమారు ప్రయత్నం చేసి ఆమెను అందుకొని భుజం గట్టిగా పట్టుకొన్నాడు నవ్వుతూ, ఆయాసపడుతూ "దొరికేవు" అన్నాడు

తోన్యా అతని చేయి విడిపించుకొంటూ "వదులు భుజం నొప్పిపుడుతూంది " అంది

ఆమె వొగరుస్తూ ఒక్కక్షణం అతనిని జేరబడి మళ్లీ అంతలో సర్దుకొంది పావెల్ ఆమె స్పర్శకు తన్మయత్వం పొందేడు

"నన్నింతవరకు పరుగులో అందుకొన్న వాళ్ళు లేరు "

తర్వాత ఇద్దరూ చెరోదారీ అయ్యేరు పావెల్ టోపీపూపి సెలవు తీసుకొంటూ నగరంవేపు పరుగెత్తేడు

బాయిలర్లుండే గదిలోకెళ్ళేసరికి రెండోవాడు పనిలో వున్నాడు

"ఇంకాస్త ఆలస్యం చేయకపోయేవూ నీ పని కూడా నేనే చెయ్యాలా యేం?"

పావెల్ అతని కోపం తీర్చడానికై భుజం తట్టేడు

"ఎంతసేపు, క్షణం "

అర్ధరాత్రయింది దానిలో కట్టెల గుట్టమీద గుర్రుపట్టి నిద్రపోతున్నాడు పావెల్ ఇంజన్‌లో నూనెవేసి, జిడ్డు చేతులు పాత గుడ్డ పీలికలకి తుడుచుకొన్నాడు పెట్టె మీద వున్న గుసెప్పీగారి బాల్డీజీవితం అందుకొన్నాడు

"ఆమె తన సుందరమైన నీలికళ్ళతో రాజకుమారుడి వంక చూసింది "

"ఆమెవి నీలికళ్ళే" అనుకొన్నాడు పావెల్ తోన్యాను తలుచుకుంటూ,

"కాని, ఈవిడ తరహా వేరు డబ్బున్న వాళ్ళల్లాంటిది కాదు బలేగా పరుగెత్తింది "

తోన్యాతో జరిగిన సంభాషణను తలుచుకొంటూ పావెల్ ఇంజన్‌మాటే మరచిపోయేడు బాయిలర్‌లో ఆవిరి ఒత్తిడి ఎక్కువై ఇంజన్ మోతపెడుతూంది ఫ్లైవీల్ ఊరికే తిరిగిపోతూంది ఇంజన్ కోసం కట్టిన సిమెంట్ చప్టా ఆదిరిపోతూంది

"అమ్మకడుపుకాల" అనుకొంటూ పావెల్ ఒక్క గంతులోపోయి సేఫ్టీవాల్వు అందుకున్నాడు

పావెల్‌ను విడిచి పెట్టేక తోన్యా ఇంటికి బయలు దేరింది దారిలో నడుస్తున్నదన్న మాటేగాని, ఆమె ఆలోచనలన్నీ ఆ యువకుని నల్లనికళ్ల మీదే వున్నాయి

"ఎంత చురుకుదనం? ఎవడో తుంటరి అనుకున్నా ఎంత మంచివాడు? స్కూళ్ళల్లో చదువుకొనే ఆ చవటలకీ అతడికీ పోలికే లేదు "

పావెల్ పద్ధతే వేరు అతడు పుట్టి పెరిగిన వాతావరణం తోన్యాకు పూర్తిగా కొత్త

"అయినా మచ్చిక చేసుకోవచ్చు సరదాగా వుంటాడు "

* * *

మనస్సును ఆవరించిన ఏదో కొత్త భావన పావెల్‌ను కంగారు పెడుతూంది, అదేమిటో అర్థం కావడంలేదు

తోన్యా తండ్రి చీఫ్ ఫారెస్టు వార్డెన్ పావెల్ స్థితిగతులలో పోల్చిచూస్తే ఆయనా వకీలు లెష్చిన్‌స్కీ ఒకే అంతస్థువాళ్ళు

పావెల్ దరిద్రంలో పుట్టిపెరిగేడు ధనవంతుడనిపించిన వాళ్ళని చూస్తే ఆతనికి మంట అందుచేతనే తోన్యా అంటే కూడా ఆతనికి ఏదో బెదురూ, అనుమానమూను ఆమె తన తరహాకిచెందిన మనిషి కాదు తాపీమేస్త్రీ కూతురు గాలినా, లాగా అంత సులభంగా అర్థంకాదు తోన్యాతో మాట్లాడేటప్పుడు ఏదన్నా వెక్కిరింతగా, మాట్లాడినా, గర్వం చూపించినా ఎదురుతిప్పి కొట్టడానికి తయారులో వురిటున్నాడు నాగరికురాలైన ఆ సుందరయువతి తన వంటి బొగ్గు వేసేవాడిని వేళాకోళం చేస్తుందనీ, ఆతని అనుమానం

ఓ వారంరోజులుగా ఆమె కనబడ్డం లేదు ఓమారు సరస్సువద్దకి పోయి రావాలనుకొని బయలుదేరేడు ఆమె కనబడుతుందేమోననే ఆశతో ఫనికట్టుకొని వాళ్ళయింటి మీదుగా బయలుదేరేడు కోరడివద్దకు వచ్చేసరికి తోటలో పరిచితమైన గౌను కనబడింది వంగి నేలమీదవున్న ఒక పైన్ కాయతీసి వేసిరేడు

తోన్యా తిరిగి చూసింది పరుగెత్తి వచ్చి ఆనందంతో చేయిచాపి ఆహ్వానించింది

"చివరకొచ్చేవే ఇన్నాళ్ళూ ఎక్కడికి పోయావు? ఆ రోజున నా పుస్తకం చెరువు గట్టున మరిచిపోయా తెచ్చుకొనేటందుకలా వెళ్లా నువ్వు కనబడతావనుకొన్నా రా లోపలికి , రా "

ఆమె గొంతుకలో ఆనందం వెల్లివిసిరింది

ఆమె పరుగెత్తివెళ్ళి గేటు తీసింది అనిశ్చితంగానే పావెల్ ఆమె వెంట లోపలికి అడుగుపెట్టేడు

తోటలో గుండ్రని సిమెంటు బల్లవుంది వారిద్దరూ వెళ్ళి దానివద్ద కూర్చున్నారు

"నీకు పుస్తకాలంటే ఇష్టమేనా?

"చాలా ఇష్టం" అన్నాడు పావెల్

"అన్నింటిలోకి నీకేదిష్టం ?"

పావెల్ ఒక్కక్షణం ఆలోచించేడు

"గిసెప్పీ గారి బాల్డీ"

"గుసెప్పీ అనాలి" అని తోన్యా అతని పలుకుబడిని సవరించింది

"ఆ పుస్తకం నీకు బాగా ఇష్టం అన్నమాట "

"ఊఁ ఇప్పటివరకు 65 ప్రకరణాలు చదివేను జీతం పచ్చిన రోజునల్లా ఓ అయిదు ప్రకరణాలు కొంటుంటాను మనిషంటే గారిబాల్డీని చెప్పాలి మహావీరుడు అల్లావుండాలి ఎన్ని యుద్ధాలు చేసేడు అన్నిటిలోనూ అతనిదే పై చెయ్యి ఎంతదేశం తిరిగేడో ఈ వేళ ఆయన బ్రతికుంటే నేను తప్పకుండా ఆయనతో చేరివుండేవాడిని ఏమైనాసరే పడుచు పనివాళ్ళని ఆయన చేరదీసేవాడు అంతాకలిసి బీదవాళ్ళకోసం యుద్ధం చేసేరు "

తోన్యా అతని చెక్కపట్టుకొంది

"రా, మా లైబ్రరీ చూద్దువుగాని "

"అబ్బే నేనింట్లోకి రాను "

"ఎందుకంత మొండితనం భయమేమిటి?"

మన్ను కొట్లాడుతున్న కాళ్ళవంక చూసుకొని పావెల్ బుర్ర గోక్కున్నాడు

"మీ నాన్నా, అమ్మా ఏమీ అనరంటావా?"

"ఈ మారు మళ్లీ ఆ మాట అన్నావంటే నాకు మహా చెడ్డ కోపం వస్తుంది "

వారిద్దరూ భోజనాల గదిలోంచి ఒక పెద్దగదిలోకి వెళ్ళేరు దానిలో ఒక పెద్దబీరువావుంది తోన్యా దాని తలుపులు తెరచింది వరసలుగా పేర్చివున్న కొన్ని వందల పుస్తకాలు చూసి పావెల్ ఆశ్చర్యపడ్డాడు అన్ని పుస్తకాల నాతడు జీవితంలో చూడలేదు

"ఎందుకాజుట్టు అంత దుబ్బులా పెంచేవు కత్తెర వేయించుకోరాదా దువ్వుకోరాదా?"

పావెల్ సిగ్గుపడ్డాడు

"మరీ పెరిగిపోతే తల నున్నగా చేయించేస్తా అంతకంటే చేసేదేముంది?"

తోన్యా నవ్వింది నవ్వుతూనే బల్లమీదన్న దువ్వెన తీసి జుట్టు దువ్వింది తల నటూ ఇటూ తిప్పిచూసింది

రంగు మాసిన చొక్కా, మాసికలు వేసిన లాగూ చూసినా ఆమె వాటిని గురించి ఏమీ అనలేదు కాని, పావెల్ తన దుస్తులు పాడుగా వున్నాయనుకొని సిగ్గుపడ్డాడు

వెళ్ళి పోయేటప్పుడు తోన్యా అతనిని మళ్ళీ రమ్మని ఆహ్వానించింది రెండు రోజుల్లో వస్తానని మాట పుచ్చుకొంది ఇద్దరూ గేలం వేటకి వెడదామనుకొన్నారు

* * *

అర్టెమ్ వెళ్ళిపోయేక పావెల్ తెచ్చే జీతంలో ఇల్లు గడవడం లేదు

లెస్జిన్‌స్కీలకు వంటమనిషి కావాలని తెలిసింది మేరియా యాకోవ్‌లెవ్నా తానువెళ్ళి పనికి కుదురుకొంటానంది కాని పావెల్ ఒప్పుకోలేదు

అతనిని వొప్పించడానికై తల్లి చాలా చెప్పింది కాని పావెల్ అంగీకరించలేదు

మర్నాడే అతడు రంపపుమిల్లులో పనికికుదిరేడు మిషన్ మీద కోసిన పలకల్ని ఆరబెట్టడం అతనిపని అక్కడ అతడెరిగిన కుర్రవాళ్ళు చాలామంది పని చేస్తున్నారు ఆదా బాగానే వుంటుంది పగటిపూట రంపంమిల్లులో పని చేసి, రాత్రికి పవర్ స్టేషన్‌కి పోతున్నాడు

పదోరోజున పావెల్‌కి కూలి ఇచ్చేరు ఆ డబ్బుతెచ్చి తల్లి చేతిలో పెట్టేడు ఆ డబ్బుయిస్తూ ఓ నిముషం తటపటాయించేడు మాట చెప్పడానికి సిగ్గుపడ్డాడు ఎలా అయితేనేం బయటపడ్డాడు

"నాకో శాటీన్‌షర్టు నీలిరంగుది నిరుడుకొన్నావు గుర్తులేదూ ? అట్లాంటిది కొనుక్కుంటాను దీంట్లో సగం నే తీసుకుంటా కాని పర్వాలేదులే మళ్ళీ సంపాదిస్తా చూడీ చొక్కా ఎంత అసహ్యంగావుందో "

డబ్బు అడుగుతున్నందుకు సిగ్గుపడి, క్షమార్పణ చెప్పుకొంటున్నట్లు మాట్లాడేడు



సుందరయ్య గ్రంథాలయ
92696

"దానికేముంది, తప్పకుండా కొనుక్కొస్తా బాబూ ! గుడ్డ ఈ వేళ తీసుకొస్తాలే రేపు కుడతా పాపం నీకు సరయిన చొక్కాయే లేదు" అంటూ ఎంతో ఆపాయ్యంగా కొడుకువేపు చూసింది

అక్కడినుంచి పావెల్ క్షౌరం షాపు కెళ్ళేడు గుమ్మంలో ఒక్క క్షణం నిలబడి జేబులోని రూబులు బిళ్ళ తడిమి చూసుకొని లోపల అడుగుపెట్టేడు

ఓ పావుగంట తర్వాత శుభ్రంగా, నీటుగా కత్తిరించి, దువ్విన జుట్టూ, అతడూ షాపునుంచి బయటకు వచ్చేడు క్షవరం పూర్తి అయ్యేసరికి ఒళ్ళంతా చెమటలు పెట్టేశాయి మనిషి డీలా అయిపోయేడు దువ్వెనకి లొంగనిజుట్టును నీళ్ళ సాయంతో లొంగతీసి మంగలి నీటుగా సవరించేడు

వీధిలోకి వచ్చేక పావెల్ ఒక్క దీర్ఘశ్వాసం తీసుకొన్నాడు టోపీ కనుబొమ్మల మీదికంటా లాక్కుని ఇంటికేసి తిరిగేడు

"ఈ వేషం చూసి అమ్మ ఏమనుకొంటుందో "

* * *

గేలం వేటకి వస్తనని పావెల్ మాటయిచ్చి, తప్పినందుకు తోన్యాకెంతో విసుగుపుట్టింది

పావెల్ చాలారోజులవరకూ మళ్లీ కనబడలేదు క్రమంగా, విసుగూ, కోపం పోయి అతని కోసం ఎదురు చూడ్డం ప్రారంభించింది

ఒక రోజున ఆమె ఎక్కడికో బయలుదేరబోతూండగా తల్లి పిలిచింది

పావెల్ గుమ్మంలోకి వచ్చి నిలబడ్డాడు ఈమారాతనిని చాలాసేపటి దాకా తోన్యా గుర్తేపట్టలేకపోయింది

నీలిరంగు సరికొత్త శాటీన్‌షర్టు నల్లని పట్లం, నీడలు కనిపించేలా మెరుగుపెట్టిన బూట్లు నీటుగా కత్తిరించిన క్రాపు ఈ నూతన రూపంలో తోన్యా వెనకటి బొగ్గేసే కుర్రవాడిని గుర్తుపట్టనేలేదు

"వేటకొస్తానన్న వాడివి, మళ్లీ కనబడనేలేదు మాట నిలబెట్టు నేదిల్లాగేనా?"

"ఈమధ్య రంపం మిల్లులో పనికి కుదరేను కదలడానికి పురసత్తే దొరకడం లేదు "

తానుతొడిగిన చొక్కా పంట్లమూ కొనుక్కొనేటందుకని ఊపిరి తీయకుండా పనిచేస్తున్నట్లు అతడు చెప్పలేకపోయేడు

# ప్రకరణం 4

**యూ**క్రెయిన్‌లో వర్గపోరాటాలు అతితీవ్రంగా, భయంకరంగా సాగిపోతున్నాయి అంతకంతకి ఎక్కువగా కొత్తకొత్త జనం ఆయుధాలు తీస్తున్నారు ఒక్కొక్క ఘర్షణతో కొత్త జనం పోరాటంలోకి వస్తున్నారు

'మర్యాదస్తులు' సుఖంగా, శాంతంగా కాలంగడిపే పరిస్థితులు పోయేయి

శిధిలమైపోతున్న చిన్నచిన్న ఇంటి తలుపులు తుపాకి కాల్పులకు దడదడ లాడిపోతున్నాయి మర్యాదస్థులంతా చుంచుల్లా కొట్టుగది గోడలకో, దొడ్డిలో తవ్విన కందకాల గోడలకొ అంటి పెట్టుకు కూర్చుని వణికిపోతున్నారు

పెట్లూరాజట్లు అన్నిరకాల జనంతో నిండిపోయేయి గోలూబ్, ఆర్చేంగిల్ ఏంగిల్, గార్డియూజ్ మొదలయిన బందిపోటు దొంగలు, పెద్ద, చిన్న నాయకుల యాజమాన్యాన గుబెర్నియా (జిల్లావంటిది) అంతా కలయతిరుగుతున్నారు

జార్ సైన్యాలలో పని చేసిన మాజీ సైనికోద్యోగులు, సోషలిస్టు రివల్యూషనరీ పార్టీకిచెందిన అతివాదులూ, మితవాదులూ ఒకళ్ళేమిటి పదిమందిని జేరతీయగల వాడల్లా ఒక అటామన్ అయికూర్చున్నాడు తమ బలం సాగినంత ప్రాంతంలో, సాగే అవకాశం వున్నంతవరకూ ప్రతివాడూ ఒక రాజయిపోయేడు వాళ్లల్లోకొందరు పెట్లూరాతాలూకు నీలి పసుపుపచ్చ జెండా ఎత్తేరు

గ్రామాల్లోని ధనికరైతులు, అటామన్ కోనోవాలెట్స్ సేనలలోని గలీషియా రెజిమేంట్లు, ఒకరేమిటి అనేక మురాలు వాళ్ళతో చేరేయి వీరందరినీ చేర్చుకుని పెట్లూరా 'పెద్ద అటామన్' అయిపోయేడు రెజిమెంట్ల, డివిజన్లు పోగుచేసేడు సోషలిస్టు రివల్యూషనరీలూ, ధనిక రైతులూ మొదలయిన వారుచేరిన ఈ సేనల్ని కమ్యూనిస్టు పార్టి జాన్‌లు నాలుగువేపులనుంచీ కొట్టడం ప్రారంభించేరు వేలకొలది గుర్రాల డెక్కల చప్పుళ్ళు, మరఫిరంగులూ, ఫిరంగులు అమరించిన బండిచక్రాల గరగరలుతో నేల కంపించిపోతూంది

గంద్రగోళాల మధ్య 1919 ఏప్రిల్ సాగిపోతుంది ఏ రోజున ఎవరు అధికారంలో వున్నారో ఎవ్వరికీ అర్థంకాదు పొద్దుటేలేచి, కళ్ళు నులుముకుంటూ పెద్ద మనుష్యులు అన్నవాళ్ళు ఆనాడు అధికారంలో ఎవరున్నారో వాకబు చేయడం మామూలయింది

"అవ్తోనోమ్ పెత్రోవిచ్ ! ఈ వేళ అధికారులెవరో నీకేమన్నా తెలుసా ?"

అవ్తోనోమ్ పెత్రోవిచ్ జారిపోతున్న పైజామా పైకిలాక్కుంటూ భయసంభ్రమాలతో దిక్కులు చూస్తూ ,

"నాకు తెలీదు అఫనాస్ కిరిల్లిచ్ ! రాత్రెవరో వూళ్ళోకి రావడం వచ్చేరు ఆ వచ్చినదెవరో తెలుసుకుందాం! వాళ్ళు యూదుకొంపలు దోచుకోవడం ప్రారంభించేరా పెట్లూరా మనుష్యులన్న మాట ఇంక 'కామ్రేడ్స్' ఎవరన్నా అయితే వాళ్ళ మాటల్లోనే తెలిసిపోతుంది వీధి సావిట్లో ఎవరిబొమ్మ వ్రేలాడదియ్యాలో చూస్తున్నా జిరాసిమ్‌లియాన్ టీ విచ్‌లాగ చూసి చూసి చిక్కుల్లో పడదలచుకోలేదు పాపం వచ్చినదెవరో చూసుకోకుండా లెనిన్ పటం సావిట్లో పెట్టేడు తీరా చేస్తే వచ్చినవాళ్ళు పెట్లూరా మనుష్యులు ఆ బొమ్మమీద కళ్లు పడగానే ఆతణ్ణి ఒడేసి పట్టుకొన్నారు "లంజకొడుకా! కమ్యూనిస్టువటరా, నీ చర్మం వొలుస్తామ"ని కూర్చున్నారు తరువాత ఏడిస్తే ఏం లాభం ? చెప్తే వినిపించుకొనేదెవరు ? వీధిలో ఎవరన్నా వస్తున్నారనే సరికి ఈ పెద్ద మనుష్యులు చడిచప్పుడులేకుండా తలుపులు మూసుకొని కొట్టుగదుల్లో చేరిపోతారు, ఎందుకేనా మంచిదని

కార్మికులు నీలి పసుపురంగు జెండాకనబడితే మహాఅసహ్యం కనబరిచేవారు యూక్రెయిన్ విజృంభిస్తున్న ఈ బూర్జువా జాతీయ దురహంకారాన్ని ఎదిరించగల శక్తి వారికిలేదు ఏమీచేయలేరు ఇంక పెట్లూరాదళాలు నాలుగు వేపులనుంచీ గదుముకువస్తూంటే తీవ్రంగా యుద్ధాలు చేస్తూ పరిక్రమిస్తున్న రెడ్‌గార్డుదళాలు కనబడ్డప్పుడల్ల మధ్య మధ్య హుషారు పడుతున్నారు దారినేపోతూ రెడ్‌గార్డుదళాలు ఓ రోజో రెండు రోజులో ఆ నగరంలో నిలబడతాయి ఆ రెండు రోజులూ టౌన్‌హాల్‌మీద ఎర్రజెండా రెపరెపలాడుతుంది కార్మికులు ఆ రెండు రోజులూ ఆనందం పడతారు మళ్ళీ ఆ దళం వెళ్ళిపోగానే నిరుత్సాహపడతారు

ఆ రోజున ట్రాన్స్‌ద్నీపర్ డివిజన్‌తో కర్నల్ గోలుబ్ నగరాన్ని ఆక్రమించుకొని వున్నాడు

విప్లవానికి పూర్వం కర్నల్ గోలుబ్ పంచదార ఫ్యాక్టరీకిచెందిన బీట్‌రూట్ పొలాలలో వ్యవసాయ శాస్త్రవేత్తగా పని చేసేవాడు కాని ఈనాటి అటామన్ అధికారంతో పోలుస్తే అదీ ఓ వుద్యోగమేనా? మాట్లాడకుండా వ్యవసాయ శాస్త్రనిపుణుడు గోలుబ్ కర్నల్ గోలుబ్‌గా అవతరించి ఆనాటి కల్లోల వాతావరణంలో జెండా ఎత్తేడు

నూతనాగంతుకుల గౌరవార్థం నగరంలోవున్న ఒక్క నాటకశాలా నాట్యమందిరం అయిపోయింది పెట్లూరాను సమర్థించే మేధావులంతా అక్కడ సమకూడేరు,

కర్నల్ వచ్చేసరికి హాలంతా నిండిపోయివుంది వెంట ఆయన మకాంచేసిన హోటల్ యజమాని కూతురుకూడా వచ్చింది లావుగావుండో

జనం అంతా హర్షధ్వనులు చేసి, హుషారుగా కబుర్లు చెప్పుకుంటూ హాలు బయటికి వెళ్ళి పోయేరు అంతవరకూ బయటకాపలాగా నిలబడ్డ పెట్లూరా సైనికులు లోపలికి వచ్చి కుర్చీలు తీసేశేరు గలీజుగావున్న హాలంతా వూడ్చి శుభ్రం చేసేరు

ఓ అరగంట అయ్యేసరికి హాలంతా మహా గంద్రగోళంగా వుంది

ఇక్కడ నాటకం సాగుతున్న సమయంలోనే కొందరు ఆశ్వికులు పిండిమిల్లువేపుగా పట్టణంవేపు వచ్చేరు పేటబయట పెట్టిన కాపలాదారు వారిని చూడగనే ఉలికిపడి 'అలారం' ఇచ్చేడు కాపలావున్న ఇతరులు మరతుపాకుల్ని సిద్ధం చేసేరు చీకట్లో తుపాకీలకు తూటాల నమర్చేగదుల మీటలు కటకటలాడేయి చీకట్లోనే ఒళ్లు జలదరించే స్వరం హెచ్చరిక వినబడింది

"అటామన్ పావ్ల్యూక్ పటాలం మీరెవరు? గోలూబ్ సైనికులా ?" కాపలాదారుల మధ్యనున్న ఆఫీసరు ముందుకొచ్చేడు

"అవును "

విద్యుద్దీపాల వెలుతురులో పట్టపగలులావున్న నాటకశాలలో పావ్ల్యూక్ గుర్రాన్ని ఆపేడు నాటకశాల ముందు జనం హడావిడిగా తిరగడం చూసేడు వెంటవస్తున్న వానితో "ఇక్కడేదో హటావిడి చేస్తున్నట్లుంది " అన్నాడు

నాటకశాల గుమ్మంవద్ద సాయుధ భటులిద్దరు వారిని ఆపేరు

పావ్ల్యూక్ వారిని చాలా నిరసనగా చూసేడు ఒకణ్ని పక్కకు తోసేసేడు ఆయన వెంటవచ్చిన డజనుమంది గుర్రాల్ని బయటకట్టేసి అప్పుడే అక్కడికి వచ్చేరు వాళ్ళు రెండోవాడిని తోసేశేరు

కొత్తగా వచ్చిన జనాల్ని అందరూ గమనించేరు భేతాళవిగ్రహంలావున్న పావ్ల్యూక్ వేపే అందరికళ్లూ వున్నాయి,

గోలుబ్ క్రింది ఆఫీసరు మతబోధకుడి పెద్ద కూతురుతో కలిసి నాట్యం చేస్తున్న వేపునుంచి గుసగుసలు బయలుదేరాయి

"ఎవరబ్బా !"

జనాన్ని తోసుకుంటూ పావ్ల్యూక్ హాలులోకి వచ్చేడు వస్తూనే అతని కళ్లు మతబోధకుడి కూతురి తొడలుమీద పడ్డాయి ఆరిపోయిన పెదవులు నాలుకతో తడుపుకున్నాడు అక్కడి నుండి సరసరి మేళగాళ్ళున్న చోటికి చకచకావెళ్ళేడు

"హోపాక్ వాయించండి "

ఆ ఆజ్ఞను మేళనాయకుడు లెక్క చేయలేదు పావ్ల్యూక్‌కు కోపం వచ్చింది కొరడాతో ఒక్కటి అంటించేడు మేళనాయకుడు వీపు తడుముకుంటూ ఒక్క ఉరుకుతీసేడు మేళం నిలిచిపోయింది

హోటల్ వానికూతురుకి మహాకోపం వచ్చింది తన పక్కనే కూర్చున్న గోలుబ్ చేయిపట్టుకు లాగింది

"ఏమీటా పొగరుబోతుతనం, ఏమిటండీ వూరుకుంటారు?"

గోలుబ్ ఒక్క వూపులో లేచినిలబడి ప్రక్కనున్న కుర్చీని తన్ని తోసేశాడు చరచరా నాలుగడుగులు వేసి పావ్ల్యూక్ ఎదుట నిలబడ్డాడు మనిషిగుర్తు తెలిసింది

వాళ్ళిద్దరి మధ్యా పెత్తనం కోసం తగవులాట జరుగుతుంది ఓ వారం క్రితమే కర్నల్‌కు పావ్ల్యూక్ ఒక బురిడీ తినిపించేడు రెడ్‌గార్డులతో గోలుబ్ దళాలు యుద్ధం చేసి ఓ మూల తీవ్రంగా నష్టపడుతుంటే పావ్ల్యూక్ అతనికి సహాయం వచ్చి ఎర్రసేనలని వెనకనుంచి దెబ్బతీయడానికి బదులు వారిచేతిలో వున్న పట్టణం పట్టుకొన్నాడు

అటువంటి ద్రోహి, పొగరుబోతు తనకళ్ళముందు తన ఆఫీసర్లు ఆనందిస్తున్న చోటికి, రావడం, వచ్చి తన మేళ నాయకుణ్ణి కొట్టడమూ చూసేసరికి గోలుబ్ కోపానికి మితిలేకపోయింది ఈ పొగరుబోతుకు బుద్ధిచెప్పకుంటే తన పెద్దరికం నిలబడదు

పుంఢాకోరా! మావాళ్ళనెందుక్కొట్టేవు?

పావ్ల్యూక్ మౌజర్‌ను తడుముకొన్నాడు

"గోలుబ్ గారూ ! తమాయించండి మరి అట్టేగంతులెయ్యకండి నాకు కోపం తెప్పించొద్దు "

గోలుబ్ ఇంక వినలేక పోయేడు

"వెధవల్ని బయటికి ఈడ్చి తలోపాతిక దెబ్బలూ తగిలించండి "

గోలుబ్ ఆఫీసర్లు వేటకుక్కల్లాగా పావ్ల్యూక్‌ని, ఆతని అనుచరుల్నీ చుట్టుకొన్నారు

ఎలక్ట్రిక్‌బల్బ్ క్రిందపడి బద్దలయినట్లు ఏ మూలనుంచో తుపాకీ కాల్పు వినిపించింది పావ్ల్యూక్ మనుషుల్యులూ, గోలుబ్ మనుష్యులూ కలబడ్డారు ఒకరినొకరు కత్తులతో నరుక్కున్నారు అది చేయిజారితే ఒకరిజుట్టు ఒకరుపట్టుకొని గుద్దుకొన్నారు గొంతులు పిసుక్కున్నారు కాళ్ళుకట్టి పడేసిన పందుల్లాగా గీపెడుతూ ఆడవాళ్ళు అటూ ఇటూ పరుగులెత్తుతున్నారు

కొద్దిసేపట్లో పావ్ల్యూక్‌నూ, అతని సైనికుల్నీ కట్టిపడేసి ఆయుధాలు లాక్కున్నారు చితక్కొట్టి, హాలుబయటికి ఈడ్చి వీధిలో పారేసేరు

ఇంత జరిగేక సరదా చచ్చిపోయింది ఈ ఘటన జరిగేక ఇంకెవ్వరికీ నాట్యం చేసే హుషారు కలగలేదు ఆడవాళ్ళు ఇళ్ళకు పోతామని కూర్చున్నారు, కాని గోలుబ్ వినిపించుకోవడం లేదు

తెల్లవారేవరకూ నాట్యం జరగాలిసిందే" నన్నాడు గోలుబ్ తనవద్దకు వచ్చినవాళ్లతో

"మొదటి వాల్ట్జ్ నేనే నాట్యం చేస్తా"

మేళగాళ్ళు వాయించడం ప్రారంభించేరు నాట్యం ప్రారంభమయింది అయితే నేం మొదటి హుషారు రాలేదు

గోలుబ్ మత బోధకుడి కూతురితో నాట్యం ప్రారంభించేడు మొదటి వరస పూర్తికాక పూర్వమే కాపలాదార్లు పరుగెత్తి వచ్చేరు

"పావ్ల్యూక్ మనుష్యులు హాలుని కమ్ముకుంటున్నారు"

ఆ మాట ఇంకా పూర్తికాకుండానే వీధివైపున్న కిటికీ అద్దాలు బద్దలయి నేలరాలేయి అద్దాల చట్రంలోంచి మరతుపాకీ గొట్టం గదిలోకి తొంగిచూసింది దయ్యాన్ని చూసి జడుసుకున్నట్లు జనం దానికి దూరంగా గదిమధ్యకు పరుగెత్తేరు

హాలులో వేలాడుతున్న దీపాల లస్తరును గురిచూసి పాల్యానూత్స్యా రివాల్వరు కాల్చేడు అది బాంబుపేలినట్లు పెద్ద ధ్వనిచేసింది చిద్రుపలైన గాజు పెంకులు జలజలా సావిట్లో వున్న వాళ్ళ నెత్తినరాలేయి

హాలంతా చీకటి మునిగింది బయటినుంచి ఎవరిదో ఆజ్ఞాస్వరం వినబడింది

"అంతా బయటికి రండి"

ఆడవాళ్ళంతా వెర్రిగా కేకలు పెట్టి ఏడుస్తున్నారు ఏం చెయ్యాలో అర్థంగాక కంగారు పడుతున్న తన ఆఫీసర్లను సమీకరించేటందుకు గోలుబ్ గదిలో ఆ మూలనుంచి ఈ మూలకి హడావిడిగా ఉరుకులెడుతున్నాడు బయట తుపాకీ కాల్పులు ఒకటే రణగణధ్వని ఈ సందట్లో పాల్యానూత్స్యా చల్లగా దొడ్డితలుపు తెరచుకొని వీధినపడి గోలుబ్ హెడ్ క్వార్టర్సుకి పరుగెత్తేడు

ఒక అరగంట పోయేసరికి నగరం అంతా ఒక యుద్ధ రంగంగా మారింది తుపాకులు, మరతుపాకుల కాల్పులతో వీధులన్నీ ప్రతిధ్వనిస్తున్నాయి పట్టణ ప్రజల కదేమిటో అర్థంకాలేదు మాట్లాడకుండా తలుపులు బిగించుకొని కూర్చున్నారు

చివరకు కాల్పులు చల్లారేయి పట్టణం వెలుపల పేటలో ఎక్కడో ఒక్క మరతుపాకీ మాత్రం కుక్క మొరిగినట్లు ఉన్నట్లుండి ఘుంయ్ మంటూంది

తూర్పున తెలిరేకులు కనిపిస్తూండగా క్రమంగా కాల్పులు ఆగిపోయేయి

* * *

* నరమేథం జరిపే ప్రయత్నాలు జరుగుతున్నాయని వార్త పుట్టింది నది వొడ్డున బురదమడుగులో కట్టిన యూదుపేటకు ఆ వార్త పాకింది శిధిలం అయిపోతున్న ఆ చిన్న చిన్న గుడిసెలలో కిక్కిరిసిపోయి జీవిస్తున్న ఆ బీదప్రజ రానున్న ఉత్పాతాన్ని తలుచుకొని వొణికిపోయేరు

సెర్గీబ్రూజక్ గడిచిన ఏడాదంతా పని చేసిన ప్రెస్సులోని పని వాళ్ళంతా యూదులే వారితో అతనికి మంచి దోస్తీ ఏర్పడింది యజమానికి వ్యతిరేకంగా వాళ్లంతా ఒక్క కుటుంబం వాళ్లల్లే నిలబడ్డారు వారి యజమాని బ్లమ్‌స్టీవ్ సాధ్యమైనంత ఎక్కువ పని చేయించుకొని సాధ్యమైనంత తక్కువ జీతం ఇవ్వాలని ప్రయత్నించేవాడు దానిమీద యజమానికి పనివారికీ మధ్య ఎప్పుడూ తగువే అనేకమార్లు పనివాళ్ళు సమ్మెలు చేశారు చివరకి రెండు మూడు వారాలనుంచి ప్రెస్సు మూతపడింది దానిలో పద్నాలుగుమంది పని చేసేవారు సెర్గీ రోజులో పన్నెండు గంటలూ చేతి ప్రెస్‌లో చక్రం తిప్పుతూండేవాడు

ఆరోజున పనివాళ్ళంతా ఏదో కంగారుగా వుండడాన్ని సెర్గీ గమనించేడు గత కొద్ది నెలలుగా "చీఫ్ అటామన్" ప్రకటనలు ముద్రించడం తప్ప ప్రెస్సుకి మరో పనేలేదు

క్షయరోగంతో బాధపడుతున్నమెండల్ సెర్గీని ఒక ప్రక్కకు పిలిచేడు ఆ కుర్రవానివంక విచారంగా చూసేడు

"పోగ్రామ్ ప్రయత్నాలు జరుగుతున్నాయని ఎరుగుదువా?"

సెర్గీ ఆశ్చర్యపడ్డాడు

"లేదు నాకేం తెలియదే "

షెండల్ సెర్గీ మీద ఎండుపుల్లలావున్న తన చేయివేసి నెమ్మదిగా రహస్యం చెప్పేడు

"పోగ్రామ్ జరుగుతుంది సందేహం అక్కర్లేదు యూదుల్ని చితక్కొడతారు ఒక్కటి చెప్పు ఈ కష్టసమయంలో నీస్నేహితులకి సాయం చేస్తావా?"

"తప్పకుండా చేస్తాను కాని మెండల్ ! నేనేం చెయ్యాలి "

మిగిలిన కంపోజిటర్లు కూడా వాళ్ళ సంభాషణ వింటున్నారు

"మంచివాడివి నాయనా, నిన్ను నమ్మవచ్చు మీ తండ్రి మాత్రం ఓ పని వాడుకాదా ఒక్క మాటు ఇంటికెళ్ళి అడిగిరా ఎవర్నేనా కొందరు ముసిలాళ్ళని ఈ నాలుగు రోజులు దాచి పెట్టగలడేమో తెలుసుకురా ఎవరిని దాచాలో తరవాత ఆలోచిద్దాం అల్లా దాచడానికి ఒప్పుకొనేవాళ్ళింకా ఎవరన్నా వున్నారేమో ఆయన్ని అడుగు ప్రస్తుతం ఈ దారిదోపిడి గాళ్ళు రష్యన్లని ముట్టుకోరు సెర్యోజా ! వెళ్ళు, త్వరగా "

---

* యూదుజాతి వారి మీద జరిపే దౌర్జన్యచర్యలు యూరపులోని ప్రభుత్వాలు పనికట్టుకొని యూదుజాతిని హింసించేటందుకు ప్రోత్సహించేవి

"మెండల్, మా యింటిసంగతి ఫర్వాలేదు నువ్వు లెక్కవేసుకో, వెళ్ళేప్పుడు దారిలో పాప్‌కానూ, క్లిమ్‌కానూ కూడా చూసి మాట్లాడుతా వాళ్ళు కూడా తప్పకుండా కొందర్ని దాస్తారు

పరుగెత్తబోతున్న సెర్జీని మెండల్ భుజం పట్టుకుని నిలబెట్టేడు

"ఒక్క నిముషం పావ్కా, క్లీమ్కా లెవరు? వాళ్ళు నీకు బాగా తెలుసా?"

సెర్జీ తలవూపేడు

"తెలియకేం వాళ్ళు నాదోస్తులు పావ్కాకోర్చాగిన్ అన్న ఒక మెకానిక్

మెండల్‌కు ధైర్యం కలిగింది

"కోర్చాగినా ? తెలుసు మేమిద్దరం ఓ యింట్లోనే వుండేవాళ్ళం వెళ్ళు, త్వరగావచ్చి ఏమన్నారో చెప్పు "

సెర్జీ ఒక్క గంతువేసి వీధిలోపడ్డాడు

* * *

పావ్ల్యూక్ మనుష్యులకీ, గోలుబ్ మనుష్యులకీ మధ్య యుద్ధం జరిగిన మూడోరోజున పోగ్రామ్ ప్రారంభమయింది

పావ్ల్యూక్ ఓడిపోయి షెపెటోవ్కా వదిలిపోయేడు ఆ చుట్టుప్రక్కల కూడా వుండకుండా లేచిపోయి కొద్దిదూరంలోవున్న ఓ చిన్న పట్టణాన్ని ఆక్రమించి కూర్చున్నాడు ఆ రోజు రాత్రి షెపెటోవ్కాలో జరిగిన దెబ్బలాటలో అతని పరివారంలో ఓ పాతిక మందివరకూ నష్టపడ్డారు గోలుబ్ జనం కూడా ఆ ప్రాంతాలతోనే నష్టపడ్డారు

చచ్చిపోయినవాళ్ళని తెల్లవారేసరికి శ్మశానానికి జేరవేసి, అట్టే ఆర్భాటం లేకుండా అంత్యక్రియలు జరిపేసేరు ఆ యుద్ధం, ప్రాణనష్టం ఉభయులకీ గర్వ కారణంగాదు ఆ అటామన్లిద్దరూ కుక్కల్లాకరుచుకొని, ఇప్పుడు చచ్చిపోయిన వాళ్ళ అంత్యక్రియలకు ఆర్భాటం చేయడం అసహ్యంగా వుంటుంది పావ్ల్యూక్‌ని కమ్యూనిస్టు దోపిడీగాడుగా ప్రకటించి, తాము పొందిన విజయానికి వుత్సవం చేద్దామని పాల్యానూత్స్యా ఉబలాటపడ్డాడు కాని మతబోధకుడు వాసిలీ నాయకత్వాన పనిచేస్తున్న పౌరసంఘం దానికి ఒప్పుకోలేదు

ఆ ఘర్షణ తర్వాత గోలుబ్ పటాలంలో గొణుగుడు ప్రారంభమయింది చాలా జనం నష్టపడ్డంచేత ముఖ్యంగా అంగరక్షకులలో చాలా అసంతృప్తి బయలుదేరింది

ఆ అసంతృప్తిని పోగొట్టి కాస్త హుషారు చేయడం కోసం పాల్యానూత్స్యా 'పోగ్రామ్' ప్రారంభింపచేసి, కాస్త కాలక్షేపం జరిగేటట్లు చెయ్యాలన్నాడు జనంలోవున్న అసంతృప్తిని పోగొట్టడానికదొక్కటే మార్గమని గోలుబ్‌తో చెప్పేడు

గోలుబ్ అయిష్టానికి మరో కారణం కూడా వుంది అతడీ మధ్యనే సోషలిస్టు రివల్యూషనరీ పార్టీలో చేరేడు తన వ్యతిరేకులు తనకు 'పోగ్రాముల గాడం' టూ పేరెట్టి అప్రతిష్టపాలు చేస్తారేమోనని ఒక భయం చీఫ్ అటామన్ వద్ద చాడీలు చెప్తే? కానైతే ఇప్పటివరకు తాను చీఫ్ అటామన్ మీద ఆధారపడడం లేదు తన బ్రతుకేదో తాను బ్రతకమన్నాడు పైగా ఆచీఫ్‌కి తనవద్ద పని చేస్తున్న జనం ఎల్లాంటి వాళ్ళోతెలియదా? తన డైరెక్టరీ ఖర్చులకోసం కొంపలూడ్చి డబ్బు తీసుకోవడం లేదా? ఇంక పోగ్రామ్‌గాడంటారనా వచ్చేపేరేదో కొత్తగా రానక్కర్లేదు ఇదివరకే వుంది కొత్తగా మళ్ళీ అంటే మునిగిపోయేదేమీలేదు

ఒక రోజు పొద్దన్నే పోగ్రామ్ ప్రారంభమయింది

ఇంకా అప్పటికి కనుచీకటిగావుంది యూదుపేట వీధులు నిర్మానుష్యంగా వున్నాయి కిటికీల తలుపులు గట్టిగా బిగించి వున్నాయి

పైకిచూస్తే జనం అంతా గాఢనిద్రలో వున్నట్లుంది కాని ఇళ్ళల్లో ఎవ్వరూ నిద్రపోవడం లేదు అంతా దుస్తులు వేసుకొని రాబోయే ప్రమాదాన్ని ఎదురుచూస్తూ ఒక గదిలో ముడిచిపెట్టుకు కూర్చున్నారు అభం శుభం ఎరగని అద్దాలలో బిడ్డలు మాత్రం తల్లులవొడిలో నిశ్చింతగా నిద్రపోతున్నారు

గోలుబ్ అంగరక్షక దళనాయకుడు సాలోమూగా ఆరోజు తెల్లవారేముందు పాల్యానూత్స్యాను లేపడానికై ఎంతో కష్టపడ్డాడు కాని అతడో పట్టాన లేవలేదు రాత్రి కలలో పీకపిసికిన గూనిపిశాచం ఇగిలిస్తూ ఎదుట వున్నట్లే ఒణికిపోతున్నాడు లేపగా లేపగా ఎల్లా అయితేనేం తల ఎత్తి కళ్ళు విప్పేడు ఎదుట సాలోమూగా

"లేవయ్యా! వేళయింది, నీదే ఆలస్యం,"

పాల్యానూత్స్యా లేచికూర్చున్నాడు నోటినిండా వున్న ఉమ్మి తుబుక్కున ఊసేడు

"ఏమిటంత పని ?"

"యూదువాళ్ళ డొక్కలు చీరెయ్యొద్దూ మరచేవేమిటి?

పాల్యానూత్స్యాకంతా జ్ఞాపకం వచ్చింది అతడాసంగతే మరచేడు కర్నలూ, అతని ప్రియురాలూ కొద్దిమంది మిత్రులతో కలిసి పొలం పోయి విందు చేసుకొన్నారు అక్కడి తిండీ, త్రాగుడూ ఉదాత్తం అయింది

పాల్యానూత్స్యా లేచి చన్నీళ్ళతో తలతడుపుకున్నాడు బాగా తెలివి వచ్చింది వెంటనే హెడ్‌క్వార్టర్సు చేరి ఆజ్ఞలు జారీచేసేడు

సమయానికి నగరంలో లేకుండా గోలుబ్ ముఖం తప్పించేడు తర్వాత ఎమన్నా వస్తే ఏదో పొరపాటని ,తప్పుకోవచ్చు ఈలోపున పాల్యానూత్స్యా అడ్డూ ఆపూ లేకుండా తనపని కొనసాగించవచ్చు ఇల్లాంటి కాలక్షేపపు పనులంటే పాల్యానూత్స్యాకు మహా హుషారు

అంగరక్షకదళం నూరుమందీ అప్పటికే గుర్రాలెక్కి కూర్చున్నారు మళ్ళీ తర్వాత ఏ విధమైన ఆటంకం రాకుండా పాల్యానూత్స్యా దూరదృష్టితో నగరానికీ స్టేషనుకీ పనివారియిళ్ళకూ మధ్యకాపలాదారుల్ని పెట్టేడు

పాల్యానూత్స్యా తెల్లవారేసరికి ఓ రెండంతస్తుల ఇంటి ముందుకువచ్చి గుర్రాన్ని నిలిపేడు ఇంటిముందు 'ఫక్సు బట్టలకొట్టు' అనేబోర్డు తుప్పుపట్టిన దొకటుంది.

అతని గుర్రం కాళ్ళు నేలబెట్టి కొడుతుంది

"ఇక్కడ ప్రారంభిద్దాం అంటూ పాల్యానూత్స్యా గుర్రం దిగేడు

"దిగండర్రా ఇదిగో ఒక్క మాట వినండి ఎవ్వరి తలలూ పగలకొట్టడం మాత్రం చేయకండి తరువాత చూసుకుందాం ఇంక పిల్లల్ని దొరకపుచ్చుకొని, ఓపికుందా, సాయంకాలం దాకా తంటాలు పడండి "

మొదటి అడుగులోనే హంసపాది ఇంటిలోపలికున్న గుమ్మం దగ్గరకెళ్ళి తలుపు తట్టేడు సాలోముగా అతని వెనకనే నడిచేడు

ఫక్సు బాగావున్నవాడు అతడు రెండురోజుల క్రితమే పెళ్ళాన్నీ, పిల్లల్నీ తీసుకొని వెళ్ళిపోయేడు ఇంట్లో రీవా అనే పనిపిల్ల నుంచేడు పందొమ్మిదేళ్ళ ఆ పడుచు అతని ఆస్తికి కాపలా ఒంటరిగా వుండటానికి ఆమె జంకుతుండడంచూసి, తల్లినీ తండ్రీనీ తాము వచ్చేవరకూ సాయం తెచ్చుకోమన్నాడు

మొదట రీవా వొప్పుకోలేదు ఫక్సు మహాగడసరి బహుశా పోగ్రామ్ వుండకనే పోవచ్చునని ఆమె నూరడించ బూనుకొన్నాడు అడుక్కునేవాడిని దోచుకొంటే ఏం దొరుకుతుంది? అని ధైర్యం చెప్పేడు వీనికి తోడు తిరిగివచ్చేక ఒక దుస్తుకు సరిపడా మంచిగుడ్డ ఇస్తానని ఆశ చూపేడు

వచ్చిన రౌతులు అలాగే ముందుకు పోకుండా వుంటారాయని ఆశపడుతూ, భయంతో వొణికిపోతూ, ముగ్గురూ లోపలుండిపోయేరు కానీ, వారాశించినట్లు జరగలేదు

పీసక్ బాగా ముసిలివాడు జుట్టంతా ముగ్గుబుట్టలా నెరిసిపోయింది భయంతో చిన్న పిల్లవాడల్లే తేరిపారి చూస్తున్నాడు రక్షించమంటూ జెహోవాకు మొరపెట్టుకొన్నాడు ఏ ఆపదా రాకుండా ఆ ఇంటిని కాపాడమని దేవుణ్ణి వేడుకున్నాడు ఆ ప్రార్థన హోరులో ప్రక్కన నిలబడి ముసలమ్మకి మనుష్యుల అడుగుల సడి కూడా వినబడలేదు

రీవా మూలగదిలోకి పారిపోయి బీరువా వెనక దాక్కుంది

ఈమారు అంతకన్న బలమైన తన్నూ, దానితోపాటు ఓ వరస తిట్లూ వినిపించేయి తలుపుల మీద రైఫిల్ మడమలతో బాదిన చప్పుడు చివరకు గడియ విరిగిపోయింది తలుపు భళ్ళున తెరుచుకుంది

సైనికులు ఇంట్లో జొరబడ్డారు మూలమూలలన్నీ వెతికేరు కొట్టుగది తలుపు పగలకొట్టేరు వీధితలుపు గడియలోపల నుంచి తీసేరు ఇంక దోచుకోవడం ఆరంభమయింది

పాల్యానూత్స్యా తన జనాన్ని కొట్టు చక్కబెట్టడానికి పప్పచెప్పి తాను ఇంటిలోపలి భాగానికి బయలుదేరేడు అక్కడ ముసలివాళ్ళిద్దరూ, ఆ పడుచూ వణికిపోతూ నిలబడి వున్నారు ద్వేషం కక్కుతున్న కళ్ళతోచూస్తూ, ముసలి వాళ్ళని బయటికి పొమ్మన్నాడు

"ఫోండి,"

తల్లీ, తండ్రీ కూడా అక్కడ నుంచి కదలలేదు

పాల్యానూత్స్యా ఒక్క అడుగు ముందుకు వేసేడు నెమ్మదిగా కత్తిని వొరనుండి బయటికి లాగేడు

"అమ్మా !" అని ఆ పడుచు ఓ వెర్రికేక పెట్టింది సాలోముగా విన్న దాకేకనే

ఆ కేక విని సైనికులంతా బిలబిలలాడుతూ వచ్చేరు పాల్యానూత్స్యా ముసలి వాళ్ళ నిద్దరిని చూపేడు

"లాక్కుపోండి,"

లాక్కుపోయేరు అప్పటికి సోలోమూగా లోనికి వచ్చేడు

"ఈ పిల్లతో ఓ నిముషం మాట్లాడి వస్తాగాని, ఎవరూ రాకుండా ఇక్కడుండి చూస్తుండు "

ఆ పడుచు మళ్ళీ కేకలు పెట్టింది ముసలిపీసాక్ ఎక్కడి నుంచి ఊడిపడ్డాడో పరుగెత్తుకు వచ్చేడు కాని గుండెలమీద ఒక్క గుద్దు తగిలేసరికి గోడమీద పడిపోయి బాధకు గిలగిలలాడిపోయేడు ఎప్పుడూ గట్టిగా మాట్లాడి ఎరగని తోయ్‌బా పెద్ద పులిలా సాలోమూగా మీద వచ్చిపడింది

"నా కూతుర్ని ముట్టుకుంటారట్రా లే అడ్డం"

అంతబలమైనవాడూ సాలోమూగా ఆమె పట్టువిడిపించుకోలేకపోయాడు,

ఈ లోపున పీసాక్ కూడా తేరుకొని భార్యకు సాయం వచ్చేడు

"దారిలో లేండి "

ముసలాళ్ళిద్దరూ పోగడి సాలోమూగాని తోసేసేరు అతడికి కసి పుట్టింది బెల్టులోవున్న రివాల్వరులాగి మదమతో ముసిలివాడినెత్తిన ఒక్కటేసేడు పీసాక్ నేలపడి పోయేడు

గదిలో రీవా గోలచేస్తుంది తోయ్‌బాని ఇంట్లోంచి బయటికి తోసేసేడు ఆ ఘటనలకామె మనస్సు చెదిరిపోయింది సాయం కోసం వెర్రికేకలు పెడుతూంది వీధులన్నీ ఆమె అరుపులతో ప్రతిధ్వనిస్తున్నాయి

ఇంట్లోంచి మళ్ళీ కేకలేం వినబడలేదు

పాల్యానూత్స్యా గదిలోంచి బయటికి వచ్చేడు సామలోమూగా ఈమారు తాను దూరడానికి తలుపు తొయ్యబోతుంటే ఆపేడు

"వెళ్ళకు, అరవకుండా నోరునొక్కితే ఉక్కిరిబిక్కిరై చచ్చింది "

గుమ్మంలో అడ్డంగాపడున్న పీసాక్ శవం మీదుగా అడుగువేసేసరికి నల్లగా జిగురుగావున్న రక్తపుమడుగులో కాలుపడింది

"ఏం బాగులేదు " అనుకొంటూ పాల్యానూత్స్యా వెలుపలికి వెళ్ళి పోయేడు

సావట్లోనూ, మెట్లమీదా కాలినంటుకున్న రక్తం కట్టిస్తూ మిగిలిన వాళ్లు కూడా నిశ్శబ్ధంగా వెళ్ళి పోయేరు

నగరంలోని దోపిడి బ్రహ్మాండంగా సాగుపోతుంది దోచుకొచ్చిన సరుకుల పంపకం తెగనప్పుడు దోపిడీదార్లు ఓ నిముషం తన్నుకుంటున్నారు కత్తులు దూస్తున్నారు పిడిగుద్దులు నిరాఘాటంగా వుపయోగిస్తున్నారు సారాకొట్టులోంచి పెద్ద పెద్ద జాడీలు వీధిలోకి ఈడ్చుకువచ్చి మూతలూడ కొట్టేరు

దోపిడిగాళ్ళు యూదుల ఇళ్ళల్లో జొరబడ్డారు

వాళ్ళని అడ్డేవారు లేరు గదులన్నీ వెతికేరు సామానులన్నీ చిందరవందర చేసేరు కంటికి ఆనినది పట్టుకుపోయేరు మిగతావి చింపీ, బద్దలు కొట్టే ధ్వంసం చేసేరు మొదటి రోజున ఇద్దరే చచ్చిపోయేరు, రీవా, ఆమె తండ్రి పీసాక్, కాని ఆ రాత్రి మృత్యువు పేటలో నృత్యమే చేసింది

సాయంకాలం వేళకల్లా తెగతాగేసేరు ఎప్పుడు చీకటిపడుతుందా అని పెట్లూరా బలగం కాచుక్కూర్చుంది

చీకటిపడ్డాక వాళ్ళకి పట్టపగ్గాలులేవు నిశిరాత్రి చీకట్లో మనుష్యుల్ని చంపడం మహాసులువు చివరికి నక్కలు కూడా రాత్రి వేళే బయలు దేరుతాయి

ఆ రెండు రాత్రులూ, మూడు పగళ్ళూ జరిగిన బీభత్సాలు మరవడం శక్యమేకాదు ఎంతమంది తలలు పగిలీ, పీకలు పిసిగీ చచ్చిపడుతున్నారో ఆ భయానక దృశ్యాలకెందరి తలలు నెరిసిపోయినాయో ఎంత కన్నీరు వరదలు కట్టిందో అవమానం, అసహాయంతో బ్రతికి మిగిలినవాళ్ళు అదృష్టవంతులో చచ్చినవాళ్ళు అదృష్టవంతులో చెప్పడం కష్టమే తమ చుట్టూరా జరుగుతున్న ఘటనలు ఎరగకుండా తమ బాధతో తాము మెలికలు తిరిగిపోతూ పడుచుపిల్లలు వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ కనిపిస్తున్నారు

నది సమీపంలో ఒక్కచోట మాత్రం ఈ హంతకులకు ఎదుర్కొలు వచ్చింది కమ్మరి నామ్‌పెళ్ళాన్ని వీళ్లు ముట్టుకోబోయేసరికి అతడు చేతిలో వున్న పెద్ద సుత్తితో ఇద్దరి తలలు పగలేసేడు కుళ్ళిన బూడిద గుమ్మడి కాయల్లా వాళ్ళతలలు విచ్చిపోయేయి

ఆ ప్రమాదవార్త తెలిసి పెట్లూరా బందిపోట్లు పరుగెత్తి వచ్చేరు తమ ఇరువురి ప్రాణాలకోసం కమ్మరి మహాభయంకరంగా పోరాడేడు చాలా సేపటివరకు తుపాకి కాల్పులు సాగేయి ఆఖరున తనవద్ద మిగిలిన ఒక్క తూటాతో భార్యను కాల్చేసి, నామ్ వట్టిచేతులతో మృత్యువును ఎదుర్కొన్నాడు గుమ్మం వెలుపలకు వచ్చేసరికి తుపాకిగుళ్ళు ముసురుకొన్నాయి అంతబలమైనవాడూ తడిసిన గుడ్డపీలికలా నేలకూలిపోయేడు

సమీప గ్రామాల నుంచి కాస్త జరుగుబాటున్న రైతాంగం బళ్ళు వేసుకొని పట్టణంలోకి వచ్చేరు పెట్లూరా బందిపోట్ల వెనకాలే ఇళ్ళలోదూరి తమ చేతికందినవి బళ్ళకెక్కించేరు గోలుబ్ సేనలలోవున్న కొడుకుతో, బంధువుతో వాళ్ళు కూడా వుండీ సాగనంపగా హడావిడిగా గుర్రాల్ని వురికిస్తున్నారు మళ్ళీవచ్చి మరిన్ని సరుకులు పట్టుకు పోదామని వాళ్ళ ఆదుర్దా

సెర్యోజాబ్రూజిక్ తండ్రిసాయంతో తను పనిచేసే ప్రెస్‌లోని పనివాళ్లని సగం మందివరకూ తన ఇంట్లోనే దాచేడు ఎక్కడినుంచో వస్తుండగా చింకిరికోటు ముసిలి వాడొకడు భయంతో చేతులు ఆడించేస్తూ పరుగెత్తి రావడం కనిపించింది

అతడో యూదు ఆ ముసిలివాడి వెనుక పెట్లూరా సైన్యంలోని రౌతు ఒకడు తరుముకు వస్తున్నాడు గుర్రం మీదున్న వాడు కాలిపరుగున పోతున్న ముసలిదగ్గను అందుకోవడం అంత కష్టంకాదు ఒక్క ఉదుటతో దగ్గరి కొచ్చేసేడు గుర్రం మెడమీదకు వంగి కత్తి విసిరేడు ముసలివాడు తన ప్రక్కకు గుర్రం రావడం చూసేడు భయంతో వెర్రికేకపెట్టి రెండుచేతులూ పైకెత్తేడు ఆ దృశ్యాన్ని సెర్యోజా చూడలేకపోయేడు ముసిలివానిని కాపాడడానికి తాను గుర్రం ముందు కురికేడు

"కుక్కల కొడకా! వాడి నెందుకురా చంపుతావు ?"

రౌతుచేతిలో కత్తి సెర్యోజానెత్తిన పడిపోయింది

# ప్రకరణం 5

అటామన్ పెట్లూరా సైన్యాల్ని ఎర్రసైన్యాలు గదుముకొని వస్తున్నాయి గోలుబ్ దళాన్ని కూడా యుద్ధరంగానికి పిలిచేరు వెనకకాపు కోసం చిన్న సైన్యాల్నీ, సేనాధిపతి అనుచరుల్నీ మాత్రం పట్టణంలో వదిలి మిగిలిన పటాలాన్ని రంగానికి పంపేసేరు

నగర ప్రజల్లో కదలిక కలిగింది దౌర్జన్య చర్యలు కాస్త తగ్గగానే యూదులు ఆ ఆవకాశం తీసుకొని చచ్చిపోయిన తమవారిని సమాధిచేసేరు వారి గుడిసెలలో జీవితం మళ్ళీ మామూలు స్థితికి వచ్చేసింది

సాయంకాలం వేళల్లో కాస్త నిశ్శబ్దంగావున్న వేళలప్పుడు దూరాన ఉరుముల్లాంటి ధ్వనులు వినిపిస్తున్నాయి ఎక్కడో దగ్గర్లోనే యుద్ధం జరుగుతుంది

స్టేషన్ నుంచి రైల్వేపనివారు పనులు వెతుక్కుంటూ గ్రామాలకు బయలుదేరుతున్నారు

కాలేజీ మూసేసేరు పట్టణంలో మార్షల్‌లా ప్రకటించేరు

* * *

నిశిరాత్రి కన్నుపొడుచుకొన్నా కనిపించని చీకటి

ఆనాటి రాత్రి సరిగ్గా అల్లాంటి రాత్రే అయినా అంత చీకట్లోనూ ఎవరోనెమ్మదిగా వీధివెంట వస్తున్నాడు

అతడు కోర్చాగిన్‌ల ఇంటి దగ్గిరికివచ్చి, కిటికీ తలుపు నెమ్మదిగా తట్టేడు సమాధానం లేదు మళ్ళీ గట్టిగా తట్టేడు

పావెల్ నిద్ర పోతున్నాడు కలలో ఏదో వింత జంతువు తనమీద మరతుపాకీ గురిపెడుతున్నట్లు కనబడింది పారిపోవాలనుకొన్నాడు కాని ఎక్కడకీ పోలేదు మరతుపాకీ చెవులు గళ్ళుపడేలాగా ధనధనలాడింది

ఆ ధ్వనికి తెలివి వచ్చింది కిటికీవద్ద చప్పుడు వినబడింది

మంచం దిగేడు కిటికీ వద్దకు పోయి చూసేడు మనిషి వున్నాడనేగాని ఆదెవ్వరో అర్థంకాలేదు

ఇంట్లో తానొక్కడే వున్నాడు తల్లి పెద్దకూతుర్ని చూడబోయింది ఆమె మగడు పంచదార ఫ్యాక్టరీలో మెకానిక్కు, అర్టెమ్ పక్క వూళ్ళో ఎక్కడో కమ్మరం చేసుకుంటూ రోజులు గడుపుకొంటున్నాడు

అయితే ఆర్టెమే కావాలి

పావెల్ ఆలోచించి కిటికి తలుపుతీద్దామనుకొన్నాడు

"ఎవరది?"

బయటమనిషి కదిలేడు నెమ్మదిగా సమాధానం వినిపించింది

"నేను జకరయ్‌ని "

రెండుచేతులు కిటికీ కమ్ములు పట్టుకొన్నాయి తర్వాత ఫియోడోర్ తల కిటికీలో కనబడింది

"ఈ రాత్రి ఇక్కడుండి పోయేటందుకు కొచ్చేను ఏమీ అభ్యంతరం లేదు గదా?"

"ఏమీలేదు ఎప్పుడొచ్చినా నీకేం అభ్యంతరం లేదు ఎక్కు"

ఫియాడోర్ అతికష్టంమీద కిటికీలోంచిదూరి లోపలికి వచ్చేడు

లోపలికి వస్తూనే కిటికీ మూసేడు కాని, కొంతసేపటి దాకా అక్కడే నిలబడ్డాడు ఏమో వినడానికి ప్రయత్నంచేడు అంతలో మబ్బులచాటు నుంచి చంద్రుడు వెలువడ్డాడు వెన్నెలలో రోడ్డంతా స్పష్టంగా కనబడుతోంది జకరయ్ పరీక్షగా చూపు ఆనినంత మేరచూసేడు

"మీ అమ్మని లేపం కదా?"

తానుతప్ప ఇంట్లో వేరెవరూ లేరని పావెల్ అన్నాడు ఇంక జకరయ్ బెదురుతీరి గట్టిగా మాట్లాడేడు

"ఆ కసాయి వెధవలు నా వెంటబడ్డాడు స్టేషన్ ఘటన తర్వాత నా కోసం వెతకడం మొదలుపెట్టేరు మనవాళ్ళు కాస్తగట్టిగా నిలబడితే పోగ్రామ్‌నాడు ఆ వెధవాయల పని పట్టేవాళ్ళం కాని, జనం ఇంకా తయారు కాలేదు అందుకే లాభం లేకపోయింది ఇంక నా కోసం వెతుకులాట ప్రారంభమయింది అప్పుడే రెండు మాట్లు వలలోపడ్డంతపనీ అయింది ఈ పూట చూపువాసిలో తప్పిపోయిందనుకో

అడ్డదారిన ఇంటికిపోతూ పాకదగ్గర అనుమానంతోచి నిలబడ్డా చెట్టు వెనక సన్నీలా కనబడింది చల్లగా వెనక్కి తిరిగి ఇల్లావచ్చేసేను నీకేం అభ్యంతరం లేకపోతే ఇక్కడ కొన్నాళు ్ళ మకాం చేస్తా ఏమంటావు? సరేనా?"

అతడు వచ్చినందుకు పావెల్‌కు ఎంతో సంతోషంగా వుంది ఈ మధ్య పవర్‌హౌస్‌లో పని జరగడంలేదు ఇంట్లోనే వుండిపోతున్నాడు ఇక్కడా ఎవ్వరూలేరు తోచడంలేదు

ఇద్దరూ పక్కలు వేసేరు పావెల్ వెంటనే నిద్రపోయేడు ఫియోడోర్ సుట్టకాలుస్తూ చాలసేపు మేలుకొనే వున్నాడు మధ్యలో ఓ మారు లేచి,ముని వ్రేళ్ళమీద కిటికీ వరకూపోయి చాలాసేపు వీధివేపు పరకాయించి చూసేడు చివరకు అలపువచ్చి పడుకొని నిద్రపోయేడు నిద్రలోకూడా తలగడదిండు క్రిందిపెట్టిన రివాల్వరు మీద చెయ్యి తియ్యలేదు

* * *

తలవని తలంపుగా వచ్చిన జకరయ్ పావెల్‌తో ఎనిమిది రోజులు గడిపేడు ఆ ఎనిమిదిరోజుల స్నేహం పావెల్ జీవితాన్నే మార్చేసింది ఎన్నో కొత్తసంగతులు ఆతనినుంచి తెలుసుకొన్నాడు

పోలీసులు తనను పట్టుకొనేటందుకు రెండు మాట్లు దారి కాయడంతో తప్పని సరిగా ఓ మూల తల దాచుకోవలసి వచ్చింది ఆ తప్పనిసరి నిర్వ్యాపారతలో పావెల్‌కు ఎన్నో సంగతులు నూరిపోసేడు ఆనాడా ప్రాంతాలలో కల్లోలాలు రేపుతున్న మురాలమీద కసి ఎక్కించేడు

అతిసులభమైన భాషలో అన్నీ వివరంగా అర్థం అయ్యేటట్లు చెప్పేఢు జకరయ్ అతనిలో అనుమానాలేవి లేవు ఆయనకు తన బాట ఏదో వీస్పష్టం సోషలిస్ట రివల్యూషనరీలనీ, సోషల్ డెమోక్రట్లనీ, పోలీష్ సోషలిస్టులనీ, మరొకటనీ చెప్పుకొనే ఈ పార్టీలన్నీ కార్మికులకు శత్రువులేనని పావెల్‌కు అర్థం అయింది కార్మికుల కోసం, బీదలకోసం, మడమతిప్పకుండా పోరాడేది ఒక్క కమ్యూనిస్టు పార్టీ యేనని కూడా తెలుసుకొన్నాడు

అంతవరకు పావెల్‌కు ఇవేమీ తెలియదు

జకరయ్ కాకలు తీరిన కమ్యూనిస్టు 1915 మంచి రష్యన్ సోషల్‌డెమోక్రటిక్ లేబర్‌పార్టీ సభ్యుడు తన అనుభవాలను, జీవితరహస్యాలను చెప్తూంటే పావెల్ చెవులు దోరపెట్టుకు విన్నాడు

"చిన్నప్పుడు నేనూ నీలాగే వుండేవాడిని ఏదో చెయ్యాలనే ఆదుర్ధాయేగాని ఏం చెయ్యాలో తెలిసేదికాదు నేను దరిద్రంలోపుట్టి పెరిగేను తెగతిని, కొవ్వు బలిసిన షావుకారి బిడ్డల్ని చూస్తే ఒళ్ళురగిలిపోయేది అందినప్పుడు ఓ తెర బాదేవాణ్ణి ఇంటికొచ్చేక మళ్ళీ మా నాన్న నన్ను కొట్టేవాడు ఒంటరిగా సాధిద్దామంటే జరిగే పనా కార్మికుల

ప్రయోజనాలకోసం పోరాడే వాళ్ళకు ఉండవలసిన లక్షణాలన్నీ నీలో వున్నాయి అయితే చిన్నతనం వర్గకలహం అంటే ఏమిటో తెలియదు నే చెప్తా విను నీలో బాగుపడేవాడి లక్షణాలున్నాయి ఎవళ్ళెల్లాపోతేనేం అని చేతులు ముడుచుకు కూర్చునే జనం అంటే నాకు మహాచెడ్డ అసహ్యం ప్రపంచం అంతా భుగభుగ లాడిపోతూంది బానిసలంతా లేచేరు ఇంక వెనకటి బ్రతుకులు లాభం లేదు ఈ సమయంలో మనకు కావలసింది ధైర్యసాహసాలున్న వాళ్ళుగాని, చిటుక్కుమనేసరికి బిలబిలలాడుతూ పరిగెత్తిపోయే బొద్దింకముండాకొడుకులుకారు "

జకరయ్ తన మాటకు బలంగా ఒక్క గుద్దుగుద్దేసరికి బల్ల ఝుణఝుణలాడి పోయింది

పనేమి లేకపోవడం అతడికి ఎలాగో వుంది ఇక్కడెందుకు ఆగిపోయేనా అని మధ్యమధ్య బాధకలుగుతూంది వెంటనే కదిలి రెడ్ ఆర్మీదళాలను చెరుకోవాలనే నిర్ణయానికి వచ్చేడు

"నే లేకపోయినా వాళ్లు చేసుకోగలరు ఏ పని లేకుండా కూర్చోవడం నాతరం కాదు ఇప్పటికే పదినెలలు నిష్కారణంగా వ్యర్థం చేసేను" అని జకరయ్ బాధపడ్డాడు

ఓ రోజున పావెల్ "నిజంగాచెప్పు నువ్వెవరివి? " అని అడిగేడు

"తెలియదా?"

"నువ్వు బోల్షివిక్కువో, కమ్యూనిస్టువో అనుకొంటున్నా "

జకరయ్ పకపక నవ్వేడు

"అంతే అయితే బోల్షివిక్కన్నా, కమ్యూనిస్టన్నా, అర్థం వొక్కటే "

హఠాత్తుగా జకరయ్ నవ్వుమాని పావెల్ ముఖంవంక దీక్షగా చూసేడు

"సరే నీకు అర్థం అయింది పేచీలేదు కాని, ఈ మాట మరెక్కడా అనకు నోరు జారేవా నావెంట బడతారు "

పావెల్ గంభీరంగా తలవూపేడు

"తెలిసింది "

ఇంతలో బయటమాటలు వినిపించేయి పిలవనైనా పిలవకుండా ఎవరో తలుపుతోసేరు జకరయ్ చట్టుక్కున జేబులోకి చేయిపోనిచ్చేడు వచ్చిన మనిషిని చూడగానే చేయితీసేసేడు. నెత్తిన కట్టుతో సెర్గీ బ్రూజక్ ముందూ, వెనకాల వాల్యా, క్లింకాలూ గదిలో అడుగుపెట్టేరు

సెర్జీ సరాసరి వచ్చి పావెల్ భుజం మీద చెయ్యి వేసేడు

"నిన్ను చూడాలని బయలుదేరేను కాని, వాల్యా ననొక్కడినీ పోనివ్వనంది వాల్యా ఒక్కర్తే నాతో రావడం క్లిమ్‌కాకి ఒప్పుదలకాలేదు ముగ్గురం బయలుదేరేం"

వాల్యా మాటమధ్యలో సెర్జీ నోరుమూసింది

"గవ్వలడబ్బా ఇవ్వాళ క్లిమ్‌కాను ఏడిపించేస్తున్నాడు

క్లిమ్‌కా చిరునవ్వు నవ్వేడు

"వాడినేమి అనం? చూస్తున్నారుగా మెదడుకి దెబ్బ తగిలింది, పాపం!

ఆ మాటలకు అంతా నవ్వేరు

కత్తిదెబ్బ తగిలి సెర్జీ ఇంకా పూర్తిగా తేరుకోలేదు నీరసంగా పావెల్ మంచం మీద చతికిలబడ్డాడు నలుగురూ బాతాఖానీలో పడ్డారు

కూటం విడిపోయేసరికి రాత్రి చాల పొద్దుపోయింది

జకరయ్ ప్రతిరోజూ సాయంకాలం ఎక్కడికోపోయేవాడు, అర్ధరాత్రికి తిరిగి వచ్చేవాడు తను వెళ్ళి పోయేక పట్టణంలో వుండేవాళ్ళు చేయవలసిన పనులు ఏర్పాటు చేస్తున్నాడు

ఒక రోజు రాత్రి అతడు తిరిగిరాలేదు పొద్దుటేలేచి చూసేసరికి జకరయ్ రాలేదని పావెల్ గ్రహించేడు

ఏదో ప్రమాదం జరిగిందనిపించింది ఆదరాబాదరా బట్టలు వేసుకొన్నాడు వీధితలుపు తాళం వేసి, చెవిని అలవాటుగా పెట్టేచోట దాచేడు తిన్నగా క్లిమ్‌కా ఇంటికి వెళ్ళేడు ఫియోడోర్ వృత్తాంతం అక్కడ తెలుస్తుందని వూహించేడు ఆతడు వెళ్లేసరికి క్లిమ్‌కాతల్లి, బట్టలుతుకుతూంది ఫియోడోర్ సంగతి అడిగేసరికి ఆమె ఘుంయ్‌మంది

క్లిమ్‌కా తల్లి వట్టికోపిష్టి నోటి దురుసు మనిషీను

పావెల్ క్లిమ్‌కా యింటినుంచి సెర్జీయింటి కెళ్ళేడు అక్కడ తన మనస్సులో భయం చెప్పేసరికి వాల్యా ఫర్వాలేదంది

"ఎందుకంతభయం! ఏ స్నేహితుడింట్లో ఆగేడో" భయం ఎందుకన్నదేగాని వాల్యాకు కూడా గుండులు టువ్వుటువ్వుమంటూనే వున్నాయి

పావెల్ ఎంతోసేపు బ్రూజక్‌ల యింటివద్ద ఆగలేకుండా తిండితిని వెళ్ళమంటున్నా వినిపించుకోకుండా బయలుదేరేడు

ఆ వెళ్లడం వెళ్లడం తిన్నగా ఇంటికే వెళ్ళేడు తను వీధిలోకి బయలుదేరేకజకరయ్ ఇంటికి వచ్చేడేమోనని మనస్సు పీకింది కాని తలుపుతాళం అల్లాగేవుంది

కొద్దినిముషాల అలా నిల్చున్న వాడికి ఏదో తట్టిందో చరాచరా దొడ్లొకి వెళ్ళి కొట్టంలో కెళ్ళేడు, అటూ ఇటూ చూసి మిద్దెపైకి తన మామూలు చోటికి చేరుకొన్నాడు పాతగుడ్డ పీలికలలో దాచిన రివాల్వరు బయటికి తీసేడు రివాల్వరు జేబులోవుంటే ఏదో ధైర్యం అనిపించింది హుషారుగా స్టేషన్ వేపు వెళ్ళేడు

కాని, అక్కడా జకరయ్ వార్త యేమి తెలియలేదు ఇంటికి తిరిగివస్తూ దారిలో ఫారెస్టు వార్డెన్ గుమ్మంముందు ఒక్క క్షణం నిలబడ్డాడు కాని, ఇల్లూ, వాకిలీ నిశ్శబ్దంగా వున్నాయి మళ్ళీ ముందుకు నడిచేడు ఇల్లూ, వాకిలీ మనుష్య సంచారం వున్నట్లు లేవు గడ్డిగాదం పెరడంతా మొలిచి జీబురుగావుంది అది చూస్తూంటే పావెల్ మనస్సు ఎందుకో ఖేదపడింది

తోన్యాతో ఆఖరుమారు ఆతడు చాల గట్టిగా పేచీపెట్టుకొని మరావేపు పోలేదు ఆది జరిగి అప్పుడే నెలదాటి పోయింది ఆ జగడం కూడా తలవని తలంపుగా తటస్థమయింది

ఆ రోజున ఆమె అనుకోకుండా రోడ్డుమీద తటస్థపడింది ఇంటికి పిలిపించింది

అమ్మా, నాన్న బోల్షావ్స్కీల యింటికి ఏదోవిందుకు పోతున్నారు ఇంటి వద్ద ఒక్క ర్తినీ వుండాలి, పావ్లూషా! నువ్వు రాకూడదూ? లియోనిద్ ఆంద్రియేవ్ వ్రాసిన సాష్కాఝిగుల్యోవ్ చదువుకుందాం ఓ మాటు చదివినా నీతో మళ్ళీ చదువుతా సరదాగా వుంటుంది రా?"

ఆమె పెద్ద కళ్ళు ఎంతో ఆశతో ఆతనివేపు చూసేయి "

"అల్లాగే "

ఇద్దరూ ఎవరిదారిన వారు పోయేరు

పావెల్ గబగబా మిషన్ల గదిలోకి వెళ్ళేడు ఆ రోజంతా తోన్యాతో సరదాగా గడపవచ్చుననే సంతోషంగా ఆతడు త్వరత్వరగా పనులు పూర్తిచేసేడు

సాయంకాలం వెళ్ళి తలుపు తట్టేసరికి తోన్యా కంగారు పడుతూ తలుపు తీసింది

"మా యింటికి పై వాళ్ళెవరో వచ్చేరు వాళ్ళు వస్తారనుకోలేదు రా? లోపలికి "

పావెల్ వెళ్ళిపోదామనుకున్నాడు వెనక్కి తిరిగేడు కూడా కాని తోన్యా రెక్కపట్టుకొంది

"రా, లోపలికి వాళ్ళకి నిన్ను పరిచయం చేస్తా "

ఇద్దరూ వంటగదిదాటి ఆమె గదిలో కెళ్ళేరు

"ఈయన నా మిత్రుడు పావెల్ కోర్చాగిన్ "

అని ఆమె అక్కడున్న ముగ్గురికీ ఆతనిని పరిచయం చేసింది వారిలో ఒకామె లిజాసుఖార్కో ఆమె కొంచెం నలుపయినా అందమైనమనిషి కాలేజీ చదువుతూంది

చిన్నినోరు అందంగా శిఖచుట్టింది సన్నగా, పొడుగ్గావున్న ఒక యువకుడు ఆమె ప్రక్కనున్నాడు నల్లనికోటు తొడిగేడు వాసననూనె వ్రాసి నున్నగా తలదువ్వేడు వారిద్దరితో వున్న విక్టర్ లెస్జిన్‌స్కీతో ఆతనికి బాగా పరిచయమే అసలు తోన్యా తలుపుతీసేసరికి కనిపించింది కూడా ఆ ముఖమే

లెస్జిన్‌స్కీ తలఎత్తేడు కోర్చాగిన్‌ను వెంటనే గుర్తుపట్టేడు ఆతని ముఖంలో ఆశ్చర్యం ప్రతిబింబించింది

పావెల్ కొద్ది క్షణాలు నిశ్శబ్దంగా గుమ్మంలో నిలబడ్డాడు విక్టర్‌ను చూస్తూంటే వొళ్ళు రగిలి పోతూంది తోన్యా గ్రహించింది. పరిస్థితులు చక్కబరచేటందుకు పావెల్‌ను లోపలికి రమ్మనిపిలిచి లిజాను పరిచయం చేసింది

అంతవరకూ ఆ కొత్తవానివంక ఆసక్తితో చూస్తున్న లిజా కుర్చీలోంచి లేచింది

కాని, పావెల్ అదేం గమనించలేదు గిరుక్కున తిరిగేడు వీధిగుమ్మంలో తోన్యా అతనిని అందుకొని రెక్కపట్టుకుని నిలేసింది

"ఎందుకు పారిపోతున్నావు? నిన్ను చూపిద్దామని నేననుకొంటూంటే " పావెల్ ఆమె చెయ్యి విదిలించుకొని కసిరికొట్టేడు

"ఆ చవటముందు నన్ను ప్రదర్శించనక్కర్లేదు. నీకిష్టమైతే కావచ్చు కాని, ఆ మూక అంటే నా కసహ్యం వాళ్ళతో నాకు పొత్తుకుదరదు నీ స్నేహితులు వీళ్లని ఎరిగివుంటే అసలు వచ్చేవాడినేకాదు "

తోన్యాకు చాల కోపం వచ్చింది కాని ఆపుకొంది

"ఏమిటామాట? నీ స్నేహితులెవరనికాని, మీ ఇంటి కెవరొస్తుంటారని గాని నే నెప్పుడేనా అడిగేనా?"

"నువ్వెవరిని చూసినా నాకేం బాధలేదు ఇక మాత్రం ఈ యింట్లో అడుగు పెట్టను "

ఆ మాటలనేసి పావెల్ చరాచరా వెళ్ళి పోయేడు

అటు తర్వాత తోన్యా మరికనబడలేదు తర్వాత పోగ్రామ్ ప్రారంభమైంది యూదుకుటుంబాల్ని దాచడం, దాటించడం హడావిడిలో ఆతడా పేచీ సంగతే మరిచిపోయేడు ఈ వేళ హఠాత్తుగా ఆమెను చూడాలనిపించింది

* * *

ఒకరోడ్డు కూడలిలో విక్టర్ లెస్జిన్‌స్కీ లిజాతో మాట్లాడుతున్నాడు వారున్న చోటికి ఎదురుగా విరిగిపోయిన ఓ పెట్టెకొట్టువుంది

ఆమె చేయి పట్టుకొని విక్టర్ ఎంతో వినయంగా ప్రార్థిస్తున్నాడు

"వస్తావు కాదూ ? మోసం చెయ్యకూడదుసుమా?" లిజా కళ్ళెగరేస్తూ అలాగే నంది

కొద్ది అడుగులు వేసేక ఎవరో ఇద్దరు వీధిమలుపుతిరిగి రోడ్డు మీదికి రావడం చూసింది వాళ్లు తన కెదురుగా వస్తున్నారు ముందువస్తున్న అతడు పనివాళ్ల దుస్తులు వేసుకొన్నాడు విశాలమయిన వక్షస్థలం అతడు చాలా బలవంతుడని చెప్తూంది తలమీద నల్లనిటోపీ మొగం మీదికంటూ దిగలాగుకొని వుంది కంటికింద ఏదో దెబ్బతగిలి నల్లగా కమిలిపోయివుంది

ఆతడు ఝమాయించి వూగుతూ నడుస్తున్నాడు

ఆతని వెనక మూడడుగులతో పెట్లూరా సైనికుడొకడు బైనెట్‌ను ముందు వాని వీపునానించినట్లు పట్టుకొని నడుస్తున్నాడు సైనికుడి మొలదట్టీ కిరువేపులా తూటా సంచులు వ్రేలాడుతున్నాయి

లిజా నడకవేగం తగ్గించి ఆవలివేపు నడిచింది ఆ సమయంలోనే వెనక వేపున పావెల్ రోడ్డు మీద కనబడ్డాడు

శిథిల గృహందాటి రోడ్డు మలుపు తిరగ్గానే పావెల్ కూడా వాళ్ళని చూసేడు ఉలికిపడి నిలబడి పోయేడు వస్తున్న వాళ్ళలో ముందున్న జకరయ్‌ని గుర్తుపట్టేడు

"ఇదా కారణం?"

జకరయ్ సమీపించేడు పావెల్ ఆవేశంతో తబ్బిబ్బు అవుతున్నాడు ఆలోచనలు పరుగులు తీస్తున్నాయి క్షణం నిలబడి ఆలోచించడానిక్కూడా వ్యవధిలేదు ఒకటే సత్యం కనబడుతుంది జకరయ్ పని అయిపోయింది ఆ ఆలోచనలతో స్తంభించినట్లయి పావెల్ నిలబడి పోయేడు ఇప్పుడేం చెయ్యాలి?

అఖరు నిముషంలో ఆతడికి తన జేబులో పిస్తోలు సంగతి జ్ఞాపకం వచ్చింది తనను దాటగానే సైనికుణ్ణి రివాల్వరుతో కాల్చెయ్యాలనుకొన్నాడు జకరయ్ దాటి పోవచ్చును

పట్టణంలోకి పోయే రోడ్డు నిర్మానుష్యంగా వుంది ఒక ప్రాణి కూడా కనబడలేదు ఎదుట ఒక స్త్రీ రోడ్డేపోతూండడం గమనించేడు అమె అడ్డురాలేదు కూడలిలో చీలిన రోడ్డుమీద ఎవరన్నా వున్నారేమో ఆతనికి కనబడడం లేదు చాలా దూతాన స్టేషన్ సమీపంలో ఎవరో కొద్దిమంది కనిపిస్తున్నారు

పావెల్ రోడ్డు ప్రక్కకు తప్పుకొన్నాడు కొద్ది గజాల దూరంలో వుండగా జకరయ్ ఆతనిని చూసేడు

హఠాత్తుగా పావెల్ కనిపించడంతో జకరయ్ అడుగు నెమ్మదిగాపడింది సన్నీ వీపులో గుచ్చుకొంది

"జాగ్రత్త సరిగ్గా నడవకపోతివా వీపుమీదా తుపాకీ మడమ నాట్యంచేస్తుంది " అంటూ ఆ సైనికుడు కీచుగొంతుకతో అరిచేడు

జకరయ్ అడుగు వేగంగా పడింది పావెల్‌తో ఏదో చెప్పాలనుకొన్నాడు కాని, ఏమితోచిందో ఆగేడు చెయ్యి మాత్రం వూపేడు .

ఆ సైనికుడు పక్కకు వచ్చేసేడు ఇంకా ఆలోచించేటందుకేనా వ్యవధిలేదు

సైనికుడు పక్కకు వచ్చేసేడు పావెల్ ఒక గంతువేసి వానిచేతిలోని తుపాకీ పట్టుకొని నేలవేపు నొక్కేసేడు

సన్నీ క్రిందనున్న రాతికి తగిలి ఖంగుమంది

సైనికుడు ఒక్క క్షణం నిర్ఘాంత పడిపోయేడు

అంతలో తేరుకొని తుపాకీ లాక్కోబోయేడు పావెల్ తన బలం అంతా వుపయోగించి పట్టువిడవకుండా వ్రేలాడేడు ఆ గుంజులాటలతో తుపాకీ పేలింది గుండు నేలనున్న రాతికి తగిలితూగి పక్కనున్న గోతిలోపడింది

కాల్పుచప్పుడు వినబడగానే జకరయ్ పక్కకుగంతేడు గిరుక్కున తిరిగేడు పావెల్ చేతిలోంచి తుపాకీ లాక్కునేటందుకు పెట్లూరా సైనికుడు మహా పెనుగులాడుతున్నాడు

రెండడుగుల్లో జకరయ్ వచ్చిపడ్డాడు వస్తూనే ఊతం తీసుకొని సైనికుడి గూబమీద ఒక్క గుద్దు గుద్దేడు ఎముకలు పటపటలాడేయి మరుక్షణంలో మరో దెబ్బ ఇంకొకటి పెట్లూరా సైనికుడి శరీరం జావకారిపోయి ప్రక్కనున్న గోతిలో పడిపోయాడు

జకరయ్ పావెల్‌ను లేవదీసి నిల్చోబెట్టేడు

* * *

మరునాడు పాత ఫ్యాక్టరీ వద్ద లిజా తనను కలిసుకొనేటందుకు వాగ్దానం చేసిందన్న హుషారులో విక్టర్ ఈలపాట పాడుకుంటూ ప్రక్క రోడ్డునపడి ఓ వందగజాలు దూరం వెళ్ళే లోపుగనే ఇదంతా జరిగిపోయింది

ఆ దారినేవస్తున్న ఇద్దరు పెట్లూరా సైనికులు ఆతనికి ఎదురయ్యేరు

విక్టర్ వాళ్ళువస్తూంటే దారితొలగి ప్రక్కకు నిలబడ్డాడు దాటిపోగానే మళ్ళీ దారిలోకి తిరిగేడు ఇంతలో పెద్దరోడ్డుమీద తుపాకీ కాల్చిన చప్పుడు వినిపించింది

నిలబడి వెనుతిరిగేడు అప్పుడే గుర్రం మీదున్న వాడు ఆ ధ్వని వినవచ్చిన వేపు గుర్రాన్ని అదిలించేడు రెండోవాడు కత్తి సవరించుకొని పరుగెత్తుతున్నాడు

విక్టర్ కూడా వాళ్ళ వెనకాలనే పరుగెత్తేడు, అతడు పెద్దరోడ్డుకు తిరిగేసరికి మరోకాల్పు చప్పుడు గుర్రం వెర్రిగా ఉరకలు వేసుకుంటూ వస్తూంది

"లేవండి మనవాణ్ణి ఒకణ్ణి చంపేసేరు"

మరుక్షణంలో ఆ యింట్లోంచి బిలబిలలాడుత పదిమంది బయటకు పరుగెత్తి వచ్చేరు వస్తూండగానే తుపాకీ బోల్టులు టకటకమన్నాయి

విక్టర్‌ను అరెస్టుచేసేరు

చాలమంది రోడ్డుమీద నిలబడ్డారు వారిలో విక్టరూ, లిజాకూడా వున్నారు, సాక్ష్యం కోసం ఇద్దర్నీ ఆపేరు

మొదటనే లిజా భయంతో కొయ్యబారి నిలబడి పోయిందేమో జకరయ్‌నూ, కోర్చాగిన్‌నూ చూడగలిగింది వారామె ప్రక్కనుంచే పరుగెత్తేరు తోన్యా ఆ రోజున తమకు పరిచయం చేసినవాడు ఈతడేనని గుర్తించింది కూడా ఆమె ఆశ్చర్యపడింది

లిజాను చాలా ప్రశ్నలు వేశారు ఎస్కార్టు సైనికుడు చెప్పినవే ఆమెకూడా వర్ణించింది, కాని, ఆ కుర్రవాడెవరో ఆమె ఎరిగినా చెప్పలేదు ఎరుగుదుననలేదు అయినా బంట్రోతులు వాళ్లని వదలలేదు తీసుకుపోయి సేనాధిపతి ఎదుట పెట్టేరు ప్రశ్నలు వేసి విసిగించి విసిగించి సాయంకాలం వదిలేరు

లిజాను దిగబెట్టడానికై విక్టర్ వెంటవచ్చేడు

తన ఇంటిచాయలకు వచ్చేకగాని లిజా కోర్చాగిన్‌ను తాను గుర్తుపట్టినమాట చెప్పనేలేదు

"అతడే కోర్చాగిన్ అని చెప్పినట్లే గుర్తు ఆ రోజున ఎల్లా పరుగేత్తేడో చూచేవుగా అతడే "

విక్టర్ నోట మాటరాలేదు

"నీకు నమ్మకంగా తెలుసా ?"

"ఆహా ! ఆ ముఖం బాగా గుర్తే నాకు"

"అయితే కమాండెంటుకు ఏందుకు చెప్పేవుకావు?"

లిజాకు అసహ్యం వేసింది

"అల్లాంటి వెధవపని చేస్తావా?"

లిజా సమాధానం లెస్‌జిన్‌స్కీకి చాలా ఆశ్చర్యం కలిగించింది కాని, ఆమెతో పేచీ పెట్టుకొంటే రేపటికి తాను వేసుకొన్న పథకం కాస్తా బెడిసిపోతుంది కనుక విషయం మార్చేడు

"కోపంవద్దు, లిజా! హాస్యానికంటే అంతకోపమా?"

"ఈ హాస్యం నాకు నచ్చలేదుసుమా !" అంది ఆమె కట్టె విరిచినట్లు సుఖార్కోల యింటిదాకావచ్చి విక్టర్ వెనుతిరిగేడు

ఇంటికిపోతూ విక్టర్ ఆలోచన సాగించేడు

"నీకది వెధవపనిగా తోస్తే తోచవచ్చునే బంగారు తల్లీ ! కాని నాకదేం వెధవ పనికాదు ఎవరు ఎవరిని విడిపించినా నాకేం సంబంధం లేదనుకో "

లెస్‌జిన్‌స్కీలు ప్రాచీన పోలిష్‌కులీన కుటుంబీకులు వాటికి యుద్ధంలోని ఇరుపక్షాల మీద సమానమైన అసహ్యాభావమేవుంది వాళ్లు మన్నించేదల్లా పోలిష్ కులీన ప్రభుత్వాన్ని మాత్రమే

విక్టర్ సరాసరి కమాండెంటు ఆఫీసులో కెళ్ళేడు,

మరో కొద్ది సేపట్లో నలుగురు పెట్లూరా సైనికుల్ని వెంట బెట్టుకొని విక్టర్ కోర్చాగిన్‌ల ఇంటివైపు బయలుదేరాడు

దూరంనుంచే ఆ ఇంటి వేపు చూపించేడు

* * *

ఒక్క గుద్దుగుద్ది తోసేసేసరికి పావెల్ లుంగచుట్టుకొని ఆ చీకటిగదిలో పడిపోయేడు దెబ్బను కాచుకొనేటందుకు చాచినచేతులకు గదిగోడలు తగిలేయి చుట్టువారా తడిమేడు ఒక మంచంలాంటిది తగిలింది మాట్టాడక దానిమీద చతికిలబడ్డాడు వొళ్ళంతా దెబ్బలకి హూనం అయిపోయి సలువుతూంది తనను అరెస్టు చేసేరంటే ఆతనికెంతో ఆశ్చర్యంగా వుంది తననుగురించి వాళ్ళకి ఎల్లా తెలిసిందో

"రివాల్వరు దాచేసేను మంచిపనే చేసేను" అనుకొన్నాడు అదే నాదగ్గర దొరికిందంటే ఈపాటికే చంపేద్దురు కాని, అసలు నా సంగతి వాళ్ళ కెల్లా తెలిసిందో మరి?" కాని, ఎంత ఆలోచించినా ఆప్రశ్నకిమాత్రం సమాధానం దొరకడంలేదు పెట్లూరాసైనికులు కోర్చాగిన్‌ల యిల్లు మూల మూలలకంటా తిరగేసి వెతికేరు కాని, వాళ్ళకేం దొరకలేదు ఆర్టెమ్ తనబట్టలూ, సంగీతం పెట్టే తానున్నచోటికి తీసుకుపోయేడు ఉన్న ఒక్కట్రంకూ ముసలమ్మ కూతురుగారింటికి పట్టుకు పోయింది ఇంట్లో వాళ్ళకేం దొరకలేదు గార్డుహౌస్‌కు తీసుకెడుతూ వాళ్ళుకొట్టిన దెబ్బల్ని పావెల్ మరచిపోలేదు

పక్కగదిలోంచి మాటలు వినిపిస్తున్నాయి దానిలో కమాండెంటు గార్డు వుంది తలుపుక్రిందినుంచి నన్నని కాంతి రేఖ కనబడుతూంది పావెల్ నెమ్మదిగా లేచి తడుముకుంటూ గది అంతా కలయతిరిగేడు తన కెదురుగావున్న గోడ దగ్గిర మరోమంచంవుంది దానికిపైన కిటికీ ఒకటి ఊసలు బిగించినది వుంది అవే మన్నా కదులుతాయేమోనని ప్రయత్నించి చూసేడు కాని లాభం లేకపోయింది

గుమ్మందగ్గర కెళ్ళి ఒక్కనిముషం వింటూ నిల్చున్నాడు నెమ్మదిగా లాగబోయేడు కిర్రుమంది పావెల్ దానిని మనస్సులోనే తిట్టుకున్నాడు తలుపు సందులోంచిచూస్తే ఎదురుగా ఓ మంచంమీద బీటలువారిన రెండు పాదాలు కనిపించేయి ఇంకో మారు తలుపు గెంటేడు ఈ మారు కిర్రు మరింత ఎక్కువయింది

"ముయ్యి తలుపు ఈ మారు మళ్ళీ తలుపు దగ్గిర కనిపించేవంటే నీ బుర్ర పేలగొట్టేస్తా " పావెల్ తలుపుమూసేడు పక్కగదిలో పకపకలూ వికవికలూ విని పించేయి ఆ రాత్రంతా ఆతడు ఆలోచిస్తూనే వున్నాడు పోరాటంలో తానూ కలుగజేసుకోవాలనుకొని చేసిన మొదటి ప్రయత్నంలోనే చేతులు కాలేయి బోనులో ఎలకలా పట్టుబడి పోయాడు ఆ ఆలోచనల్లోనే నిద్రమగతవచ్చింది ముసలితల్లి కళ్ళఎదుట కనిపించింది " ఆవిడ వూళ్ళోలేకపోవడం మంచిదయింది అనుకొన్నాడు కిటికీనీడ గదిలో నేలని కనబడింది క్రమంగా చీకట్లు పల్చనైనాయి అరుణోదయమయింది

# ప్రకరణం 6

ఆ పెద్దయింటికంతకూ ఒక్క కిటికివద్ద మాత్రమే వెలుతురు కనిపిస్తూంది దానిక్కూడా తెరలు దిగవేసే వున్నాయి బయట గుమ్మంలో కట్టేసిన కుక్కటెసోర్ దిక్కులు ప్రతిధ్వనించేలాగ గయ్‌మంది

తోన్యాకు నిద్రమగతలోనే తల్లి మాటలు వినిపించేయి

"ఇంక నిద్రపోలేదు రా,లిజా "

చిరునవ్వుతో అహ్వానించింది

"లిజా, వచ్చేవు చాలా మంచిదానివి నాన్నగారికి ప్రమాదం తప్పినట్లే ప్రస్తుతం నిద్రపోతున్నారు ఇన్నాళ్ళకీరోజునే అమ్మా, నేనూ కాస్త కన్ను మూసేం చెప్పు వూళ్ళో సంగతులు " అంటూ ఆమెను తన ప్రక్కలో కూర్చుండబెట్టుకొంది

"సంగతులకేం బోలెడన్ని వున్నాయి కాని నెమ్మది మీద చెప్తాగా "

లిజా చిరునవ్వు నవ్వుతూ యోకటారినామిహైలోవ్నా వేపు కన్ను ఎగరేసింది

"కొంతసేపు వెళ్ళిపోతానుగాని, నాచెవుల్ని పడదగిన వార్తలేమీ లేవటే" అంటూ తొన్యా తల్లి హైలోవ్నా హాస్యమాడుతూ ఓ కుర్చీ లాక్కుని కూర్చింది

"ఇక్కడికి మా చదువులు పూర్తి అయినట్లే అదో విశేషం ఏడోతరగతి వాళ్ళందరికీ సర్టిఫికెట్లు ఇవ్వాలని బోర్డువాళ్ళు నిర్ణయించేరు బ్రతికేను ఆ దిక్కు మాలిన జామిట్రీ అల్జిబ్రా పేరుచెప్తే అసహ్యం వేస్తుంది వాటివలన ఎవరికేం లాభమో? ఏమిటో ఇల్లా యుద్ధాలు జరుగుతూంటే చదువులేం సాగుతవోగాని మగపిల్లలు ముందుకు చదువుతామనే అంటారు ఇంక మా మాటా పెళ్ళిళ్ళయ్యేక ఈ అల్జిబ్రా ఎవడిక్కావాలి?" అంటూ లిజా ఓ నవ్వు నవ్వింది

కొంతసేపువాళ్ళతో కబుర్లు చెప్పి హైలోవ్నా తనగదికి వెళ్ళిపోయింది

లిజా తోన్యాకు దగ్గరగా జరిగి ఆమె మీదకు వ్రాలి సన్నగా రోడ్లుమీద జరిగిన ఘటనలన్నీ చెప్పింది

"తోనెచ్కా! ఆ పరుగెత్తిపోయినవాడెవరో చూసేసరికి బిత్తరపోయేననుకో "

తోన్యా ఎంతో ఆసక్తితో ఆమె చెప్పిన కథనంతా విని తల కదిపింది

"కోర్చాగిన్ "

తోన్యా వులికిపడింది

"కోర్చాగినా?"

తోన్యాలో అసక్తి కలిగించగలిగినందుకు లిజాకు ఎంతో హుషారు కలిగింది విక్టర్‌కూ తనకూ నడిచిన వాగ్వాదం సాభినయంగా వర్ణించింది

ఆ మాటలువింటూ, తోన్యా నిశ్చేష్టురాలయిపోయింది కాని మాటల ధోరణిలో లిజా ఆ సంగతిని గమనించలేదు

"ఎందుకు చెప్పేవు?"

లిజాకు ఆ ప్రశ్న అర్థం కాలేదు

"పావ్‌లూషాని గురించి లెస్‌జిన్ స్కీకి ఎందుకు చెప్పేవే అతడు పోలీసులకి చెప్పేస్తాడు "

ఇప్పుడుగాని తోన్యా ఆందోళన లిజాకు అర్థం కాలేదు

పొరపాటు చేసేనని విచారపడింది చాలాసేపు మౌనంగా కూర్చుండిపోయింది తోన్యా మనస్సులో ప్రేమఛాయలు వ్యాపించడం ఆశ్చర్యం కలిగించింది

"ఒక మామూలు కూలికుర్రవాడిమీద తోన్యాకి ప్రేమ "

ఇంతలో దెమియానోవ్ అనేవాళ్ళ తరగతి పదుచువాడొకడు రావడంతో ఆ ప్రసంగం అక్కడితో ఆగిపోయింది

స్నేహితులు వెళ్ళిపోయేక, వారిని సాగనంపుతూ తోన్యా చాలా సేపటివరకూ కోరడిగుమ్మంలోనే నిలబడింది చల్లనిగాలి మొగాన్ని కొడుతున్నా ఆమె కదలలేదు దూరాన పట్టణంలోని యిళ్ళల్లో దీపాలు ఎర్రగా మినుకు మినుకుమంటున్నాయి తనవాడొకడు ఆ ఇళ్ళల్లో దేంట్లోనో వున్నాడు రానున్న ప్రమాదం కూడా అతనికి తెలియదు

అతడికి తాను జ్ఞాపకంవుందో లేదో క్రితం పర్యాయం కనిపించి ఎన్నో రోజులయింది ఆనాడాతడిదే తప్పు అయితే ఏదో జరిగిపోయింది రేపేనా వెళ్ళి చూసిరావాలి స్నేహం కలుపుకోవాలి తమకు స్నేహం మళ్లీ కలుస్తుందనే విషయంలో ఆమెకేమాత్రం సందేహం లేదు ఆ రాత్రి గడిచిపోతే కాని ఆ రాత్రే ఎన్నోగండాలు గడవాలిసుంటుంది

ఆ రాత్రి తెల్లవార్లూ ఒక్కటేమాట మనస్సులో మెదులుతూంది

రాత్రి గడిస్తే ”

ఇంట్లో ఎవ్వరూ లేవకపూర్వమే తెల్లవారకుండానే తోన్యా లేచింది పక్కవాళ్ళకు తెలివిరాకుండా నెమ్మదిగా చప్పుడుచేయకుండా వాకిట్లోకి వచ్చింది ట్రెసోర్‌ని విప్పి వెంటతీసుకుని పట్టణంలోకి బయలుదేరింది

కోర్చాగిన్‌ల ఇంటిగుమ్మంలో కొచ్చి ఓ నిమిషం తటపటాయించింది మళ్ళీ మనస్సు స్థిరపరుచుకొని గేట్ తీసింది ట్రెసోర్ తోక ఆడిస్తూ ముందు నడిచింది

ఆనాడే సాయంకాలం వేళ ఆర్టెమ్ ఇంటికొచ్చేడు అతడు పనిచేస్తున్న కుమ్మరి పట్టణంలోకి వస్తూంటే అతడి బండిలో తానూ వచ్చేడు

ఇంతలో ఆడుగులచప్పుడు వినబడి వెనకతిరిగిచూసేడు ఎదురుగా పెద్దకుక్క దాని వెనుక ఓ పడుచు

“మీరు పావెల్ అన్న ఆర్టెమా?

“ఔను ఏం?

తోన్యా దగ్గరగావచ్చి బెదురుతూ దిక్కులు చూసి రహస్యం మాట్లాడుతున్నట్లు నెమ్మదిగా చెప్పింది

ఆర్టెమ్ పులికిపడ్డాడు

“ఆరెస్టా! ఎందుకు?”

“నడవండి, లోపలికి వెడదాం ”

లోపలకి వెళ్ళినాక తోన్యా తనకు తెలిసినదంతా ఆర్టెమ్‌కు చెప్పింది అతడు నిశ్శబ్ధంగా అన్నీ విన్నాడు చివర నిరుత్సాహంతో విసుక్కున్నాడు

“ఇదొకటా ఇప్పుడు అందుకే ఇల్లు అంత కంగాళీగా వుంది వాడీ వ్యవహారంలో ఎలా చిక్కుక్కున్నాడబ్బా! ఇప్పుడు వాడెక్కడున్నట్టు? అవునుగాని, అమ్మాయి! నువ్వెవరివమ్మా!”

“ఫారెస్టువార్డెన్ తుమానోవ్ మానాన్నగారే పావెల్ నా నేస్తం ”

తోన్యా, ఆర్టెమ్‌లు నిశ్శబ్ధంగా ఒకరిముఖాల నొకరు చూస్తూ చాలా సేపు నిలపడిపోయేరు ఆఖరున తోన్యా పోతానని కదిలింది

* * *

శీతాకాలం అంతా ఓ మూలకు చేరి నిద్రపోయిన ఈగ వొకటి ఝుమ్మంటూ రొద ప్రారంభించింది మూలనున్న ఓ కుక్కిమంచం మీద ఒక పల్లెటూరిపడుచు కాళ్ళు వ్రేలాడవేసు

కూర్చుంది నిర్జీవములయిన చూపులతో ఆమె నేల వేపు అలాగే చూస్తూ చాలాసేపు వుండిపోయింది

కమేండెంట్ పెదవులనంటిపట్టివున్నా సిగరెట్టు ముక్కను పీలుస్తూ, నిశిందాగా దిగువన "షెపెటోవ్కానగర కమోండెంటు ఖోరున్ ఝా" అని ముద్రవేసేడు గుమ్మంలో చప్పుడైతే తలెత్తి చూసేడు

చేతికట్టుతో గుమ్మంలో సాలోమూగా నిలబడివున్నాడు

మంచం మీధవున్న ఆ యువతివేపు తలఎగరవేసి, కమాండెంటు అతనిని ఆపేడు

"సరేలే తర్వాత మాట్లాడుకుందాం "

సాలోమూగా అక్కడున్న ఒక కుర్చీపీటమీద దమ్మున చదికిలబడ్డాడు టోపీ తీసి ఒళ్ళోపెట్టుకొన్నాడు స్వరం తగ్గించి వచ్చినపని చెప్పడం ప్రారంభించేడు

"గోలుబ్ పంపించేడు నన్ను. ఓ డివిజన్ రెగ్యులర్ సైన్యాన్ని ఇక్కడికి పంపిస్తారు వాటిని సరిచూడ్డానికే నేను వచ్చేను మన 'పెద్ద' ఎవరినో విదేశీ నాయకుడిని తీసుకుని వస్తాడనుకుంటా, ఇప్పట్లో "పక్కదాడులు" వుండవు ఏమిటి వ్రాస్తున్నావు?"

కమాండెంటు నోట్లో సిగరెట్టు ఒకపక్కకు పెదవులతో లాక్కున్నాడు

"ఇక్కడో కుర్రాడు దొరికాడు ' జకరయ్ అంటే తెలుసుగా? రైల్వేవాళ్ళని మనమీదికి వుసికొల్పేడు, వాడు స్టేషన్ దగ్గరే మనవాళ్ళకి పట్టుబడ్డాడు "

"ఏమిటీ? దొరికేడూ," సాలోమూగా తాను కూర్చున్న కుర్చీబల్లను కమాండెంటు టేబుల్‌కు దగ్గరగా లాక్కున్నాడు

"ఆ స్టేషన్ కమాండెంటు ఓమోల్చెంకోకు బుర్రలేదు ఆ జకరయ్‌ను ఓ కోసక్కువాడినిచ్చి ఇక్కడికి పంపేడు దారిలో ఈ కుర్రాడు అడ్డంకొట్టి జకరయ్‌ని విడిపించుకుపోయేడు పట్టపగలు కోసక్కుతుపాకీ లాక్కున్నారు పళ్ళూడగొట్టి, వదిలిపోయేరు చేతనైతే పరుగందుకో మన్నారు జకరయ్ తప్పించుకుపోయేడు కాని, వీణ్ణిదొరక పుచ్చుకొన్నాం అదే ఈ రిపోర్టు "

కమాండెంటు తన ఎదుటవున్న కాగితాల బొత్తిని ముందుకు గెంటేడు సాలోమూగా కాగితాలు ఎడంచేత్తో తిరగేస్తూ ఓమారు ఈ మూలనుంచి ఆ మూలకి తిరగేసేడు

బందిఖానాగా వుపయోగిస్తున్న కొట్టుగదిలో ముగ్గురు ఖైదీలున్నారు మంచం మీద ఓ మూలగా పల్చనికోటు తొడిగిన ఓ ముసలాడు కూర్చుని వున్నాడు అతడు మంచంమీదనే మరంవేసేడు

గదిలోనే క్రింద ఒక వయస్సుమళ్ళిన స్త్రీ చదికిలబడి కూర్చుంది ఆమె సామోగా అమ్ముతుండేది ఒక వాచీ దొంగిలించిందని ఆమెను లాక్కొచ్చేరు మూడోవాడు కోర్చాగిన్ ఒళ్ళంతా దెబ్బలతో హూనమైపోయింది తెరువు మరపుల్లో కిటికీక్రింద వుండచుట్టుకొని పడివున్నాడు

కొంతసేపు గడిచేక సిపాయిలు భయంతో వొణికిపోతున్న ఓ పడుచును గదిలోకి తీసుకొచ్చి వదిలేరు

పల్లెపడుచు పైమీద కప్పుకున్న కండువా నేలని పరుచుకొని,తలకింద చెయ్యి ఎత్తు పెట్టుకొని పడుకుంది

సామోగాయామె ఏదో నమలడం ప్రారంభించింది

పల్లెపడుచు ఆమె వంక తిరిగింది

“అతన్ని ఇక్కడికెందుకు తెచ్చేరో నీకేమన్నా తెలుసా?”

తన నా ప్రశ్నవేసినందుకు ఆమె కొండ ఎక్కింది

“ఇక్కడివాడే కోర్చుగినా రెండో కొడుకు వాళ్ళ అమ్మ ఓ వంటపుట్టి

ఆ మాటలంటూ అటూ ఇటూచూసి ఆ యవతి వేపు వొంగి నెమ్మదిగా రహస్యం చెప్పింది

తాను విన్నమాటలు ఆ పడుచుకు గుర్తువచ్చేయి

“వాణ్ణి ఖతం చేసెయ్యనిమ్మని అడుగుతూ హెడ్ క్వార్టర్సుకి వ్రాస్తున్నా ”

ఒక దాని తర్వాత ఒకటిగా సైన్యాలతో రైలు బళ్లువచ్చి ఆ జంక్షన్‌లో ఆగుతున్నాయి వాటిలోంచి ఓ ప్రవాహం మాదిరిగా రెగ్యులర్ పటాలాలు దిగు తున్నాయి అస్తవ్యస్తంగా అటూ ఇటూ పోతున్నాయి

పెట్లూరా తన సైన్యదళాలతో వస్తున్నాడు

వాళ్ళని చూడ్డానికోసం పావెల్ కోర్చాగిన్‌లేచి కిటికీ వద్దకెళ్ళేడు ఇంకా బాగా రాత్రి కాలేదు. కాని, చక్రాల గరగరలూ, సైనికుల అడుగుల చప్పుడూ, వాళ్ళ పాటలూ గోలగా వినిపిస్తున్నాయి

కోర్చాగిన్ వెనక్కి తిరిగేడు

గతదినం తీసుకువచ్చిన పడుచు కనబడింది

సామోగాయామె ప్రశ్నిస్తూంటే ఆమె కథను అతడది వరకే వినివున్నాడు నగరానికి ఏడు వెర్స్టులలో వుంది వాళ్ళవూరు వాళ్ళ అన్న గ్రిట్‌స్కో కమ్యూనిస్టు దళాలలో చేరేడు సోవియట్‌లు ఏర్పడ్డప్పుడు బీదరైతుకమిటీకి ఆయన అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు

రెడార్మీ ఆ ప్రాంతం నుంచి వెళ్ళిపోతున్నప్పుడు అతడు కూడా వాళ్ళ వెంటపోయేడు ఇప్పుడా కుటుంబాన్ని వీళ్ళు పీడించుకుతింటున్నారు వాళ్ళకున్నదే ఒక్క గుఱ్ఱం దాన్ని తోలుకుపోయేరు తండ్రిని కొన్నాళ్ళు జైలులో పెట్టి హింసించేరు గ్రిట్స్కో ఆధిపత్యం వహించిన బీదరైతు సంఘం మూలంగా ఒదిగి మదిగి వుండ వలసివచ్చిన గ్రామ మునసబు ఇప్పుడు కసితీర్చుకుంటున్నాడు ఉళ్ళో కెవరొచ్చినా వాళ్ళింట్లో మకాం చూపిస్తున్నాడు ఆ కుటుంబం అడుగింటి పోయింది మొన్న అవూరు కమాండెంటు వెళ్ళేడు మునసబు అతణ్ణి ఈ అమ్మాయివున్న చోటికి తీసుకెళ్ళేడు వాడామె మీద కన్నేసేడు సంగతులు కనుక్కోవాలనే పేరుతో ఆమెను తనతో తీసుకొచ్చేడు

ఎంత ప్రయత్నంచేసినా కోర్చాగిన్‌కు నిద్రపట్టటం లేదు మరిచిపోదామన్నా మరపురాకుండా ఒకే ఒక ప్రశ్న మనస్సుని పీడిస్తూంది

"ఇంకేం చేయదలచేరో "

కముకు దెబ్బలకి వొళ్ళ అంతా సలుపుతూంది జకరయ్‌తో వచ్చిన ఎస్కార్టు గాడు చంపేసేడు

ఆలోచనలు మరిచిపోవడం కోసం ఆ ఆడాళ్ళ సంభాషణ వేపు దృష్టి మళ్ళించేడు

కమాండెంటు తన్ను ఎలా వేపుకుతిన్నాడో, తాను ఏవిధంగా నిరాకరించిందో, "గదిలో పెట్టి తాళం వేస్తే ఎక్కడికెడతావో చూస్తానుగా" యన్నబెదరింపూ పూసగుచ్చి నట్లు ఆ పడుచు సామోగాయామె చెప్తూంది

గది అంతా కటిక చీకటి ఇంకో రాత్రి గడపాలి అమాట తలుచుకుంటే ఉక్కిరి బిక్కిరి అనిపిన్తూంది ఇవ్వటి కిది ఏడోరాత్రి అయినా ఎన్నో నెలలు జరిగిపోయినట్లనిపిస్తూంది. నేలరాయిలావుంది ఎటుదొర్లినా ఒళ్ళు పచ్చి పుండులావుంది గదిలో అప్పుడింక ముగ్గురే మిగిలేరు ఎక్కడేనా వోడ్కా తెచ్చిపెట్టమని సామోగా ఆవిడను వదిలేసేరు ముసలివాడు కుంపటి పెట్టుకున్నంత సుఖంగా ఓమూల పడుకుని గుర్రుపెడుతున్నాడు ఎక్కడా చీకూ, చింతలేదు మనిషికి ఏమీ జరగనట్లే గుర్రుపెడుతున్నాడు ఆ పల్లెపడుచు పావెల్ పక్కకి వచ్చిపడుకుంది ఇద్దరికీ కూడా నిద్రలేదు పావెల్ కు గతం రోజున కిటికీఎదర సెర్జీ కనబడ్డాడు అక్కడున్న ఇళ్ళల్లో దేనిలో తన మిత్రుడున్నాడో తెలియక ఒక్కొక్క కిటికీ వేపేచూస్తూ అతడక్కడ చాలాసేపు నిల్చున్నాడు

"నే నిక్కడున్నట్లు వీడికి తెలుసన్నమాట" అనుకొన్నాడు, పావెల్

ఎవరో ఇచ్చేరంటూ మూడురోజులనుంచి గార్డులు పుల్లరొట్టెతెచ్చి ఇస్తున్నారు ఎవరిచ్చేరంటే చెప్పడం లేదు ఇంక ఈ రెండు రోజులునుంచీ కమాండెంటు ప్రశ్నలతో విసిగిస్తున్నాడు

ఏమిటిదంతా?

ఎన్ని అడిగినా తానేమీ చెప్పలేదు పైగా తనకేమీ తెలియదు పొమ్మన్నాడు తాను ఎందుకు తెలియదన్నాడో తనకే తెలియదు తను చదివిన పుస్తకాలలోని వీరు ల్లాగే ధైర్యంగా పట్టుదలగా వుండాలని అతని కోరిక అయినా తన్నుపట్టుకొన్న రోజున "కాల్చిపారెయ్య ఎందుకు వీణ్ణిజైలులో పెట్టడం" అని ఒకడంటూంటే తనకు వణుకు పుట్టింది పదహారేళ్ళ వయస్సులోనే చచ్చిపోవడం అంటే చాలభయం వేసింది చచ్చిపోయేక ఇంక బ్రతికివుండడం వుండదు

క్రిస్టినాకూడా ఆలోచనలో పడింది పావెల్‌కన్న ఆమెకు ఎక్కువ తెలుసు తనను ఏంచెయ్యదలచేరో అతనికి తెలిసివుండదేమో

పావెల్ ని[...] పక్కమీద అటూ ఇటూ దొర్లుతున్నాడు క్రిస్టినాకు అతని మీద జాలివుట్టుకుచ్చింది తన విషయం కూడా ఆందోళనకరంగానేవుంది గదిలోకి పంపేటప్పుడు కమాండెంటు చెసినా బెదిరింపు నామె మరిచిపోలేకుండా వుంది "రేపు నీ సంగతి చెపా నన్నుకాదంటే గార్డురూమ్‌కే వప్పచెప్తా కోసక్కులు నిన్ను వదులుతారనుకోకు"

ఎక్కడా అయ్యో అనేవాళ్ళులేరు గ్రిట్‌స్కో కమ్యూనిస్టులతో చేరడం తప్పు తనదా అబ్బ! ఎన్ని బాధలు!

ఏదోబాధతో చుమ్మలు చుట్టుకుపోయి యేడ్చింది

"ఎందుకేడుస్తావు?"

క్రిస్టినా దు ఖం పట్టలేక తన బాధలన్నీ చెప్పకుంది అతడు నిశ్శబ్దంగా ఆమె భుజం మీద చెయ్యివేసేడు

ఆమె హడలిపోతూ కన్నీళ్ళు కక్కుకుంది

"చిత్రవధ చేసేస్తారు నాకు ఎక్కడా దారికనబడ్డం లేదు"

పావెల్ మాత్రం ఏంచెప్పగలడూ? ఇద్దరిదీ కొంచెం ఇంచుమించు ఒకేస్థితి ఆమెను లాక్కుపోవడానికి వచ్చినప్పుడు తాను ఎదుర్కొంటే? కొట్టి చంపేస్తారు, లేదా నరికేస్తారు దానితో ఆఖరు ఆమెను పూరడించేటందుకు ఆమె మీద నెమ్మదిగా తట్టేడు ఆమె ఏడ్పుమానింది గుమ్మంవద్దనున్న సెంట్రీ దారి పోయేవాళ్ళని "ఎవరదీ" అని ప్రశ్నిస్తూండడం ఒక్కటే మధ్య వినిపిస్తూంది ముసలివాడు గాఢనిద్రలో వున్నాడు కాలం గడవడమేలేదు ఉన్నట్లుండి ఆ పడుచు అతనిని కౌగలించుకొని దగ్గరికి తీసుకొంది

"ఇదిగో విను నాకు మరోదారి లేదు కమాండెంటు కాకపోతే కోసక్కులు ఆవెధవ నన్ను మొదట ముట్టుకొన్నాడనే బాధ కలగకుండా నువ్వు "

"క్రిస్టినా ! ఏమిటా మాటా"

కాని, ఆమె వదలలేదు పెదవులు ఆచీకట్లో అతని పెదవులకై తడుములాడేయి ఆమె మాటలలోవున్నా మార్దవం, నిరాడంబరత్వం అతనికి అర్థమయింది

తర్వాత అతనికీ మైమరుపు కలిగింది ఆ తలుపునున్న తాళం ద్వారంలో కాపలావున్న కోసక్కు, కమాండెంటు, దెబ్బలు, ఏడురోజులబాధా, ఆలసటా అన్నీ అడుగున-పడిపోయేయి కన్నీటతడిసిన బుగ్గలూ, అవేశంలో ఉడికిపోతున్న పెదవులూ తప్ప మరో ప్రపంచం జ్ఞాపకంలోలేదు

హఠాత్తుగా తోన్యా జ్ఞాపకంలో మెదిలింది

ఆమెనెలాగ మరచిపోగలడు? ఆకళ్ళని మరవడం సాధ్యమా?

అతికష్టం మీద ఓపిక తెచ్చుకున్నాడు క్రిస్టినా కౌగలి విడిపించుకొని లేచినిలబడ్డాడు తూలిపోతూ కిటికీవూస పట్టుకొని నిలదొక్కుకున్నాడు కాని క్రిస్టినా వెనకనే తడుమూలాడుకుంటూ వచ్చింది

"ఏం ?"

"వద్దు క్రిస్టినా ! నువ్వు చాలామంచి "

ఇంకా ఏవేవో అన్నాడు కాని ఏమన్నదీ అతనికే తెలియదు ఒక్క నిముషం ఇద్దరూ నిశ్శబ్దంగా నిలబడ్డారు పావెల్ మంచం దగ్గిరికెళ్ళి పట్టెమీద ఆనుకు కూర్చుని ముసిలివానిని లేపేడు

"ఓ చుట్టివ్వు తాతా!"

క్రిస్టినా పైగుడ్డ నిండుగా కప్పుకొని ఒకమూల పడుకొని ఏడ్చింది మరునాడు కమాండెంటు కొందరు కోసక్కుల్ని వెంటబెట్టుకువచ్చి క్రిస్టినాను తీసుకుపోయేడు గుమ్మంలోంచి ఆమె 'ఏంపని చేశావు' అన్నట్లు పావెల్ వంక తిరిగిచూసింది ఆమె వెళ్ళిపోయేక అతని మనస్సు ఎన్నెన్నో విచారాలతో కొట్టుమిట్టాడిపోయింది

ఆ రోజంతా పావల్‌ను మాట్లాడించడానికి తాత ఎంతో ప్రయత్నం చేసేడు కాని సఫలుడు కాలేకపోయేడు ద్వారంలోని రక్షకులూ, కమాండెంటు, గార్డుదళమూ మారి, కొత్తవాళ్ళు వచ్చేరు సాయంకాలం వేళ కొత్తఖైదీని ఎవరినో తెచ్చేగు పావెల్ అతనిని గుర్తుపట్టేడు ఫంచదార ఫ్యాక్టరీలో వడ్రంగిపని చేసేవాడు, దోలిన్నిక్ అతనిపేరు

1917 ఫిబ్రవరిలో దోలిన్నికొను పావల్ మొట్టమొదటిసారి చూసేడు అప్పుడే విప్లవ ప్రారంభ సూచనలు కనిపిస్తున్నాయి ప్రజలు పెద్ద పెద్ద ప్రదర్శనలు చేస్తున్నారు నగరంలో కూడా ప్రదర్శనలు జరుగుతున్నాయి వానిలో కమ్యూనిస్టుల పేరు మొట్టమొదటి మారుగా వినిపించసాగింది అతడు చూసిన మొదటి కమ్యూనిస్టు దోలిన్నిక్

ముసలి తాత కొత్తవాడు రావడంతో ఎంతో అప్యాయం వెలిబుచ్చేడు దోలిన్నిక్ కూడా వెళ్ళి అతని మంచం మీద ఒక చివరిగా కూర్చున్నాడు సిగరెట్టు ముట్టించి బాతాఖానీ వేసేడు

తర్వాత అతడు కోర్చాగిన్ వద్ద కొచ్చేడు

"ఏమయ్యా! నిన్నెందుకు పట్టుకొన్నారు?"

పావెల్ ఎంత కదిలించిన ఔను, కాదు తప్ప మారుమాట రావడంలేదు అతని మనస్సులో ఏదో అనుమానం వేధిస్తూందని దోలిన్నిక్ గ్రహించేడు

"జకరయ్‌ని తప్పించింది నువ్వా? అసాధ్యుడివే నిన్ను వాళ్ళు పట్టుకొన్నారని తెలియనేలేదు సుమా"

దోలిన్నిక్ ఏమీ బాగాలేదన్నదెందుకో పావెల్‌కు అర్థం అయింది అతడు చెప్పినదాంట్లో అబద్ధం లేదు జకరయ్ తప్పించుకొన్నాడు ఈపాటికీ

పెట్ల్యూరా కోసక్ సేవలలో ప్రచారంచేసేడని దోలిన్నికును అరెస్టుచేసేరు వారు లొంగిపోయి కమ్యూనిస్టుల తరపున తిరిగిపోవడం మంచిదంటూ గుబెర్నియా (జిల్లా) విప్లవసమితి ప్రచురించిన కరపత్రాల నాతడు పంచిపెట్టేడనేది ఒక ఆరోపణ

అతడు పావెల్‌కు తన విషయాలన్నీ పూర్తిగా చెప్పడం మంచిదికాదను కొన్నాడు

"కుర్రాడు కొట్టడం ప్రారంభిస్తే నిలబడగలడో, లేదో"

రాత్రి పడుకోబోయేముందు తన భయాన్ని చూచాయగా అతనితో చెప్పేడు

"చూడు, కోర్చాగిన్ మనం గట్టిచిక్కుల్లో వున్నట్లే కనబడుతూంది ఐనా చూస్తాంగా"

మర్నాడు మరోకొత్తఖైదీని తెచ్చేరు దొప్పచెవుల హ్రాడావుడి మంగలి ష్లోమా జెల్ట్సర్‌ను నగరంలో ఎరగనివాళ్ళుండరు

జెల్ట్సర్ గుండెలు కొట్టుకొన్నాడు

ఆ అవేశంలో దోలిన్నికో చొక్కాగుండీని ఓమారు లాగేడు చేతులుపట్టుకు గుంజేడు ఓమారు

ఇంతలో తలుపు తెరచుకుంది సామోగాయామెను లోపలికి గెంటి తలుపు వేసేరు ఆమె తూలి, కూలిబడిపోయి,త్రోసినవాడిని నానాతిట్లూ తిట్టింది

"నువ్వూ, నీ కమాండెంటూ మన్నుగానూ నేతెచ్చి పెట్టిన సారాత్రాగి ఉక్కిరిబిక్కిరయి చావా

కాపలాదారు తలుపు భళ్ళునవేసేడు బయట తాళం వేసినప్పుడు వినిపించింది

ఆమె కొంచెం సేపటికి స్థిమిత పడ్డాక తాత పలకరించేడు ˇ

"మళ్ళీ లాక్కొచ్చేరన్నమాట ఏం చేస్తాం? కూర్చో,సర్దుకో "

ఆమె తాతవేపు చురచురాచూసింది తనమూటతీసుకొని దోలిన్నిక్ దగ్గరగా చేరి కూర్చుంది

ఏదో నాలుగుసీసాల సారా తెచ్చేదాకా కమాండెంటు ఆవిణ్ణి వదిలిపెట్టేడు తన పనయ్యేక మళ్ళీ కొట్టులోకితోసేడు

హఠాత్తుగా గార్డుగదిలో కేకలు వినిపించేయి తర్వాత ఎవరో పరుగెడుతున్న చప్పుడు ఎవరో ఆఫీసరు బొంగురు గొంతుకతో అరుస్తున్నాడు గదిలో వాళ్ళంతా నిశ్శబ్దంగా ఆలకించేరు

ఇదే సమయంలో చర్చిముందర మైదానంలో వింత వింత ఘటనలు జరుగుతున్నాయి మైదానంలో మూడుదిశలలో ఒక డివిజన్ సైనికులు చతురస్ర దళాలుగా యుద్ధ సన్నాహంలో నిలబడివున్నారు

చర్చికి ఎదురుగా కాల్బలపు రేజిమెంట్లు మూడు చతురాలుగా తీరి నిలబడి వున్నాయి

ఈ సైన్యం పెట్లూరా 'డైరెక్టరీ'కున్న సేనలన్నింటిలోకి బలమైనదీ, శ్రేష్ఠమైనదీనని ప్రశస్తి పంపర పనసడిప్పలు బోర్లించినట్లున్న టోపీలూ, మాసి, చిరిగిన దుస్తులూ వాళ్లూ రైఫిళ్లు "ఎట్ రెస్ట్" (At rest) లో పట్టుకొని నిలబడి వున్నారు

మొదటచెప్పిన డివిజన్‌లో చేరినవారంతా ప్రధానంగా భూస్వామివర్గాలనుంచి వచ్చేరు సోవియట్లతో పోరాడవలసిన అవసరాన్ని వాళ్లెరుగుదురు జార్ సైన్యాలు ఆయుధాగారాలనుంచి తీసుకొన్న ఆయుధపరికరాలతో సుసజ్జితంగా వున్నారు ఈ డివిజనును పెట్లూరా తన రంగంలోకి అతి కీలకస్థానంలో వున్న ఈ రైలుకూడలిస్థలాన్ని కాపాడటానికి తెచ్చేడు షెపెటోవ్కానుంచి ఐదుదిశలకు రైళ్ళు వెడతాయి ఇల్లాంటి కూడలిస్థలం చెయ్యిజారితే పెట్లూరాపని ఆఖరే అసలు అయన చేతిలోవున్న ప్రదేశమే స్వల్పం చిన్న జిల్లా పట్టణం విన్నిట్సా ఆయన ప్రభుత్వ కేంద్రం

ఆవేళ చీఫ్ అటామన్ పెట్లూరా స్వయంగా తన సైన్యాల పరిశీలనకు వస్తున్నాడు ఆయనరాకకు సన్నాహంగా సైన్యాలు సంసిద్ధం చేయబడ్డాయి

మైదానంలో మారుమూల ఎవ్వరూ చూడకుండేచోట కొత్తగా చేర్చుకోబడిన సైనికుల్ని నిల్చోబెట్టేరు వాళ్ళకాళ్ళకి బూట్లులేవు యూనిఫారాలూ లేవు ఎవరికి అందిన చొక్కా వాళ్ళు వేసుకొని, అల్లాగే వచ్చేసేరు నిద్రపోతూంటే మంచాల మీంచి లేపుకొచ్చినవాళ్ళు,

దారికాచి దారిన పోతూంటే పట్టుకొచ్చినవాళ్ళూను వీళ్ళు ఒక్కళ్ళకీ యుద్ధం తెలియదు ఆ ఆసక్తీ లేదు

"మనం అంత దద్దమ్మలమేంకాదు " అనుకుంటూ వీలుదొరికితే పారిపోవాలనే సన్నాహంలో వున్నారు

కాల్బలం వెనుక గోలుబ్ గుర్రపుసైన్యం బారులు తీరింది

ఈ తమాషా చూడవచ్చిన పట్టణవాసుల్ని దూరంగా వుంచడానికి ఆశ్విక భటులను పెట్టేరు

వచ్చేది 'చీఫ్ అటామన్' ఆయె ఇల్లాంటి సందర్భాలు అన్నప్పుడూ రావు ఆ తమాషా చూడ్డానికి పట్టణ ప్రజలంతా విరగబడ్డారు

చర్చిమెట్లమీద కర్నలులూ, కెప్టెనులూ, పాదీరీ కూతుళ్ళు ఇద్దరూ, యూక్రేనియన్ ఉపాధ్యాయులు కొందరూ కొందరు 'స్వతంత్రకోసక్కు' పార్టీ వాళ్ళూచేరేరు ఒక్కమాటలో చెప్పాలంటే నగరంలోని 'పెద్దఇళ్ళ' వాళ్ళంతా అక్కడున్నారు కాల్బలాల ఇన్‌స్పెక్టర్ జనరల్ ఒక కకేషియన్ చెర్కెష్కాతో అక్కడే నిలబడివున్నాడు

ఫాధర్ వాసిలీ ఈస్టర్ పండుగల్లో ధరించే మంచి దుస్తులు పైకితీస్తున్నాడు పెట్లూరాకి ఘనస్వాగతం ఇచ్చేటందుకై ఏర్పాట్లు చేసేరు కొత్తగాచేరిన సైనికుల చేత ప్రమాణం తీసుకోవడం అనాటి కార్యక్రమాలలో ఒకటి ఆ అవసరం కోసం పసుపు, నీలిరంగులజెండా బైటికితీసేరు

పెట్లూరాను తీసుకురావడానికై డివిజనల్ సేనాధిపతి పాత టొక్కికారులో స్టేషనుకు బైలుదేరేడు

అతడు అలావెళ్ళగానే కాల్బలాల ఇన్ స్పెక్టర్ జనరల్ కర్నల్ చెర్న్యాక్‌ను పిలిచేడు

"కమాండెంట్ ఆఫీసూ, మిగిలినవీ సరిగ్గావున్నాయో లేవో పోయి చూడు కూడా కొందర్ని తీసుకెళ్ళు ఎవరైనా ఖైదీలుంటే కనుక్కో వీధినపోయే సోజారకాన్ని పట్టుకుంటే వదిలెయ్యి "

ఆఫీసర్లంతా తమ తమ స్థానాలకు పరుగెత్తేరు

పెట్లూరా కారు చర్చిని సమీపించేసరికి బ్యాండువాళ్లు "చిరంజీవి యూక్రేయిన్" అంటూ పాట అందుకొన్నారు

డివిజన్ కమాండరు వెనుక ఆయాసపడుతూ 'చీఫ్ అటామన్' కారుదిగేడు పెట్లూరా అంత పొడుగూ, పొట్టీగాకుండా మధ్యరకంగా వుంటాడు ఆబోతులా మెడ తెగబలిసి వుంటుంది ఆ లావుమెడమీద కోసుగా తలకాయ సీలపెట్టి బిగించినట్లుంటుంది నీలిరంగు

పొడుగుకోటు తొడిగేడు పసుపు రంగు బెల్టునుంచి హోల్‌స్టరులో బ్రౌనింగ్ రివాల్వరు మిసమిసలాడుతుంది తలమీద ఖాకీటోపి దానికి పింగాణీతో చేసిన బిళ్ళ తగిలించి వుంది

జెండాకు ప్రక్కనే అమర్చిన వేదికమీది కెక్కి పెట్లూరా పది నిముషాల సేపు సైన్యాలకో వుపన్యాసం ఇచ్చేడు

ఆ ఉపన్యాసంలో వుత్సాహం లేదు ప్రయాణంలో అలసిపోయాడోమో పెట్లూరాలోనే వుత్సాహంలేదు ముందే ఏర్పాటు చేసుకొన్నప్రకారం సైనికులు 'స్లావా' 'స్లావా' అని నినదిస్తూంటే పెట్లూరా తన వుపన్యాసాన్ని ముగించి వేదిక దిగేడు నుదటనుంచి కారుతున్నచెమటను జేబురుమాలుతో అద్దుకొన్నాడు ఇన్ స్పెక్టరూ, డివిజనల్ కమాండరూ వెంటవస్తూంటే పెట్లూరా సైనికదళాల తనిఖీ ప్రారంభించేడు

ఏ విధంగా సాధించేరోగాని ఒక ప్రతినిధివర్గం మైదానంలోకి రాగలిగేరు తిన్నగా పెట్లూరావద్దకు వచ్చేరుకూడా

"నగరంలోని యూదు ప్రజలం ప్రభుత్వాధిపతులైన తమయెడ గౌరవం, విశ్వాసం ప్రకటిస్తున్నాము మా వినతి పత్రాన్ని స్వీకరించ ప్రార్థన "

"బాగుంది "

ఫక్సు ముందుకడుగు వేసేడు

"మా దుకాణాలు తెరుచుకొనేటుందుకు అనుమతించాలని మాప్రార్థన దాడులు జరగకుండా రక్షణకల్పించాలని కోరుతున్నాము "

ఫక్సు చివరిమాటలను అస్పష్టంగా గొణిగేడు

ఆ మాటలు చెవినిపడగానే పెట్లూరా కనుబొమ్మలు చిట్లించేడు ముఖాన కోపం దీపించింది

"మా సైన్యాలు దాడులకు దిగవు జ్ఞాపకం వుంచుకోండి "

ఫక్సు నిస్పృహతో చేతులు జారవిడిచేడు

పెట్లూరా భుజం అదిరింది సమయంకాని సమయంలో రాయబారులు రావడం చాలా చికాకు కలిగించింది మీసాలు పెదవులతో పట్టి పీక్కుంటున్న గోలుబ్ వేపు తిరిగేడు

కర్నల్! ఇదిగో నీ కోసక్కులమీద ఫిర్యాదు వచ్చింది విచారణచేసి, తగిన చర్యలు తీసుకో "

తర్వాత ఇన్‌స్పెక్టరు వేపు తిరిగేడు

"పెరేడ్ ప్రారంభించు "

గోలుబ్‌తో వ్యవహరించవలసివస్తుందని పాపం ఆ రాయబారు లెన్నడూ అనుకోలేదు ఇప్పుడాపరిస్థితి ఎదురయ్యేసరికి చల్లగా జారుకొనసాగేరు

ప్రజల దృష్టిఅంతా ఇప్పుడు కవాతువేపే వుంది ఆఫీసర్ల ఆజ్ఞలు ఖంగు ఖంగున వినిపించసాగేయి

గోలుబ్ పైకి ఏమీ కోపం లేనట్లుగా రాయబారుల దగ్గరికెళ్ళేడు వాళ్ళకి మాత్రమే వినిపించేటట్లు తిట్టేడు

"ఫోండి గాడిదకొడుకుల్లారా , మళ్ళీ కనిపించేరంటే కైమా వండేస్తా"

బ్యాండు ప్రారంభమైంది మొదటి పటాలం మైదానంలోంచి కదిలింది

పెరేడ్‌లో ఆఖరున కొత్తరిక్రూట్ దళాలువచ్చేయి ఒకరికొకరికి అడుగు కలియదు ఒకరినొకరు త్రోసుకొంటూ మంద మాదిరిగా వాళ్ళు కదిలివచ్చేరు

చర్చిచుట్టూవున్న కోరడివద్ద సెర్జీబ్రూజక్, వాల్యా, క్లిమ్‌కాలు నిలబడి ఈ దృశ్యాలన్నీ చూస్తున్నారు సెర్జీ కోరడి కమ్ములు పట్టుకొని, తన ఎదుటవున్న ఆ జనం వంక మహా అసహ్యంతో చూస్తున్నాడు

"పోదాం, రా, వాల్యా! తమాషా ముగిసిందిలే" అని గట్టిగా, వెక్కిరింతగా అన్నాడు చుట్టు ప్రక్కల వాళ్ళంతా అతని వేపు ఆశ్చర్యంతో తేరిపారిచూసేరు

వాళ్ళవేపేనా చూడకుండా సెర్జీ ద్వారం వైపు నడిచేడు అతని వెనకనే అతని చెల్లెలు వాల్యా, మిత్రుడు క్లిమ్‌కా అనుసరించేరు

కర్నల్ చెర్న్యాకూ, కోసక్కు కెప్టెనూ కమాండెంటు ఆఫీసుదగ్గరే గుర్రాలను ఆపి దిగేరు వార్తాహర సైనికుడొకడు కనిపిస్తే గుర్రాల్ని అతనికి వప్పచెప్పి గబగబా ఆఫీసులో ప్రవేశించేరు

"చెర్న్యాక్ ఆఫీసంతా కలయచూసేడు మహాసహ్యంగా చెత్తా, చెదారంతో వుంది గదినిండా అడ్డదిడ్డంగా పక్కలు వేసి వున్నాయి కొంతమంది ఇంకా దొర్లుతూనే వున్నారు • మరికొందరు పక్కలేనా చుట్టుకుండా లేచి ఎక్కడికోపోయేరు

చెర్న్యాక్ కోపంతో కేకలు పెడుతూ చేతిలోని కొరడాతో ఢద పెడ విసిరేడు

కోసక్కులు పరిస్థితులు బాగులేవని గ్రహించేరు కొరడాలతో వీపుచిట్లేలా వుందని గ్రహించేరు కర్నల్ చెర్న్యాక్‌సంగతి వాళ్ళు అదివరకే విన్నారేమో , గబగబ కదిలేరు

మరుక్షణంలో ఆఫీసంతా ఒబ్బిడిఅయింది

చెర్న్యాక్ కమాండెంట్‌ను పిలుచుకురమ్మన్నాడు

"కమాండెంటు ఏడి? ఎంత సేపు కూర్చువోలేం? పిలుచుకురాండి గార్డుని వాకిట్లోకి పిలవండి రైఫిళ్ళని బైనెట్లు లేవేం?"

కెప్టెన్ కొట్టుగదితలుపును కాలితో తన్ని తోసేడు లోపలవున్న వాళ్లు కొందరు కదలలేదు

మంచం మీద కూర్చున్న ముసలివానివంక తిరిగి "నిన్నెందుకు పట్టుకొన్నారు " అని అడిగేడు

ఖంగుమన్న ఆ గొంతుకు వినేసరికి ముసలివాడు భయపడ్డాడు మంచం మీద నుంచిలేస్తూ, కట్టుకున్నలాగుపైకి లాగి పట్టుకొన్నాడు

"నాకు తెలియదండి లాక్కొచ్చిపడేశారు కూర్చున్నా మాముంగిట్లో కట్టిన గుర్రం పోయింది కాని, నాకు దాని గొడవేం తెలియనే తెలియదు "

"నీ బట్టాపాతా తీసుకు పరుగెత్తు ఫో "

ముసలివాడు తన చెవుల్నే నమ్మలేకపోయేడు కళ్ళు చికిలిస్తూ కెప్టెన్‌ను అడిగేడు

ఎంత త్వరగాపోతే అంతమంచిదన్నట్లు కెప్టెన్ తల ఎగరవేసేడు

అప్పుడే చెర్న్యాక్ సామోగాయామోను ప్రశ్నిస్తున్నాడు

"నిన్నెందుకు పట్టుకొన్నారు?"

నోట్లో వున్న రొట్టె ముక్కను నమలకుండానే మింగేసి ఆమె టపీమని సమాధానం ఇచ్చింది

"అయ్యగారూ! దురన్యాయమండి ఆలకించండి బీదముండని నా సారా తాగి నన్నే జైలులో పెట్టడం ఎక్కడన్నా వుందా?"

"చాలునులే ఫో "

రెండోమాటు చెప్పించుకోనే వరకూ ఆమె నిలబడిలేదు తన బుట్టతీసుకొని వొంగి వొంగి దండాలు పెడూతు గుమ్మం వేపు జరిగింది

అందరికీ అఖరున వాళ్లు కోర్చాగిన్‌ను ప్రశ్నించేరు ఇదంతా జరుగుతుంటే ఆశ్చర్యంతో చూస్తూ అతడు కూర్చుండిపోయేడు దోలిన్నిక్ విడుదలయ్యేడంటే ఆతనికి మొదట నమ్మిక కలగలేదు వాళ్ళెందుకు వదిలేస్తున్నారో? దోలిన్నిక్‌ని కర్ఫ్యూఅజ్ఞ ధిక్కరించినందుకు పట్టుకొన్నారన్నాడు అప్పుడు ఆలోచన తట్టింది

కర్నల్ మామూలుగా జెల్ట్సర్‌ను ప్రశ్నించేడు

"నిన్నెందుకు పట్టుకొన్నారు?"

ఆదుర్దాతో వణికిపోతూ అతను సమాధానం ఇచ్చేడు

"దాడులు జరక్కుండా చూడవలసిందంటూ ఆర్జీ తమరెరగనిదేముంది? ఈ పట్టణంలో పెద్దదాడి జర్గింది జనం అంతా హడిలిపోయేరు

చెర్న్యాక్ మండిపడ్డాడు

"చాల్లే లంజకొడక, దరఖాస్తుసంగతి మరిచిపోకుండా వీపు "

మాటా సగంలోనే కెప్టెన్ వేపు తిరిగేడు

"వీడిని జాగ్రత్తపెట్టు హెడ్క్వార్టర్సుకు తీసుకురా వీడిసంగతి నే కనుక్కుంటా ఈ దరఖాస్తులూ అదీ ఏమిటో చూస్తా"

జెల్ట్సర్ గిడగడిలాడేడు కాని కెప్టెన్ కొరడాతో ఒక్కటేసేడు

"నోర్మయ్! తొత్తుకొడక"

జెల్ట్సర్ బాధతో కళ్ళనీళ్ళు కుక్కుకుంటూ మూలకుపోయి కూర్చున్నాడు అతికష్టం మీద ఏడ్పు ఆపుకొన్నాడు

ఈ హడావిడి జరుగుతుండగా పావెల్ లేచినిలబడ్డాడు జెల్ట్సర్కాక ఖైదులో వున్నదాతడొక్కడే

చెర్న్యాక్ ఆతనిముందు నిలబడి ఆపాదమస్తకం పరీక్షగా చూసేడు

"నువ్వేంచేస్తున్నా విక్కడ?"

కర్నల్ ప్రశ్నను టలాయించడానికి వీల్లేదు నోటికి వచ్చింది చేప్పేడు

"బూటుమడమకోసం జీనుమెత్తకోసేను"

"ఎవరిదా జీను?"

"మా యింట్లో ఇద్దరు కోసక్కుల్ని పెట్టేరు వాళ్ళదో పాతజీనుంది దాని మెత్తనుంచి ఇంతముక్క కోసుకున్నా నన్నిక్కడి కీడ్చుకొచ్చేరు" ఏదన్నా మెత్తగా మాట్లాడితే ఖైదునుంచి బయటపడవచ్చుననే వెర్రిఆశతో "అది తప్పని తెలియదండి" అన్నాడు

కర్నల్ పావెల్ వంక చీకాకుపడుతూ చూసేడు

"మహాగట్టివాళ్ళ నేరేడు వెధవ కమాండెంటుగిరీ "

ద్వారంవేపు తిరుగుతూ కర్నల్ పావెల్ను పొమ్మని అరిచేడు

"ఇంటికి ఫో మీనాన్నతో చెప్పు ఇల్లాంటి వెధవపనులు చెయ్యికుండా ఓమారు బుద్ధి చెప్పమను వెళ్ళు"

అందరూ గది వదిలి బయటకు వచ్చేరు పావల్‌కి ఇంకా నమ్మకంగా లేదు ఉద్వేగంతో గుండెలు కొట్టుకొంటున్నాయి చటుక్కున నేలబడివున్న దోలిన్నిక్‌కోటు తీసి భుజాన వేసుకున్నాడు కర్నల్‌కెసి తిరిగికూడా చూడకుండా బయటకు జారుకున్నాడు మరుక్షణంలో వీధిలో పడిపోయేడు

జెల్‌స్టరు దురదృష్టవంతుడు ఖైదీలలో అతడొక్కడే మిగిలిపోయేడు

"తాను పోగుచేసిన తుక్కు సరుకునంతనీ నేను వదిలిపెట్టేనని మీ కమాండెంటుతో చెప్పు అతని వ్యవహారం బాగులేదన్నీ ఓ రెండువారాలపాటు గార్డుగదిలో శిక్షపడుతుందన్నానని చెప్పు ఇంక, ఆ గదిలోవున్న వెధవాయిని, హెడ్‌క్వార్టర్సుకి వెంటనేపంపు గార్డుని సంసిద్ధం చెయ్యి"

* * *

ఒక దాని తర్వాత ఒకటిగా పెరటికంచెలు ఏడింటిని దాటి పావెల్ పెరళ్ళ కడ్డబడి పోతున్నాడు ఆయాసం వచ్చేసింది ఏడురోజులనుంచి తిండీతిప్పలూ సరిగ్గా లేవు కాళ్ళు చేతులు కట్టేసి పడేసినట్లు చీకటికొట్టులో పడివుండడం అతని బలం అంతా ఇగిరిపోయింది అడుగుకూడా పడ్డంలేదు

ఇంకిప్పుడెక్కడికి వెళ్ళడం? ఇంటిమాటా తలపెట్టనుకూడా కూడదు బ్రూజక్ ఇంటికెడితే, అక్కడ తన్ను ఎవరన్నా చూస్తే వాళ్ళ కొంపకు చుట్టుకుంటుంది

ఏంచెయ్యాలో తోచలేదు మళ్ళీ పరుగు ప్రారంభించేడు కూరపెరళ్ళకు అడ్డుపడి, మళ్ళీ కంచెలమీదగా ఎక్కిదిగుతూ పట్టణం చివరకు చేరుకొన్నాడు ఎదురుగా పెద్ద ఎత్తయిన కోరడి అడ్డుతగిలింది అటూ ఇటూ చూసేడు కోరడికి అవలగా ఫారెస్టువార్డెన్ ఇల్లు కనబడేసరికి ఆశ్చర్యం వేసింది అనుకోకుండానే ఆతనికాళ్లు అక్కడికి లాక్కొచ్చేయి

ఫారెస్టు వార్డెన్ పెరట్లో ఓమూలగా పాక ఒకటి వుండాలి అటువేపు ఎవరూ రారు అక్కడ దాగుకోవచ్చు.

కాని, తీరాచూస్తే పాకచుట్టూ వుంటూవచ్చిన పువ్వులతీగలూ, చెట్లూ చచ్చిపోయి బంగనబయలులావుంది

ఇంకోచోటికి పోదామని వెనకతిరిగేడు కాని, ఆ అవకాశం లేకపోయింది ఖెంయ్‌మంటూ ఓ కుక్క మీదకొచ్చింది చరాలున వెనక్కితిరిగేడు ఇంటి వైపు నుంచి ఒక పెద్దకుక్క ఉరుకుల్లో వచ్చేసింది దాని అరుపులతో పెరడు అంతా ప్రతిధ్వనించి పోతూంది

దానిని వెనక్కికొట్టడానికి పావెల్ తయ్యారయ్యేడు మొదటితన్నుతో అది వెల్లకిలాపడింది మళ్ళీ సర్దుకొని మీద వురకడానికి పొంచి సిద్ధంగా తయారయింది ఇంతలో ఎరిగున్నగొంతు వినిపించివుండకపోతే ఆ కయ్యం ఏ విధంగా ముగిసేదో

"ట్రెసర్ ! ట్రెసర్ !రా "

తోన్యా పరుగెత్తుకొంటూవచ్చి కుక్క మెడనున్న పట్టీపట్టుకొని వెనక్కిలాగి పట్టుకొంది అటు తర్వాతకాని ఆమె పావెల్‌ను చూడలేదు అప్పుడైనా ఆమెవెంటనే అతనిని గుర్తుపట్టలేదు

"ఇక్కడేం చేస్తున్నావు? నిష్కారణం పీకేసును అదృష్టవంతుడివి దగ్గర్లో వుండిపోయాగనక గాని "

పావెల్ ఆమెను పలకరించేడు

"తోన్యా! గుర్తుపట్టలేదా?"

ఆమె ఆశ్చర్యానికి మేరలేదు వెర్రిగా కేకెపెట్టి, ఆదుర్దాగా అతనివేపు పరుగెత్తింది

నువ్వా? పావెల్!"

ట్రెసర్ వెనక్కి తగ్గింది తన కేదో అవమానం జరిగిపోయినట్లు వెనకకాళ్ళు మధ్య తోకముడిచి ఇంటి వేపు నడిచింది

తోన్యా పావెల్ చేయిపట్టుకొంది

నిన్ను విడిచిపెట్టేరా?"

"నన్ను పట్టుకొన్నట్లు నీకు తెలుసునన్నమాటా ?"

నాకన్నీ తెలుసు లిజా చెప్పింది అయితే వాళ్ళు వదిలిపేట్టేరా? ఎలా రాగలిగేవు?"

"వదిలేసేరు అయితే పొరపాటున వదలిపెట్టేరు మాట్లాడకుండా చక్కావచ్చేను ఈ పాటికి మళ్ళీ వెతుకుతూ వుండివుంటారు ఇంక ఇక్కడికి రావడం, ఎల్లావచ్చేనో నాకే తెలీదు మీ పాకలో కాస్త పడుకుందామని నా ఆలోచన కాళ్లు తేలిపోతున్నాయి "

దయా, దాక్షిణ్యం, ఆదుర్దా, ఆనందంతో ఆమె ఉక్కిరిబిక్కిరి అయిపోయింది అతని రెండుచేతులూ పట్టుకుంది

"పావెల్, నువ్వంటే నాకెంత ప్రేమో తెలుసా? మొండితనంగా ఆరోజున అల్లావెళ్లి పోయేవు నాకెంత కష్టం కలిగింది? ఇప్పుడేనా వచ్చేవు మళ్ళీ పోనివ్వను ఏమైనాసరే మాయింట్లో వీలుగానే వుంటుంది నీ యిష్టం వచ్చినంతకాలం వుండొచ్చు "

పావెల్ తలతిప్పేడు

"వాళ్ళకి నేనిక్కడ దొరికిపోతే ఏమన్నావుందా? నేను రాను "

ఆమె ఆతని చేతులు గట్టిగా పట్టుకొంది

"రాకపోతే ఇంకెప్పుడూ నీతో మాట్లాడేదిలేదు మీ అర్టెమ్ ఇంట్లోలేదు ఆయన్ని పట్టుకొని ఎస్కార్టుతో ఇంజను నడపడానికి తీసుకుపోయేరు రైల్వేవాళ్ళందరినీ పట్టుకుతీసుకెడుతున్నారు, పనిలోకి మరి నువ్వెక్కడిడాకెడదామని?"

పావెల్‌కూ ఆ భయం లేకపోలేదు తనకు ప్రేమపాత్రులైన ఆమెను ఇబ్బందిలో పెట్టడం ఇష్టంలేదు కాని తప్పనూలేదు ఆకలి, అలసట, బాధతో లొంగిపోయేడు

తోన్యా తనగదిలో సోఫామీద అతనిని కూర్చోబెట్టి తల్లిదగ్గర కెళ్లింది

"ఇలా విను కోర్చాగిన్ నాగదిలో వున్నాడు తెలుసుగా, అతడు అసలు సంగతి విను ఒక బోల్షివిక్ నాయకుడు తప్పించుకుపోవడానికి అతడు సాయపడ్డాడు దానికోసం అరెస్టుచేసేరు జైలులోంచి తప్పించుకొచ్చేడు ఎక్కడికి పోవడానికి చోటులేదు అమ్మా అతడిని మనింట్లో వుండనిద్దామే "

అ మాటలు చేప్తూంటే తోన్యా కంఠంనిండివచ్చింది

తల్లి కూతురుముఖంలోకి పరీక్షగా చూసింది

"ఉండనీ కాని ఎక్కడ వుంచుతావు?"

తోన్యా సిగ్గుపడింది

"నా గదిలోనే సోఫాలో పడుకుంటాడు ఇప్పటిమట్టుకు నాన్నగారితో చెప్పవద్దు "

కూతురు తడబడుతూ మాట్లాడటంచూసి తల్లి ఆమెవంక తేరిపారిచూసింది

"ఇతని కోసమేనా ఈ మధ్య ఎల్లాగో వుంటున్నావు?"

"ఊ "

"కాని, అతడు యింకా బాగా చిన్నపిల్లగాడు "

తోన్యా తన గౌనుకొంగు నలుపుతూ సిగ్గుపడింది

నిజమే అయితేనేం పారిపోయివచ్చాడుగనకగాని లేకుంటే కాల్చేసేవారే "

కోర్చాగిన్ రాక తోన్యా తల్లి ఎకటారినామి హైలోవ్నాకు చాలా కంగారే పుట్టించింది, అతని అరెస్టు, తావెవ్వరూ ముక్కుమొగం ఎరగని ఈ పిల్లవాడిమీద కూతురు మమకారమూ ఆమెకేదోలా వున్నాయి

కాని, తోన్యా దానిని గమనించలేదు తల్లి అంగీకరించినట్టే తేల్చుకుంది ఇంక పావెల్ సౌకర్యాల విషయం ఆలోచించసాగింది

"అమ్మా! అతడికి ముందు స్నానం ఏర్పాటుచెయ్యాలి రైలులో బొగ్గేసే వాడిలా మహామురికిగా వున్నాడు ఎన్నాళ్ళయిందో నీళ్ళుపోసుకొని ఆ సంగతి నేను చూస్తాలే "

ఆమె వెంటనేవెళ్ళి పొయ్యిలో నిప్పేసింది కట్టుకొనేటందుకు బట్టలు వెతికి తెచ్చింది అన్నీసిద్ధం చేసి పావెల్ దగ్గరకొచ్చింది మాట కవకాశం ఇవ్వకుండా తిన్నగా స్నానాలగదికి లాక్కుపోయింది

ఆమె బయటికిపోయి తలుపువేసింది ఇంక బట్టలు విడిచి, నీళ్ళు పోసుకోవడం తప్ప పావెల్ మరోమాట అనడానిక్కూడా వ్యవధినివ్వలేదు

ఒక గంట తర్వాత ముగ్గురూ తల్లీ కూతురూ, కోర్చాగినూ కలిసే భోజనానికి కూర్చున్నారు

పావెల్ అవురావురంటూ వున్నాడేమో మూడుమాట్లు మారు వేయించుకున్నాడు ఎకటారినామి హైలోవ్నావద్ద మొదట కొంత బిడియపడ్డాడుకాని, ఆమె చూపిన ఆదరణలో అది వదిలిపోయింది

భోజనం అయేక అంతా తోన్యాగదిలో చేరేరు ఎకటారినా కోరికమీద పావెల్ తన కథ అంతా చెప్పేడు

అతడు తన కథనం ముగించేక ఎకటారినా ప్రశ్నించింది

"ఇప్పుడిం కేమిటీ నీ పథకం?"

పావెల్ ఒక్కక్షణం ఆలోచించేడు

"ఓమాటు అర్టెమ్‌ను చూడాలి తర్వాత యిక్కడినుంచి వెళ్ళిపోవాలి "

"కాని, ఎక్కడి కెడతావు?"

"ఉమాన్‌కిగాని కీవ్‌కిగాని" చేరుకోగలననుకొంటా ఎక్కడి కనేది ఇంకా నేనేమీ అనుకోలేదు ఎక్కడికో ఓచోటికి పోవాలి సాధ్యమైనంత త్వరగాపోవాలి "

పరిస్థితులలో వస్తున్న మార్పులు చూస్తుంటే అతని కాశ్చర్యంగా వుంది ఆ రోజు ప్రొద్దుట ఆ చీకటికొట్టులో వున్నాడు మధ్యాహ్ననికి తోన్యా ప్రక్కన, శుభ్రమైన దుస్తులలో కూర్చునివున్నాడు పైగా విడుదలయిపోయేడు కూడా

ఈ పెద్ద ఇంటిలో కూర్చుండి వున్నంతమాత్రన అరెస్టు తప్పించుకోవడం సాధ్యంకాదని ఆతడెరుగును ఇక్కడ దాగడంకన్న, వెళ్ళిపోవడమేమేలు అయినా వెళ్ళిపోవడమంటే ఎల్లాగో అనిపిస్తూంది ఇక్కడే కూర్చుని తోన్యాతోకలిసి గారిబాల్డీ కథ చదువుతూంటే ఎంత బాగుంటుంది అమాటా తలుచుకుంటేనే ఎంతో సంతోషం అనిపిస్తుంది తనలాగే గారిబాల్డీ కూడా నిలవనీడలేక చాలా కష్టపడి వుంటాడు తాను జైలులోవున్నదల్లా ఒక్క వారం రోజులే, కాని ఏడాది నుంచి వున్నట్టనిపిస్తూంది

ఉహు తనలో యోధుడికుండవలసిన లక్షణాలులేవు

"ఏమి టాలోచిస్తున్నావు?"

తోన్యా అతని కేసి వొరిగి ప్రశ్నస్తూంది అమె నీలి కళ్ళులో అగాధాలు కనబడ్డాయి

"క్రిస్టినా సంగతి చెప్పేదా?"

"చెప్పు "

తనతోపాటు ఖైదులోవున్న ఆ పల్లెటూరిపిల్ల విచారకరగాధను పావెల్ నెమ్మదిగా వినిపించేడు

"ఈ వేళ రాత్రి నే వెడతా "

"ఏమిలేదు ఎక్కడికి పోవడానికి వీలులేదు "

తోన్యా అతనిజుట్టును వేళ్ళతో సవరిస్తూ బ్రతిమాలుతున్నట్లు మాట్లాడింది

తోన్యా, నువ్వోసాయం చేసిపెట్టాలి స్టేషనుకు ఎవరినేనా పంపి ఆర్టెమ్ సంగతి తెలుసుకోవాలి సెర్యోజాకి ఓ చీటీ ఇస్తాను ఒకచోట రివాల్వరొకటిదాచేను అది తెచ్చుకోవాడానికై నేను పోవీలుకాదు సెర్యోజా తెచ్చిపెడతాడు వాడికా చీటి అందించగలవా?"

తోన్యా లేచింది

"నేను ఇప్పుడే బయలుదేరుతున్నా లిజా సుఖార్కోను చూడాలి మేమిద్దరం కలిసి స్టేషనుకెడతాం ఆ చీటి ఏమిటో వ్రాయి సెర్యోజాకి పట్టుకెళ్ళిఇస్తా అతడుండేది ఎక్కడ? నిన్ను చూడాలంటే రమ్మనేదా?"

పావెల్ ఒక్క క్షణం ఆలోచించేడు

"రివాల్వర్ను తీసుకొని, చీకటిపడ్డాక మీ పెరటిదగ్గరికి రమ్మను "

తోన్యా తిరిగివచ్చేసరికి చాలా ఆలస్యమయింది అప్పటికి పావెల్ గాఢ నిద్రలోవున్నాడు ఆమె తట్టేటప్పటికి లేచి కూర్చున్నాడు

"ఆర్టెమ్ ఈవేళ తిరిగివచ్చేడు ఇక్కడి కిప్పుడే వస్తాడు అతనికి హామిగా వుండడానికి లిజానాన్న వొప్పుకొన్నారు దానిమీద ఓ గంట సేపు తిరిగి రావడానికి ఒప్పుకొన్నారు ఇంజను స్టేషనులోవుంది నువ్విక్కడున్నావని చెప్పడానికి వీలు లేకపోయింది చాలా అవసరంగా, మాట్లాడవలసిన పనివుంది ఓమారు రమ్మన్నాను అదుగో వచ్చేడు "

తలుపు తియ్యడానికి తోన్యా పరుగెత్తింది తన కళ్ళను తానే నమ్మలేనంతా ఆశ్చర్యంతో ఆర్టెమ్ గుమ్మంలో నిలబడిపోయేడు తోన్యా వెళ్ళి తండ్రి పడుకున్న గదితలుపు గట్టిగాజేరవేసింది ఆయన టైఫస్‌తో మంచం మీదున్నాడు అన్నదమ్ముల మాటలు ఆయన చెవినిబడతాయి

మరుక్షణంలో ఆర్టెమ్ తమ్ముడిని గాఢంగా ఆలింగనం చేసుకొన్నాడు

* * *

పావెల్ మరునాడే బయలుదేరుతాడు కజాటిన్ వెళ్ళేరైలులో బ్రూజక్ ఆతడిని తీసుకెళ్ళడానికి ఏర్పాటుచేస్తానని ఆర్టెమ్ చెప్పేడు ఆర్టెమ్ పెద్దమాటకారీకాదు, ఆర్భాటం మనిషికాదు అల్లాంటివాడు కనబడడనుకొన్న తమ్ముడు కనబడేసరికి ఆనందం పట్టలేకపోయేడు

ఆర్టెమ్ విడవలేక విడవలేక తమ్ముడిని వదిలేడు

చీకటి పడింది పిస్టల్‌తీసుకొని సెర్జీవచ్చే వేళ అయింది అతడు వచ్చేటంత వరకూ పావెల్ ఆ చీకటి గదిలో ఆ మూలనుంచి ఈ మూలకు పచార్లు ప్రారంభించేడు తోన్యా, ఆమె తల్లీ జబ్బుగావున్న తండ్రి వద్ద కూర్చున్నారు

కోరడిమూలలో సెర్జీని పావెల్ కలుసుకొన్నాడు మిత్రులిద్దరూ ఆప్యాయంగా చేతులు చేతులు పట్టుకుని మాట్లాడుకొన్నారు సెర్జీతో వాల్యాకూడా వచ్చింది చాలా నెమ్మదిగా గొంతు తగ్గించి వాళ్ళు మాట్లాడుకున్నారు

“పిస్తోల్ తీసుకురాలేదు మీ పెరటినిండా పెట్లూరా సైనికులు మకాంచేసి వున్నారు దొడ్డినిండా బళ్ళువిప్పేరు నెగళ్ళు మండుతున్నాయి అందుచేత చెట్టు ఎక్కడం కుదరలేదు రివాల్వరు తేలేకపోయేను ”

పావెల్ అతనిని “ఫర్వాలేదులే అది లేకపోవడమే మంచిదేమో తుపాకీ కూడా వుండగా దొరికిపోతే మరీచిక్కు కాని దానిని పోనివ్వకు తీసి జాగ్రత్తపెట్టు ”

వాల్యా పావెల్‌కు దగ్గరగా జరిగింది

“నువ్వెప్పుడు బయలుదేరుతావు?”

“రేపు తెల్లవారేముందు ”

“వెళ్ళిరా, మరిచిపోకు ”

ఇద్దరూ చీకట్లో కలిసిపోయేరు

ఇల్లు నిశ్శబ్దంగా వుంది గడియారపు టక్కు టిక్కులు తప్ప మరోధ్వని వినబడ్డంలేదు

ఆ ఒంట్లో వున్న వాళల్లో ఇద్దరికి అపూట నిద్రపట్టే స్థితేలేదు మరో ఆరు గంటలలో విడిపోనున్నప్పుడు నిద్రమాత్రం ఎల్లావస్తుంది? బహుశా మళ్ళీచూసుకోవడంకూడా జరగకపోవచ్చును తమ మనస్సులలో వున్న భావోద్వేగాలను విప్పిచెప్పుకొనేటందుక్కూడా వ్యవధిచాలదు

యౌవనపు పొంగులేగాని వాంఛ నెరుగనిదశ. కౌగిలింతలూ, ముద్దులూమధ్య మైమరిచి జాగ్రతస్థితికి పోయేవయస్సు

తల్లి ప్రేమ తప్ప పావెల్ ఇతరులనుంచి తన్నులేగాని యితరం ఎరగడు ఎప్పుడూ కష్టాలుతప్ప ఎరగడు ముద్దులు ప్రేమలో ఇంత స్వర్గ అనుభవంవుంటుందనికూడా అతనికి తెలియదు నేటికీ యువతి అతనికికాసుఖం రుచిచూపింది

అమె తలను గట్టిగా అదుముకొని మూర్కొన్నాడు అ చీకట్లో కూడా ఆమె కళ్ళు మిలమిలలాడుతున్నట్లు తోచేయి,

"తోన్యా! నిన్నెంతగా ప్రేమిస్తున్నానో చెప్పలేను చెప్పడానికి నాకే తెలియదు "

అతని మెదడు స్తంభించినట్లుంది ఆమె శరీరం అతని స్పర్శకు అవశమైపోతూంది కాని, అతడు కౌగిలింతను మించి సాహసించలేకపోయేడు

"తోన్యా! ఈ గంద్రగోళాలన్నీ తగ్గిపోయేక ఎక్కడో ఒకచోట మెకానిక్‌గా పని దొరకకపోదు నీకింకా ఆనాటికి ఈ మమకారం, అభిమానం, ప్రేమ వుంటే నాభార్యవు అవుదువుగాని నిన్ను నెత్తినపెట్టుకుంటా నిన్ను కష్టపెట్టను బాధించను "

ఒకరినొకరు మరిచిపోకుండా ప్రమాణాలు చేసుకొన్నారు నిద్రలేమితో కళ్ళు మూసుకుపోతుంటే తెల్లవారేముందు తలగడపై వాలేరు అట్లే నిద్రపోయేరు

ప్రొద్దుటే ఎకటారినా పావెల్‌ను లేపింది అతడు హడావిడిగా పక్క దిగేడు స్నానాల గదిలోకిపోయి దుస్తులు వేసుకొంటూండగా ఆమె కూతుర్ని లేపింది

మసక చీకటిలో యిద్దరూ స్టేషను వేపు పరుగెత్తేరు దొడ్డిదారిని కలప అడితుల దగ్గర కెళ్ళేసరికి అక్కడ ఆర్టెమ్ ఆలస్యమైపోతుందని ఆదుర్దాపడుతు కనిపించేడు ఇంజను వెనుక బొగ్గుపెట్టె నింపివుంది

వెళ్ళేసరికి ఇన్ బుస్‌మంటూ పెద్దఇంజను బొగ్గు పెట్టెకోసం వచ్చింది కేబిన్‌లోంచి బ్రూజిక్ తొంగిచూస్తూ కనబడ్డాడు

తోన్యాకూ, ఆర్టెమ్‌కూ సెలవుచెప్పి పావెల్ హడావిడిగా ఇంజన్‌లోకి ఎక్కాడు అది ముందుకు సాగింది పావెల్ వెనక్కితిరిగి చూసేడు దూరాన ఇద్దరూ లీలగా కనిపిస్తున్నారు గాలిలో అమె బ్లౌజు రెపరెప కొట్టుకొంటూంది జుట్టు చెదరుతూంది అంతదూరంలో అమ్మె జేబురుమాలు ఎగరవేస్తుంది

ఆర్టెమ్ తోన్యా వంక చూసేడు ఆమెకళ్ళ నీలాలు కమ్ముతున్నాయి అర్థం అయింది ఒక్కనిట్టూర్పు విడిచేడు

"పావెల్ చిన్నపిల్లాడనుకొన్నా వీళ్లిద్దరూ "

రైలు దూరాన అదృశ్యం అయ్యేక అతడు తోన్యానుంచి సెలవు తీసుకొన్నాడు

# ప్రకరణం 7

ఒక వారంరోజులపాటు నగరంచుట్టూ కందకాలూ, ముళ్ళతీగల కంచెలూ లేచేయి ఫిరంగి కాల్పుల మోతలు, తుపాకీ చప్పుళ్ళమధ్యనే నగరవాసులు నిద్రపోయి లేస్తున్నారు అర్ధరాత్రిదాటేక ఓ గంటసేపు హోరుతగ్గేది అప్పుడుకూడా మధ్య మధ్య ఔట్‌పోస్టులలోవున్న దళాలు ముందుకు గదుముకొనడానికి ప్రయత్నించినప్పుడు తుపాకుల ఫెళఫెళలు వినిపిస్తున్నాయి పట్టణానికి రెండుమైళ్ళలో వున్న గ్రామాన్ని కమ్ముకుంటూ ఫిరంగిగుళ్ళు మన్నూ, మంటలూ ఎగచిమ్ముతున్నాయి ఆ గ్రామాన్ని కమ్యూనిస్టు సైన్యాలు ఆక్రమించుకొని నిలబడివున్నాయి

గ్రామం మధ్యన ఒక ఎత్తయిన గుట్టమీద పోలీస్ మఠం ఒకటుంది ఆ మఠం ఆవరణలో కమ్యూనిస్టులు తమ ఫిరంగుల్ని పెట్టేరు

ఆ ఫిరంగి సైన్యంలోని కమిస్సార్ పేరు జామోట్సిన్ అతడు ఫిరంగిబండి వెనకదన్నుమీద తలపెట్టుకొని నిద్రపోతున్నవాడల్లా చటుక్కున అదిరిపడిలేచేడు నడుముకు బెల్టుపెట్టుక్కొంటూ, తలమీదుగా యెగురుతున్న ఫిరంగిగుళ్ళ ధ్వనుల్ని అలకించేడు అవి పేలిన ధ్వనులతో మఠం ఆవరణ అంతా ప్రతిధ్వనించిపోతుంది

"అ నిద్ర ఏదో రేపు చూద్దాం లేవండి"

ఫిరంగిబలగం కూడా వానిప్రక్కనే పడుకొనివున్నారు కమిస్సారుమాట వినబడగానే వారు గబగబాలేచేరు

కొద్దినిముషాలలో కమ్యూనిస్టుల ఫిరంగులు కూడా సమాధానం ఇవ్వడం ప్రారంభించేయి ఈ మారు నగరంలో కూడా వాని ప్రతిధ్వనులు వినిపించసాగేయి

నగరంలోని పంచదార ఫ్యాక్టరీ పొగగొట్టానికి చివరి నాలుగుపలకలు అమర్చి దానిమీద ఒక పెట్లూరా ఆఫీసరూ, టెలిఫోను మనిషి బైరాయించేరు గొట్టంలోపలి నుంచి ఒక ఇనుప నిచ్చెన వుంది దాని మీదుగా వాళ్ళు పైకి చేరేరు

అక్కడినుంచి చూస్తే పట్టణం అంతా కళ్ళకుకట్టినట్లు కనిపిస్తుంది వాళ్ళు అవసరమైన దిశగా ఫిరంగులు కాల్చడానికి ఆజ్ఞ లిస్తున్నారు వాళ్ళచేతుల్లోవున్న దూరదర్శినులలోంచి

నగరాన్ని ముట్టడిస్తున్న కమ్యూనిస్టు సైన్యాల కదలికలన్నీ కనిపిస్తున్నాయి ఆరోజున కమ్యూనిస్టు సైన్యాలు మహాచురుగ్గా వున్నాయి దూరం నుంచి ఎడాపెడా కాల్చుకుంటూ ఒక సాయుధ రైలుస్టేషన్ వైపుగా, నెమ్మదిగా జరిగి వస్తూంది దాని వెనకగా కాల్బలదళాలు దాడికి బయలుదేరి వస్తున్నాయి అనేక మార్లు బాహాబాహి పోరాటంతో నగరాన్ని స్వాధీన పరచుకోవడానికి ఆనాడు ఎర్రసైన్య దళాలు ప్రయత్నించేయి కాని, పెట్లూరాసైన్యం పట్టువిడువలేదు

ఈ వేళ కమ్యూనిస్టు సైన్యాలు ఎడతెరపి లేకుండా మహాపట్టుదలతో యుద్ధం సాగిస్తున్నాయి తుపాకి కాల్పులతో దిక్కులు ప్రతిధ్వనించిపోతున్నాయి పదడుగులు పరుగెత్తడం, బొక్కబోర్లా పడుకోవడం, చటుక్కునలేచి మరో పదడుగులు వేయడం ఇల్లాగే గదుముకొనిముందుకు వస్తున్నారు ఒక క్షణం పాటు రైలుస్టేషను వాళ్ళ చేతుల్లో పడిపోయినట్లే అనిపించింది శత్రువుల కాల్పుల్ని కూడా లెక్క చేయకుండా తెగించి వీధుల కద్దుబడ్డారు స్టేషన్ ప్రక్కనే వీధులలో కాపుధలగావున్న పెట్లూరా సైన్యం మూడోరెజిమెంటు వారిని ఆపడానికి ఆఖరు ప్రయత్నం చేసి విఫలమయింది బోల్షివిక్కుల ఒత్తిడిని తట్టుకోలేక గోడలూ గొందెలూ దూకి నగరం మధ్యకు పారిపోయింది వారు మళ్ళీ సర్దుకొని నిలబడ్డానికి ప్రయత్నించే లోపున ఎర్రసైన్యం బైనట్లతో దాడిచేసి వీధులన్నింటిని శత్రువిముక్తం చేసింది

రైల్వే పనివారి కుటుంబాలు ఇళ్ళ నేలమాళిగలలో తలదాచుకొంటున్నాయి బ్రూజక్ కుటుంబం కూడా మంచు పెట్టెలావున్న ఆ మాళిగలో చలికీ భయానికీ వొణికిపోతూ కూర్చున్నారు ఎర్రసేనలు వీధుల్లోకి వచ్చేయ్యని తెలిసేక సెర్గీబ్రూజక్‌ను పట్టుకోవడం ఎవరికీ సాధ్యంకాలేదు వాళ్ళ అమ్మ గోలచేస్తున్నా వినిపించుకోలేదు వీధిలోకి వచ్చేసేడు,

"జిందాబాద్"

సెర్గీ హఠాత్తుగా పరుగెత్తివస్తూ ఆపుకోలేక చైనావానిమీదపడ్డాడు ఎర్రసైనికుడు మాట్లాడకుండా అతనిని ఆఖరుచేసేసేవాడే కాని సెర్గీముఖాన కనిపించిన ఆనందోత్సాహాలే అతని ప్రాణాన్ని కాపాడేయి

చైనావాడు రొప్పుతూనే అడిగేడు

"పెట్లూరా ఎక్కుడున్నాడు?"

సెర్గీ వానిమాటను వినిపించుకోనేలేదు ఒక్క గంతులో వెనక్కివెళ్ళి పెట్లూరా సైనికుడు తమ ఆవరణలో పారేసి పోయిన తూటాలబెల్టు మెడలోవేసుకొన్నాడు టోపీ నెత్తిన పెట్టుకొని, ఆ తుపాకీ తీసుకొని ఎర్రదళాల వెంటబడ్డాడు

నైరుతి దిశగావున్న చిన్న స్టేషనును పట్టుకొనేవరకూ ఎవ్వరూ అతనిని గమనించనే లేదు స్టేషన్‌లో పెట్లూరా సైన్యాల తాలూకు మందుగుండు సామగ్రితోనూ, సరఫరాలతోనూ

రైలుబళ్ళు నిలబడివున్నాయి వాటిని ఎర్రసైన్యాలు పట్టుకొని, పెట్లూరా సైన్యాన్ని దూరానవున్న చిట్టడివిలోకి నెట్టేసేయి అక్కడ విశ్రాంతి తీసుకొని సర్దుకొనేటందుకు నిలబడ్డాయి

ఆ సమయంలో సెర్జీ వాళ్ళ దృష్టిలో పడ్డాడు ఇంతక్రితం మరతుపాకీతో కనిపించిన ఆ యువసైనికుడు అతనిని చూసి ఆశ్చర్యం ప్రకటించేడు

"నువ్వెక్కడినుంచి వచ్చేవు?"

"ఈ వూరివాడినే మీ కోసమే ఇన్నాళ్ళూ కాచుకూర్చున్నా."

మరుక్షణంలో అతనిచుట్టూ ఎర్రసైనికులు చాలమంది గుమికూడేరు చైనావాడుకూడా వాళ్ళల్లో వున్నాడు అతడు సెర్జీని తాను చూసేవని వచ్చీ రాని రష్యన్ భాషలో చెప్పేడు

"నేను చూసేను 'ఎర్రసైన్యం జిందాబాద్' అనడం విన్నాను అతడు బోల్షి విక్కే మనవాడే గట్టివాడు" అంటూ అతడు సెర్జీ భుజంతట్టి పెద్దనవ్వు నవ్వేడు

సెర్జీ ఆనందం పట్టలేకపోయాడు అతడిని వాళ్ళు తమతో వెంటనే చేర్చు కొన్నారు వాళ్ళతో కలిసి ఆతడు సన్నీలతో దాడిచేసి స్టేషన్ పట్టుకొన్నాడాయె

నగర ప్రజ వీధులలోకి వచ్చింది ఈ వారం పదిరోజులుగా వాళ్ళు కదలడానికి లేదు, మెదలడానికి లేదు నానా అగచాట్లూ పడుతున్నారు ఎర్ర సైన్యం నగరం లోకి ప్రవేశించగానే నేలమాళిగలలోంచి బయటికి వచ్చేసి, గుమ్మాల్లో నిలబడ్డారు సెర్జీతల్లీ, అతని చెల్లెలు వాల్యా గుమ్మంలో నిలబడి ఎర్రసైనికులతో కలిసివెడుతున్న సెర్జీని చూసేరు వానినెత్తిమీద టోపిలేదు మెడలో వల్లెవాటుగా తూటాల బెల్టూ, భుజాన రైఫిలూ వున్నాయి

ఆంటోనినావాసిలేవ్నాకు అతనినిచూడగానే ఎంతో కోపం వచ్చింది

సెర్యోజా చివరకీ పేచీలో దిగేడన్నమాట రైఫిల్ ఒకటి వేసుకొని ఊరేగడం కూడాను ఆనక ఏం గొడవలు వస్తాయో అని భయపడుతూ అంటోనినా కంగారుపడింది

"సెర్యోజా! ఇంటికిరారా" అంటూ ఆమె అరచింది.

"ఒరేయ్! నిర్భాగ్యుడా ! ఇంటికిరా చెప్తాను"

ఇదివరకెన్నోమాట్లు గూలపోలీలుతిన్న సెర్యోజా ఈ వేళ తల్లివేపు కళ్ళురిమి చూసేడు

"ఊరికే అరవకు నేను వచ్చేదిలేదు"

ఆంటోనినా కోపం పట్టలేకపోయింది

"మీ అమ్మకు చెప్పేసమాధానం 'ఇదట్రా, నిర్భాగ్యుడా! అయితే ఇంక ఇంట్లో అడుగుపెట్టు చెప్తాను"



A C NO

సెర్జీ వెనక్కితిరిగికూడా చూడలేదు

"రానులే "

నోట మాటకూడా లేకుండా అంటోనినా నిలబడిపోయింది అమె ప్రక్కనుంచే వరుసతర్వాత వరుసగా సైనిక పంక్తి కదిలీ ముందుకు సాగిపోయింది

వాళ్ళలో ఒకడు అమెకు ఆశ్వాసం చెప్తూనే ముందుకు కదిలిపోయేడు

"ఏడవకమ్మా! నీకొడుక్కేమీ ఫర్వాలేదు కమిస్సారై వస్తాడు చూడు "

ప్లాటూను అంతా హుషారుగా నవ్వుతూ కదిలిపోయింది

కంపెనీ అగ్రభాగం నుంచి పాట వినిపించింది

వీరకాహళులు మ్రోగుతున్నవోయ్

నోరుకు తుపాకి నెత్తండోయ్

స్వేచ్ఛారాజ్యము సాధించుటకై మన

వీరత్వముచూపి సైనికులంతా గొంతు కలిపేరు ఆ గొంతులమధ్య సెర్జీ జంబోరాకంఠం ఖంయ్‌మని వినిపించింది

లెస్జిన్‌స్కీల ఇంటి కోరడి గేటుముందు ఒక అట్ట కట్టివుంది దానిమీద "రెవ్‌కమ్" (రివెల్యూషనరీ కమిటి) అని వ్రాసివుంది దాని ప్రక్కనే పెద్దపోస్టరు అతికివుంది దానిలో ఒక పొడుగుపాటి సైనికుడు "రెడార్మీలో చేరేవా?" అన్నమాటవేపు వేలితో చూపుతున్నట్లు చిత్రించబడింది

ఆ రాత్రి అంతా రాజకీయశాఖకు చెందిన మనుష్యులు పట్టణం అంతటా పోస్టర్లు అతికేరు వానిప్రక్కనే షెపెటోవ్కా ప్రజలగురించి రివెల్యూషనరీ కమిటి చేస్తున్న మొట్ట మొదటి ప్రకటన కనబడుతుంది

"కామ్రేడ్స్! శ్రామిక సైన్యాలు నగరం పట్టుకొన్నాయి సోవియట్ల అధికారం తిరిగి నెలకొల్పబడింది. నగరంలో శాంతి భద్రతలను కాపాడవలసిందని కోరుతున్నాం, దుర్మార్గులయిన హంతకుల్ని తరిమేసేం వాళ్ళింక రాకుండా వుండాలంటే, వాళ్ళు మళ్ళీ కనబడకుండా చెయ్యాలంటే రెడార్మీలో చేరండి కార్మిక ప్రజల ప్రభుత్వాన్ని సర్వవిధాలా బలపరచండి సేనాదళ నాయకుని చేతిలో నగర సేనలమీద అధికారం వుంటుంది పౌరపాలనా వ్యవహారాలన్నీ రివెల్యూషనరీ కమిటీ చేతుల్లో ఉన్నాయి

(సం) దోలిన్నిక్

ఆధ్యక్షుదు

రివెల్యూషనరీ కమిటీ.

లెస్టిన్‌స్కీల యింట్లో కొత్త ముఖాలు కనిపించేయి 'కామ్రేడ్' అన్నమాట నిన్నటివరకూ ప్రాణాపాయకరంగా వున్నదల్లా, ఈ వేళ అది గౌరవనీయం అయింది నాలుగు మూలలా అమాటే వినబడుతూంది కామ్రేడ్' అనే పిలుపు నేడు సర్వార్థ సాధకం

దోలిన్నిక్ నిద్రాహారం ఎరగడు, విప్లవకర ప్రభుత్వాన్ని స్థాపించడంలో ఆ మాజీ వడ్రంగికి ఊపిరిసలపడంలేదు "పార్టీ కమిటీ" అనేమాట వ్రాసిన ఒక కాగితం ఒక చిన్నగది గుమ్మానికి అంటించివుంది ఆ గదిలో కామ్రేడ్ తొణకకుండా బెణకకుండా గంభీరంగా ఇగ్నాత్యేవా కూర్చుని వుంది సోవియట్ ప్రభుత్వశాఖల స్థాపన బాధ్యతను రాజకీయ శాఖవారు ఆమెకూ దోలిన్నిక్‌కూ వప్పచెప్పేరు

మరునాటికల్లా ఆఫీసులు ఏర్పడ్డాయి గదులలో మేజాలు, వానిమీద టైప్ రైటర్లు, వానిముందు గుమాస్తాలు అంతా అమిరేరు పూజిస్కీకి నగరంలో సప్లయిలు బాధ్యత వప్పచెప్పేరు ఈ విధంగా సోవియట్ అధికారం కాలూనుకొంది పూజస్కీ నగరంలో పంచదార ఫ్యాక్టరీలో మెకానిక్‌వద్ద తోడుగా పనిచేసేవాడు చాల సమర్థుడు, కంగారు మనిషే కాని అతడు మహాపట్టుదలతో తనపనికి పూనుకొన్నాడు పంచదార ఫ్యాక్టరీ యజమానులు అప్పటికి చేసేదేమీలేక అణగిపడివున్నా మహాకసిగా వున్నారు పూజస్కీ పోరాటం వాళ్ళతోనే పడింది

పంచదార ఫ్యాక్టరీ కార్మికుల్ని సమావేశపరచి అతడు వున్న పరిస్థితులను వారి ముందు పెట్టేడు "మళ్ళీ వెనుకటి బాధలు మనకుండవు మన తాత తండ్రులూ, మనమూ ఈ పోటిస్కీలకి నానాచాకిరీ చేసేం చాలునింక వాళ్ళకి మనం రాజభవనాలు సప్లయి చేస్తే ఆ మహారాజులు చావకుండా మనకింత కూడు పడేశారు "

"పోటిస్కీదొరలూ, సాంగుజ్కో ప్రభువులూ ఎంత కాలంనుంచి మన వీపుల మీద సవారిచేస్తున్నారు? రష్యను, యూక్రేనియను కార్మికుల్ని పీల్చివిప్పిచేసినట్లే పోటిస్కీ పోలీసు కార్మికుల్ని ఎంతమందిని పీల్చిపిప్పిచేయలేదు? వాళ్ళే ఈ వేళ సోవియటు ప్రభుత్వం పోలిషు కార్మికుల్ని నేలబెట్టి రాసేస్తుంది సుమా అని హెచ్చరిస్తున్నారు "కామ్రేడ్స్! ఆ మాటలు నమ్మవద్దు వివిధజాతుల కార్మికుల కీనాడున్నంత స్వేచ్ఛ మరెప్పుడూలేదు శ్రామికులందరూ సోదరులు ఇంక ఈ పెద్దలమాటా? వాళ్ళని జాగ్రత్తపెడదాం భయపడకండి "

ఎంతో ఆవేశంతో, హృదయపూర్వకంగా మాట్లాడి పూజిస్కీ వేదిక దిగేడు సభలోవున్న పడుచుకారు అంతా జయజయధ్వనులు చేసేరు పెద్దవాళ్ళు మాట్లాడటానికి వెనకాడేరు రేపు బోల్షివిక్కులు వెళ్ళిపోతే తమ ప్రాణాలు ప్రమాదంలో పడతాయని వాళ్ళభయం ప్రాణం తీయకపోయినా పనిలోంచి పొమ్మంటేచాలదా? స్థానిక పాఠశాలోపాధ్యాయుడు చెర్నోపిస్కీ బోల్షివిక్ అభిమాని అయనను నగరంలో విద్యాశాఖ కమిషనరుగా చేసేరు

'రెవ్‌కమ్' కార్యాలయానికి ఎదురుగా స్పెషల్ సైన్యదళం ఆఫీసు తెరిచేరు 'రెవ్‌కమ్' ఆఫీసులో పనులు వాళ్ళు చూస్తారు ఆ ఆఫీసు ఆవరణలో రాత్రిళ్ళు మర తుపాకీ సిద్ధం చేయబడుతుంది దాని తూటాబెల్టులు పాముచుట్టల్లా చుట్టుకొని తుపాకీ బ్రీచ్‌లోంచి తొంగిచూస్తున్నాయి దాని ప్రక్కనే ఇద్దరు సైనికులు రైఫిళ్ళతో కాపలా నిలబడ్డారు

కామ్రేడ్ ఇగ్నాత్యేవా ఆఫీసులోకి వెడుతూ వాళ్ళదగ్గరకెళ్ళింది "నీ కెన్నేళ్ళుంటాయి" —అని ఒక సైనికుణ్ణి ప్రశ్నించింది

"పదిహేడు"

"ఈ వూరేనా?"

ఆ పడుచువాడు చిరునవ్వు నవ్వేడు

"అ, నేను మొన్న యుద్ధం వేళనే రెడార్మీలో చేరేను"

ఇగ్నాత్యేవా అతనిముఖంవంక పరీక్షగా చూసింది

"మీ నాన్న ఏంచేస్తుంటాడు?"

"ఇంజన్ డ్రైవరు అసిస్టెంటు"

ఆ సమయంలో దోలిన్నిక్ ఒక సైనికుణ్ణి వెంటబెట్టుకొని గుమ్మంలోకి వచ్చేడు

ఇగ్నాత్యేవా దోలిన్నిక్‌ను ఆపింది

"జిల్లా కమ్యూనిస్టు యువజనసంఘాన్ని చూడ్డానికి మనిషి దొరికేడు ఇతడే ఈవూరి వాడేనట"

దోలిన్నిక్ సెర్జీవంక పరీక్షగాచూసేడు ఆ యువకుడు సెర్జీయే

"నువ్వా జెఖార్ కొడుకువి కాదూ? మంచిది పోయి పడుచుకారునందర్నీ కొట్టుకురా,"

సెర్జీ ఆశ్చర్యంతో వాళ్ళముఖాలు చూసేడు

"మరి మా దళం మాటా?"

"ఆ సంగతి మేం చూస్తాంలే" అంటూ దోలిన్నిక్ మెట్లు ఎక్కేడు

మరో రెండురోజులయ్యేసరికి యూక్రెయిన్ కమ్యూనిస్టు యువజనసంఘం ఏర్పడింది

ఈ నూతన జీవిత ప్రవాహంలో సెర్జీ తలమునకలయ్యేడు వూళ్ళోనేవున్నా ఇంటికెళ్ళడం కూడా మరిచిపోయేటంతపని

సెర్గీ బ్రూజక్‌కూడా బోల్షివిక్ అయ్యేడు యూక్రేనియన్ కమ్యూనిస్టుపార్టీ కమిటీ ఇచ్చిన కార్డును నూరుమాట్లా జేబులోంచితీసి చూసుకొన్నాడు యువజన సంఘం సభ్యుడూ, కార్యదర్శిగా నమోదుచేస్తూ ఇచ్చిన పత్రం అది అదిచూసినా ఇంకా ఎవరన్నా సందేహం కనబరిస్తే మొలనున్న "మాన్‌లికర్' రివాల్వరు వుండనే వుంది పావెల్ పుణ్యమాయని అది తనకి మిగిలింది పాపం అతడెక్కడున్నాడో

'రెవ్‌కమ్' వప్పచెప్పిన బాధ్యతలను పూర్తిచేయడంలోనే అతనికాలం గడుస్తూంది ఈ వేళకీవేళ ఇగ్నాత్యేవా ఏదో కొత్తపని ఇవ్వడానికై అతనికోసం కనిపెట్టుకొని వుంది డివిజనల్ రాజకీయశాఖా కార్యాలయానికి ఇద్దరూ వెళ్ళి ఏవోయిన్ని పత్రికలూ, పుస్తకాలూ తీసుకురావాలి గుమ్మంలో రాజకీయశాఖ తాలూకు మనిషి, ఒకరు కారుతో వీళ్ళకోసం కనిపెట్టుకొనివున్నాడు సేర్గీ ఆఫీసులో అడుగు పెడుతునే 'మళ్ళీ బయటకు పరుగెత్తేడు

పెద్దస్టేషన్‌లో వున్న ఒకటో సోవియట్ యూక్రేనియన్ డివిజన్‌తాలూకు రాజకీయశాఖ ప్రధాన కార్యాలయం పనిచేస్తూంది సెర్గీరాగానే కారు బయలుదేరింది దారిలో ఇగ్నాత్యేవా అతనిని ఒకటే ప్రశ్నలు

"నీపని ఎల్లాజరుగుతుంది? మీ సంఘం ఏర్పడిందా? మీ స్నేహితుల్నీ, పనివాళ్ళపిల్లల్నీ, యువజన సంఘములో చేర్చించాలి కమ్యూనిస్టు యువజనసంఘం ఎంత వేగంగా ఏర్పడితే అంతలాభం దానికోసం రేపో కరపత్రం తయారుచేద్దాం నాటకం హాలులో పెద్దర్యాలీ జరిపిద్దాం రాజకీయశాఖలో ఉస్తానోవిచ్ అనే అమెవుంది ఆమెని నీకు పరిచయం చేస్తా, ఆమె యువజనసంఘంలో పనిచేస్తున్నట్లు గుర్తు "

వెడుతూనే ఇగ్నాత్యేవా ఉస్తినోవిచ్‌ను అతనికి పరిచయం చేసింది ఆమె పద్దెనిమిదేళ్ళ పడుచు, నల్లటి కత్తిరించినజట్టు కాకీదుస్తులు వేసుకొంది ఆమె సెర్గీకి ఎన్నో పనిసులువులుచెప్పి, అవసరమైనప్పుడు సాయం చేస్తానని వాగ్దానం చేసింది తిరిగి వచ్చేటప్పుడామె అతనికి పెద్దకట్ట పుస్తకాలూ, పత్రికలూ, ఇచ్చింది యువజన సంఘ నియమావళి కూడా అతని చేతిలో పెట్టింది

ఆ రాత్రి ఆఫీసుకు తిరిగివచ్చేసరికి బాగా పొద్దుపోయింది అతడు వచ్చేటప్పటికి గుమ్మంలో వాల్యా కనబడింది కనిపిస్తూనే అతనిని చీవాట్లు పెట్టింది

"నీకు సిగ్గుండద్దటరా? ఇంటికి రాకపోవడంలో నీ వుద్దేశం ఏమిటి? అమ్మ ఒకటే ఏడుపు నాన్నకి మహా కోపంగావుంది ఇంటికిరా పెద్ద రభస అయిపోతుంది"

"ఏం ఫర్వాలేదులే ఇంటికి రావడానికి నాకు తీరికలేదు ఏదేమయినా ఈ రాత్రి రావడం అసలేపడదు అయితే నువ్వురావడం మంచిపనే అయింది నీతో మాట్లాడాలి రా, లోపలికి "

సెర్గీ ఎంతో మారిపోయేడనిపించింది వాల్యా తన అన్నను గుర్తే పట్టలేక పోయింది ఎంతో హుషారుగా వున్నాడు

ఇద్దరూ కూర్చోగానే సెర్జీ సరాసరి తాను చెప్పదలచినది చెప్పడం ప్రారంభించేడు

"వాల్యా! నువ్వుకూడా కామ్‌సోమాల్‌లో చేరాలి అంటేఏమిటో నీకు తెలియదా? కమ్యూనిస్టు యువజనసంఘం అన్నమాటా నే నిప్పుడిక్కడ చేస్తున్న పని అదే నీకు నమ్మకం లేదు కదూ? చూసుకో."

సెర్జీ ఇచ్చిన కాగితాన్ని వాల్యాతీసుకు చదివింది ఆమెకెంతో ఆశ్చర్యం కలిగింది

"కామ్‌సోమాల్'లో నేనేం చేస్తాను?

"బోలెడంత పనివుంది నన్నుచూడు నిద్రపోవడానిక్కూడా నాకు తీరిక లేదు ఎంతో ప్రచారం చెయ్యాలి మీటింగు పెట్టాలని ఇగ్నాత్యేవా అంటుంది అక్కడ నేనేమాట్లాడాలట నాకుచేతకాదు అందులో ఏదో తిరకాసు వుందనుకుంటా, తీరాచేసి తగలబెడతానేమో అది సరేగాని, నువ్వుచెప్పు చేరుతావా?"

"నాకేం తోచడంలేదబ్బా! అమ్మకి తెలిసిందంటే గొడవచేసి చంపేస్తుంది

"అమ్మమాట అల్లావుంచు ఆవిడకేం తెలీదు అస్తమానం తన పిల్లలు తన ప్రక్కనే వుండాలంటుంది అంతే సోవియట్ రాజ్యం అంటే ఆవిడకి అయిష్టం లేదు పైగా అదంటే ఆమెకిష్టమే అయితే తనపిల్లలు మినహా మిగతా అందరూ యుద్ధంలో కెళ్ళాలని అవిడవుద్దేశం అది మంచిదంటావా? జకరయ్ ఏం చెప్పే వాడు? పావెల్‌నిచూడు వాళ్ళమ్మ ఏమంటుందో అని కూర్చున్నాడా? మన బ్రతుకు తెరువు చూసుకోవడానికి మనం యుద్ధానికీ అవసరమైతే దిగాలిసిందే నువ్వేమంటావు? ఎంతో బాగుంటుంది నేను మగపిల్లలలోనూ, నువ్వు ఆడవాళ్ళల్లోనూ పనిచేద్దాం అవునుగాని క్లిమ్‌కాగాడు ఏమయ్యేడు? వాడి నీవేళ పట్టుకోవాలి, నువ్వేమంటావు మరి? మాతోటే వుంటావా? వుండవా? ఈ పుస్తకం చూడు అన్ని సంగతులు తెలుస్తాయి "

కామ్‌సోమాల్ నిబంధనావళిని జేబులోంచితీసి అతడు వాల్యాచేత బెట్టేడు

ఇగ్నాత్యేవా గదిలో ప్రవేశించింది సెర్జీ చెల్లెల్ని ఆమెకు పరిచయం చేసేడు

"మా చెల్లెలు, వాల్యా కామ్‌సోమాల్‌లో చేరమంటున్నా కామ్రేడ్ ఇగ్నాత్యేవా బాగా పనికొస్తుంది, కాని మా అమ్మతోనేవుంది పేచీ అంతా రెండోకంటి వానికి తెలియకుండా వాల్యాను చేర్చుకోగలమా? ఒక వేళ మనం నగరం వదలిపెట్టి పోవలసి వస్తుందనుకో నేనైతే అందరితో వచ్చేస్తా కాని వాల్యా? అప్పుడు అమ్మ గోలపెట్టేస్తుందని దాని భయం

కుర్చీలో కూర్చుని ఇగ్నాత్యేవా జాగ్రత్తగా విని ఆలోచించింది

"సరే అదే మంచిది "

* * *

పట్టణం నాలుగుమూలలా అతికిన పోస్టర్లు చూసుకొని నగరంలోని యువకులు చాలమంది మీటింగు రోజున వచ్చేరు నాటకశాల నిండిపోయి కిటకిటలాడుతూంది పంచదార ఫ్యాక్టరీ కార్మికుల బ్యాండు మోగుతోంది మీటింగులోకి వచ్చిన వాళ్ళల్లో చాలామంది హైస్కూల్ విద్యార్థులూ, జిమ్నాసియం విద్యార్థులూను వాళ్ళకి మీటింగుమీదకంటే, మీటింగుతర్వాత వుంటుందన్న సంగీతకచేరీమీద అసక్తి హెచ్చు దానికోసమే వచ్చేరుకూడా

వేదిక మీదికి ఉయెజ్డు (తాలూకా) కమిటీ కార్యదర్శి కామ్రేడ్ రాజన్ వచ్చేడు అందరికళ్ళూ అతనివేపు తిరిగేయి ఆయన వుపన్యాసాన్ని అతిశ్రద్ధగా విన్నారు దేశంలో జరుగుతున్న యుద్ధాల్నిగురించి చెప్పేయువకులంతా కమ్యూనిస్టు పార్టీని బలపరచాలన్నాడు ఉపన్యాసం పకడ్బందీగానే వుందిగాని దానినిండా ఛాందస మార్క్సువాదుల'నీ, 'సాంఘిక జాతీయ దురహంకారుల'నీ ఏమిటేమిటో మాటలు తెగవాడేడు అది ఎవరికి అర్థం కాలేదు అయినా ఉపన్యాసం ఆఖరున అందరూ చప్పట్లుగొట్టి, హర్షధ్వనులు చేసేరు తర్వాత సెర్గీ మాట్లాడుతాడని ప్రకటించేరు అతడు వేదికమీదికి వచ్చేడు

తీరావచ్చేక అతడు భయపడినట్లే జరిగింది ఎదురుగా జనం కనబడ్డాక ఏం మాట్లాడాలో అతనికి అర్థంకాలేదు అధ్యక్షస్థానంలోవున్న ఇగ్నాత్యేవా చిన్నగా సలహాఇచ్చి బయటపడేసింది

"ఒక చిన్నకమిటీ ప్రారంభించడం గురించి చెప్పు "

సెర్గీకి మలుపు దొరికింది సరాసరి విషయం అందుకున్నాడు

"సరే చెప్పేదంతాచెప్పేరు మీరు విన్నారు ఇంక సంఘం ప్రారంభిద్దాం ఎవరుచేరుతారో, పేర్లివ్వండి "

సభ అంతా నిశ్శబ్దం అయింది ఉస్తీనోవిచ్ ముందుకు వచ్చి మరల అందుకుంది మాస్కోలో యువజనసంఘాన్ని ఎలా ఏర్పరచేరో సభికులకు వివరించింది అమె మాట్లాడుతుంటే సెర్గీ ప్రక్కగా నిలబడ్డాడు

సంఘాన్ని పెట్టుకొందామనగానే మాట్లాడకుండా వూరుకున్నందుకు సభికుల మీద అతనికెంతో కోపం వచ్చింది మనస్సులోనే పళ్ళుకొరికేడు వాళ్ళకేసి ఉరిమి చూసేడు వాళ్ళు ఉస్తీనోవిచ్ ఉపన్యాసమూ వినడంలేదు జెలివానోన్ అమెవంక అసహ్యత తెలిపేచూపులు పరిచి ప్రక్కనున్న లిజాసుఖార్కోతో ఏదోచెప్పడం సెర్గీ గమనించేడు మీటింగు మొదటివరుసలో జిమ్నాసియంలో చదువుతున్న ఆడపిల్లలు కూర్చునివున్నారు వాళ్ళు ముఖాలకు దట్టంగా పౌడరుపట్టించేరు కిలకిలనవ్వుకుంటూ ఏవేవో కబుర్లు చెప్పుకుంటున్నారు ఉపన్యాసాలు వినడమే లేదు వేదికకు ప్రక్కగా ఒకవేపున రెడార్మీ యువకులు నిలబడివున్నారు వాళ్ళలో తనకు పరిచితుడైన మర తుపాకీ పడుచువాడు కూడా వుండడం సెర్గీచూసేడు వేదిక అంచును ఆనుకొని కూర్చుండి సీతాకోకచిలకలా

సింగారించుకొని సభకు వచ్చిన లిజాసుఖర్కోనూ, అన్నాఅద్మోవ్స్కాయానూ ఎంతో అసహ్యంతో చూస్తున్నాడు వాళ్ళిద్దరూ తమ పక్కనున్న యువమిత్రులతో మహాకబుర్లుచెప్తూ ఉపన్యాసం వినడమేలేదు

ఎవ్వరూ తన వుపన్యాసం వినడంలేదని గ్రహించి ఉస్తినోవిచ్ త్వరగా ముగించి కూర్చుంది తర్వాత ఇగ్నాత్యేవా లేచింది అమె శాంత గంభీర విగ్రహం చూసి సభికులు సల్లాపాల్ని కట్టిపెట్టేరు

"కామ్రేడ్స్! ఇంతవరకూ చెప్పిన సంగతుల్ని గురించి జాగ్రత్తగా ఆలోచించండి మీలో కొంతమందయినా విప్లవంలో గట్టిగా పనిచేస్తారనే నమ్మకం వాకుంది పనిచేయడానికి మిమ్మల్నిఎవ్వరూ ఆటంకపరచరు రావడం, రాకపోవడం మీ యిష్టంమీదుంది మీ అభిప్రాయాలుకూడా మేము వినడం మంచిది మాట్లాడదలచినవాళ్ళు రాండి "

మరల సభలో నిశ్శబ్దం, ఒక క్షణం తర్వాత వెనుకనుంచి ఎవరిదోగొంతు వినబడింది

"నే మాట్లాడుతా "

అంతా ఆ ధ్వని వేపు తిరిగేరు మెల్లకంటి మిషాలెవ్చుకోవ్ జనాన్ని ఒత్తిగించుకొంటూ వచ్చి వేదిక నెక్కేడు

"ఇప్పుడున్న పరిస్థితుల్లో మనం బోల్షివిక్కుల వెంట వుండడమే సరిఅయిన పని నేనువస్తున్నా సెరోజ్యా నన్ను ఎరుగును కామ్సోమాల్‌లో నేనుచేరుతున్నా "

సెర్జికి బ్రహ్మానందం కలిగింది కొసనున్నవాడు వేదిక మధ్యకు గెంతేడు

"చూసేరా, కామ్రేడ్స్ ! నేను చెప్పలేదూ మిషా మనవాడు వాళ్ళనాన్న రైల్వేస్విచ్‌మెన్ కారుకిందపడి చచ్చిపోయేడు అందుచేతనే అతడు చదువుకోలేక పోయేడు జిమ్నాసియానికి వెళ్ళకపోయినా ఇల్లాంటి సమయాల్లో ఏంచెయ్యాలో అతనికి తెలుసు "

సభలో గోల బయలు దేరింది తలనున్నగా దువ్వి, బాగా టిప్‌టాప్‌గావున్న ఒక యువకుడు లేచాడు తానూ మాట్లాడుతానన్నాడు

"కామ్రేడ్సు! మీరు అడగనున్న దేమిటో నాకర్థం కాలేదు మమ్మల్ని రాజకీయాల్లో దిగమంటారా? అయితే మేం చదువుకొనేదెప్పుడు? జిమ్నాసియం చదువు అవాలి కదా? ఇదేదో, తాలింఖానాలాంటిదో, గ్రంథాలయం లాంటిదో అయితే వేరుమాట వస్తాం ఆడేవాళ్ళు ఆడుకొంటారు చదువుకొనేవాళ్ళు చదువు కొంటారు కాని రాజకీయాల్లోకి దిగడం అంటే కోరిపీకకు వురితెచ్చుకోవడమే దీనికెవ్వరం అంగీకరించం " ఓఖుషేవ్ వేదిక దిగుతూంటే సభలో హర్షధ్వనులు చెలరేగేయి ఓఖుషేవ్ నగరంలోని ఒక వైద్యుని కొడుకు జిమ్నాసియం విద్యార్థి

అతని తర్వాత మరతుపాకీ యువకుడు వేదికమీదికి వచ్చేడు సభలో నవ్వు వినబడింది మండిపడ్డాడు

"ఎందుకు నవ్వుతారు గాడిదల్లారా!"

అతని కళ్ళు చింతనిప్పులల్లే ఎర్రబడ్డాయి మనిషి కోపంతో వొణికి పోతున్నాడు

"నాపేరు ఇవాన్‌జార్కూ నేనో అనాధను తల్లినీ, తండ్రినీ ఎరగను ఓఇల్లూ వాకిలీలేదు వీధుల్లో తిరిగుతూ పెరిగేను

దొరికిననాడు ఓ రొట్టెముక్క దొరికింది నెలలో ఎక్కువరోజులు ఉపవాసాలతోనే గడిచేయి కుక్కకంటే కనా కష్టంగా బ్రతికేను అమ్మా, నాన్నాచాటున పెరుగుతున్న మీకు ఆ బతుకు అర్థం కాదు ఇంతలో సోవియటు ప్రభుత్వం ఏర్పడింది ఎర్రసైనికులు జేరదీసేరు నావిషయంలో శ్రద్ధ తీసుకున్నారు ఒక పటాలానికి నేను దత్తుపోయేను వాళ్ళే నాకు బట్టలిచ్చేరు వ్రాయడం చదవడం నేర్పేరు అన్నిటికన్నా ప్రధానమైనది మనిషి అంటే ఏమిటో చెప్పేరు మనిషిలా బ్రతకడం నేర్పేరు వాళ్ళమూలంగా నేను బోల్షివిక్కు గానేవుంటాను మేము దేనికోసం యుద్ధం చేస్తున్నామో నాకు తెలుసు మా యుద్ధం బీద వాళ్ళకోసం, కూలివాళ్ళ ప్రభుత్వ కోసం మీరంతా మెటికలు విరుచుకుంటూ కూర్చున్నారు ఈ పట్టణాన్ని విడిచించడంకోసం రెండు వందలమంది పైగా కామ్రేడ్సు చచ్చిపోయేరని ఎరుగుదురా?"

జార్కూగొంతు ఖంగ్‌మంటూ హాలంతా ప్రతిధ్వనించింది

"మన సుఖం కోసం, మనం బాగుండాలని వాళ్లు ప్రాణత్యాగం చేసేరు దేశం నలుమూలలా యుద్ధరంగాలలో జనం చచ్చిపోతూంటే, మీరిక్కడ రంగులరాట్నాల మీద వినోదిస్తున్నారు "

జార్కూ ఉన్నట్లుండి అధ్యక్షస్థానం వేపు తిరిగేడు వేలుపెట్టి హాలువంక చూపేడు

"వీళ్ళతో మాటలు వ్యర్ధకాలక్షేపం, వాళ్ళకి అర్థం అవుతుందనా ? ఏమీ లాభంలేదు కడుపుకాలుతున్న వాడితో నాలుగువేళ్ళూ లోపలికిపోయేవాడు నేస్తం కట్టడు ఇంతమందిలో ఒక్కడే ముందుకురాగలిగేడు అతడూ దరిద్రుడూ, అనాధుడూ కనకనే ముందుకువచ్చేడు ఏం ఫర్వాలేదు "

జార్కూ మళ్ళీ సభాసదులవంక తిరిగేడు అతని గొంతు ఝుణఝుణలాడిపోతూంది

"మీరు రాకపోతే మా పని ఆగిపోతుందనుకోకండి మిమ్మల్ని ప్రాధాయపడతామనుకోవద్దు కట్టకట్టుకుచావండి మీతో మాట్లాడవలసిందొక్కటే వుంది మెషిన్‌గన్ ! మరతుపాకీ ! !" జార్కూ వేదికదిగి అటూ యిటూ చూడనుకూడా చూడకుండా హాలువదిలి వెళ్ళిపోయేడు

సభాధ్యక్షులెవ్వరూ సంగీతకచేరీ అయ్యే వరకూ నిలబడలేదు

'రెవ్‌కమ్'కు తిరిగిపోతూ సెర్జీ ఒక్క నిట్టూర్పు విడిచేడు

"రసాభాస జార్కూ సరిగ్గా చెప్పేడు ఈ జిమ్నాసియం మూకతో లాభం లేదు వాళ్ళతో మాట్లాడితే మంటపుడుతుంది "

"ఆశ్చర్యం ఎందుకు ?" అంది ఇగ్నాత్యేవా

"అక్కడ ఒక్క కార్మికుల పిల్లవాడన్న వున్నాడా ? వాళ్ళలో చాలా మంది మధ్య తరగతి మేధావివర్గం వాళ్ళే వట్టి కబుర్లపోగులు నువ్వువెళ్ళి రంపంమిల్లు పనివాళ్ళలోనూ, పంచదార ఫ్యాక్టరీ పనివాళ్ళలోనూ పనిచెయ్యాలి అయితే ఒకటి ఈ మీటింగు కోసం పడినశ్రమ అంతా వ్యర్థం అనుకోకు విద్యార్థుల్లో కూడా మంచి వాళ్ళుంటారు "

ఉస్టినోవిచ్ అంగీకారం తెలిపింది "ఔను"

"సెర్యోజా ! మన అభిప్రాయాలు అందరికీ నచ్చచెప్పాలి అదీ మనపని ప్రతి కొత్త సమస్యమీదికీ కార్మికుల దృష్టిని తిప్పాలి మనం ఎన్నో మీటింగులు, మహాసభలు, సమావేశాలు జరపడం అవసరం రాజకీయ శాఖ స్టేషన్ దగ్గర్లో వేసవి నాటకశాల ఒకటి ప్రారంభిస్తుంది కొద్ది రోజుల్లో ప్రచారక రైలు ఒకటి వస్తోంది అప్పుడు మనపని మంచి బాగా జరుగుతుంది లెనిన్ ఏమన్నారో తెలుసా? "ప్రజల్ని కోట్లమంది కార్మికుల్ని పోరాటంలోకి తీసుకొస్తే తప్ప మనం నెగ్గలేము "

ఉస్టినోవిచ్ స్టేషన్‌కు బయలుదేరేసరికి రాత్రి బాగా పొద్దుపోయింది సెర్జీ ఆమెను అంత వరకూ సాగనంపేడు సెలవు తీసుకొంటూ అతడామెచేయి పట్టుకొన్నాడు ఆమె ముఖాన చిరునవ్వు రేఖగా తోచింది

తిరిగివస్తూ సెర్జీ తమయింటికెళ్ళేడు తల్లి తిట్టినంతసేపూ తలవొగ్గేడు

తండ్రి కూడా అందుకొనేసరికి సమాధానాలు ప్రారంభించేడు కొడుకు నోరువిప్పేక జఖార్ వాసిలీ విచ్‌బ్రూజక్‌కు మాట తొణకలేదు

"జర్మన్లు వచ్చినప్పుడు నువ్వు సమ్మెచేసేవు ఇంజన్‌లో కాపలాదారుని చంపేసేవు అప్పుడంతా ఇంటి సంగతి నీకు జ్ఞాపకమే వుంది కాదా ? కాని ఆ పనులు చేసేవు ఎందుకు ? పనివాడుగా నీ మనస్సు మంచేదో చెడ్డ ఏదో గమనించింది అంతే నేనూను. మన ఇంటి సంగతి ఆలోచించలేదనా ? ఆలోచించేను మేము వెనక్కి తగ్గవలసివస్తే మిమ్మల్ని బాధిస్తారని నేనెరుగుదును అయినా ఇంటి వద్ద వుండటం నాకు సాధ్యంకాదు ఎందుచేతనో నువ్వూ ఎరుగుదువు ఎందుకీ అనవసరపు అల్లరి ?నేనో మంచిపని చేస్తున్నాను బాగుందనాలిగాని, అల్లరికాదు చేయవలసింది నువ్వు సరేనంటే అమ్మా వూరుకుంటుంది "

జఖార్‌వాసిలీనిచ్ బెంచిమీద ముళ్ళమీదున్నట్లున్నాడు బుగ్గమీసాలూ, దుబ్బు గడ్డం మధ్య నుంచి పచ్చని పళ్ళు కనిపించేలా నవ్వేడు

"దొంగ వెధవా ? వర్గచైతన్యం అంటూ మొదలెట్టేవూ ? నీ మొలనున్న రివాల్వరుచూసి భయపడి గూబను సాగదీయనని ధైర్యం కాబోలు "

గూబలు సాగదీయడం మాటవచ్చినా అతని కంఠంలో కోపం ఛాయా మాత్రంగా కూడా లేదు

"సరే, ఫో, వెడుతున్నవాడికి అడ్డంరావడం ఎందుకు ? కాని, అప్పుడప్పుడో మాటు ఇంటికివచ్చి పోతూండు వెళ్లు "

* * *

రాత్రివేళ తెరిచివున్న వీధిద్వారంలోంచి వెలుతురు వీధిగుమ్మాలలో పడుతూంది లెస్‌జిన్‌స్కీల యింట్లో వకీలుగారి బల్లచుట్టూ సోఫాలలో అయిదుగురు మనుష్యులు కూర్చుని వున్నారు దోలిన్నిక్, ఇగ్నాత్యేవా, రహస్య పోలీసు అధికారి తమీషెంకో, రైల్వే కార్మికుడు షుదిక్ రైల్వే కర్మాగారాల నుంచి వచ్చిన ఓ స్టాప్పు కూను వీరు ఐదుగురూ రివెల్యూషనరీ కమిటీ సభ్యులు కమిటీ మీటింగు జరుగుతుంది

దోలిన్నిక్ బల్లమీదికి వంగి ఇగ్నాత్యేవా వంకచూస్తూ మాట్లాడేస్తున్నాడు

"యుద్ధ రంగానికి సరఫరాలు వెళ్ళాలి పనివాళ్ళకి తిండికావాలి మనమూ పట్టణంలో అడుగుపెట్టగానే దుకాణాల వాళ్ళు ధరలు పెంచేసేరు వాళ్ళు సోవియటు నోట్లు పుచ్చుకోమంటున్నారు వెనకటి జారిస్టు రూపాయలో, కరెన్సీ నోట్లు తప్ప చలామణీకావడంలేదు ఈ వేళ మనం కూర్చుని ధరలు ఏ విధంగా నిర్ణయించాలో లెక్కలుకట్టాలి నిర్ణయించిన ధరలకి వర్తకులు తమ సరుకులు అమ్మరని మనకు తెలుసు వున్నదంతా దాచేస్తారు ఆ పద్ధతిలో సోదాలు చేసి, సరుకును స్వాధీనపరచుకోవలసి వుంటుంది ముద్దు ముద్దుగా వ్యవహరిస్తే లాభం లేదు కార్మికుల్ని మరీ మాడ్చడంలో అర్థం లేదు కామ్రేడ్ ఇగ్నాత్యేవా మనల్ని తొందరపడవద్దంటుంది అది మేధావులకుండే పిరికిదనపు లక్షణం అంటాను కోపంవద్దు నేను ఆలోచించే మాట్లాడుతున్నాను ఇక్కడ పేచీ చిన్నవర్తకులది కాదు హోటల్ యజమాని బోరిస్‌జాన్ మేడలో నేలమాళిగలున్నాయనీ, వాటినిండా ధాన్యం దాచేరనీ, ఈవేళనే తెలిసింది పెట్లూరా రాకపూర్వమే వూళ్ళోవున్న పెద్దవ్యాపారులంతా తమసరుకు అక్కడ దాచేసేరట "

దోలిన్నిక్ హేళనగా తిమోషెంకోవేపు చూసేడు అతడు ఉలికిపడ్డాడు

నీకెల్లా తెలిసింది?"

ఇల్లాంటివార్తలు సంపాదించవలసినది తాను కాని, తనకీ సంగతి తెలియనేలేదు దోలిన్నిక్‌కు తెలిసింది అదే కొంచెం చికాకు అనిపించింది

దోలిన్నిక్ నవ్వుకొన్నాడు

"నాకన్నీ తెలుస్తుంటాయి, సోదరా ! నాకు తెలిసింది, అదొక్కటేనా ? నిన్ను నువ్వూ డివిజనల్ కమాండరు కారుడ్రైవరూ కలసి ఓ అరసీసా సారాపట్టేసిన వార్త కూడా నాదాకా వచ్చింది "

తిమోషెంకో కంగారుపడ్డాడు సిగ్గొకలిగింది ఇష్టం లేకపోయినా మెచ్చుకోకతప్పలేదు

"దేవాంతకుడివే "

ఇగ్నాత్యేవా అయిష్టంగా ముఖం చిట్లించింది అదీ చూసేక మరి నోటమాట రాలేదు ఈ వడ్రంగి ముండాకొడుక్కి అన్నిసంగతులూ తెలుస్తాయి అని మనస్సులోనే అనుకొన్నాడు

దోలిన్నిక్ తనకు వార్త తెలిసినపద్ధతి చెప్పేడు

"సెర్జీబ్రూజక్ నాకు చెప్పేడు హోటలులో పనిచేసే వాడినెవరినో అతడెరుగునట జూన్ వంటవాళ్ళకి ఏం కావాలంటే అది, ఎంతకావాలంటే అంత ఇస్తుండేవాడని ఆ కుర్రవాడు చెప్తూండడం సెర్జీ విన్నాడు నిన్నపోయి ఆ మాళిగ సంగతేమిటో వివరంగా తెలుసుకువచ్చేడు ఇప్పుడు మనం తెలుసుకోవలసినదల్లా అదెక్కడుందీ అని, తిమోషెంకో ! మీ వాళ్ళకిచెప్పు కావలసివస్తే సెర్జీని తీసుకెళ్లు రోజుబాగుండా సైన్యాలకీ, కార్మికులకీ కూడా సరఫరాలు అందించగలుగుతాము

ఒక అరగంట తర్వాత ఎనిమిది సాయుధ సైనికులు హోటలువాని యింటి తలుపు తట్టేరు కొత్తవాళ్ళు రాకుండా ఇద్దరు ద్వారంలో కాపలా నిలబడ్డారు మిగతావాళ్ళు లోపలికెళ్ళేరు

మీ యిల్లు సోదా చెయ్యడానికి వచ్చేం

ఇంట్లో ప్రతి అంగుళంమేరా బహుజాగ్రత్తగా శోధించేరు దొడ్లో పెద్దబేరన్ నిండా కట్టెలూ, కంపలూపేర్చి వున్నాయి ఎన్నోసావిళ్ళు, వంటశాల, పెద్దకొట్టు గది, అన్నిటినీ అతిజాగ్రత్తగా కంట్లో వత్తిపెట్టుకు వెతికేరు కాని, రహస్యపు నేలమాళిగ పొడ దొరకలేదు

వంటశాల ప్రక్కనేవున్న చిన్నగదిలో పనిపిల్ల ఒకామె నిద్రపోతూంది ఆమెకీ సోదాసంగతే తెలియదు సెర్జీ వెళ్ళి నెమ్మదిగా ఆమెను లేపేడు

"నువ్విక్కడ పనిచేస్తున్నావా ?"

ఆ పనికత్తె దిగ్భ్రమ చెందినట్లు వెర్రిచూపులుచూసి, కంబళీ నిండుగా కప్పుకుంది

"ఔను నువ్వెవరివేం ?"

సెర్జీ అసలు సంగతి చెప్పేడు

"లే బట్టలు వేసుకో "

విశాలంగా వున్న వంటశాలలో తిమోషెంకో హోటల్ యజమానిని ప్రశ్నలు వేస్తున్నాడు అతడు బుకాయిస్తున్నాడు

తెల్లవారింది సోదా ఇంకా జరుగుతూనే ఉంది పదమూడుగంటల నుంచి శ్రమపడుతున్నా ఫలించలేదు తిమోషెంకోకు విసుగు కలిగింది ఇంకపోదామన్నాడు సెర్జీ పని పిల్లగది కూడ సోదాచేసి ఇంక బయలుదేరుదామనుకుంటున్నాడు ఆ సమయంలో అతని వెనకనే గుమ్మంలో నిలబడ్డ క్రిస్టినా బహునెమ్మదిగా అసలు రహస్యం చెప్పేసింది

"వంటగదిలో పొయిలున్న అరుగుక్రింద చూడు "

మరో పదినిముషాలలో ఆ అరుగువిప్పేసేరు క్రిందికి ఇనప నిచ్చెన కనబడింది మరో రెండుగంటలలో లారీలు బస్తాలతోనూ, పీపాలతోనూ కదలిపోవడం ప్రారంభించేయి చుట్టుపక్కల వీధులవాళ్ళంతా అంతసరుకు దాచబడటం చూసి, నోళ్ళు తెరిచేరు

* * *

ఒక రోజున ఎండమండిపోతూంటే చిన్నమూట చంకనబెట్టుకొని మేరియాయాకోవ్‌లేవ్నా కోర్చాగినా వూళ్ళోకి వచ్చింది పావెల్ సంగతి సందర్భాలు ఆర్టెమ్‌నోట విని ఆమె ఏడ్చింది ఇంక బ్రతుకెందుకు అనుకొంది కాని ఏలాగో బ్రతక్క తప్పదు తిండికి పని చూసుకోవాలి ఎర్రసైనికుల బట్టలు వుతకడానికీ, వాళ్ళు సైనికులతో పాటు వాళ్ళకిచ్చే రేషన్లు ఇవ్వడానికీ ఏర్పాటు చేసుకొంది

ఒక రోజున అర్టెమ్ హడావిడిగా ఇంటికి వచ్చేడు గుమ్మంలో అడుగుపెడుతూనే "పావ్కా వుత్తరం వచ్చిందమ్మా" అన్నాడు

ఇద్దరూ కూర్చుని పావెల్ జాబు చదివేరు

"అన్నయ్యకు

నేను సజీవంగానే వున్నాను పెద్ద ఆరోగ్యంగా లేకపోయినా, తుంటిమీద తుపాకీదెబ్బ తగిలింది కాని మానుతూంది ఎముకకు దెబ్బేమీ తగులలేదని డాక్టరు చెప్పేడు అందుచేత నన్నుగురించి బెంగపెట్టుకోకు పర్వాలేదు నయం అవుతుంది హాస్పిటలునుంచి బయటకొచ్చేక సెలవు దొరకవచ్చు కొద్దిరోజుల పాటు ఇంటికొస్తా అమ్మ ఎక్కడుందో తెలియలేదు వ్రాస్తే సమాధానంలేదు నేనిప్పుడు కామ్రేడ్ కోటోవ్‌స్కీ నాయకత్వాన ఏర్పడిన ఆశ్వికదళంలో చెరేను ఆయనపేరూ, పరాక్రమమూ గురించి కథలు చెప్పుకుంటారు నువ్వూ వినేవుంటావు అటువంటి మనిషిని ఇంత వరకూ చూడలేదనుకో ఆయనంటే నాకు మహాఇష్టం అమ్మ ఇంటికింకా రాలేదా ? వస్తే నా నమస్కారాలు చెప్పు నీకు చాలా ఇబ్బందులు కలిగించేను, క్షమించు

భవదీయుడు,

పావెల్."

"నాయనా ! ఫారెస్టువార్డెన్ ఇంటికెళ్ళి ఈ ఉత్తరం సంగతి చెప్పిరా, ఆర్టెమ్ " పావెల్‌ను గురించి అటు తర్వాత రోజంతా మేరియా ఏడుస్తూనే ఉంది తెలివి తక్కువ పెద్దమ్మ ఏ హాస్పిటలులో వున్నాడో ఎఱ్ఱసేనా వ్రాయలేదని పదిమాట్లు నిట్టూర్పు విడిచింది

* * *

సెర్జీ ఈ మధ్య రైలుస్టేషన్ దగ్గరికి తరచూపోవడం ఎక్కువయింది స్టేషన్ ప్రక్కన ఒక ఆకుపచ్చరంగు వేసిన పెట్టెలో డివిజనల్ రాజకీయశాఖ వారి ప్రచార కార్యాలయం ఉంది ఆ పెట్టెలో ఒక ప్రక్కన ఉస్తినోవిచ్, ఇగ్నాత్యేవాల ఆఫీసువుంది సెర్జీ వచ్చినప్పుడల్లా ఇగ్నాత్యేవా ' నీ రహస్యం నాకు తెలుసులే' అన్నట్లు చిరునవ్వు నవ్వుతూంటుంది

అతడు కామ్‌సోమాల్ జిల్లా కమిటీ కార్యదర్శి రీటా ఉస్తినోవిచ్‌తో చాల స్నేహంగా వుంటున్నాడు ఆమె నుంచి పుచ్చుకొన్న పుస్తకాలూ, పత్రికలతోపాటు అవ్యక్తానందాన్ని కూడా అతడు వచ్చినప్పుడల్లా మూటకట్టుకొని పోతున్నాడు

ప్రతిరోజూ డివిజన్‌కు సంబంధించిన నాటకశాలకు కార్మికులూ, ఎఱ్ఱసైనికులూ అత్యధిక సంఖ్యలో హాజరవుతున్నారు పన్నెండో సైన్యానికి చెందిన ప్రచార రైలు సుందరమైన పోస్టర్లతో సైడింగులో నిలబడివుంది ఇరవై నాలుగు గంటలూ వచ్చేపోయేవారితో బండి కిటకిటలాడుతూ వుంటుంది బండిలోనే చిన్న ప్రెస్సు వుంది పత్రికలు, కరపత్రాలు, పోస్టర్లు ముద్రించి ప్రవాహంలా బయటికి తోసేస్తున్నారు యుద్ధరంగం సమీపంలోనే ఉంది

ఒకరోజు సాయంకాలం సెర్జీ ఏదోపనిమీద నాటకశాలకు వచ్చేడు రీటా కొంత మంది ఎఱ్ఱసైనికులతో మాట్లాడుతూ కనిపించింది ఆ రాత్రి అతడామెను రాజకీయ శాఖలో పనిచేసేవాళ్ళబసలవరకూ దిగపెట్టడానికి వచ్చేడు తిరిగి వెళ్ళి పోయేటప్పుడామె చేతిని తనచేతిలోకి తీసుకొని తన మనస్సునంతా ఆమె ముందు పెట్టేడు

"రీటా ! ఎప్పుడూ నీతోనే వుండాలనీ, నిన్నుచూడాలనీ అనిపిస్తూంటుంది నీతోవున్నంత సేపూ ఎంతో సంతోషంగా వుంటుంది నిన్నొకమారుచూస్తే కలిగిన హుషారులో ఎంతసేపయినా తలెత్తకుండా పని చెయ్యగలననిపిస్తుంది "రీటా ఒక్క క్షణం అతని ముఖంలోకి చూసింది

"ఇదిగో, కామ్రేడ్! ఒక్కటి చెప్తావిను ఈ మాదిరి ప్రేమగీతాలు ఇంకెప్పుడూ నా వద్ద పాడకు నా కవట్టే రుచించవు "

చీవాట్లు తిన్న బడిపిల్ల వాడిలాగ సెర్జీ సిగ్గుపడ్డాడు

"మరోలా అనుకోకు మన మిద్దరం స్నేహితులమే ననుకొంటున్నా ఇప్పుడు నేనన్న వేవీ విప్లవద్రోహకారాలు కావుగదా సరే ఇంకెప్పుడూ అననులే" త్వరత్వరగా ఆమె వద్ద సెలవు తీసుకొని సెర్జీ తన ఆఫీసుకు పరుగెత్తిపోయేడు

తర్వాత చాలా రోజుల వరకూ అతడు స్టేషన్ చాయలకూడా పోలేదు రావడంలేదేమని ఇగ్నాత్యేవా అడిగింది కాని, అతడు తీరుబడి వుండడంలేదని చెప్పి తప్పించుకొన్నాడు నిజానికి తీరుబడిలేనిమాటకూడా నిజమే

* * *

ఒకరోజు రాత్రి పంచదార ఫ్యాక్టరీ యజమానులు కాపురాలున్న వీధిగుండా వెడతూండగా రెవ్‌కమ్ సభ్యుడు షఉదిక్‌మీద ఎవరో తుపాకీకాల్చేరు వెనువెంటనే ఆ ప్రాంతంలోని ఇళ్ళన్నీ సోదా చేసేరు సోదాలో చాల ఆయుధాలూ, కాగితాలూ దొరికేయి పత్రాల నుంచి నగరంలో పిల్సుడిస్కీకి సంబంధించిన 'స్ట్రెలెట్స్' అనే రహస్య సంస్థ వివరాలు దొరికేయి

వెంటనే 'రెవ్‌కమ్' కార్యాలయంలో సమావేశం జరిగింది ఉస్తినోవిచ్ కూడా దానికి హాజరయింది ఆమె సెర్జీని పక్కకుపిలిచి తీసుకెళ్ళింది

"నీ మగతనపు అహంకారానికి దెబ్బతగిలింది కాబోలునేం ? నీస్వంతవ్యవహారాలతో పార్టీ పనులు నష్టపరుస్తున్నావన్నమాట అది మంచిది కాదు, కామ్రేడ్" అటు తర్వాత సెర్జీ మరల రైలుస్టేషనుకు రాకపోకలు సాగించేడు

అతడు జిల్లా మహాసభకు హాజరయ్యేడు రెండు రోజుల పాటు దీర్ఘచర్చలు జరిగేయి మూడోరోజున ప్రతినిధులందరితో కలిసి అతడుకూడా ఏరుదాటి, అక్కడ అడవిలో మకాం పెట్టిన జారూద్నూ బందిపోటు దొంగల మురాతో ఓ రోజూ, ఓ రాత్రీ యుద్ధంలో పాల్గొన్నారు జారూద్నూ పెట్లూరా సేనా నాయకులలో ఒకడు

తిరిగివచ్చేక అతడు ఇగ్నాత్యేవాను చూడబోయేడు ఆ సమయంలో రీటా కూడా అక్కడే వుంది అక్కడి నుంచి వాళ్ళిద్దరూ ఆమె బస వరకూ వెళ్ళేరు విడిపోయేటప్పుడు అతడామెచేతిని తన చేతిలోకి తీసుకొని నిమిరేడు రీటా కోపంతో చెయ్యిలాక్కుంది మళ్ళీ చాల రోజుల వరకూ అతడు ప్రచారక రైలువైపు ముఖం చూపించలేదు పనివచ్చినప్పుడుకూడా రీటాను అతడు కలుసుకోవడంలేదు ఎందుకు రావడంలేదని ఓమారామె అడిగింది

"ఏం లాభం ? కార్మికవర్గానికి శత్రువును అనో, మరొకటో చివాట్లు తినడమేగా"

* * *

' కకేషియన్ ఎర్రజెండా విజన్‌తో రైళ్ళు స్టేషన్‌లోకి వచ్చేయి వానికి సంబంధించిన ముగ్గురు కమేండర్లు 'రెవ్‌కమ్' ఆఫీసుకువచ్చేరు వారిలో ఒకడు సన్నగా, పొడుగ్గా వున్నాడు అతడు సరాసరి దోలిన్నిక్ వద్దకు వచ్చేడు

"ఇంకోమాట చెప్పొద్దు మా గుర్రాలు చావుకి సిద్ధంగా ఉన్నాయి వెంటనే నూరుబళ్ళగడ్డి చూడు "

వెంటనే సెర్జీ ఇద్దరు ఎర్రసైనికుల్ని వెంటతీసుకొని గడ్డి తేవడం కోసం బయలుదేరేడు ఒక గ్రామంలో ధనిక రైతులు కొందరు వాళ్ళని కొట్టేరు ఎర్ర సైనికులు ఆయుధాలు లాక్కుని నిర్దాక్షిణ్యంగా చితకకొట్టేరు కుర్రవాడు గదాయ్ఘని సెర్జీని కొద్ది దెబ్బలతో వదిలిపెట్టేరు బీదరైతుసంఘం వాళ్లు ముగ్గురినీ బండిలో వేసి పట్నం చేరేసేరు

మర్నాడు ఒక సాయుధ దళం ఆవూరు వెళ్ళింది. ఆ మర్నాడే కావలసిన గడ్డి సమకూడింది

దెబ్బలసంగతి తెలిస్తే తన యింట్లోవాళ్ళు కంగారుపడతారని సెర్జీ నాలుగు రోజుల పాటు ఇగ్నాత్యేవా బసలోనే ఉండిపోయేడు రీటా అతవిని చూడ్డానికి వచ్చింది ఈ మారు ఆమెయే అతని చేతిని తన చేతిలోకి తీసుకొని నిమిరింది

* * *

ఒక రోజున మంచి ఎండవేళ రీటాను చూడడానికై సెర్జీ ప్రచారక రైలు దగ్గరకొచ్చేడు కబుర్లు చెప్తూ మిత్రుడు పావెల్ వ్రాసిన లేఖను ఆమెకు చదివి వినిపించేడు

దూరాన తోన్యా తుమానోవా ప్రచారక రైలులో సైనిక కమిస్సారుగా వున్న చుజానిన్‌తో కలిసి అటువేపే వస్తూ కనబడింది చుజానిన్ ఆఫీసర్ల యూనిఫారంలో వున్నాడు ఆమెతో ఏదో మాట్లాడుతూ వస్తున్నాడు.

ఆ మధ్య పావెల్ ఉత్తరం సెర్జీకి తెచ్చియిచ్చినది తోన్యాయే అతడామెను గుర్తుపట్టేడు దగ్గరకువచ్చేక సెర్జీ జేబులోంచి పావెల్ జాబుతీసి ఆమె కందించేడు

"కామ్రేడ్ ! ఒక్క క్షణం ఆగండి నావుత్తరంలో మీ విషయం కూడా వ్రాసాడు తోన్యా ఆ జాబునందుకుంది ఆ మూలనుంచి ఈ మూలకీ చదివేసి తిరిగి ఇచ్చేసింది

"ఇంకేమన్నా వార్తలు తెలిసాయా ?"

"ఉహు "

వెనుకనుంచి వస్తున్న రీటాకాళ్ళ క్రింద గులకరాళ్ళు చప్పుడయి చుజానిన్ తిరిగిచూసేడు రీటానుచూసేక ఆయన తోన్యాతో నెమ్మదిగా "నడు, పోదాం " అన్నాడు

రీటాగొంతుకలో వెక్కిరింత వినిపించింది

"కామ్రేడ్ చుజానిన్ ! పొద్దుటినుంచి రైలులో నీకోసం వెతుకుతున్నారే "

చుజానిన్ ఆమెవేపు అయిష్టంగా చూసేడు

"మరేం తొందరలేదు నేను కనబడకుంటే పనులు ఆగిపోవు "

వాళ్ళిద్దరూ వెడుతూంటే రీటా పరీక్షగా దారివేపే చూస్తూ నిలబడింది

"ఈ రంగేళీ రాయుడికి సెలవిచ్చి పంపెయ్యడం మేలు" అంది రీటా "

"చుజానిన్ పార్టీ సభ్యుడేగాని పట్టిపనికిమాలినవాడు మన కార్యకర్తలు చింకిరి బట్టలతో తిరుగుతూంటే, అతనికా గొడవ్వేపట్టదు పార్టీలోవాడులా వుండడు ఇంక యుద్ధరంగం పరిస్థితి నిజంగా చాల తీవ్రంగా వుంది ఇంకా చాలాకాలం తీవ్ర యుద్ధాలు తప్పేలాగలేవు "

ఆమె ఒక్క క్షణం వూరుకొని మళ్ళీ ప్రారంభించింది

"సెర్జీ ! మనం మాటలతోటీ, చేతులతోటీకూడా యుద్ధం నడపాలి కామ్‌సోమాల్ సభ్యుల్లో నాలుగోవంతు మందిని సేనలలోకి తీసుకోవాలని కేంద్ర కమిటీ నిర్ణయం తీసుకుంది నీకు తెలుసా ? నన్నడుగుతే మనం ఇక్కడ అట్టే రోజులుంటామనుకోను "

ఆమె గొంతులో ఏదో కొత్తదనం వినిపించి సెర్జీ ఆశ్చర్యపడ్డాడు. ఆమె నల్లనికళ్ళవేపు చూస్తూంటే అతని శరీరం పరవశమయిపోతూంది కాని, సంబాళించుకొన్నాడు

రీటా హఠాత్తుగా లేచికూర్చుంది

"నీ రివాల్వరేది ?

సెర్జీ బెల్లుతడుముకొన్నాడు, "ఆ కులక్ ముండాకొడుకులు లాక్కున్నారు "

రీటా జేబులోంచి మిలమిలలాడుతున్న పిస్తోలు పైకి తీసింది

"ఆ ఓక్ చెట్టుచూడు "

రీటా పిస్తోలు ఇరవైయైదు అడుగుల దూరంలో వున్న ఆ చెట్టు మొదలువేపు తిరిగింది గురికూడా చూడకుండానే టపటప కాల్చింది బెరడువూడి క్రిందపడింది

"చూసేవా ?"

ఆనందంతో ఆమె మళ్ళీకాల్చింది మళ్ళీ బెరడూడి గడ్డిలోపడింది

ఈమారు పిస్తోలును అతని కందించింది

"ఏదీ చూద్దాం నువ్వేలా కాలుస్తావో "

సెర్జీ కాల్చినవానిలో మూడింట ఒకవంతు గురితప్పేయి రీటా ఫర్వాలేదన్నట్లు చిరునవ్వు నవ్వింది

"ఈ మాత్రం కూడా కాల్చగలవనుకోలేదు "

ఆమె పిస్తోలు క్రిందపెట్టి మరల గడ్డిలోపడక వేసింది

"సెర్జీ ! ఇల్లారా "

అతడామె ప్రక్కకు జరిగేడు

"ఆ ఆకాశంచూడు ఎంత నీలిగావుందో నీ కళ్ళు కూడా అలాగే వున్నాయి అలా వుండకూడదు ఉక్కురంగులో వుండాలి నీలిరంగు చాల మెతకరంగు "

రీటా ఉన్నట్లుండి లేచికూర్చుంది చటుక్కున అతని తల రెండుచేతులలో పట్టుకొని పెదవులు ముద్దుపెట్టుకొంది

* * *

రెండు నెలలు గడిచేయి ఆకురాలుకాలం వచ్చింది

నెమ్మదిగా చీకటిపడింది చెట్లూచేమలూ చీకట్లో కలిసిపోయేయి డివిజనల్ హెడ్క్వార్టర్సులో టెలిగ్రాఫ్ గుమాస్తా తన యంత్రం మీద టకటక లాడిస్తున్నాడు

"మొదటి డివిజన్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌కు షెపెటోవ్కా రివెల్యూషనరీ కమిటీ అధ్యక్షునికో ప్రతి ఈ తంతి అందిన పదిగంటలలోగా నగరంలోని కార్యాలయాలన్నీ తరలించాలి పట్టణంలో ఒక్క పటాలాన్ని ఎన్ రెజిమెంటు సేనాధిపతి ఆధీనంలో వదలండి రాజకీయశాఖను అన్ని సైనిక వ్యవస్థలను, బారాంచేవ్ స్టేషనుకు తరలించాలి ఈ ఆజ్ఞను అమలుజరిపి వెంటనే డివిజన్ కమాండరుకు తెలియపరచాలి

(సంతకం)

మరో పదినిముషాలలో ఈ వార్తను తీసుకొని మోటార్ సైకిలు మీద వార్తాహరుడు నగరవీధులలో బర్రున కదిలేడు తిన్నగావచ్చి 'రెవ్‌కమ్' కార్యాలయం ముందు ఆగేడు ఇంకా మోటారు గురగురలాడుతుండగనే అతడులోనికి పరుగెత్తి దోలిన్నికుకు టెలిగ్రామ్ అందించేడు చురుక్షణంలో తేనెతుట్ట కదిలినట్లు జనం కదిలేరు ప్రత్యేకకార్యాలయం కోసం నిర్దేశించబడిన కంపెనీవాకిట్లో పంక్తులుదీరింది మరోగంటకు సామాన్లు తీసుకొని బళ్లు పోడోలిస్క్ స్టేషను వేపు తరలేయి అక్కడ వానికోసం రైల్వేకార్లు సిద్ధంగా ఉన్నాయి

టెలిగ్రామ్ సంగతి వినగానే సెర్జీ మోటర్ సైకిల్ వాలా వద్దకు పరుగెత్తేడు

"కామ్రేడ్ ! స్టేషన్ వరకూ నన్ను ఎక్కించుకు తీసుకెళ్ళగలవా ?"

"ఎక్కు గట్టిగా మాత్రం పట్టుకో "

ప్రచారక వాన్ అప్పుడే రైలుకు తగిలించి వుంది దానికో పది గజాల దూరంలో రీటా నిలబడివుంది సెర్జీ ఆమె భుజాలు పట్టుకొన్నాడు అతిప్రియమైన వస్తువునేదో పోగొట్టుకుంటున్నట్లు అతని మనస్సు కొట్టుమిట్లాడుతోంది

"రీటా! సెలవు మళ్ళీ ఎప్పుడో కలుసుకుందాం మరిచిపోకు

అతని కళ్ళల్లో నీళ్లుచిమ్మడం అతనికే కంగారు. పుట్టించింది మాట్లాడితే ఏడ్పు వచ్చేస్తుందేమోనని భయం కలిగింది

* * *

తెల్లవారేసరికి పట్టణమూ, స్టేషనూకూడా ఖాళీ అయిపోయేయి పట్టణం వద్ద సెలవు తీసుకొంటున్నట్లు ఆఖరుబండి 'గీ' పెడుతూ వెళ్ళిపోయింది రియల్‌గార్డ్ పటాలం రైల్వేలైన్ రెండువేపులా స్థానాలు తీసుకొంది

చెట్లనుంచి పండుటాకులు జలజల రాలుతున్నాయి సుడిగాలులు రాలిన ఆకులను వీధులవెంట తరుముకెళ్ళేయి

రెడార్మీవాళ్ళ పొడుగుకోటూ, తూటాలబెల్టూతో సెర్జీ పంచదార ఫ్యాక్టరీ సమీపంలో వున్న 'క్రాసింగ్' వద్ద కాపలా నిలబడ్డాడు అతనితో మరో డజనుమంది ఎర్రసైనికులు కూడా అక్కడున్నారు పోలీష్‌సేనల్తు నగరాన్ని సమీపిస్తున్నాయి

* * *

అవ్తోనోవ్ పెట్రోవిచ్ తన పొరుగున వున్న జిరాసింలియాన్ టీవిచ్ ఇంటి తలుపు తట్టేడు జిరాసిమ్ బట్టలు వేసుకొంటున్నవాడు కిటికీ వద్దకొచ్చి తొంగిచూసేడు

"ఏమిటది ?"

వీధినవెడుతున్న ఎర్రసైనికులవంక అవ్తోనోమ్ కన్నుగిలిపేడు

"అయ్యలు వెడుతున్నారు "

జిరాసిమ్‌ముఖం దు ఖాకులమయింది

"పోలిష్‌వాళ్ళ నిశాన్ ఏమిటో, నీకేమన్నా తెలుసా ?"

"ఒంటితల రాబందనుకొంటాను "

ఎక్కడన్నా సంపాదించగలవా, ఒకటి ?"

అవ్తనోమ్ బుర్రగోక్కున్నాడు ఒకటి రెండు నిముషాలు ఆలోచించేడు "వాళ్ళకేం? లేడికి లేచిందే ప్రయాణం పైగుడ్డ దులిపి భుజాన వేసుకుపోతారు కాని మనకే బాధ వచ్చిన ప్రతికొత్త అధికారితోనూ బాధపడేది మనం "

హఠాత్తుగా మరతుపాకీ ఒకటి ఝుణఝుణలాడింది స్టేషను దగ్గర ఒక ఫిరంగి మోగించి వెనువెంటనే రైలుకూత గుంయ్‌మంటూ ఫిరంగి గుండొకటి ఫ్యాక్టరీ

కంతదూరంలో రోడ్డుమీద పడి ధామ్మున పగిలింది ఇన్నిరాళ్ళూ, ఇంత దుమ్మూ ఎగిరింది నీలిరంగు పొగచుట్టేసింది నిశ్శబ్దంగానూ, విచారంగానూ ఒక ఎర్రసైన్య దళం రోడ్డెకదిలిపోయింది దారిపొడుగునా వాళ్ళు మధ్య మధ్య వెనక్కి తిరిగి చూస్తూనే వున్నారు

సెర్గీ కనుగొలుకుల నుంచి ఒకచుక్క బుగ్గవెంట జారింది రెండోకంటి వాడెవడికీ కనబడకుండా అతడు చటుక్కున దానిని ఒత్తేసుకున్నాడు సెర్గీ ప్రక్కనే పొడుగుపాటి అంతేక్ క్లోపోటోవ్‌స్కీ నడుస్తున్నాడు. అతడో రంపంమిల్లు పనివాడు అతడు రైఫిల్ గుర్రంమీది నుంచి వేలు తియ్యనేలేదు ఏదో ఆలోచనలో నిమగ్నుడై వున్నాడు సెర్గీ ముఖం చూడగానే ఇంక పట్టలేకపోయేడు

"వాళ్లు మన కుటుంబాల్ని నానాబాధలూ పెడతారు నేనూ పోలీష్‌వాడినే గనక నా కుటుంబంమీద మరీ కసిగా వుంటారు మానాన్నని రంపంమిల్లులోంచి తగిలేసి, చితకకొడతారు .ఆయన్ని మనతో వచ్చెయ్యమన్నా కాని కుటుంబాన్ని వదిలి రాలేకపోయేడు ఆ లంజకొడుకుల సంగతి కనుక్కొనేవరకన్నా ఇక్కడ నిలబడలేకున్నా"

"ఆ ఇరుకురోడ్లూ, బురదా దుమ్మూ కొట్లాడేసందులూ కూలిపోతూ అసహ్యంగా వున్న చిన్నచిన్న ఇళ్లూ వదిలిపోడానికే వాళ్ళకి మనసు వొప్పడంలేదు వాల్యా మొదలయిన వాళ్ళెందరో రహస్యంగా పనిచేయడానికై వెనక దిగబడిపోయారు పోలీష్ 'వైట్‌గార్డు' దళాలు నగరాన్ని సమీపిస్తున్నాయి వాళ్ళకి దయాదాక్షిణ్యాలు లేవు క్రూరత్వం మూర్తీభవించినట్లుంటారు

ఎర్రసేనలు వెళ్ళిపోతూంటే రైల్వే కార్మికులు విచారవదనాలతో చూస్తూ నిలబడిపోయేరు

సెర్గీ వెనక్కి తిరిగి కేకేసేడు

"కామ్రేడ్స్ ! మళ్లీవొస్తాం మరిచిపోకండి "

# ప్రకరణం 8

మసక వెలుతురులో నదినీరు మిలమిలలాడుతూంది చిరుగాలికి కెరటాలు గట్టులనున్న గులకరాళ్ళల్లో గలగలమంటున్నాయి

కుడిగట్టున అయిదుగురు మనుష్యులు ఒకచిన్న కందకం తవ్వుకొని మాక్సిమ్ మరుతుపాకీ పెట్టుకూర్చున్నారు మరుతుపాకీ ప్రక్కనే నదివేపు ,ఎదురుగా సెర్జీ బ్రూజక్ పడుకొనివున్నాడు

ఎడతెగని యుద్ధాలలో అలసిసొలసి, పోలిష్ ఫిరంగుల ముందు నిలవలేక ఎఱ్రసైన్యం రెండురోజులక్రితం కీవ్ నగరాన్ని వదలిపెట్టి నది ఎడమగట్టుకి తిరోగమించింది అక్కడ కందకాలు తవ్వుకొని నిలదొక్కుకుంది,

తిరోగమనం, విపరీతమైన సైన్యనాశనం, కీవ్‌ను శత్రువులకు వప్పచెప్పవలసి రావడంతో సైన్యాలన్నీ దిగులుగా వున్నాయి

కాని, కీవ్‌నగరం చేతులనుంచి జారిపోయిందనే అనే విచారం వారిని వదలలేదు

నదివేపుచూస్తుంటే సెర్జీకి గతరోజు ఘటనలన్నీ కళ్ళకుకట్టినట్లు కనిపించేయి

నిన్న మధ్యాహ్నం అతడున్నదళం పోలిష్‌సేనలమీద ఎదురు దాడి జరిపింది తీవ్రమైన యుద్ధంసాగింది అదే అతడు పాల్గొన్న మొట్టమొదటి బాహాబాహియుద్ధం ఒక పోలిష్ సైనికుడు సన్నీ అమర్చిన రైఫిల్‌తో మీదకొచ్చేడు ఏమిటో బడబడ లాడుతూ, మహావుద్రేకంతో మీదికొచ్చిన వానిని సెర్జీఎదుర్కొన్నాడు రైఫిళ్ళు రాపాడేయి పోలిష్ వాని సన్నీని పక్కకుతోసేసి సెర్జీఒక్క పొడుపుతో వానిని కడతేర్చేడు

సెర్జీ చెయ్యి వణకలేదు మనుష్యుల్ని యుద్ధంలో చంపక తప్పదని ఆతనికి తెలుసు స్నేహాలంటే ఎంత చెవికోసుకునేవాడైనా, మనసు ఎంత మెత్తనిదయినా అతడా హత్యాకాండ సాగించక తప్పదు స్వభావికంగా ఆతడు క్రూరుడుకాడు, కుటిలుడూకాడు అయినా కొంతమంది పరకష్టోపజీవులు అమాయకులకు విషంనూరిపోసి తమమీదికి ఎగతోసేరు వాళ్ళతో యుద్ధం తప్పదు ప్రజలు ఒకరినొకరు చంపుకోనక్కరలేని రోజును త్వరగా సన్నిహితం చేయడంకోసం ఈ హత్యాకాండ సాగించక తప్పదు

పరమాసోవ్ వెనుకనుంచి భుజంతట్టేడు

"లే, ఇక్కడినుంచి కదులుదాం లేకుంటె వాళ్ళ కళ్ళ పడగలం "

* * *

ఇక్కడికి ఏడాదినుంచి పావెల్‌కోర్చాగిన్ తన జన్మభూమి ఆ మూలనుంచి ఈ మూలకి ప్రయాణం చేస్తూనే వున్నాడు మర ఫిరంగిబళ్ళ మీద, ఫిరంగిబళ్ళ మీద, గుర్రాలమీద కూర్చుని ఒకటే తిరుగుడు మనిషి ఎదిగేడు కష్టాలు, పరిశ్రమతో గట్టిపడ్డాడు ప్రపంచ జ్ఞానం సంపాదించేడు మెడలో మోస్తున్న తూటాల బెల్టు బరువుకీ, భుజాన వేసుకొన్న రైఫిల్ బరువుకీ చర్మం పుళ్ళుపడి, మాని కాయలు కాచిపోయింది

ఆ ఏడాదిలోనూ అతడెన్నో భయంకర దృశ్యాలు చూసేడు తనలాగే బట్టా పాతా, తిండి తిప్పలూ లేకపోయినా అచంచలమైన వర్గచైతన్యంతో శత్రువుల్ని ఎదిరిస్తున్న వేలకొలది మంది సహచరులతో అతడు-యూక్రెయిన్ అంతా తిరిగేడు రెండు పర్యాయాలు మాత్రమే అతడా యుద్ధాలలో పాల్గోలేదు మొదటిమాటు తుంటిమీద తుపాకీ దెబ్బతగిలి హాస్పిటలుకు చేరినప్పుడు, రెండో మారు 1920 ఫిబ్రవరిలో వచ్చిన టైఫస్‌జ్వరంతో పడివున్నప్పుడూను

పోలిష్‌వాళ్ళ మరఫిరంగులకు చనిపోయినవారికన్న టైఫస్ జ్వరంతో ఎక్కువమంది అతడున్న పన్నెండో సైన్యంలో చచ్చిపోయేరు పోలిష్‌సేనలను ఉత్తర యూక్రెయిన్‌లోకి రాకుండా ఆ రోజుల్లో పన్నెండోసైన్యం సుదీర్ఘమైన రంగంలో యుద్ధం చేస్తూంది

పావెల్ జ్వరంనుంచి పూర్తిగా తేర్చుకోకపూర్వమే తన దళంలోకి వచ్చేసేడు ఆ దళం కజాటిన్ ఉమాచ్ బ్రాంచి రైలులైన్ మీదున్న ఫ్రొంటోవ్కా స్టేషనును కాపాడుతూంది ఆ స్టేషను అడవి మధ్యన వుంది చిన్నస్టేషను భవనం, చుట్టూరా శిధిలమైన కొద్దిపాటి గుడిసెలూ తప్పఅక్కడేమీ లేవు మూడేళ్ళుగా నిరంతరం సాగుతూన్న యుద్ధాలమూలంగా అక్కడ మనుష్యులు బతకడం అసంభవం అయిపోయింది ఆ స్టేషను ఎన్నిమార్లు చేతులు మారిందో

నడికారు మనిషి ఒకతను మంట వెలుతురులో కూర్చుని రైఫిల్‌గొట్టం తుడుచుకొంటున్నాడు

"కుర్రాడికి పుస్తకాలంటే మహా ఇష్టం మంటల వేడికూడా తెలియడం లేదు "

మరొకడు అందుకొన్నాడు

"కోర్చాగిన్! ఆ చదివేదేదో గట్టిగా చదువు అందరం వింటాం "

కోర్చాగిన్ చిరునవ్వుతో తల ఎత్తేడు

"కామ్రేడ్ అంద్రోష్చుక్! చాలా మంచి పుస్తకం విడవ బుద్ధికావడంలేదు "

అతని ప్రక్కనే వున్న మరోయువకుడదేం పుస్తకం అన్నాడు

"ప్రేమగాధ అయితే నాకు మహా యిష్టం"

నలుగురూ నవ్వేరు మాత్వీచుక్ కన్నెగరేసేడు

"సెరెదా! ప్రేమ అనేది మహాదొడ్డది,"

ఓ నిముషం వూరుకొని మళ్ళీ అందుకొన్నాడు

"మహా అందంగా వుంటావేమో నీవెనకాల పరుగెత్తేసరికి ఆడపిల్లల కాలిజోళ్లు వారాని కొకటి అరిగిపోతుండి వుంటాయి ఒక్కలోపం వుందిగాని లేకపోతే నువ్వు అపరమన్మధుడివే లోపం అల్లా చప్పిడిముక్కుది అయినా, ఫర్వాలేదు ఓరాత్రి ముక్కుకి గ్రినేడ్ వ్రేలాడతియ్యి తెల్లవారేసరికి చక్కబడుతుంది"

నలుగురూ పక్కున నవ్వేసరికి మరఫిరంగిబళ్ళకి కట్టిన గుర్రాలు ఉలికిపడి తిరిగితిరిగి చూసేయి

సెరెదా ఆ అపహాస్యాన్ని లెక్కచేయలేదు

"ముఖం తీరుకాదు చూడవలసింది బుర్రలోవున్న గుజ్జుచూడాలిగాని

నీసంగతే చూసుకో నీనాలిక మహాచురుకేగాని, వట్టి అడ్డగాడిదకున్నతెలివి"

ఇద్దరూ కయ్యానికి దూసుకొంటూంటే సెక్షన్ నాయకుడు తాతారినోవ్ కోపపడ్డాడు "ఎందుకర్రా దెబ్బలాడుకొంటారు? కోర్చాగిన్‌ను చదవనీండి, విందాం"

"అది సరైనపని పాన్‌లూవ్కా చదవ్వయ్యా!" అంటూ చుట్టూరావున్న జనం సమర్ధించేరు

పావెల్ నెగడికి దగ్గరగా జరిగేడు

"కామ్రేడ్స్! ఈ పుస్తకం పేరు గాట్‌ఫ్లై పటాలం కమిస్సారు ఇచ్చేడు మంచిబాగుంది ఓపిగ్గా వింటామంటే చదువుతా"

"కానీ, ఎవ్వర్నీ నోరు విప్పనియ్యంలే

మరికొంత సేపటికి కమిస్సార్‌ను వెంటబెట్టుకొని రెజిమెంటల్ కమాండరు కామ్రేడ్ పుజూరేవ్‌స్కీ వచ్చేసరికి గ్రంధపఠనం మహోద్వేగంగా సాగిపోతుంది

"కామ్రేడ్స్! అభినందనలు"

"కామ్రేడ్స్ ! అభినందనలు"

కమాండర్ గుర్రంమీదినుంచి క్రిందికి దిగి, తమ వేపు రావడంచూసి అంతా లేచి నిలబడ్డారు

"చలికాగుతున్నారా?" అంటూ కమాండరు చిరునవ్వు నవ్వేడు సైనికులంతా కమాండరుకు నమస్కారం చేసేరు

రివాల్వర్ హోల్‌స్టరు పక్కకు తోసుకుంటూ పుజురేవ్‌స్కీ కోర్చాగిన్ ప్రక్కన చదికిలబడ్డాడు

"సిగరెట్ కాలుద్దామా? నావద్ద మంచి పొగాకుంది "

కమాండరు సిగరెట్టు చుట్టుకొని ముట్టించేడు కమిస్సారు ఆయన కోసం కనిపెట్టుకొని గుర్రంమీదనే వున్నాడు

"దొరోనిన్! నువ్వు నదు ఓక్షణం కూర్చునివస్తా హెడ్ క్వార్టర్సునుంచి కబురొస్తే మనిషిని పంపు "

కమిస్సారు వెళ్ళిపోయేడు

"చదువు, నేనూ వింటా "

పుస్తకం చివరకంటా చదివి పావెల్ క్రిందపెట్టేడు ఒక్కక్షణం వరకూ ఎవ్వరూ మాట్లాడలేదు గాడ్‌ఫ్లే దు ఖగాధ అందరి మనసుల్నీ కలత పెట్టింది పూజూ రేవ్‌స్కీ సిగరెట్టు పీలుస్తూ చర్చకోసం ఎదురుచూస్తున్నాడు

సెరెదా నిశ్శబ్దాన్ని భంగించేడు

"విచారకమైన గాధ ప్రపంచంలో అల్లాంటి మనుష్యులున్నారన్నమాట అన్ని కష్టాలెవ్వరూ పడలేరు కాని, ఒక ఆదర్శం కోసం మనిషి ఎంతైనా త్యాగం చెయ్యగలుగుతాడు "

ఆ పుస్తకం సెరెదాను బాగా ఆకర్షించింది

బెలాయాజెర్కోవ్‌నుంచి వచ్చిన అంద్రూషాఫోమిచేవ్ ఆవేశం ప్రకటించేడు

"అతని గొంతులో కర్రకూరిన ఆ మతబోధకుడు దొరికితే పీక పిసిగేస్తా "

ఆంద్రోఘ్చుక్ కుమ్ముమీదవున్న ఒకపాత్రను నిప్పుల కేసి నెట్టుతూ తన అభిప్రాయం ప్రకటించేడు

"ప్రాణాధికమైన దానికోసం ప్రాణాలివ్వడానికి మనిషి సందేహించదు దాని మీద వున్న విశ్వాసమే అతని కాబలం ఇస్తుంది తాను చేస్తున్న పని మంచిదే ననేభావం ఏర్పడితే

మనిషి చావుకి భయపడడు వీరులు పుట్టేది అల్లాగే నేనోకుర్రాణ్ణి ఎరుగుదును వాని పేరు పొరైకా ఒడెస్సాలో తెల్లసేనలు (విప్లవ వ్యతిరేకత తెలుపు విప్లవం ఎరుపుగా గుర్తు ) వానిని చుట్టువారేయి అతడు వాళ్ళందర్నీ దగ్గరగా రానిచ్చి చేతిబాంబు నేలకొట్టేడు దాని అదురులో తాను చచ్చిపోయేడు ఒక ప్లాటూన్ శత్రువుల్ని ఖతంచేసేడు చూస్తే వేలెడు కుర్రాడు మనం పుస్తకాల్లో చదివే మనుష్యుల్లాంటివాడేం కాదు కాని పుస్తకాల కెక్కించవలసిన మనిషిమాత్రం అవును మన జనంలో అటువంటివాళ్లు ఎందరో వున్నారు

ఒక చెంచాతో గిన్నెలో వస్తువు కదిలించి, ఇంత తీసి నోట్లో వేసుకొని, కళ్ళు చికిలించేడు

"కొందరు కుక్కచావు చచ్చేవాళ్ళూ లేకపోలేదు చాలా అవమానకరమైన చావుచస్తారు ఇజ్యాస్లావ్ దగ్గర జరిగి యుద్ధంలో ఒక విషయం నాకళ్ళతో చూసేను ఇజ్యాస్లావ్ గోరున్ నదిమీదుంది ప్రాచీనపు పట్టణం అక్కడో చర్చివుంది కోటలాగే కట్టేరు దాన్ని మేమాపట్టణంలో ప్రవేశించేం సన్నగా మెలికలు తిరిగివున్న గొందుల్లో ఒక్కొక్కళ కన్న నడవలేరు అందుచేత బారుతీరి వెడుతున్నాం మా కుడిపార్శ్వాన లెట్టిష్ కంపెనీ కమ్ముకొనివుంది గొందుల్లోంచి రాజవీధికి వచ్చేసరికి గుమ్మంలో చెట్టుకి మూడు గుర్రాలు కట్టేసి కనబడ్డాయి

ఇంకేముంది? ఎవళ్ళో పోలిష్ వాళ్లు దొరికేరులే అనుకొన్నాం పదిమంది ఆ యింటి వేపు వురికేం లెట్టిష్ కంపెనీ కమాండరు రివాల్వరుచేత పట్టుకొని మాముందు వురికేడు

"వీధిద్వారం తెరిచేవుంది అందరం లోపలజొరబడ్డాం కాని, లోపల వున్నది పోలిష్‌వాళ్ళుకాదు మన మనుష్యులే గస్తీ గుర్రపుదళంవాళ్ళు వాళ్ళు మా ముందు వస్తున్నారు వచ్చి వెధవపని చేస్తున్నారు ఆ యింట్లో ఓ పోలిష్ ఆఫిసరు వుండేవాడు ఈ యోధులు వెళ్ళి వాడిపెళ్ళాన్ని పట్టుకొన్నారు చెరుస్తున్నారు లెట్టిష్ ఆఫీసరు ఆ దౌర్జన్యం చూడగానే అవేశం పట్టలేకపోయేడు వాళ్ళ భాషలో ఏమేమిటో తిడుతూ గస్తీసైనికుడొకడి రెక్కపట్టుకొన్నాడు మిగతావాళ్ళ నిద్దరినీ మేముపట్టుకొన్నాం ముగ్గురినీ బయటకు లాక్కువచ్చి నిలబెట్టేం అక్కడున్నదల్లా రష్యన్లం ఇద్దరం మిగిలినవాళ్ళంతా లెట్టిష్‌వాళ్ళే ఆ కమాండరు పేరు బ్రెదిస్ ఆయన చెప్పేదేమీ నాకర్థం కాకపోయినా ఆ ముగ్గుర్నీ ఖతం చేయమన్నాడనేది అర్థం చేసుకోవడం కష్టమేం కాదు లెట్టిషుసైనికులు మహాగండలు నదురూ బెదురూ లేదు మారుమాట్లాడకుండా ఆ ముగ్గుర్నీ పశువులసాలవేపు ఈడ్చుకు పోయేరు వాళ్ళపని ఆఖరు అయిందని నాకు తెలుసు వాళ్ళల్లో ఒకడున్నాడు చెట్టంతమనిషి తలుపుచెక్కలా వెనుకపట్టేవాడూ దేవరపోతులావున్నాడు ఆ మొహం చూస్తే క్రింద ఉమ్మివేయబుద్ధిపుట్టదు ఇంక వాడు చేసిన హంగామా చూసి తీరాలి ఓ ఆడముండకోసం నన్ను చంపుతారట్రా అంటున్నాడు మిగతా ఇద్దరూ బాబ్బాబని బ్రతిమాలుకుంటున్నారు.

“నాకు చాలకష్టం అనిపించింది కమాండరువద్దకెళ్ళేను “కామ్రేడ్! వాళ్ళని చంపి నీ చేతులెందుకు ఖరాబుచేసుకొంటావు విచారణకుపెట్టి శిక్షంపచెయ్యి ఇంకా పట్టణంలో యుద్ధం ముగియలేదాయే ఈ వెధవలకోసం మన పని పాడుచేసుకోవద్దు” అన్నాను అతడు నాకేసి పెద్దపులిలా చూసేడు నిజం చెప్పొద్దూ అమాట ఎందుకు అన్నానురా అనిపించింది తుపాకీ నాకేసి తిప్పేడు ఏడేళ్ళనుంచి యుద్ధం రంగంలో వున్నాను కాని అంతభయం ఎన్నడూవేయలేదు కాల్చేసి, మరీ మాట్లాడేలా కనిపించేడు ఏదో వచ్చీరాని రష్యన్ భాషలో అరిచేడు నాకేం అర్థం కాలేదు “మన రక్తంతో మన జెండాకి రంగు వేసేం ఈ వెధవలు మన సైన్యానికే అప్రతిష్ఠ తెస్తున్నారు ఇల్లాంటి దొంగపనికి మరణమే శిక్ష” అల్లాంటిదేదో చెప్తున్నాడనిపించింది

“ఇంక అది చూడలేక వీధిలోకి పారియేను నేనూ వీధిలోకి వచ్చేసరికి తుపాకీ కాల్పులు వినిపించేయి ఆ గస్తీదళం మాతో మెలిటోపోల్ దగ్గరనుంచీ వస్తూంది ఒకప్పుడు వాళ్లు మాఖ్నోతో వుండేవారట చెత్తమూక ”

అంద్రోఘ్చుక్ నిప్పుల్లోనుంచి పాత్రతీసి తన ఎదుట పెట్టుకొని, రొట్టెకోసం మూట విప్పేడు అల్లాంటి పాడు చెత్త అప్పుడప్పుడు మనలోనూ కనిపిస్తుంటారు ఎవడు ఎలాంటివాడో ఎల్లాగ చెప్పడం? అందరం విప్లవకారులమే నంటారు వాళ్ళ మూలంగా మనందరికి బద్‌నామ్ అయితేనేం అటువంటి ఘటన చూడలేము అ దృశ్యం ఎన్నటికీ మరవలేను ”

అంటూ అతడు మసలుతున్నట్టే చప్పరించి కధ ముగించేడు

నలుగురూ నిద్రకు పడేసరికి రాత్రిగడిచింది సెరెదా గుర్రు వినిపిస్తూంది పుజూరేవ్‌స్కీ గుర్రపుజీను తలక్రింద పెట్టుకొని అక్కడే నిద్రపోయేడు రాజకీయాలు చెప్పే క్రామర్ ఒక్కడూ తన నోట్‌బుక్కులో ఏదో వ్రాసుకుంటూ కూర్చుండిపోయేడు మరునాడు గస్తీకిపోయివచ్చి పావెల్ గుర్రాన్ని చెట్టుకుకట్టేసేడు అప్పుడే టీ తాగి పాత్రక్రింద పెట్టి క్రామర్‌ను పిలిచేడు

“చూడు, క్రామర్! ఒకటో అశ్వికసైన్యంలోకి నేను మార్చించుకొంటే ఎల్లాగ వుంటుందంటావు? నాలుగూ చూస్తుంటే వాళ్ళేదో పెద్దదే తలపెట్టినట్లు కనిపిస్తూంది పనిలేక అంత సైన్యాన్ని చేరుస్తారంటావా? ఇక్కడుంటే అవే కనబడవు ”

క్రామర్ అతని వేపు ఆశ్చర్యంతో చూసేడు

“మార్పించుకొంటావు? సైన్యాలలో ఒక యూనిట్‌నుంచి మరోదానిలోకి మారడం అంటే సినిమాలో సీట్లు మార్చుకొనినట్లేననుకొంటున్నావా?”

“ఎవళ్ళు ఎక్కడుండి యుద్ధంచేస్తేనేం? వెనక్కి పారిపోవడం లేదుకదా ” కాని క్రామరు ఆ అభిప్రాయానికి సుతరాం అంగీకరించలేదు

"కాని క్రమశిక్షణ? పావెల్ ! నువ్వు మంచివాడివేగాని బాగా అరాచకం మనిషివి నీకు తోచినట్లల్లా చేసెయ్యొచ్చుననుకొంటున్నావు అబ్బాయి! మన పార్టీకీ, కామ్‌సోమాల్‌కీ క్రమశిక్షణ ప్రాణంలాంటిది ఏం వచ్చినా ముందు పార్టీ సంగతి ఆలోచించాలి మనం అందరం అవసరం ఎక్కడుందోఅక్కడుండాలిగాని ఇష్టప్రకారం తోచినచోట వుండాలనుకోకూడదు మార్పుకోసం నువ్వు దరఖాస్తు పెట్టడమూ, పుజూరేవ్‌స్కీ కాదనడమూ అయిందిగదా? ఇంకాఏమిటి?

క్రామర్ అవేశంతో మాట్లాడేదేమో గొంతు పొడివోయి దగ్గువచ్చింది

అతడు చాలాకాలం ప్రెస్సుల్లో పనిచేసేడు సీసపు కిలం రొమ్ములకి పట్టేసి, తరుచుగా బుగ్గలు పొంగబారుతుంటాయి

కొంత సేపున్నాక పావెల్ తన అభిప్రాయం ఖచ్చితంగా చెప్పేసేడు

"నువ్వు చెప్పిందంతా బాగానే వుంది కాని, ఏది ఏమి అవనీ, నేనుమాత్రం బుడెన్నీ సేనల్లో చేరేదే "

మరునాడు సాయంకాలం పావెల్‌ఆ చౌకీదగ్గర కనబడలేదు

* * *

షెపెటోవ్కాలో పోలీష్‌సేనలు చేసిన దారుణాలను గురించి శామ్యూల్ లెఖెర్ చెప్తూంటే పావెల్ ఒళ్లు జలదరించింది

. "ఓ రోజురాత్రి వాళ్ళు మమ్మల్ని అందర్నీ పట్టుకొన్నారు ఎవడో దొంగవెధవ మిలిటరీ పోలీసుకి మా సంగతి చెప్పేడు అందరం దొరికిపోయేం ఏంకొట్టేరని చెప్పను " నాకే తక్కువ దెబ్బలు తగిలేయి మొదట్లోనే నేను వొళ్ళెరక్కుండా పడిపోయేను మిగతా వాళ్ళు నాకంటె బలంగా ఉన్నారు.

"మేము చెప్పవలసినదంటూ మిగలలేదు దాచవలసింది అసలే లేదు మనకంటే వాళ్ళకే బాగా తెలిసేయి మనం చేసిన ప్రతిపనీ వాళ్ళెరుగుదురు మనలో ఎవడోద్రోహి లేకపోతే వాళ్ళకిఅవన్నీ తెలియడం సాధ్యం కాదు ఆ రోజులు తలచుకొంటే కంపరం పుడుతుందనుకో పట్టుపడ్డవాళ్ళల్లో చాలమంది నీకూ తెలుసు వాల్యాబ్రూజక్, రోజాగ్రిట్‌స్మన్ రోజా, ఎంతమంచిపిల్ల !పదిహేడోయేడు అప్పుడే జొరబడింది ఆకళ్ళూ అవీ, పాపం సాషాబన్‌హోస్ట్‌ను నువ్వెరుగుదువు కదూ మాతోపాటే కంపొజిటరుగా పనిచేసేవాడు మేనేజరుగారిని ఎప్పుడూ వెక్కిరించుతూ బొమ్మలేసేవాడు అతడినీ, జిమ్నాసియమ్ విద్యార్థులు నొవొసెల్‌స్కీ, తుజట్సులనూ తీసుకుపోయరు బహుశావాళ్ళూ నీకు జ్ఞాపకం వుండే వుంటారు మిగిలినవాళ్ళు కూడా అక్కడికి వాళ్ళే కొద్దిమంది జిల్లా కేంద్రం నుంచి వచ్చినవాళ్ళున్నారు మొత్తం 29 మందిని పట్టుకున్నారు వాళ్ళలో ఆరుగురు ఆడవాళ్లు

అందర్నీ మహాఘోరంగా బాధపెట్టేరు మొదటిరోజునే వాల్యానూ, రోజానూ చెరిచేరు ఆ రాక్షసవెధవలు వాళ్ళని తోచినట్లల్లా హింసించి మళ్ళీగదుల్లో పడేసేరు అప్పటి నుంచే రోజాకు మతిస్థిమితం చెడి, కొద్ది రోజుల్లో వెర్రెత్తిపోయింది "ఆమెకు పిచ్చిఎత్తడం అబద్ధమనీ, అదంతా నటన అనీ వాళ్ళవ్యూహం ప్రశ్నలువేయడం, చావగొట్టడం, ఇంకా ఆమెను చూడలేకపోయే మనుకో ఆఖరుకి తీసుకుపోయి కాల్చేసేరు ముఖమంతా గాయాలే వెర్రిచూపులు పడ్డాయి పదిహేడేళ్ళ పిల్ల తొంభయ్యేళ్ళదిలా అయిపోయింది కాల్చేసి వాళ్ళామెకు ఉపకారమే చేసేరనాలి

"ఆఖరు వరకూ వాల్యాబ్రూజక్ మహాగట్టిగా నిలబడింది వాళ్ళంతా వీరుల చావుచచ్చేరు ఆ బాధలన్నీ ఎల్లాపడ్డారో అనిపిస్తుంది పావెల్ ! వాళ్ళచావులు చాల భయంకరం, చెప్పలేను

"వాల్యా చాలా ప్రమాదకరమైన పనిచేసేది పోలిష్ హెడ్ క్వార్టర్సులోని వైర్లెస్ ఆపరేటర్లతో పొత్తు కలిపింది ఆ వార్తలన్నీ తెచ్చి మన జిల్లా కేంద్రానికిచ్చేది దీనికితోడు ఆమె ఇంటి వద్ద ఓ పిస్తోలు, రెండు చేతిబాంబులూ సోదాలో బయటపడ్డాయి ఎవడో బద్మాషు ఆ చేతిబాంబుల్ని ఆమె వద్ద ఇచ్చి, పోయి ఆ వార్త అందించేడు హెడ్ క్వార్టర్సును పేలగొట్టేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించేటందుకు కావలసిన దొంగసాక్ష్యం అంతా వాళ్ళు తయారుచేసేరు

"ఆ రోజులు గురించి చెప్తూంటే బాధ కలుగుతూంది పావెల్ కాని చెప్పమంటున్నావు గనుక చెప్తున్నా వాల్యాకూ మరిద్దరికీ సైనికకోర్టు వురిశిక్ష వేసింది మిగిలినవారిని కాల్చెయ్యాలని విధించేరు మాతో కలిసి పనిచేసిన పోలీష్ సైనికుల్ని అంతకు రెండు రోజులు ముందే విచారించేరు కార్పొరల్ స్నెగూర్కో అనే వైర్లెస్ ఆపరేటరుమీద దేశద్రోహ నేరమూ, సైన్యాలలో కమ్యూనిస్టు ప్రచారం చేసేడనీ ఆరోపించేరు కాల్చెయ్యమన్నారు యుద్ధానికిపూర్వం ఆయన లోజ్‌లో ఎలక్ట్రిషియన్‌గా పనిచేసేవాడు అతడు తన శిక్ష మీద అప్పీల్ చేసుకోలేదు 24 గంటల తర్వాత అతడిని కాల్చి చంపేసేరు

"ఆయన కేసులో వాల్యాను సాక్ష్యం ఇమ్మన్నారు స్నెగూర్కో తాను సేనలలో కమ్యూనిస్టు ప్రచారం చేసినట్లు వొప్పుకొన్నాడనీ, దేశద్రోహనేరాన్ని అంగీకరించలేదనీ వాల్యా తర్వాత చెప్పింది ' పోలీష్‌సోవియట్ సోషలిస్టు రిపబ్లికు నా మాతృభూమి' అన్నాడట "నేను పోలిష్ కమ్యూనిస్టుపార్టీ సభ్యుడినే నా ఇష్టానికి వ్యతిరేకంగా నన్ను సైన్యాలలో చేర్చేరు నన్ను చేర్చేక నాలాగనే యుద్ధరంగాలకు ఈడ్చుకువచ్చిన జనం కళ్ళు తెరిచేటందుకు శాయశక్తులా పనిచేసేను కావాలనుకొంటే వురితీసుకోండి నేనుమాత్రం దేశద్రోహినికాను, కాబోను మీరు పెద్దమనుష్యుల దేశాన్ని మాతృభూమిగా చూస్తారు కార్మిక కర్షకుల దేశం నా మాతృభూమి నా మాతృభూమి త్వరలోనే ఏర్పడుతుంది ఆ విషయంలో నాకే మాత్రం సందేహంలేదు దానిలో నన్నెవ్వరూ దేశద్రోహి అనలేరు " అన్నాడట

"విచారణ తరువాత మమ్మల్నందర్నీ కలిపే వుంచేరు ఇంక కాల్చెయ్యడానికి ముందు జైలుకి తెచ్చేరు రాత్రికి రాత్రి హాస్పిటలు ప్రక్కన జైలుకెదురుగా ఉరిస్తంభాలు పాతేరు రోడ్డుకి దగ్గరలోనే అడవికి ఆవలగా పెద్దగొయ్యి వున్నచోటు మనుష్యుల్ని కాల్చెయ్యడానికి ఏరుకున్నారు మా అందరికీ ఒకే పెద్దగొయ్యి తవ్వేరు "

"తుపాకీ మడమలతో పొడిచి కొట్టి వరసగా నలుగురేసి చొప్పున నిలబెట్టి జైలులోంచి బయటకు తెచ్చేరు తిన్నగా ఉరిస్తంభాలకెదురుగా మమ్మల్ని నిల్చోబెట్టేరు ఉరి తియ్యబడే వాళ్లు చచ్చిపోతూంటే చూస్తూ మావంతుకోసం కనిపెట్టుకొని వుండేటట్లు చేయడం వాళ్ళవుద్దేశం ఉరిస్తంభం బాగా ఎత్తుగా బలమైన దూలాలతో కట్టేరు పైనవేసిన అడ్డదూలం నుంచి బలమైన పగ్గంతోవేసిన మూడు ఉచ్చులు వేళ్ళాడుతున్నాయి వాని క్రింద ఒక బల్ల వుంది దానిమీదికెక్కడానికి మెట్లు బల్ల చివరిభాగం ఒక కర్రమీద అనిపించివుంచేరు ఆ కర్రకావలసినప్పుడు తీసెయ్యొచ్చు. దానిని తీసేస్తే బల్ల పడిపోతుంది మమ్మల్నిచూడగానే జనంలో గొణగుడు ప్రారంభమయింది అందరికళ్లూ మా మీదనే వున్నాయి మా బంధువులు కూడా ఆ జనం మధ్య వున్నారు వాళ్ళని గుర్తుపట్టేముకూడా

"ఉరి స్తంభాల ప్రక్కన మిలిటరీ ప్రాసిక్యూటరూ, పెద్ద ఆఫీసర్లు కొందరూ నిలబడివున్నారు చిట్టచివరకు వురితీయవలసిన వాల్యానూ, మరో ఇద్దరినీ జైలు నుంచి బయటికి తెచ్చేరు ముగ్గురూ ఒకరి భుజాలమీద ఒకరు చేతులు వేసుకొని ఆనుకొని వస్తున్నారు వాల్యా ఆ ముగ్గురిలో మధ్యన వుంది ఆమెకు నడిచే శక్తికూడా లేదు మిగతా ఇద్దరూ పట్టుకొని, సాయం ఇచ్చి నడిపించుకొని వస్తున్నారు అయినా ఆమె ఓపికవున్నంతలో తలెత్తుకుని గంభీరంగా అడుగువెయ్యడానికే ప్రయత్నిస్తూంది స్టెసానోవ్ మాటల్ని మైమరిచిపోలేదు "కామ్రేడ్స్ ! మనం వీరుల్లా చావాలి " అన్నమాట అందరిమనస్సుల్లో మెదులుతూనే వుంది ఆమె పూలజాకెట్టు తొడిగింది కోటూ ఏమీలేదు

"జ్వార్కోవ్‌స్కీకి వాళ్ళు అల్లా ఒకరిచేతులొకరు పట్టుకొని నడవడం ఇష్టంకాలేదు కాబోలు వెనుక నుంచి గెంటేడు వాల్యా ఏదో అంది ఓ అశ్వికపోలీసువాడు కంచీతో మొగంమీదకొట్టేడు చూడవచ్చిన వాళ్ళల్లో ఒక స్త్రీ వెర్రికేకపెట్టింది జనాన్నీ, పోలీసుల్నీ తోసుకొనివచ్చిపడడానికి ప్రయత్నించింది కాని, ఆమెను పట్టుకుని లాక్కుపోయేరు బహుశా వాల్యా తల్లి అయి వుంటుంది ఉరిస్తంభాల దగ్గరకు రాగానే వాల్యా పాట ప్రారంభించింది అటువంటి స్వరం ఎప్పుడూ వినలేదు మరణయాత్రలో మాత్రమే బహుశా మానవుడు అంత ఆవేశంతో పాడుతాడో ఏమో "వార్షావియేూంకా" అని అందుకుంది మిగిలినవాళ్ళిద్దరూ గొంతు కలిపేరు కోపం పట్టలేక అశ్విక పోలీసులు కొరడాలతో వాళ్ళని బాదడం ప్రారంభించారు వాళ్లు కిందపడిపోయారు మూటల్ని మోసుకెళ్ళినట్లు మోసుకెళ్ళి బల్ల ఎక్కించారు వారికి విధించిన శిక్షను గబగబ చదివేసేరు అది ఇంకా పూర్తి కాకుండానే ఉరితాడు మెడకు తగిలించారు తగిలిస్తూంటే మేము ప్రారంభించేం

ఆకలిమంటల మలమలమాడే అనాధలందరు లేవండోయ్ ”

'సిపాయిలు నాలుగు మూలల నుంచీ మా మీద విరుచుకుపడ్డారు ఆ దెబ్బల మధ్యనే ఉరిబల్ల క్రిందవున్న కమ్మిని తుపాకీ మడమలతో కొట్టి తోసెయ్యడం, ముగ్గురూ వేళ్ళాడిపోవడమూ చూసేను ”

“మిగతా మమ్మల్నందర్నీ ఆ ప్రక్కనే ఉన్న గోడకి జేరబెట్టి నిలబెట్టేరు అక్కడ చెప్పేరు మాలో పదిమంది శిక్షలు 20 ఏళ్ళ ఖైదుశిక్షలుగా మార్చేరట మిగిలిన పదహారుగురినే అక్కడే కాల్చిచంపేసేరు ”

గొంతు బిగిసిపోతున్నట్లు శామ్యూల్ చొక్కా మెడపట్టీ పీక్కున్నాడు అతనివేళ్ళు వొణికిపోతున్నాయి

“మూడు రోజులదాకా ఆ శవాలల్లాగే ఉరితాళ్ళకి వేలాడుతూన్నాయి వాటి వద్ద రాత్రీపగలూ కాపలాపెట్టేరు తర్వాత వాళ్లు మరికొందరు ఖైదీల్ని తెచ్చి మాలో పెట్టేరు వాళ్లు చెప్పేరు ఆ ముగ్గిరిలోనూ మంచిబలమైన తోబారిన్ శరీరం వేళాడుతున్న తాడు నాలుగురోజున తెగిపోయిందట అప్పుడు మిగతా ఇద్దర్నీ కూడా తీసి పాతేసేరట

“కాని, ఉరిస్తంభాలు-తియ్యలేదు మమ్మల్నిక్కడికి తెచ్చేనాటికవి ఇంకా అక్కడున్నాయి కొత్తవాళ్ళకోసం వాటినక్కడే వుంచేరు ”

శామ్యూల్ నీరవదృష్టితో ఎదురుచూస్తూ అలాగే వుండిపోయేడు కథనం ముగిసిందని పావెల్‌కు కూడా అనిపించలేదు మెలితిరిగిపోయిన తలలతో ఆ మూడు శరీరాలూ అతని కళ్ళముందు ఆడుతున్నాయి

బయట సైనికులను సమీకరించడానికై ఊదుతున్న బాకా వినబడింది పావెల్ ఉలిక్కిపడ్డాడు క్షీణస్వరంతో శామ్యూల్‌ను పిలిచేడు

“నడుపోదాం ”

ఇరుపక్కలా గుర్రపు సైనికులు కాపలాకాస్తూంటే వీధివెంట పోలిష్ సైనిక ఖైదీలు వెళ్ళిపోతున్నారు జైలు గుమ్మంలో రెజిమెంటల్ కమిస్సార్ ఒకనోట్ పుస్తకం కాగితంమీద ఏదో ఆజ్ఞ గిలిగేడు దానిని స్క్వాడ్రన్ కమాండరు చేతికిచ్చేడు

“కామ్రేడ్ ? అంతిపోవ్ !ఇది తీసుకో ఖైదీలందర్నీ నొడ్గొరోడ్ వోలిన్‌స్కీకి అశ్వికదళాన్ని తోడిచ్చిపంపు. గాయపడ్డవాళ్ళకి వైద్య సహాయం ఇవ్వు వాళ్ళని బళ్ళకెక్కించు పట్టణానికి ఇరవైమైళ్ళు తీసుకుపోయి వదిలెయ్యి వాళ్ళ ఇష్టం వచ్చిన చోటికి పొమ్మను వాళ్ళతో పెట్టుక్కూర్చోలేము కాని ఒక్కటి, ఖైదీల్ని మాత్రం బాధించడం కూడదు జాగ్రత్త ”

పావెల్ గుర్రం ఎక్కుతూ శామ్యూల్‌కు అది చూపేడు

“విన్నావా ? వాళ్ళు మనవాళ్ళని ఉరితీస్తున్నారు మనం వాళ్ళని తోడిచ్చి మరీపంపుతున్నాం, ఎల్లా చెయ్యగలుగుతున్నామంటావు ?”

రెజిమెంటల్ కమాండర్ అతనివేపు చూసి గుర్రుమన్నాడు

"ఖైదీల విషయంలో క్రూరంగా వ్యవహరిస్తే మరణమే శిక్ష మనం వాళ్లవంటి వాళ్ళం కాము "

పావెల్ తిరిగివెడుతూ రివెల్యూషనరీ మిలిటరీ కౌన్సిల్ ప్రకటనను జ్ఞాపకం చేసుకొన్నాడు దానిని రెజిమెంటులో చదివి వినిపించేరు

"కార్మిక కర్షకుల దేశం తన ఎర్రసైన్యాన్ని అభిమానిస్తుంది దానిని చూసుకొని గర్వపడుతుంది ఆ సైన్యాలు తమకేతనాలకు ఒక్క మచ్చకూడా తగలనివ్వవు "

"ఒక్క మచ్చకూడా తగలనివ్వవు" అనేమాట పావెల్‌నోట ఆ ప్రయత్నంగా వచ్చేసింది

* * *

నాలుగో డివిజను ఝిటోమిర్‌ను పట్టుకొన్నప్పుడే, ఏడో రైఫిల్ డివిజనుకు చెంది 20వ బ్రిగెడు ఓకునినోవో గ్రామం సమీపంలో కామ్రేడ్ గోలికోవ్ నాయకత్వాన ద్నీపర్ నదిని దాటింది

25వ రైఫిల్ డివిజనూ, బష్కిర్ అశ్వికబ్రిగేడూ కలిసి వున్న సేనాభాగం ద్నీపరునదిదాటి కీవ్ కోరోస్టెన్ రైలు మార్గములోని ఇర్షాస్టేషనును పట్టుకొని రైలు దారిని అడ్డంకొట్టేటందుకై ఆజ్ఞలు జారీ అయినాయి దీనితో పోలీష్ సేనలు కీవ్‌నుంచి పారిపోయేటందుకున్న ఒక్క అవకాశమూ చెయ్యిజారిపోతుంది

షెపెటోవ్కాకామ్సేమాల్ సంస్థకు చెందిన మిషాలెవ్‌చుకోవ్ ఈ నదిని దాటుతూ మరణించేడు అల్లలాడుతున్న పాన్‌ట్రూన్‌బ్రిడ్జిమీదుగా సైన్యం తూర్పుగట్టునందుకోవడానికి పరుగెత్తుతూంది ఎక్కడి నుంచో ఝుమ్మంటూ ఫిరంగి గుండొకటి పడి వంతెనలో కొంత భాగం ముక్కలైపోయింది మిషా తూలిపోయి ఒక పడవ క్రింద పడిపోయేడు మరిపైకి తేలలేదు అతడానదికి బలియైపోయేడు వెనకాలే వస్తున్న యెకిమెంకో అనే పడుచువాడు కేకపెట్టేడు

తర్వాత నాలుగురోజులకిగాని మిషా మరణవార్త సెర్జీకి తెలియలేదు అప్పటికప్పుడే బ్రిగేడ్ బూకాస్టేషను పట్టుకొని కీవ్‌కు అభిముఖంగా తిరిగింది ఏలాగైనా చక్రబంధం నుంచి బయటపడి కోరోస్టెన్ చేరాలని పోలీష్‌సేనలు అతితీవ్రంగా తిరుగుదాడులు చేస్తున్నాయి

యుద్ధరంగాల సుడిగుండంలో పడి కొట్టుకుపోతూంటే పావెల్‌కు కాలజ్ఞానమే లేకుండా పోయింది తానొకడున్నాడనే వ్యక్తిత్వం కూడా మరిచిపోయేడు యుద్ధం చేసే వాళ్ళు 'నేను' అనేది మరిచిపోయి, చుట్టుపక్కల వాళ్ళలోలీనమైపోవాలి మేము, మారెజిమెంటు, మాస్క్వాడ్రను మాబ్రిగేడు అనేదే వాళ్ళ ఆలోచన

పరిస్థితులు అతివేగంగా మారిపోతున్నాయి ప్రతిరోజూ ఏదో కొత్త సంఘటన తటస్థపడుతూంది

బుడెన్నీ అశ్వికసైన్యం కొండవిరిగిపడ్డట్లు మీదపడింది దెబ్బమీద దెబ్బతీసింది పోలీస్‌సేనల వెనకభాగంలో రక్షణలన్నీ శిథిలం అయిపోయేయి విజయోన్మాదంలో బుడేన్నీసైన్యం నొవోగ్రాడ్ వోల్యాన్స్కీమీద విరుచుకుపడింది అదీ పోలీస్ రక్షణలకు గుండెకాయలాంటిది వారు చాలా గట్టి ప్రతిఘటనలు నెదుర్కోవాల్సి వచ్చింది కొండ నెదుర్కొన్న అలలలా వెనక్కి విరిగిపడుతున్నారు మళ్ళీ మళ్ళీ ముందుకొస్తున్నారు

మహోద్ధృతంగా యుద్ధాలు సాగిపోతున్న ఈ రోజుల్లో పావెల్ తలవని తలంపుగా అన్నగారిని కలుసుకొన్నాడు స్టేషన్‌లో వున్న సాయుధ రైలు వద్ద ఏదోపని వుండి బ్రిగేడ్ కమాండరు పావెల్‌ను పంపించేడు అతడు గుర్రంమీద, రైలు కట్టవెంబడేపడి సాయుధరైలు మొదటిపెట్టె దగ్గరకు వెళ్ళేడు కవచం సందులలోంచి నల్లని ఫిరంగిగొట్టాలు పైకి కనిపిస్తూంటే ఆ రైలు దుర్భేద్యం అనిపించింది చక్రాలకు కాపుదలగా బిగించిన ఇనపరేకుల్ని తప్పించి చాలా మంది పనివాళ్ళు ఆయిల్‌కేన్‌లతో ఇరుసుల్లో నూనెపోస్తున్నారు

ఒక ఎర్రసైనికుడు బకెట్‌తో నీళ్ళుతెస్తూ ఎదురైతే పావెల్ అతణ్ణి ఆపేడు

"కమాండరు ఎక్కడున్నాడు "

ఆ సైనికుడు ఇంజను చూపేడు

"అక్కడ "

పావెల్ ఇంజనులోకి ఎక్కేడు

"కమాండరును చూడాలి."

ముఖంనిండా స్ఫోటకం మచ్చలున్న ఒక వ్యక్తి అతని వద్దకు వచ్చేడు

"నేనే కమాండరును "

పావెల్ జేబులోంచి ఉత్తరం తీసిఇచ్చేడు

"బ్రిగేడ్ కమాండరు ఇచ్చేరు ముట్టినట్లు కవరు మీద సంతకం చేయండి "

కమాంధరు మోకాలిమీద కవరు వొత్తుపెట్టుకొని సంతకం గిలికేడు దిగువన ఒకపనివాడు ఆయిల్‌కేన్‌తో మధ్య చక్రానికి వొంగినూనె పోస్తున్నాడు అతని వీపూ, ట్రౌజర్‌జేబులో దోపిన రివాల్వరుమడమా మాత్రం కనిపిస్తున్నాయి కమాండరు ఇచ్చిన కవరుతీసుకొని పావెల్ ఇంజను దిగేడు గుర్రం కళ్ళేలు సవరించేడు ఎక్కబోతున్నాడు ఇంతలో ఆ పనివాడులేచి వెనక్కితిరిగేడు పావెల్ గుర్తుపట్టేడు ఒక్క వురుకులో వెళ్ళి కౌగలించుకొన్నారు

"ఆర్టెమ్ "

ఆర్టెమ్ చేతిలోని నూనెడబ్బా క్రిందపడిపోయింది ఇద్దరూ గాఢంగా కౌగిలించుకొన్నారు ఆర్టెమ్ తన కళ్ళను తానే నమ్మలేకపోతున్నాడు

"పావ్కా ! నువ్వేనుట్రా?"

సాయుధరైలు కమాండరూ, తదితరులూ చిరునవ్వులతో చూస్తూ నిలబడ్డారు

"అన్నదమ్ములు అనుకోకుండా కలుసుకొన్నారు " అని చెప్పుకొన్నారు

* * *

ఆగష్టు 19న ల్వోవ్ ప్రాంతంలో ఒక దుర్ఘటన జరిగింది యుద్ధం మధ్యలో పావెల్ టోపీ క్రిందపడింది దానిని తీసుకోడానికై గుర్రాన్ని ఆపేడు అతని ముందున్న స్క్వాడ్రన్లు పోలీస్‌సేనల స్థానాలను గండికొట్టి లోపల ప్రవేశించేయి ఆ క్షణంలోనే నదివేపు గుర్రాన్ని దౌడుతీయిస్తూ పొదల మధ్య నుంచి దెమిదోవ్ పావెల్‌ను సమీపించేడు. ప్రక్క నుంచి వెళ్ళిపోతూ వార్త చెప్పేడు

"డివిజన్ కమాండరు చచ్చిపోయేడు "

పావెల్ తెలపోయేడు కమాండరు లెటునోవ్ మంచి ధైర్యసాహసాలున్నవాడు రత్నం లాంటి మనిషి. అతడు చచ్చిపోయేడనేసరికి పావెల్‌కు ఎంతో కోపం వచ్చింది

ఇంక ఆ ఆవేశంలో గుర్రం అలసిపోయివున్నా పరుగెత్తించి యుద్ధంలో తలపడ్డాడు

"చంపండి ! పురుగుల్ని చంపినట్లు చంపండి ! పోలీస్ 'బ్లొక్టా' (పిశాచాల్ని)ను నాశనం చేయండి ! మనలెటునోవ్‌ను చంపేసేరు " అనే కేకలతో యుద్ధరంగం ప్రతిధ్వనించిపోతూంది పావెల్ తన ఎదుటనున్న ఒక ఆకుపచ్చ యూనిఫారాన్ని రెండుతుండేలుగా నరికేసి ముందుకు గుర్రాన్ని వురికించేడు తమ డివిజన్‌లో కమాండరు మరణంతో ఆవేశపరులైన అశ్వికసైన్యం ఒక పోలీస్‌పటాలాల్ని పూర్తిగా సంహరించేసింది

అటు తర్వాత పారిపోతున్న పోలీసుల వెంటబడ్డారు ఆ దశలో పోలీస్ ఫిరంగులు కాల్పులకు అందుకున్నాయి

హఠాత్తుగా పావెల్ ఎదురుగా పెద్దమంట కనబడింది చెవులు చిల్లులు పడేటట్లు చప్పుడు తలకు రపీమని ఏదో తగిలింది కళ్ళు తిరిగి నేలపడ్డాడు పడడంలో గుర్రం మెడమీదుగా ముందుకు విసిరేసినట్లు పడిపోయేడు

కళ్ళు చీకట్లు కమ్మేయి

# ప్రకరణం 9

ఆక్టోపసుకు పిల్లి తలకాయంత కన్ను. కన్ను నడిమిన ఎరుపుజీర వున్న ఆకుపచ్చని వెలుగు దానికి అసహ్యాకరమైన, పొడుగుపాటి చేతులు అవి పాముల్లా చుట్టుకొంటూ, మెలికలుపడుతూ మీదికి వస్తున్నాయి అవి కదులుతూంటే బెరడులా బీటలువారి గట్టిపడిపోయిన చర్మం గరగరమని ధ్వనిచేస్తూంది. ఆక్టోపస్ కదిలింది తనముఖంలోకి చూసింది దాని చేతులు మీద పాకుతున్నాయి అవి చల్లగా నూదులతో గుచ్చుతున్నట్లనిపించేయి అది ముక్కుతో ముఖంమీద పొడిచింది మెలికలు తిరుగుతూ తన రక్తం తాగేస్తూంది తన వొంట్లోంచి రక్తం బయటికి పోతూంది ఆక్టోపసు వొళ్ళు బరువెక్కిపోతూంది ఆ ముక్కు ఇంకా రక్తం పీల్చేస్తూనే వుంది పీల్చినకొద్దీ బాధ భరింప శక్యంగాకుండా వుంది

ఎక్కడో దూరాన మనుష్యుల కంఠం వినిపించింది

"నాడి ఎలా వుంది ?"

ఎవరో ఆడగొంతు సమాధానం ఇచ్చింది

"నాడి 138, జ్వరం 103 1 మనిషి సంధిల్లోనే వున్నాడు "

ఆక్టోపస్ అదృశ్యమైపోయింది కాని బాధ అదృశ్యం కాలేదు ఎవరో తననాడి చూస్తున్నట్లు పావెల్‌కు అనిపించింది కళ్ళు తెరుద్దామనుకున్నాడు కనురెప్పలు తెరవలేనంతబరువుగా కనిపించేయి ఏమిటింత వేడిగా వుంది అమ్మ పొయ్యిమంట వెయ్యడంలేదుగద మళ్ళీమాటలు వినబడ్డాయి

"ఇప్పుడు నాడి 122."

మళ్ళీ కళ్ల తెరవాలనుకొన్నాడు కాని లోపల ఏదో మంటలు మండుకుంది ఉక్కిరిబిక్కిరిగా వుంది

ఎంతో దాహంగా వుంది లేచి వెంటనే ఏదో తాగాలి కాని ఎందుచేతనో లేవలేకుండా వున్నాడు కాళ్లుచేతులు కదిలించాలనుకొన్నా కదలడంలేదు శరీరం

చెప్పినమాట వినడంలేదు అమ్మ మంచినీళ్లు తెస్తుంది ఆవిడతో చెప్పాలి తన ప్రక్కనేదో కదులుతూంది మళ్ళీ ఆక్టోపసుగానీ వచ్చిందా ? అదిగో చింతనిప్పుల్లా కళ్లూ, అదీ

దూరం నుంచి ఇందాకటి మృదుస్వరం మళ్ళీ వినిపించింది

"ఫ్రోశ్యా ! కొంచెం నీళ్ళుతే "

ఫ్రోశ్యా ఎవరబ్బా ! జ్ఞాపకం చేసుకొనేటందుకు చేసిన ప్రయత్నం అతని శక్తికి మించిపోయింది మళ్ళీ స్మృతితప్పింది అంతలో మళ్ళీ తెలివివచ్చి నీళ్ళు అడిగేడు

"దాహం "

ప్రక్కనే మాట వినిపించింది

"తెలివొస్తుంది "

ఈమారు మరీదగ్గరలో అతిమృదువుగా మాటలు వినిపించేయి

"మంచినీళ్లు కావాలా కామ్రేడ్"

"వాళ్ళు నన్నే అడుగుతున్నారా ? అయితే జబ్బుగా వున్నానా ఏమిటిఖర్మ ఆ టైఫస్‌కాదూ అదే" మళ్ళీ ఇంకోమారు కళ్ళుతెరవడానికి ప్రయత్నించేడు. ఎల్లా అయితేనేం తెరిచాడు అరతెరిచిన కళ్ళకి మొట్టమొదట తన తల మీద ఏదో ఎర్రటి బంతిలాంటి వస్తువు కనిపించింది ఇంతలో నల్లటి మరొకటేదో తనమీదికి వంగడం మూలంగా ఆ ఎర్రటిది కనిపించడంలేదు పెదవులకేదో సీసామూత తగిలింది నోట్లో తడితగిలింది లోపల మంటలు చల్లారేయి తృప్తితో సన్నగా అన్నాడు

"చాలు "

"నే కనబడుతున్నానా, కామ్రేడ్ "

తనమీదికి వంగిననల్లని ఆకారం ఏమిటో తెలియలేదు మళ్ళీ మగత కమ్ముతూంది ఆలోపుగానే రెండుమాటలు చెప్పేడు

"చూడలేను కాని వినబడుతున్నాయి "

* * *

"ఈ విధంగా ఈడ్చుకు రాగలడని ఎవ్వరం అనుకోలేదు ఇంచుమించు ప్రాణం పోసుకున్నాడు గట్టిశరీరం నినావ్లాడిమిరోవా నీదే ఈ చలవ నువ్వు నిజంగా ఇతనికి ప్రాణం పోసేవు "

ఒక స్త్రీకంఠం వినిపించింది

'సంతోషం'

పదమూడు రోజులు స్మృతిలేకుండా పడివున్నాక అతనికి క్రమంగా తెలివి వొచ్చింది మ్మదిగా కోల్కొన్నాడు ఇంచుమించు చచ్చిబ్రతికేడు పునర్జన్మ కనిపించేవన్నీ కొత్తగా న్నాయి ఒక తలకాయే కదలదు పట్టీలమూలంగా కదలలేనంత బరువు కదల్చలేకున్నాడు ని మిగిలిన ఒళ్ళంతా స్వాధీనంలోకి వచ్చింది చేతివేళ్ళు కదలించగలుగుతున్నాడు

* * *

మిలిటరీ హాస్పిటలులో జూనియర్ డాక్టరుగా పనిచేస్తున్న నినావ్లాడిమిరోవా తన దిలో టేబిల్ ప్రక్కకూర్చుని చిన్న నోట్‌బుక్ తిరగేస్తూంది దానిలో సన్నని అక్షరాలలో ుందరంగా వ్రాత కనబడుతూంది

ఆగస్టు 26,1920

అంబులెన్సు రైలులో అతి ప్రమాద దశలో వున్న సైనికుల్ని తీసుకొచ్చేరు వారిలో ఒకరికి నెత్తిమీద చాల పెద్ద గాయం తగిలింది గదిలో మూలకిటికీ పక్కగా అతనికి మంచం వేశాం, పదిహేడేళ్ళవాడు అతని జేబులో దొరికిన కాగితాలూ, కేసు వివరాలూ వుంచిన కవరు ఒకటి నాకిచ్చేరు అతని పేరు పావెల్ ఆంద్రెయేవిచ్ కోర్చాగిను ఆ కాగితాలలో బాగా నలిగిపోయిన యూక్రెయిన్ కామ్‌సోమాల్ సభ్యత్వపు కార్డు ఒకటుంది (967) చిరిగిన ఎర్రసైన్యపు గుర్తుకార్డు ఒకటీ, అసాధారణ సాహసం చూపినందుకు అభినందిస్తూ రెజిమెంటల్ ఆర్డరుపత్రం ఒకటీ వున్నాయి బహుశా అతడే వ్రాసుకొని వుంటాడు ఓ చీటీకూడా వుంది. దానిలో "నేను మరణిస్తే నా బంధువులకు తెలియజేయండి వారి అడ్రసు మెకానిక్, ఆర్టెమ్‌కోర్చాగిన్, రైల్వేడిపో, షెపెటోవ్కా

ఆగస్టు 19న తలపై ఈ గాయం తగిలినప్పటి నుంచీ అతడు ఒళ్లు ఎరగడు రేపు అనాటోలీస్టెపానోవిచ్ పరీక్షిస్తారు

ఆగస్టు 27.

ఈ వేళ కోర్చాగిన్ గాయం పరిశీలించేం చాలా లోతయిన గాయం తల ఎముక చిట్లింది తల కుడిపార్శ్వం అంతా పడిపోయింది కుడికంటిలో రక్తనాళం తెగి, వాచిపోయింది

చీము, వాపు వ్యాపించకుండేటందుకు అనాటోలీస్టెపానోవిచ్ ఆ కన్ను తీసెయ్యాలన్నారు వాపుతగ్గుతుందేమో చూద్దామని నేను నివారించేను కుర్రాడు అందవికారంగా తయారవుతాడేమోననే నా బాధ కుర్రవాడు కోలుకోవచ్చు అంగవికలుణ్ణి చెయ్యడం అన్యాయం

అస్తమానం సంధిమాటలు తెగ ఆరాటపడుతున్నాడు మాలో ఎవరో ఒకరం నిరంతరం అతనిపక్కనే కాచుకువుంటున్నాం నేను దాదాపు అతని మంచం వదలడమే లేదు వయస్సు ఎంతోలేదు అప్పుడే చావడం ఏమిటి ? ఎల్లాగయినా బ్రతికించాలని నా పట్టుదల సాధించితీరాలి

ష్టన్నా వంతు అయిపోయేకకూడా నిన్న అతడి వార్డులోనే చాలా గంటలు గడిపేను అక్కడున్న వాటిలో మరీ గడ్డుకేసు అతనిదే అతని సంధివింటూ కూర్చున్నా ఏదో కథచెప్తున్నట్లు చెప్పేస్తున్నాడు అతడిని గురించి చాలా కబుర్లు తెలిపేయి ఉన్నట్లుండి బండబూతులు మాట్లాడుతున్నాడు అతడినోట ఆ బూతులు వినడం నాకు చాలా బాధకలిగించింది అతడు బ్రతుకుతాడనే నమ్మకం ఆనాటోలీ స్టెపానోవిచ్‌కి లేదు "ఇల్లాంటి పిల్లకాయల్ని సైన్యాల్లో ఎందుకు చేర్చుకుంటారో అర్థంకాదు" అని ఆయన గొణుగుతున్నాడు

**ఆగస్టు, 30**

కోర్చాగిన్‌కి ఇంకా తెలివిరాలేదు మొండి రోగాల వార్డుకి అతనిని మార్చేరు ఫ్రోశ్యా అతని మంచం వదలడంలేదు ఆమె అతడిని ఎరుగునని తోస్తుంది ఎప్పుడో ఇద్దరూ ఒకచోట పనిచేసేవారట వాని విషయంలో ఆమె ఎంతదయ చూపుతూంది ! ఇంక లాభంలేదనే అనిపిస్తూంది

**సెప్టెంబరు, 2రాత్రి 11గం.**

ఈ వేళ సుదినం కోర్చాగిన్‌కు తెలివివచ్చింది ప్రమాద దశ దాటింది నిన్నా, మొన్నా అసలింటికేపోలేదు నేను

ఒక మనిషిని బ్రతికించగలిగేమన్న సంతోషం పట్టలేకపోతున్నాను మా వార్డులో ఒకడు బ్రతికేడు ప్రాణాలు తీసేసే ఈ పనిలో ఒక ప్రాణిని బ్రతికించే మన్నదొకటే సరితోషం, రోగులు పిల్లల్లా అనిపిస్తారు ఎంతో ఆప్యాయం చూపిస్తారు నాకూ వాళ్ళంటే ఎంతో ఇదిగా వుంటుంది వాళ్ళు వెళ్ళిపోతూంటే ఏడుపొస్తుంది అది తెలివితక్కువ అని నాకు తెలుసు అయినా ఆపుకోలేను

**సెప్టెంబరు, 10**

ఈ వేళ కోర్చాగిన్ పేర అతని బంధువులకు మొట్టమొదటిసారి జాబు వ్రాసేడు తన గాయం అంత పెద్దదేంకాదనీ, త్వరలోనే విడుదలయి ఇంటికి వస్తాననీ వ్రాసేడు మనిషికి బాగా రక్త నష్టం అయింది పాలిపోయి చూస్తేభయం వేసేలా వున్నాడు

**సెప్టెంబరు, 14**

కోర్చాగిన్ ఇన్ని రోజులకీవేళ నవ్వేడు అతడు నవ్వితే చాలా బాగుంటుంది వయస్సుకు మించిన గాంభీర్యం వుంది త్వరగా తేరుకొంటున్నాడు ఫ్రోశ్యాతో అతనికి చాల స్నేహంవుంది ఆమె ఎప్పుడూ అతని మంచందగ్గరే వుంటూంది. నన్ను గురించి అతని వద్ద పొగిడిందికాబోలు అతడు నన్ను చూడగానే చిరునవ్వుతో పలకరిస్తున్నాడు నిన్ననో ప్రశ్నవేసేడు

"డాక్టర్ ! నీ చేతిమీద ఆ నల్లటి మచ్చలేమిటి, డాక్టర్ !"

సంధిలో వున్నప్పుడు అతడు నా జబ్బలుపట్టుకొని పీకేసేడని చెప్పలేదు

సెప్టెంబరు, 17

కొర్చాగిన్ నుదుటిమీది గాయం వేగంగా మానుతూంది గాయం కట్టుకట్టేటప్పుడు బాధను ఓర్చుకోవడంలో అతడు చూపుతున్న శక్తిచూస్తే మా అందరికీ ఆశ్చర్యకరంగా వుంది.

అటువంటి కేసుల్లో సాధారణంగా రోగి తెగమూలుగుతాడు పట్టుకోలేము కాని, ఇతడు మాట్లాడడు కట్టువిప్పి ఐడిన్ పూసేటప్పుడు నరాలన్నీ బిగపట్టేస్తాడు ఒక్కొక్కప్పుడు స్మృతీ తప్పుతుంది అయినా ఏమాత్రం మూలగడు

కోర్చాగిన్ మూలిగేడంటే అతనికి స్మృతి తప్పిందన్నమాటే అంత ఓర్పు ఎక్కడిదో ఆశ్చర్యం!

సెప్టెంబరు, 21

ఈ వేళ మొట్టమొదటిమారు చక్రాలకుర్చీతో కూర్చోబెట్టి కోర్చాగిన్‌ను బాల్కనీలోకి తోసుకెళ్ళేం మొక్కలూ అవీచూసి ఎంత ఆనందపడ్డాడు ? పరిశుభ్రమైన గాలి తాకినట్లు పీల్చుకొన్నాడు తలంతా కట్లతోవుంది ఒక్క కన్ను మాత్రమే బయటకు వుంది ఈ ప్రపంచాన్ని మొట్టమొదటిమారు చూస్తున్నట్లు ఆ వొంటికంటిలో ఎంతో ఆశ్చర్యం ఆనందం దీపించేయి

సెప్టెంబరు 26

ఈ వేళ ఇద్దరు పడుచులు కోర్చాగిన్ కోసం హాస్పిటలుకు వచ్చేరు వాళ్ళతో మాట్లాడ్డానికి నేను క్రిందికి వెళ్ళేను వాళ్ళలో ఒకామె చాల అందంగా వుంది తోన్యా తుమానోవా ఒకామెపేరు రెండో ఆమె పేరు తాతియానాబురానోవ్‌స్కాయా కోర్చాగిన్ స్మృతిలో లేనప్పుడు తరచుగా తోన్యా పేరు వుచ్చరించేడు వాళ్ళను చూడనిచ్చేను

అక్టోబరు, 8

కోర్చాగిన్ తోటలో ఒక్కడూ తిరగ గలుగుతున్నాడు హాస్పిటలు నుంచి ఎప్పుడు వదులుతారని అడుగుతున్నాడు త్వరలోనే అన్నాను ఆ పడుచులిద్దరూ అతనిని చూడడానికై తరచుగా ఆసుపత్రికి వస్తున్నారు అతడెప్పుడూ మూలగకపోవడం ఎందుకో ఇప్పుడు తెలిసింది అతన్నే అడిగేను "గాడ్‌ఫ్లై చదువు ఎందుకో అర్థం అవుతుంది" అన్నాడు

అక్టోబరు,14

కోర్చాగిన్ ఆసుపత్రి నుంచి విడుదలయ్యేడు కంటికట్టు విప్పేసేరు తలకి మాత్రం ఇంకా వుంది కన్ను గుడ్డిదయింది కాని, అలా కనిపించదు ఈ కుర్రవాడిని పంపెయ్యడం విచారకరంగానే వుంది కాని తప్పదు జబ్బు తగ్గేక వెడతారు బహుశా మళ్ళీచూడం

వెళ్ళిపోతూ నా వద్దకు వచ్చేడు "ఎడంకన్నుపోతే ఒకలావుండేది ఇప్పుడు తుపాకీకాల్చడం ఎల్లాగ?"

ఇంకా యుద్ధం తాపత్రయమే

* * *

హాస్పిటలు నుంచి వెళ్ళేక అతడు తోన్యా బసచేసిన బురానోవ్‌స్కీల యింటి వద్దనే కొన్నాళ్ళున్నాడు

అతడు తోన్యాను పట్టణంలోని కామ్‌సోమాల్ సమావేశానికి రమ్మని తీసుకెళ్లేడు బట్టలు వేసుకొని వీధిలోకి వచ్చేసరికి అమె వేషం చూసి అతడు జౌదుకరచేడు మంచి అందమైన దుస్తులూ అవీ వేసింది కాని ఆ అలంకారాలు కామ్‌సోమాల్ మీటింగ్‌లో ఎబ్బెట్టుగా కనిపిస్తాయనుకొన్నాడు

దానిమీదనే ఇద్దరూ మొట్టమొదటిమారుగా జగడం ఆడుకున్నారు "ఏమిటీ వేషం ?" అని అతడడిగినప్పుడు ఆమెకు కోపం వచ్చింది

అందరిలాగే నేనూ ఎందుకు వుండాలి ? నా వేషం నీకు నచ్చకపోతే నేను రానులే నువ్వే వెళ్లు "

మీటింగులో రంగుమాసిన చొక్కాలూ, బ్లౌజుల మధ్య తోన్యా దుస్తులు కొట్టవచ్చినట్లు కనబడ్డాయి పావెల్ చిక్కుల్లోపడ్డాడు పడుచువాళ్ళంతా ఆమెను పరాయిదాన్నిగానే చూసేరు అదికనిపెట్టి తోన్యా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రారంభించింది

వార్డుల వద్దనున్న కామ్‌సోమాల్ సంఘ కార్యదర్శి పాన్‌క్రాటోవ్ పావెల్‌ను చాటుకుపిలిచి, తోన్యావేపు కన్నుగిలిపి చూపుతూ అడిగేడు

"ఈ బొమ్మని నువ్వేనా తీసుకొస్త ?"

పావెల్ కటువుగా "ఔను," అన్నాడు

"ఉమ్, చూస్తే ఆమె ఇందులో ఇముడుతుందనుకోను మరీ బూర్జువాతత్వం గలదల్లేవుంది ఇక్కడికెల్లా వచ్చింది?"

పావెల్ కణతలు కొట్టుకొన్నాయి

"ఆమె నా స్నేహితురాలు నేను తీసుకువచ్చేను తెలిసిందా? బట్టలమీద మోజు ఎంత వున్నా మనకి శత్రుకోటిలోనిదికాదు బట్టల్ని బట్టి మనుషుల విలువ కట్టడం మంచిపద్ధతికాదు ఎవర్నితీసుకురావాలో, ఎవర్ని తీసుకురాకూడదో నాకూ తెలుసు పెద్దరికం వెలిగించకు, కామ్రేడ్ "

ఇంకా దూకుడు సమాధానం ఇచ్చేవాడే కాని, మిగిలినవాళ్ళందరిలోనూ ఆ భావాలేవున్నాయని గ్రహించడం చేత తగ్గేడు ఆ కోపం అంతా తోన్యామీద చూపించేడు

"చెప్పేను, ఎందుకీ వేధవ్వేషాలు " అని మనసులోనే బాధపడ్డాడు

ఆ రోజు మొదలుకొని వారి స్నేహం విడిపోయింది జీవితాంతం వుంటుందనుకొన్న స్నేహబంధం చల్లబడిపోతూంటే పావెల్ మనస్సు ఎంతో దు ఖపడింది

చాల రోజులు గడిచేయి కలుసుకొనప్పుడూ, మాట్లాడుకొన్నప్పుడూ అల్లావారు అంతకంతకు దూరం అయిపోతున్నారు తోన్యా చూపించే చవకబారు అహంకారం పావెల్‌కు దుస్సహం అయింది

ఇంక స్నేహం లాభంలేదని ఇద్దరూ గ్రహించేరు

ఆఖరుపర్యాయం కుపెచెస్కీబాగ్‌లో మాట్లాడుకొన్నారు బాగ్‌లో బాటలన్నీ రాలిన ఆకులతో నిండి ఉన్నాయి నదీపక్కనే వున్న మిట్టపై చిన్న మండపం వుంది అక్కడ నిలబడి క్రిందిపారుతున్న ద్నీపరువైపు చూస్తున్నారు రైలుబ్రిడ్జి క్రింది నుంచి ఓ తొట్టిపడవ నిండు చూలాలులావచ్చి వారిని దాటిపోయింది అస్తమిస్తున్న సూర్యుడు త్రుఖానోవ్ దీనికి బంగారు మలామాచేస్తున్నాడు

తోన్యా దృక్కులలో విచారం దీపించింది

"మన స్నేహం ఆఖరు కావలసిందేనా,"

అంతవరకూ ఆమె ముఖంవంకనే చూస్తున్న పావెల్ కనుబొమ్మలు ముడేసి చిన్నగా సమాధానం ఇచ్చేడు

"తోన్యా! ఈ సంగతి ఇది వరకే ఆలోచించేం నీ మీద నాకు ప్రేమ వుండేది ఇప్పుడు కూడా మళ్ళీ ప్రేమించగలననే నా వూహ కాని, నేనల్లా చెయ్యగలగాలంటే నువ్వు మా మనిషివి కావాలి నేనిప్పుడు వెనకటి పావ్‌లూషానుకాను పార్టీ కన్న నిన్నే ఎక్కువగా చూసుకొనేమాటుంటే నీకు తగిన భర్తను కాలేను ఏమంటావా నాకు పార్టీ తర్వాతనే ప్రియబంధువు లంతాను "

దిగువన దొర్లిపోతున్న నీలి నీటివంక చూస్తుంటే తోన్యాకళ్ళు నీళ్లుకమ్మేయి

తనకు చిరపరిచితమైన ఆ ముఖాన్ని చూస్తూంటే పావెల్‌కు ఎంతో జాలి కలిగింది

అతడామె భుజం మీద చెయ్యివేసేడు

"తోన్యా ! మాతోవచ్చెయ్యి పెత్తందార్లనీ తుదముట్టించేటందుకు ఇద్దరం కలిసిపనిచేద్దాం ఎంతో మంది పడుచులు మాతోపాటు కష్టాలూ, బాధలూ పడుతున్నారు వాళ్ళు నీలాగ చదుకొని వుండకపోవచ్చు అయితే మాత్రం-నువ్వెందుకు మాతో చేరకూడదు? చుజానిన్ నిన్ను తప్పుదార్లు పట్టించడానికి ప్రయత్నించేడన్నావు వాడోవ్యర్థుడు కామ్రేడ్సు, నీతో స్నేహంగా వుండడంలేదంటావు ఏదో నాట్యపువిందుకు వెడుతున్నట్లు ఆ వేషం ఎందుకువేసేవు? నీ తెలివితక్కువ గర్వమే ఇంత చేసింది మిగిలినవాళ్ళంతా వేసుకుంటున్నారుగదా అనే నేనీ రంగుమాసిన పాతమిలిటరీకోటు తొడుగుతున్నానంటావా? కూలిపని చేసుకొనేవాడిని ప్రేమించగలధైర్యం నీకుంది కాని, ఒక ఆదర్శాన్ని నువ్వు ప్రేమించలేకపోతున్నావు నిన్నువిడిచిపెట్టడం నాకు విచారంగానే వుంది నిన్నెప్పటికీ మరిచిపోలేను "

అతడింకేమీ అనలేదు

మరునాడు జకరయ్ సంతకంతో నగరంలో ఒక పోస్టరుచూసేడు అతడు ప్రాంతీయగూఢాచారి శాఖ అధిపతి పావెల్ మనస్సు వురకలు వేసింది అతికష్టం మీద జకరయ్ ఆఫీసులో ప్రవేశించేడు సెంట్రీలు అతనిని లోనికి పోనివ్వమన్నారు వాళ్ళతో తగాదాపెట్టుకొంటే అరెస్టు చేయడందాకా వచ్చింది కాని మొత్తం మీద సాధించేడు

జకరయ్ అతనిని ఘనంగా ఆహ్వానించేడు యుద్ధంలో ఫిరంగిగుండు తగిలి అతని చెయ్యి ఎగిరిపోయింది

సంభాషణ వెంటనే పనిమీదికి మళ్ళింది

"యుద్ధంలో పాల్గొనే దశవచ్చే వరకూ విప్లవద్రోహుల్ని అణచివెయ్యడంలో నాకు సాయం చెయ్యి రేపురా" అన్నాడు జకరయ్

* * *

పోలిష్ తెల్లసేనలతో యుద్ధం ముగిసింది వారిని ఎర్రసేనలు వార్సాకంటా తరిమికొట్టేయి అలసిపోయి, తగినంత వస్తుసామాగ్రిలేక, స్థావరాలు దూరం కావడంతో శత్రువులను నిశ్శేషం చేయకుండానే వెనుతిర్గేయి తర్వాత తర్వాత పోలులు సగర్వంగా చెప్పుకొన్న "విస్తులా* విజయం" ఇదే పోలిష్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్‌ను గురించీ కన్నకలలు నెరవేరలేదు

రక్తంలో తడిసిన దేశం తాత్కాలికంగానైనా యుద్ధవిరామాన్ని అభిలషిస్తూంది

పావెల్ ఇంటికి వెళ్లలేకపోయేడు షెపెటోవ్కా పోలిష్‌వాళ్ళ చేతుల్లో మిగిలిపోయింది తాత్కాలిక సరిహద్దులోకి వచ్చింది

* వార్సాముందు ప్రవహిస్తున్న నది

పావెల్ రాత్రింబగళ్లు ఛెకా (గూఢచారిశాఖ) కార్యాలయంలోనే ఏదో ఒక పనిచేస్తూ వుండిపోతున్నాడు తమ పట్టణం పోలిష్‌వాళ్ళ చేతుల్లోవుండిపోయిందన్న వార్త అతనిని కంగారుపెట్టింది

"యుద్ధ విరమణ సంధిమీద సంతకాలు జరిగేయంటే మా అమ్మ అవతలి స్థరిహద్దులో వుండిపోతుండటమేమిటి?"

జకరయ్ అతనికి ధైర్యం చెప్పేడు

"బహుశా సరిహద్దు నదివెంబడే గోరున్‌మీదుగా పోవచ్చు అల్లా జరిగితే మీ వూరు మనకేవస్తుంది ఏదేమయ్యేదీ తెలుస్తుందిగా "

సైన్యాలను పోలిష్ యుద్ధరంగం నుంచి దక్షిణానికి తరలిస్తున్నారు ఏమంటే సోవియట్లు పశ్చిమాన పోలీస్‌రంగంలో యావచ్ఛక్తి వినియోగిస్తున్న అదనుచూసుకుని లాంగెల్ క్రిమియానుంచి ద్నీపరునది వెంబడే యెకటారినో స్లావ్ రాష్ట్రంవేపు ఉత్తరదిశగా దాడి ప్రారంభించేడు

పోలిష్‌రంగంలో యుద్ధాలు ముగిసేయి కనుక సోవియట్ ప్రభుత్వం క్రిమియా నుంచి విప్లవవ్యతిరేకుల్ని తుడిచిపెట్టాలని ఆ వైపుగా సేనలను పంపింది

సైన్యాలు, సామాగ్రులతో కీవ్‌మీదుగా ఎన్నో రైలుబళ్ళు దక్షిణంవేపు కదిలేయి రాకపోకలకు ఇబ్బందిలేకుండా కాచుకొనేటందుకై ఛెకాశాఖ విధివిరామం లేక పనిచేసింది స్టేషన్ల నిండుగా రైళ్ళే నిలిపి వుంచేటందుకు సైడింగులు లేక ఎన్నోమార్లు రైళ్ళు ఎక్కడివక్కడ నిలబడి పోవలసివస్తూంది ఏదో డివిజనును వెంటనే పంపాలంటూ ఆజ్ఞలను టెలిగ్రాఫ్ గుమాస్తాలు అనుక్షణం పంపుతున్నారు అందుకొంటున్నారు ప్రతిదీ అత్యవసరం, ప్రధానమూను

సేనాధిపతి ఇచ్చిన ఫలానా సంఖ్యగల ఆజ్ఞ ప్రకారం వెంటనే తమ సైన్యాలున్న రైలు కదిలేటట్లు చేయమంటూ సైన్యదళాల కమాండర్లు ఛెకా కార్యాలయంలోకి విరుచుకుపడుతున్నారు రివాల్వర్లు ఝుళిపిస్తున్నారు అసాధ్యమని ఎన్నిచెప్పినా ఒక్కరూ వినిపించుకోరు. "చచ్చి అయినాసరే బండిని వెళ్ళేటట్లు చేయాలి" అంటారు నానాతిట్లూ తిడతారు మరీపేచీ పరిస్థితులలో జకరయ్‌కి కబురుపంపుతారు అంత వరకూ ఒకరినొకరు చంపుకుంటారేమోనన్నట్లు అరుచుకుంటున్న వాళ్ళు ఆయన రాకతో చల్లబడతారు ఉక్కులాంటి ఆ మనిషినీ, సమర్ధన సహించని ఆ కంఠాన్నీ చూసేక రివాల్వర్లు హోల్‌స్టర్లలోకి చేరుకొనేవి

ఒక్కొక్కప్పుడు తలపోటు ఎత్తిపోతూంటే పావెల్ రైలుస్టేషనుకు వెళ్ల వలసివచ్చేది ఛెకాలోపని అతని నరాల్ని తోడేస్తూంది

ఒకరోజున మందుగుండుపెట్టెలు పేర్చివున్న ఒక 'ప్లాట్‌కార్' మీద సెర్జీ బ్రూజిక్

కనిపించేదు అతనిని చూడగానే సెర్జీ ఒక్క వురుకున బండిదిగివచ్చి మీద బడి కౌగలించుకొన్నాడు

"పావ్కా ! నిన్నుచూడ్డంతోనే గుర్తుపట్టేసేను "

ఇద్దరూ ఒకరికొకరు చెప్పుకోవలసినవి బోలెడన్ని కబుర్లున్నాయి వాళ్లు క్రితం పర్యాయం కలుసుకొన్న తర్వాత ఎన్నెన్నో ఘటనలు జరిగేయి ఒకరినొకరు ప్రశ్నలతో ముంచెత్తేరు సమాధానాల కోసం ఆగకుండానే కబుర్లు చెప్పేసేరు

ఇంకా చెప్పుకోవలసినవి ఎన్నో మిగిలిపోయేయి సెర్జీ బండితో పాటు ప్లాట్‌ఫారమ్‌మీద పరుగెత్తుతూ వెనక్కి తిరిగి ఏదో కేకవేసేడు అప్పటికే రైలు వేగం అందుకుంటూది ఇంక ఆగడానికి లేదు చటుక్కున ఎగిరి ఒక పెట్టెలో ప్రవేశించేడు

సెర్జీ వెళ్ళేకకాని అతనికి వాల్యా మరణవార్త తెలిసి వుండదనే సంగతి పావెల్‌కు తోచలేదు షెపెటోవ్కా నుంచి వచ్చేసేక అతడక్కడికి మళ్ళీ వెళ్లనేలేదు మిత్రుణ్ణి చూసిన సంతోషంలో పావెల్ ఆ సంగతి చెప్పడమే మరిచేడు

"తెలియకపోవడమే మంచిది మనస్సుకి బెంగవుండదు " అని సంతృప్తి పడ్డాడు పావెల్ మళ్ళీ తన మిత్రుడు కనబడడనే సంగతి అతనికేం తెలుసు సెర్జీకి తెలియదు, తన మరణం సమీపిస్తుందని, బోగీపైన కప్పుమీద, చల్లటి గాలిలో నిలబడి మిత్రుని ఆకారంకోసం వెతుకుతూ దిగంతాలకు చూస్తున్న సెర్జీని దోరోషెంకో అనే ఎర్రసైనికుడు దిగిరమ్మని పిలిచేడు

సెర్జీ నవ్వేడు

"భయంలేదు గాలీ నేనూ నేస్తాలం "

ఒకవారంపోయేక మొట్టమొదటిరోజు యుద్ధంలోనే చెదిరివచ్చిన తూటా ఒకటి సెర్జీకి తగిలింది అతడు తూలిపోయేడు గుండెలు బాధకు చీరుకుపోతూంటే రెండు చేతులూ గుండెల కదుముకున్నాడు మళ్ళీ గాలిని పట్టుకొంటున్నట్లు చేతులు చాపేడు తూగి, రాయిలా నేలబడిపోయేడు నిర్జీవములై గాజుపడిపోయిన ఆకళ్ళు అనంతమైన యూక్రెయిన్ మైదానాన్ని పరిశీలిస్తున్నట్లు రెప్పవేయకుండా చూస్తున్నాయి

* * *

నరాల్ని పిండిచేస్తున్న ఛెకా ఆఫీసుపనితో పావెల్ ఆరోగ్యం బాగాచెడింది తలపోట్లు తరుచుగా వస్తున్నాయి ఒక పర్యాయం వరుసగా రెండురాత్రులు నిద్రలేకుండా పనిచేయవలసివచ్చింది మూడో రోజున స్మృహతప్పి పడిపోయేడు ఇంక జకరయ్‌తో కాదనక తప్పదనుకొన్నాడు

"జకరయ్ ! నేను మరో పనేదన్నా చెయ్యడం మంచిదనుకొంటా మెషిన్ షాపులోచేరితే బాగుంటుందని నావూహ అలవాటయిన పని నాతల కేదో వచ్చింది

సైన్యాలలో పనికి రానని సైనిక కమిషన్ వాళ్ళు చెప్పేసేరుకాని, ఈ మాదిరి పని యుద్ధరంగంకన్నా అధ్వాన్నం సుతీర్ మురాచుట్టూ రెండు రోజులు తిరిగేసరికి నా పని అయిపోయింది కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకోవాలనుకొంటూ నిల్చోడానికైనా శక్తి లేకుంటే నీకేం ఉపయోగపడతాను?"

పావెల్‌వంక జకరయ్ ఎంతో పరితాపంతో చూసేడు

"ఔను నీస్థితేం బాగున్నట్లులేదు నాదే పొరపాటు చాల రోజుల క్రితమే నిన్ను పంపెయ్యవలసింది కాని, పని తొందరలో నీ సంగతే చూడలేకపోయేను

ఇది జరిగిన మరునాడే పావెల్ కామ్‌సోమాల్ ప్రాంతీయకమిటీ ముందు హాజరయ్యేడు అతనిని కమిటీపనులలో ఉపయోగించుకోవలసిందంటూ ఒక సర్టిఫికెట్ కూడా తీసుకొచ్చేడు ఆఫీసులో వున్న పడుచువాడాపత్రం తీసుకొని ఓ మారు చదివి పక్కనపెట్టి, పెద్ద ఆరిందాలా కబుర్లు మొదలెట్టేడు

"ఛెకానుంచా వస్త ? మంచిచోటే నీకు పనిచూపడం ఎంతపని! ఎంతమంది వచ్చినా వద్దనేట్లుందా ? ఎందులో పనిచేస్తావు ? కమిస్సార్ల శాఖలోనా ? వద్దూ ? పోనీ వార్పుల వద్ద ఆందోళనా కార్యక్రమంలో ? అదీవద్దూ అదిచాలా మంచి వుద్యోగం సుమా ? స్పెషల్ రేషన్లు కూడా ఇస్తారు "

పావెల్ అతనిమాటకు అడ్డంవెళ్లేడు

"కార్ల కార్ఖానాలో పనిచెయ్యడం నా కిష్టం "

ఆ పడుచువాడు ఆ అభిప్రాయాన్ని మింగలేకపోయేడు

కార్ల కార్ఖానాలో ? ఉహూ అక్కడ మనుష్యులు అవసరం అనుకోను ఏమయినా ముందు ఉస్తినోవిచ్‌ని కలుసుకో ఆమె ఏదో ఒకటి చూస్తుంది

అతడువెళ్ళి ఉస్తినోవిచ్‌ని కలుసుకొని మాట్లాడేడు అతడు పనిచేయబోయే రైల్వే వర్కుషాపుల్లోనే కామ్‌సోమాల్ కార్యదర్శిగా పనిచేయడానికి నిర్ణయం జరిగింది

# రెండవ భాగం

# ప్రకరణం 1

అర్ధరాత్రి అయింది ఆఖరుట్రామ్ కూడా గణగణలాడుతూ డిపోకు వెళ్ళిపోయింది చంద్రకాంతి కిటికీలోంచి పక్కమీద పడుతూంది మిగిలిన గదిఅంతాచీకటి మూలనున్న టేబిల్‌మీద లైటు క్రింద కాంతి పళ్ళెంలోపోసినట్లు గుండ్రంగా పడుతూంది ఆ వెలుతురులో నోట్‌బుక్ తెరిచి, దానిమీదికి వంగి రీటా వ్రాస్తూంది సూదిలాచెక్కిన పెన్సిలు అక్షరపంక్తుల్ని విడిచిపెడుతూ జరిగి పరుగెత్తుతూంది

**మే, 24.**

"నా భావాల్ని కాగితంపైన పెట్టడానికి మరోమారు ప్రయత్నిస్తున్నాను ఈ మధ్యలో ఎన్నో రోజులు వెళ్ళిపోయేయి గడచిన పర్యాయం వ్రాసి అప్పుడే ఆరు వారాలు జరిగిపోయేయి కాని, చేయగలదేముంది ?"

డైరీ రాయడానికి వ్యవధి ఎక్కడ ? అప్పుడే అర్ధరాత్రి అయిపోయింది ఇంకా రాస్తూకూర్చున్నాను నిద్రరావటమేలేదు కామ్రేడ్ సెగాల్ వెళ్ళిపోతున్నాడు ఆయనింక సెంట్రల్‌కమిటీలో పనిచేస్తాడు ఆ వార్త మా అందరికీ బాధకలిగించింది ఆయన మహాగట్టి పిండం ఆయనతో కలిసి పనిచేయడం మా అందరికీ ఎంత ఉపయోగకరం అయిందో ఇంతవరకూ మాకు తెలిసిరాలేదు `ఆయన వెళ్ళిపోతే గతితార్కిక భౌతికవాద తరగతులు జ[illegible] మేము ఎంత వరకు వచ్చేమో ఆయన నిన్న పరీక్షించేరు అదయ్యేసరికి ఇం[illegible] చు తెల్లవారింది అదిపూర్తయ్యే వరకూ మేము అక్కడే వున్నాం గుబర్నియా కామ్‌సొమోల్ కమిటీ కార్యదర్శి అకిమ్, ఆ పాడుముండావాడు టప్టా ఇద్దరూ వచ్చేరు దానికి, టప్టా గర్వం, సర్వజ్ఞ ధోరణి చూస్తే నాకు మహామంట పార్టీ చరిత్ర విషయంలో ఒక ఘట్టంమీద చర్చవచ్చినప్పుడు పావెల్‌కోర్చాగిన్ అతని నోరు మూయించేడు అదిచూసి సెగాల్ బ్రహ్మానందపడ్డాడు ఈ రెండు నెలలూ బాగా గడిచేయి ఫలితాలంత బాగున్నప్పుడు పడ్డకష్టం కనిపించదు మిలిటరీ ఏరియా స్పెషల్ డిపార్టుమెంటుకు జకరయ్‌ను బదిలీ చేస్తున్నారట ఎందుకో ?

"సెగాల్ తన శిష్యుణ్ణి నా వద్దకు పంపించేడు "నేను పని మొదలుపెట్టేను దానిని నువ్వు పూర్తిచెయ్యాలి " అన్నాడాయన "మధ్య ఆపెయ్యకు మీ ఇద్దరి ఒకరి నుంచి మరొకరు నేర్చుకోగలది బోలెడంత వుంది ఈ కుర్రాడు ఇంకా దారిలో పడలేదు దుందుడుకుతనం ఎక్కువ ఆవేశంలోపడి కొట్టుకుపోతాడు అతనిని దారిలోపెట్టాలంటే నీకే చేతనవును రీటా ! మరిచిపోకు ఎప్పుడైనా వ్రాస్తుండే, మాస్కోలోనే వుంటాగనక "

"ఈ వేళ సెంట్రల్ కమిటీ సోలొమెన్స్కీ జిల్లాకమిటీకొక కార్యదర్శిని పంపించేరు అతని పేరు జార్కా, అతడిని నే నిదివరకే ఎరుగుదును

డిమిత్రీదుబావా రేపు కోర్చాగిన్‌ను తీసుకువస్తాడు దుబావా అంతపొడుగూ, పొట్టీగాదు, మంచి బలమైనవాడు 1918లో కామ్‌సోమాల్ చేరేడు 1920 నాటి నుంచీ పార్టీ సభ్యుడు 'కార్మిక ప్రతిఘటన' సంఘానికి సంబంధించినవాడనే కారణంతో కామ్‌సోమాల్ జిల్లాకమిటీ నుంచి బహిష్కరించబడిన ముగ్గురిలో అతనొకడు అతడిని దారిలోకి తేవడం మహాకష్టం అయింది అతడో అనంతజిజ్ఞాసువు పాఠం జరుగుతున్నంతసేపూ ప్రశ్నలతో విసిగించేసేవాడు మాట జరగనిచ్చేవాడు కాదు పాఠం పక్కదారులు పట్టేది నా దగ్గరే చదువుతున్న ఓల్గాయురెనేవాకూ అతనికీ అసలుపడేదికాదు మొట్టమొదటిరోజునే అతడామెను ఎగాదిగాచూసి వాఖ్యానం ప్రారంభించేడు "నీ వేషం ఏం బాగులేదమ్మాయి! అడుగున చర్మం వేసి కుట్టిన పాంట్లు, బుదెన్నీటోపీ, కత్తీ, నీ వేషానికి సరిపడతాయి నీ ఈ వేషంలో మగా కాకుండా, ఆడదీకాకుండా వున్నావు" అన్నాడు

"ఓల్గా ఛుంయ్‌మంది తప్పేముంది? నేను కలుగజేసుకోవలసి వచ్చింది దుబావా కోర్చాగిన్ స్నేహితుడల్లేవుంది చాలీపూటకి ఇక పడకేస్తా "

* * *

సూర్యుని ఎండవేడికి నేలంతా బీటలు వారిపోతూంది రైల్వేప్లాట్ ఫారాలను కలిపే ఓవర్ బ్రిడ్జిమీది రైలింగులు ముట్టుకుంటే చుర్రుమంటున్నాయి ఆ ఎండ వేడికి నీరసపడిపోయి కాళ్ళు ఈడ్చుకుంటూ జనం వంతెన ఎక్కి దిగుతున్నారు వారంతా రైలు ప్రయాణీకులేకాదు రైల్వే కాలనీ జనం పట్టణంలోకి పోయేటందుకదే దారి

మెట్ల మీద దిగుతూ పావెల్ రీటాను చూసేడు ఆమె ముందే సేషనుకొచ్చి వంతెన వద్ద నిలబడి వస్తున్న వాళ్ళని చూస్తూంది

ఆమె దగ్గర వరకూ వచ్చి పావెల్ ఆగేడు అతనిని రీటా చూడలేదు అతడు ఆమెవంక పరీక్షగా చూసేడు చారల బ్లౌజ్ చౌకబారు నీలిరంగుగుడ్డతో కుట్టిన గౌను వేసింది మెత్తని తోలుజాకెట్టు భుజానవుంది ఎండలో తిరగడంచేత నల్లబడిన ముఖం, దుబ్బులా వున్న జుట్టు, ఆ ఎత్తిన తల ఎండపొడలో చిట్లించిన కళ్ళు చూస్తుంటే తన మిత్రురాలు, ఉపాధ్యాయురాలూ అయన ఈమె జిల్లా కామ్‌సోమాల్ కమిటీ బ్యూరో

సభ్యురాలేగాక ఆ ఆలోచనతట్టగానే అతడు తన 'పాపపు' ఆలోచనలకు విసువుకొన్నాడు ఆమెను పిలిచేడు

"గంట నుంచి నిలబడ్డా నువ్వుచూడనేలేదు రా మనబండి వచ్చింది "

ఇద్దరూ ప్లాట్‌ఫారం మీదికి వున్న గేట్ ద్వారా ప్రవేశించేరు

కామ్‌సోమాల్ జిల్లా మహాసభకు రీటాను ప్రతినిధిగానూ, ఆమెకు సహాయంగా కోర్చాగిన్‌నూ గతదినం గుబర్నియా కమిటీ నియమించింది దానికి బయలుదేరేరు బండి ఎక్కాలి ఆ రోజుల్లో రైళ్ళు రావడమే అరుదు ఒకవేళ వచ్చినా అయిదుగురితో కూడిన ఓ కమిటీ దానిని దఖలుపరచుకొనేది వాళ్ళకా అధికారం ఎవరిచ్చేరో తెలియదు మొత్తం మీద ఎవర్నీ ప్లాట్‌ఫారమ్ మీదకేనా రానిచ్చేవారుకాదు వాళ్ళ మనుష్యులు గేట్లలో కాపలా వుండేవారు అది వరకే బండి కిక్కిరిసివుండేది కొత్తజనం ఎందరో ఎక్కడం సాధ్యంకాదు కాని, దిగేవారు ఎవరు ? ఎవరికివారికే తొందర మళ్ళీ బండి ఎప్పుడొస్తుందో ఏమో అందుచేత వేలకొద్దీ మంది దూరేవారు ప్రతి స్టేషనూ భయంకరమైన ముట్టడిలో వున్నట్లుండేది తరచుగా ముష్టాముష్టి యుద్ధాలు జరిగేవి

ప్లాట్ ఫారం మీదికున్న గుమ్మం వద్ద మూగిన జనాన్ని ఒత్తిగించుకొని పావెల్ లోపలదూరడానికి ప్రయత్నించేడు కాని, లాభంలేకపోయింది అతనికి రైలు స్టేషన్ అనుపానులన్నీ తెలుసు కనక ఆ దారి లాభంలేదనుకొన్నాడు రీటాను వెంటతీసుకొని 'పార్శిల్‌రూమ్' గుండా ప్లాట్‌ఫారం మీదికొచ్చేడు అక్కడా జనమే అతికష్టం మీద నాలుగోపెట్టె ద్వారం దగ్గిరికొచ్చేరు పెట్టెగుమ్మంలో ఒక 'ఛెకా' వుద్యోగి నిలబడి ఉక్కకి నీళ్ళు కారిపోతున్నాడు తోసుకొస్తున్న జనాన్ని ఆపేస్తూన్నాడు విధి విరామంలేకుండా ఒకేమాట

"పెట్టెనిండిపోయింది మెట్లమీదా, టాప్‌పైనా ఎక్కొద్దు "

జనానికి మహాకోపంగా వుంది కమిటీ వాళ్ళిచ్చిన టిక్కెట్లు అతని ముఖాన పొడిచి చూపిస్తున్నారు తిడుతున్నారు, కేకలు పెడుతున్నారు, నెడుతున్నారు ప్రతిపెట్టె వద్దా ఇదే స్థితి ఇంక మామూలు పద్ధతిలో అయితే రైలెక్కడం సాధ్యంకాదని పావెల్ గ్రహించేడు ఆ బండిలో వెళ్ళక తప్పదు లేకుంటే అసలు మీటింగే వదులుకోవలసి వస్తుంది

రీటాను ఒక పక్కకు తీసుకెళ్ళి అతడు తానుచేయదలచిన పనిని వివరించేడు ఎలాగోఓలాగు పెట్టెలోకి వెడతాడు కిటికీ తెరుస్తాడు లోపలి నుంచి చెయ్యి అందించుతాడు ఆమె లోపలికి దూరాలి మరోదారిలేదు

"నీకోటు ఇల్లాఇవ్వు అది తొడిగితే అధికారపత్రాలు వేరే అక్కర్లేదు "

కోటుతొడుక్కుని రివాల్వరు జేబులో వేసుకొన్నాడు మూటాముల్లే రీటా వద్ద వదిలి పెట్టె వద్దకు వెళ్ళేడు అక్కడ మూగిన జనాన్ని ఒత్తిగించుకొని కమ్మిపట్టుకొన్నాడు

"ఏయ్ కామ్రేడ్ ! ఎక్కడికి ?"

గుమ్మంలో వున్న ఛెకావుద్యోగిని ఓరకంటచూస్తూ పావెల్ మెట్టుమీద కాలు పెట్టేడు

"స్పెషల్ డిపార్టుమెంటు నుంచి వస్తున్నా లోపల వున్నవాళ్ళందరి దగ్గరా కమిటీ యిచ్చిన టిక్కట్లున్నాయో, లేదో చూడాలి "

సందేహానికీ, మారుమాటకీ అవకాశం లేనంత బింకంగా వుంది, ఆ మాట

"లోపల అడుగు పెట్టగలిగితే వెళ్లు "

మోచేతులతోనూ, భుజాలతోనూ, అవసరమైనప్పుడు పిడికిళ్ళుపయోగించి పావెల్ ప్రవేశించేడు క్రిందనున్న జనాన్ని దాటేందుకు పైబెర్తు అంచులు పట్టుకొనీ, బల్లచివరల మునివేళ్ళమీద నిలబడీ అతడు మధ్యకు చేరేడు కూర్చునే బల్లల మధ్య విపరీతంగా సామాన్లుపడేసి, వానిమీద జనం కూర్చుని వున్నారు వాళ్ళ తిట్లూ, బూతులూ అతడు లెక్కచేయడంలేదు

"కళ్ళు కనబడ్డంలేదట్రా నీదుంపతెగ ! అంటూ ఒక లావుపాటు స్త్రీ తిట్టడానికి లంకించుకొంది బెర్తు వంచవదలి కూర్చునే బల్లలమధ్యకు దిగడంలో పావెల్కాలు ఆమెకి ?గిలింది అసలే బలమైనమనిషి, పైగా నూనె డబ్బా ఒళ్ళోపెట్టుక్కూర్చుంది

పావెల్ తిట్లు లెక్క చెయ్యడంలేదు

"ఏదీ టిక్కెట్టు?"

"ఏమిటి ?" అంటూ ఆమె గయ్‌మని లేచింది

ఎదుటి బెర్తుమీది నుంచిఎవడో తొంగిచూసేడు

"వాస్కా ! వెధవమొహం ఎవడో వచ్చేడు టిక్కెట్టు కావాలట చూడు పరలోకానికోటిక్కటిచ్చిపంపు లే "

అతని పక్కనే మరో ముగ్గురు నలుగురూ ఒకరినొకరు ఒత్తుకొని కూర్చున్నారు వాళ్ళ ముఖాలు చూడగానే ఎవళ్ళో పావెలెకు అర్థం అయింది వాళ్ళు ధాన్యం వర్తకులు ఎన్ని దౌర్జన్యాలైనా చెయ్యగలరు ఎక్కడ ధాన్యం వుందన్నా కొనేసి, దాని, విపరీతమైన ధరలకి మారుబేరం చేస్తుంటారు పావెల్కు వాళ్ళతో పేచీ పెట్టుక్కూర్చ్చానికి వ్యవధిలేదు ముందు రీటాని బండిలోకి ఎక్కించాలి

కిటికీ తెరవాలి తెరవాలంటే పెట్టె అడ్డం మరోచోట పెట్టేటందుకు చోటులేదు పావెల్ దానిని ఎత్తి దాని యజమానురాలి చేతిలోనే పెట్టేడు

ఒక నిముషం పట్టుకోవమ్మా ! కిటికీ తెరవాలి "

"నా పెట్టె నెందుకు ముట్టుకొన్నావు?"

ఆమె చప్పిడిముక్కూ వికారపు ముఖమూ పావెల్‌వేపు ఒక్క క్షణం తిరిగి చూసి తన పక్కకూర్చున్నవాడిని ఆదేశించింది

"మోట్కా ! ఏమిటి వీడి వ్యవహారం ?"

మోట్కా బూటుకాలితో పావెల్ నడ్డిమీద ఒక్క తన్నుతన్నేడు

"పోతావా, మరొకటి పుచ్చుకోనా ?"

పావెల్ తన్నినా ఏమీ అనలేదు కిటికీ తియ్యడం హడావిడిలో వున్నాడు

అడ్డంగా వున్న ఇంకోడబ్బాతీసి పక్కనపెట్టి కిటికీ దగ్గిర ఖాళీ చేసేడు దిగువన ప్లాట్‌ఫారం మీద రీటా నిలబడి వుంది అతని ముఖం కనబడగానే ఆమె తన సంచీ అందించింది వెంటనే దానిని పక్కనే కూర్చున్న లావాటియామె ఒడిలో పడేసి, ఒంగి రీటాచేతులు పట్టుకొన్నాడు గ ఌ చూసేలోపున ఆమె బండిలోకి వచ్చేసింది ఆమెను చూడగానే పెట్టలోవున్న దొంగ కులొక్క మొయిని తిట్టడం ప్రారంభించేరు

"దొంగ వెధవనిచూడు వచ్చిందేకాక తన ముండనికూడా తెచ్చేడు "

"మోట్కా! వాడిమొహాన ఒక్కటితన్ను"

ఆమె తన కర్రపెట్టె పావెల్ నెత్తినపెట్టి పట్టుకొని వుంది ఆమెతో సహా అందరూ తిడుతున్నారు ఆమెను తిట్టిస్తున్నానేయని పావెల్ చాల విచారపడ్డాడు

"ఏమయ్యా దారిలో మూటతియ్యి ఈ కామ్రేడ్ కాస్త నిలబడుతుంది" అని అతడు పై బెర్తులో వున్న మోట్కాను అడిగేడు కాని వాడిచ్చిన బూతుసమాధానంతో ఒళ్ళు మండిపోయింది ఆవేశంతో తలనరాలు ఉబ్బిపోయయి పోటు ప్రారంభించింది

"ఉండు తొత్తుకొడక ! నీ పని చెప్తా "

ఆ మాట ముగిసేలోపునే వాస్కా అతని నెత్తిమీద ఒక్క తన్ను తన్నేడు

నలుగురూ వానిని హర్షించేరు

"భేష్ ! మరొకటి "

పావెల్ ఇంక ఓర్చుకోలేకపోయేడు అటువంటి సందర్భాలలో అట్టే తటపటాయించకుండా, చెయ్యదలచుకొన్నదేదో చేసిపారేస్తాడు

"దొంగవ్యాపారాలూ మీరు లం మీ యిష్టం వచ్చినట్లల్లా సాగిపోతుందనుకుంటున్నారేం?"

అంటూ ఒక్క ఎగురులో పైబెర్తు ఎక్కేసేడు ఎదురుగానే వున్న మోట్కా ముఖం మీద పిడికిలి బిగించి ఒక్క గుద్దుగుద్దేడు ఆ దెబ్బ విసురుకి వాడు దొర్లి క్రిందనున్న వాళ్ళ నెత్తినపడ్డాడు

వెనువెంటనే జేబులోంచి రివాల్వరు తీసేడు

"మీరంతా దిగుతారా? కాల్చేయ్యనా?"

కథ అడ్డంతిరిగింది రీటా అన్నీ చూస్తూ రివాల్వరు సిద్ధంగా వుంచింది కోర్చాగిన్‌ను ఎవడైన ఎదుర్కొన్నాడా వాడు ఖతం అయిపోతాడు కాని, ఎవ్వడూ సాహసించలేదు అంత వరకూ అల్లరిచేసినవారంతా బిలబిలలాడుతూ క్రిందికి దిగేరు పావెల్ రీటాను పైకెక్కించేడు

నువ్విక్కడే వుండు వీళ్ళసంగతి నేనుచూస్తా "

రీటా అతనిని అపడానికి ప్రయత్నించింది

అతడు మళ్ళీ కిటికి తెరిచేడు ప్లాట్‌ఫ్లారమ్‌మీదికి వురికేడు ఇదివరలో తాను ఛెకాలో పనిచేసినప్పుడు తన పై వుద్యోగిగావున్న లెట్టిష్ వానితో కొద్ది సేపు మాట్లాడేడు వెంటనే పెట్టెలనుంచి జనాన్ని దింపేసి కాగితాలు తనిఖీచెయ్యడానికి ఆయన బయలుదేరేడు

పదిమంది 'ఛెకా' మనుష్యులువచ్చి పెట్టెలన్నీ ఖాళీచేయించేరు పావెల్ వాళ్ళకి సాయం నిలబడి కాగితాలు తనిఖీచేయించేడు అతడు ఆశాఖతో సంబంధాలు పూర్తిగా తెంచుకోలేదు కామ్‌సోమాల్ కార్యదర్శి అయ్యేక గట్టిపడుచువాళ్ళని ఎందరినో ఏరి 'ఛెకా' లో పనిచెయ్యడానికని పంపుతూనేవచ్చేడు తనపని పూర్తిఅయ్యేక అతడు పెట్టెలోకి వచ్చేడు బళ్ళు మళ్ళీనిండేయి కాని, ఈమారు ఎక్కినజనం వేరు రెడార్మీసైనికులు, ఫ్యాక్టరీలకూ, ఆఫీసులకూ వెళ్ళే జనమూ ఈమారు నిండేరు

పెట్టెలో ఒకమూల పైబెర్తుమీద రీటా, పావెల్ కూర్చున్నారు వాళ్లు కూడా తెస్తున్న కాగితాల కట్టలతో ఆబెర్తుమీద ఖాళీయేలేదు ఏలాగోఇరుక్కుని రీటా పడుకుంది

"ఎలాగో కష్టపడదాం "

కాగితాల కట్టల మధ్యకూర్చుని ఇద్దరూ తమతో తెచ్చుకొన్న రొట్టెలూ, పళ్ళూ తింటూ, జరిగిన ఘట్టం చెప్పుకొని నవ్వుకొన్నారు

రైలు, శిథిలం అయిపోయిన పెట్టెల్ని ఈడ్చుకుంటూ నెమ్మదిగా బయలుదేరింది క్రమంగా చీకటిపడింది

రీటా అలసిపోయి వుండడంచేత మూటలకు జేరబడగానే ఇట్టే నిద్రపోయింది పావెల్ కూడా అలసివున్నాడు కాని పడుకునేందుకు చోటులేదు చల్లనిగాలి కిటికీ లోంచి రివ్వున విసురుతూ జోకొడుతూంది బండి చోట కుదిపినప్పుడు రీటాకు తెలివివచ్చింది పక్కనే పావెల్ సిగరెట్టు చివరనున్న నిప్పురవ్వ మిలమిలలాడుతూ కనబడుతూంది అమెకు ఎక్కడ ఇబ్బంది కలుగుతుందోనని అతడక్కడే అలాగే ఎంత సేపయినా కూర్చుంటాడు అతని స్వభావం అది

"కోర్చాగిన్! బూర్జువా అలవాట్లు కట్టి పెట్టి, ఇలా పడుకో "

ఆమె మూటలుసర్దీ, పక్కజరిగి, అతనికోసం చోటుచేసింది. పావెల్ ఆమె పక్కనే పడుకొని, కాళ్ళుచాపుకున్నాడు తిమ్మిరులు ఎక్కిపోయిన కాళ్లు జిలజిల లాడేయి

"రేపు బోలెడంత పనుంది మాట్లాడక పడుకో " అంటూ ఆమె అతనిని పడిపోకుండా పొదివిపట్టుకొంది ఆమె జుట్టు అతని చెక్కిళ్ళమీద గిలిగింతలు పెడుతూంది

పావెల్‌కు రీటాఅంటే అమితగౌరవం అమె స్నేహితురాలు, కామ్రేడేగాక, రాజకీయా గురువుకూడా అయినా అమెలోని స్త్రీత్వం అతనిని ఆకర్షిస్తూనేవుంది బ్రిడ్జి క్రింద అతడామె శరీరాకర్షణను గమనించేడు ఇప్పుడామె స్పర్శ పరవశత్వం చెందిస్తూంది ఆమె నిశ్చింతగా పడుకొనివుంది కాని, ఆమె ఊర్పులాతనికి వెర్రి పుట్టిస్తున్నాయి తన ముఖానికి సమీపంలోనే ఆమె పెదవులున్నాయి ఒక్కమారు ముద్దు పెట్టుకోవా లనిపించింది కాని, అతికష్టంమీద నిగ్రహించుకొన్నాడు

అతని కదిలికలలో రీటా అతనిభావాల్ని గ్రహించి చిరునవ్వునవ్వింది పురుషవాంఛలోని సుఖమూ, ప్రేమపాత్రుని మరణంవలన దుఃఖమూకూడా అమె ఎరుగును అమె ఇద్దరు బోల్షివిక్కులను వరసగా ప్రేమించింది కానీ ఇద్దరూ 'వైట్‌గార్డ్'ల తుపాకుల కెరయిపోయారు మొదట బ్రిగేడ్ కమాండరు ఆమెను ఆకర్షించేడు రెండోమారు ఒక నీలి కళ్ళకుర్రవాడు సెర్జీ అమె ప్రేమకు పాత్రమయ్యాడు

త్వరలోనే బండివూపులో పావెల్‌కు నిద్రపట్టిపోయింది మరునాడుదయం కాని తెలివిరానేలేదు

ప్రతి రోజూ పనులు తెముల్చుకొనేసరికి బాగా రాత్రి అయిపోతూంది రీటాకు డైరీవ్రాసేటందుకు తీరికే వుండడం లేదు కొంతవ్యవధి తర్వాత మళ్ళీ ఒకటి, అరా మాటలు పుస్తకంలో కనబడసాగేయి

**ఆగస్టు, 11**

గుబెర్నియా సమావేశం అయిపోయింది అఖిలయూక్రేనియన్ మహాసభకని అకిమ్, మిఖైలో వగైరాలంతా వెళ్ళిపోయేరు రిపోర్టులూ, వగైరా కాగితం పని అంతా నా మీద పడింది దుబావానూ, పావెల్‌నూ గుబెర్నియా కమిటీలో పనిచేయమని పంపేరు పెథోరిస్కీ జిల్లాకమిటీ కార్యదర్శి అయ్యేక డిమిత్రీ పాఠాలకు రావడంలేదు పావెల్ చదవాలని తాపత్రయపడుతున్నాడు కాని, అతనికి ఖాళీ వుంటే నాకుపని! నాకు ఖాళీ వున్నప్పుడాతనికి హడావిడి రైల్వేలలో పనిమరీ ముమ్మరంగా వుండటంచేత కామ్‌సోమాల్ కుర్రవాళ్ళని ఏదోపనిచెప్పి తరుచు తీసుకుపోతున్నారు నన్ను చూడ్డానికి నిన్న జార్కీ వచ్చేడు తనవద్దవున్న వాళ్ళని తరచు పిలుస్తున్నారనీ, మనుష్యులు లేక తనపని మొండిపడుతూందనీ అతడంటారు

అగస్టు,23

నిన్ననేను వరండాలోంచి వెడుతూంటె మేనేజరు ఆఫీసుముందు పాంక్రాటోవ్‌తోనూ, మరొకరితోనూ కలిసి పావెల్ కనిపించేడు నేనువచ్చేసరికి పావెల్ మాటా వినిపించింది

"కూర్చున్న ముండాకొడుకుల్ని కాల్చిపారెయ్యాలంటాను 'నా ఆజ్ఞలు కాదనడానికి నువ్వెరవన్నాడు రైల్వే వంటచెరుకు కమిటీదట, ఇక్కడ మా ప్రసక్తేమీ లేదట ఇక్కడ పోగుబడ్డజనం అంతా అదేమాదిరి బటాచోర్‌లు" ఆవెనక ఒక్కవరుసన బూతులు పాంక్రాటోవ్ నన్నుచూసి పావెల్‌ను పొడిచేడు అతడు గిర్రున తిరిగిచూచేడు నన్ను చూడగనే వెర్రిమొగంవేసేడు ఇంక నా వేపు కూడా తిరిగిచూడకుండా వెళ్ళిపోయేడు మళ్ళీ కొన్నాళ్ళవరకూ ఇటుముఖంచూపడు బూతుల్ని సహించనని అతడెరుగు

అగస్టు,27

ఈవేళ బ్యూరో సమావేశం అయింది పరిస్థితులు చాల ఆందోళనకరంగా వున్నాయి అవన్నీ వివరాలు వ్రాయడం ఇప్పుడు సాధ్యంకాదు అకిమ్ ప్రాంతీయ మహాసభ నుంచి వచ్చినప్పటినుంచీ ఏదో దిగాలుగా వున్నాడు నిన్నటిరోజున ఆహార పదార్థాలు తెస్తున్న మరో రైలును పడగొట్టేరు ఇంకీ డైరీని వ్రాయగలుగుతాననుకోను ఇప్పటికే ఉండుండి వ్రాయడం జరుగుతూ వుంది కోర్చాగిన్ ఎప్పుడొస్తాడో మొన్న కనిపించి, తానూ, జార్కీ మరోముగ్గురూ కలిసి "కమ్యూన్" ప్రారంభించబోతున్నామంటూ చెప్పేడు

* * *

ఒకరోజున రైల్వేవర్కుషాపుల్లో పనిచేస్తుండగా పావెల్ ను రీటా ఫోన్‌లో పిలిచింది ఆనాటి సాయంకాలం ఆవిడకు పనేమీలేదు తాము చదువుతూ మధ్యలో వదిలి పెట్టిన పుస్తకాన్ని పూర్తిచేద్దాం రాగలవా అని అడిగింది

ఆమె యూనివర్సిటీవీధిలో కాపురంవుంటుంది కొంచెం చీకటిపడేవేళకి పావెల్ వెళ్ళేడు వీధిలో నుంచి చూస్తే పైనమేడమీద ఆమెగదిలో దీపం వెలుగు కనిపిస్తుంది గబగబా మెట్లు ఎక్కేసి, తలుపుతోసి లోపలఅడుగుపెట్టేడు

ఆమె మంచంమీద కామ్రేడ్సుని ఎవ్వరినీ కూర్చోనివ్వదు అల్లాంటిది ఇప్పుడు

సైనికదుస్తుల్లోవున్న ఒక పడుచువాడు దానిమీదపడుకునే వున్నాడు ఒక రివాల్వరు, కిట్ బాగ్, ఎర్రని నక్షత్రంకుట్టినటోపి ప్రక్కనేవున్న టేబిల్ మీద కనబడుతున్నాయి అతనిపక్కలో రీటా కూర్చుని కబుర్లుచెప్తూంది పావెల్‌నుచూడ గానే ఆమె ముఖం ఉద్దీప్తమయింది

పడుకునివున్న వ్యక్తికూడా అతనిని చూడగనే లేచి కూర్చున్నాడు రీటా వారిద్దరికీ పరిచయం చేయబోయింది

"పావెల్, ఈయన "

నూతనవ్యక్తి పావెల్‌తో కరచాలనంచేస్తూ తన పేరు తానే చెప్పుకొన్నాడు

"దావీద్ ఉస్తినోవిచ్ "

"తలంని తలంపుగా వచ్చేడు "

పావెల్ ఏవిధమైన ఉత్సాహమూ చూపలేదు దావీద్‌తో కరచాలనం చేసినా, ఎందుకు వచ్చేనా అన్నట్లు చూసేడు దావీద్ కోటుచేతిమీద నాలుగు చదరాలు కుట్టి వున్నాయి కంపెనీ కమాండరుగుర్తు అది దానిమీదనే పావెల్ చూపులున్నాయి

రీటా ఏదో చెప్పబోయింది కాని మధ్యలోనే పావెల్ అందుకున్నాడు

"ఈ వేళసాయంకాలం వార్ఫులవద్ద కలప ఎగుమతి పనివుంది తీరిక వుండదని చెప్పడానికే వచ్చేను నీకూ చుట్టం వచ్చేరు ఇంకపోతా క్రిందమిగిలినవాళ్ళంతా కనిపెట్టుకొని నిలబడ్డారు "

మారుమాటలకుకూడా వ్యవధి ఇవ్వకుండా అతడు వెళ్ళిపోయేడు గబగబ మెట్లుదిగడం వినిపించింది తలుపు వేసిన చప్పుడు మరల నిశ్శబ్దం

దావీద్ ఏమిటిది అన్నట్లు చూసేడు

"ఏదో గంద్రగోళంలోవున్నాడల్లేవుంది " అంది రీటా

దూరాన వంతెనవద్ద ఒక రైలుఇంజను బుసలుకొడుతూవుంది దాని ఊపిరితో పాటు మిణుగురులు గాలిలో ఎగురుతూ కొంతసేపు మిలమిలలాడి పొగలో అదృశ్యం అవుతున్నాయి

రేలింగుల్ని అనుకొని పావెల్ నిలబడివున్నాడు ఎదురుగా రైల్వేలైన్‌మీద సిగ్నల్ రంగుదీపాలు కన్నుగిలుపుతూంటే చూస్తూన్నాడు ఏవేవో ఆలోచనలు కొట్టుమిట్టా డుతున్నాయి

"రీటాకు మగడున్నాడంటే నాకు బాధేఏమిటి! తనకు మగడులేదని ఆమె ఎన్నడన్నా చెప్పిందా? మగడున్నాడు ఉంటేనేం? ఎందుకాబాధ? ఇదంతా వాంఛా రహితమైన శుద్ధ ప్రేమతప్ప వేరేమీకాదనుకున్నానుగా ఈ పరిస్థితి ఏలావచ్చింది "?

పావెల్ తననుతానే సవాలక్ష ప్రశ్న... సమాధానపరుచుకోచూసేడు

"అతడామె భర్త అవునో, కాదో దావీద్ ఉస్తినోవిచ్ ఆమె అన్నకావచ్చు

పినతండ్రి కావచ్చు అదే నిజం అయితే ఆయన విషయంలో చాలా అన్యాయం చేసే నన్నుమాటా నాకన్న అధముడు వేరేవుండడు ఆయన అన్నో, మగడో తెలుసుకోవడం పెద్దకష్టమేంకాదు అన్నో, పినతండ్రో అవుతాడు ఆయనతో అంత అసభ్యంగా

వ్యవహరించినందుకు సమాధానం ఏం చెప్తాను? లాభంలేదు ఇంక ఆమెను తరుచూ చూడడం తగ్గించాలి,"

ఇంజను గీపెట్టడంతో అతని ఆలోచనల కంతరాయం కలిగింది

"పొద్దుపోయింది ఇంటికి చేరుకోవడం మేలు

* * *

రైల్వే పనివారు నివసించేపేట సోలోమెంకాలో అయిదుగురు యువకులు ఒక చిన్న కమ్యూన్ ప్రారంభించేరు జార్కా, పావెల్ క్లావిసెక్ అనే జెక్‌యువకుడు, రైల్వేయార్డులలోని కామ్‌సోమాల్ సంస్థ కార్యదర్శి నికోలాయ్ ఓకునేవ్, ఛెకాలో పనిచేస్తున్న స్టెపాన్ ఆర్త్యుఖిన్ ఈ అయిదుగురూ కమ్యూనులో సభ్యులు

ఓ గది అద్దెకు తీసుకున్నారు మూడురోజులపాటు దానిని ఊడ్చి, కడిగి, వెల్ల వేసి శుభ్రంచేసేరు ఎన్ని నీళ్ళు మోశారో లెక్కలేదు

పడుకునేందుకు గడమంచాలు తయారుచేసుకొన్నారు పార్కులో రాలిన ఆకు సంచులలోతెచ్చి గోనెగుడ్డ సంచులలో కూరి పరుపులు కుట్టుకున్నారు గోడమీద పెట్రోవ్‌స్కీ పటం ఒకటీ, పెద్దమ్యాపూ తగిలించారు గది మెరిసిపోతూంది

కిటికీల మధ్య గోడనిచేరబెట్టి షెల్ఫు, దానినిండా పుస్తకాలు దేవాదారుగుల్లలు తెచ్చి వానిమీద కార్డుబోర్డు ముక్కలుకొట్టి కూర్చుందుకు కుర్చీపీటలుగా తయారు చేసుకున్నారు అల్లాంటిదే పెద్ద పెట్టెతెచ్చి చిన్నబీరువా చేసుకొన్నారు వేర్ హౌస్‌లో గుడ్డచిరిగిపోయిన బిలియర్డ్సు బల్లవొకటుంటే నలుగురూ సాయంపట్టి తెచ్చి గదిమధ్య పెట్టేరు పగటిపూట దానిని టేబుల్‌గా వుపయోగిస్తారు రాత్రి క్లావిసెక్ దానిమీద పడుకొంటాడు అయిదుగురూ తమ సామానులన్నీ తెచ్చేరు క్లావి సెక్ వాటన్నింటీనీ లిస్టువ్రాసేడు దాని నాతడు గదిలో వ్రేలగడతానన్నాడు కాని మిగతావాళ్లు అభ్యంతరం చెప్పేరు గదిలోవున్న సామానులన్నీ సమిష్టి ఆస్తియని ప్రకటించేరు సంపదలు, రేషన్లు, అప్పుడప్పుడూ, ఇళ్ళనుంచి వచ్చే సరుకులు అన్నింటినీ అంతా సమానంగా అనుభవించాల్సిందే ఇంక స్వంత ఆస్తి అనేదల్లా ఆయుధాలు ఒక్కటే ఎవరన్నా సమిష్టిహక్కును అతిక్రమించినా, మిత్రుల్ని మోసగించినా తక్షణం కమ్యూన్‌లోంచి తొలిగించాలని ఏకగ్రీవంగా నిర్ణయించేరు ఆ బహిష్కరణతోపాటు గదిలోంచి కూడా తరిమెయ్యాలని ఓకునేవూ, క్లావిసెకూ పట్టుపట్టేరు అదికూడా అమోదించబడింది

* * *

టెలిఫోను మోగింది జార్కా రిసీవరు నందుకొన్నాడు సెక్రటరీ ఆఫీసులో కామ్‌సోమాల్ కార్యకర్తలుచేరి గగ్గోలు చేస్తున్నారు

వాళ్ళని అదిలించేడు

"ఊరుకోండి ఏమీ వినిపించడంలేదు"

గొడవ కొంచెం తగ్గించి

"నువ్వా అల్లాగే ఇప్పుడే అజెండా ఏమిటి? మామూలుపాటే వార్పుల నుంచి వంటచెరుకు మోయడమేనా ? ఏమిటన్నావు? లేదు ఎక్కడికీ పంపలేదు ఇక్కడేవున్నాడు మాట్లాడాలా? ఒక్కక్షణం ఆగు "

జార్కో పావెల్‌ను రమ్మని సంజ్ఞచేసేడు

"ఉస్తిరోవిచ్ పిలుస్తూంది"

పావెల్ రిసీవరు నందుకొన్నాడు రీటాగొంతు వినబడింది

"టౌన్‌లో లేవనుకొన్నా ఈవేళ సాయంకాలం నాకు ఖాళీయే రాకూడదూ? మా అన్నయ్య వెళ్ళిపోయేడు టౌన్ మీదగా వెడుతూ, దార్లో నన్ను చూసిపోదామని దిగేడు రెండేళ్లు దాటిపోయింది ఒకరినొకరు చూసుకొని "

పావెల్ ఇంకేమీ వినలేదు ఆరోజుసాయంకాలం తానుచేసిన అవకతవకపనీ, వంతెనవద్ద ఆరోజురాత్రి తానుచేసిన ప్రతిజ్ఞా జ్ఞాపకంవచ్చేయి ఈవేళ సాయంకాలం ఆమెనుచూసి, ఇదేదో కడముట్టించాలి ప్రేమ ఎంతో బాధా, మనస్తాపమూ కలిగించింది

వీటన్నింటికీ ఇది సమయంకాదు

ఫోన్‌లో గొంతు పిలుస్తూంది

"వినబడ్డంలేదూ?"

"వినిపించకేం, వినిపిస్తూంది, అల్లాగే బ్యూరో మీటింగు పూర్తికాగానే అల్లావస్తా

* * *

ఓక్ చెక్కలతోచేసిన బరువైన ఆ టేబిల్‌ను రెండు చేతులతోనూ పట్టుకుని

పావెల్ ఎదురుగావున్న రీటా కళ్ళల్లోకి చూసేడు

తన మాటలకు ఆశ్చర్యంతో ఆమె కళ్ళార్పడం కనిపించింది కాగితం మీద పరుగులు వారుతున్న పెన్సిలు ఒక్కమారుగా నిలబడిపోయింది

"ఎంచేత?"

"తీరుబడి వుండటం లేదు నువ్వుమాత్రం ఎరగవూ? ఎంత ఇబ్బందిగావుందో? ఏం చెయ్యను తప్పదు మానుకోవలసిందే"

చివరమాటలలో మొదటి బిగువులేదని అతనికే అర్ధంఅయింది మనస్సులోనే విసుక్కున్నాడు

"ఎందుకీ నసుగుడు? సరాసరి ఎదుర్కోగల ధైర్యం లేదన్నమాట "

మనస్సు దృఢపరుచుకొని పుల్ల విరిచినట్లు మాట్లాడేసేడు

"అదీగాక, నీతోనే కొన్నాళ్ళనుంచి చెప్పాలనుకొంటున్నాను నువ్వుచెప్పే సమాధానాలు నాకేమీ అర్ధం కావడంలేదు సెగాల్ ఉన్నప్పుడు చదివిందేదో అంతే నీ దగ్గిర చదువు బుర్రకెక్కడం లేదు పాఠాలుకాంగనే టోకరేవ్దగ్గిరికెళ్ళి మళ్ళీ చెప్పించుకొంటున్నా తప్పునాదే ననుకో ఈ బుర్రసరిగ్గా పనిచెయ్యడం లేదు మరి కాస్త తెలివిగలవాణ్ణి చూసుకోవాలిసిందే "

ఆమె అతని ముఖంలోకి పరీక్షగాచూస్తుంది ఆమె చూపులనుంచి తప్పించు కోవాడానికై తలతిప్పుకొన్నాడు ఇంకా అనుమానం ఏమీలేకుండా చెప్పేసేడు

"ఇంకీ పాఠాలు సాగించడం శుష్కదండుగ "

అతడు లేచేడు కాలితోనెమ్మదిగా కుర్చీ పక్కకునెట్టేడు అతని ముఖాన కత్తివాటు వేస్తే నెత్తురు చుక్కలేదు తల వొంచుకొని టోపి నెత్తిన పెట్టుకొన్నాడు

"సరి, సెలవా? నీ పని చాలాసేపు పాడుచేసేను క్షమించు ఈ విషయం ఇదివరకే చెప్పేస్తే బాగుండిపోయేది చెప్పకపోవడం నాదేలోపం "

రీటా అనాలోచితంగానే కరస్పర్శచేసింది కాని, నిజానికి అతనిమాటల కామె నిస్తబ్ధురాలయిపోయింది

"పావెల్ నీదేం తప్పుకాదు నీకు అర్ధం అయ్యేలాగ పాఠం చెప్పలేకపోతే ఆ తప్పు నాది కాని "

పావెల్ ఎంతో బరువుగుండెతో గుమ్మంవేపుగానడిచేడు మెట్లక్రింద ఒక్కనిముషం నిలబడ్డాడు కాని, ఏం చెప్పేటందుకూ వేళదాటిపోయింది చెప్పిమాత్రం ఏం లాభం? ఎందుకూ చెప్పడం? ఆవిడ వేళాకోళంచేస్తే తల వ్రేల వేసుకుని రావడమేగా? ఉహు

* * *

శిథిలమైపోయిన రైలుపెట్టెలూ, ఇంజన్లూ సైడింగుల్లో చేరుకున్నాయి గాలిసుళ్ళు తిరుగుతూ కలప అడితీలలోని రంపపు పొట్టు తెచ్చి వాటి నిండా చల్లుతూంది

పట్టణం చుట్టూ అడవులు అడవులనిండా ఆర్లిక్ బందిపోటుమూక పగటి పూట చుట్టుప్రక్కలనున్న పల్లెల్లోనో, చిట్టడవుల్లోనో దాక్కుంటారు చీకటి పడగానే రైలు కట్ట వెంబడేచేరి, పట్టాలు పీకేస్తున్నారు ఆ పనికాస్తా చేసేసి మళ్ళీ మడుగుల్లోకి చేరుకుంటున్నారు

ఆ విధ్వంసక్రియల ఫలితంగా ఎన్నో ఇంజన్లు దొర్లి పోయేయి, పెట్టెలు తునాతునకలయేయి నిద్రలో వాళ్లు నిద్రలోనే పెట్టెలమధ్య చిక్కుకుని చచ్చిపోయేరు ఎంతో ధాన్యం, గోధుమ మట్టిపాలయింది

అలగ్జాండరు పుజూరేవ్స్కీ తన రెజిమెంటుతో ఈ దోపిడీ మూకల వెంటబడి విధీవిరామంలేకుండా మూడు జిల్లాలలో తరుముతున్నాడు ఒకటి రెండుమార్లు వాళ్ళఆచూకీ దొరికింది దెబ్బతీసేడు ఇంక ఆర్లిక్ తన జనాన్ని రెండు జిల్లాల నుంచి ఉపసంహరించుకోక తప్పింది కాదు ఇప్పుడు వాళ్ళోజిల్లాలో, కొంతభాగంలో మాత్రమే తమ దురంతాలు సాగించగలుగుతున్నారు

* * *

నగరంలో జీవితం మామూలుగానే జరిగిపోతూంది అయిదు మార్కెట్లూ జనసమ్మర్దంగా వుంటున్నాయి వాళ్ళందరి యావా ఒక్కటే సాధ్యమైనంత తక్కువ ఇచ్చి, వీలయినంత ఎక్కువ లాగెయ్యాలనే అంగుడిలేని అమిత లాభపరుల పని మహాజోరుగా వుంది నీతి న్యాయం ఏకోశానా ఎరగని కొందరు జనమధ్యంలో కలసిపోతున్నారు

ఎంతో ధైర్యంవుంటెతప్పు, చీకట్లో ఇక్కడి కెవరూరారు ఏకొట్టుమూలలో ఎవరు దాగివున్నారో, తరుచుగా ఇక్కడ రాత్రిళ్ళు హత్యలు జరుగుతున్నాయి పహరా వాళ్లు ఒంటరిగా రావడానికి భయపడి, నలుగురిని చేర్చుకొని వచ్చేసరికి అక్కడో శవం, రక్తపుకొల్లూ తప్ప మరేమీ కనబడవు

నగరంలో పెద్దకల్లోలానికి సన్నాహాలు సాగుతున్నాయి పల్లెలనుంచీ, దూరప్రదేశాలనుంచీ వచ్చి తుపాకులు చంకల్ని తగిలించుకొని తిరుగుతున్న జనానికి ఏదో కల్లోలం రాబోతూందనితెలుసు ధాన్యం వ్యాపారుల పేరుతో రైలుబళ్ళటాపుల మీదా, పెట్టెల మెట్లమీద నిలబడి ఏదోవిధంగా వచ్చిపడ్డావాళ్ళూ ఎరుగుదురు వాళ్ళు తమ మూటల్ని బజారుకు పట్టుకెళ్ళేదానికిబదులు, తాముఎరిగివున్న చిరునామాలకు తీసుకుపోయి అందిస్తున్నారు

వీళ్ళంతా ఎరుగుదురు కాని, కార్మికపేటలకీ తెలియదు బోల్షివిక్కులూ ఎరగరు వారికి తెలియకుండానే తుఫాను రేగుతూంది

నగరంలో ఏంజరుగుతూందో అయిదుగురు బోల్షివిక్కులకి మాత్రమే తెలుసు

కుట్రదారుల కేంద్రకమిటీ క్రింద షెపెటోవ్కాలో ఒక సంస్థ పనిచేస్తూంది దాంట్లో నలభైయ్యేడుగురు సభ్యులున్నారు వాళ్ళల్లో చాలమంది గతంలో విప్లవ విద్రోహ కార్యకలాపాలలో గట్టిగా పనిచేసినవాళ్ళే అయినా ఇంకేం చేస్తారులేయని 'ఛెకా' వాళ్ళని వదలివేసింది

ఫియోడోర్ జకరయ్ ఆరురోజులనుంచి తన ఆఫీసువదలి బయటకి రాలేదు నిద్రాహారాలులేవు నగరంలో జరుగుతున్న తిరుగుబాటు ప్రయత్నాలను గురించి తెలిసిన అయిదుగురు బోల్షివిక్కులలో అతడొకడు పెద్దపులి కోసం మాటువేసిన వేటగాడల్లే అతడు మంచిబిగువులో వున్నాడు గందరగోళం చెయ్యకూడదు హడావిడి పనికిరాదు అరవడానిక్కూడా వ్యవధి ఇవ్వకుండా పులిని హతమార్చెయ్యాలి అప్పుడుగాని ప్రశాంతంగా పనిచేసుకోవడం కుదరదు అంతవరకూ బెదురే కాని, ఆలోచన పులిని బెదరకొట్టెయ్యకూడదు ఈ మాదిరి జీవన్మరణ ఘట్టాలలో ఓర్పూ పట్టుదలా మాత్రమే విజయాన్ని సాధించి పెడతాయి

గడ్డుసమయం సమీపించింది రేపురాత్రి తిరుగుబాటు నడపాలని కుట్రదారులు నిర్ణయించుకున్నారు

కాని, ఆ రహస్యం ఎరగని బోల్షిక్కులు అయిదుగురూ తామే మొదటి దెబ్బతియ్యాలని నిర్ణయించుకొన్నారు తిరుగుబాటుకు సమయం రేపని వాళ్ళనుకొంటే దెబ్బతీయడానికి సమయం నేడేనని వీళ్ళు నిశ్చయించుకొన్నారు

ఆ రోజు సాయకాలం వేళ రైల్వేయార్డులోంచి సాయుధ రైలు చడీచప్పుడూ లేకుండా బయటకు వచ్చింది మళ్ళీ తలుపులు యధాపూర్వంగా మూసుకొన్నాయి

రహస్యభాషలో టెలిగ్రాములు ఉరకలువేసేయి వెంటనే ఎక్కడివాళ్ళక్కడ హెచ్చరికగా నిలబడ్డారు

అకిమ్ జార్క్యూకూ టెలిఫోన్ చేసేడు

"సమావేశం పూర్తయిందా? ఇక్కడ మీటింగొకటుంది జిల్లాకమిటీ సెక్రటరీని తీసుకొని వెంటనే రా వంటచెరుకు సమస్య మరీ గొడవగావుంది వివరాలు ఇక్కడి కొచ్చేక మాట్లాడుకొందాం "

"ఈ వంట చెరుకుసమస్య మన ప్రాణాలుతీస్తుందా"ని జార్క్యూ విసుకున్నాడు

లిట్కే కార్యదర్శి లిద్దరినీ యమస్పీడులో హెడ్క్వార్టర్సుకి తీసుకెళ్ళి వదిలేడు ఆఫీసులోకి వెళ్ళేకగాని వంటచెరుకును గురించి మాట్లాడేందుకు తమరిని పిలువలేదని వాళ్ళకి అర్థం కాదు

ఆఫీసు మేనేజరు టేబిల్మీద మరతుపాకీ ఒకటి అమర్చివుంది స్పెషల్ సైన్యానికి చెందినవాళ్ళిద్దరు దాని సరంజామా అంతా చూస్తున్నారు టౌన్ పార్టీనుంచీ కామ్సోమాల్ సంస్థలనుంచీ వచ్చినవాళ్ళు వరండాల చుట్టూ నిశ్శబ్దంగా నిలబడి కాపలా కాస్తున్నారు ఆఫీసులో గుబెర్నియా కమిటీ బ్యూరోసమావేశం అప్పుడే ముగిసింది

గదిలోంచి వీధిలోకి రెండుఫీల్డ్ టెలిఫోన్ తీగలు వేసి వున్నాయి వానిమీదుగా గదిలోంచి లోస్థాయిలో సంభాషణ సాగుతూంది గదిలో ఆకిమ్, రీటా, మిఖైలో లున్నారు యుద్ధరంగంలో రాజకీయ సలహాదారుగా పనిచేసినప్పుడు వేసిన యూనిఫారంలోవుంది రీటా తలని సైనికులటోపి ఖాకీ దుస్తులు చర్మపుకోటు బెల్టు నుంచి మౌజరు

మీటింగ్‌హాలులో అప్పటికే చాలామంది చేరేరు కిటికీలకు దట్టమైన కాన్వాసు గుడ్డతెరలు బిగించేరు ఈపనికి రప్పించబడిన బోల్షివిక్కులు ప్రశాంతంగా చుట్టలు కాల్చుకుంటూ కబుర్లు చెప్పుకుంటున్నారు మామూలు డ్రిల్లుకు ఇంత రహస్యం ఏమిటని వాళ్ళ ఆశ్చర్యం ఇది నిజమైన హెచ్చరికేననేది ఎవరికీ తెలియదు స్పెషల్ దళాలలో క్రమశిక్షణ పద్ధతులు అలవాటు చేసేటందుకు ఈ హడావిడి అంతా చేస్తున్నారని వాళ్ళవూహ

"ఏవోపెద్ద ఏర్పాట్లే జరుగుతున్నయ్యే" అన్నాడు పావెల్, దుబోవ్‌తో దుబోవ్ కిటికీలో ఎవరో అమ్మాయి ప్రక్కన కూర్చునివున్నాడు ఆమెనాతడు రెండు రోజుల క్రితం జార్కా ఇంటి వద్ద చూసిన జ్ఞాపకం

దుబావా నవ్వుతూ పావెల్ భుజంతట్టేడు

"ఏం భయంవేస్తుందా? భయంలేదులే యుద్ధం ఎలాచెయ్యాల్లో మేము నేర్పుతాం ఈవిణ్ణి ఎరుగుదువా? ఎరగవు ఈవిడపేరు అన్నా ఇంటిపేరు తెలియదు కాని, అవిడ వుద్యోగం తెలుసు ప్రచారకేంద్ర కార్యాలయంలో ఆందోళనశాఖ ఈమె చేతిలో నడుస్తుంది"

ముఖంమీద పడుతున్న ముంగురులు వెనక్కి తోసుకొంటూ అన్నా పావెల్ వంక ఆశ్చర్యంగా చూసింది కొర్చాగిన్ ఆమెవంక పరీక్షగా చూసేడు ఒక్క నిముషం ఇద్దరూ ఒకరినొకరు రెప్పవేయకుండా చూసుకొన్నాడు

మరతుపాకీ పీటమీద గుబెర్నియా కార్యవర్గాధ్యక్షుడు ఎక్కి నిలబడి, చేయిఎత్తేడు అంతా నిశ్శబ్దం అయింది కుట్ర వివరాలు వెల్లడించి ఎలా ఎదుర్కోవాలో చెప్పాడు

కమ్యూనిస్టు పటాలాలు సైనిక పాఠశాల యూనిట్లతోనూ, ఛెకా దళాలతోనూ కలిసి పని ప్రారంభిస్తాయి సైనిక పాఠశాల యూనిట్లు అప్పుడే తమపనిమీద వెళ్లిపోయేయి ఇప్పుడింక మీదీవంతు పదిహేను నిముషాలలో ఆయుధాలు తీసుకొని వరుసలో నిలబడాలి కామ్రేడ్ జకరయ్ ఈ పనిలో నాయకత్వం వహిస్తాడు యూనిట్ల నాయకులు ఆయన ఆజ్ఞలను పాటించాలి పరిస్థితులు ఎంత క్లిష్టంగావున్నాయో మీకు నేను వేరే చెప్పనక్కర్లేదు రేపటి తిరుగుబాటును ఈవేళే అణిచెయ్యాలి"

ఒక్క పావుగంటలో వారంతా ఆయుధాలతో సహా స్కూలుముంగిట బారుతీరి నిలబడ్డారు

మూడువందలమంది నిశ్శబ్దంగావున్న నగరవీధులలోకి కదిలేరు

ల్వోవ్‌స్కాయ్యావీధిలో దికాయాకెదురుగా పటాలం దళాలుగా విడిపో...ంది ఇదే వారి కార్యరంగం

వారు నిశ్శబ్దంగా అక్కడున్న భవానాలను చుట్టుముట్టేరు

కుట్రదారుల ప్రధానకార్యాలయం మీద మొట్ట మొదట దెబ్బతీసేరు కొద్దిసేపట్లోనే ఖైదీలూ, కాగితాల కావిళ్ళూ స్పెషల్ డిపార్టుమెంటుగుమ్మంలో హాజరుపెట్టబడ్డాయి

దికాయావీధి 11వ నెంబరుఇంట్లో జుబెర్టు అనే అతడువుంటున్నాడు తిరుగుబాటు వ్యవహారాలలో అతడు చాల ప్రముఖపాత్ర వహిస్తున్నాడని 'ఛెకా'కు వచ్చిన సమాచారం వల్ల తెలిసింది పోడోల్ ప్రాంతంలో పని చేయవలసిన ఆఫీసర్ల పట్టిక అతనివద్దనే వుందట

సీనియర్ లిట్కే అతనిని పట్టుకోవడానికి స్వయంగా దికాయావీధికి వచ్చేడు జుబెర్టు నివసిస్తున్నవాటా కిటికీలు తోటలోకివున్నాయి తోటగోడ ఆవలే సన్యాసినుల మఠం ఆ వేళప్పుడు జుబెర్టు ఇంటి వద్దలేడు ఆ రోజంతా కనబడనేలేదని ఇరుగు పొరుగు వాళ్లు అన్నారు సోదా చేసేరు వాళ్ళకి కావలసిన పేర్లూ, చిరునామాలూ దొరికేయి ఒకమూల పెట్టెనిండా చేతిబాంబులు కనబడ్డాయి తన మనుష్యుల్ని గదిలో రహస్యంగావుంచి, దొరికిన కాగితాలు పరీక్షించడం కోసం ఒక్కగడియ గదిలో నిలబడ్డాడు

ఆ రాత్రి రాత్రంతా సోదాలు జరుగుతూనేవున్నాయి గృహకమిటీ రిజిస్టర్లలో పేర్లుకనబడనివారూ, అనుమానకరమైన పత్రాలున్నవారూ, ఆయుధాలున్నవారూ వందలకొద్ది మందిని అరెస్టు చేసేరు వారందరినీ ఛెకా ఆఫీసులో విచారణ చేస్తున్నారు

ఒకటి రెండుచోట్ల కుట్రదారులు ఎదుర్కొన్నారు ఝిల్యాన్‌స్కాయా వీధిలో సోదాకివెళ్ళినప్పుడు అంటన్‌లెబదేవ్‌ను ఒకడు ముఖాముఖీ కాల్చివేసేడు

సోలోమంకా బెటాలియన్‌లో ఆ రాత్రి అయిదుగురు చచ్చిపోయారు ఆరితేరిన కమ్యూనిస్టు యోధుడు జాన్‌లిట్కే మరణం 'ఛెకా'కు చాల నష్టకరం

అయితేనేం విద్రోహుల తిరుగుబాటు మొగ్గలోనే తుంచివేయబడింది

ఆ రాత్రే షెపెటోవ్కాలో ఫాదర్‌వాసిలీ ఇద్దరు కూతుళ్ళతో సహా ఎరెస్టు అయ్యేడు

పరిస్థితులు కొంచెం శాంతపడ్డాయనుకొంటే మరోప్రమాదం ముంచుకొచ్చింది రైల్వేల మీద నడక స్తంభించిపోయింది అంటే నగరంలో తిండి దొరకదు శీతాకాలం వస్తూంది ఆచలిలో మంటవేసుకోవాలంటే ఇంత కర్రపుల్ల అయినా దొరకదు

పొయ్యిలోకీ, పొయ్యిమీదికీ ఇదే ఇప్పుడు అత్యవసరంగా కావాలి

# ప్రకరణం 2

జకరయ్ నోట్లోంచి పైప్‌తీసి, నుసి దులిపేడు నిప్పు ఆరిపోయింది

గుబెర్నియా కార్యవర్గం సమావేశం జరుగుతుంది ఛైర్మనూ, సభ్యులూ కాలుస్తున్న చుట్టపొగ గది అంతా చుట్టుకుపోయింది ఆ పొగలో గదిలోకూర్చున్న వాళ్ళ మొఖాలుకూడా సరిగ్గా కనబడ్డంలేదు

ఆయన తన ఎదురుగా వున్న కాగితాలబొత్తి నోమారు తిరగేసి, మళ్ళీ ఉపన్యాసం ప్రారంభించేడు

జకరయ్ పైప్‌ను చిటికెనవేలితో గిలికి బూడిద పారపోసేడు చివరకు తోకరేవ్ నిశ్శబ్దాన్ని ఛేధించేడు

"అనవసరంగా కబుర్లు ఎందుకు ? రైల్వే వంటచెరుకు సంఘం వద్ద వంట చెరకులేదు ఇక వుండదు అంతేనా?"

బట్టతల ఆయన భుజాలు కుదుపుకున్నాడు

"క్షమించు, కామ్రేడ్! మేమయితే వంటచెరుకు లాట్లుపెట్టేం కాని, తెచ్చేందుకు మార్గం " కాని మాట పూర్తిచేయలేకపోయేడు జేబురుమాలుతో బట్టతల తుడుచుకొన్నాడు మళ్ళీ దానిని జేబులోపెట్టాలని తడుములాడి, చివరకు తన కాగితాలమీద పడేసేడు

ఒకమూలగా కూర్చున్న డెనెర్కో ప్రశ్నించేడు

ఆ కుట్రదారులతో చేరిన నిపుణుల్ని అరెస్టు చేసి చాల రోజులయిందిగదా, ఇన్నాళ్ళూ ఏం చేస్తున్నారు? వంటచెరుకు తీసుకురావడానికై మీరు చేసిన పనేమిటి?"

ఎవరికివారే నిశ్శబ్దంగా కూర్చుని ఆలోచనలో పడ్డారు

మరల జకరయ్యే ప్రారంభించేడు

"కామ్రేడ్స్! ఇప్పుడున్న దారి ఒక్కటే ఈ మూడు నెలలలోపున స్టేషను నుంచి కలపలాట్ల వరకూ ఏడు వెర్స్టల దూరమూ సన్నరైలుదారి వెయ్యాలి అందులో మొదటి భాగం ఆరువారాలలో పూర్తి చెయ్యాలి గడిచిన వారం రోజుల నుంచీ ఇదే ఆలోచిస్తున్నాను మనకి మూడు వందల ఏభయిమంది పనివాళ్ళూ, ఇద్దరు ఇంజనీర్లూ కావలసివుంటారు పుష్చా వోదిక్సాలో కావలసినన్ని రైలు పట్టాలున్నాయి ఏడు ఇంజన్లున్నాయి వేర్‌హౌసులలోంచి కామ్‌సోమాల్స్ వాటన్నింటినీ బయటకి తీసేరు యుద్ధానికి పూర్వం పుష్చా వోదిత్సా నుంచి పట్టణంలోకి రైలుబాట కలపాలనే ప్రయత్నం వుండేది ఉన్న చిక్కల్లా ఒక్కటే, బోయార్కాలో పనివాళ్ళు బసచేసేటందుకు చోటులేదు ఉన్నగుడిసెలు కూలిపోయేయి పదిహేనేసిరోజులకో జట్టు చొప్పున అక్కడికి పనివాళ్ళని పంపాలి అంతకుమించి ఏకబిగిని ఎవడూ నిలబడలేదు ఆకిమ్! కామ్‌సోమాల్స్‌ని పంపుదామా?"

తన ప్రశ్నకి సమాధానం కోసం కూడా ఎదురు చూడకుండానే అతడు తన ఉపన్యాసం కొనసాగించేడు

"కామ్‌సోమాల్ ఎంతమంది వుంటే అంతమందినీ వెంటనే అక్కడికి పంపాలి సోల్‌మెంకా కామ్‌సోమాల్ వుంది పట్టణంలో కొంద్దరున్నారు పని చాలా చాలా కష్టం సందేహంలేదు కాని, ప్రమాదం ఎంత భయంకరంగా ఉంటుందో తెలియచెప్తే వాళ్ళు తప్పకవస్తారు చేస్తారు నాకా నమ్మకం వుంది"

నమ్మకంలేనట్లు తలతిప్పేడు రైల్వే అధికారి

జకరయ్ మధ్యలోనే గయ్‌మన్నాడు

"ఆంద్రీవాసిలీవిచ్! వంటచెరుకును గురించి ఏం చెయ్యాలాయని నువ్విదివరకే ఆలోచించివుండాలిసింది కాని నీకా తీరికలేకపోయింది ఇప్పుడు తప్పదు ఆ రైలు దారి వేసితీరాల్సిందే చేతులు ముడుచుకు కూర్చుని చలిలోబిగిసి చావదలచుకోలేదు ఏమంటావు,"

* * *

కావలసిన పనిముట్లతో పెట్టెలన్నీ రైలుకెక్కించేరు జనం ఎక్కుతున్నారు సన్నని తుంపరపడుతూంది రీటా తొడిగిన తోలుచొక్కామీద స్వచ్ఛమైన వర్షపు బిందువులు జారిపోతున్నాయి

అమె తోకరేవ్‌తో కరచాలనం చేసి సన్నని గొంతుతో వీడ్కోలు ఇచ్చింది

"పని పూర్తిచేసుకురా"

ఆ ముసలివాడామెనెంతో ఆపేక్షగా చూసేడు

* * *

వర్షం ముఖానకొడుతుంది నీటితో నిండిన నీలిరంగు మబ్బులు భూమిమీద పాకుతున్నాయన్నంత దిగువన కదులుతున్నాయి ఆకు రాలిపోయి చెట్లన్నీ మోళ్ళలా వున్నాయి

అడవి మధ్యన దిక్కులేనిదానిలాగ స్టేషను వుంది గూడ్సుప్లాట్ ఫారమ్ నుంచి అడవిలోకి కొత్తగా తవ్విపోసిన మట్టిగట్టు నల్లగా కనిపిస్తూంది ఆ గట్టుకు ఇరువేపులా జనం చీమలలాగ చేరి పని చేస్తున్నారు

స్టేషనుకు అంతదూరాన శిధిలమై పోయిన ఇల్లుఒకటి కనబడుతుంది లాక్కుపోవడానికి వీలయినన్నిటినీ ఇదివరకే లాక్కుపోయేరు

కూలిపోయిన వసారామూలని వంటశాలపెట్టేరు తెల్లవారేసరికి ఇంత మరుగుతున్న టీ ఇస్తారు అది తాగి పనిలోకి వెడతారు ఉడకపెట్టిన దుంపలూ, ఉక్కుముక్కలా బిగిసిపోయిన నల్లనిరొట్టె రోజు రోజూ తినలేక నోరుచచ్చిపోతూంది ·

సూపరింటెండెంటు వలేరియన్ నికోడిమోవిచ్ పాటోష్కినూ, టెక్నీషియన్ వకులెంకోలు ఇద్దరూ స్టేషన్‌మాస్టర్ ఇంటివద్ద మకాం పెట్టేరు

పని ప్రారంభం అయిన ఓ వారం రోజులకి మొట్టమొదటిమారు మహాకష్టం వచ్చిపడింది రాత్రిబండిలో రావలసిన రొట్టెలు రాలేదు

వార్త వినగానే జకరయ్ మండిపడ్డాడు

“ఈవేళరాత్రి లిట్కేద్వారా కారులో రొట్టెపంపుతాను అతడు దారి ఎరుగునులే తెల్లవారేసరికి తెచ్చి ఇస్తాడు ”

తెల్లవారేసరికి రొట్టెలబస్తాలు వేసుకొని కారు స్టేషన్ ముందు హాజరయింది రాత్రి తెల్లవార్లూ నిద్రలేకపోవడంతో కళ్ళు మూసుకుపోతూంటే లిట్కే అతి అలసటగా కారుదిగేడు

రైలుబాట నిర్మాణానికి అనేక ఆటంకాల నెదుర్కోవలసివస్తూంది పట్టాల క్రింద వెయ్యడానికి స్లీపర్లు లేవని రైల్వే శాఖవారు ప్రకటించేరు పట్టాలనూ పెట్టెల్ని బాట వేస్తున్న చోటికి తీసుకెళ్ళడానికి తమవద్ద బళ్ళూ, లారీలూ ఏవీలేవని పట్టణాధికారులు తెలియపరిచేరు

మరునాడుదయమే తోకరేవ్, దుబావా, క్లావిసెక్‌లు పట్టణం వెళ్ళేరు ఇంజన్లను మరమ్మతుచేసి, పట్టాలు త్వరగా తెచ్చేటందుకని తమతో ఓ అరడజను మందిని వెంటబెట్టుకు వెళ్ళేరు క్లావిసెక్ రొట్టెలపనివాడు కనక అతనిని పనివాళ్ళకి రొట్టెల సప్లయి బాధ్యత ఇచ్చి పంపేరు మిగతా వాళ్ళంతా వుష్కా వోదిత్సా వెళ్ళేరు.

ఇక్కడ నిర్మాణ ప్రదేశంలో వర్షం విధీవిరామం లేకుండా ఒక్కలా కురుస్తూనేవుంది

పావెల్ కోర్చాగిన్ బురదలో కూరుకుపోయిన పాదాన్ని అతికష్టంమీద లాక్కున్నాడు కాలికి చల్లగా తగిలింది బూట్ మడమజారిపోయిందనుకొన్నాడు అదివరకే జోళ్లు అరిగి బొత్తలుపడి పనిలో చాల బాధ కలుగుతూంది అవి ఆరడం అంటూలేదు అడుగేసేసరికి లతలతలాడుతున్నాయి ఇప్పుడు మడమే వూడిపోయింది

లైన్‌మన్ భార్య ఓదార్క వంటవానికి సహాయంగా వుంటుంది పావెల్ వెళ్ళేసరికి బీట్ దుంపలు తరుగుతూంది ఓదార్కా ప్రౌఢవయస్క స్థూలశరీరం మంచిబలిష్ఠురాలు అవిడచేతిలోని కత్తి మహావేగంతో ఆడుతూంటే, రెండోవేపున తరిగిన ముక్కలు చిన్నగుట్ట పడిపోతున్నాయి

పావెల్ రాకను ఓరగంట గమనించి ఆమె కట్టెవిరిచినట్లు అనేసింది

"తిండికోసం వచ్చేవేమో ఇంకా వేళకాలేదు అలా పని ఎగకొట్టి వచ్చినందుకు సిగ్గులేదూ? పొయ్యిమీదినుంచి ఆ కాళ్లుతియ్యి ఇది వంటశాల అనుకున్నావా, నీళ్ళగది అనుకున్నావా"?

వంటవాడూ గదిలోకి వచ్చేడు

వేళకానివేళ తానువంట గదికెందుకు వచ్చేడో సమాధానం చెప్పుకొన్నాడు "దీనిదుంపతెగ! ఈ బూటు చిరిగిపోయింది "

వంట అతడు చిరిగిపోయిన బూట్ పరీక్షించి ఓదార్కా వేపుచూపేడు

"ఆమె మగడు జోళ్లుకుట్టగలడు వెళ్ళిబాగుచేయించుకో లేకపోతే లాభం లేదు జోడులేందే ఒక్కఘుడియ జరగదు "

ఆ సలహా విని ఓదార్కా ఈమారు పావెల్‌ను పరిశీలనగా చూసింది మనిషిని తప్పుఅర్థం చేసుకొన్నానని గ్రహించింది

నిర్మొహమాటంగా తనతప్పు వొప్పుకుంది

"వట్టి త్రిపాదిగాడివనుకొన్నా"

తనకు కోపం రాలేదన్నట్లు పావెల్ చిరునవ్వు నవ్వేడు ఓదార్కా అతని బూట్ చేతతీసుకొని పరీక్షగా చూసింది

"దీనికి మాసికవేసి లాభంలేదు అయితేనేం, వుండుచెప్తా మా ఇంట్లో పాతజోడు ఒకటి పడుంది అదిస్తా ఈ బూట్‌మీద తొడుక్కో, కాలునెప్పివుట్టదు వట్టికాలితో తిరగబోకు నిష్కారణం చచ్చిపోతావు మంచుకురిసే రోజులు వచ్చేయి "

ఓదార్కా తన చిరాకునంతనూ మరచిపోయింది కత్తి క్రింద పెట్టి, హడావిడిగా ఇంటికి వెళ్ళి పాతఛడావుజోడూ, పొడుగుపాటి గుడ్డపీలికా తీసుకొచ్చింది

ఆమె తెచ్చినగుడ్డ కాలికి చుట్టుకొని ఛడావుతొడిగేసరికి ప్రాణం హాయి అని పించింది పావెల్ కృతజ్ఞత దీపించే చూపులతో ఓదార్కాను అభినందించేడు

తోకరవ్ నగరం నుంచి ధుమధుమలాడుతూవచ్చేడు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు ముఖ్యమైన వారిని ఖోల్యానా గదికి పిలిచేడు దుర్వార్త వారి చెవిని వేసేడు

అతని కంఠం ఖంగుఖంగుమంది చూపులు నిశితమైనాయి

"ఈ వేళనే మనం సమావేశాలు జరపాలి పార్టీ సభ్యులందరికీ కబురందించండి మనం రేపటినుంచి పనిలో దిగుదాం పార్టీ సభ్యులు కానివాళ్ళని వెళ్ళిపొమ్మందాం మిగతా అందరం వుందాం ఇదిగో గుబెర్నియా కమిటీతీర్మానం" తోకరవ్ చేతిలోని కాగితాన్ని పాంక్రోటోవ్ తీసుకొని మడతవిప్పేడు అతని వెనకనే నిలబడ్డ పావెల్ కొర్చాగిన్ పైకి చదివేసేడు

"అత్యవసర పరిస్థితులదృష్ట్యా కామ్‌సోమాల్ సభ్యులంతా పనికొనసాగించ వలసిందే వంటచెరుకు బళ్ళకెక్కించి వంపేవరకు వారక్కడే వుండాలి

(సం.) రీటా ఉస్తినోవిచ్.

(గుబెర్నియాకమిటీ కార్యదర్శి స్థానే)

వంటవసారా జనంతో కిక్కిరిసిపోయింది ఆ కాస్తప్రదేశంలో నూటరవైమంది నిలుచున్నారు గోడల్ని వొత్తుకొని, బల్లలెక్కి, కిటికి బొరియల్లో ఎక్కడ కాస్తచోటు దొరికితే అక్కడల్లా నిలబడ్డారు

పాంక్రాటోవ్ సమావేశాన్ని ప్రారంభించేడు తోకరేవ్ కొద్ది సేపు మాట్లాడేడు అతడు చేసిన ప్రకటన సభలో దిగ్భ్రమ కలిగించింది

"కమ్యూనిస్టులూ, కామ్‌సోమాల్సూ పనివదలి వెళ్ళేరు "

దానికి తిరుగులేదన్నట్లాతడు చేయివూపేడు ఆ చేయి వూపులో ఇంటికి తిరిగి పోవడం కోసం పెట్టుకొన్న ఆశలన్నీ తుడుచుకుపోయేయి

కొద్దిక్షణాలసేపు పెద్ద రణగణధ్వని అసలే మసకగావున్న గుడ్డిదీపపు వెలుతురు జనం కదిలికతో అసలే కనబడకుండా పోయింది కనుచీకట్లో గలభా మరింత ఎక్కువయింది ప్రతివారికీ 'ఇంటి'మీద చూపువారింది ఇంక ఒక్క క్షణం ఈ కష్టాలు తట్టుకోలేము అనేసేరు కొద్దిమంది ఆలోచనలోపడ్డారు కాని పనివొదిలిపోతానని బయటపడ్డవాడు ఒక్కడే

ఒక మూలనుంచి ఎవ్వరో బండబూతుల ఆసరాతో తాను ఇంటికి పోతాననే భావాన్ని ప్రకటించాడు

"ఉరిపెట్టుకు చావమనండి నేనిక్కడింక ఒక్కరోజు కూడా వుండేదిలేదు తప్పుచేసినవాడిచేత కఠినమైన పని చేయిస్తారు దానికిఅర్థం వుంది కాని, మేంచేసిన నేరం ఏమిటి? ఇంతవరకు వుండడమే మా తెలివితక్కువ ఇప్పటికేవచ్చి రెండువారాలయింది చాలు కూర్చుని తీర్మానాలుచేసే వారెవరో వారినేవచ్చి పనిచెయ్యిమనండి ఈ బురదలో మగ్గి పోవాలనుకొనేవారెవరన్నా వుంటే వుండండి నాకు మాత్రం సాధ్యం కాదు రేపు వెళ్ళిపోయేదే "

ఓ కునేవ్ వెనకనే ఆ మాటలు వినబడ్డాయి ఎవరో చూద్దామని అతడు అగ్గిపుల్లగీసేడు క్షణకాలం ఆ వెలుతురులో కోపోద్దీప్తమైన ముఖమూ, ఆవేశంతో తెరిచిననోరూ కనబడ్డాయి గుర్తు తెలిసింది గుబెర్నియా ఆహారశాఖలో గుమాస్తా కొడుకు

"ఏం? ఎవరని చూసుకుంటున్నారా? నాకేం భయం లేదు దొంగతనం ఏమి చెయ్యలేదు "

అగ్గిపుల్ల అరిపోయింది పాంక్రాటోవ్ లేచేడు

"ఏమిటా మాట? పార్టీ బాధ్యతను కఠినరకం అనే పెద్దమనిషి ఎవరయ్యా?" అతడా గుడ్డివెలుతురులోనే ప్రథమ శ్రేణిలో నిలబడ్డ వారిముఖాలను పరీక్షించడానికి విఫలప్రయత్నం చేసేడు

"లేదు కామ్రేడ్స్ !మళ్ళీ పట్నం పోయేటందుకు అవకాశంలేదు మనపని ఇక్కడేవుంది మనంవెళ్ళిపోయేమా జనం అంతా చలికి బిగుసుకుచచ్చిపోతారు ఈపని నెంత త్వరగా పూర్తిచేస్తే అంతత్వరగా ఇళ్ళకిపోతాం వెనుకనుంచి మాట్లాడిన ఆయనమాదిరిగా పారిపోవడం మన ఆశయాలకు విరుద్ధం క్రమశిక్షణకు భంగకర మూను "

పాంక్రాటోవ్ అసలు దీర్ఘోపన్యాసాలు చేయగలవాడుకాదు కాని, అతని ఈ చిన్న వుపన్యాసాన్ని కూడా వెనుకనుంచి వినవస్తున్న గొంతుకే అడ్డుకొట్టింది "పార్టీ సభ్యులుకానివారు పోవొచ్చు కదా?"

"నిరభ్యంతరంగా."

పొట్టికోటు తొడుక్కున్న ఒక కుర్రాడు జనాన్ని వొత్తిగించుకుంటూ ముందుకు వచ్చేడు కామ్‌సోమాల్ కార్డు ఒకటి గదిమూలనుంచి ఎగిరివచ్చి, పాంక్రాటోవ్ గుండె లకు తగిలి బల్లమీద పడింది

"ఇదిగో నీకార్డు నువ్విచ్చే ఓ అట్టముక్కకోసం నా ఆరోగ్యం చెడగొట్టు కోవడంలేదు "

చివరిమాటలను మింగేస్తూ నాలుగు దిక్కులనుంచీ కుపిత కంఠాలులేచేయి

"ఏమనుకొంటున్నావు, అలా గిరాటు వేస్తున్నావు?"

"ద్రోహపువెధవ "

"కామ్‌సోమాల్ అంటే గార్లో, బూర్లో అనుకున్నాడు

"పొమ్మవండి "

"ఏడీ ఎక్కడున్నాడు, ఈ పేనుగాడు?"

అతడు తలవంచుకొని గదిలోంచి వెళ్ళిపోయేడు కుష్ఠువానిని చూచి అసహ్యించుకొన్నట్లు అతనికంతా దారి ఇచ్చి పక్కకు తప్పుకొన్నారు అతడు వెళ్ళిపోయేక తలుపు జేరవేసేరు

అతడు పారవేసిపోయిన పార్టీ కార్డును పాంక్రాటోవ్ తీసి దీపం బుడ్డికి ముట్టించేడు

అట్టకు నిప్పుముట్టుకొని, మెలికలు చుట్టుకుపోతూ కాలిపోయింది

అడవిలో తుపాకీ చప్పుడు ప్రతిధ్వనించింది ఒక్క రౌతు శిథిలగృహం పక్కనుంచి అడవిలోకి గుర్రాన్ని పరుగెత్తించేడు ఒక క్షణం తర్వాత శిధిలగృహం లోపలినుంచి జనం పరుగెత్తుకొంటూ వచ్చేరు ఎవరో తలుపుగొళ్ళెంలో దోపివున్న కర్రముక్కచూసేరు దానికో కాగితం చుట్టివుంది అగ్గిపుల్ల గీసేరు గాలికి ఆరిపోకుండా చేయి అడ్డంపెట్టి ఆ వెలుతురులో కాగితంముక్కను చదివేరు

"లేచిపోండి ఇంటికి తిరిగపోండి లేదా, అందరినీ కాల్చిపారేస్తాం రేపు రాత్రిలోపు లేచిపోవాలి అటామన్ చెస్నోక్ "

చెస్నోక్ అర్లిక్ బందిపోటు మురావాడు

రీటా బల్లమీద ఆమె డైరీ తెరిచి పెట్టుక్కూర్చుంది

**డిసెంబరు, 2**

ఈవేళనే మొట్టమొదటి పర్యాయం మంచుపడింది పింజమంచు చాలతీవ్రంగా పడింది మెట్లమీద వ్యాచెస్లావ్ ఓల్షిన్‌స్కీ ఎదురయ్యేడు ఇద్దరం వీధిషికారు బయలుదేరేం

"మంచుపడ్డరోజున నాకెంతో హాయిగావుంటుంది ఇల్లాగ పింజమంచు పడుతూంటే మరీ సరదాగా వుంటుంది కదూ "

"నా ఆలోచనలన్నీ బోయార్కామీదనే వున్నాయి అందుచేతనే మంచూ, పింజమంచూ నాకు సరదాగా తోచడంలేదు పైగా ఎంతోబాధ అనిపిస్తూంది అమాటే చెప్పేను కారణంతోసహా

"యుద్ధకాలంలో ఆనందం, సరదా అన్నీ చేయవలసిందే కాని, జీవితం అలా సాగదు దుఃఖం బాధ మొదలయినవన్నీ యుద్ధం జరుగుతున్న అగ్రశ్రేణికి మాత్రమే పరిమితం అక్కడ మృత్యువు తాండవిస్తూంటుంది అయినా అక్కడ కూడా జనం నవ్వుతూనే వుంటారు యుద్ధరంగానికి వెలుపల అన్నీ మామూలుగా జరిగిపోతూనే వుంటాయి జనం

నవ్వుతారు ఏడుస్తారు ఆనందిస్తారు బాధలు పడతారు ప్రేమకలాపాలు సాగిస్తారు ఏడుస్తారు వినోదిస్తారు హుషారు పడతారు "

ఓల్షిన్‌స్కీ మాటలతో ఎగతాళీ, అవహాస్యమూ ఎక్కడాలేదు ఆయన విదేశాంగశాఖలో ఉద్యోగి 1917 నుంచీ పార్టీలో వున్నవాడు శుభ్రమైన బట్టలు వేస్తాడు

నున్నగా గడ్డం గీసుకొంటాడు అత్తరు పులుముకొంటాడు మాయింట్లోనే సెగాల్ వాటాలో వుంటున్నాడు ఒక్కొక్కప్పు డెప్పుడేనా చూడ్డానికి నాగదికి వస్తూంటాడు సరదాగా మాట్లాడతాడు యూరపునంతనూ ఎరుగును ఎన్నోఏళ్ళపాటు పారిస్‌లో వున్నాడు కాని, ఆయనతో స్నేహం నాకు సాధ్యంకాదు కారణం ఏమంటే అతని దృష్టిలో నేను వట్టి ఆడదానిని అంతే నాపార్టీ సభ్యత్వం అంత ప్రధానం కాదు ఆయనకు ఆ విషయంలో తన అభిప్రాయలనెన్నడూ దాచుకోలేదు నిజమే నిర్భయంగా తన అభిప్రాయాలు చెప్పేస్తాడు అలాగని నాతో వ్యవహరించేటప్పుడు పెద్ద మనిషితరహా తప్పదు కాని నాకాతడంటే ఇష్టం లేదు

"బల్షిన్ స్కీచూపే యూరోపియన్ మర్యాదలకన్న జకరయ్ నిరాడంబరత్వం అంటే నాకిష్టం

"అయినా, తుష్త్రారహస్యంగా దుబావాను మందలించేడు ఈగెరిల్లాదాడుల్ని ఈపాటికి అపమని బెదిరించేడు లేకపోతే జైలు తప్పదన్నాడు

పేచీలుతప్ప సఖ్యపడడానికి మార్గమే లేకపోయిందా అన్నాడు

"దానితో దుబావాకు ఎంత కోపం వచ్చిందని

"నువ్వా కలంపోటుగాడివేగా? పోయి మాట్లడక పోయేవూ? చింతపండు బుట్టలా కుర్చీలో చతికిలబడి కబుర్లు చెప్తావు రైలుపట్టాలు తీసుకెళ్ళకుండా బోయార్కా వెడతాననే అనుకొన్నావా? ఇక్కడ కూర్చుని అందరికి అడ్డం వచ్చేబదులు కొంతవుపయోగమేనా అవుతుంది, నిన్నిక్కడికి తోసేస్తే, తోకరేవ్ నీకు బుద్ధేనా చెప్పాడు అంటూ డిమిట్రో ఆఫీసంతా ఎగిరిపోయేలాగ అరిచేసేడు

"తుష్త్రా వెంటనే దుబావామీద నేరారోపణ పత్రం తయారుచేసేడు అకిమ్ నన్ను పంపేసి పదినిముషాలు గట్టిగా చీవాట్లు పెట్టేడు తుష్త్రా వెర్రిమొగం వేసుకొని వెళ్ళిపోయేడు

**డిసెంబరు,3**

రాత్రి అంతా మంచుకురుస్తూనేవుంది మంచుకప్పేసిందనీ రైలుబాటలో మంచుతీసెయ్యడానికి పనులు అపవలసివస్తూందనీ బోయార్కానుంచి వ్రాసేరు జనవరి1 (1922) నాటికి రైలుబాట ప్రధమభాగం కలప౹ అడితుల ప్రారంభం దాకా వేసెయ్యడం పూర్తికావాలని ఈవేళ గుబెర్నియా కమిటీ ఒక తీర్మానం చేసింది అవార్త తెలియగానే

తోకరేవ్ "ఈలోపునే చచ్చిపోకుండావుంటే తప్పకుండా ఆరోజునాటికి పూర్తిచేస్తాం లే" అన్నాడట

"కోర్చాగిన్‌ను గురించిన వార్తలే తెలియడంలేదు పాంక్రాటోవ్‌లాగ అతడూ ఏదో నెత్తికి తెచ్చుకోకుండా వుండడం ఆశ్చర్యంగానేవుంది అతడు నా ఛాయలకి కూడా రాకుండా తప్పించుకుపోవడం ఎందుకో అర్ధంకావడంలేదు

**డిసెంబరు,5**

రైల్వే నిర్మాణ ప్రదేశం మీద నిన్న బందిపోట్లు దాడి చేసేరట

*　　*　　*

మెత్తగా, దిగబడిపోతున్న మంచులో గుర్రాలు కాళ్ళీడ్చుకుంటూ నడుస్తున్నాయి మధ్యమధ్య మంచులో కప్పబడిన ఏ పుల్లమీదనో అడుగుపడి ఫలుక్ మంటుంది గుర్రం బెదిరి ముందుకు అడుగు వెయ్యకుండా మొరాయిస్తుంది వెనక నుంచి కొరడా ఛెళ్ళు మంటుంది ఆ దెబ్బతో పరుగెత్తి ముందుకు పోతున్న వాటిని కలుసుకొంటుంది

మంచులో కప్పబడిపోకుండావున్న పోతగట్టుకి దిగువన కొండవంచలో పదిపన్నెండుమంది రౌతులుకనబడ్డారు కొంత దూరం వచ్చి గుర్రాల్ని నిలబెట్టేరు కళ్ళెం, జీనులింకులుతగిలి సన్ననిధ్వని వినిపిస్తుంది నాయకుడి గుర్రం ఒళ్ళు విదిలించుకొంది

దళనాయకుడు యూక్రేనియన్ భాషలో మాట్లాడేడు

నిశీధి నిశ్శబ్దాన్ని చీరుకుంటూ తుపాకీ కాల్పులు వినిపించేయి వెన్నెలలో తెల్లగా వెండిచెట్టులా మెరిసిపోతున్న బిర్చిఆకులనుంచి మంచుపింజలు జలజలరాలేయి చెట్లుమధ్య తుపాకులు కాలుస్తున్నప్పుడు మెరుపులల్లే చిన్న చిన్న వెలుగులు కనబడుతున్నాయి

కాని, గదిలోకే తుపాకీగుళ్ళు ఎగరడం ప్రారంభంకావడంతో ఎవరికివారే చతికిలబడ్డారు పావెల్ బయలుదేరబోతుంటే దుబావా అతనికోటు పట్టుకొని లాగికూర్చోపెట్టేడు

"ఎక్కడికి?"

"చూసొస్తా"

"తలపైకి చూపితే చస్తావు. పడుకో చవటతలకాయ"

ఇద్దరూ దర్వాజా పక్కనే పక్కపక్కగా పడుకున్నారు రివాల్వరుతో ద్వారాన్ని కమ్ముకుంటూనే దుబావా నేలనికరుచుకుపడుకున్నాడు పావెల్ లేచి గొంతు కూర్చుని రివాల్వరు సవరించుకొన్నాడు దాంట్లో అయిదే తూటాలున్నాయి ఒకగది ఖాళీగా వుంది బేరల్ తిప్పేడు

హఠాత్తుగా కాల్పులు ఆగిపోయేయి ప్రతి ఒక్కరూ ఎంతో ఆదుర్దాగా ఎదురుచూస్తున్నారు

"ఆయుధాలున్నవాళ్ళంతా ఇటురండి" దుబావా సన్నగా ఆజ్ఞాపించేడు

పావెల్ ఎంతో నెమ్మదిగా తలుపుతీసేడు వెల్లడిలో ఒక్క మనిషి కూడా లేడు మంచుపిందెలు దట్టంగా పడుతున్నాయి

పదిగుర్రాలు అడివిలో పరుగుపెడుతూ పోవడం కనబడింది

మరునాడు పట్టణం నుంచి ఒక రైలు కారువచ్చింది దాంట్లో జకరయ్, ఆకిమ్‌లు వచ్చేరు వారిని స్టేషనులో తోకరేవ్, ఖోల్యావాలు కలుసుకొన్నారు

"బందిపోట్లు దాడి చెయ్యడం భయం ఒక్కటేకాదు మన ఇబ్బంది లైన్‌వేసే దారిలో మిట్టఒకటుంది దురదృష్టం"

ఇద్దరూ వేగంగా నడిచి జకరయ్‌ని అందుకున్నారు తోకరేవ్ చెప్పుకుపోతున్నాడు

"ఈ పరిస్థితులలో రైల్వేలైన్ వేయడం అసాధ్యమని పాటోష్కినూ, నేనూ మాత్రం ఎరుగుదుం జనంలేరు పనిముట్లు తక్కువ కాని, మిగతాఅందరూ ఏమైనా సరే అనుకున్ననాటికి పనిపూర్తి చేసి తీరాలనే పట్టుదలతో వున్నారు మంచు బిగిసి చచ్చిపోకుండా వుంటే పని పూర్తి అవుతుందన్నది అందుకే మీరే ఆలోచించండి నెల రోజుల నుంచి తవ్వకం సాగుతూంది ఈ పాటికి నాలుగొబదిలీ మనుష్యులు వచ్చి వుండాలి రాలేదు ఈనాడు పనిచేస్తున్న వాళ్ళల్లో ఎక్కువ మంది మొదట వచ్చిన వాళ్ళే పడుచుదనపు బిగువులో పనిచేసుకుపోతున్నారు అందులో సగం మంది వణికిపోతున్నారు వాళ్ళని చూస్తూంటే బాధకలుగుతుంది అల్లాంటిజనం దొరకడం కష్టం ఈ దిక్కుమాలిన ప్రదేశం వాళ్ళల్లో ఎందర్ని పొట్టపెట్టుకుంటుందో "

* * *

స్టేషనుకు ఒక కిలోమీటరు వరకూ వచ్చి చిన్న రైలుబాట ఆగిపోయింది అక్కడ నుంచి ఒకటిన్నర కిలోమీటర్ల వరకే స్లీపర్లు పడ్డాయి ఆ దిగువన మిట్టదాకా గట్టు మాత్రమే పడింది

* * *

స్లీపర్లు వేయడం ఎంతో శ్రమతో కూడినపని త్వరగా జరగదు అవి నేలలో గట్టిగా కుదురుకొనేటట్లు చేయాలి లేకపోతే పట్టాలు సమానంగా అనవు

స్లీపర్లు అమర్చే నేర్పు అక్కడున్నవాళ్ళలో ఒక్కడికే వుంది లైన్ ఫోర్మన్ లగూటిన్ ఏభయినాలుగేళ్ళవాడు మధ్యకు పాపిడితీసి రెండువేపులకూ విరిచిదువ్విన నల్లనిగడ్డం

అతడు మొదటి నుంచీ బోయార్కా పనిలో వున్నవాడే పడుచువాళ్ళతో సమంగా కష్టపడుతున్నాడు అందరిమన్ననలూ పొందినవాడు లగూటిన్ పార్టీ సభ్యుడుకాడు కాని, పార్టీ సభ్యుల సమావేశాలకు అతనిని పిలిచి, గౌరవస్థానం ఇస్తున్నారు అలా పిలవడం, గౌరవించడం అతనికెంతో ఉత్సాహంగా వుంది ఆ పని ఏదో పూర్తి అయితేగాని ఇంటికి వెళ్ళనని వుండిపోయేడు

* * *

బోయార్కా స్టేషనుకి నాలుగున్నర కిలోమీటర్ల దూరంలో రైలుబాట కడ్డంగా మిట్టవుంది జనం మిట్ట తవ్వుతూంటే ఏడుగురు రక్షణగా నిలబడ్డారు కొల్యావారైఫిలూ, కొర్చాగిన్, పాంక్రాటోవ్, దుబావా, ఖోముటోవ్‌ల రివాల్వర్లూ వాళ్ళ ఆయుధాలు

* * *

ఎంతో మర్యాధగానే, అనుమానానికి తావియ్యకుండా ఫాటోష్కిను ఆమిట్టను రెండువారాలలోపున తవ్వడం సాధ్యంకాదని జకరయ్‌తో చెప్పేడు అతడా వాదనలను పరధ్యానంగా విన్నాడు మనిషి ఏదో ఆలోచనలలో మునిగివున్నాడు

చివరకు ఆలోచనలలోంచి బయటపడ్డాడు

"మిట్టతవ్వకం ఆపి, దిగువన పని ప్రారంభించండి దీన్ని మరో పద్ధతిలో పగలకొడదాం "

స్టేషనుకెళ్ళేక అతడు చాలసేపు టెలిఫోన్ వద్దనే కూర్చున్నాడు బయట గుమ్మంలో ఖోల్యావా కాపలా నిలబడి అతని మాటలు వింటున్నాడు

"ఏరియా మిలిటరీ కార్యాలయాధికారిని పిలు వెంటనే రైలుబాట వేస్తున్న చోటికి పుజూరేవ్‌స్కీ పటాలాన్ని పంపమన్నానని నా మాటగా చెప్పు ఒక్కక్షణం ఆలస్యం లేకుండా బందిపోట్లని ఇక్కడ నుంచి తరిమెయ్యాలి మందుపాతర నాటేవాళ్ళతో సాయుధ రైలును పంపమను మిగలింది నేచూసుకుంటా నేను తిరిగి వచ్చేసరికి ఆలస్యం అవుతుంది అర్ధరాత్రివేళకి కారుతో స్టేషనువద్ద సిద్ధంగా వుండమన్నానని లిట్కేతో చెప్పు "

బారకాసుల్లో జనం అంతా సమావేశం అయ్యేరు కొద్దిసేపు ఆకిమ్ మాట్లాడేక జకరయ్ ప్రారంభించేడు ఇష్టాగోష్టిగా ఒక గంటసేపు గడిచిపోయింది రైలుబాట జనవరి ఒకటినాటికి పూర్తికావలసిందేనని జకరయ్ ఖండితంగా చెప్పేడు

"ఈ క్షణం నుంచీ ఈ పనికి యుద్ధరంగపు స్థాయినిస్తున్నాం ఇక్కడున్న వారిలో పార్టీ సభ్యులంతా దుబావా నాయకత్వాన ప్రత్యేక కంపెనీగా పనిచేస్తారు ఆరుదళాలకీ వేరేవేరే పనులు ఏర్పాటు చేస్తాము ఇంక జరగవలసిన పనిభాగాన్నంతనీ ఆరుగా విడతీస్తాం ఒక్కొక్క విభాగం ఒక్కొక్క దళానిది ఎవరి పని ముందయిపోతే వారు వెళ్ళిపోవచ్చు

ప్రతిదళంలోనూ బాగా పనిచేసిన వారికి "ఎర్రజెండా పతకం" బహూకరించవలసిందని గుబెర్నియా కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరుతుంది "

వేర్వేరు దళాలకు నాయకుల్ని కూడా ఏర్పాటు చేసేరు కామ్రేడ్ పాంక్రాటోవ్ కామ్రేడ్ దుబావా, కా ఖోముటోవ్, కా లగూటిన్, కా కొర్చాగిన్, కా ఓకునేవ్‌లు దళనాయకులు

"ఈ పని బాధ్యత, రాజకీయనాయకత్వం, అధికారం ఇదివరకులాగే ఆంటన్‌నికో ఫోరోవిడ్ తోకరేవ్ చేతిలోనే వుంటుంది " అంటూ జకరయ్ తన ఉపన్యాసం ముగించేడు

గాలిలోకి ఎగరేసిన పావురాలు రెక్కలు టపటపలాడించినట్లు సభ్యులంతా చప్పట్లుకొట్టి హర్షధ్వనులు చేసేరు

ఆకిమ్‌నూ, జకరయ్‌నూ సాగనంపడానికై ఇరవై మంది వరకూ స్టేషన్‌దాకా వెళ్ళేరు

కోర్చాగిన్‌తో కరచాలనం చేస్తూ జకరయ్ అతని చిరుగుబూట్లు చూసేడు

"నీ కాళ్ళు కొయ్యబారిపోలేదుగద వుండు, వెళ్ళగానే కొత్త బూట్లు పంపిస్తా "

పావెల్‌కు ఇంతలోనే మరొకటి గుర్తువచ్చింది చటుక్కున జకరయ్ చేయిపట్టుకని ఆతురతగా అడిగేడు

"నా రివాల్వరులో మూడే తూటాలున్నాయి మరికొన్ని వుండాలి నీ దగ్గరేమన్నా వున్నాయా?"

జకరయ్ విచారంగా తలతిప్పేడు పావెల్ కళ్ళల్లో నిరాశ ప్రతిబింబించింది వెంటనే తన పటాకా నుంచి మౌజరు తీసేడు

"ఇదిగో, ఇది నీకు బహుమతీ "

తన చిరకాలవాంఛితం సమకూరుతూందన్న సంగతి చూస్తున్నా పావెల్‌కు నమ్మకం కలగలేదు కాని మౌజరును పటాకాతో సహాతీసి జకరయ్ అతని మెడలో వేసేడు

"తీసుకో తీసుకో చాల రోజుల నుంచి దీని మీద కన్నుపడింది కాని, దీనిని మనవాళ్ళ మీదే వుపయోగించేవు గనక జాగ్రత్త ఇవిగో దానికి తూటాకట్టలు "

రైలుకారు మెట్టుమీద కాలువేసి, అది వొత్తుగా చేసుకొని జకరయ్ రివాల్వరుంచుకొనే అధికారపత్రం మీద సంతకం చేసి అందించాడు

* * *

మరునాడుదయమే సాయుధరైలు ఝణఝణలాడుతూ వచ్చిస్టేషనులో నిలబడింది ఇంజను నుంచి తెల్లని ఆవిరి మంచుగాలిలో అదృశ్యమైపోతూంది ఉక్కుకవచాల వెనుక నుంచి తోలు దుస్తులు వేసిన సైనికులు దిగేరు మరోకొద్ది గంటలలో మందుపాతర

నాటేవాళ్ళు ముగ్గురువెళ్ళి గుమ్మిడి కాయల్లాంటి రెండు నల్లని వస్తువుల్ని మిట్టమీదనాటి, వాటికి రెండు పొడుగుపాటి ఫ్యూజులు తగిలించేరు జనానికి హెచ్చరికగా రెండుమార్లు తుపాకీ కాల్చేరు ఆ చప్పుడు వినగానే ఎక్కడివాళ్ళక్కడ సర్దుకొన్నారు అగ్గిపుల్లగీసి ఫ్యూజు ముట్టించేరు అది చురచురలాడుతూ అంటుకుంది

ఒక్క క్షణం అంతా శ్వాసకూడా బిగపట్టి నిలబడ్డారు ఇంతలో భూమి అదిరింది ఒక బ్రహ్మాండమైన శక్తి మిట్టను చీల్చి, పెద్ద పెద్ద రాతిబండలను ఆకాశంలోకి ఎగచిమ్మింది రెండో ప్రేలుడు మొదటిదానికన్న చాల బలమైనది అది చేసిన ధ్వని చుట్టూ వున్న అరణ్యంలో ప్రతిధ్వనించింది

ప్రేలుడు మూలంగా ఏర్పడ్డ గోతివేపు జనం పారలూ, పలుగులూ తీసుకొని పరుగెత్తేరు

* * *

"మీ మేస్త్రీ ఎవరు?

కోర్చాగిన్ వచ్చేడు

"మీరు పనిచెయ్యడం లేదేం?"

ఆ వ్యక్తి ఎంతో అసహ్యం వుట్టిపడేటట్లు పావెల్‌ను ఆపాదమస్తకం పరిశీలించేడు

"నువ్వు ఎవరేం?"

"నేనో పనివాణ్ణి,"

"నీతో నాకేం పనిలేదు మీ మేస్త్రీ యో, ఎవరున్నారో పంపు "

కోర్చాగిన్ కనుబొమ్మలు ముడిపడ్డాయి

"మీకిష్టం లేకుంటే పనిచెయ్యకండి కాని, మేము టిక్కట్టుమీద సంతకం పెట్టనిదే మిమ్మల్ని రైలు ఎక్కనివ్వరు అది మా అధికారి ఆజ్ఞ"

"మీ మాటేమిటమ్మా!" అని అతడామెవంక తిరిగేడు ఎదుట తోన్యా తుమనోవా అతనికెంతో ఆశ్చర్యం కలిగింది

చిరుగుగుడ్డలూ, తాళ్ళు కట్టిన చెప్పులూ, కుళ్ళుగుడ్డా అతడూ తానెరిగిన పావెలేనని తోన్యా నమ్మలేకపోయింది అతని కళ్ళనుపట్టి తప్ప మనిషిని గుర్తుపట్టడమే సాధ్యంకాదు పావెల్ కళ్ళ నామె మరవలేదు ఈమాదిరి మనిషినేనా తాను మొన్నమొన్నటివరకూ ప్రేమించినది?

ఆమె ఆ మధ్యనే పెళ్ళిచేసుకొంది, మగనితో కలిసి ఉద్యోగం చేసేవూరు వెడుతూంది ఆయన రైల్వే డిపార్టుమెంటులో మంచి వుద్యోగంలో వున్నాడు చిన్ననాడు ప్రేమించిన

మనిషి ఇల్లాదారిలో తగులుతాడని ఎవరనుకొంటారు? అతనితో కరచాలనం చేయడానికి సందేహించింది వాసిలీ ఏమనుకొంటాడో ఏమో కొర్చాగిన్ చివరికిల్లా తయారయ్యేదేమిటి? చివరికి కూలిపనిలోంచి బయటపడలేకపోయేదన్న మాట

అమె సందేహిస్తూ నిలబడింది తనభార్యవేపు వీడెవడో తేరిపార చూస్తున్నాడే అనే కోపంతో రైల్వే ఇంజనీరు విసురున వెళ్ళి అమె పక్క నిలబడ్డాడు

"తోన్యా! పోదాం నడు ఈ లాజరోన్నీని చూస్తేనే మంటపుట్టుకొస్తుంది " గైసెప్పీ గారీబాల్డీచదివిన కోర్చాగిన్‌కు లాజరోన్నీ ఎవరో తెలుసు

"నేను లాజరోన్నీనైతే కావచ్చు కాని నువ్వే వట్టి బూర్జువా ఛండాలుడివి " కోర్చాగిన్ ఈమారు తోన్యావంక తిరిగేడు

అమె కాళ్ళనున్న బొచ్చుబూట్లవంక చూసి చిరునవ్వు నవ్వేడు

"మీ రిక్కడ నిలబడ్డం అట్టే క్షేమంకాదు మొన్న రాత్రే బందిపోట్లదాడి జరిగిం దిక్కడ "

మారుమాటకు అవకాశం ఇవ్వకుండా అతడు వెనుతిరిగిపోయేడు చిరిగి పోయిన చఢావు మడమ ఈడిగిలబడుతూ అతని నడకను దిగపీకుతూంది

పావెల్ ఆఖరు మాటలతో రైల్వే ఇంజనీరు బుర్ర తిరిగింది తోన్యా కూడా అతడు అగి, పనిచేసేటట్లు చేయిగలిగింది

సాయంకాలం పనిముగియగానే బాటసారులంతా స్టేషన్ వేపు బయలుదేరేరు బండిలో చోటుండదేమోనని తోన్యా భర్త అందరికన్నాముందే పరుగెత్తేడు తన వెనకనేవున్న పని వాళ్ళకి దారివదలి తోన్యా పక్కకు నిలబడింది వెనకాల బాగా అలసిపోయి కాళ్ళు ఈడ్చుకుంటూ పావెల్ వస్తున్నాడు అమె అతని పక్కనే నడుస్తూ "పావ్లూషా" అని పిలిచింది

"నువ్వు ఈ స్థితిలో వుండగా చూడవలసివస్తుందని నేనెప్పుడూ అనుకోలేదుసుమా ఇంతకన్న నులువు పని ఇవ్వవలసింది నీకు ఈపాటికి ఏ కమీస్సారువో అయ్యుంటావనుకున్నా ఎంత దురదృష్టవంతుడివి "

పావెల్ నిలబడి ఎంతో ఆశ్చర్యంతో అమె నెగాదిగా చూసేడు

"అంత . వెన్నెల విసనకర్రలా తయారవుతావని నేను అనుకోలేదు

తోన్యా చిన్నపుచ్చుకుంది

"మాటదురుసుతనం పోనిచ్చుకున్నావుకాదు "

అంతవరకూ నేలనానించి నడుస్తున్న పారను భుజానికెత్తుకొని కోర్చాగిన్ పదడుగులు వేసి నిలబడ్డాడు

"నీ వినయంకన్నా నా దురుసుమాట ఎక్కువబాధ కలిగించదులే కామ్రేడ్! ఇంక నా బ్రతుకును గురించి నువ్వేం విచారపడకు చెడిపోయిందేమీలేదు అసలు చెడినది నీ జీవితం ఇలా తయారవుతావని నేనెన్నడూ అనుకోలేదు రెండేళ్ళ క్రితం ఇలాగే వున్నావా? కూలివాడితో కరచాలనం చేయడానికి సందేహించి వుండే దానివా? ఈవేళ కలరావుండలతో వాసన ఎత్తిపోతున్నావు నిజానికి మన ఇద్దరి మధ్యా మాటలకేం అవకాశంలేదు "

* * *

తాను పెళ్ళిచేసుకోబోతున్నాననీ, పెళ్ళికి తప్పక రావలసిందనీ ఆర్టెమ్ పావెల్‌కు జాబు వ్రాసేడు.

ఉత్తరం చదువుతూంటే గాలివిసురుకు చేతిలోని కాగితం ఎగిరిపోయింది ఇప్పుడు పెళ్ళివేడుకలూలేవు ఏమీలేవు ఈ పరిస్థితులలో కదలడానికి వీలా? నిన్ననే పాంక్రాటోవ్ దళం మహావేగంగా పనిచేసి ముందుకు సాగిపోయింది ఎలాగైనా మొదటివాడుగా రావాలని అతని ప్రయత్నం

జనం పనిలో చూపుతున్న పట్టుదలచూసి పాటోష్కిన్ బుర్రగోక్కున్నాడు

"వీళ్ళు మనుష్యులా, రాక్షసులా?" అని అతని ఆశ్చర్యం "వీళ్ళకీబలం ఎక్కడిది? ఎనిమిది రోజులపాటు వాతావరణంలో మార్పు రాకుండావుంటే కలపకొట్టుళ్లదగ్గరి కెళ్ళిపోతాం నిజంగా చూడవలసిందే వీళ్ళు అంచనాలు, వూహలు, మించి పని చేస్తున్నారు "

తాను తయారు చేసిన రొట్టెలు ఆఖరుమూటలు తీసుకొని క్లావిసెక్ నగరం నుంచి వచ్చేడు వస్తూనే తోకరవ్‌తో మాట్లాడేడు అక్కడినుంచి కోర్చాగిన్‌ను వెతుక్కుంటూ బయలుదేరేడు అతనిని కలుసుకోగానే అమితానందంతో కరచాలనం చేసేడు క్లావిసెక్ మాటలోంచి స్వీడన్‌లో తయారుచేసిన అందమైన చర్మం కోటు పైకితీసేడు మెత్తని బొచ్చుచర్మంతో దానికి లైనింగ్ వేసేరు క్లావిసెక్ ఎంతో అభిమానంతో చర్మాన్ని చేతితో దువ్వేడు

"ఇదిగో, ఇది నీకే ఎవరిచ్చేరో తెలుసా? చెప్పుకో? ఎరగవు? చెప్పుకో లేవు! వట్టిమొద్దువన్నమాట కామ్రేడ్ ఉస్తినోవిచ్ నీ వెక్కడ కొంకరించుకు పోతావోనని దీనిని పంపింది ఓల్షిన్‌స్కీ దీని నామెకిచ్చేడట అతని చేతిలోంచి తీసుకొని నీకిమ్మని సరాసరి నాచేతిలో పెట్టింది ఓ సన్నని చొక్కాతో మంచులో నువ్వు పనిలోకి పోతున్నావని అకిమ్ చెప్పేడు తానిచ్చిన కోటు ఇలా పంపుతుంటే చూసి ఓల్షిన్‌స్కీ వెర్రిమొగం వేసేడు "నేనా కామ్రేడ్‌కి ఒక మిలిటరీ కోటు పంపిస్తా"నన్నాడు కాని రీటా నవ్వేసింది "ఫర్వాలేదులే ఈ కోటు తొడుక్కుంటేనే బాగా పని జరుగుతుంది" అంది

పావెల్ ఆశ్చర్యపడ్డాడు ఒక్క నిమిషం ఆలోచించి చాలా ఖరీదయిన ఆ కోటు తొడిగేసుకొన్నాడు తొడిగీ తొడగడంతో చలికి మొద్దుబారిన చేతులూ, గుండెలూ వెచ్చబడినట్లయింది

* * *

రీటా తనడైరీలో వ్రాసింది

డిసెంబరు 20

జకరయ్‌ని ఇప్పుడే చూసేను నిన్నరాత్రి అర్లికూ, అతని యావత్తు బందిపోటు బలగమూ బోయార్కామీద దాడిచేసినాడన్న వార్త నిజమేనని చెప్పేడు రెండు గంటల సేపు యుద్ధం సాగింది తీగెలు తెగిపోయేయి తెల్లవారేవరకూ జకరయ్‌కి కూడా అసలువార్త వివరంగా తెలియదు బందిపోట్లని తరిమేశారు కాని తోకరేవ్ గాయపడ్డాడు తూటా రొమ్ములోంచి పోయింది ఈవేళ పట్టణంలోకి ఆయనను తీసుకొస్తారు ఫ్రాంజ్‌క్లావిసెక్ రాత్రి గార్డుదళం నాయుకుడు అతడు చచ్చిపోయేడు దొంగల్ని మొదట చూసి హెచ్చరిక ఇచ్చినది అతడే దొంగల మీద అతడు కాలుస్తూనే వున్నాడు కాని బిల్డింగులోకి వెళ్ళేలోపుగానే మీదపడిపోయేరు క్లావిసెక్‌ను నరికేసేరు పనివాళ్ళలో పదకొండుమంది గాయపడ్డారు ఈపాటికి రెండు స్క్వాడ్రన్లు గుర్రపు సైన్యమూ, ఒక సాయుధ రైలూ అక్కడికి చేరుకొనే వుంటాయి

"నిర్మాణం బాధ్యత పాంక్రాటోవ్ చేతిలోపెట్టేరు ఈవేళ గ్లూబోకీ గ్రామంలో దాగివున్న బందిపోటు గుంపులో ఒక భాగాన్ని పుజూరేవ్‌స్కీ చుట్టుముట్టి పూర్తిగా తుడిచి పెట్టేసేడు పార్టీకి సంబంధించిన కొందరు పనివాళ్ళు రైలుకోసం కూడా చూడకుండా, రైలురోడ్డు వెంబడే నడిచి బయలుదేరేరు

డిసెంబరు,25

గాయపడ్డ తోకరేవునూ, తదితరుల్ని తీసుకొచ్చి హాస్పిటలులో చేర్చేరు ముసిలాడిని బ్రతికించగలమని డాక్టర్లు అంటున్నారు అతడి కింతవరకు స్పృహరాలేదు మిగిలిన వాళ్ళకి ప్రాణభయంలేదు

మాకూ, గుబెర్నియా కమిటీకీ బోయార్కానుంచి టెలిగ్రాం వచ్చింది

"బందిపోటుదొంగల దాడికి సమాధానంగా మేము, సాయుధరైలులోని సైనికులూ, గుర్రపుసైన్యంలోని వాళ్ళూ కలిసి సమావేశం జరిపేము ఎన్ని కష్టాలు వచ్చినా చిన్నరైలుదారిని పూర్తిచేసి జనవరి ఒకటో తేదీకి పట్టణంలోకి వంటచెరుకు తేవాలనీ తీర్మానించుకున్నాము జనాన్ని అందరినీ సమీకరించి పనికి పూనుకొంటున్నాం కమ్యూనిస్టుపార్టీ జిందాబాద్!

సమావేశం అధ్యక్షుడు కోర్చాగిన్

కార్యదర్శి బెర్జిన్

క్లావిసెక్‌కు సైనిక మర్యాదలతో సోలోమెంకాలో అంత్యక్రియలు జరిగేయి

* * *

గమ్యం చాలా సన్నిహితం అయింది కాని పని బహు నెమ్మదిగా జరుగుతూంది ప్రతిదినం చాలమంది టైఫాయిడ్‌తో పక్కలేస్తున్నారు

ఒక రోజున తూలిపోతూ కోర్చాగిన్ స్టేషనుకి వచ్చేడు అతనికి కాళ్ళు నిలబడ్డం లేదు కొద్దిరోజుల నుంచి జ్వరం వస్తుంది అసలే ఈవేళ కదలలేకుండా వున్నాడు

అడుగు వేసినప్పుడల్లా గుండెల్లో శూలంపుచ్చుకు పొడిచినట్లు బాధ పళ్ళు కటకటలాడిపోతున్నాయి కళ్ళు తిరిగిపోతున్నాయి

ఎలాగో కాళ్ళు ఈడ్చుకొంటూ స్టేషన్‌లోకి చేరుకొన్నాడు అక్కడేదో హడావిడిగా వున్నట్లుతోచి నిలబడ్డాడు జ్వరంతో కళ్ళు ఎర్రబడి పోయివున్నాయి అతి కష్టంమీద కళు ్ళ తెరిచేడు ప్లాట్ ఫారంపక్కన పొడుగునా గూడ్సుబండి నిలబడి వుంది దానివన్నీ గూడులేని ప్లాట్ కార్‌లే వాటినుంచి సన్నరైలుదారికి కావలసిన పట్టాలనీ స్లీపర్లనీ జనం దింపుతున్నారు చూస్తునే పావెల్ తూలిపోయేడు బోర్లా పడ్డాడు తల నేలని కొట్టుకున్నప్పటకి నెప్పీ, జ్వరంతో కాలిపోతున్న ముఖానికి మంచునేల తగిలినప్పుడు హాయి అనిపించిన చల్లదనమూ

ఎన్నోగంటలకి అతనిని చూసి, బారకాసులకి తీసుకుపోయేరు మనిషి వొళ్ళు ఎరగడు తెగ ఆయాసపడుతున్నాడు సాయుధ రైలులో వున్న చిన్న డాక్టరు వచ్చి చూసేడు టైఫాయిడూ, న్యుమోనియా కలిసివున్నాయని చెప్పేడు జ్వరంతో నూట ఆరు డిగ్రీలుంది కీళ్ళువాచేయి మెడమీద పుళ్ళు కాని డాక్టరు వాటివలన ప్రమాదంలేదనీ, న్యూమోనియా, టైఫాయిడ్‌లు ప్రాణంతీయడానికి చాలుననీ అన్నాడు

పట్టణం నుంచి తిరిగివచ్చిన పాంక్రాటోవూ, దుబావాలు పావెల్‌ను బ్రతికించడానికై శాయశక్తులా పనిచేస్తున్నారు

పావెల్ వూరివాడే ఆయన ఆల్యోషాకో ఖాన్ స్కీకివప్పచెప్పి అతనిని వాళ్ళ ఇంటికి చేర్చమన్నారు

కోర్చాగిన్ దళంవాళ్ళంతా వచ్చేరు ఖోల్యావా పొట్టేలులా జనాన్నితోసుకుంటూ లోపలకొరబడ్డాడు వాళ్ళని చుట్టూపెట్టుకొని పాంక్రాటోవ్, దుబావాలు ఏలాగో అతికష్టం మీద కిక్కిరిసిపోయివున్న రైలుపెట్టెలోకి పావెల్‌ను జేరవేసేరు ప్రయాణికులు అతడు టైఫస్ రోగి అని అనుమానించేరు, లోపలికి రానివ్వమన్నారు దారిలో కిటికీలోంచి బయటికి తోసేస్తామన్నారు

ఖోల్యావా తుపాకీ తీసేడు “ఇది అంటురోగంకాదు మిమ్మల్నందర్నీ బయటకు ఈడ్చి వేసి అయినా ఇతణ్ణీ రైలులో పంపుతాం జాగ్రత్త రైలు స్టేషన్లన్నిటికీ కబురుచేస్తునా అతని మీద చెయ్యిపడిందంటే ఇంతమందినీ బొక్కలో తోయిస్తా ఇదిగో ఆల్యోషా! పావ్కామౌజర్ తీసుకో దగ్గరికెవడు వచ్చినా కాల్చిపారెయ్యి ”

బుస్సుమంటూ రైలుస్టేషనులోంచి బయలుదేరింది నిర్జీవంగా వున్న ప్లాట్‌ఫారం మీద దుబావా నిల్చుని రైలుపోయిన వేపే చూస్తున్నాడు పాంక్రాటోవ్ అతని దగ్గిర కెళ్ళేడు

రోగపడి రైలులో ప్రయాణం చేస్తున్న కోర్చాగిన్‌ను ఎక్కడా ఎవ్వరూ దింపకుండా చూడవలసిందని ఖోల్యావా రైలుదారి పోడుగునావున్న ఛెకా మిత్రులకు తంతివార్తలు పంపేడు వాళ్ళు అలాగే అని తిరుగువార్త పంపేవరకు నిద్రకు పడలేదు

* * *

రైలు మార్గంలో దిగువన ఒక జంక్షన్‌లో గుర్తుతెలియని ఒక యువకుని శవాన్ని బండిలోంచితీసి ప్లాట్ ఫారంమీద పడేసేరు అతడెవరో, చావుకు కారణం ఏమిటో ఎవరూ ఎరుగరు స్టేషన్‌లోని ఛెకావుద్యోగులు ఖోల్యావా తంతి గుర్తు చేసుకొని, పరుగెత్తివెళ్ళేరు చనిపోయిన ఆ యువకుడి శరీరాన్ని "మోర్గ్" (శవాలను పెట్టేగది) కు పంపించి, ఖోల్యావాకు అతని మిత్రుడు చనిపోయేడని తంతి పంపేరు

కోర్చాగిన్ మరణవార్త బోయ్యార్కనుంచి గుబెర్నియా కాంసోమాల్ కమిటికీ తంతిద్వారా తెలియపరచబడింది

ఈ లోపున ఆల్యోషాకోఖాన్‌స్కీ పావెల్‌ను అతని యింట్లో దిగబెట్టి, తాను జ్వరపడి మంచంఎక్కేడు

జనవరి, 9

ఎందుకు నాకీబాధ? ఇది రాస్తూంటే ఏడుపొస్తూంది రీటా ఏడుస్తుందనీ, అంత బాధ పడుతుందనీ అంటే ఎవరన్నా నమ్ముతారా? కన్నీళ్ళు బలహీనతకు నిదర్శనమా? విజయం లభించింది చలిబాధ, భయంతగ్గింది రైలుస్టేషన్ల న్నింటా వంటచెరుకు పుష్కలంగా పేర్చివుంది విజయోత్సవం జరిగింది నగర సోవియటు విస్తృతసమావేశంలో రైలుదారి నిర్మాణంలో పాల్గొన్న యోధులందరికీ సన్మానం జరిగింది ఇటువంటి రోజున నాకీ దు ఖం ఏమిటీ? ఈ విజయసాధనలో ఇద్దరు ప్రియమిత్రులు క్లావిసెక్, కోర్చాగిన్ ప్రాణాలు బలి ఇచ్చేరు

పావెల్ మరణవార్తతో నా కళ్ళునిండాయి అతడు నాకంత ప్రేమపాత్రుడనే సంగతిని నేనింతవరకు గుర్తించనేలేదు

ఇంక డైరీ ఆపుతా మళ్ళీ తెరుస్తాననే నమ్మకం లేదు యాక్రేనియన్ కామ్ సోమాల్ కేంద్రకమిటిలో వుద్యోగం ఇస్తానన్నారు అంగీకరిస్తూ రేపే ఖోర్కోవ్‌కు ప్ర స్తా

# ప్రకరణం 3

పడుచురక్తం విజయం సాధించింది పావెల్ టైఫాయిడ్ జ్వరంనుంచి బయటపడ్డాడు నాలుగోమాటు చావుతప్పి బయటపడ్డాడు కాని, అతడు మంచం దిగి క్రింద కాలుబెట్టేసరికి నెల తిరిగివచ్చింది బక్కచిక్కేడు పాలిపోయేడు కాళ్ళలో పట్టులేదు గోడ అసరాచేసుకొని తూలుతూ నడిచేడు తల్లిసాయంతో వెళ్ళి కిటికి వద్ద చాలాసేపు నిలబడ్డాడు

వసంతరుతువు సగం గడిచేసరికి పావెల్ మళ్ళీ పట్నం పోవాలనే ఆలోచనలో పడ్డాడు మనిషికి నడవగల వోపిక వచ్చింది కాని, ఏదో అనారోగ్యం ముంచు కొస్తూంది ఒకరోజున దొడ్డిలో నడుస్తూంటే వెన్నులో చెప్పలేనంతబాధ కలిగింది కాళ్లు నిలబడ్డంలేదు అతికష్టంమీద గదిలోకి చేరగలిగేడు మరునాడు డాక్టర్లు జాగ్రత్తగా పరిశీలించేరు వీపు పరీక్షిస్తుండగా డాక్టరుకు వెన్నుపూసమీద లోతయినగుంట కనిపించింది ఆశ్చర్యం కలిగింది

"ఈ దెబ్బ ఎక్కడ తగిలింది?"

"రోవ్నోయుద్ధంలో మూడంగుళాల ఫిరంగి గుండు ఒకటి మా వెనకాల రోడ్డుమీద పేలింది ఆ పేలుడులో ఒక రాయి ఎగిరివచ్చి వీపున తగిలింది "

"అయితే ఎలా నడవగలిగేవు? ఎప్పుడూ బాధకలిగించలేదూ?"

"లేదు దెబ్బతగిలేక గంటో, రెండుగంటలో లేవలేకపోయేను తర్వాత నెప్పితగ్గింది గుర్రం ఎక్కేను మామూలుగానే సాగిపోయింది ఆనాటికీనాడు ఈబాధ కనిపించింది "

ఆ గాయపుమచ్చ పరిశీలిస్తూ డాక్టరుముఖం చాలా గంభీరమయింది

"ఔనయ్యా ! పరిస్థితి నాకేమీ నచ్చలేదు వెన్నుపూసకి అంత దెబ్బతగలడం బాగులేదు కానీ, ఇదివరకటల్లేనే తగ్గిపోతుందేమో చూద్దాం "

పావెల్ చొక్కాతొడుక్కుంటూ వుంటే డాక్టరు ముఖంలో సానుభూతీ, సంతాపమూ, ప్రతిబింబించేయి

* * *

ఆర్టెమ్ అత్తవారింట్లో వుంటున్నాడు ఆతని భార్య పేరు స్త్యోషా చాలా అమాయికంగా కనిస్తుంది బీదరైతు కుటుంబంలో పుట్టి పెరిగింది ఒక రోజున పావెల్ అన్నగారిని చూడబోయేడు చెత్తా చెదారంతో అసహ్యంగా వున్న చిన్న ముంగిలి వాకిట్లో మన్నుకొట్టుకొని వున్న చిన్న కుర్రవాడు గంతులేస్తున్నాడు పావెల్ వాకిట్లో అడుగుపెట్టగానే వాడు నిలబెట్టేడు

"ఏం కావాలి? ఏదన్నా ఎత్తుకుపోదామనా? జాగ్రత్త ! మా అమ్మ చంపేస్తుంది "

ఆ మాట వినబడగానే ఆ పాత ఆకుటింటి కిటికీ ఒకటి తెరుచుకుంది కిటికీలోంచి ఆర్టెమ్ తొంగిచూసేడు

"రా రా పావెల్ "

పచ్చబడి బెరుడులావున్న ముఖమూ అవిడా ఒక ముసిలిది పొయ్యి వద్దకూర్చుని వుంది పావెల్ పక్కనుంచి వెడుతూంటే ఆమె అయిష్టంగా కోరచూపుచూసి తల తిప్పుకొంది

చిన్న చిన్న జడలువేసిన ఇద్దరు ఆడపిల్లలు పొయ్యి పక్కనున్న తిన్నెమీద కూర్చుని కొత్త వానివంక ఆశ్చర్యంతో చూస్తున్నారు

బల్లవద్దకూర్చున్న ఆర్టెమ్ ఏదోచికాకుగా కనిపించేడు తల్లికిగాని తమ్ముడికి గాని తానీ పెళ్ళిచేసుకోడం ఇష్టంలేదని అతడెరుగును కొన్నితరాలనుంచి పట్టణాల్లో పనిచేసుకు బ్రతుకుతున్న కుటుంబం తమది మూడేళ్ళపాటు పొరుగింటి తాపీమేస్త్రీ కూతురు గాల్యా అంటే మోజుపడి తిరిగేడు ఆమె కూడా కుట్టుపని నేర్చుకొందిగాని వట్టినేలేదు ఆమెను కాదని ఏమీ తెలియని ఈ మొద్దుని పెళ్ళిచేసుకొన్నాడు అయిదు నోళ్ళకి అతడొక్కడే సంపాదన పగలల్లా రైల్వే వర్కుషాపులో రెక్కలు ముక్కలు చేసుకొని, ఇంటికొచ్చేక మూలబడ్డ వ్యవసాయాన్ని పునరుద్ధరించడానికై నాగలి దున్నుతున్నాడు

అన్నగారు పెట్టీబూర్జువా వాతావరణంలో పడిపోయేడని పావెల్ అనుకొంటున్నాడనీ, ఇప్పుడు అక్కడి పరిస్థితులను పరిశీలిస్తున్నాడనీ ఆర్టెమ్ ఎరుగుదును

పావెల్ లేచేడు అన్నగారు వచ్చేవరకూ ఆగకుండా వాకిట్లోకి వచ్చేసేడు కోరడి తలుపు జేరవేస్తూంటే ముసలామె మూలకిటికీలోంచే తనను పరీక్షగా చూస్తున్నట్లు కనబడింది

ఆర్టెమ్ ఇక్కడ ఎలావచ్చిపడ్డాడు? ఇంకింతే యావజ్జీవం హోష్కామి స్త్యోషా ఏడాదికో పిల్లనీ కని పడేస్తుంది పేడలో పురుగులా ఆర్టెమ్ ఈ జంజాటంలో లతుక్కుపోతాడు చివరకు వర్కు షాపుపని మానుకోవడం కూడ తటస్థపడుతుందో ఏమో "

పావెల్ నిర్జనంగా వున్న ఆ నగరవీధుల్లో నడుస్తూ అనేక విధాల ఆలోచనలలో మునిగిపోయేడు

"వాడిని రాజకీయాలలోకి లాగాలనుకొన్నాను "

మరునాడు ఈ చిన్న పట్టణం వదలి పెద్ద పట్టణానికి పోతున్నాననీ, మళ్ళీ తన మిత్రుల్నీ సహచరుల్ని కలుసుకొంటాననీ పావెల్ హుషారుపడ్డాడు పెద్ద పట్టణం అతనిని బాగా ఆకర్షించింది ఎప్పుడూ సమ్మర్దంగావుండే ఆ వీధులు, అంతులేని జనప్రవాహం హడావిడి, ట్రాముల గణగణ, కార్ల అరుపులు అతని కేదో చెప్పలేనంత, ఉజ్జీవం కలిగిస్తాయి అన్నింటికన్నా పెద్దపెద్ద ఫ్యాక్టరీ బిల్డింగులు, పొగచూరిన కార్ఖానాలు, యంత్రాలు, ఝుమ్మని రొదచేసే ట్రాన్స్ మిషన్ బెల్టులు మళ్ళీ ఎప్పుడు కనబడతాయాయని అతని మనస్సు కొట్టుకుపోతుంది పెద్ద పెద్ద స్లైవీల్సు కోసం, యంత్రాల నూనెవాసన కోసం అతని మనస్సు ఉత్తప్తమవుతూంది ఈ చిన్న పట్టణం వీధుల్లో నడుస్తూంటే ఏదోదిగులుగావుందీ పొరుగూరు వచ్చినట్లుంది వీధుల్లో పగటి పూట నడుస్తున్నా ఏదోబాధగానేవుంది గుమ్మాల్లో కూర్చుని బాతాఖానీ వేసే ఆడవాళ్ళ కబుర్లు వినకూడదనుకొన్నా చెవిని పడతాయి

"ఎవరీ అక్కుపక్షి,"

"క్షయ రోగపక్షిలా వున్నాడు"

"కోటు మంచిదె తోడిగేడు ఎక్కడెత్తుకొచ్చేడోగాని"

అదే ధోరణిలో వ్యాఖ్యానాలూ, ఉపాఖ్యానాలూ అవ్వన్నీ వింటూంటే పావెల్‌కు అసహ్యమనిపిస్తూంది

చాలా కాలమయింది, ఇవ్వన్నీ మరిచిపోయి, తాను పనిచేసి స్నేహితుల్ని సంపాదించిన పెద్ద పట్టణంతో ఏదో సన్నిహిత సంబంధం ఏర్పడింది

అలా నడిచినడిచి పైన్ అడవివద్దకు వచ్చేసేడు అక్కడ బాటచీలివుంది కుడివేపున అడవికి ఆవల పాతజైలు గోడలమీద నాటిన ఇనుప ఈటెలబారూ, దాని వెనక ఎత్తయిన తెల్లని భవనాలూ కనిపిస్తున్నాయి

దానికి ఎదురుగావున్న మైదానంలోనే వాల్యాను వురితీసేరు ఆమెతోటి వాళ్ళని కాల్చిచంపేరు ఉరిస్తంభం నాటిన ప్రదేశానికి వెళ్ళి పావెల్ నిశ్శబ్దంగా ఒక్కనిముషం నిలబడ్డాడు తర్వాత మిట్టఎక్కి, విప్లవ వ్యతిరేకుల హత్యాకాండకు గురి అయిన వారందరినీ సమాధి చేసిన గోతివేపు నడిచేడు

మరణించినవారి ప్రియబంధువులు ఎంతో ప్రేమగా నాటిన స్ప్రూస్ మొక్కల నీడల్లో సమాధిస్థలం చల్లగావుంది

ఈ ప్రదేశంలోనే పావెల్ మిత్రులు బీదతనంలో మగ్గిపోతున్నవారు సుఖజీవితం గడపకలిగేటందుకని తమ ప్రాణాలు బలిపెట్టేరు బానిస పుట్టుకల నుంచి విముక్తి చేయడానికే వారు బలి దానం అయ్యేరు

పావెల్ నెమ్మదిగా తలమీదిటోపి తీసేడు  అతని మనస్సు శోకాకులితమై పోయింది

మనుష్యజీవితం అతడి ప్రియతమమైన ఆస్తి  దానినాతడు ఒక్కమారు మాత్రమే అనుభవించగలడు  పశ్చాత్తాపంతో కుమిలిపోనక్కర్లేకుండా, గతజీవితాన్ని తల్చుకొని దు ఖపడనక్కర్లేకుండా ఆ బ్రతుకు వెళ్ళబుచ్చుకోవాలి  చచ్చి పోయేటప్పుడు "ప్రపంచంలోకల్లా మానవ స్వాతంత్ర్య పోరాటం ఉత్తమోత్తమమైనది  దానిలోనే శక్తియుక్తులన్నీ వినియోగపరిచేను" అని సంతృప్తిపడ గలిగేటట్లు బ్రతకాలి  ఏ క్షణంలో మృత్యువువచ్చిపడుతుందోనన్నట్లు బ్రతికి ప్ర , ప్రతి ఘడియా ఉపయోగంలో పెట్టాలి

ఆలోచనలతో కోర్చాగిన్ సమాధి దగ్గర నుంచి వెనుతిరిగేడు

* * *

కొడుకు ప్రయాణానికి ఏర్పాట్లు చేయడం తల్లికెంతో బాధగా వుంది  ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయనీ, తన దు ఖం కనబడకుండా దాచుకొనేటందుకు ప్రయత్నిస్తున్నదనీ పావెల్ చూసేడు

"వెళ్ళిపోయేటప్పుడు ఈ మాటలెందుకమ్మా! ఏదీ  ఆకార్డియన్ ఓమాటిల్లా ఇయ్యి ఎన్నాళ్ళయిందో ముట్టుకొని  "

అతడు తలవంచుకొని ఆకార్డియన్ వాయించడం ప్రారంభించేడు  అతని సంగీతజ్ఞానంలో పొడసూపిన కొత్త గమకాలు విని తల్లి ఆశ్చర్యపడింది  అతడెప్పుడూ ఇల్లా వాయించగా ఆమె వినలేదు  ఆ పాటలుకూడా కొత్తవే  వేళ్లు వెనకటల్లే మెట్లమీద బహుసున్నితంగా పరుగులు తీస్తున్నాయి  కాని, ఈమారు అవి సృష్టిస్తున్న స్వరాలు కొత్తవి అతిగంభీరంగా వున్నాయి

* * *

పావెల్ ఒక్కడే స్టేషనుకు వెళ్ళేడు

కీవ్‌లో బండిదిగేడు  నగరం నడిబొడ్డువున్న క్రెష్చాతిక్ వీధికి బయలుదేరేడు నెమ్మదిగా వంతెన ఎక్కేడు  ఏమీ మార్పులేదు  డ్రైలింగుల మీదచేయి జారుస్తూ నెమ్మదిగా నడిచేడు  క్రిందికి దిగేముందు ఒక్కక్షణం నిలబడ్డాడువంతెన మీద  ఆ సమయంలో ఒక్కమనిషి కూడా లేదు

ప్రాంతీయ స్పెషల్ డిపార్టుమెంటు ఆఫీసులో వాకబు చేస్తే జకరయ్ చాలా నెలల క్రితమే పట్నం వదలి వెళ్ళిపోయేడన్నారు  ఆ రోజున డ్యూటీలో వున్న మనిషి పావెల్‌ను ఎరుగును  నిజంగా ఈతడు జకరయ్‌కి స్నేహితుడేనాయని చాలాసేపు నిదానంగా చూసి చివరకి చెప్పేడు  తుర్కిస్థాన్‌లో పనిచెయ్యడానికి ఆయనను తాష్కెంట్ పంపేరు  పావెల్‌కు

ఆ వార్త దిగ్భ్రమ కలిగించింది మారుమాట్లాడకుండా వెనక్కితిరిగేడు ఎంతో నీరసం అనిపించి మెట్లమీద చతికిలబడ్డాడు

ఇప్పుడెక్కడికి వెళ్ళాలి? తన స్నేహితులంతా వుండే సోలోమెంకా పోవాలంటే చాలాదూరం వుంది దగ్గరలోనే యూనివర్సిటీ వీధివుండాలని గుర్తు వచ్చింది అక్కడికి వెళ్ళొచ్చు జకరయ్ తర్వాత చూడాలనుకొన్నది రీటానే కదా ఆ రాత్రికి ఆకిమ్ ఇంట్లో గడపొచ్చు

రాత్రి గడిపేటందుకు ఏదోచోటు చూసుకోవాలి

వెనకటి స్నేహితులెవరూ వున్నట్లు లేదు వాళ్ళకోసం తిరిగేసరికి కాళ్ళరిగి పోతున్నాయి" అనుకుంటూ పావెల్ ముందుకునడిచేడు అయినా పాంక్రాటోవేనా పట్నంలో వుండకపోతాడా, ప్రయత్నించి చూద్దామనుకొన్నాడు అతడు వార్ఫుల దగ్గర్లో వుండేవాడు సోలోమెంకాకన్న అది దగ్గరలోవుంది

పాంక్రాటోవ్ ఇంటి సమీపానికి చేరేసరికి పావెల్ బాగా అలసిపోయేడు "ఇతడు కూడా లేకపోతే ఇంకెవ్వరినీ వెతకను పోయి ఆ పడవ క్రింద పడుకొని రాత్రి గడిపేస్తా " ననుకొంటూవెళ్ళి తలుపుతట్టేడు

ముసలామె తలుపుతెరిచింది ఆమె పాంక్రాటోవ్ తల్లి

"ఇగ్నాత్ వున్నాడా, మామ్మా "

"ఇప్పుడే వచ్చేడు "

ఆమె పావెల్‌ను గుర్తుపట్టలేదు వెనక్కితిరిగి కొడుకుని పిలిచింది

"ఇగ్నాత్ ! నీకోసం ఎవరో వచ్చేరు నాయనా!"

పావెల్ ఆమె వెనకనే ఇంట్లో అడుగుపెట్టి గదిలో భుజానవున్న 'కిట్ బాగ్' దింపుకున్నాడు పాంక్రాటోవ్ బల్లవద్ద కూర్చుని భోజనం చేస్తున్నాడు కొద్దిగా వెనక్కి తిరిగిచూస్తూ

"నేనే కూర్చుని మాట్లడండి పొద్దుటినుంచి కడుపులో ఏమీపడలేదు" అంటూ కఱ్ఱతెడ్డు తీసుకొన్నాడు

పావెల్ ఒక పక్కగావున్న కాలుకట్టుకట్టిన కుర్చీలో కూర్చున్నాడు తలనున్న టోపీతీసి, తన అలవాటు ప్రకారం దానితో మొహంతుడుచుకొన్నాడు

"ఇగ్నాత్ కూడా నన్నుగుర్తుపట్టకపోయేడే అంతగా మారిపోయేనా" అని అతని ఆశ్చర్యం

పాంక్రాటోవ్ ఒకటి రెండు గరిటెలపులుసు జుర్రుకొన్నాడు ఎంతసేపటికీ వచ్చిన అతడు మాట్లాడకపోయేసరికి వెనక్కితిరిగేడు

"ఏం మాట్లాడవేం? చెప్పు "

నోట్లో పెట్టుకోదలచిన రొట్టెముక్క మధ్యలోనే ఆగిపోయింది వచ్చిన అతని వేపు గుడ్లుమిటకరించి చూసేడు

"ఎవరిది "

పాంక్రాటోవ్ కంగారూ, ఆశ్చర్యమూ చూసి పావెల్ పకపక నవ్వేడు

పాంక్రాటోవ్ వెర్రిగా కేకవేసేడు "పావ్కా!"

"కాని, నువ్వుపోయేవనే అనుకుంటున్నాము ఆగు నీ పేరేమిటన్నావు?"

అతని అరువులు విని పాంక్రాటోవ్ పెద్దఅక్కా, తల్లీ పక్కగదిలోంచి పరుగెత్తివచ్చేరు ముగ్గురూ పావెల్‌ను ప్రశ్నలతో ముంచేత్తేరు చివరకాతడు పావెల్ కోర్చాగిన్‌నని ధృవపరచుకొన్నారు

ఇంట్లో అంతా నిద్రలోపడ్డాక కూడా పాంక్రాటోవ్ గడచిన నాలుగు నెలల ఘటనలనూ పావెల్‌కు వినిపిస్తూనే వున్నాడు

వాళ్ళు పడుకొనేసరికి అర్ధరాత్రి దాటిపోయింది మర్నాడుదయం పావెల్ లేచేసరికి పాంక్రాటోవ్ వార్ఫులకి వెళ్ళిపోయేడు సరిగ్గా అతని పోలికలోనే వుండే అతని చెల్లెలు దూశ్యా పావెల్‌కి టీ తెచ్చియిచ్చి, దగ్గరకూర్చుని ఒకటే కబుర్లు ప్రారంభించింది

పావెల్ వీధిలోకి బయలుదేరబోతుంటే దూశ్యా జ్ఞాపకం చేసింది

"మరిచిపోకు భోజనానికి రా "

పార్టీ గుబెర్నియా కమిటీ ఆఫీసు ఎప్పటల్లే మహా హడావిడిగావుంది తలుపు తియ్యడం, వెయ్యడం విధీవిరామం లేదు ఆఫీసునిండానూ, వసారాలలోనూ జనమే

ఎవళ్ళయిన ఎరిగినవాళ్ళు కనబడతారేమోనని పావెల్ కాస్సేపు వసారాలో తచ్చాడేడు కాని, ఎరిగిన మొఖాలేవీ కనబడలేదు ఇంక సరాసరి కార్యదర్శి దగ్గిరి కెళ్ళేడు అతడు నీలిరంగుకోటు తొడిగి పెద్దటేబిలు వెనక కూర్చునివున్నాడు పావెల్ గదిలోకిరాగానే ఒక్కమారు తలపైకెత్తి చూసి, మళ్ళీ తనవ్రాతలో మునిగిపోయేడు

పావెల్ అతని ఎదుట కూర్చుని, ఆకిమ్ తర్వాత కార్యదర్శిగా వచ్చిన ఈ కొత్తవాని రూపురేఖలు పరిశీలించేడు

కార్యదర్శి తనవ్రాత పూర్తిచేసుకొని తలపైకెత్తేడు

"మీకేం కావాలి ?"

పావెల్ తన కధనంతనూ చెప్పేడు

"కామ్రేడ్ ! ఇప్పుడు చేయవలిసిందల్లా పార్టీ సభ్యత్వపు పట్టికల్లో నాపేరు మళ్ళీ చేర్చడమే తర్వాత రైల్వే వర్కుషాపులకు పంపండి ఆ విధంగా సూచనలనివ్వండి "

కార్యదర్శి తన కుర్చీలో జేరగిలబడ్డాడు

"నీ పేరు సభ్యత్వపు లిస్టులో చేర్చడానికేముంది సులభమే " తర్వాత కొంత సందేహంలోపడ్డాడు "

"వర్కుషాపులకి పంపడమే కొంచెం ఇబ్బంది అక్కడ త్స్వెతాయేవ్ పని చేస్తున్నాడు అతడు గుబెర్నియా కమిటీ సభ్యుడు కూడాను మీకు మరోపని ఏదన్నా చూడవలసి వుంటుంది "

కోర్చాగిన్ కనుబొమ్మలు ముడిపడ్డాయి

"త్స్వెతాయేవ్పనికి నేను అడ్డం పోబోను పార్టీ కార్యదర్శిగాగాక నాపనిలోకి పంపమని అడుగుతున్నా నా ఆరోగ్యం ఇంకా పూర్తిగా కుదుటపడలేదు కనక నన్ను మరో పనిలోకి పంపకండి "

కార్యదర్శి ఒప్పుకొన్నాడు ఒక చిన్న కాగితం ముక్కమీద ఏదో గిలికేడు

"ఇది కామ్రేడ్ తుఫ్టాకివ్వండి అతడే అన్ని సంగతులూ చూస్తాడు "

తుఫ్టా దగ్గిరికి వెళ్ళేసరికి అతడు తన అసిస్టెంటుని చీవాట్లు పెడుతున్నాడు ఆ వాగ్వాదం వింటూ పావెల్ ఒక్క నిముషం నిలబడ్డాడు అదెంతకూ తెమిలేలాగ కనబడక పోయేసరికి ఎదుటపడ్డాడు

"తుఫ్టా! మరోమాటు తీరుబడిగా వాగ్వాదం పెట్టుకొందువుగాని, నా వ్యవహారం గురించి సర్దడానికి ఇదిగో జాబు తెచ్చేను "

తుఫ్టా కాగితం కేసి మనిషికేసీ మార్చి మార్చిచూసేడు ఎంతోసేపు అతనికేమీ అర్థం కాలేదు

ఆఖరుకి తెలిసింది

"ఓరి నువ్వుట్రా? అయితే చచ్చిపోలేదన్నమాట? ఇప్పుడేమిటి చెయ్యడం? నీపేరు పట్టికల్లో కొట్టేసేరల్లే వుంది నాచేత్తో నేనే నీపార్టీ కార్డును కేంద్రకమిటీ వాళ్ళ కిచ్చేను పైగా జనాభా లెక్కల్లోకూడా నీపేరు లేకుండా పోయింది ఆ లెక్కల్లో చేరనివాళ్ళు లేనట్లేనని కామ్సోమాల్ కేంద్రకమిటీ ఆదేశం పంపింది అందుచేత ఇంక మామూలు పద్ధతిలో దరఖాస్తు పెట్టుకోవడమే నీకున్నదారి "

తుఫ్టా కంఠం సమాధానం కోరడంలేదు

పావెల్ ముఖం చిట్లించేడు

"మళ్ళీ వెనకటినాటకం ప్రారంభించేవన్నమాట నీకు వయస్సు అట్టేలేక పోయినా కాగితాల పురుగుకన్న కనాకష్టం ఇంక నీకు జ్ఞానం రావడం ఎప్పుడు వొలోద్యా!"

తేలుకుట్టినట్లు తుఫ్తా ఎగిరిపడ్డాడు

"నాకేం నలహాలివ్వనక్కర్లేదు ఇక్కడి పనిబాధ్యతనాది ఆదేశాలన్నవి ఆచరించడానికిగాని, అతిక్రమించడానికికాదు నీ తిట్టుబోతుతనం ఏమిటోచూస్తా నన్ను పురుగంటావేం?"

ఈ అఖరు మాటలు బెదిరింపు స్వరంలో ఉచ్చరించేడు చేయివిసిరి ఇంక పొమ్మన్నట్లు సూచించేడు ఎదుట పెట్టివున్న వుత్తరాల బొత్తి దగ్గరకు లాక్కున్నాడు

పావెల్ నెమ్మదిగా లేచేడు గుమ్మందాకా వెళ్ళేక ఏదో గుర్తు వచ్చి మళ్ళీ తిరిగేడు తుఫ్తా ఎదురుగా టేబిల్‌మీద పడివున్న చీటి తానుతెచ్చినది తీసుకొన్నాడు అతడు చూస్తూ వూరుకున్నాడు పక్కనున్న గుమాస్తా అన్నీ గమనిస్తున్నాడు

పావెల్ వెనక్కి తిరుగుతూ అవహేళనగా ఎత్తిపొడిచేడు

"అంతా బాగానేవుంది లెక్కలన్నీ నేను తారుమారు చేసేను సరే చెప్పకుండా, చెయ్యకుండా చచ్చి వూరుకొంటున్న వాళ్ళతో ఎలా వ్యవహరిస్తున్నావోగాని, పాపం! అయినా ఎవడూ రోగపడకూడదని కాని, చావకూడదనికాని, ఆదేశాలలో వుండి వుంటుందనుకోను "

తుఫ్తా గుమాస్తా పట్టలేక! హో!హో!హో!అని నవ్వేడు

తుఫ్తా వ్రాస్తున్న పెన్సిలు మొన విరిగిపోయింది విసుగుతో దానినాతడు నేల బెట్టికొట్టేడు. అతడూ ఏదో అనబోయేడు కాని, ఆ లోపునే గదిలోకి నవ్వుతూ తుళ్ళుతూ చాలామంది తోసుకువచ్చేరు వాళ్ళల్లో ఓకునేవ్‌కూడా వున్నాడు పావెల్‌ను గుర్తుపట్టగానే మహానందపడ్డాడు అంతులేని ప్రశ్నలు వేసేడు మరోకాస్త సేపటికి మరింత మంది వచ్చేరు ఓల్గాయురినేవా కూడా వుంది పావెల్‌ను చూడ్డంతోనే ఆశ్చర్యం, ఆనందంతో చాలా సేపటివరకూ అతనిని పట్టుకొని వదిలిందేకాదు

వచ్చినవారికల్లా తన కధ మళ్ళీ మళ్ళీ చెప్పేడు

తన మిత్రుల ఆనందం, సానుభూతి, కౌగిలింతలు, కరచాలనాలు హడావిడిలో పావెల్ తుఫ్తాతోడి అనుభవాన్ని ఒక్క నిముషం మరచేడు

తన కధంతా చెప్పి తుఫ్తాతో జరిగిన సంభాషణ విని నలుగురూ గయ్‌మన్నారు తుఫ్తాను తినేసే లాగచూస్తు ఓల్గా కార్యదర్శి గదిలోకి విసవిస నడిచింది

ఓకునేవ్ మిగిలినవాళ్ళని "రాండి" అన్నాడు

"రాండి నెజ్దానోవ్‌ను చూద్దాం ఈ సంగతేదో అతడు చూస్తాడు "

పావెల్‌ను రెక్కబట్టుకొని ఒకునేవ్ లాక్కుపోతూంటే, మిగిలిన వాళ్ళంతా వెంటబడ్డారు బిలబిలలాడుతూ అందరూ ఓల్గావెనకనే కార్యదర్శి ఆఫీసులో జొరబడ్డారు

"తుఫ్తాని ఆఫీసులోంచి తీసేసి ఓ ఏడాదిపాటు పాంక్రాటోవ్ క్రింద మూటలు మోయించాలి అతడికి అధికారమదం "

ఒకునేవ్, ఓల్గా తదితరులు తుఫ్తాను ఆఫీసులోంచి తీసెయ్యాలని డిమాండు చేస్తుంటే గుబెర్నియా కమిటీ కార్యదర్శి సానుభూతిగా విన్నాడు

అన్నీ విని కోర్చాగిన్‌ను మళ్లీ తీసుకుంటాం, అంటూ అతడు ఓల్గాకు భరోసాయిచ్చేడు

సందేహం అక్కర్లేదు కోర్చాగిన్‌ను తీసుకుంటాం వెంటనే అతనికి కొత్త కార్డు ఇస్తాం తుఫ్తా వట్టి అస్తవ్యస్తపు మనిషి నేను ఎరుగుదును కాని, తనకు వప్పచెప్పిన పనిని బాగా చేస్తాడు నేను అనేకచోట్ల చూసేను కామ్‌సోమాల్ జనాభా లెక్కలు ఒక్కచోటా సరిగ్గాలేవు ఒక్క అంకెను నమ్మడానికి వీల్లేదు ఇక్కడామాత్రం అన్నీ సక్రమంగా వున్నాయి తుఫ్తా తరుచుగా రాత్రి తెల్లవార్లూ కూర్చుని పనిచేస్తుంటాడు మీరు ఎరుగుదురు అందుచేత నా అభిప్రాయం ఇది అతనిని తీసెయ్యడం ఎంతోసేపు కాదు కాని, అతని స్థానంలో వచ్చేవాడు వట్టి కబుర్లుపోగయినా, పని తెలియకపోయినా, మనకి అధికారమదోన్నత్తులూ వుండరు, ఆఫీసులో ఒక్కపనీ జరుగదు అతనిని పనిలో వుండనిద్దాం కాస్తగట్టిగా చీవాట్లు పెడతాను దానితో కొన్నాళ్ళు తిన్నగావుంటాడు తరువాత చూసుకొందాం "

ఒకునేవ్ వొప్పుకొన్నాడు

"సరే, వుండనీ రా, పావ్లూషా! మనం సోలోమెంకా పోదాం ఈవేళ రాత్రి క్లబ్బులో కార్యకర్తల మీటింగుంది "కోర్చాగిన్ మాట్లాడుతారు" అన్నామంటే ఎంత ఎలా వుంటుంది! నువ్వు చచ్చిపోకపోవడం వుందే చాలా అద్భుతంగా వుంది పావ్లూషా చచ్చిపోతే శ్రామిక వర్గానికి నీవల్ల ఉపయోగం ఏం వుంటుంది అంటూ అతడు మిత్రుని భుజం మీద చెయ్యివేసి తీసుకుపోయేడు "ఓల్గా! నువ్వూ వస్తావా"

"ఆహా "

* * *

కోర్చాగిన్ భోజనానికి పాంక్రాటోవ్‌ల యింటికి వెళ్ళనేలేదు అసలు ఆ రోజునే అటు వెళ్ళలేదు సోవియట్ భవనంలోని తన గదికి ఒకునేవ్ అతనిని తీసుకుపోయేడు సంపాదించగలంతలో మంచి భోజనం సమకూర్చేడు ఉన్న ఒక కట్ట వార్తా పత్రికలూ,

జిల్లాకామ్‌సోమాల్ బ్యూరో సమావేశాల మినిట్సు వ్రాసిన పెద్దఫైళ్ళూ అతని ఎదుట పడేసేడు

"ఇవన్నీ ఓమారు చూడు నువ్వు టైఫన్‌తో మంచాన పడివున్నప్పుడు ఎన్నెన్నో జరిగిపోయేయి మళ్ళీ సాయంకాలం వస్తా ఇద్దరం కలిసి క్లబ్బుకి వెడదాం ఆయాసం అనిపిస్తే కాసేపు పడుకో "

ఓకునేవ్‌కు పోర్టుఫోలియో చేతపట్టడమంటే తగని అసహ్యం అది పరుపు క్రిందపడేసివుంచేడు ఇంక అన్ని రకాలకాగితాలూ జేబుల్లో కూర్చుకొని, వెడుతున్నా నని చెప్పి వెళ్ళిపోయేడు

సాయంకాలం అతడు వచ్చేసరికి గది అంతా కాగితాలే పరుపు కిందవున్న పుస్తకాలు కూడా బయటికి వచ్చేసేయి వాటిలో కొన్ని టేబిల్ ఎక్కేయి తన మిత్రుడి తలగడ క్రింద కనబడిన కేంద్ర కమిటీ జాబుల్ని చదువుతూ పావెల్ మంచం మీద కూర్చుని వున్నాడు

ఓకునేవ్ కోపం అభినయించేడు

"గది మహా అందంగా చేసేవుకాదూ వుండుండు అవన్నీ రహస్యపత్రాలు, నీబోటిగాడికి గది వప్పచెప్తే ఇంతకన్న మరొకటి అవుతుందా?"

పావెల్ నవ్వుతూ ఉత్తరం ముగించి ప్రక్కన పెట్టాడు

ఇదేం రహస్య వుత్తరం కాదులే కాని దీపానికి నీడకోసం చాటుపెట్టిన వుత్తరం వుంది చూడు, దానిమీద వుంది రహస్యం అని చూడు ఇది చివరలు ఎలా కాలిపోయిందో "

"ఆ దిక్కు మాలిన వుత్తరంకోసం మూడురోజుల నుంచి వెతుకుతున్నా ఏమైపోయిందో అనుకొంటున్నా ఆ జ్ఞాపకం వస్తుంది వోలింట్సేవ్ దాన్ని నీడకోసం అడ్డం పెట్టేడు తర్వాత దానికోసం గదంతా తిరగేసేడు "

ఓకునేవ్ ఆ జాబు తీసుకొని జాగ్రత్తగా మడిచి పక్కకింద తోసేడు

"అన్నీ మళ్ళీ వచ్చి సర్దుకుందాం లే, కాస్త ఎంగిలిపడి క్లబ్బుకి పోదాం రా, టేబిల్ దగ్గరకు లాక్కో"

కాగితాన్ని చుట్టబెట్టిన ఎండుహెర్రింగుచేప నొక జేబులోంచీ, రెండురొట్టెలు మరో జేబునుంచీ తీసేడు టేబిల్‌మీద వార్తా పత్రిక కాగితం ఒకటి పరిచేడు హెర్రింగ్ చేపతల చేతిలోపట్టుకొని, టేబిల్ వంచకేసి కొట్టిదులిపేడు

టేబిల్ మీద కూర్చుని, దవడలు ఆడిస్తూ ఓకునేవ్ మహాహుషారుగా ఆనాటి వార్తలన్నీ వినిపిస్తూ, హాస్యాలాడుతున్నాడు

* * *

క్లబ్బు దగ్గరకెళ్ళేక వెనకదారిని వేదిక వెనకనున్న తలుపుగుండా ఓకునెవ్ పావెల్‌కు లోపల ప్రవేశపెట్టేడు విశాలమైన ఆ హాలులో వేదిక సమీపంలో వున్న పియానో పక్కన తాల్యాలగూటినా, అన్నా బోర్హర్టులు రైల్వేజిల్లా కామ్‌సోమాల్ సభ్యులతో కూర్చుని మాట్లాడుతున్నారు రైల్వేవర్కుషాపుల్లోని కామ్‌సోమాల్ సంస్థ కార్యదర్శి వోలిన్ ట్సేవ్ అన్నా కెదురుగా కూర్చునివున్నాడు

అతనిపక్కనే, పియానో మూతమీద మోచేయి అనుకొని త్స్వేతాయేవ్ నిలబడివున్నాడు అతనిముఖం చాలా అందమైనది

తాల్యా ఓకునెవ్‌ను చూడగానే "అడుగో, నికోలాయ్!" అంది

"ఏమిటబ్బా! అంత హుషారుగా వున్నాడు "

నలుగురూ ఓకునేవ్‌ను తమ మధ్య కూర్చోబెట్టుకొని ప్రశ్నలతో ముంచెత్తేరు

* * *

ఓకునెవ్ చేతిక్రింద గంట 'గంయ్' మంది వట్టి వాగుడు గుల్లలు కూడా వులిక్కిపడి మాటలు కట్టిపేట్టరు

తోకరేవ్ వెనుకవేపున పచ్చని ఫ్రేమలో 'కమ్యూనిస్టు మానిఫెస్టో' రచయిత సభాసదుల్ని అవలోకిస్తున్నాడు ఓకునేవ్ సభను ప్రారంభిస్తూంటే తోకరేవ్ వేదిక ఎక్కివింగ్‌లో నిలబడి సమయం కోసం వేచివున్న కోర్చాగిన్ వంక ఎంతో ఆప్యాయంతో చూస్తున్నాడు

"కామ్రేడ్స్! ఈవేళ అజెండాలో ప్రస్తుత నిర్మాణ సమస్యల చర్చ ప్రధానాంశం దానిని ప్రారంభించడానికి ముందు ఒక కామ్రేడ్ మాట్లాడ్డానికి అనుమతికోరేడు ఆయనను మాట్లాడనివ్వాలని నేనూ, తోకరేవూ కూడా ప్రతిపాదిస్తున్నాం "

సభికులు అంగీకరించేరు ఓకునెవ్ పిలిచేడు

"మాట్లాడవలసిందిగా పావ్కా కోర్చాగిన్‌ను ఆహ్వానిస్తున్నా "

సభలో వున్న నూరుమందిలో కనీసం ఎనభయిమంది కోర్చాగిన్‌ను ఎరుగుదురు ఫుట్‌లైట్లు వెలుతురులో తమకు పరిచితమైన విగ్రహం నిలబడి వుపన్యాసం ప్రారంభించగానే అందరూ సంతోషం, ఉత్సాహంతో చప్పట్లు కొట్టేరు

"కామ్రేడ్స్!"

కోర్చాగిన్ కంఠంలో వుద్రేకం వినబడపోయినా మనిషి చాలా ఉత్సాహంగా వున్నాడు

"మిత్రులారా! మీతో కలిసి పనిచేయడానికి మళ్ళీ వచ్చేను వచ్చినందుకు చాలా ఆనందంగా వుంది ఇక్కడ నా మిత్రులు చాలామంది కనిపిస్తున్నారు సొలోమెంకాలో

కామ్‌సోమాల్ సభ్యుల సంఖ్య వెనకటికన్న నూటికి ముప్ఫయి పెరిగిందని విన్నాను వర్కుషాపుల్లో సిగరెట్ లైటర్లు తయారుచెయ్యడం మానేసేరనీ, రైల్వే యార్డుల సమాధుల్లోంచి పాతకళేబరాల్ని పైకితీసి మరమ్మతులకోసం పంపుతున్నారనీ తెలిసింది అంటే మనదేశం పునరుజ్జీవం పొందుతున్నదన్నమాట శక్తి కూర్చుకొంటున్నదని అర్థం మన జీవితాల కొక గమ్యం చిక్కింది ఈ సమయంలో నేను చచ్చిపోతానా "?

కోర్చాగిన్ ముఖాన చిరునవ్వు వెలిసింది

జనం చప్పట్లు కొడుతూ, హర్షధ్వనులు చేస్తుండగా పావెల్ వేదికదిగి అన్నా, తాల్యాలు కూర్చున్నచోటికి వెళ్ళేడు వాళ్ళిద్దరూ అతనివేపు చేతులుచాచి తమమధ్య కూర్చోబెట్టుకున్నారు తాల్యా అతని చేయిపట్టుకొని చాలాసేపుదాకా వదలలేదు అన్నా తెరిచిన కన్ను మూయకుండా అతనివంక ఆశ్చర్యంగా చూస్తూంది

* * *

రోజులు గడిచిపోతున్నాయి కాని, గడుస్తున్నట్లే అనిపించడంలేదు రోజూ ఏదో కొత్తే పొద్దుటేలేచి పావెల్ ఈ వేళ ఈ పని చెయ్యాలనుకొంటాడు కాని, తీరా చూసేసరికి అనుకొన్న పనంతా జరగదు రోజులో గంటలు చాలడం లేదనుకొంటుంటాడు

అతడు పావెల్ గదిలోకి మారేడు రైల్వే వర్కుషాపుల్లో ఎలక్ట్రికల్ ఫిట్టరుకు అసిస్టెంటుగా పనిలో చేరేడు

కామ్‌సోమాల్ నాయకత్వం ప్రస్తుతానికి తీసుకోను అన్నప్పుడు అతనికి ఓకునేవ్‌తో పెద్ద చర్చపడింది కాని, చివరకాతడు ఒప్పుకొన్నాడు

"వర్కుషాపులో కాలుచాచుకు కూర్చుంటావంటే ఇక్కడ మనుష్యులు లేరు జబ్బుగా వున్నానని సాకు చూపించకు టైఫస్ నుంచి బయటపడ్డాక నెలరోజులపాటు కర్రపుచ్చుకొని తూలితూలిపడుతూ పనిచేసేను నాకన్ను కప్పబోకు పావ్కా! నీ వ్యవహారం నాకు తెలుసు ఇందులో రహస్యం వేరు చెప్పు "

"కోల్యా! నీ మాట అబద్ధం కాదు నిజమే చదువుకోవాలని చూస్తున్నా "

ఓకునెవ్ ఎగిరిగంతేసేడు

"నే చెప్పలేదూ అసలు సంగతి వేరు నాకు మాత్రం చదువుకోవాలని లేదంటావా? పెద్ద నువ్వే మొనగాడివైనట్లు నువ్వు చదువుకోవడానికి వెడితే ఈ బండిని మేం లాగలేం? అదేం పనికిరాదు రేపు పొద్దుటినుంచి ఆర్గనైజరుగా పనిచూడు "

కాని, చాలాసేపు వాదన జరిగేక ఓకునేవ్ వొప్పుకొన్నాడు

"సరే రెండునెలలపాటు మాట్లాడను నీ విషయంలో యెంతో మెత్తగా వుంటున్నా తెలుసా? కాని త్స్వెతాయేవ్‌తో ఈ వ్యవహారం సాగదు అతడు కాస్త పెంకిఘటం ఏమనుకున్నావో "

వర్కుషాపులో పావెల్ అడుగు పెట్టగానే త్స్వెతాయేవ్ బెదిరేడు ఇంక నాయకత్వం కోసం తగువు ప్రారంభమవుతుందని అతడు అభిప్రాయపడ్డాడు అది తనకు అవమానంగా భావించేడు గట్టిగా ఎదుర్కోవాలని దృఢపరచుకొన్నాడు

కాని, త్వరలోనే తన అభిప్రాయం తప్పు అని గ్రహించేడు తనను కామ్‌సోమాల్ బ్యూరో సభ్యుణ్ణిగా చెయ్యడానికై ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలియగానే కోర్చాగిన్ కార్యదర్శి ఆఫీసుకు వెళ్ళేడు ఓకునేవ్‌తో మాట్లాడేననీ, తనపేరు ఎజెండానుంచి తీసెయ్యమనీ అడిగి తీయించివేసేడు

షాప్పులో వున్న కామ్‌సోమాల్ సెల్‌లో పావెల్ రాజకీయ తరగతులు తీసుకొన్నాడు కాని, బ్యూరోలో పనికి వొప్పుకోలేదు నాయకత్వంలో అతనికి స్థానం లేకపోయినా సమిష్టి కార్యక్రమాలన్నింటా అతని పలుకుబడి స్పష్టంగా కనిపిస్తూనే వుంది సహచరుడుగా, ఆర్భాటం ఏమీలేకుండా అనేక సందర్భాల్లో త్స్వెతాయేవ్‌ను చిక్కుల్లోంచి బయటపడేసేడు

[illegible]జున త్స్వెతాయేవ్ షాపులోకి వచ్చేసరికి అందరు కామ్‌సోమాల్ సభ్యులూ, పార్టీ సభ్యులు కానివారు మూడుడజన్ల మంది కిటికీలన్నీ కడిగేవారూ, మిషన్ల వద్ద పేరుకుపోయిన మడ్డినీ, మట్టినీ గోకేవారూ, యార్డులోవున్న చెత్తనంతనూ బయటకు తీసుకుపోయి పారేసేవారూ మహా హడావిడిగా వున్నారు

పావెల్ పెద్దచీపురు తీసుకొని సిమెంటునేలని పట్టుకొన్న నూనెమరకలూ, గ్రీజుమరకలూ, తుడుస్తున్నాడు

"వసంతోత్సవాలాయేం?" ఏమిటీ అలంకరణం?"

"ఈ మడ్డి చూస్తుంటే అసహ్యం వేస్తుంది ఈ మధ్య చీపురు కట్టమొహం చూసినట్లులేదు ఒక్కవారంలో చూడు కొత్త దానిలాగ చేసేస్తాం "

త్స్వెతాయేవ్ భుజాలు కుదుపుకొని వెళ్ళిపోయేడు

తమ వర్కుషాపును శుభ్రం చేసుకొన్నాక ఎలక్ట్రిక్ పనివాళ్ళు ఫ్యాక్టరీ యార్డుమీద పడ్డారు పనికిరాని వస్తువులన్నీ తెచ్చి ఆ యార్డులో పడేస్తుండడం మామూలు అల్లాగ ఏళ్ళ తరబడి పడేసిన సామానులక్కడ పేరుకొనివున్నాయి

"ఇంతకన్న ముఖ్యమైన పనులు చాలా వున్నాయి యార్డుకేం తొందరొచ్చింది?"

స్ట్రీజ్ చాలా ఆశ్చర్యపడ్డాడు

"బాగుంది"

షాపులో ఒక మారుమూల ఇంకా కొంతమందిచేరి బాగుచేత కొనసాగిస్తు న్నారు
స్ట్రీజ్ ఆ వేపు బయలుదేరేడు దారిలో రంగుడబ్బా తీసుకెడుతూ కోర్చాగిన్ ఎదురయ్యేడు

"మాట" అని ఇంజనీరు అతనిని ఆపేడు

"మీరు చేస్తున్నపని చాలా బాగుంది కాని, రంగులు ఎక్కడ సంపాదించేరు?

నా అనుమతి లేనిదే రంగులు ముట్టుకోవద్దని గట్టిగా చెప్పలేదూ? ఇల్లాంటివాటి క్కూడా రంగులు ఎక్కడతేగలం? మనకున్నది ఇంజన్లకే చాలదుకదా "

"లేదు, మీరు పారేసిన డబ్బాల అడుగులుగోకి తీసేం రెండురోజులు కష్టపడితే కష్టపడ్డాం కాని ఇరవయ్యియిదు పౌనులరంగు తీసేం కామ్రేడ్ ఇంజనీర్! మేమిక్కడి నిబంధనలు వేటిని అతిక్రమించడంలేదు

ఇంజనీరు బిక్కమొగం వేసేడు అనవసరంగా తొందరపడ్డామే అనుకొన్నాడు

"అయితే కానీండి బాగుంది ఈ పనెందుకు ప్రారంభించేరు వర్కుషాపు శుభ్రంగావుంచాలనే ప్రయత్నం ఎందుకు వచ్చింది? ఎవరి పనివారు పూర్తి చేసేకనే చేసేరుకదు?"

ఇంజనీరు స్వరంలో దిగ్భ్రాంతి వినబడుతుంది

"ఔను మీరేమనుకొన్నారు?"

"కాని "

కామ్రేడ్ స్ట్రీజ్! ఇందులో ఆశ్చర్యం ఏమీలేదు దుమ్మూ, ధూళి గురించి కమ్యూనిస్టులు పట్టించుకోరని మీకెందుకు అనిపించింది "?

రంగు ఇంజనీరు మీద పడకుండా తప్పించుకొని కోర్చాగిన్ వెళ్ళిపోయేడు ప్రతిరోజూ సాయంకాలం పావెల్ లైబ్రరీలో హాజరవుతాడు ఓ రాత్రి వరకూ అక్కడే వుంటున్నాడు లైబ్రేరియన్లతో స్నేహంచేసేడు వాళ్ళని ఒప్పించి తనకి కావాలసిన పుస్తకాలకోసం బీరువాలలో వెత్కుకొనేటందుకు అధికారం సంపాదించేడు

నిచ్చెనవేసుకొని గంటలతరబడి ఒకటి తర్వాత ఒకటిగా పుస్తకాలన్నీ తిరగేసేడు

అక్కడివన్నీ పాతపుస్తకాలే ఆధునిక గ్రంథాలన్నీ ఒక్క బీరువాలో మాత్రమే వున్నాయి మార్క్సు వ్రాసిన 'కాపిటల్' జాక్‌లండన్ వ్రాసిన ఉక్కుపాదం వగైరాలన్నీ దాంట్లోవున్నాయి పాతపుస్తకాలు తిరగేస్తుంటే 'స్పార్టకస్' కనబడింది దానిని రెండు రాత్రులలో పూర్తిచేసేడు బాగా నచ్చింది తెచ్చి బీరువాలో మాక్సింగోర్కీ రచనల ప్రక్కనపెట్టేడు ఇలా ఆధునిక విప్లవ సాహిత్యాన్ని వెలికితియ్యడంలో కొన్నాళ్ళు గడిచింది

లైబ్రేరియన్లు ఏమీ అనలేదు ఏ పుస్తకం ఎక్కడున్నా వాళ్ళకేం పట్టలేదు

* * *

ఒక చిన్న ఘటనతో అంతవరకూ ప్రశాంతంగా సాగిపోతున్న రైల్వేవర్కు షాపులో కామ్‌సోమాల్ జీవితం అల్లకల్లోలం అయింది మరమ్మతుల పనిచేసే కోస్త్యాఫిడిన్ విదేశాలనుంచి తెప్పించిన మంచి ఖరీదయిన డ్రిల్లును ఒక ఇనప ముక్కమీద విరగకొట్టేడు ఫిడిన్ పరమబద్ధకుడు చప్పిడిముక్కూ స్ఫోటకం మచ్చుల మొగం అతడూ సెల్‌కమిటీ సభ్యుడు నిర్లక్ష్యం మూలంగానే డ్రిల్లు విరిగి పోయింది అంతకన్నా ఆధమం, దానిని పాడుచెయ్యాలనే చేసేడా అనిపించిన ఘటన అది

"కళ్ళులేవాయేం? అంతకన్న డ్రిల్లు చేసేపద్ధతి తెలియదా "

ఆ విధంగా చేస్తే డ్రిల్లు ఎంతోకాలం మనదనే వుద్దేశంతో త్స్వెతాయేవ్ కోస్త్యాను కేకలు వేసేడు

కోస్త్యా ఎదురుతిరిగేడు లేదు మళ్ళీ నడిపేడు ఆ విషయం చెప్పడానికై ఖోడొరోవ్ వెంటనే డిపార్టమెంటు అధికారివద్దకు వెళ్ళేడు కాని, ఈలోపున కోస్త్యా డ్రిల్లుపని చేస్తుండగానే దానినల్లా వదిలి నూనె తేవడం కోసం వెళ్ళేడు ఖొడొరోవ్ మళ్ళీ వచ్చేసరికి నూనెవేసి అతడు అనవసరంగా అల్లరి చేసేడనిపించాలని అతని వూహ కానీ నూనె 'కాన్'తో వచ్చేసరికి డ్రిల్లు విరిగిపోయింది ఫీడిన్‌ను బర్తరపు చేయాలని సిఫార్సుచేస్తూ డిపార్టుమెంటు అధికారి పైకి రిపోర్టు చేసేడు కామ్‌సోమాల్ సెల్లుబ్యూరో ఫిడిన్ తరపున నిలబడి కామ్‌సోమాల్స్ మీద ఖోడొరోవ్‌కు కక్షవున్నదనీ, అదే దీనికి కారణమనీ వాదన ప్రాంభించేరు మేనేజ్‌మెంటు ఫిడిన్‌ను బర్తరపు చేయాలన్నారు కేసును వర్కుషాపులోని కామ్‌సోమాల్ కార్యవర్గం ముందు పెట్టేరు గొడవ ప్రారంభమయింది

కోస్త్యాను చీవాట్లుపెట్టి, మరోపనికి పంపేస్తే చాలునని కార్యవర్గ సభ్యులయిదుగురిలో ముగ్గురి అభిప్రాయం వారిలో త్స్వెతాయేవ్ ఒకడు ఫిడిన్‌ను అసలు శిక్షించనేకూడదన్నారు, తతిమ్మా ఇద్దరూ

త్స్వెతాయేవ్ ఆఫీసులో కార్యవర్గం సమ్మేళనం పిలిచేరు ఎర్రని గుడ్డపరిచిన పెద్ద టేబిలుచుట్టూ బెంచీలు, బల్లలు వేసివున్నాయి వాటన్నింటిని వడ్రంగి కార్ఖానాలో యువ కమ్యూనిస్టులే తయారు చేసుకొన్నారు గోడలమీద నాయకుల బొమ్మలున్నాయి టేబిలు వెనకనున్న గోడనంతనూ ఆవరించేటంత పెద్ద రైల్వేవర్క్‌షాప్ బ్యానరువుంది

త్స్వెతాయేవ్ ఇప్పుడు 'హోల్‌టైమ్‌వర్కరుగా వుంటున్నాడు వృత్తికి అయితే ఫౌండ్రీపనివాడు కాని నిర్మాణవ్యవహారాలలో కుశలత వుండడంచేత కామ్‌సోమాల్ నిర్మాణంలో నాయకుడుగా నియమించబడ్డాడు కామ్‌సోమాల్ జిల్లాకమిటీ కార్యవర్గసభ్యుడు గుబెర్నియా కమిటీసభ్యుడూను యంత్రకర్మాగారానికి సంబంధించిన ఫౌండ్రీలో పనిచేసేడు ఈమధ్యనే రైల్వేషాపుల్లోకి వచ్చేడు ప్రథమం నుంచీ మేనేజ్‌మెంటు వ్యవహారాలు తన చేతిలోకే తీసుకొన్నారు ఆత్మ విశ్వాసంగల మనిషి, కాని, కొంచెం తొందరపాటువుంది మొదటినుంచీ ఇతర కామ్‌సోమాల్ సభ్యులలో చొరవ తల ఎత్తనివ్వకుండానే చేసేడు

ప్రతిదీ తానే చేసుకొనేవాడు కాని, అన్ని పనులూ చెయ్యలేడు దానితో విసుక్కొని ఇతరులెవళ్ళూ పనిచెయ్యడంలేదనేవాడు

ఆఫీసులో అలంకారాలుకూడా ఆయన చేతిమీదగానే జరిగేయి

ఖరీదైన సోఫా ఒకటి క్లబ్బు గదిలోంచి తెప్పించి తనగదిలో వేయించేడు ఇప్పుడాతడు దానిలోనే కూర్చుండి సమావేశాన్ని నిర్వహిస్తున్నాడు కార్యవర్గ సభ్యులకు మాత్రమే ప్రవేశంవున్న రహస్య సమావేశం అది పార్టీ ఆర్గనైజర్ ఖోముటోవ్ మాట్లాడబోతూంటే తలుపుకొట్టిన చప్పుడయింది త్స్వెతాయేవ్ విసుక్కున్నాడు మళ్ళీ చప్పుడయింది కాత్యాజెలెనోవా లేచివెళ్ళి తలుపు తీసింది గుమ్మంలో కోర్చాగిన్ నిలబడివున్నాడు అతనిని లోనికి రానిచ్చి ఆమె మరల తలుపు వేసేసింది

అక్కడ ఖాళీగావున్న ఒక కుర్చీలోపావెల్ కూర్చోబోతూంటే త్స్వెతాయేవ్ పిలిచేడు

"కోర్చాగిన్! కార్యవర్గం రహస్యంగా సమావేశమవుతూంది "

పావెల్ సిగ్గుపడ్డాడు మొగం కందిపోయింది నెమ్మదిగా టేబిలువంక తిరిగేడు

"నాకు తెలుసు కాని ఫిడిన్ వ్యవహారంలో మీ అభిప్రాయం తెలుసుకోవాలని వచ్చేను, ఆ సందర్భంలో నేను చెప్పవలసిందొకటుంది ఏమంటారు? నేను వుండడం మీకేమన్నా అభ్యంతరమా?"

నాకేమీ అభ్యంతరంలేదు కాని, రహస్య సమావేశాలన్నవి కార్యవర్గసభ్యులకే పరిమితం ఆ సంగతి నీ వెరగవా? జనం ఎక్కువైనకొద్దీ చర్చలు సాగవు

"పర్యవసానం తేల్చడం కష్టం అవుతుంది అయినా వచ్చేవుగనక కూర్చో "

కోర్చాగిన్‌కు ఇంత చిన్నపుచ్చుకోవలసిన పరిస్థితి ఎన్నడూ తటస్థపడలేదు

"ఏమిటీ ఆర్భాటం" అని ఖోముటోవ్ అయిష్టం కనబరిచేడు కాని పావెల్ ఏమీ అనవద్దని నివారించి మాట్లాడక కూర్చున్నాడు ఖోముటోవ్ తన ప్రసంగం ప్రారంభించేడు

"నే చెప్పదలచుకొన్నది ఖోడోరోవ్ పాతకాలం మనిషే కాని క్రమశిక్షణ మాటేమిటి? కామ్‌సోమాల్సంతా డ్రిల్లులు విరిచెయ్యడం ప్రారంభిస్తే పని ఎల్లా జరుగుతుంది? అంతేకాదు పార్టీ సభ్యులు కానివారిని మనంచూపే ఆదర్శం ఇదా? నావుద్దేశ్య ్లో కోస్త్యాకు గట్టి హెచ్చరిక నివ్వాలి "

అతడు పూర్తిచేసేవరకన్నా ఊరుకోకుండా త్స్వెతాయేవ్ అభ్యంతరం చెప్పేడు పదినిముషాలు గడిచింది సభికుల ఆలోచనలెల్లావున్నాయో కోర్చాగిన్ పసికట్టేడు చర్చ ముగిసింది వోటుకి పెట్టబోయే సమయంలో తానూ మాట్లాడు తానన్నాడు త్స్వెతాయేవుకి ఇష్టం లేదు అయినా అంగీకరించేడు

పావెల్ ప్రారంభించేడు ఆ ప్రయత్నంగానే అతని కంఠస్వరం కఠినం అయింది

"ఫిడిన్ వ్యవహారంలో నా అభిప్రాయం చెప్పాలనుకొంటున్నా, కామ్రేడ్స్ ! ఫిడిన్ వ్యవహారం మనకో హెచ్చరిక అనాలి కోస్త్యా చేసిన పనిలో లేదు అసలు విషయం నేను నిన్న కొన్ని లెక్కలు సంగ్రహించేను "

పావెల్ జేబులోంచి ఒక నోటుబుక్కుతీసి చదవడం ప్రారంభించేడు

'వీటిని టైమ్ కిపర్' దగ్గర తీసుకొన్నాను వినండి జాగ్రత్తగా మన కామ్‌సోమాల్స్ లో నూటికి ఇరవై ముగ్గురు రోజూ పనిలోకి అయిదునుంచి పదిహేను నిముషాలకు వరకు ఆలస్యంగా వస్తున్నారు అదో మామూలైపోయింది ప్రతినెలా ఒకటిరెండు రోజులపాటు చెప్పకుండా పనిలోంచి గైర్ హాజరయ్యేవాళ్ళు నూటికి పదిహేడుగురు దాకా వున్నారు పార్టీ వాళ్ళుకాని పడుచువాళ్ళలో నూటికి పధ్నాలుగుమంది గైరుహాజరు అవుతున్నారు ఇదిచూస్తుంటే కఱ్ఱుకాళ్ళి పెట్టినట్లుంటుంది ఇంకా కొన్ని లెక్కలు వ్రాసుకొచ్చేను వినండి పార్టీ సభ్యులు నాలుగు శాతం మంది నెలకోరోజు పనిఎగవేస్తున్నారు నాలుగు శాతం పనికి ఆలస్యంగా వస్తున్నారు పైవాళ్ళలో పదకొండు శాతం నెలకోరోజు గైర్హాజరవుతున్నారు పదమూడుశాతం తప్పకుండా ఆలస్యంగా పనిలోకివస్తున్నారు విరిచివేసిన పనిముట్లలో నూటికి తొంభయివరకూ పడుచువాళ్ళచేతుల్లోనే విరుగుతున్నాయి వాళ్ళల్లో ఏడుశాతం కొత్తగా వచ్చిన వాళ్ళు దీని అర్థం ఏమిటి? పార్టీ సభ్యులకన్నా, పైవాళ్ళకన్నా కామ్ సోమాల్స్, ఎక్కువ నాశనం చేస్తున్నామన్నమాట అన్నిచోట్లా ఇదేమాదిరిగా లేదు ఫోంగ్రీలో పనిబాగావుంది ఎలక్ట్రిక్ పనివారిలోకూడా ఫరవాలేదు మిగతా అంతటా ఇంచుమించు ఒకే మాదిరిగావుంది క్రమశిక్షణగురించి చెప్పవలసిందాంట్లో శతాంశం కూడా ఖోముటోవ్ చెప్పనేలేదని నా అభిప్రాయం ఈ ఎగుడుదిగుళ్ళన్నీ సరిచెయ్యడానికి వెంటనే పూనుకోవాలి ఇక్కడ ఆందోళన ప్రారంభించడం నా వుద్దేశంకాదు కాని, ఏదోచోట ప్రారంభించాలి కదా ఈ నిర్లక్ష్యాన్నీ, బద్ధకాన్నీ తుదముట్టించాలి పెట్టుబడిదారీ యజమానుల కోసం పనిచేసిన రోజుల్లో ఇంతకంటె బాగా పని జరిగేది అని పెద్దవాళ్ళు నిర్మొగమాటంగా చెప్తున్నారు ఇప్పుడు యాజమాన్యం మనదే ఇంకెందుకు సరిగ్గా పనిచెయ్యకూడదు ? తప్పుకోస్త్యాదా, మరొకరిదాయనికాదు తప్పు మనదే తప్పు జరిగినప్పుడు వెంటనే చర్య తీసుకోడానికి బదులు, మనమే కోస్త్యా వంటి వాళ్ళని వెనకేసుకువస్తున్నాం "

సాధారణంగా శాంతంగా మాట్లాడే కోర్చాగిన్ ఆవేశాన్ని చూసేసరికి త్స్వెతాయేవ్‌కు ఆశ్చర్యం కలిగింది పావెల్ నిజరూపం చూడ్డం అతనికిదే ప్రథమం అత్తడు చెప్పింది నిజమేనని ఎరుగుదురు కాని, బహిరంగంగా ఆ మాట వొప్పుకోడానికి దమ్ములులేకపోయేయి ప్రస్తుతం కామ్‌సోమాల్‌లో వున్న నిర్మాణ పరిస్థితుల్ని తీవ్రంగా విమర్శిస్తున్నాడనీ తన్ను అధికారం నుంచి పీకేసేటందు పూనుకొన్నాడనీ ! వూహించుకొన్నాడు తన శత్రువును నేలకరిపించెయ్యాలనుకొన్నాడు మెన్షివిక్ ఖోడోరోవ్‌ను సమర్థిస్తున్నాడంటూ పావెల్ మీద విరుచుకుపడ్డాడు

చర్చలు మూడుగంటలసేపు తీవ్రంగా సాగేయి పర్యవసానానికి వచ్చేసరికి రాత్రి బాగా పొద్దుపోయింది సత్య విషయాన్ని కాదనలేక, సభ్యులలో హెచ్చు మంది కోర్చాగిన్‌ను సమర్థిస్తూంటే ఉండబట్టలేక త్స్వెతాయేవ్ మండిపోయేడు ఆ ఆవేశంలో తొందరపడ్డాడు వోటు తీసుకొనేముందు కోర్చాగిన్‌ను బయటకుపొమ్మని ఆదేశించి ప్రజాతంత్ర పద్ధతులనుల్లంఘించేడు

పావెల్ బయటకు వెళ్ళి తలుపు జేరవేసేడు నుదురంతా ఉడికిపోతూంది చేయితో ఒత్తుకొన్నాడు నిర్జనంగా వున్న ఆఫీసు వరండాలు దాటి వీధిలోకి వచ్చేడు సిగరెట్టు వెలిగించి ఒకదమ్ము పీల్చేడు సరాసరి తోకరోవ్ వుంటున్న బెద్యేనా మిట్టవేపు బయలుదేరేడు

* * *

వర్కుషాపుల్లోని పార్టీకార్యవర్గం కామ్‌సోమాల్ కార్యవర్గంలో అత్యధిక సంఖ్యాకులు చేసిన నిర్ణయాన్ని ఆమోదించింది పనిలో క్రమశిక్షణను ప్రవేశపెట్టడానికై పార్టీ, కామ్‌సోమాల్ గ్రూపులు పూనుకొన్నాయి కార్యవర్గసమావేశంలో త్స్వెతాయేవ్‌ను గట్టిగా దుయ్యబట్టేరు మొదట డబాయించబోయేడు కాని కార్యదర్శి లో పాఖిన్ పట్టుకొన్నాడు, ఇంక మాటపెగలలేదు లొంగిపోయి తన తప్పు నొప్పుకొన్నాడు

మరునాడు గోడవార్తా పత్రికల్లో వచ్చిన వ్యాసపరంపర చూసేసరికి రైల్వే వర్కుషాపులో పెద్ద అలజడి బయలుదేరింది వ్యాసాలను చదివేరు చర్చించేరు

ఫిడిన్‌ను కామ్‌సోమాల్ నుంచి బహిష్కరించేరు కోర్చాగిన్‌ను కార్యవర్గంలోకి తీసుకొని, అతనికి రాజకీయాధ్యయన తరగతుల నిర్వహణను వప్పచెప్పేరు

సమావేశానంతరం పావెల్ తనకోసం కాచుక్కూర్చున్నాడని త్స్వెతాయేవ్ చూసేడు

"నీతో మాట్లాడాలి కలిసివెడదామా?" అన్నాడు పావెల్

త్స్వెతాయేవ్‌కు కోపం తీరలేదు

"త్స్వెతాయేవ్ ! నామీద నీకెందుకు కోపం?"

"అదా సంగతి ఇంకా ఏదో మాట్లాడుతావనుకొన్నాను "

పావెల్ అతని మోకాలిమీద చేయివేసేడు

"దిమ్కా ! ఎరగనట్లు నటించకు డిప్లొమాట్లకిగాని మనకామాట లెందుకు? నేనంటే నీ వ్యతిరేకతకి కారణం ఏమిటి?"

త్స్వెతాయేవ్ పల్లేరు కాయలమీద కూర్చున్నట్లు బల్లమీద అటూయిటూకదిలేడు "ఏమిటామాట? నీమీద నాకు కోపం ఏమిటి? నా అంతటి నెనే నిన్ను పనిచెయ్యమన్నానా, లేదా? అప్పుడు చెయ్యనన్నావు ఇప్పుడు పని ఇవ్వడం లేదంటున్నావు "

కాని అతని పలుకుల్లో ఆత్మవిశ్వాసంలేదు పావెల్ వదలలేదు

"నువ్వు చెప్పడం లేదు కాని నేను చెప్పేస్తా నీ పనికి అడ్డంరాదలచేననీ నీ వుద్యోగం వూడలాక్కోవా లనుకొంటున్నాననీ నీవూహ ఆవూహ నీకు లేక పోతే కోస్త్యా వ్యవహారంలో మనిద్దరికీ పేచీవచ్చేదికాదు మనం ఇదే మాదిరిగా వున్నామా మనపని తగులడుతుంది మనిద్దరికి మాత్రమే సంబంధించిన దయితే ఏదెల్లావున్నా బాధలేదు నన్ను గురించి నువ్వే మనుకున్నా నాకు బాధలేదు రేపటి నుంచి మనం ఇద్దరం కలిసి పనిచెయ్యాలి ఇల్లా వుంటే ఏం చేస్తాం? విను మన మధ్య పేచి వద్దు మన మిద్దరం శ్రామికులం అన్నిటికన్నా నీకు మన ఆదర్శం మీదనే అధిక ప్రేమవుంటే, చేతిలోచెయ్యి వెయ్యి రేపటి నుంచి మనం మిత్రుల్లా పనిచేసుకొందాం కాని నీ మనస్సులోంచి ఈ దురభిప్రాయాలన్నీ వదుల్చుకో కుట్ర బుద్ధి చూపించకు లేకపోతే మన పనిలోవచ్చే ప్రతిదెబ్బకూ తన్నుకోవడం ప్రారంభిస్తాం ఇదిగో నా చెయ్యి స్నేహం కోరుతూ నీకందిస్తున్నా. తీసుకొంటావా?"

త్స్వెతాయేవ్ తన చేతిలో చెయ్యవేస్తుంటే, కోర్చాగిన్ సంతృప్తితో చిరునవ్వు నవ్వుకొన్నాడు

* * *

ఒక వారం గడిచింది పార్టీ జిల్లా కమిటీ ఆఫీసులో పనివేళ ఆఖరుకావచ్చింది ఆఫీసులన్నీ నిశ్శబ్దంగా వున్నాయి తోకరేవ్ మాత్రం ఇంకా మేజావద్దనే వున్నాడు ఎడక కుర్చుని, ఆ రోజున రిపోర్టులు చదువుతున్నాడు తలుపుతట్టిన చప్పుడయింది

"రండి"

కోర్చాగిన్ గదిలోకివచ్చి రెండు ప్రశ్నలను పూర్తిచేసి టేబిలుమీద పెట్టేడు

"ఏమిటిది?"

"బాధ్యతారహితంగా ఇంక వుండదలుచుకోలేదు బాబాయ్! ఇవ్వటికే ఆలస్యమైపోయింది, నన్నడిగితే నువ్వూ అదే అభిప్రాయంలో వుంటే నీ సహాయానికి చాలా కృతజ్ఞుడినై వుంటాను"

తోకరేవ్ కాగితాల శీర్షిక చూసి, పావెల్ వంక దీక్షగా చూసేడు పెన్ తీసుకొన్నాడు

రష్యన్ కమ్యూనిస్టుపార్టీ (బోల్షివిక్) సభ్యత్వం కాండిడేట్‌గా పావెల్ ఆంద్రియేవిచ్ కోర్చాగిన్ ను సిఫారసుచేస్తున్న కామ్రేడ్స్‌కు పార్టీలో వున్న స్థానం అనే కాలముకు ఎదురుగా '1903' అని వ్రాసి క్రింద సంతకం చేసేడు

"ఇదిగో, నువ్వు ఈ ముసలివాడికెన్నడూ అవమానం తీసుకురావనే నమ్మకం నాకుంది తీసుకెళ్ళు"

గదిలో ఉక్క భరింప శక్యంగాకుండా వుంది ఎవరికి వారే ఎప్పుడుపోతామో, ఎంతవేగంగా సోలోమెంకాలోని చల్లని చెట్లనీడల్లోపోయి కూర్చుందామా అనే ఆలోచిస్తున్నారు

చెమటలు కారిపోతూంటే త్స్వేతాయేవ్ లేచేడు

ఎవరిదో ఎరిగిన గొంతుకే పావెల్ వెనుతిరిగిచూసేడు చర్మపుకోటు, ఆటోపీ, సన్నని కొసదేలిన పొడుగుపాటి ముక్కు, ఆ అనుమానపు చూపులు గుర్తు పట్టేడు

అర్ట్యుఖిన్ మొదట నాతడు పావెల్‌ను గుర్తించకపోయినా ఇప్పుడు తెలిసింది భుజంమీద చెయ్యితీసేసేడు అతని భుజాన వేలాడుతున్న పనిముట్ల సంచీ చూసేడు

"ఎక్కడికి బయలుదేరేవు?"

పావెల్ సంగతి చెప్పేడు రైలుపెట్టే వెనుకనుంచి ఎవరో ఎదుటకువచ్చేరు "ఒక్క క్షణం కండక్టరును పిలుస్తానుండు "

కండక్టరుతో కలిసి పావెల్ పెట్టెలోకి వెళ్ళేసరికి నీటయిన దుస్తులుధరించిన వ్యక్తులు చాలమంది దానిలో మాట్లాడుకుంటూ కనిపించేరు ఒక టేబులువద్ద గుమ్మంవేపు వీపుతిప్పి ఒక స్త్రీ కూర్చుని ఎదురుగా వున్న పొడుగుపాటి ఆఫీసరుతో మాట్లాడుతూంది అతడు రాగానే వారు తమ సంభాషణను నిలిపేరు

ఆ బండిలోని వైర్లు సరిగ్గావున్నాయి అంతసేపూ అతని వెనక అడుగులో అడుగువేసుకుంటూ కండక్టరు కనిపెట్టుకొనే వున్నాడు

"ఇక్కడేం లేదు బేటరీ పనిచేస్తూనే వుంది నడురెండో పెట్టెలోకి అక్కడే వుండాలి లోపం ఏదో."

కండక్టరు తాళం తిప్పేడు ఇద్దరూ చీకటిగావున్న రైలుపెట్టె కారిడారులోకి వెళ్ళేరు పావెల్ చేతిలోని టార్చితో జాగ్రత్తగా పరిశీలించి అసలు లోపం ఎక్కడుందో కనిపెట్టేడు మరమ్మతు పూర్తికాగానే కారిడర్‌లో దీపం ఓమారు వెలిగింది

"పెట్టెలో బల్బులుమాడిపోయివుంటాయి మార్చాలి "

"అయితే దొరసానిని పిలుచుకురావాలి తాళం చెవి ఆమె వద్దవుంది "

పావెల్‌ను ఒక్కడినీ అక్కడ వదలడం ఇష్టంలేక కండక్టరు అతనిని కూడా రమ్మని తీసుకెళ్ళేడు

ఆమె ముందరపెట్టెలోకి వచ్చింది వెనక కోర్చాగిన్ ఎక్కేడు కండక్టరు గుమ్మంలో నిలబడ్డాడు సీటుమీద రెండుతోలుపెట్టెలున్నాయి ఒక సిల్కుబట్ట వాని ప్రక్కన నిర్లక్ష్యంగా పడేసి వుంది కిటికీపక్కనున్న మేజామీద అత్తరుబుడ్డీ, వానిటీ బ్యాగూ వున్నాయి సోఫాలో ఒక ప్రక్కన ఆమె చతికిలబడింది జుట్టు వొత్తుకుంటూ పావెల్ పనిని గమనిస్తూంది

కండక్టరు గుమ్మంలోంచి తొంగిచూస్తూ "మేజరుగారు బీరుకావాలంటున్నారు నన్ను వెళ్ళమంటారా" అని అడిగేడు

వెళ్ళమంది ఆమె

ఆ సంభాషణ పోలిష్ భాషలో నడిచింది

కారిడారులో దీపం వెలుతురు ఆ స్త్రీ భుజంమీద పడుతూంది ఆమె తొడిగిన గౌను అతిసున్నితమైన లయాన్స్ సిల్కు గుడ్డతో పారిస్‌లోని సుసమర్థులైన కుట్టుపనివాళ్ళు తయారు చేసినది ఆ దుస్తుల్లో ఆమె భుజాలూ, చేతులూ బాగా కనిపిస్తున్నాయి చెవులలో రత్నాలతమ్మంట్లు మిలమిలలాడుతున్నాయి ముఖం మాత్రం నీడలోంది పావెల్ స్క్రూడ్రైవరుతో బల్బులపైన తగిలించిన చిక్కంవిప్పేడు

మరునిముషంలో పెట్టెలో దీపంవెలిగింది రెండోబల్బు ఆ స్త్రీ కూర్చున్న సోఫాకు పైనవుంది ఇంక అదిచూడాలి

కోర్చాగిన్ ఆమె ఎదుట నిలబడ్డాడు

"ఆ బల్బు చూడాలి "

"లేస్తా " అని ఆమె పరిశుద్ధమైన రష్యనుభాషలో సమాధానం ఇచ్చింది

ఆమె లేచి అతనిపక్కకు వచ్చింది ఆతడామెను గుర్తుపట్టేడు విలువంపుగావున్న ఆ కనుబొమ్మలు, ఆ పెదవులబిగువు అతనికి బాగా పరిచితమే సందేహంలేదు నెల్లీ లెస్జీంస్కీయే అతని ముఖంలో ఆశ్చర్యం దీపించింది ఆసంగతి ఆమె అతనిని గుర్తుపట్టలేదు ఈ నాలుగేళ్ళలోనూ అతడు బాగా మారిపోయేడు

అతడు ఆశ్చర్యంతో తనను నిదానించిచూడడం ఇష్టంలేక ఆమె గుమ్మంవేపు తిరిగింది పావెల్ దృష్టిమళ్ళించుకొని బల్బును పరిశీలించేడు చిక్కంవిప్పి, బల్బు తీసేడు దానిని వెలుతురులో పరీక్షగాచూస్తు అప్రయత్నంగా పోలిష్ భాషలో ఆమెను ప్రశ్నించేడు

"విక్టర్‌కూడా ఇక్కడేవున్నాడా?"

ఆమె ఆశ్చర్యానికి మేరలేదు ప్రశ్నవేసేక వెనుతిరిగి చూడకపోయినా, చాలా సేపటివరకూ సమాధానం రాకపోయేసరికి ఆమె కంగారు అర్థం అయింది

"అతన్ని ఎరుగుదువా?"

"బాగా ఎరుగుదును మా పొరుగునేగా వాళ్ళయిల్లు నువ్వు నన్నెరగవా "పావెల్ ఆమెవంక తిరిగేడు

నెల్లీ ఆశ్చర్యపడింది

"నువ్వు పావెల్‌వి కావూ మీ అమ్మ "

"మీ యింట్లో వంటపనిచేసేద్కి, అని కోర్చాగిన్ ఆమెకు జ్ఞాపకం చేసేడు

"ఎంతవాడ వయ్యేవు? వట్టి అల్లరివాడివిగా వుండేవాడివి నే ఎరిగినప్పుడు " నెల్లీ అతనిని ఆపాద మస్తకం పరిశీలగాచూసింది

"విక్టర్‌ను గురించి అడిగేవెందుకు? మీ యిద్దరికీ అంత నేస్తం లేదను కుంటానే" అంది ఆమె

పావెల్ కోర్చాగిన్ స్ప్రూ బిగించేడు

"విక్టర్ నాకు కొంచెం బాకీవున్నాడు కనిపిస్తేచెప్పు ఎప్పటికైనా వసూలు చెయ్యిగలననే అనుకుంటున్నానని "

"ఎంత ఇవ్వవలసివుంటాడో చెప్పు నే నిచ్చేస్తా "

కోర్చాగిన్ బాకీ ఏమిటో ఆమెకు బాగాతెలుసు పెట్లూరా సైనికులకు పావెల్‌ను పట్టిచ్చిన సంగతి ఆమె ఎరుగును కాని,˙ ఈ రౌడీని అవహేళన చేయాలని ఆమె ఆ విధంగా అంది

పావెల్ ఏమీ అనలేదు

"ఔనుకాని, మా యిల్లు దోచుకుపోయేరనీ, ఆలనా పాలనాలేక గోడుమంటూందనీ విన్నాను నిజమేనా? లతలూ, లతామంటపమూ పీకేసివుంటారను కొంటా "

"ఆ యిల్లు ఇంకమీదికాదు మాది అది మా ఆస్తిని మేము పాడుచేసుకోము'"

నెల్లీ ఎకసక్కెంగా నవ్వింది

"నీకు పారాలు బాగానే వంటపట్టినట్లు కనబడుతూంది అదృష్టవశాత్తూ ఈ రైలుపెట్టె పోలిష్ రాయబారులది కావడం, నేనే దీనికి అధికారిణినీ కావడం జరిగింది

"వెనకటిలాగే ఇప్పుడూ నాకు సేవచేస్తున్నావు నువ్వు నేను హాయిగా సోఫాలో పడుకొని చదువుకోగలిగేటందుకోసం నువ్వు దీపాలు బాగుచేస్తున్నావు మీ అమ్మ మా బట్టలు వుతికిపెట్టేది. నువ్వు నీళ్ళు మొసుకొచ్చేవాడివి మళ్ళీ వెనకటి పరిస్థితులలోనే మనం కలుసుకోవడం తటస్థపడింది."

ఆమె కంఠంలో విషం, విజయగర్వం ప్రతిబింబించేయి చాకుతో ఇన్సులేషన్ వైర్ చివరిభాగాన్ని గీకుతూ పావెల్ ఆమెవంక అసహ్యం ఉట్టిపడేలా చూసేడు

"నీకోసమే అయితే ఒక్క మేకుకూడా కొట్టివుండేవాడినికాదు కాని, బూర్జువా వర్గం డిప్లోమాట్లను సృష్టించింది కనక ఆ ఆటే మేమూ ఆడవలసి వస్తుంది వాళ్ళ గొంతులు మేము కోయడంలేదు పైగా ఎంతో మర్యాద ఇస్తున్నాం మీకంటె మేము ఎన్నోరెట్లు నయం "

నెల్లీ ముఖం కందిపోయింది

"వార్సాను మీరు పట్టుకోగలిగివుంటే మమ్మల్ని ఏంచేసి వుండేవాడివి? నన్ను ఖైమాకొట్టి వుండేవాడివా, ఉంపుడుకత్తెగా ఇంట్లో పెట్టుకొనేవాడివా?"

ఆమె సవిలాసంగా గుమ్మంలో నిలబడివుంది కొకెయిన్ వేసుకోవడం అలవాటుతో ముక్కులు అదురుతున్నాయి సోఫామీది దీపంవెలిగింది పావెల్ దిగివచ్చేడు

"నిన్నా? నిన్ను చంపడం బెడదకూడ ఎందుకు? ఎప్పుడో ఆ కొకెయిన్‌తో నువ్వే చచ్చిపోతావు ఇంక నిన్ను వుంచుకోవడమా? నీకంటే ఎవరైనా నయమే"

పావెల్ తన సంచీతీసుకొని గుమ్మంవేపు వచ్చేడు ఆమె దారితొలగింది అతడు కాడగర్‌లో నడుస్తూంటే వెనక నుంచి బుస్ మన్న ధ్వని వినిపించింది

"కమ్యూనిస్టు ముండాకొడుకు"

* * *

ఆ మరునాడు పావెల్ లైబ్రరీకి వెడుతూంటే కాత్యూషాజెలనోవా కనిపించింది ఆమె అతనిచొక్కా చేయిపట్టుకొని, నవ్వుతూ నిలబెట్టింది

"ఎక్కడికా హడావిడి? పాతరాజకీయాలూ, పరిజ్ఞానమూ కోసమేనా?"

పావెల్ అదే ఎకసక్కెవుధోరణిలో సమాధానం ఇచ్చేడు

"లైబ్రరీకి మామ్మా!"

అతడామె భుజంపట్టుకొని పక్కకు ఒత్తిగించి ముందుకు అడుగేసేడు

కాత్యూషా చేయి వదిలించుకొని అతని పక్కపక్కనే నడిచింది

"ఇదిగో పావ్లూషా! అస్తమానమూ చదువేనా? ఒకటి చెప్తావిను ఈవేళ రాత్రి విందుకుపోదాం అందరూ జినాగ్లాడిష్ ఇంట్లో చేరుతున్నారు అడపిల్లలంతా నిన్ను తీసుకురమ్మంటున్నారు నిన్ను చూస్తే రాజకీయాలు తప్ప మరో ధ్యాసలేదు ఎప్పుడన్నా కాస్త సరదాగా కాలక్షేపం చెయ్యాలని వుండదూ? మధ్యనోరోజు చదవకపోతే మునిగిపోతుందా?"

"విందేమిటి? ఏం చెయ్యాలేం?"

కాత్యూషా నవ్వుతూ అతనిని వేళాకోళం పట్టించింది

"ఏం చెయ్యాలట! ప్రార్ధనలు చేయనక్కర్లేదు సరదాగా కబుర్లు చెప్పుకుందాం నువ్వు అకార్డియన్ వాయిస్తావుకావూ నేనెప్పుడూ విననేలేదు నాకోసమన్నా ఈవేళవచ్చి వాయించు జినా పినతండ్రి వద్ద అకార్డియన్ వుంది కాని వాయించలేదు నువ్వో రాంబాణం పురుగులా తయారయేవు అడపిల్లలకి నువ్వంటే మక్కువ కామ్‌సోమాల్స్ వినోదించకూడదని

ఎవరుచెప్పేరు? రా నిన్ను సాగదియ్యలేనుబాబూ! ఇదిగో రాకపోయావా మనిద్దరికీ జగడంతప్పదు నీతో నెల్లాళ్ళ దాకా మాట్లాడను సుమా ”

ఇళ్ళకు రంగులువేయడం కాత్యా వృత్తి, మంచి కామ్రేడ్ మంచి కామ్‌సోమాల్ కార్యకర్త ఆమె మనసునొప్పించడం పావెల్‌కు ఇష్టంలేదు కనక తనకు ఇష్టం లేకపోయినా వస్తానన్నాడు

ఇంజన్ డ్రైవరు గ్లాడిష్ ఇంటివద్ద పడుచువాళ్ళంతాచేరి హడావిడిగావున్నారు పెద్దవాళ్ళంతా ఓ గదిలోకి తప్పుకొన్నారు పెద్దహాలూ, వెనకాల పూలతోటలోకీ గుమ్మంవున్న వసారానూ పడుచుకారు వినోదాలకోసం వదిలేసేరు మొత్తం అడపిల్లలూ, మగవాళ్ళూ పదిహేనుమంది అక్కడ చేరేరు పావెల్‌తో కాత్యూషా వచ్చెసరికి పావురాలమేత అనే అట సాగుతూంది

వసారాలలో ఒక దానివీపు కొకటి అనించి రెండుకుర్చీలు వేసేరు ఆట తల్లి పిలిచేసరికి ఆడపిల్ల ఒకర్తే, మగపిల్లవాడొకరూ చటుక్కున వచ్చి చెరోకుర్చీలోనూ కూర్చున్నారు ఇద్దరూ వీపులానించి కూర్చున్నారు ఆటతల్లి “పావురాలకి మేతపెట్టండి ” అని కేక వేసింది ఇంక కూర్చున్నవాళ్ళు కూర్చున్నట్లే వెనక్కివిరగబడి పెదవులు తాకించేరు వాళ్ళ విరగబాటుకు చుట్టూవున్న జనం విరగబడి నవ్వేరు

తర్వాత ‘రింగు’ ఆట, పోస్టుబంట్రోతు’ ఆటా ఆడేరు ఈ రెండుకూడా ముద్దులుపెట్టుకొనే ఆటలే పోస్టుబంట్రోతు ఆటలో ఆటగాళ్ళు నలుగురిమధ్యగాక గదిలో దీపాలు ఆర్పేసి అక్కడ చాటుగా ముద్దుపెట్టుకోవాలి ఈ ఆటల మీద ఇష్టం లేనివాళ్ళకోసం ఒక మూల టేబిలుమీద పువ్వుల ఆట’ కార్డులకట్ట పడేసివుంది

పావెల్ ప్రక్కన పదహారేళ్ళ నీలికళ్ళప␣␣చు చేరి ఆ కార్డుల కట్టలోంచి ఒక కార్డుతీసి అతని చేతిలో పెడుతూ నెమ్మదిగా ‘ ␣␣ వైలెట్”

కొద్ది ఏళ్ళ క్రితం పావెల్ ఈ మాదిరి వినోదాలకు హాజరయ్యేవాడు ఈ ఆటలలో సరాసరి పాల్గోకపోయానా వీనిలో అతనికి తప్పేం కనపడలేదు కాని, ఇప్పుడాతడీ మాదీరి పెట్టీబూర్జువా జీవితపద్దతుల జోలీసొంరీ పట్టించుకోవడం లేదు అందుచేత ఈ వినోదమంతా అతనికి అపహాస్యంగా కనబడింది

అయినా తనచేతిలో కార్డువుంది

దాంట్లో ‘పైలెట్’ కెదురుగా ‘నువ్వంటే నాకెంతో ఇష్టం’ అనే మాటవుంది

పావెల్ ఆ అమ్మాయివంక చూసేడు ఆమె అతనివంక బిడియపడుతూ చూసింది

కోర్చాగిన్ సాధ్యమైనంతవరకు తన కంఠాన్ని సర్దుకొని ఆమెవంక జాలిగా చూసేడు

“ఏమిటి ఈ తెలివితక్కువ వ్యవహారం?

మూరా వెర్రిమెగం వేసింది ఏం చెప్పాలో అర్ధం కాలేదు బుంగమూతి పెట్టి మూరా "కోపంవచ్చిందా" అని అడిగింది

పావెల్ ఆ ప్రశ్నకు సమాధానం ఇవ్వలేదు ఆమెను గురించి ప్రశ్నలు వేయడం ప్రారంభించేడు ఆమె సమాధానాలిస్తుంది మూరా సెకండరీ స్కూలులో చదివింది ఆమె తండ్రి కార్‌షాపులో పనిచేస్తున్నాడు ఆమె పావెల్‌ను చాల రోజులనుంచి ఎరుగు అతనితో పరిచయం పెట్టుకోవాలనుకొంది

"యార్డులలో కామ్‌సోమాల్ కార్యదర్శిగావున్నది మీ అన్నేకాదు?"

"ఔను "

జిల్లాలోకల్లా మంచి కామ్‌సోమాల్ కార్యకర్త అనిపించుకొంటున్న వాలెంట్సేవా తన చెల్లెలిని వట్టిమూర్ఖురాలినిగా వదిలిపెడుతున్నాడు ఈ ఏడాదీ ఈ మధ్య ఆమె తన స్నేహితులతో కలిసి ఈ మాదిరి ముద్దులాట లెన్నింటికో హాజరయింది ఆమె పావెల్ ను తన అన్నగారి గదిలో చాలాహార్లు చూసేనంది

అతడికి తన ప్రవర్తన నచ్చలేదని మూరా గ్రహించింది అతని ముఖాన కనబడిన అపహాస్యపు నవ్వునుచూసేక 'పావురాల మేత' ఆటకి రమ్మన్నా ఆమె వెళ్ళడానికి నిరాకరించింది మూరా అక్కడే కూర్చుని చాలసేపు కబుర్లుచెప్పింది. ఇంతలో జెలనోవా వారు కూర్చున్న చోటికి వచ్చింది

"అకార్డియన్ తీసుకురానా?"

మూరా వంక కొంటెగాచూస్తూ మీరిద్దరూ స్నేహం కలిపేరే అంది

పావెల్ ఆమెను తమ పక్కన కూర్చోబెట్టుకొన్నాడు గదిలో జనం నవ్వుతూ, తుళ్ళుతూ గొడవగొడవ చేస్తున్నారు

"నేను వాయించుదలచుకోలేదు మూరా నేనూ పోతున్నాం "

"అయితే మనసు కలిసిందన్నమాట" అని జెలనోవా ఇద్దర్నీ మార్చిమార్చి చూసింది

"అది సరేగాని, కాత్యూషా! మనంతప్ప కామ్‌సోమాల్సిక్కడింకెవరేనా వున్నారా? లేక మనకొక్కళ్ళకేనా పావురాల మేత అంటే యిష్టం "

"ఇప్పుడింక ఆ అల్లరిచిల్లరి ఆటలు ఆడబోవడంలేదు ఇంక డాన్సుచేస్తాం "

కోర్చాగిన్ లేచేడు

"అదిసరే నువ్వు డాన్సుచెయ్యి నేనూ, మూరా పోతున్నాం "

* * *

ఒక రోజున సాయంకాలం అన్నాబోర్హార్టు ఓకునెవ్ గదికి వచ్చింది గదిలో కోర్చాగిన్ ఒక్కడే వున్నాడు

"పావెల్! పనిలోవున్నావా? సిటీ సోవియట్ విస్తృత సమావేశం వుంది నువ్వుకూడా వొస్తావా? ఒంటరిగా వెళ్ళడం ఇష్టంలేదు చాలరాత్రి కావచ్చు

కోర్చాగిన్ వెంటనే బయలుదేరేడు పరుపు మీదవున్న మౌజరు తీయబోయేడు కాని, బరువనిపించి వదిలేసేడు డ్రాయిరులోవున్న ఓకునేవ్ రివ్వాల్వరు తీసి జేబులో వేసుకొన్నాడు స్నేహితుడికో చీటీవ్రాసి అక్కడ పెట్టి గదితలుపు తాళం వేసి, తాళం చెవి గుర్తుగాపెట్టేడు

విస్తృత సమావేశం జరుగుతున్న సినీమాహాలు వద్ద వారికి ఓల్గా, పాంక్రాటోవులు కనబడ్డారు వారు నలుగురూ ఒకేచోట కూర్చున్నారు మధ్య విశ్రాంతి సమయంలో నలుగురూ స్క్వేర్‌లో కాస్సేపు షికారు తిరిగేరు అన్నా అనుకొన్నట్టే మీటింగు ముగిసేసరికి బాగా పొద్దుపోయింది

"రాత్రి బాగా పొద్దుపోయింది చాలాదూరం పోవాలికూడా ఈవేళ నాగదికి రాకూడదూ "

అన్నా రానంది "ఇంటిదాకా దిగపెట్టడానికి పావెల్ వస్తానన్నాడు

ఓల్గా, పాంక్రాటోవులు రాజబాట వెంబడేబడి బయలుదేరేరు మిగతా ఇద్దరూ సోలోమెంకాకు వెళ్లేకొండరొడ్డున బయలుదేరేరు

రాత్రి ఉక్కగా, కటికచీకటిగావుంది విస్తృత సమావేశం ముగిసి సభ్యులంతా ఇళ్ళకు బయలుదేరేసరికి పట్టణం మాటుమణిగింది నగర మధ్యం నుంచి పావెల్ అన్నాలు వేగంగా నడుస్తూ బయలుదేరేరు నిర్జనంగా వున్న బజారులో గస్తీదళం వారిని ఆపింది కాగితాలు పరీక్షించి వదిలేసేరు మరల ఇద్దరూ పార్కుదాటి, ఖాళీజాగా మధ్యగావేసినరోడ్డు మీదికివచ్చేరు ఎడమవేపుగా తిరిగి రైల్వేగోదాములకు పక్కగావున్న పెద్దరోడ్డు ఎక్కేరు అన్నాకు భయంగావుంది భయంగా చీకట్లోకి చూస్తూ తనమిత్రుడి ప్రశ్నలకు సరిగ్గా సమాధానాలే ఇవ్వడంలేదు టెలిగ్రాపు స్తంభంచూసి జడుసుకొని, అది ఏమిటో తెలిసేక పకపకనివ్వింది. తనభయం అతనికి చెప్పి పక్కగా అనుకొని నడవసాగింది

"నా వయస్సంతా ఇరవైమూడేళ్ళు కాని, ముసలమ్మలా వణికిపోతున్నా అలాగని పిరికిదాన్న నుకోకు ఈ వేళ ఎందుచేతనో మనస్సు ఎలాగోవుంది నువ్వుంటే భయం లేదు కాని, నా భయం తలుచుకొంటే నాకే సిగ్గేస్తూంది "

పావెల్ నిర్భీకత, సిగరెట్టు వెలుగులో కనబడుతున్న కనుబొమ్మల వంపూ, చీకటి రాత్రిపుట్టిస్తున్న భయాన్ని పారదోలింది నిన్న రాత్రి పట్టణపు శివార్లలో జరిగిన ఒక ఘోర హత్యగాథ విన్నాక కలిగిన భయంకూడా సర్దుకొంది

కుడివేపున దూరంగా రైలుస్టేషను దాటిపోయింది అక్కడరోడ్డు రైల్వే డిపోకేసి తిరిగి అక్కడ అఖరవుతుంది తమవీధికి వచ్చేసినట్లే అండర్ బ్రిడ్జి పైన రైలులైను మీద రంగురంగుల స్విచ్చి దీపాలూ, సెమాఫర్ దీపాలూ మిలమిల లాడుతున్నాయి దూరంలో డిపోవద్ద షంటింగ్ ఇంజను బుసలుకొడుతూంది

“అమ్మయ్య ఇంటికొచ్చేసేం,” అని పెద్దనిట్టూర్పు విడిచింది అన్నా

పావెల్ ఆమె పట్టుకొన్నచేయి వదుల్చుకొందామనుకొన్నాడు

కాని, అమె వదలలేదు ఇద్దరూ శిధిల గృహం ప్రక్కనుంచి ముందుకు నడిచేరు హఠాత్తుగా వెనకనేదో చప్పుడయింది ఒగరుస్తూ ఎవరో పరుగెత్తివచ్చి వారిని కలుసుకొన్నాడు

కోర్చాగిన్ చేయి వదిలించుకోబోయేడు కాని అన్నీస్తంభించిపోయి చెయ్యి వదిలిందేకాదు ఎలాగో వదిలించుకొనేసరికి సమయం మించిపోయింది ఎవరో అతనిగొంతు పట్టుకొన్నారు మరునిముషంలో అతడిని వెనక్కితిప్పేడు చేతితో చొక్కా మెడపట్టీ పట్టుకొని మెలితిప్పుతూంటే గొంతు బిగిసిపోతూంది రెండో వేపునుంచి రివాల్వరు గొట్టం కళ్ళముందు నిలబడింది

పావెల్ కళ్ళు ఆ గొట్టంతోపాటే కదులుతున్నాయి మృత్యువు గొట్టంలోంచి తొంగిచూస్తుంది ఆ గొట్టం నుంచి కన్ను మలుపుకోవడం కూడా సాధ్యం కావడం లేదు ఆఖరు గడియకోసం కనిపెట్టుకొనివున్నాడు

దొంగలు ముగ్గురున్నారు వాళ్ళలో ఒక్కడు భయంతో వొణికిపోతున్న అన్నాను ఆ పాడు ఇంట్లోకి లాక్కుపోవడం పావెల్ ఓరగంటచూసేడు చేతులు మెలితిప్పి, వాడు ఆమెను క్రిందపడేసేడు మూడోవాడు పావెల్ వంక వచ్చేడు శిధిల గృహంలో కొట్లాడుతున్న ధ్వని వినిపించింది అన్నా ఒక పట్టాన లొంగడం లేదు వెర్రికేక వేసింది కాని, ఆ దొంగ వెంటనే ఆమెనోట్లో టోపీ కూరేడు పావెల్‌ను పట్టుకొన్న దొంగ చూపంతా అన్నాను చెరిచేవాడిమీదనే వుంది

“నెత్తిమీద రెండుమెత్తి పొమ్మంటే మళ్ళీ పట్నంలో కెళ్ళిగాని తిరిగి చూడడు ” అనుకొంటూ వాడు పావెల్‌పై తన పట్టువిడిచేడు.

దొంగ తన రివాల్వరు గొట్టం కోర్చాగిన్ నుదుటి కానించేడు “ఊ ఫో ” అని వాడు తన రివాల్వరు నేలకి వాల్చేడు

కోర్చాగిన్ వెనక్కి తూలిపోయేడు ఓరగంట దొంగ వేపు చూస్తు పక్కవాటుగా పరుగుప్రారంభించేడు తాను కాలుస్తానేమోనని ఆ కుర్రవాడింకా భయపడుతున్నడనుకొని దొంగ వెనుతిరిగి శిధిలగృహం వేపు నడిచేడు. పావెల్ చటుక్కున జేబులోంచి రివాల్వరు తీసేడు గిరుక్కున తిరిగేడు ఎడమచేయిచాచి, గురిచూసి కాల్చేడు

దొంగ తనతప్పు గ్రహించేడు కాని, సమయం మించిపోయింది చేయి ఎత్తేలోపున గుండు డొక్కలో దూరింది

ఆ దెబ్బకు వాడు తలూడిపోయి బ్రిడ్జిగోడకి కొట్టుకొని మూలిగేడు నెమ్మదిగా నేలకి దొర్లిపోయేడు ఆ చప్పుడు విని ఒక దొంగ ఇంట్లోంచీ బయటపడి రైల్వే డిపోవేపు పరుగెత్తేడు పావెల్ వానిమీదికి కాల్చేడు కాని తగలలేదు ఇంతలో మూడోవాడు వొంగి పరుగెత్తుతూ బ్రిడ్జిక్రింద చీకట్లోలో కలిసిపోయేడు మళ్ళీ రివాల్వరు పేలింది కాని, అదీ తప్పింది మరోమారు కాల్పు బ్రిడ్జి ముఖద్వారంలో పడిపోయిన దొంగ మృత్యుబాధతో గిలగిల కొట్టుకొంటున్నాడు

కోర్చాగిన్ వెళ్ళి అన్నాను లేవదీసేడు తన భయంకరానుభవపు బాధలో ఆమె మనస్సు పనిచెయడంలేదు గిలగిలకొట్టుకొంటున్న దొంగవేపు చూస్తుంది తనకింక భయంలేదనేదికూడా ఆమె మనస్సు కింకా పట్టలేదు

కోర్చాగిన్ ఆమె చేయి పట్టుకొని దీపపు వెలుతుర్లోంచి పట్టణంవేపు రొడ్డు మీద చీకట్లోకి లాక్కుపోయేడు ఇద్దరూ రైలుస్టేషన్ వేపు పరుగు ప్రారంభించేరు అండర్ బ్రిడ్జి వద్ద రైలుకట్టమీద దీపాలు మినుకుమంటున్నాయి అప్పుడే ఆ వేపు నుంచి రైఫిల్ కాల్చిన చప్పుడు వినవచ్చింది

* * *

బెత్యావా మిట్టమీదున్న అన్నా ఇంటికి చేరుకొనేసరికి కోళ్ళుకూస్తున్నాయి ఆమె మంచం మీద పడుకుంది సిగరెట్టుకాలుస్తూ, ఉంగరాలుచుట్టుతున్నపొగను గమనిస్తూ కోర్చాగిన్ టేబిల్‌వద్ద కూర్చున్నాడు తన జీవితంలో ఈ వేళ చంపినవాడు నాలుగోవాడు

ప్రపంచంలో ధైర్యమంటూ ఒకటున్నదాయని అతనికి ఆలోచన కలిగింది పరిశుద్ధ సత్యమంటూ వుంటుందా ? రివాల్వరు నోరు తనకళ్ళముందు ఆడుతున్నంత సేపూ భయముతో చేష్టలు ఆగిపోయేయి కళ్ళు అంతబాగా కనబడకపోవడం చేతనూ, ఎడమచేత్తో కాల్చవలసిరావడంచేతనూ ఆ దొంగలిద్దరూ పారిపోగలిగింది? ఏమీకాదు కొద్దిదూరంలోనే అయి వుంటే వాళ్ళు ఆకుల్లాగా రాలిపోయేవారు కాని ఉద్రేకం, తొందరపాటు, కంగారు ఇవన్నీ అల్లరిపెట్టేయి

టేబిల్‌దీపం వెలుతురులో పావెల్ తలనీడ గోడమీద పడుతూంది అన్నా ఆ నీడను చూస్తుంది అతనికదిలికలన్నీ గమనిస్తుంది కళ్ళు ప్రశాంతంగా వున్నాయి కాని మనస్సు ఏకాగ్రతను నుదుటిముడతలు వ్యక్తీకరిస్తున్నాయి

"పావెల్ ! ఏమిటి ఆలోచిస్తున్నావు ?

ఆ హఠాత్ప్రశ్నతో అతని ఆలోచనలు చెదిరిపోయేయి ఉలికిపడి చటుక్కున ఆ సమయానికి తోచింది చెప్పేసేడు

"కమాండెంటు ఆఫీసుకెళ్ళాలి జరిగిన సంగతి రిపోర్టు చెయ్యాలి "

ఎంతో నిస్సత్తువ అనిపిస్తున్నా, బలవంతంగా లేచేడు

అన్నా ఒంటరిగా వుండడానికి భయపడుతూంది అతని చేయిపట్టుకు వదలడంలేదు ఆ తరువాత సర్దుకొని గుమ్మం వరకూ సాగనంపింది ఆ యువకుడు చీకట్లో అదృశ్యం అయ్యేవరకూ ఆమె అక్కడనే నిలబడింది

అంతవరకూ అండర్ బ్రిడ్జి వద్ద జరిగిన హత్యచేసిందెవరో అర్థంగాక రైల్వే గార్డులు తికమకపడుతున్నారు పావెల్ రిపోర్టుతో ఆ రహస్యం మంచులాగ విడిపోయింది చచ్చిపోయినవాని పేరు ఫీమ్కా అని గుర్తుపట్టేరు వాడు హంతకుడూ, బందిపోటు దొంగగా పేరుపడ్డవాడు

పని మధ్యలో వుండగా త్స్వేకాయేవ్ వర్కుషాపులోకి వచ్చేడు కోర్చాగిన్‌ను బయటకు పిలిచేడు అతనిని వసారా మూలకంటా తీసుకెళ్ళేడు మనిషి ఎంతో ఆందోళనగా వున్నాడు ఏం మాట్లాడాలో, ఎక్కడి నుంచి ప్రారంభించాలో తెలియడంలేదు

"నిన్ననేం జరిగిందో చెప్పు "

"నీకు తెలుసుననుకొన్నానే "

త్స్వేతాయేవ్ భుజాలు కుదుపుకున్నాడు బ్రిడ్జి వద్ద జరిగిన ఘటన మిగిలిన వాళ్ళందరికన్నా అతనికెక్కువ ఆందోళనకరం అయిందనేసంగతి పావెల్‌కు తెలియదు పైకి ఏమీ ఎరగనట్లున్నా అతడు అన్నాబోర్హార్టుమీద మనసు నిలిపేడు ఆమెకోసం తాపత్రయపడేవాళ్ళు ఇంకా చాలమందేవున్నారు కాని, అందరికన్నా త్స్వేతాయేవ్ ఆమెను గాఢంగా అభిలషిస్తున్నాడు బ్రిడ్జి వద్ద జరిగిందంతా ఇప్పుడేల గూటినా అతనితో చెప్పింది ఇంక మనిషిలోలేడు అతనికొక సంగతి తెలియలేదు ఆ విషయం సరాసరి పావెల్‌ను అడుగలేడు అయినా తెలుసుకుతీరాలి తన భయం కేవలం స్వార్థపూరితమనీ, నీచమనీ అనిపిస్తుంది కాని మనస్సంక్షోభంలో అవన్నీ మరచిపోయేడు

"కోర్చాగిన్ ! ఇల్లా విను ఈ సంగతి మనిద్దరి మధ్యనే వుండిపోవాలి అన్నాకోసమని నువ్వు రహస్యంగా వుంచుతూండివుంటావు కాని నన్ను నమ్మవచ్చు ఒక్కమాట చెప్పు దొంగ నిన్ను పట్టుకొన్నప్పుడు మిగిలినవాళ్ళు అన్నాను చెరిచేరా ?"

మళ్ళీ అంతలో సిగ్గుపడి తలవంచుకొన్నాడు

పావెల్‌కు అసలుబాధ చూచాయగా అర్థమయింది

"అన్నా మీద మనస్సు పెట్టుకొని వుండకుంటే అంత ఆదుర్దాపడడు అయితే ఆమె యెడ ప్రేమేవుంటే " ఆ ప్రశ్న వేయడంలో అన్నాయెడ ప్రకటించిన అవమానకర ధోరణికి చాలా కోపం వచ్చింది

"ఎందుకు ?"

త్స్వేతాయేవ్ ఏదో గొణిగేడు ఆ ప్రశ్న పావెల్‌కు అర్థం అయిందని గ్రహించేడు కోపం వచ్చింది

"బాతాఖానీ వద్దు సూటిగా సమాధానం చెప్పు "

"అన్నాను ప్రేమిస్తున్నావా?"

త్స్వేతయేవ్ చాలసేపు నిశ్శబ్దంగా వూరుకొన్నాడు ఆఖరుకి 'ఔను' అన్నాడు కోర్చాగిన్‌కు కోపం వచ్చింది కాని, ఏమీ అనలేదు మారుమాటాడకుడా వెనక్కితిరిగి వెళ్ళిపోయేడు

* * *

ఒక రోజున పావెల్ పడుకొని చదువుకొంటున్నాడు ఓకునేవ్ ఏదో చెప్పాలనే ప్రయత్నంలో చాలసేపు తటపటాయిస్తూ మంచంచుట్టూ తిరిగేడు చివరకు ఒక నిర్ణయానికి వచ్చి, మంచం మీద కూర్చుని ప్రారంభించేడు

"పావూష్కా ! నీకొకటి చెప్పాలనుకొంటున్నా ఒక విధంగా చూస్తే అది అంతప్రదానంగా కనిపించకపోవచ్చు కాని, మరొక విధంగా చాల అవసరం చూడు, తాల్యాలగూటినా నేనూ కొంచెం ఘర్షణపడ్డాం మొదట ఆమెంటే నాకెంతో ఇష్టంగా వుండేది కాని, తాల్యాధోరణి తెలుసుగా ఆ వివరాలన్నీ ఎందుకుగాని, నిన్ననే మేమిద్దరమూ సఖ్యపడ్డాము ఇద్దరం కలిసి వుందామనీ, మా దాంపత్యం ఎలా నడుస్తుందో చూద్దామనీ అనుకొన్నాం నాకు ఇరవై రెండేళ్ళు వచ్చేయి ఇద్దరికి వోటుంది సమానహోదాలో ఇద్దరం కలసి వుండాలనుకొంటున్నాం ఏమంటావు ?"

కోర్చాగిన్ కాస్సేపు ఆలోచించేడు

"నే నేం చెప్తాను ? మీరిద్దరూ నాకు మిత్రులే మనందరం ఒకే పార్టీకి చెందిన వాళ్ళం తాల్యా మంచి అమ్మాయి ఇబ్బందులేమీ ఉండవు "

మరునాడు కోర్చాగిన్ డిపోపనివాళ్ళ హాస్టలులోకి బసమార్చేడు మరోకొద్ది రోజులు పోయేక అన్నా నూతన దంపతులకు సన్మానం చేసింది భోజనభాజనాలంటూ ఏమీలేవు నలుగురు కూర్చుని కబుర్లు చెప్పుకున్నారు తమకిష్టమైన పుస్తకాల లోంచి ఇష్టమైన భాగాలు తీసి చదివేరు చాలాపాటలు పాడేరు కాత్యూషా జెలనోవా వోలిన్‌త్సేవాలు ఆకార్డియన్ ఒకటి తీసుకొచ్చి, పావెల్ చేతిలో పెట్టేరు అతడా రోజున ఎప్పటికన్న చాలబాగా వాయించేడు పాంక్రాటోవ్ నాట్యం ప్రారంభించేడు పావెల్ నోరువిప్పి ఆకార్డియన్‌తో గొంతు కలిపేడు

ఆకార్డియన్‌ను వోలిన్‌త్సేవ్ చేతిలో పెట్టి పావెల్ 'యాబ్లోచ్కా' నృత్యం ప్రారంభించేడు అతడు తన జీవితంలో నృత్యం చేయడం ఇది మూడోమాటూ, ఆఖరు మాటూకూడ

# ప్రకరణం 4

సరిహద్దు నిశ్శబ్దంగా శత్రుత్వాన్ని ప్రకటిస్తూ రెండురాటలు ఒకదాని కెదురుగా మరొకటిపాతివున్నాయి వాటిలో ఒకదానికి చిత్రికపెట్టి తోమి నలుపు, తెలుపు రంగులు వేసేరు దానిపైన రాంబందుబొమ్మ మేకులతో గట్టిగా కొట్టి వుంది రెక్కలు విప్పి, రాటను కాళ్ళతో గట్టిగా పట్టుకొని, కొనదేలిన వంపుముక్కు ముందుకుచాచి రాబందు విషపూరితములయిన చూపులతో ఎదుట రాటనున్న సుత్తీ, కొడవలి చిత్రించిన పలకను తెగచూస్తూంది

అదో సరిహద్దు

నల్లసముద్రం నుంచి ఆర్కిటిక్ సముద్రం వరకూ కొన్నివేల కిలోమీటర్ల పొడుగున ఈ విధంగా రాటలుపాతి, సుత్తీ కొడవలి చిహ్నం చెక్కిన పలకలు దానికి అమర్చివున్నాయి రాంబందుచిత్రం తగిలించిన రాట బూర్జువా పోలండుకూ, సోవియటు యూక్రెయినుకూ మధ్య సరిహద్దు అది బెరెజ్దోవ్ పట్టణానికి పదిమైళ్ళ దూరంలో వుంది దానికెదురుగానే పోలీష్ పట్టణం కోరిస్ వుంది స్లావూట నుంచీ అనాపోల్ వరకూ ఈ సరిహద్దు "ఎవ్" పటాలం కాపలాలో వుంది

సరిహద్దు స్తంభాలు మంచుకప్పిన మైదానాల గుండా, అడవులు నరికిన ఖాళీలలో, లోయలలో, పర్వత శిఖరాల మీద, నదిగట్లని వరుసగా నాటేరు

ఆ రోజున చలికరిచేనన్తూంది ఫెల్టుబూట్ల క్రింద మంచుముక్కలు గరగరలాడుతున్నాయి ఒక పొడుగుపాటి రెడార్మీ సైనికుడు సుత్తీ, కొడవలి స్తంభం దగ్గర బయలుదేరి గస్తీ ప్రారంభించేడు పొడుగుపాటి బూడిద రంగుకోటు తొడిగి, ఫెల్టు బూట్లు వేసాడు ఆ పొడుగుకోటుమీద గొర్రెతోలు కోటువేసేడు పెద్ద మెడపట్టీతో మడమలదాకా వ్రేలాడుతూన్న ఆ కోటు ఎంత మంచుతుఫానులోనైనా చలి అనిపించనివ్వదు అతడు తలమీద తలపాగా చుట్టేడు చేతులకి గొర్రెతోలు 'మిట్టెన్లు' తొడిగేడు భుజాన రైఫిల్ వేలాడుతూంది సెంట్రీకి నిర్దేశించినబాటలోనే నడుస్తూ చుట్ట కాలుస్తూ ఆనందిస్తున్నాడు మైదానం భూముల్లో కిలోమీటరు కొకడు చొప్పున సోవియట్ గస్తీదార్లుంటారు పోలండ్ వేపున ఇద్దరుంటారు

పోలిష్ గస్తీవాడు సెంట్రీబాట వెంబడే రెడార్మీ వానివేపు వస్తున్నాడు ఆకు పచ్చరంగు యూనిఫారమ్ అతనిది రెండువరసల్లో దానిమీద బొత్తాములు మెరుస్తున్నాయి తలమీద రాంబందు చిహ్నం తగిలించిన టోపివుంది భుజపట్టీలమీదా, కాలర్‌మీదా, రాంబందు బొమ్మలు దండిగా వున్నాయి కాని, వాటివల్ల చలి కొంచెం కూడా తగ్గలేదు గడ్డుచలితో మూలుగుల్లోంచీ వణుకుపుట్టుకొనస్తాంది చెవులు బండబారిపోతూంటే చేతులతో రుద్దుకొంటున్నాడు తిమ్మిర్లెక్కిపోతున్న కాళ్ళు నేలని బాదుతున్నాడు తొడుక్కున్న గ్లోవులు పల్చనివి కావడంచేత చేతులు కొంకరించుకుపోతున్నాయి అతడొక్క క్షణం కూడా నిలబడడానికిలేదు నడుస్తూండవలసిందే లేకపోతే చలికి కీళ్ళు బిగిసిపోతాయి ఇద్దరు సెంట్రీలు దగ్గరపడ్డాక 'జోల్నిర్జ్' రెడార్మీ సైనికుడితో సమంగా నడక ప్రారంభిస్తాడు

సరిహద్దులో సంభాషణ నిషిద్ధం కిలోమీటరు దూరంలో వున్న రెండోగస్తీ వాడుతప్ప దగ్గరలో ఎవరూ లేకపోతే ఇద్దరు గస్తీదార్లూ మాట్లాడుకొంటున్నారో, అంతర్జాతీయ న్యాయసూత్రాల్ని అతిక్రమిస్తున్నారో ఎవరు చూడవచ్చారు?

పోలిష్ గస్తీవానికి పొగ తాగాలని వుంది కాని అగ్గిపెట్టె బారకాసుల్లో మరిచిపోయేడు కసితీర్చుకుంటున్నట్లు సోవియటు దేశం వైపు నుంచి గాలివీస్తూ, గస్తీదారుకాలుస్తున్న పొగ వాసనను మోసితెచ్చి పూరిస్తూంది పోలిసువాడు ఆగి వెనక్కి తిరిగిచూసేడు కొంపతీసి కెప్టెన్‌గాని, లెఫ్టినెంటు దొరగారుగాని తనిఖీకి గుర్రాల మీద ఏ పుట్ట మాటునుంచో ప్రత్యక్షమైతే? కాని ఎవ్వరూ కనబడలేదు కనుచూపుమేర దాకా తెల్లగా, ఒకేమంచు ఆకాశాన ఒక్క మబ్బుతునక కూడా లేకుండా నిర్మలంగా వుంది

పోలిష్‌గస్తీ వాడే మొట్టమొదట అంతర్జాతీయ న్యాయసూత్రాన్ని అతిక్రమించేడు

"కామ్రేడ్ ! లైటుందా ?"

ఫ్రెంచిరైఫిలు భుజంమార్చి, కర్రలల్లే కొయ్యబారిన వేళ్ళతో కోటుజేబులోంచి సిగరెట్టుపెట్టె నతికష్టం మీద బయటికి తీసేడు

రెడార్మీ సైనికుడు వానిమాటను విన్నాడు కాని, సరిహద్దులో మాట్లాడరాదని నిబంధన అదీగాక వానికి కావలసిందేమిటో స్పష్టంగా తెలియలేదు అందుచేత సమాధానం ఇవ్వకుండా తనదారిని పోతున్నాడు మెత్తని ఫెల్టు బూట్లక్రింద మంచు పెల్లలు నలిగిపోతూ గరగరలాడుతున్నాయి

"కామ్రేడ్ బోల్షివిక్ ! లైటువుందా? ఓ అగ్గిపెట్టె ఇల్లా గిరవాటువేసినాసరే"

ఈ మారు పోలిష్‌వాడు రష్యన్‌లో మాట్లాడేడు

రష్యన్ సైనికుడు అతనిని ఆపాదమస్తకం ఒక్కమాటు పరీక్షగా చూసేడు "అయ్యవారిపని అయిపోయినట్లుంది" అనుకొన్నాడు "పాపం బూర్జువాసైనికుడైతే నేం

ఛస్తున్నాడు ఆ గుడ్డల్లో ఈ చలిలోకి రావలసివచ్చింది గంతులేసేడంటే వెయ్యదూ దానితోడు పొగతాగేటందుకు అగ్గిపెట్టెకూడా లేదుకాబోలు " రెడార్మీ సైనికుడు అటు తిరక్కుండానే ఒక అగ్గిపెట్టె అతనివేపు విసిరేసేడు పోలిష్‌వాడు అది క్రిందపడకుండా గాలిలోనే అందుకున్నాడు ఎన్నోమార్లు ప్రయత్నం చేసిచేసి సిగరెట్టు ముట్టించేడు ఈ మారు ఇష్టం వున్నా రెడార్మీ సైనికుడు తానూ చట్టధిక్కారం చేసేడు

"అది అట్టేపెట్టుకో నా దగ్గర ఇంకొకటుందిలే "

సరిహద్దు ఆవలివేపు నుంచి పోలిష్‌వాడు సమాధానం ఇచ్చేడు

"థాంక్సు వద్దు ఈ అగ్గిపెట్టె నా వద్దచూసేరంటే రెండేళ్ళు జైలులో పడేస్తారు "

రెడార్మీ సైనికుడు అగ్గిపెట్టెను తీసుకొని బొమ్మవంక పరీక్షగా చూసేడు దానిమీద విమానం బొమ్మ ఒకటుంది ప్రోపెల్లరు బదులు దానికి పిడికిలి బిగించిన చెయ్యి తగిలించినట్లుంది దానిమీద "హెచ్చరిక" అనే మాటలు వ్రాసి వున్నాయి

"నిజమే ఇది వాళ్ళకి వర్తించదు "

ఆ సైనికుడు రెడార్మీ వానితోపాటే అటూ, ఇటూ నడుస్తూనేవున్నాడు కాని, ఆ అనంత నిర్జన మైదానభూమిలో ఏకాకితనం అనుభవిస్తున్నడు

* * *

మిట్టపల్లాలులేని చదును భూమిమీద గుర్రాలు అడుగుతప్పకుండా నడుస్తున్నాయి వాటి కదలికలకు జీనులు లయతప్పకుండా కిర్రుమని ధ్వనిచేస్తున్నాయి చల్లనిగాలిలో గుర్రాలు వూపిరి వదిలినప్పుడల్లా పొగలూ, ఆవిర్లూ చిమ్ముతున్నట్లు కనబడుతూంది నల్లగుర్రం ముక్కుపుటాలచుట్టూ మంచుతుంపరులు తెల్లతెల్లగా కనిపిస్తూన్నాయి ఎంతో విలాసంగా అడుగువేస్తూ, పొడుగుపాటి మెడవంచి బెటాలియన్ కమేండరు ఎక్కిన మచ్చలగోడిగ కళ్ళేన్ని నమలడానికి ప్రయత్నిస్తూంది ఇద్దరు రౌతులు కూడా పొడుగుపాటి కోట్లు తొడిగి, నడుములకు పటకాలు బిగించారు చొక్కా చేతులమీద మూడేసి ఎర్రని గుడ్డముక్కలు చదరాలుగా కుట్టి వున్నాయి వారిద్దరి మధ్యా తేడా ఒక్కటే బెటాలియన్ కమేండరు గావ్రిలోవ్ కోటుపట్టీలు ఆకుపచ్చగా వున్నాయి ఆయన సహచరుడివి ఎర్రగా వున్నాయి గావ్రిలోవ్ సరిహద్దు గస్తీదళాలలో వుంటున్నాడు ఈ డెబ్బయి కిలోమీటర్ల పొడుగు సరిహద్దునీ కాపలా కాయవలసిన బాధ్యత అతనిది ఆయన సహచరుడు బెరెజ్డోవ్ నుంచి వచ్చిన బెటాలియన్ కమిస్సారు కోర్చాగిన్ సార్వజనిక సైనిక శిక్షణా కార్యక్రమంలో అతడొక ఉద్యోగి

గడిచిన రాత్రి బాగా మంచుపడింది తెల్లనిమంచు పిందెలతో నేలంతా కొత్త తివాచీ పరిచినట్లుంది ఇద్దరూ అడవిలోంచి వస్తున్నారు సరిహద్దు రాటలకు ఈవల

నలభయి గజాలలోవున్న బయలులోంచి వెడుతున్నారు ఉన్నట్లుండి గావ్రిలోవ్ గుర్రాన్ని నిలిపేడు కోర్చాగిన్ ఏమిటో అని వెనక్కి తిరిగేడు గావ్రిలోవ్ గుర్రంమీది నుంచే వంగి మంచులో ఏదోలాగినట్లు కనిపిస్తున్న చారికను పరిశీలిస్తున్నాడు ఏదో జిత్తులమారి జంతువు పని అది దానినిబట్టి అది ఏవేపుగా వెళ్ళిందో చెప్పడం సాధ్యంకాదు కాని బెటాలియన్ కమేండరు చూస్తున్నదా జాడనుకాదు దానికి రెండు అడుగులు ఆవలగా మంచుఫింజెల క్రింద మనిషి అడుగులు కనిపిస్తున్నాయి ఆ జాడ సరాసరి అడవివేపునకేవుంది దానినిపట్టి ఆ వచ్చిన వాడెవరో పోలండు సరిహద్దువేపునుంచే వచ్చేడనడంలో సందేహంలేదు

"ఎవడో రాత్రివేళ సరిహద్దు దాటివచ్చేడు" అంటూ బెటాలియన్ కమేండరు గొణిగేడు

"మూడో ప్లాటూన్ వాళ్ళు అజాగ్రత్తగా వున్నారు ఈ సంగతి గురించి ఉదయం రిపోర్టులో ఏమీ వ్రాయలేదు వీళ్ళ ముండమొయ్య "

దూరాన ఇద్దరు మనుష్యులు రౌతులు నిల్చున్నవేపు వస్తూ కనిపించారు ఒకడు నల్లనికోటు తొడిగేడు వానిచేతిలోని రైఫిల్ చివర తగిలించిన వెడల్పాంటి ఫ్రెంచి బైనెట్ సూర్యకాంతిలో మిలమిలలాడుతూంది రెండోవాడు పసుపుపచ్చని గొర్రె చర్మంకోటు తొడిగిన రెడార్మీ సైనికుడు మచ్చలగుర్రం రికాబుతో డొక్కలో అదమగానే చరచర నడిచింది రౌతులిద్దరూ గస్తీదారులకు ఎదురువెళ్ళారు వారు దగ్గరకు వచ్చేరు రెడార్మీసైనికుడు భుజానవున్న రైఫిల్ చేతిలోకి తీసుకొన్నాడు నోట్లోని సిగరెట్టుముక్క వుమ్మేశాడు

బెటాలియన్ కమేండరు సైనికుడితో కరచాలనం చేయడానికై చేయిచాచేడు

"కామ్రేడ్ ! నీ బీట్‌లో ఏమీ కొత్తలులేవుకద

రెడార్మీ సైనికుడు చేతికితొడిగిన మిట్టెన్ హడావిడిగా వూడలాగి కరచాలనం చేసేడు గుర్రంమీద కూర్చున్నా చేయి అందుకోడానికి గావ్రిలోవ్ వంగనే అవసరంలేకపోయింది ఆ సైనికుడు అంత పొడుగున్నాడు

పోలిష్ సైనికుడు దూరం నుంచే ఈ దృశ్యం చూసాడు ఇద్దరు రెడార్మీ ఆఫీసర్లు ఒక సామాన్య సైనికుడితో కరచాలనం చేయడమూ స్నేహితుడితో మాట్లాడినట్లు మాట్లాడడమూ అతనికి ఆశ్చర్యం కలిగించింది తాను మేజర్ జర్జెవ్‌స్కీతో కరచాలనం చేస్తే ఎలా వుంటుందో మనస్సులోనే కల్పనచేసుకొన్నాడు కాని ఆ ఆలోచన తోచేసరికే భయం వేసి, దగ్గర ఎవరన్నా వున్నారేమోనని తిరిగిచూసుకొన్నాడు

రెడార్మీ సైనికుడు రిపోర్టుయిచ్చేడు

"కామ్రేడ్ బెటాలియన్ కమేండర్ ! ఇప్పుడు డ్యూటీలోకి ఎక్కేను "

"ఆ జాడ చూసేవా?"

"ఇంకాలేదు "

"రాత్రి రెండు నుంచి ఉదయం ఆరుగంటలదాకా డ్యూటీ ఎవరు ?"

"సురోటెంకో, కామ్రేడ్ బెటాలియన్ కమేండర్ "

"సర్ కొంచెం కనుగలిగివుండు "

కమేండరు బయలుదేరబోతూ ఒక చిన్న హెచ్చరిక చేసేడు

"వాళ్ళ వెంట వెంటనే నడుస్తూండడం ఎంత తగ్గిస్తే అంతమేలు "

మరల గుర్రాలు బయలుదేరేయి బెరెజ్డోవ్ రోడ్డుకెక్కి ఇద్దరు పక్కపక్కల్ని గుర్రాలు నడుపుతున్నారు దారిలో కమేండరు సరిహద్దు ఇబ్బందుల గురించి చెప్పుకుపోతున్నాడు

సరిహద్దులో ఎప్పుడూ కంట్లో వత్తులుపెట్టుక్కూర్చోవాలి ఒక్క క్షణం ఏమారితివా, తర్వాత బాధపడవలసి వస్తుంది మా పనిలో కనురెప్పవాల్చుడానికి వీలులేదు పగటిపూట సరిహద్దుదాటడం అంత సులభంకాదు కాని, రాత్రి అనుక్షణం హెచ్చరికగా వుండవలసిందే, కామ్రేడ్ కోర్చాగిన్ ! నువ్వేచూడు నా గస్తీ పరిమితిలో సరిహద్దు నాలుగూళ్ళ మధ్య నుంచి పోయింది దానితో కావలసినన్ని చిక్కులు చుట్టుకొన్నాయి గస్తీవాళ్ళని దగ్గరదగ్గరగా పెట్టినా ఈ వైపువాళ్ళు ఆ వైపునా ఆ వైపువాళ్లు ఈపునా పురుడొచ్చినా, పుణ్యం వచ్చినా తప్పకుండా పోయివస్తుంటారు వాళ్ళయిళ్ళ కావల పదడుగుల్లోవాగు వాగులో కాలుతడి కాదు ఇంక ఎవరినాపగలం దీనికితోడు దొంగతనంగా సరుకులు జేరవేయడం జరుగుతూంది అదంత హెచ్చుగా లేదనుకో ఏ ముసలమ్మో ఒకటి రెండు సీసాలు పోలిస్‌వాడ్కోయో మరొకటో ఏదోతెస్తూంటుంది కాని, సరిహద్దు నియమాలకు, విరుద్ధంగా జనం రాకపోకలు విశృంఖలంగా సాగిపోతున్నాయి వారివెనక చేతిలో బాగా డబ్బు ఆడుతున్నవాళ్ళు కొందరు పనిచేస్తున్నారు పోలిష్‌వాళ్ళ సరిహద్దు గ్రామాలన్నింటా పెద్ద పెద్ద దుకాణాలు తెరిచేరు విన్నావా ? వాటిలో ఏ సరుకు కావాలన్నా దొరుకుతుంది ఆ సరుకు అవూళ్ళల్లో వాళ్ళకే నంటావా ? అక్కడున్నదంతా దరిద్ర రైతాంగమేకదా !"

బెటాలియన్ కమేండరు మాటలువింటూ, సరిహద్దులో అంతుపంతులేని గస్తీ జీవితం గడపవలసివుంటుందని కోర్చాగిన్ వూహించుకొన్నాడు

"దొంగవర్తకమేనా, అంతకన్న ప్రమాదకరమైన వ్యాపారమేదన్నా సాగుతుందా "

బెటాలియన్ కమేండరు ఆలోచనలోపడ్డాడు

"అదే వచ్చిన చిక్కు "

* * *

బెరెజ్డోవ్ అడవుల మధ్యవున్న చిన్నపట్టణం యూదు జనాభా ఎక్కువ, అక్కడో పదీ ఇక్కడో నాలుగూగా రెండు మూడువందల ఇళ్ళున్నాయి మధ్యన ఒక పెద్దసంత మార్కెట్టు, దాంట్లో ఒక పాతిక దుకాణాలున్నాయి మార్కెట్టంతా చెత్తాచెదారం, పెంటా, పేడతో మహాగలీజుగా వుంటుంది పట్టణానికి చుట్టూ రైతులు ఇళ్ళున్నాయి పట్టణం మధ్య యూదుల యిళ్ళ నానుకొని, కసాయిశాలకి పోయేరోడ్డు మీద శిధిలం అయిపోతున్న ఒక ప్రాచీనకాలపు సినగాగ్ (యూదుదేవాలయం)వుంది ఈ నాటికీ ప్రతి శనివారం సినగాగ్‌లో జనం చేరుతున్నా, వెనకటంత హెచ్చులేదు ఈ మారుమూల వూళ్ళో కూడా పడుచుకారు తనను గౌరవించడం లేదంటే 1917లో జరిగిన ఘటన చాలా చెడ్డదేననిపించింది ముసలి వాళ్ళు ఇంకా కోషెర్ ఆహారమే తీసుకొంటూ వుండివుండొచ్చు కాని పడుచుకారు చాలా మంది దైవనిషిద్ధమైన పందిమాంసం తింటున్నారు ఆ మాట తలుచుకొంటే ఒళ్ళు జలదరిస్తుంది రబీ బరూఖ్ విసుగూ కోపంతో దారిలో పెంటపోగులో తినడానికేదన్నా దొరుకుతుందేమోనని కుళ్ళగిస్తున్న ఒక పందిని బలంకొద్దీ డొక్కలో ఒకతన్ను తన్నేడు బెరెజ్డోవ్ జిల్లా కేంద్రం చేయబడిందనే సంతోషం లేదు అక్కడికొచ్చిపడి, ఆచారాలన్నీ తలక్రిందులు చేసేస్తున్న కమ్యూనిస్టుల మీద ఆయనకు ఏ మాత్రం సద్భావంలేదు రోజూ ఏదో ఒక అనాచార వార్త వినబడుతుంది నిన్నటికినిన్న తనయింటిగుమ్మం మీద ఒక నోటీసు

"యూక్రెయిన్ యంగ్ కమ్యూనిస్టులీగ్, బెరెజ్డోవ్ జిల్లా కమిటీ"

ఇదేదో ప్రమాదకరమైనదే అయివుంటుందనుకొన్నాడు రబీ ఆలోచనలలోపడి కొట్టుకుపోతూ ఆయన దగ్గరకు వచ్చే వరకూ సినగాగ్ గుమ్మంమీద అంటించిన నోటీసును చూడనేలేదు

"ఈ వేళ క్లబ్బులో శ్రామికయువకుల సభ జరుగుతుంది కార్యవర్గాధ్యక్షుడు లిసిత్సిన్, కామ్‌సోమాల్, జిల్లా కమిటీ తాత్కాలిక కార్యదర్శి కోర్చాగిన్‌లు ప్రసంగిస్తారు ఉపన్యాసాల అనంతరం తొమ్మిదో తరగతి పిల్లల వాద్యకచేరీ వుంటుంది"

మహాకోపంతో రబీ ఆ నోటీసును చింపిపారేసేడు

"ప్రారంభమయిందీ?"

* * *

ఊళ్ళో చర్చిపక్కనున్న పెద్దతోట మధ్యగా వున్న పాత భవంతి మతాచార్యుడిది అంతయింట్లోనూ అతడూ, పెళ్ళామూ మాత్రం వుండేవారు ఇద్దరు ముసిలాళ్ళూ నిర్జీవమయినబ్రతుకు బ్రతికేవారు వాళ్ళలాగే ఆ యిల్లుకూడా దుమ్ముకొడుతూ నిర్జీవంగానే వుండేది ? ఇప్పుడాయింట్లోకి కొత్తజనం వచ్చేరు పాతవాళ్ళు పోవడంతో పాటు ఆ యింటిదరిద్రం కూడా వొదిలిపోయింది చర్చి సెలవుల రోజుల్లో అతిధులను ఆదరించడానికై

ఉపయోగిస్తూండిన ఆ పెద్దహాలు ఇప్పుడు ఎల్లవేళలా జనసమ్మర్దంగానే వుంటుంది ఆ యింట్లో బెరెజ్కోవ్ కమ్యూనిస్టు పార్టీ కమిటీ ప్రధాన కార్యాలయం పెట్టేరు ముందుహాలులో అడుగుపెట్టగానే కుడివేపుగా గది కనిస్తుంది ఆ గదిద్వారం మీద సుద్దతో 'కామ్‌సోమాల్ జిల్లా కమిటీ' అని వ్రాసివుంది సార్వజనిక సైనిక ద్వితీయ శిక్షణాపటాలంలో మిలటరీ కమిస్సారుగావచ్చిన కోర్చాగినే కొత్తగా ఇక్కడ స్థాపించిన కామ్‌సోమాల్ జిల్లా కమిటీకి తాత్కాలిక కార్యదర్శిగా నియమించబడ్డాడు అతడు రోజూ కొంతసేపు ఈ ఆఫీసులో పనిచేస్తుంటాడు

అన్నా యింటివద్ద యువకులంతా చేరి వినోదించి అప్పుడే ఎనిమిదినెలలు గడిచిపోయేయి అది నిన్ననే జరిగిందనిపిస్తూంది కోర్చాగిన్ తన ఎదుటనున్న కాగితాలను పక్కకుతోసి, కుర్చీలో జేరగిలబడి ఏవేవో ఆలోచనలలో పడ్డాడు

ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది బాగా చీకటిపడింది పార్టీ కమిటీ ఆఫీసులో కూడా ఒక్కరూలేరు కమిటీ కార్యదర్శి త్రోఫిమోవ్ ఇంటికిపోయి చాలాసేపే అయింది కోర్చాగిన్ ఒక్కడే అంతయింట్లోనూ వున్నాడు కిటికీ అద్దాల మీద మంచుపింజెలుపడి లతలు చిత్రించినట్లుంది టేబిల్‌మీద కిరోసిన్ దీపం ఒకటి వెలుగుతుంది దాని ఎదుట కూర్చుని కోర్చాగిన్ తన గత జీవితం అంతా నెమరువేసుకుంటున్నాడు రైల్వేకార్ షాపులోని కామ్-సోమాల్ సంస్థ ఆగస్టు నెలలో మరమ్మతుల రైలుతో యేకటానోస్లావ్‌కు పంపింది ఆ బండిలో నూటయాభయిమంది బయలుదేరేరు వారు ప్రతి స్టేషనులోనూ ఆగుతూ కావలసిన మరమ్మతులు చేస్తూ పనికిరాని తుక్కుకార్లని పక్కకితీసేస్తూ ఇంచుమించు చలికాలం వచ్చేంత వరకూ పర్యటించేరు వారు ఆ విధంగా సినెల్ని కోవోనుంచి పోలోగీదాకా తిరిగేరు. ఈ దేశం అంతటా ఒకప్పుడు మాఖ్నో బందిపోటు దళం నానాకల్లోలం చేసి విధ్వంసక్రియలు సాగించింది గుల్యే పోల్యేలో వాటర్ టవర్ బాగుచేయడానికే ఒకవారం పట్టింది విధ్వంసకులు డైనమైట్‌తో వాటర్‌టాంక్‌ను పేలగొట్టేసేరు ఇప్పుడు వారు ఇనపరేకులు తెచ్చి మళ్ళీ మాసికలు వేసేరు ఫిట్టర్ పని తెలియకపోయినా, బరువు పనికి అలవాటు లేకపోయిన కోర్చాగిన్ గంటల తరబడి రెంచిపుచ్చుకొని వేలకొద్ది బోల్టులు బిగించేడు

ఆకు రాలుకాలం వెళ్ళిపోతుందనగా మరమ్మతుల రైలు తిరిగివచ్చింది దానిలో వెళ్ళిన నూట యాభైమందీ మళ్ళీ వర్కుషాపుల్లో పని ప్రారంభించేరు

ఈ మధ్య కోర్చాగిన్ తరుచు అన్నా యింటికి వస్తూపోతున్నాడు మనిషిలో వెనుకటి ఆందోళన తగ్గింది మళ్ళీ అతని ముఖాన నవ్వు కనబడుతూంది

రైల్వే వర్కుషాపు యువజనం అతనిచుట్టూ చేరి వెనకటి కథలన్నీ ఆప్యాయంగా చెవులుసాచి వింటున్నారు తమను అణచివేస్తున్న రాజరికాన్ని కూలదొయ్యడానికై రైతాంగం చేసిన తిరుగుబాట్లను గురించి, స్టెఫాన్‌రాజిన్, పుగాచేవ్ వగైరాలు నడిపిన తిరుగుబాట్లను గురించికోర్చాగిన్ వాళ్ళకి వరసన చెప్పేడు

ఒక రోజున అన్నాయింట్లో చిన్నకారంతా చేరి కబుర్లు చెప్పుకొంటున్నప్పుడు పావెల్ ఆ క్షణం నుంచి తాను పొగతాగడం మానివేస్తున్నానని ప్రకటించేడు

"ఇక నుంచీ నేను పొగ తాగను "

అదంతా తలవనితలంపుగా తటస్థపడింది ఆ రోజున అక్కడికి వచ్చిన వాళ్ళలో ఒక పడుచువాడు ఏదో మాటల సందర్భంలో పొగ త్రాగడం వంటి అలవాట్లను మనుష్యుడు వదుల్చుకోలేడన్నాడు అందరూ తలోవిధంగా మాట్లాడేరు మొదట కోర్చాగిన్ ఏమీ అనలేదు కాని, తాల్యావదలలేదు చివరకు చర్చలో అతడూ కలగచేసుకొన్నాడు

"మనుష్యుడి అలవాట్లు అతని మనస్సుకు ఆధీనంలో వుంటాయి అంతేగాని మనస్సు అలవాట్లకు బానిసగా వుండకూడదు అలాకాకపోతే ఇంక మనం సాధించేది ఏముంటుంది?"

త్స్వెతాయేవ్ ఒక మూల నుంచి అంటించేడు

"పెద్దకబుర్లకేం ? చెప్పడనికి బాగానే వుంటాయి కోర్చాగిన్ ఇన్నికబుర్లు చెప్తున్నాడే, వాటిని తానే ఎందుకు చేసిచూపించడు ? అతడు సిగరెట్టుకాలుస్తాడు అదో దురలవాటు మీరంతా ఆ మాట ఎరుగుదురు అతనికీ తెలుసు కాని దానిని మానడంలేదు ఈ మధ్యదాకా అధ్యయన తరగతులలో "విజ్ఞాన ప్రచారం" చేసేడు కాని తనమట్టుకు తాను బూతులు మాట్లాడడం మానలేదు వెనకటంతగా లేకపోయినా, అప్పుడప్పుడేనా బూతులు మాట్లాడుతున్నాడని అతనితో పరిచయం వున్నవాళ్ళందరికీ తెలుసు ఎందుకొచ్చిన మాటలు? పరోపదేశ పాండిత్యం "

అంతా నిశ్శబ్దం త్స్వెతాయేవ్ కంఠంలో వినిపించిన వెక్కిరింత అక్కడున్న వారందరిలోనూ ఉత్సాహాన్ని చల్లార్చింది కోర్చాగిన్ ఒక నిమిషం ఏమీమాట్లాడలేదు నెమ్మదిగా నోట్లో వున్న సిగరెట్టుదీసి నేలను రాసేసేడు

"ఇక పొగ త్రాగబోవడంలేదు "

ఒక్క నిముషం వూరుకొని మళ్ళీ అన్నాడు

"దిమ్కా అన్నాడనిగాక నా ఆరోగ్యం కోసమే దీనిని మానుతున్నాను దురలవాటు మాన్చుకోలేనివాడు నిష్ప్రయోజకుడు ఇంక బూతులు మాట్లాడ్డం ఒకటుంది కాదు ? ఆ దురలవాటును చాలా వరకు మానుకొన్నాను వెనకటంత ఎక్కువగా చెడ్డమాటలు నానోట రావడంలేదని డిమ్కాయే చెప్పేడు సిగరెట్టు మానివేసినంత త్వరగా బూతులు నోటజారకుండా చేసుకోలేము అందుచేతనే అది కూడా మానేసేనని ఇక్కడే చెప్పలేకపోయేను కాని అవి కూడా మానేస్తా "

* * *

మంచుపడటం ప్రారంభమవుతుందనగా నది దిగువకువస్తున్న కలపతెప్పలతో నది మెదలకుండా వుంది ఆదశలో ఆకురాలుకాలంలో వచ్చే వరదలు వచ్చిపడ్డాయి వరద నీటివిసురులో కలపకాస్తా కొట్టుకుపోయి మళ్ళీ పట్టణంలో కలపకరువు ఏర్పడుతుందనిపించింది వెంటనే సోలోమెంకా వంటచెరకు తెప్పల్ని బయటకులాగడానికి జనాన్ని పురికించింది

మిగిలినవాళ్ళకన్నా వెనకబడకూడదనే పట్టుదలతో కోర్చాగిన్ తనకు పడిసెంపట్టిన మాట దాచిపెట్టేడు కలప అంతా పైకిలాగి గట్టుమీద పేర్చేసరికి వారంపట్టింది ఆ వారం రోజులూ మంచుగడ్డలాకరుస్తున్న నీటిలోనూ, చెమ్మలోనూ పనిచేసేడేమో పెద్దపెట్టున జ్వరం వచ్చింది రెండు వారాల పాటు కీళ్ళవాతం తీవ్రరూపం బాధపెట్టింది హాస్పిటలు నుంచి తిరిగివచ్చేక పనిలోకి వచ్చినా బెంచివద్ద నిల్చోలేకుండా వున్నాడు ఫోర్మన్ అతనివంక చూసి, విచారంతో తలతిప్పేడు కొద్దిరోజులు పోయేకమెడికల్ బోర్డు అతనిని పరిశీలించి పనిచేసే స్థితిలో లేదని తేల్చేరు పనిలోంచి పంపేస్తూ, జీతం యిచ్చేసేరు పెన్షన్ ఇవ్వాలనిచెప్తూ అవసరమైనకాగితాలు అతనిచేతిలో పెట్టేరు కాని అతడు పెన్షన్ తీసుకోడానికి నిరాకరించేడు

వర్కుషాపులు వదలిపోవడం అంటే కోర్చాగిన్‌కు ఎంతో బాధకలిగింది చాలా నెమ్మదిగా, కర్రమీద ఆనుకొనిగాని నడవలేకున్నాడు అడుగుతీసి అడుగు వేసేసరికి ప్రాణం జిలార్చుకుపోతుంది ఇంటికోమాటు వచ్చి చూసిపొమ్మని తల్లి తెగవుత్తరాలు వ్రాస్తుంది ఆమె గుర్తు వచ్చినప్పుడల్లా ఆఖరున ఆమె అన్నమాటలు జ్ఞాపకం వస్తున్నాయి

"కాలో చెయ్యో విరిగినప్పుడుతప్ప నువ్వుకనబడవు"

దుబెర్నియా కమిటీ అతని కామ్‌సోమాల్ కార్డునూ, పార్టీ కార్డునూ అతనికి తిరిగి ఇచ్చింది బయలుదేరిపోయేటప్పుడు కొద్దిమందితో మాత్రం చెప్పి గప్‌చిప్‌గా బయలుదేరి స్వగ్రామం చేరేడు రెండు వారాల పాటు ముసలమ్మ కాళ్ళు కాచింది, తోమింది నెల రోజులు తిరిగివచ్చేసరికి బెత్తం సాయంలేకుండా కదలాడగలిగేడు రోజులు గడిచినకొద్దీ అతని ముఖం ఆనందంతో ఉద్దీపించింది మళ్ళీ రైలెక్కి గుబెర్నియా కేంద్రానికి వెళ్ళేడు మూడు రోజులు తిరిగేడు చివరకు మిలిటరీ శిక్షణ దళంలో రాజకీయ ప్రబోధకుడుగా ఉపయోగించుకోమని నిర్మాణశాఖ ప్రాంతీయ సైనిక కార్యాలయాన్ని ఆదేశిస్తూ ఆజ్ఞాపత్రం పంపింది

మరోవారం ప్రయాణం చేసి రెండో బెటాలియన్‌లో మిలటరీ కమిస్సారుగా ఒక చిన్న పట్టణానికి వచ్చేడు కామ్‌సోమాల్ ప్రాంతీయకమిటీ కూడా అతనికి పని వప్పచెప్పింది

కార్యవర్గం అధ్యక్షుడు అప్పుడే తనచేతికి అందిన రిపోర్టును కడముట్టా చదువుకొన్నాడు ముఖం చిన్నబోయింది తలగోక్కుంటూ కూర్చుండి పోయేడు

బెరెజ్డోవ్ కార్యవర్గ అధ్యక్షుడి పేరు నికోలయ్‌విచ్ లిసిట్సిన్ ఆయన వయస్సు ఇరవైనాలుగుగేళ్ళకు మించదు కాని ఆ మాటచెప్తే ఎవ్వరూ నమ్మరు మంచి బలంగా,

భయంవేసేలా వుంటాడు చూస్తే ముప్పైఐదు ఏళ్ళవాడిలా కనిపిస్తాడు చేతికివచ్చిన లేఖ మళ్ళీఅయనను గతజీవితపు అనుభవాలలోకి ఈడ్చుకుపోయింది

జిల్లా కార్యవర్గం ఆఫీసులోకి ఎవరువచ్చినా, లిసిట్సిన్ గదిలోంచి చూస్తే కనిపిస్తారు అతడు తలయెత్తేటప్పటికి పావెల్ కోర్చాగిన్ కనబడ్డాడు ఒక క్షణానికి తలుపుతట్టిన చప్పుడయింది

పావెల్‌తో కరచలనంచేస్తూ లిసిట్సిన్ అతనిని కూర్చోమన్నాడు

“నీతో మాట్లాడాలి ”

ఒక్క గంటసేపు ఇద్దరూ ఒంటరిగా కూర్చుని మాట్లాడుకొన్నారు

కోర్చాగిన్ ఆఫీసుగదిలోంచి బయటకు వచ్చేసరికి పొద్దు తిరిగిపోయింది అతడు బయటకు వస్తుంటే గుమ్మంలో లిసిట్సిన్ చిన్న చెల్లెలు ఎదురయింది కోర్చాగిన్ ఆమెనెప్పుడూ ముద్దుగా అన్యూత్కాసి అనే పిలుస్తాడు

“అన్నయ్య పనిలోవున్నాడా?” మేరియా నికోలయేవ్నా అన్నం వడ్డించుక్కూర్చుంది

“లోపలున్నాడు ఎవ్వరూ లేరులే వెళ్ళి పిలు ”

* * *

మరునాడుదయం తెల్లవారకపూర్వమే మంచి బలమైన గుర్రాలు కట్టిన బళ్ళు మూడు కార్యవర్గకార్యాలయం ముందువచ్చి నిలబడ్డాయి

ఆర్థికశాఖ గదిలోంచి సీలుచేసిన పెట్టెలుతెచ్చి బళ్ళలో అమర్చేరు మరో కొద్దినిముషాలలో అవి దండుబాటకెక్కేయి వాటికి కాపలగా కోర్చాగిన్ నాయకత్వాన ఒక సైనికదళం వెళ్ళింది అక్కడినుంచి ప్రాంతీయ కేంద్రం రమారమి నలభయ వెర్‌స్టులుంది అందులో పాతిక వెర్‌స్టులు ఆడవిలోంచి వెళ్ళాలి రక్షక బలగం సహాయంతో విలువైన వస్తువులన్నీ సురక్షితంగా ప్రాంతీయ ఆర్థికశాఖ కార్యాలయంలోని ఇనుపపెట్టెల్లోకి చేరవేసేరు

ఇది జరిగిన కొద్ది రోజులకు ఒక అశ్వికుడు నురుగకక్కుతున్న గుర్రం మీద బెరెజ్డోవ్‌కివచ్చేడు అతడు సరిహద్దు వేపునుండి వస్తున్నాడు అతడు వీధుల్లోంచి గాలన్ మీద వస్తూంటే జనం ఆశ్చర్యంతో విరగబడి చూస్తున్నారు

పట్టణంలో వాళ్లు ఏదో ముంచుకువస్తూందని పసికట్టేరు

సైనిక శిక్షణాదళం ప్రధాన కార్యాలయంవేపు ఇద్దరు వ్యక్తులు గబగబనడిచి వెడుతున్నారు వారిలో పావెల్ కోర్చాగిన్ ఒకడు ఆయన మొలని రివాల్వరుంది అదెప్పుడూ ఆయనవెంటనేవుంటుంది కనక దానిలో కొత్తలేదు కాని రెండోమనిషి త్రోఫీమోవ్ మెడలో కూడా రివాల్వరు వుండడంతో చూచినవాళ్ళంతా ఏదో విశేషం ఉందనుకొన్నారు

మరికొద్ది నిముషాలకు పదిపదిహేనుమంది రైఫిళ్ళతో బయటకువచ్చేరు

లిసిట్సిన్‌కు ఆరోజున అందినపత్రం చాల క్లుప్తంగావుంది

"గతరాత్రి పోదుబ్‌స్కీ ప్రాంతంలో చిన్న ఘర్షణజరిగేక నూరుమందివున్న ఒక శత్రుదళం రెండుచిన్న మరతుపాకులతో సరిహద్దులో జొరబడింది తగిన బందోబస్తు చేయి ఆ శత్రుదళం జాడ స్లావూటా అడవులవరకూ కనబడింది తర్వాత ఎటు పోయేరో తెలియలేదు వాళ్ళని వెంటాడ్డానికై రెడ్ కోసక్కు కంపెనీని పంపుతున్నాను వాళ్ళు ఈ పగలే బెరెజ్డోవ్‌వేపు వస్తారు వాళ్ళే శత్రువులనుకోకు "

గాద్రిలోవ్

(సరిహద్దుపటాలం కమేండరు)

శత్రుదళం వుద్దేశం నెరవేరలేదు వారిని కోసక్కుసేనలు వెంటాడి, నిలబడ కుండా తరుముతూంటే వాళ్లు మళ్ళీ సరిహద్దు ఆవలకు జారుకున్నారు

ఆ జిల్లాలో సోవియట్ జీవితాన్ని నెలకొల్పేటందుకై పంధొమ్మిదిమంది యువకులు బహుపట్టుదలగా పనిచేస్తున్నారు ఇక్కడ పరిపాలనావ్యవస్థ కొత్తగా ఏర్పరచబడింది

సోవియట్లకి ఎన్నికల ఏర్పాట్లుచేయడానికి, దొంగలను తరమడానికి, వైజ్ఞానిక కార్యక్రమాలు ఏర్పాటు చెయ్యడానికి దొంగ వ్యాపారాలు సాగకుండా చెయ్యడానికి లిసిట్సిన్, త్రోపిమోవ్, కోర్చాగిన్‌లు తమకందుబాటులోవున్న కొద్దిమంది కార్యకర్తలను పెట్టుకొని రాత్రీ పగలూ అనకుండా పనిచేస్తున్నారు రక్షణలను బలపరచేటందుకై పార్టీలోనూ, కామ్‌సోమాల్స్‌లోనూ చేసేపనికి ఇవన్నీ అదనం

గుర్రందిగి డస్కుబల్ల దగ్గర కూర్చోడం, సైనికశిక్షణ ఇస్తున్న చోటికిపోయి చూసిరావడం, తర్వాత క్లబ్బుస్కూలు రెండో మూడో కమిటీ మీటింగులు ఇదీ రెండో బెటాలియన్ కమిస్సారు దినచర్య మొలదట్టీలో మౌజారు తగిలించుకొని అతడు తరుచుగా రాత్రంతా గుర్రంమీద తిరుగుతూనే వుంటాడు దొంగసరుకులు జేరవేసే బళ్ళను అటకాయిస్తూనే వుంటాడు

మిట్ట మధ్యాహ్నమయింది మహా వుంది ప్రాణిజాలం అంతానీడలు వెతుక్కుంటుంది కుక్కలు కూడా పాకలక్రిందచేరి వగరస్తూ బద్ధకంగా కన్నుమూసుకొని పడివున్నాయి నూతిపక్కనున్న బురదగుంటలో దొర్లాడుతున్న పంది తప్పమరోప్రాణి చూపుమేరలో కనబడ్డంలేదు

కోర్చాగిన్ చెట్టుకుకట్టిన గుర్రాన్ని విప్పేడు మోకాలు బాధకు పెదవులు బిగపట్టి ఎలాగో జీనులోచేరేడు పాఠశాల గుమ్మంలో నిలబడింది

"కామ్రేడ్ కమిస్సార్! మళ్ళీ కనిపిస్తారుకదూ?"

గుర్రం హడావిడిపడుతుంది. మెడచాపి కళ్ళెంలాగుతుంది.

"సెలవు. కామ్రేడ్ రకిటినా? ఆ విషయం తేలిపోయినట్లే. రేపు మొదటి పాఠం చెప్తావన్నమాటే."

కళ్ళెం వదలడంతో గుర్రం వేగంగా నడక ప్రారంభించింది. హఠాత్తుగా పెద్దపెద్దకేకలు వినిపించేయి. ఇళ్ళు అంటుకొన్నప్పుడు వినిపించే ఏడ్పులా అనిపించింది గుర్రాన్ని వెనక్కితిప్పేడు. ఎవరో రైతుస్త్రీ ఆయాస పడుతూ వూళ్ళోకి పరుగెత్తి వస్తూంది. రకిటీనా ఆమెను ఆపడానికి వెళ్ళింది. చుట్టూవున్న ఇళ్ళల్లోంచి ముసలాళ్ళూ ముతకవాళ్ళూ బిలబిలలాడుతూ వచ్చిమూగేరు. పడుచువాళ్ళూ, పనిచెయ్యగలవాళ్ళూ ఆ సమయంలో పొలాలమీద పనులకుపోయేరు.

"ఎమర్రోయి. రండి. రాండర్రోయి. చంపేస్తున్నారు." –అని ఆ స్త్రీ ఒగరుస్తూ అరుస్తుంది.

కోర్చాగిన్ వెళ్ళేసరికి ఆమెచుట్టూ జనం అంతామూగేరు. తెగప్రశ్నలు వేస్తున్నారు. కాని ఆమె అరవడం తప్ప ఏమీ చెప్పడం లేదు. "చంపేస్తున్నారర్రోయ్.... నరికేస్తున్నారర్రోయ్...." ఒక ముసలివాడికి విసుగేసింది.

"ఏమిటా అరుపు! ఎవరు చంపుతున్నారు? ఎవరిని చంపుతున్నారు? నీ ఏడుపు ఆపు."

"మనవాళ్ళూ పోదుబట్సీవాళ్ళూ కొట్టుకొంటున్నారర్రా. సరిహద్దులదగ్గిర పేచీ వచ్చింది. వాళ్ళు మనవాళ్ళని చంపేస్తున్నారు."

అర్థం అయింది. ఆడవాళ్ళు ఏడ్పులు ప్రారంభించేరు. ముసలివాళ్ళు చిందులు తొక్కడం ప్రారంభించేరు. క్షణంలో ఆ వార్త ఊరంతా వ్యాపించింది.

"పోదుబట్సీవాళ్లు మనవాళ్ళని కోసేస్తున్నారు. సరిహద్దుల పేచీయే మళ్ళీ......"

మంచాల మీద నుంచి లేవలేనివాళ్ళుతప్ప తతిమ్మా అందరూ బయలుదేరేరు.

బరిసెలు, గొడ్డళ్ళూ తీసేరు. కోరడిరాటలుపీకి భుజానవేసుకొన్నారు. దెబ్బలాట జరుగుతుందన్నచోటికి బయలుదేరేరు. ఏటా ఆ పేచీ ఓ మామూలయిపోయింది.

ఒక్కదెబ్బ వేసేసరికి కోర్చాగిన్ గుర్రం ముందుకురికింది. అతని కేకలూ, అదిలింపులతో వేగం హెచ్చించింది. కాళ్లునేలనికూడా ఆననంతవేగంతో పరుగెత్తుతున్న జనాన్ని దాటుకొని గాలవ్‌తీసింది.

బీళ్ళవేపుగా గుర్రం పరుగెత్తిపోతుంది. "కాలు బెనికిందా, మా ఇద్దరిపనీ ఆఖరే" – అనిపించింది, పావెల్‌కు. కాని ఇప్పుడు ఆగడానికి వీల్లేదు. గుర్రం మెడమీదికంటా

వొరిగి గాలిహోరుమంటూ చెవుల్ని దూసుకుపోతుంటే వినడం తప్ప చేసేదిలేదు

జనం ఒళ్ళెరగని ఆవేశాలతో కొట్లాడుకొంటున్న చోటికి అతడు సుడిగాలిలా విరుచుకుపడ్డాడు అప్పటికే చాలామందికి వొళ్ళంపట రక్తాలు కారుతున్నాయి

చేతులుకలిపి కలబడిన జనం మధ్యకు గుర్రాన్ని వురికించేసరికి నలుగురూ బెదిరి, చెదిరిపోయేరు వాళ్లు తేరుకొనే లోపుగానే గుర్రాన్ని అటూ ఇటూ వురుకు లెత్తించి జనాన్నింకా తరిమేడు భయపెడితే తప్పవీళ్ళని తరమలేమనుకున్నాడు రివ్వాలరు తీసేడు "పోండి దౌర్భాగ్యుల్లారా! ఒక్కొక్కణ్ణి కాల్చిపారేస్తా, దొంగ పీనుగుల్లారా!"

అదృష్టవశాత్తూ దొమ్మిలో ఎవ్వరూ చచ్చిపోలేదు గాయాలు తగిలినవాళ్లు నెమ్మదిగా తేరుకున్నారు త్వరలోనే జిల్లా జడ్జి పోదుబ్ట్సీలో కోర్టుపెట్టి విచారణ జరిపేడు కాని, పేచీకి అసలు కారకులెవరో మాత్రం బయటపడలేదు జడ్జి బోల్షివిక్కులకుండే పట్టుదలా, ఓపికతో వాళ్ళుచేసినదెంత దుర్మార్గపు పనో రైతులకు చెప్పడానికి ప్రయత్నించేడు అటువంటి దౌర్జన్యాలను సాగనివ్వం అన్నాడు

"కామ్రేడ్ జడ్జి! తప్పంతా సరిహద్దుల్లో వుంది అవి ప్రతి ఏటా పేచీలు తెస్తున్నాయి "

తప్పు సరిహద్దులదైనా కొందరు రైతులు ఆ దొమ్మీకి బాధ్యత వహించవలసి వచ్చింది

ఒక వారం రోజులు పోయేక ఒక సంఘం వచ్చి భూమి కొలిచి తగాదా ప్రదేశంలో రాళ్ళుపాతేరు

సర్వేయరు కోర్చాగిన్‌తో మాట్లాడుతూ "ఇక్కడికి ముప్ఫయ్యేళ్ళనుంచి చూస్తున్నా ఎప్పుడూ పేచీలు వచ్చేది సరిహద్దుల్లోనే" అన్నాడు ఎండలో నడిచి ఆ ముసిలివాడు చెమటలు కక్కుతున్నాడు ఎండకీ నడకకూ బాగా అలసిపోయి వున్నాడు

"బీళ్ళు పంచిన పద్ధతి చూస్తే మనకళ్ళని మనమే నమ్మలేము తాగితూలి పోతున్నవాడుకూడా ఇంతకంటె తిన్నగా గీతలుగీస్తాడు ఈపొలాల హద్దులంతకన్న అధ్వాన్నంగా వున్నాయి మూడేసి అంగల వెడల్పు పీలికలు ఒకవేపు దీంట్లోకి మరోవేపున దాంట్లో తోసుకుపోతుంటాయి ఒక్కొక్కతరం పంచుకోవడంతో అవి ఇంకా చిన్నచిన్న ముక్కలయి పోతున్నాయి నేచెప్తున్నావిను మరో ఇరవై యేళ్ళు పోయేసరికి గట్లేగాని పొలాలు మిగలవు ఇప్పటికీ నూటికి పదివంతులమేర ఈ విధంగా నిరుపయోగం అయిపోతూంది "

కోర్చాగిన్ చిరునవ్వు నవ్వేడు

"కామ్రేడ్ సర్వేయర్ ఇరవైయేళ్ళనాటికి అసలుగట్లనేవే వుండవండీ "

ముసలివాడు అతనివంక పరీక్షగా చూచేడు

"కమ్యూనిస్టు సమాజంలోననా? అబ్బో! అదేనాటి మాటో "

* * *

బక్కచిక్కిపోయిన గుర్రాన్ని బాదేస్తూ బండివాడు బాటసారులతో పటపట వాగేస్తున్నాడు

ఈ కామ్‌సోమాల్‌లంతా ఎక్కడినుంచి పుట్టుకొచ్చేరోగాని, మారోజుల్లో ఇలాంటివి ఎరగం ఆ పంతులమ్మే మొదట దీనిని తలపెట్టింది ఆవిడ నెరుగుదురా? రకిటినా ఆవిడపేరు అంత యోగ్యత వున్నదేం కాదు వూళ్ళోవున్న ఆడవాళ్ళందరినీ గిల్లుతుంది వాళ్ళకి ఏమిటేమిటో చెప్తుంది ఇంక ఏం చెప్పమంటారు ఒకటే రభస ఈవేళ కట్టుకొన్న పెళ్ళాన్ని కొట్టడానికి వీలులేదుకదా? ఇదివరకిల్లా వుండేదా?

కాస్తచిరాకు పుట్టినప్పుడల్లా ఒకటో, రెండో తగిలించేవాళ్ళం మళ్ళీమాట్లాడేవాళ్ళా? నెత్తినగుద్దేసుకుపోవలసిందే ఇప్పుడల్లాకాదు ఎంతరభస ఎంతోగోల ఎందుకుచెయ్యి చేసుకొన్నామురా అనిపించేటట్లు ఒకటే అల్లరి ప్రజాకోర్టుల్లో పెడతామని బెదిరింపు ఇంక పడుచువాళ్ళున్నారు వాళ్ళతాడుతెగ మాట్లాడుతే చట్టాలూ, శాసనాలు వప్పచెప్పేస్తున్నారు ఏమన్నా అంటేచాలు విడాకులిచ్చేస్తామంటున్నారు మారాంగావుంది నోట్లో నాలికవుందా అనిపించేది అలాంటిది ఇప్పుడో ప్రతినిధి అయికూర్చుంది ఆడవాళ్ళకి పెద్ద అయిపోయిందన్నమాట ఊళ్ళు, వూళ్ళ నుంచి జనం ఆవిడకోసం వస్తున్నారు ఆ సంగతి వినేసరికి నా అరికాలిమంట నెత్తికెక్కింది ఓ వరస ఉతుకుదామనుకున్నా కాని తమాయించుకొని, ఛెస్, ఎవరేడుపు వాళ్ళేడుస్తారు మనకెందుకులే అని వూరుకొన్నా ఇంట్లో పనిపాటలు మామూలుగా నడిచిపోతున్నాయి ఇంకేగోతిలో దిగితేనేం అనుకున్నా"

గుర్రం ఓ అడుగు చురుగ్గావేసింది బండిలో ఇద్దరున్నారు వాళ్ళెవరోకాదు రజ్వాలిఖిన్ ఒకడు లిడా ఒకామె ఇద్దరూ పోదుబ్‌ట్సీకే వెడుతున్నారు

మహిళా ప్రతినిధుల్ని సమావేశపరచడానికి లిడా వెడుతుంది స్థానిక సెల్లుకి సహాయ పడి పనిచేయించేటందుకు రజ్వాలిఖిన్‌ను పంపేరు

లిడా ఎగతాళిగా బండివాడిని ఓ ప్రశ్న వేసింది

"అయితే కామ్‌సోమాల్స్ అంటే నీకు ఇష్టంలేదన్నమాట "

బండివాడు గడ్డం దువ్వుకుంటూ ఒక్కక్షణం ఆలోచించేడు

"ఇష్టంలేకపోవడానికేముంది? వాళ్ళకదో ఆటగావుంది నాటకాలూ ఆవీ ఆడుతున్నారు ఆడుకోనీ, వాళ్ళసరదాలు ఇప్పుడుగాక మరెప్పుడు? మొదటిరోజుల్లో కుర్రకారు చెప్పినమాట వినకుండా అయిపోతున్నారనుకొన్నాం కాని, ఇప్పుడా భయం అనిపించడం లేదు త్రాగడం అంటేనూ, తాగి అల్లరిచేయడం అంటేనూ వాళ్ళకేమాత్రం ఇష్టంలేదని చెప్తూంటారు అంతా చదువుమీద పడ్డారు ఒక్కటి ఆ దేవుడి మాట తలపెట్టుకుంటే బాగుండును చర్చిలాగేసి క్లబ్బుగా వుపయోగించుకోవాలని వాళ్ళ ప్రయత్నం అదేం బాగులేదు దానితోజనం ఎదురుతిరుగుతున్నారు కాని, మొత్తం మీద ఫర్వాలేదు

బాగానేవుంది కాని, నన్నడిగితే వూళ్ళోవున్న చెత్తకారీజనాన్నందర్నీ చేర్చుకోవడం తప్పంటాను ఒక్కడికి పైమీద గుడ్డవుండదు కూలి చేసుకొంటేగాని పొట్టగడవదు చారెడునేల బిక్కళ్ళకివుండదు అదీ వీళ్ళ సామాజికం కాస్త డబ్బు గలవాళ్ళ పిల్లల్ని ఆ దరిదాపులక్కూడా రానివ్వరు ''

బండి బడబడలాడుతూ మిట్టదిగి స్కూలుబిల్డింగు కెదురుగా ఆగింది

* * *

స్కూలులో పనిచేసే ఆమె వారిద్దరికి గదులు చూపించి, తాను గడ్డిపరచుకొని నిద్రకుపడింది లిడా, రజ్వాలిఖిన్ అప్పుడే ఏదో మీటింగుకి వెళ్ళివచ్చేరు సభ ముగిసేసరికి పొద్దుపోయింది స్కూలుపాక లోపలంతా చీకటిగావుంది లిడావస్తునే బట్టలు తీసేసి పక్కమీద చేరింది వెంటనే నిద్రపట్టేసింది ఒకరాత్రి వేళ రజ్వాలిఖిన్ ఆమెవొళ్ళు తడుముతుంటే తెలివివచ్చింది అతని ప్రయత్నం అర్థం అయింది

"ఏమిటది?"

"స్ మాట్లాడకు ఒక్కణ్ణీ పడుకుంటే తోచడంలేదు నీకు నిద్ర తప్ప మరో గొడవలేదా "

"ఇంక చాలించు తియ్యిచెయ్యి మంచందిగు "

లిడా అతనిని మంచం మీదినుంచి తోసేసింది రజ్వాలిఖిన్ నవ్వు చూస్తే ఆమెకు తగనిమంట పట్టుకొని ఓవరస తిట్టేది కాని నిద్రముంచుకువస్తూందేమో మళ్ళీ పడకవేసింది

రజ్వాలిఖిన్ వదలలేదు

"ఆ రద్దూ ఇదోసరదా సన్యాసంగాని వుచ్చుకొన్నావేమిటి, కొంపతీసి ఏమీఎరగనిదానిలాగ నటించకు నన్ను మభ్య పెట్టకు నిజంగా నువ్వు ప్రజాసేవకు రాలివైతే, నా సరదా తీర్చు ఆ తర్వాత నిద్రపోదువుగానీలే "

ఆమె నిద్రలో అతని మాటలు విననూలేదు సమాధానం చెప్పనూలేదు ఆమె మాట్లాడకపోయేసరికి అంగీకరించినట్లే అతడు భావించేడు మంచంమీద కూర్చుని, లిడా భుజంమీద చెయ్యివేసేడు

లిడాకు తెలివివచ్చింది చర్రుమని లేచింది

"జాగ్రత్త రేపుపొద్దున్న కామ్రేడ్ కోర్చాగిన్‌తో చెప్పిచూస్తా నీ వ్యవహారం ఏమిటో "

రజ్వాలిఖిన్ ఆమె చేయిపట్టుకొని సన్నగా బతిమాలుకున్నాడు

"మీ కోర్చాగిన్‌తో చెప్తే నాకేం భయమనుకున్నావా? నే చెప్తున్నా విను వినకుంటే వదులుతాననుకోకు "

ఒకచిన్న కుమ్ములాట రెండులెంపకాయలు ఛెళ్ళుమని ఆ చీకట్లో వినిపించేయి రజ్వాలిఖిన్ తప్పుకొన్నాడు లిడా తడుముకుంటూ వెళ్ళి తలుపుతీసి వీధిలోకి పరుగెత్తింది వీధిలో నిలబడి గయ్‌మంది రజ్వాలిఖిన్ పళ్ళుకొరికేడు

"లోపలికి తగులడవే, చవటముండా!"

అతడు తన పక్కచుట్ట తీసుకొని చూరుకిందపరుచుకొని ఆ రాత్రి గడిపేసేడు లిడా లోపలికి వెళ్ళి తలుపు గడియ వేసేసుకుంది

పొద్దుటే ఇద్దరూ తిరిగి బయలుదేరేరు రజ్వాలిఖిన్ ఈమారు బండిలో కూర్చోకుండా, బండవాని ప్రక్కన కూర్చున్నాడు సిగరెట్టు తెగ కాల్చేస్తున్నాడు

"ఈ దూలగొండి నిజంగాపోయి కోర్చాగిన్‌తో చెప్పేస్తుందోయేమో దీని దుంపతెగ ఇంతకొరకరాని కొయ్యలా వుంటుందనుకొన్నానా? ఆ వేషం, భాషా చూస్తే రంభా, వూర్వసీ అనిపిస్తుంది కాని, తీరా చూడాలంటే దీనిలో అందమా? కాని, దీనితో పేచీ పెట్టుకొంటే అల్లరిచేస్తుంది ఇదివరకే ఆ కోర్చాగిన్‌గాడు నన్ను ఓ కంట కనిపెట్టి వుంటున్నాడు"

రజ్వాలిఖిన్ నెమ్మదిగా బండిలోపలికి చేరేడు తాను రాత్రి చేసిన పనికి సిగ్గుపడుతున్నట్లూ, విచారపడుతున్నట్లుగా ముఖంపెట్టేడు తలవొంచుకొని క్షమార్పణ చెప్పుకుంటూ గొణిగేడు

అతని ఎత్తు నెరవేరింది వూరుదగ్గరికి వెళ్ళేలోపునే రాత్రి ఘటన గురించి తానెవరికీ చెప్పుబోనని లిడా అతనికి మాట ఇచ్చింది

* * *

సరిహద్దు గ్రామాలన్నింటా వరసగా కామ్‌సోమాల్ సెల్లులు ఏర్పడ్డాయి ఈ కమ్యూనిస్టు వుద్యమ ఈ మొలకల్ని జిల్లా కమిటీ సభ్యులు అతినేర్పుతో ప్రొదిచేసేరు కోర్చాగిను, లిడాలు రోజులో అత్యధికభాగం స్థానిక సంఘ సభ్యులతోనే గడుపుతున్నారు పల్లెటూళ్ళకి పోవడం అంటే రజ్వాలిఖిన్‌కు ఇష్టంలేదు రైతుయువకుల్ని కూడగట్టుకోవడం ఎలాగో తెలియక, వ్యవహారాలు పాడుచేస్తున్నాడు వాళ్ళతో కత్తుకలపడం లిడాకూ కోర్చాగిన్‌కూ అవలీల ఆడపిల్లలకు లిడా అంటే మహాఅభిమానం

ఆమె వాళ్ళల్లో కామ్ సోమాల్ ఉద్యమం మీద ఆసక్తి కలిగించింది

* * *

మైదాన్ విల్లా అడవులలో కొంత మంది జర్మన్ ధనికరైతులు వలసవచ్చి కాపురం వుంటున్నారు ఒక్కొక్క పొలంలో ఒక్కొక్క రైతు చిన్న కోటల్లాంటి యిళ్ళుకట్టుకొని వ్యవసాయాలు చేయిస్తున్నారు 'ఒక్కొక్క యింటికి కనీసం అరకిలో మీటరు దూరం వుంటుంది అంతోన్యూక్ బందిపోటుమూక ఇక్కడ నుంచే సాగిస్తున్నారు అంతోన్యూక్ జార్‌సైన్యాలలో సార్జంట్ మేజరుగా వుండేవాడు అతడు తన దగ్గరి బంధువుల్నే ఏడుగురిని చేరదీసేడు వారంతా పరమకిరాతకులుగా పేరుపడ్డవాళ్ళే అందరికీ పిస్తోళ్ళు సరఫరా చేసి, వారి

సహాయంతో దారులుకాచి దోపిడీలు సాగిస్తున్నాడు మనుష్యుల్ని చంపడానికి వాళ్ళెవ్వరూ వెనుదీయరు డబ్బున్న జట్టీబేరగాళ్ళనైనా దోచుకోవడానికి అతనికి అభ్యంతరంలేదు సోవియట్ కార్యకర్తల్ని హింసించడానికి వెనుతీయడు అంతోన్యూక్ ఎప్పుడూ ఒక్కచోటనే వుండడానికి ఇష్టపడడు ఒకరోజున ఇక్కడ ఇద్దరు కో ఆపరేటివ్ గుమాస్తాలను నిలువునా దోచుకుంటాడు రేపు ఇరవై కిలో మీటర్ల దూరాన హాజరయి ఏ పోస్టు బంట్రోతున్నో అడ్డుకొట్టి కట్టుగుడ్డలతో సహా వూడ్చుకుపోతాడు ఈతడికి మరోబందెపోటు దొంగ గార్దీతోడు వీళ్ళిద్దరూ పోగడి ఆ ప్రాంతంలోని సైనికదళాల్నీ, రహస్య శాఖ దళాల్నీ మహాతిప్పలు పెడుతున్నారు అంతోన్యూక్ బెరెజ్డోవ్ చుట్టుప్రక్కలనే తిరుగుతూ అల్లరిచేస్తున్నాడు

"ఈ తాచుపాము తల ఎప్పుడు చితకపొడుస్తామో ? బద్మాష్" వీడిపని పట్టడానికి నేనే స్వయంగా బయలుదేరవలసి వస్తుంది

ప్రాంతీయ కేంద్రం నుంచి బెరెజ్డోవ్‌కు ఒక ప్రత్యేక దళాన్నితెచ్చేరు బందిపోటు దొంగల్ని నిర్మూలించడం కోసమే వీరిని తీసుకొచ్చేరు ఆ దళం నాయకుడి పేరు ఫిలాటోవ్ సరిహద్దుకు రాంగనే నిబంధనల ప్రకారం అతడు తన దళం రాకను జిల్లా కార్యవర్గ అధ్యక్షునికి తెలియపరచాలి కాని, అతడలాగ చేయలేదు ఆ దొంగల వ్యవహారం ఏదో తానే చూసెయ్యాలనే పడుచుదనపు ఆవేశంతో సరాసరి సరిహద్దు దగ్గరలో ఉన్న సెమాకీ అనేవూరు చేరుకొన్నాడు అతడక్కడికి వచ్చేసరికి అర్ధరాత్రి అయింది వస్తూనే వూరు చివరగా వున్న ఒక యింట్లో మకాం వేసేడు

ఈ సాయుధ దళం ఎవరిదో, గ్రామస్తులకి తెలియదు వారుమకాం చేసిన యింటి ప్రక్కనే ఒక కామ్‌సోమాల్ సభ్యుడున్నాడు అతడు వీరి రాకను గమనించి వెళ్ళి గ్రామ సోవియట్ అధ్యక్షునికి చెప్పేడు వెంటనే ఒక యువకమ్యూనిస్టుని పంపి జిల్లా కేంద్రం సహాయంకోరేడు ఫిలాటోవ్ మూర్ఖత్వం ఆ రోజున చాలా మంది ప్రాణాలు తీసేదే గ్రామ సోవియటు నుంచి వార్త రాగానే రాత్రికి రాత్రి లిసిట్సిన్ పది పన్నెండు మంది సైనికుల్ని తీసుకొని బయలుదేరాడు వారు సరాసరి తలుపులు తోసుకొని లోపల ప్రవేశించారు లిసిట్సిన్ ఒక చేతిబాంబు తీసేడు

మరునిమిషంలో నిద్రపోతున్న వాళ్ళు ఉలికిపడి లేచేరు నిలబడటానికి ప్రయత్నించి వుంటే గుండ్ల వర్షం కురిసి అందరూ చచ్చివుండేవాళ్ళే అప్పుడు ఫిలాటోవ్ తమ పరిస్థితిని గమనించేడు లిసిట్సిన్ చొక్కా మీద ఉన్న చిహ్నం చూడ్డంతోనే తామెవరో ఎందుకొచ్చారో చెప్పబోయేడు

లిసిట్సిన్‌కు మహాకోపం వచ్చింది అసహ్యంతో తుబుక్కున ఉమ్మేసేడు

* * *

ప్రాంతీయ కేంద్రానికి పోవాలంటే కొన్ని రోజులు ప్రయాణంచేయాలి జిల్లాలో పనిఒత్తిడి చాల ఎక్కువగా వుంది అందుచేత కదలవీలుగాక కోర్చాగిన్ ప్రాంతీయ కేంద్రానికి వెళ్లడమేలేదని చెప్పాలి కాని సందుదొరికితే చాలు రజ్వాలిఖిన్ పట్టణానికి పరుగెత్తుతుంటాడు ఫెన్ని మోర్‌కూపర్ కథలలోని నాయకులల్లే ఆచేతా, ఈచేతా ఆయుధాలు పట్టుకొని గుర్రం ఎక్కి బయలుదేరేవాడు

ఒక రోజున ప్రాంతీయకమిటీ కార్యదర్శి ఫెడోటోవ్ అతనిని "బెరెజ్డోవ్ కబుర్లేమిట"ని అడిగేడు

అతని ప్రశ్న విని రజ్వాలిఖిన్ దగ్గరగా వచ్చేడు

"ఓ, బోలెడన్ని విషయాలున్నాయి నిల్చున్నపాటున చెప్పడం సాధ్యంకాదు తెల్లవారింది మొదలు రాత్రి పడుకునేదాకా ఒకటే నలుగుడు ఒకటా రెండా చూడటానికి ? తూనుంచి తుడుందాకా అన్నీ చూసుకోవలసిందే నేను రెండుసెల్లులు ప్రారంభించేను తెలుసుగా ? ఔనుగాని, నన్ను పిలిపించిన పనేమిటి ?

మేము నిన్ను రమ్మనలేదే కోర్చాగిన్‌కు కబురంపేముగాని

రజ్వాలిఖిన్ సిగరెట్టు ఒక్క పీల్చుపీల్చి పొగవూదేడు

"కోర్చాగిన్‌కు ఇక్కడికి రావడం ఇష్టం వుండదు అందుచేత మిగతాపనులకు తోడు ఇది కూడా నా మీదనే పడుతూంది మొత్తం మీద కార్యదర్శులపని మహావీలుగా వుందిలే వాళ్ళు చేత్తో ఒక్కపని చేయనక్కర్లేదు గాడిదచాకిరీ అంతా నా బోటిగాళ్ళ మీద పడుతుంది కోర్చాగిన్ సరిహద్దువేపు వెడితే మళ్ళీ రెండు మూడు వారాలదాకా దర్శనం ఇవ్వడు అన్ని రోజులూ ఆ పని నామీదే పడుతుంది"

జిల్లా కార్యదర్శి పదవికి తనకంటె సమర్థుడు దొరకడన్నభావం అతని మాటల్లో ధ్వనించింది ఆ సంగతిని అందరూ గ్రహించేరు

రజ్వాలిఖిన్ వెళ్ళిపోయేక ఫెడోటోవ్ ప్రక్కవాళ్ళతో అతని మాటల మీద వ్యాఖ్యానించేడు

"ఈతడి ధోరణి నాకు నచ్చలేదు"

* * *

ఈ ఏడాది అక్టోబరు విప్లవోత్సవాలు సరిహద్దు ప్రాంతంలో ఎప్పుడూ ఉన్నా ఉత్సాహంగా జరిగేయి సరిహద్దు గ్రామాలలో ఉత్సవాలను జరిపించే బాధ్యత కోర్చాగిన్ నాయకత్వాన ఏర్పడిన ఒక కమిటీకి వప్పజెప్పేరు ఆ రోజున పోదుబ్‌ట్సీలో మూడూళ్ళ జనం పెద్ద సభ జరిపేరు సభానంతరం అయిదువేల మంది అరకిలోమీటరు పొడుగున వరుసలుదీరి నిలబడి పెద్ద వూరేగింపు జరిపేరు

కీకారణ్యాల నుంచి ఇంగ్లీషు ఛానలుదాక

ఎఱ్ఱసేన కెదురేముందీ      అన్న కామ్‌సోమాల్ పాట పక్క ప్రక్కనే ఆడపిల్లల నుండి వినబడుతుంది

కొండనక్క కోనలోన

పడుచుపిల్ల పాటపాడె

సంతోషాన్ని వెలిబుచ్చుతూ చిరునవ్వులతో సోవియటు సరిహద్దు కాపలాదార్లు వూరేగింపుకు స్వాగతమిచ్చేరు పోలిష్‌గార్డులు ఆశ్చర్యంతో నోరుతెరిచేరు సరిహద్దు గ్రామాలలో జరిగిన ఈ వూరేగింపుహద్దుకు ఆవల విపరీతమైన సంచలనాన్ని కలిగించింది జెండార్మీ గుఱ్ఱాపుగస్తీ సైనికులు వెఫక్కి ముందుకీ గుఱ్ఱాన్ని వురికించేరు

సరిహద్దుకు అవల ఒక దిబ్బమీద పోలీష్‌సెంట్రీ నిలబడివున్నాడు వూరేగింపు క్రమం తప్పకుండా అడుగులు వేసుకుంటూ వచ్చింది కవాతుపాట మొదటి చరణాలు ఘణిల్లుమని వినిపించేయి సెంట్రీ చటుక్కున ఎటెన్షన్‌లోకివచ్చేడు రైఫిల్ చేతిలోకి తీసుకొని 'సాయుధ వందనం' చేసేడు "కమ్యూన్ జిందాబాద్" అన్నమాటలు స్పష్టంగా కోర్చాగిన్ చెవిని పడ్డాయి

పావెల్ తిరిగి చూసేడు ఈ అభివాదన చేసినది తానేనన్నట్లు పోలిస్ సెంట్రీ చూపులు చెప్పేయి పావెల్ ఆశ్చర్యానికీ, ఆనందానికీ హద్దులేదు అతనివంక కళ్ళప్పగించి చూస్తూ నిలబడిపోయేడు

మిత్రుడు ! సైనికదుస్తుల క్రింద ఆ మానవహృదయం వూరేగింపుదారుల యెడ సానుభూతితో సంతృప్తిమవుతూంది పావెల్ నెమ్మదిగా పోలిస్ భాషలో అభివాదన తెలిపేడు .

"నమస్తే కామ్రేడ్ !"

ఊరేగింపు ముందుభాగం మిట్టదిగి సరిహద్దుమూలంగా రెండుగా చీలిపోయిన గ్రామంలోకి ప్రవేశిస్తూంది సోవియట్ హద్దులో వున్న గ్రామభాగం పెద్దసంరంభంతో సభకు సన్నాహాలు చేసింది గ్రామస్తులంతా సరిహద్దులో వున్న వాగుమీద వంతెనదాకా వూరేగింపుకు ఎదురువచ్చి స్వాగతం ఇచ్చేరు

"ఆకలి మంటల మలమలమాడే అనాధులంతా లేవండోయ్!"

తర్వాత విశాలంగా వున్న మైదానంలో సభ ప్రారంభమయింది రంగానికి ఒకవేపున ఎత్తయిన వేదిక అమర్చేరు అనేకమంది ఒకరి తర్వాత నొకరుగా ఉపన్యాసాలిచ్చేరు పడుచువాళ్ళూ, జుట్టు నెరిసిన వాళ్ళూ కూడ ఉపన్యసించేరు కోర్చాగిన్ కూడా యూక్రేనియన్ భాషలో వుపన్యాసం ఇచ్చేడు అతని కంఠస్వరం సరిహద్దు అవలకంటా ఖంగున వినిపిస్తూంది ఆ వుపన్యాసాన్ని ప్రజలు వింటే ఏమి వుత్పాతాలు పుట్టుకొస్తాయోనని జెండార్మే అధికారుల భయం ఇంక ఒక్క క్షణం అగల్‌బగల్‌నవుండకుండా జనాన్ని తరమడం ప్రారంభించేరు

కాల్పులు వినబడగానే పోలిస్ గ్రామభాగంలో వీధులన్నీ నిర్మానుష్యం అయిపోయేయి జెండార్మే తుపాకీ కాల్పులు ప్రారంభంకాగానే యువకులు ఇళ్ళకప్పులూ,

చెట్టుకొమ్మలూ దిగేసేరు సోవియట్ భాగంలోని ప్రజలా దృశ్యాన్ని చూసి నీరసంగా చూస్తూ వుండిపోయేరు ఆ దృశ్యాన్ని చూసిన ఆవేశంతో ఒక ముసలి గొర్రెలకాపరి విసవిసావచ్చి వేదికనెక్కి ఉపన్యాసం ప్రారంభించేడు అతని కంఠం వుద్రేకంతో వొణుకుతున్నది

"చూసేరా, నాయనలారా ! ఒకప్పుడు మననీ అలాగే పీక్కుతినేవారు ఈ వేళ మనకాస్థితి తొలగింది రైతే నేడు గ్రామంలో పెద్ద నగైకాలు మచ్చుకు కూడా కనబడరు పెద్దకుటుంబాలవాళ్ళ పెత్తనం వూడింది మనవీపులు బెత్తాల దెబ్బలకి తట్టుతేరడంలేదు మళ్ళీ ఆపెత్తందార్లు వచ్చి వీపుమీద కూర్చోకుండా చూసుకొనేబాధ్యత మీది ముసిలివాడినైపోయేను పెద్ద ఉపన్యాసాలివ్వగల శక్తాలేదు చెప్పగల శక్తే వుంటే చెప్పవలసిందిమాత్రం బోలెదుంది జార్ చక్రవర్తుల పరిపాలన సాగినంత కాలం కడుపు కాలుతూంటే, దరిద్రంలో కుంగిపోతూ దున్నల్లా పనిచేసేది అదిగో అటు చూస్తున్నారా? అంతే "

అతడు ఎండిపోయి పుల్లలావున్న తన చేతిని పోలిస్ గ్రామభాగం వేపుచూపుతూ చంటిపిల్ల వాడిలాగ్గ గొల్లున ఏడ్చేడు

తరువాత గ్రిషట్కా ఖోరోవోద్కా వుపన్యసించేడు మహోవుద్రేకంగా వున్న అతని మాటలువింటూ గావ్రిలోవ్ పోలీస్ సరిహద్దు వేపు చూసేడు ఎక్కడన్నా ఏ పోలిష్ వాడన్నా కూర్చుని ఆ ఉపన్యాసాన్ని వ్రాసుకొంటున్నాడేమోనని అతని యనుమానం కాని, అటువంటి వాళ్ళెవ్వరూ కనబడలేదు వాగుగట్టు ఆవల అంతా నిర్జనంగా వుంది వంతెనపక్క వుండే సెంట్రీని కూడా వాళ్ళు తీసేసేరు

"బ్రతికేం ఈ వేళ వుపన్యాసాలమీద విదేశాంగశాఖకు అసమ్మతి లేఖ రాదన్న మాటే"

ఆ మాటతోచి అతడు చిరునవ్వు నవ్వుకొన్నాడు

* * *

ప్రాంతీయ సైన్యదళాలు ఆకురాలు కాలంలో నిర్వహించదలచిన మూక యుద్ధాలలో పాల్గొనేటందుకై కోర్చాగిన్ బెటాలియన్ కూడా బయలుదేరింది ప్రాంతీయ కేంద్ర కార్యాలయం అక్కడికి నలభై కిలోమీటర్లుంది ఈ దూరం అంతా వారు ఒక్కరోజులో నడిచేరు తెల్లవారేముందు బయలుదేరి, ఓ రాత్రివేళకు చేరుకున్నారు బెటాలియన్ కమేండరు గుసేవూ ఆయన కమిస్సారూ గుర్రాలమీద వచ్చేరు ఆ దూరం నడిచేస౬ బెటాలియన్‌లోని ఎనిమిదివందలమందీ బాగా అలసిపోయేరు వస్తూనే బారకాసుల్లోపడి నిద్రపోయేరు మరునాటి వుదయమేమూక యుద్ధాలు ప్రారంభమవుతాయి ప్రాంతీయ సైన్యం ప్రధానకార్యాలయం వారు బెటాలియన్‌కు కబురు చేరేసరికే ఆలస్యమయిపోయింది

ప్రొద్దుట పరిశీలన కోసం బెటాలియన్‌కు బారులుతీర్చి నిలబెట్టేసరికి దాని స్వరూపమే మారిపోయింది యూనిఫారాలు, సరికొత్త ఆయుధాలలో వారంతా గుర్తు పట్టలేనంతగా మారిపోయేరు ఈ బెటాలియన్‌కు మంచిశిక్షణ నిచ్చేటందుకై గుసేవూ, కోర్చాగినూ మహాశ్రమ

పడ్డారు తమశ్రమ విఫలంకాలేదనీ తమ బలగం పరీక్షకు నిలబడగలదనీ వారిద్దరకూ మంచి విశ్వాసమే వుంది అధికారుల పరిశీలన ముగిసింది కవాతు మైదానంలో బెటాలియన్ నేర్పు ప్రదర్శించబడి మెప్పొందింది అంతా అయినాక కమేండర్లలో ఒకడు గుర్రం మీద వున్న కోర్చాగిన్‌ను చూసి రుసరుసలాడేడు

"గుర్రమెక్కేవేం? బెటాలియన్ కమేండర్లూ, కమిస్సార్లూ గుర్రాల మీద వుండే అధికారం లేదు కబేళాలో గుర్రాన్నివప్పచెప్పేసి కాలినడకన మూకయుద్ధాలలో వచ్చి పాల్గో "

గుర్రం దిగితే తానా మూక యుద్ధాలలో పాల్గొనలేనని కోర్చాగిన్ ఎరుగును ఆ కాళ్ళవాపుతో ఒక్క కిలోమీటరు దూరం కూడా నడవలేడు పటకాలు వ్రేలవేసుకొన్న ఈ దబ్బాగాడికి ఆ విషయం చెప్పడం ఎలాగ?

"కాలినడకన మూకయుద్ధాలలో పాల్గోలేను "

"ఏం?"

సమాధానం ఇవ్వాలి తప్పనిసరి అయి కోర్చాగిన్ నెమ్మదిగా తనస్థితి చెప్పేడు "నా కాళ్లు వాచేయి ఓ వారంరోజులుపాటు నడవడమూ, పరుగులెత్తడమూ నాకు సాధ్యంకాదు కాని, మీరెవరో తెలుసుకోవచ్చునా, కామ్రేడ్!

"మీ రెజిమెంటుకు సంబంధించిన సైన్యాధికారి వర్గానికి అధ్యక్షుణ్ణి నేను తెలిసిందా? గుర్రం దిగమని మళ్ళీచెప్తున్నా "

పావెల్ కొరడాతో మొగానకొట్టినంత బాధపడ్డాడు కోపంతో వణికిపోయేడు కాని, గుసేవ్ అతని చేయి గట్టిగా అదిమిపెట్టేడు ఒక్క క్షణకాలం అభిమానమూ, ఆత్మసంయమనం మధ్య అతని మనస్సు కొట్టుమిట్టాడిపోయింది కాని తనమాట సాగలేదని ఒక సైన్యదళంలోంచి మరో సైన్యదళంలోకి మారిన రెడార్మీసైనికుడు కాదిప్పుడు. తానో బెటాలియన్ కమిస్సారు తనవెనకనే తాను శిక్షణనిచ్చిన బెటాలియన్ నిలబడివుంది పై అధికారి ఆదేశాన్ని తానుధిక్కరించడం వాళ్ళకెంత అలుసుచిక్కుతుంది? మాట్లాడకుండా గుర్రాన్ని దిగేడు బాధను అణచుకొనేటందుకు పళ్లు బిగించి బెటాలియన్ కుడిపక్క నడిచేడు

* * *

మూకయుద్ధాలు ముగిసేయి బెటాలియన్‌ను అధికారులు చాల మెచ్చుకున్నారు అది బెరెజ్డోవ్ తిరిగి వచ్చేసింది కోర్చాగిన్ జబ్బుగావున్న తల్లిని చూడ్డానికి రెండుమూడురోజులు షెపెటోవ్కాలో ఆగేడు ఆ రెండు రోజుల్లోనూ రోజూ పన్నెండు గంటలపాటు ఏకబిగిని ఒళ్ళెరక్కుండా నిద్రపోయేడు మూడో రోజున ఆర్టెమ్‌ను చూడటానికై రెల్వేయార్డులకు వెళ్ళేడు పొగచూరి, నల్లగావున్న ఆ భవనం వద్దకు పోయేసరికి అతని ప్రాణం లేచివచ్చింది బొగ్గు పొగ పీలుస్తూంటే ఎంతో సంతృప్తి అనిపించింది అతనికిష్టమైనచోటు అది తన కత్యంతప్రియమైనదేదో కోల్పోయినట్లు అతడు ఎంతో బాధపడ్డాడు రైలుకూత విని ఎన్నో నెలలయి పోయినట్లు అనిపించింది ఓడసరుంగు

చిరకాలం ఇంటివద్ద వుండిపోయినప్పుడు సముద్రంమీద ప్రయాణంకోసం సతమతమై పోయినట్లు అతడు తాను బొగ్గు వేసిన రోజులూ, ఎలక్ట్రీషియనుగా పనిచేసిన రోజులూ తలుచుకొని నిట్టూర్పులు విడిచేడు ఆ ఆలోచన నుండి ఎంతోసేపటికిగాని తేరుకోలేకపోయేడు

అర్టెమ్ ఇప్పుడు పోర్జి వద్ద పనిచేస్తున్నాడు అతనితోకూడా పావెల్ లెక్కపెట్టినట్లు మాట్లాడేడు అర్టెమ్ నుదుట ముడతలు కనిపిస్తున్నాయి అతనికిప్పుడిద్దరు పిల్లలు, బాగా ఇబ్బందులు పడుతున్నట్లు ఆ మొగమే చెప్తుంది కాని, అతడేమీ పైకి తేలలేదు

ఒక గంటసేపు ఇద్దరూ ఒకరి ప్రక్కనొకరు కూర్చుని ఏవేవో పనులు చేసేరు తర్వాత విడిపోయేరు

రైల్వేక్రాసింగ్ వద్ద పావెల్‌గుఱ్ఱాన్ని నిలబెట్టేడు చాలసేపు స్టేషన్ వేపు చూస్తు అక్కడే నిలబడ్డాడు. ఒక్క నిముషం పోయేక గుఱ్ఱాన్ని ఒక్కటేసేడు అది రోడ్డు వెంబడే అడవుల్లోంచి పరుగు తీసింది

అడవిలో వెళ్ళడానికిప్పుడేం భయపడనక్కర్లేదు బోల్షివిక్కులు పెద్ద బందిపోటు, దొంగల్నీ, చిన్న చిన్న కన్నగాళ్ళనీ అణచివేసేరు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలిప్పుడు గుండెలమీద చెయ్యివేసుకొని సుఖంగా నిద్రపోగలుగుతున్నారు

ఒక రోజు మధ్యాహ్నం పొద్దు వాటాలిన వేళకు పావెల్ బెరెజ్డోవ్ చేరుతున్నాడు లిడాపోలెవూఖ్ పరుగెత్తివచ్చి జిల్లాకమిటి ఆఫీసుముందు అతనికి స్వాగతం ఇచ్చింది

ఆమె అతని భుజంమీద చేయివేసి లోపలికి తీసుకెళ్ళింది

"నీవు లేకపోతే తోచడంలేదు "

కోటు విప్పి చేతులోకి తీసుకొంటూ పావెల్ ప్రశ్నించేడు

"రజ్వాలిఖిన్ ఏడీ?"

అయిష్టంగానే లిడా సమాధానం యిచ్చింది

"నాకు తెలియదు అన్నట్లు మరిచేను జ్ఞాపకం వచ్చింది నీ బదులుగా సోషియాలజీ మీద పారం తానుచెప్తానంటూ పొద్దుటే అన్నాడు ఆ విషయం తనదేగాని నీది కాదు అన్నాడు "

పావెల్‌కిది ఆశ్చర్యమూ, అయిష్టమూ కూడా కలిగించింది అతనికి మొదటి నుంచీ రజ్వాలిఖిన్ మీద ఏదో అసంతృప్తివుంది విసుక్కున్నాడు

"స్కూలులో ఏంగొడవలు తెచ్చిపెడతాడో "

"ఏమీ ఫర్వాలేదులే సరేకాని, ఏమిటీ సంగతులు గ్రుషేవ్కాకుగాని వెళ్ళేవా? అక్కడివాళ్ళు ఏమంటున్నారు?"

కీళ్ళు సలుపుతూంటే సోఫామీద పరుచుకు పడుకొని పావెల్ ఆమె చెప్పిన కబుర్లన్నీ విన్నాడు

"మొన్న రకిటినాను పార్టీ సభ్యురాలుగా తీసుకొన్నారు ఆమె కూడా రావడంతో మన పోదుబ్‌స్కీసెల్లు మంచి బలంగా తయారయ్యింది రకిటినా చాలా మంచి అమ్మాయి ఆమె అంటే నాకెంతో ఇష్టం ఉపాధ్యాయులు కూడా మనవేపు చేరుతున్నారు కొందరప్పుడే చేరిపోయేరు "

* * *

పార్టీ జిల్లా కమిటీకి కొత్తగా కార్యదర్శిగావచ్చిన లుచికోవ్‌, కోర్చాగినూ తరుచుగా సాయంకాలాలప్పుడు లిసిట్సిన్ ఇంటివద్ద కలుసుకొంటున్నారు టేబిల్ దగ్గరగా కుర్చీలు లాక్కుని ఇంచుమించు తెల్లవారేవరకూ ముగ్గురూ కలిసి చదువుతున్నారు

వారు చదువుకొనే గదికి అనుకొని పడకగదివుంది లిసిట్సిన్ భార్యా, చెల్లెలూ ఆ గదిలో పడుకొంటారు తమ చదువువలన వారికి నిద్రాభంగం కలుగకుండెందుకని రెండు గదులమధ్య వున్న తలుపుబిగించేస్తారు ఇంక ఎంత సేపు కూర్చున్నా ఫర్వాలేదు

ఒకరోజు రాత్రివేళ ఎవరో గ్రిఘట్కాఖోరోవోద్కాను చంపిపారవేసినట్లు పోదుబ్‌స్కీ కబురువచ్చింది పావెల్ హడావిడిగా గుర్రాలశాలకు పరుగెత్తేడు మోకాళ్ళు బాధనుకూడా లెక్కచేయలేదు గుర్రం మీదపడి సరిహద్దుల దిశగా దౌడు తీసేడు

గ్రామ సోవియట్ కార్యాలయంవున్న కుటీరంలో ఒక బల్లమీద స్ప్రూస్ చెట్టు రెమ్మలుపరిచి గ్రిఘట్కా శరీరాన్నీ వుంచేరు శవం మీద ఎర్రజెండా కప్పేరు సరిహద్దు కాపలాదారు ఒకడూ, కామ్‌సోమాల్ ఒకడూ గుమ్మంలో కాపలావున్నారు అధికారులు వచ్చేవరకూ వాళ్ళు ఎవరినీ లోనకు అడుగు పెట్టనివ్వడంలేదు కోర్చాగిన్ కుటిరంలో అడుగుపెట్టేడు శవం ముఖంమీద గుడ్డతొలగించేడు

శవం ముఖం తెల్లగా మైనంముద్దలా వుంది మరణ బాధతో కవళికలన్నీ వికృతంగా వున్నాయి తల ఒకవైపుగా ఒరిగివుంది

ఆ యువకుడి ప్రాణాలు తీసినవాళ్ళెవరో? తల్లికాతడొక్కడే బిడ్డడు తండ్రి మిల్లులో పనిచేసేవాడు తర్వాత బీదరైతుకమిటీకి సభ్యుడయ్యేడు విప్లవ కాలంలో యుద్ధంలో చచ్చిపోయేడు ఆనాటినుంచీ తల్లి తన ఏకపుత్రుడిమీద ప్రాణం పెట్టుకుని జీవిస్తుంది

గ్రిఘట్కాను చంపినవార్తతో గ్రామం అంతాఅట్టుడికినట్లయిపోయింది కామ్‌సోమాల్ నాయకుడుగా, బీదరైతుల ప్రయోజనాల రక్షకుడిగా అతడు గ్రామంలో చాలామందికి ప్రేమ పాత్రుడయ్యేడు ఆ వార్త విని రకిటినా ఏడుస్తూకూర్చుంది కోర్చాగిన్ గదిలోకి వచ్చినప్పుడు కూడా ఆమె తల ఎత్తలేదు అతడామె ప్రక్కనేవున్న కుర్చీలో చదికిలబడ్డాడు

"రకిటినా! ఇతనిని చంపింది ఎవరంటావు?"

"మిల్లువాళ్ళే అయివుంటారు దొంగ వ్యాపారులకి పక్కలో బల్లెంలా వున్నాడేమో, వాళ్ళే చంపేసి వుంటారు "

* * *

గ్రిఘట్కా మరణంతో గ్రామంలోని బీద ప్రజ ఏకమయ్యేరు వ్యవసాయ కూలీలూ, బీదరైతులూ కామ్‌సోమాల్‌ను బలపరుస్తామని ప్రతిజ్ఞలు చేసేరు సమాధి వద్ద జరిగిన సభలో చాలమంది వుపన్యసించేరు అందరు కూడా హంతకుల్ని పట్టి శిక్షించాలనే ఆగ్రహాన్ని ప్రదర్శించేరు వారిని లాక్కునివచ్చి గ్రిఘట్కా సమాధి వద్దనే విచారణ జరిపి శిక్షించాలన్నారు

మూడుసార్లు తుపాకులు గర్జించేయి అప్పుడే విరుచుకువచ్చిన స్ప్రూస్‌కొమ్మలు సమాధిమీద పరిచేరు ఆ రోజునే సాయంకాలం కామ్‌సోమాల్ సెల్లు సమావేశం అయి రకిటినాను కొత్త కార్యదర్శిగా ఎన్నుకొంది గూఢచారిదళం సరిహద్దు శాఖనుంచి కోర్చాగిన్‌కు కబురందించి హంతకుల జాడలు దొరికేయి!

ఒకవారం పోయేక జిల్లా సోవియట్ల రెండో మహాసభ పట్టణంలోని సినీమా హాలులో జరిగింది దానిలో లిసిట్సిన్ ఉపన్యసించేడు

"కామ్రేడ్స్! గత సంవత్సరం ఈ జిల్లాలో మనం చాలా పనిచేయగలిగేం జిల్లాలో సోవియట్‌పాలన దృఢపడింది బందిపోట్లని నిర్మూలించేం రహస్య వర్తకుల్ని తుడిచి పెట్టేసేం పల్లెల్లో బీదరైతుల సంఘాలు ఏర్పడ్డాయి ఏడాది క్రితం కంటే ఈవేళ కామ్‌సోమాల్ సంస్థ పదింతలు బలంగా వుంది పార్టీ నిర్మాణం వ్యాపించింది ఈ మధ్యనే పోదుబ్‌ట్సీలో కులక్‌లు కామ్రేడ్ ఖోరొవోద్కోను చంపేసేరు మిల్లుయజమానీ, అతని అల్లుడూ ఈ హత్యచేసేరని బయటపడింది వాళ్ళని అరెస్టు చేసేరు కొద్దిరోజుల్లో గుబెర్నియా కోర్టులో విచారిస్తారు హంతకులకు మరణశిక్ష విధించాలని కోరుతూ అనేక గ్రామాలనుంచి వచ్చిన ప్రతినిధులు మహాసభకు తీర్మానాలు పంపేరు "

సభలో హర్ష ధ్వానాలు చెలరేగేయి

సోవియట్ ప్రభుత్వ శత్రువులు ముర్దాబాద్ "

లిడాపోలెవూఖ్ ఒక గుమ్మంవద్దకువచ్చి వేదికపైనున్న పావెల్‌ను సంజ్ఞ చేసి పిలిచింది

బయటకు రాగానే ఆమె ఒక కవరు నాతని కందించింది దానిపై 'అర్జంటు' అని వ్రాసింది చింపేడు

"కామ్‌సోమాల్ బెరెజ్దోవ్ జిల్లా కమిటీకి

జిల్లా పార్టీకి ఒక ప్రతి పంపడం అయింది

"కామ్‌సోమాల్ బెరెజ్దోవ్ జిల్లా కమిటికి

కామ్రేడ్ కోర్చాగిన్‌ను జిల్లానుంచి రప్పించి గుబెర్నియా కమిటీలో కామ్‌సోమాల్ సంస్థల బాధ్యతలను వప్పచెప్పాలని గుబెర్నియా కమిటి తీర్మానించింది "

గత సంవత్సరం అంతా తాను పనిచేసిన జిల్లానుంచి పావెల్ సెలవుతీసుకొన్నాడు

# ప్రకరణం 5

మోటార్లు లాగలేక గుర్రుగుర్రమంటుంటే అతికష్టంగా ట్రామ్‌కారు వుండక్లుయేవ్‌గుట్ట ఎక్కింది ఓపెరా భవనంవద్ద దాంట్లోంచి చాలామంది యువకులు దిగిపోయేరు తర్వాత అది ముందుకుపోయింది

"ఇప్పటికే ఆలస్యమైంది నడవండి చూస్తారేం?" అని పాంక్రాటోవ్ తోడివాళ్ళని తొందర చేసేడు

నాటకశాల గుమ్మంలో ఓకునేవ్ వాళ్ళని కలుసుకున్నాడు

"జెంకా! మూడేళ్ళ క్రితం మనం ఇక్కడికి వచ్చినప్పుడు కూడా ఇవే పరిస్థితులు జ్ఞాపకం వుందా? అనాడు 'కార్మిక ప్రతిఘటన' సంఘం అంటూ దుబావా వచ్చేడు

పెద్ద సభ జరిగింది మళ్ళీ ఈవేళ రాత్రి వాడితో కుస్తీ పట్టవలసి వస్తుంది"

గుమ్మంలో ప్యాసులు చూపించి అందరూ హాలులో అడుగుపెట్టేరు

"అదెచోట, అదే చరిత్ర పునరావృతం అవుతుంది" అన్నాడు ఓకునేవ్‌కు సమాధానంగా పాంక్రాటోవ్

నాలుగు మూలల నుంచి "ఉశ్ ! ఉశ్ !"మని వినబడడంతోనే ఆ మిత్రవర్గం మాటలు కట్టిపెట్టేరు అప్పటికప్పుడే మహాసభ సాయంకాల సమావేశం ప్రారంభమైంది కనక వారంతా ఎవరికి దగ్గరగా ఏ సీటు వుంటే దాంట్లో చదికిలబడ్డారు వాళ్ళు వెళ్లేసరికి ఒక యువతి వేదిక మీద ఉపన్యాసం ఇస్తుంది

"వేళ కొచ్చాం ఆవిడ చెప్తుంది, విను" అంటూ పాంక్రాటోవ్ చిన్నగా పక్కనున్న ఓకునేవ్‌ను పొడిచేడు

" ఈ విషయాన్ని చర్చించడానికై మనం చాలాకాలం వ్యయపరిచేం ఎంతో ఓపికగా చర్చించేం కూడాను ఈ చర్చలో మనకు చాలాసంగతులు తెలిసివచ్చేయి మన నిర్మాణంలో ట్రాట్‌స్కీ అనుచరులకు ఓటమి సిద్ధించింది

అది చాలా సంతోషకరం మా మాటనెవ్వరూ విననైనాలేదని వారు చెప్పలేదు వారికి తమ అభిప్రాయాలు చెప్పడానికి పూర్తి అవకాశం ఇచ్చేం నిజం చెప్పాలంటే వారికి

మనం కలిగించిన అవకాశాన్ని దుర్వినియోగం చేసేరు అనేక విధాల పార్టీ శిక్షణను మీరి ప్రవర్తించేరు "

తాల్యా మంచి వుద్రేకంతో మాట్లాడుతుంది కళ్ళమీదికి పడుతున్న జుట్టును మాటిమాటికీ వెనక్కు తోయటంలోనే ఆమె వుద్వేగం కనబడుతుంది

కుడివేపు మూలలోంచి కరోరస్వరం వినిపించింది

"మేమింకా చెప్పవలసింది చాలా వుంది "

"అలాగే, దుబావా ! రా, మాట్లాడు వింటాం "

దుబావా ఆమెవంక కొరకొరా చూసేడు

"సమయం వచ్చినప్పుడు మాట్లాడుతానులే "

తాల్యా మళ్ళీ ప్రారంభించింది

"ట్రాట్స్కీవాదులు పార్టీ శిక్షణను ఏలా ధిక్కరిస్తున్నారో దుబావా వ్యవహారం చూస్తే చాలు అర్థం అవుతుంది కామ్‌సోమాల్ సంస్థలో అతడు చాలాకాలం వున్నాడు మనలో చాలా మందికి అతడు తెలుసు ముఖ్యంగా ఆయుధాల ఫ్యాక్టరీలో పని చేసే వాళ్ళకి బాగా తెలుసు ఖార్కోవ్ కమ్యూనిస్టు విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు అయినా మూడువారాలుగా అతడిక్కడే షుమ్‌స్కీతో కాలక్షేపం చేస్తున్నాడు యూనివర్శిటీలో పాఠాలు జరుగుతున్న కాలంలో వాళ్ళే పనిమీద వచ్చేరు? వీళ్ళంతా ఎక్కడున్నారో ఏం చేస్తున్నారో వాళ్ళు సభ్యులుగా వున్న పార్టీ శాఖలకు తెలుసునా ? తెలియదనే నా వుద్దేశం "

నాలుగు వేపుల నుంచీ చిరాకుపడడం వినబడింది

"పార్టీ మీద యుద్ధం మానుతారో లేదో స్పష్టంగా అడగండి"

"పార్టీ వ్యతిరేక ప్రకటన వ్రాసిందెవరో చెప్పమనండి "

అంతకంతకి ఆవేశాలు ఎక్కువౌతున్నాయి

తాల్యా వేదిక దిగింది

* * *

1924 వ సంవత్సరం జనవరి విపరీతమైన చలి మంచుతో నిండిపోయి దేశం అంతా బిగిసిపోతుంది నెలలో పదిహేనురోజులు గడిచేటప్పటికి తుఫానులు, మంచువర్షాలు ప్రారంభమైనాయి

దక్షిణ పశ్చిమరైల్వేలన్నీ మంచుతో కప్పబడిపోయాయి చెలరేగుతున్న ప్రకృతి శక్తులతో మానవులు యుద్ధాలే చేస్తున్నారు మంచునెగళ్ళ తాలూకు ఉక్కు పారలు మంచు

పొరల్ని తవ్వి తీసేస్తున్నాయి రైళ్ళు పోవడానికై బాటలు సరిచేస్తున్నాయి టెలి గ్రాఫ్‌తీగెలు మంచు బరువుగా వ్రేలబడి, తుఫాను గాలివిసురుకు తెగిపోతున్నాయి వున్న పన్నెండు టెలిగ్రాఫ్ లైన్లలో ఇండియా యూరపు లైన్ ఒకటి, రెండు ప్రభుత్వం లైన్లూ మొత్తం మూడు మాత్రమే పనిచేస్తున్నాయి

షెపెటోవ్కా స్టేషన్‌లోని టెలిగ్రాఫ్ ఆఫీసులో మూడు యంత్రాలు విధి విరామం లేకుండా కటకట టక్‌టక్‌మంటున్నాయి బాగా అలవాటున్న వానికిగాని ఆ మాటలు అర్థంకావు

యంత్రాల వద్దవున్న ఆపరేటర్ పడుచులకింకా అనుభవం తక్కువ వాళ్ళు ట్రైపుచేసిన టేపు పొడవు ఇంకా ఇరవై కిలోమీటర్లైనా అయివుండదు వారి ప్రక్కనే పనిచేస్తున్న ముసలి అతడు రెండువందల కిలోమీటర్ల కన్నా ఎక్కువే ట్రైపు చేసేడు ఆ టేపు చదివితేగాని వస్తున్న వార్త అర్థం కాదనే బాధ లేదు కఠినమైన మాటలూ, నానుడులూ వచ్చినప్పుడు ఏమిటా దీని అర్థం అని ఆలోచనలోనూ పడనక్క ర్లేదు యంత్రం టిక్కు టిక్కుమంటుంటే అతడా ధ్వనులు చెప్పే అక్షరాల్ని కాగితం మీదికి ఎక్కించేస్తున్నాడు

"అందరూ, అందరూ, అందరూ"

ఆ మాటలు వ్రాసుకున్నాడు ముసలిఅతడు

"మంచు తీసెయ్యమంటూ మరో సర్క్యులరు కాబోలు "

బయట మంచు తుఫాను హోరుపెడుతుంది మంచు ముక్కలు వచ్చి కిటికీలకు కొట్టుకొంటున్నాయి ఎవరో తలుపు తట్టుతున్నట్టునిపించి అతడు ద్వారం వేపు తిరిగి చూసేడు .కిటికీ అద్దాలకు మంచు అతుక్కుని బొమ్మలు గీసినట్లు కనబడుతుంది

ఆ వింతవింత చిత్రాలు మానవ మాత్రుడెవ్వరూ గీయడం సాధ్యంకాదు

ఏవేవో ఆలోచనలలోపడి ఒక్క నిమిషం అతడు టెలిగ్రాఫ్ ధ్వనులు వినలేదు అంతలో జ్ఞాపకం వచ్చింది చటుక్కున టేపు అందుకొని చదివేడు

"జనవరి 21 సాయంకాలం ఆరుగంటల ఏభై నిముషాలకు "

ఆ మాటలు వ్రాసుకొని అతడు టేపు వదలిపెట్టేడు తరువాయి మాటలు వినడానికై శ్రద్ధగా కూర్చున్నాడు

" నిన్న గోర్కీలో మరణించినాడు "

అతడు నెమ్మదిగా ఆ మాటల్ని కాగితం మీద వ్రాసుకున్నాడు తన దీర్ఘజీవితంలో శుభవార్తలూ, అశుభవార్తలూ ఇల్లాంటివి అతడు అనేకం వ్రాసుకొన్నాడు సుఖమో దు ఖమో ముందు అతని చెవినపడుతుంది అతని చేతిమీదుగా ఇతరులకు అందుతుంది టెలిగ్రాములలో వచ్చే చిన్న మాటలూ, క్లుప్తమైన పదాల గురించి ఆలోచించడం మానేసి అతడు చాలాకాలమయింది యంత్రం చేసే ధ్వనులు వింటాడు మరో యంత్రంలాగా వాటిని కాగితం మీదికి ఎక్కించుకొంటాడు

ఇప్పుడూ ఎవరో చచ్చిపోయేరు ఎవరికో తెలియబరుస్తున్నాడు మొదటి మాటలు ఏమిటో ముసలి అతడు మరిచిపోయేడు మళ్ళీ యంత్రం మొదటికి వచ్చింది

"అందరూ, అందరూ, అందరూ" తర్వాత ఒక్కొక్క అక్షరాన్నే యంత్రం కట్ కటలలో చెప్పుకుపోతుంది

"వ్లా డి మి ర్ ఇ. లి చ్"

ముసలి టెలిగ్రాఫరు ఆ మాటలను ఎక్కడికక్కడ కాగితం మీద వ్రాసుకొన్నాడు అతనికి విసుపుగానే వుందేగాని, విచారం అనిపించడంలేదు ఎవరో వ్లాడిమిర్ ఇల్యిచ్ అనే అతడు ఎక్కడో చచ్చిపోయేడు ఈ విచారవార్త ఎవరికో పంపబడుతుంది , వాళ్ళు దు ఖ బాధతో కుమిలిపోతారు కాని, తనకేమీ ఆ వార్తతో సంబంధంలేదు ఏదో యాధృచ్ఛికంగా ఇది తనకు తెలిసిందేగాని, ఆయనెవడో, ఏమో

యంత్రం కట్ కట కొట్టింది మళ్ళీ కొన్ని కట్‌కట్‌లు కొన్ని కటకటలు పరిచితమైన ఆ ధ్వనుల నుంచి అతడు అక్షరం కూర్చుకొని వ్రాసుకున్నాడు మొదటక్షరం "లే" రెండోది "ని" తరువాత "న్" వ్రాసి పొల్లు నిశిందాగా రెండు మెలికలు త్రిప్పి ఏటవాలుగా రానిచ్చి వ్రాసేడు

యంత్రం ఒక్క క్షణం ఆగింది ఆ వ్యవధిలో ముసలివాడు తాను వ్రాసిన అక్షరాలకేసి చూసుకున్నాడు

"లె ని న్"

యంత్రం తన పని చేసుకుపోతుంది కాగితం మీది అక్షరాలు పరిచితంగా కనబడగానే ముసలివాడు ఉల్కిపడ్డాడు మళ్ళీ తానువ్రాసిన వార్తకేసి చూసుకొన్నాడు

"లెనిన్ "

ఏ లెనిన్ ? టెలిగ్రామునంతనూ మళ్ళీ చదివేడు తన ముప్పయ్యేళ్ళ వుద్యోగ కాలంలో తాను వ్రాసిన వార్తను తానే నమ్మలేని స్థితి కలగడానికిదే ప్రధమం

మళ్ళీ రెండు మూడుమార్లు టెలిగ్రాం చదువుకొన్నాడు ఎన్నిమార్లు చదివినా అదే వార్త

"వ్లాడిమిర్ ఇలిచ్ లెనిన్ మరణించేడు

ముసలివాడు ఆవేశంతో లేచేడు టేపుచేతిలోకి తీసుకొని మళ్ళీ చదివేడు రెండు మీటర్ల పొడుగున ఉన్న టేపు, తాను నమ్మలేకుండా వున్న వార్తను మళ్ళీ కనబరిచింది తెల్లమొగం వేసేడు వెర్రిగా కేకేసేడు

"లెనిన్ చచ్చిపోయేడు "

* * *

ఆ మరణవార్త టెలిగ్రాఫ్ ఆఫీసునుంచి స్టేషన్‌లో పడింది అక్కడి నుంచి మంచుతుఫానుకు అడ్డుపడి రోడ్లెక్కింది పట్టాలు దాటింది మూసిన తలుపులు తోసుకొని రైల్వేషాపుల్లో జొరబడింది

"కామ్రేడ్స్ ! లెనిన్ చచ్చిపోయాడు "

అర్టెమ్ చేతిలోని సమ్మెట నెమ్మదిగా నేలకు జారింది ఆ వార్త చెప్పినవాని చొక్కాచేయి గట్టిగా పట్టుకొన్నాడు

"ఏమిటి ? ఏమిటన్నావు?"

ఆ వార్త తెచ్చిన అతడు ఆయాసంతో వగురుస్తున్నాడు

"నిజమె, కామ్రేడ్స్ ! లెనిన్ చచ్చిపోయేడు "

అతడు నెమ్మదిగా చెప్పడంతో అర్టెమ్ ఆ వార్త నిజమేననుకొన్నాడు అప్పుడు కాని, ఆ వార్తను తెచ్చినది స్థానిక పార్టీ కార్యదర్శి అని అర్థం చేసుకోలేదు

ఆ వార్త వినబడగానే ఇంజను క్రింద గోతిలోనూ, వక్కన చక్రాలవద్దా పనిచేస్తున్నవారంతా బిలబిలలాడుతూ వచ్చేసేరు అనేక ప్రశ్నలు వేసి తమ నాయకుని మరణవార్త వివరాలు తెలుసుకొన్నారు

ప్రజలు వందల సంఖ్యలలో రైల్వే యార్డులలో గుమికూడేరు తలుపులుతోసుకొని ఆ పెద్దభవనంలో జొరబడ్డారు హాలులు, వరండాలు, గదులు జనంతో నిండిపోయేయి

అందరూ నిశ్శబ్దంగా వున్నారు స్మారకసభ ప్రారంభమయింది షెపెటోవ్కా ప్రాంతీయ కమిటీ కార్యదర్శి షరాబ్రిన్ వుపన్యాసం ప్రారంభించేడు

బ్యాండుమీద చరమగీతం అలాపించబడింది సభలో వారంతా టోపీలు తీసేసేరు పదిహేనేళ్ళ ఈ మధ్యకాలంలో ఏడ్పుఎరగని అర్టెమ్ వెక్కి వెక్కి ఏడ్చేడు

* * *

రైల్వేపనివారి క్లబులో సభ ప్రారంభమయింది ఇసకవేస్తే రాలకుండా వున్నారు జనం చోటుచాలక క్లబ్బు బయట, చలిలో వొణికిపోతూ ఎందరో నిలబడి వున్నారు క్లబ్బు గుమ్మంలో వున్న ఫర్ చెట్లకొమ్మల నుంచి మంచుముక్కలు లస్తరులా వ్రేలాడుతున్నాయి గదిలో ఉక్కకి ఊపిరాడడంలేదు

అంతసభలో ఒక్కరు కూడా మాట్లాడటంలేదు దు ఖంతో అందరిగొంతులూ నిండివచ్చేయి ఏదన్నా మాట్లాడినా గుసగుసలతోనే సంభాషణ సాగిపోతుంది తుఫానులో సరంగును పోగొట్టుకొన్న ఓడలోని జనంలాగ వారంతా విచారవదనాలతో వున్నారు

బ్యూరో సభ్యులు నిశ్శబ్దంగా వచ్చి తమ స్థానాలలో కూర్చున్నారు. సిరోటెంకో నెమ్మదిగా గంటనెత్తి అందుబాటులో పెట్టుకొన్నాడు. నెమ్మదిగా వాయించి మళ్ళీ బల్లమీద పెట్టేసేడు. అంతా నిశ్శబ్దం.

* * *

ప్రధానోపన్యాసం అయిపోయేక పార్టీ కార్యదర్శి సిరోటెంకో మాట్లాడడానికి లేచేడు. స్మారకసభల్లో సాధారణంగా అటువంటి ప్రకటన వినబడదు. అయినా ఆనాడు అతడు చేసిన ప్రకటన ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు.

"తమరిని పార్టీలో చేర్చుకోవలసిందిగా కోరుతూ చాలా మంది పనివారు దరఖాస్తు పంపించేరు. ఈ దరఖాస్తుమీద ముప్పయ్యేడు మంది సంతకాలు పెట్టేరు. వారి దరఖాస్తు ఇది.

"దక్షిణ–పశ్చిమరైల్వేలోని షెపెటోవ్కా స్టేషన్ బోల్షివిక్ పార్టీకి–

మన పార్టీ నాయకుని మరణం బోల్షివిక్ పార్టీలోకి నూతనసభ్యులను ఆహ్వానిస్తుంది. లెనిన్ పార్టీలోచేరే అర్హత మాకున్నదేమో విచారించవలసిందిగా ఈ సభ వారిని కోరుతున్నాము."

దాని క్రింద రెండు వరసలలో సంతకాలున్నాయి.

సిరోటెంకో ఒక్కొక్క పేరునే ఆగి ఆగి చదివేడు.

కొత్తగా పార్టీలోకి సభ్యుల్ని చేర్చుకొనేటందుకై ప్రారంభమైన ఈ సభ చాలారాత్రి గడిచే వరకూ సాగింది. అందరూ ఎరిగిన వ్యక్తుల్నీ, ఉత్తములన్నవారినీ, జీవితంలో మచ్చ అనేది లేనివారినీ మాత్రమే చేర్చుకొన్నారు.

లెనిన్ మరణంతో లక్షలమంధి కార్మికులు బోల్షివిక్కు పార్టీలో చేరేరు. నాయకుడు మరణించేడు. కాని, పార్టీ సభ్యులు నిరుత్సాహపడలేదు. నేలలో బాగా వేళ్ళు పాతుకున్న చెట్టు చివరకొమ్మలు నరికేసినంత మాత్రన చచ్చిపోదు.

# ప్రకరణం 6

హోటలులోని నాట్యమందిరం గుమ్మంలో ఇద్దరు మనుష్యులు నిలబడి వున్నారు వారిలో పొడుగాటివ్యక్తి 'పిన్స్‌నెజ్' పెట్టేడు జబ్బకు 'కమాండెంట్' అనే అక్షరాలతో ఎర్రనిపట్టీ వుంది

రీటా లోనికివెళ్ళి ఖాళీగా వున్న ఒకసీటులో కూర్చుంది

అధ్యక్షుడు ముగింపుమాటలు చెప్తున్నాడు అతని కంఠం ఎక్కడో బాగా విన్నట్లనిపించింది

"అఖిల రష్యన్ కాంగ్రెస్‌కు కౌన్సిల్‌ను ఎన్నుకోవడం పూర్తయింది కాంగ్రెస్ మరో రెండు గంటలలో ప్రారంభంకాబోతోంది ఒక్కమారు ప్రతినిధుల పేర్లు చదువుతా వినండి "

ఆ కంఠం ఆకిమ్‌ది అతడు పేర్లు చదువుకుపోతూంటే రీటా శ్రద్ధగా వింటూంది తమపేరు రాగానే ఒక్కొక్క ప్రతినిధే చేయి ఎత్తుతున్నాడు వారి చేతులలో ఎర్రనీ, తెల్లనీ కార్డులు కనబడుతున్నాయి

మధ్యలో బాగాపరిచితమైన పేరువినబడింది పాంక్రాటోవ్ రీటా తిరిగి చూసింది దూరాన ప్రతినిధుల వరుసల మధ్య ఎత్తిన చేయి కనబడింది మనిషి ముఖం కనబడలేదు

పేర్లు చదువుతున్నారు హఠాత్తుగా ఒకపేరు వినబడి రీటా ఉలికిపడింది

"కోర్చాగిన్ "

దూరాన ముందువరుసలో ఒక చేయిలేచింది దిగిపోయింది రీటా మనస్సు ఆ వ్యక్తిని చూడాలని గుబగుబలాడిపోయింది ఆ పేరుగల తన ప్రియమిత్రుడు ఎన్నాళ్ళక్రితమో చచ్చిపోయేడు ఆ చేయి కనబడినచోటునే కళ్ళార్పకుండా చూస్తుంది కాని తనముందున్న ముఖాలన్నీ ఒక్కలాగే కనిపిస్తున్నాయి రీటాలేచి గోడ ప్రక్కగా ముందువరసల కేసి నడిచింది

కొంత మంది గుంపుగా రీటాపక్క నుంచే ద్వారం వేపు వెడుతున్నారు వారిలో ఒకరు కోర్చాగిన్ పేరు ఎత్తడం వినిపించింది

"ఏమయ్యోవ్, కోర్చాగిన్ ! తోసుకుపోదాం నడు"

తనకు బాగా పరిచితమైన కంఠస్వరం వినబడింది ఆ స్వరాన్ని ఆమె ఎన్నటికి మరవలేదు

"సరే కానియ్యి నడు "

రీటా చటుక్కున వెనకతిరిగింది ఎదురుగా నల్లని, పొడుగుపాటి యువకుడొకడు ఖాకీ యూనిఫారంలో కనిపించేడు

రీటా ఆశ్చర్యంతో కళ్ళింతచేసి అతనివంక చూసింది మరుక్షణంలో అతడామెను కౌగిలించుకొన్నాడు

"రీటా "

ఆ స్వరం పావెల్ కోర్చాగిన్ దే

"బ్రతికివున్నావన్నమాట "

ఆ మాటలతో అతనికి కథ అర్థం అయింది తన మరణవార్త నిజంకాదని ఆమె ఎరగనే ఎరగదు

"ఇప్పుడేం చేస్తున్నావు? ఎక్కడుంటున్నావు? అడగనేలేదు "

పావెల్ చిరునవ్వు నవ్వేడు

"కామ్‌సోమాల్ ప్రాంతీయ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్నాను దుబావా చెప్పినట్లు "గుమాస్తాగిరీ "

"దుబావాను చూసేవా?"

"ఆ తలుచుకుంటే విచారం కలుగుతుంది "

ఇద్దరూ వీధిలోకివచ్చేరు కార్లు గుంయ్‌మంటూ దూసుకుపోతున్నాయి పేవ్‌మెంట్లన్నీ వస్తూ పోతున్న జనంతో 'ఝుం' అంటున్నాయి ఇద్దరూ ఏవేవో ఆలోచనలలోపడి బోల్షోయ్ థియేటర్ వరకూ మాటమంతిలేకుండా నడిచేసేరు

థియేటరు చుట్టూ కామ్‌సోమాల్ జనసముద్రం మహాసభ ప్రారంభానికి హాజరయేటందుకు వారికెవ్వరికీ టికట్లుదొరకలేదు అయినా ఏదో విధంగా లోపలదూరాలని వారి ఆలోచన కొంతమంది తెలివిగలవాళ్ళు ప్రతినిధుల మధ్యచేరి, ఏదో ఎర్రకాగితం ముక్క చూపిస్తూ ద్వారం వరకూ నెట్టుకుపోగలిగేరు

సభలోకి రావాలని అక్కడచేరిన వారిలో పదోవంతు మందికి కూడా థియేటరులో చోటుదొరకదు

రీటా, పావెల్‌లు చాలా శ్రమపడి ద్వారం వరకు నెట్టుకువెళ్ళేరు కార్లమీద, బస్సుల మీద, ట్రాముల మీద ప్రతినిధులు వచ్చిపడుతున్నారు

వెనకగావున్న రెండుసీట్లు చూపి రీటా వానిలో కూర్చుందామంది

ఇద్దరూ కూర్చున్నారు

"నిన్ను ఒక్కటి అడగాలనుకొన్నా వెనకటి సంగతేననుకో అయినా సమాధానం చెప్పాలిసుమా అప్పుడు మన తరగతులకు రావడం మానేసి, స్నేహం తెగతెంపులు చేసేవు ఏమిటి కారణం?"

రీటా కనిపించినప్పటి నుంచి ఈ ప్రశ్న వస్తుందనుకొంటూనే వున్నాడు

"ఎందుకో నువ్వూ ఎరుగుదువనుకుంటా రీటా అదంతా మూడేళ్ళనాటి మాట అనుకో కాని ఆనాడు చేసినపని చాలా తప్పు అనిపిస్తుంది కోర్చాగిన్ తన జీవితంలో పెద్దవీ, చిన్నవీ అనేక తప్పులు చేసేడు అది వాటిల్లో ఒకటి"

రీటా ఒక చిరునవ్వు నవ్వింది

"ఉపోద్ఘాతం బాగానే వుంది ఇంక అసలు సంగతికి రా"

పావెల్ నెమ్మదిగా చెప్పుకుపోయేడు

"అది నాదొక్కడి తప్పే అనడానికి వీలులేదు గాడ్ప్లే, అతని విప్లవ శృంగారమూ అంతపని చేసేయి తమ ఆదర్శాలకోసం జీవితం అంకితం చేసిన వీరపురుషుల జీవితాలు ఆ రోజుల్లో తెగచదివేవాణ్ణి వాళ్ళలా వుండాలనేది నా ఆశయం నీమీద నాకెంతో మనస్సు వుండేది కాని గాడ్ప్లే దానిని అణచివేసేడు అదంతా తెలివితక్కువ వ్యవహారం అని ఈనాడు అనుకొంటున్నా ఎంతో విచారమూ కలుగుతుంది"

"అయితే గాడ్ప్లే విషయమై నీ అభిప్రాయం మార్చుకొన్నావా?"

"లేదు రీటా అదేంకాదు మన మనోబలాన్ని పరీక్షించుకొనేటందుకు అనవసరపు బాధలు పడకూడదనేది నాకిప్పుడు అర్థమయింది గాడ్ ప్లే సాహసం, కష్ట సహనశక్తి, ముఖం చిట్లించకుండా, మూలగకుండా ఓర్చుకోగల ప్రతిభా, వీటిని నేను చాలా మెచ్చుకుంటాను సమాజంలోని ఏ ఒక వ్యక్తి జీవితంతోనూ పోల్చుదానికి వీలు లేని ఉత్తమ జీవితం గడపాలనేది నా అశయం"

రీటా ముఖాన చిరునగవు కనవడింది అమె ఆలోచనలు భూతకాలంలో విహరిస్తున్నాయని ఆమె ముఖమే చెప్పింది

"మూడేళ్ళ క్రితం ఈ మాటచెప్పివుంటే ఎంతబాగుండేది"

"బాగుండేది నేనునీకు ఒక మాములు స్నేహితుణ్ణి మాత్రమే "

"అంతకన్న ఎక్కువే అయివుండే వాడివి"

"ఆ పొరపాటు దిద్దుకోలేమా?"

"లేదు సాధ్యంకాదు కామ్రేడ్ గాడ్ ఫ్లై ! మించిపోయింది

రీటా చిరునవ్వుతో తనభావాన్ని విశదీకరించింది

"నాకో చిన్న కూతురుంది, ఎరుగుదువా? వాళ్ళనాన్న అంటే నాకు అమిత యిష్టం మేము ముగ్గురం విడిపోలేము "

ఆమె పావెల్ చేతిని నెమ్మదిగా తట్టింది అతడెంత వ్యధపడతాడోనని ఆమె ఎంతో భయపడింది కాని ఆమె భయం అకారణమని గ్రహించగలిగింది ఈ మూడేళ్ళలో అతడెంతో గట్టిపడ్డాడు శారీరకంగానే కాదు మానసికంగా కూడా దృఢ పడ్డాడు తన మాటకాతని మనస్సు చాలా నొచ్చుకుంది కాని అదేమి మాటల్లో తేలలేదు

నీవు పోగొట్టుకున్నదానికన్న పొందవలసిందే చాలావుంది "

ఏదో మాటవరుసకు చెప్పింది కాదనీ, హృదయ పూర్వకంగా అంటున్నదేననీ, రీటా గ్రహించింది

ఇంకా జనం వస్తూనే ఉన్నారు మరో కొద్ది నిముషాలు గడిచేయి తెరతొలగించబడింది రష్యను కమ్యూనిస్టు యువజన సంఘం కేంద్ర కమిటీ కార్యదర్శి తడబడుతూ వచ్చి ప్రకటన చేసేడు

"రష్యన్ కమ్యూనిస్టు యువజన సంఘం ఆరవ మహాసభ ప్రారంభమయింది

విప్లవం యెక్క ఉదాత్తత, శక్తి ఆ క్షణంలో కనిపించినంతగా పావెల్ కోర్చాగిన్ కు అంతకుపూర్వం ఎన్నడూ అనుభవంకాలేదు ఏదో చెప్పలేని ఆనందం, అభిమానం అతనిలో ఉప్పొంగాయి బోల్షివిక్ యువవీరుల మధ్య నిలబడగలిగిన అదృష్టానికాతడు ఎంతో గర్వపడ్డాడు

మహాసభ జరిగినన్నాళ్ళూ అతనికి వూపిరి తిరక్కుండా పని తగిలింది తెల్ల వారింది మొదలు రాత్రి ప్రొద్దుపోయేవరకూ ఏదోపని అందుచేత రీటాను మరల ఆఖరు రోజునేగాని కలుసుకోవడం పడలేదు ఆ రోజున యూక్రేనియన్ ప్రతినిధులు కొందరితో ఆమె వచ్చింది

"మహాసభ పూర్తికాగానే రేపే వెళ్ళిపోతున్నా మళ్ళీ మ ్లడుకొనేటందుకు వీలుచిక్కుతుందో, చిక్కదో అందుచేత నాడైరీ రెండు నోట్ బుక్సులో వ్రాసింది ఇస్తాను ఒక చీటీకూడా వుంది పుస్తకాలుచదివి పోస్టులో నాకు పంపించు నీతో చెప్పాలనుకొన్నా, చెప్పివుండని సంగుతులన్నీ వాటిలో చూచుకో, కనబడతాయి "

పావెల్ ఆమెతో కరచాలనం చేశాడు ఆమె ముఖకవళికలను మనస్సులో ముద్రించుకొనేందుకు ప్రయత్నిస్తున్నట్లు చాలాసేపు ఆమె వంకనే చూస్తూ నిలబడ్డాడు

అనుకొన్న ప్రకారం మరునాడు థియేటరు మెయిన్‌గేటుతో వారిద్దరూ ఒకరినొకరు కలుసుకొన్నారు ఒకచిన్న పుస్తకాల కట్టనూ, సీలుచేసిన, కవరును రీటా అతని చేతిలో పెట్టింది చుట్టుప్రక్కల అంతా జనమే కనక వారిలో ఒక్కరూ సెలవు తీసుకొంటున్నప్పుడెట్టి వుద్రేకాలను ప్రదర్శించలేదు రీటాకళ్ళు చెమ్మగిల్లాయి ఆమెకు తనయెడగల లోతులను అతడా కళ్ళలో చూచుకొన్నాడు

మరునాడిద్దరూ చెరో రైలులోనూ చెరో దిశగానూ వెళ్ళిపోయేరు పావెల్ ఎక్కిన బండిలోనే యూక్రేనియన్ ప్రతినిధులు చాలామంది ప్రయాణం చేస్తున్నారు కివ్ నుంచి వచ్చిన కొంతమంది ప్రతినిధులు అతని బండిలో ఎక్కారు సాయంకాలం ప్రయాణీకులంతా పక్కలు పరుచుకొన్నారు ఓకునేవ్ ప్రక్కనున్న బల్లమీద గుర్రుపెడుతున్నాడు పావెల్ నెమ్మదిగా దీపం దగ్గరకు జరుపుకొని జాబువిప్పేడు

"పావెల్ ! ఈ మాటలు నీతో చెప్పేవుందును కాని అంతకన్న జాబులో వ్రాయడమే మేలులే ఒక్కటి మాత్రం గుర్తుంచుకో మహాసభకుముందు మనం మాట్లాడుకొన్న విషయం, నీ జీవితాన్ని మోడుచేయనీయకు నీవు మంచి మనోధైర్యం గలవాడివనీ, నువ్వు ఆ మాటను మాటవరుసకు అనివుండలేదనీ నాకు తెలుసును జీవితం విషయంలో ఏదోలే అన్నట్లు నేను వ్యవహరించలేను హృదయ పూర్వకమైన ప్రేమ వున్నప్పుడు, వ్యకిగత సంబంధాలు మార్పుపొందితే పొందవచ్చు నీ విషయంలో నేను ఆ విధంగా వ్యవహరించేను కాని యౌవనోద్రేకాలకు నేను లోనుకాదలచలేదు అందులో మనకిద్దరకు కూడా సుఖం వుండదు కాని, నువ్వు నీ స్వవిషయంలో అంత కఠోరంగా వ్యవహరించి వుండకూడదు పావెల్ ! మన జీవితం మొదటి నుంచీ, చివరకంటా పోరాటంగానే వుండనక్కర్లేదు నిజమైన ప్రేమకు, అందువల్ల కలిగే సుఖాలకూ జీవితంలో నిషేధాలుండనక్కర్లేదు

"ఇంక నీ జీవితగమ్యం గురించి, నాకేమి అదుర్దాలేదు అభివందనలు .

"రీటా"

పావెల్ ఏమేమో ఆలోచించుకుంటూ జాబునుచింపేసి, కిటికీలోంచి బయటకు పారేసేడు

రీటా ఇచ్చిన నోటు బుక్కులు రెండూ తెల్లవారేసరికి చదివేసేడు కాగితంలో చుట్టి పోస్టుచెయ్యడానికి సిద్ధం చేసేడు ఓకునేవ్, పాంక్రాటోవ్ వగైరాలతో కలిసి అతడు ఖార్కోవ్‌లో దిగేడు

కీవ్‌లో పోస్టాఫీసుకువెళ్ళి, రీటాకు పుస్తకాలపార్సెల్ పంపేడు తిరిగి వీధిలోకి వచ్చేసరికి మిగతా అందరూ వెళ్ళిపోయేరు ఇంక ఒంటరిగానే బయలుదేరేడు అన్నా, దుబావాలు కాపురం వుంటున్న ఇంటిముందరే ట్రాము ఆగింది అతడు దిగిమెట్లెక్కి రెండోఅంతస్థుకి వెళ్ళేడు మెట్లకు ఎడమ్రచేతిప్రక్కన అన్నా గదివుంది తలుపు తట్టేడు ఎవరూ పలుకలేదు

అంత ప్రొద్దున్నే పనిలోకి ఎందుకు వెడుతుంది? ప్రక్కగది తలుపు తెరుచుకొంది నిద్ర మొఖంతో దుబావా బయటకు వచ్చేడు

అతడు తలుపులోనికి చూస్తున్నాడని కనిపెట్టి దుబావా బయటకువచ్చి తలుపులు నొక్కేసేడు అతని మొగంకేసి కూడా చూడకుండానే మాట్లాడుతున్నాడు

"క్రామేడ్ బోర్త్వార్టుకోసం వచ్చేవనుకుంటా అమె ఇక్కడ వుండటంలేదు నీకా సంగతి తెలియదా?

కోర్చాగిన్ అతని ముఖంవంక పరీక్షగా చూసేడు

"తెలియదు, ఎక్కడుంటుంది?"

దుబావా వున్నట్లుండి మండిపడ్డాడు

"చచ్చింది "

" దుబావా తేనుస్తూ వెక్కిరింతగా మొదలుపెట్టేడు

"ఊరుకోబెడదామని వచ్చేవు కాబోలు పాపం, ఖాళీ భర్తీ చేయొచ్చు మంచి సమయానికి వచ్చేవు ఫర్వాలేదు వద్దంటుందని భయపడకు నీమీద ఎంతో యిష్టమని అదే ఎన్నోమాట్లు చెప్పిందిలే ఈ ఛాన్సు పోగొట్టుకోకు ఆ వేడిమీదే వెళ్ళు మీ యిద్దరి మనస్సులూ, శరీరాలూ కలుస్తాయిలే "

పావెల్‌కు ఎంతో కోపం వచ్చింది కాని మనస్సునతికష్టం మీద నిగ్రహించుకొన్నాడు

"ఏమిటిల్లా అయ్యేవు, దుబావా! ఇలా తయారవుతావని ఎప్పుడూ అనుకోలేదు వెనక ఇలా వుండేవాడివి కాదు ఎందుకు పాడయిపోతావు?"

దుబావా సిమెంటుగోడకు జేరబడ్డాడు గోడ, నేల చల్లగావుంది కాబోలు వణికేడు

తలుపు తెరుచుకుంది బుంగమొహం ఆడదొకర్తె కనిపించి దుబావాను పిలిచింది

"లోపలికిరా ఎందుకక్కడ నిల్చున్నావు?"

ఆమెకు మరోమాట అనడానికి అవకాశం ఇవ్వకుండా తలుపులు మూసేసి దుబావా అడ్డంగా నిలబడ్డాడు

"వ్యవహారం మాత్రం బాగుంది ఎలాంటి స్నేహాలు చేస్తున్నావో తెలుస్తుందా! నీగతి ఏమవుతుంది?"

ఇంక దుబావా ఒక్కమాట కూడా వినిపించుకోదలచలేదు

"నేనెవర్తి పక్కలో పడుకోవాలో కూడా నువ్వే చెప్పాలా? నీ ఉపదేశాలింక చాలించు వచ్చిన చోటికెళ్ళు దుబావా త్రాగి, బజారువాళ్లతో దొర్లుతున్నాడని చెప్పుకో "

పావెల్ అతని దగ్గరకువెళ్ళి ఆవేశాన్ని, అసహ్యాన్నీ అణుచుకొంటూ హితవు చెప్పబోయేడు

"మిత్యా ! ఆ ఆడదాన్ని వొద్దుల్చుకో చెపుతున్నా విను "

దుబావా ముఖం నల్లబడింది మారు మాట్లాడకుండా తన గదిలోకి వెళ్ళిపోయేడు

"చవట" అనుకుంటూ పావెల్ నెమ్మదిగా మెట్లుదిగిపోయేడు

* * *

రెండేళ్ళు గడిచిపోయేయి నిత్య నూతన ఘటనలతో రోజులూ, వారాలూ, నెలలూ, దొర్లి పోయేయి ప్రపంచంలో మొట్టమొదటిమారు తమదేశ సంపదలను, దేశ భవిష్యత్తును తమచేతులలోకి తీసుకొని పదహారు కోట్లమంది ఒక మహత్తరమైన సంకల్పంతో పని ప్రారంభించేరు యుద్ధాలలో విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థని పునర్మించుకొన్నారు దేశం బలపడింది కొత్త ఉత్సాహం పుట్టుకొచ్చింది

పనిమాని మూలబడిన ఫ్యాక్టరీలు మళ్ళీ తిరిగేయి ఈ రెండేళ్లూ పావెల్ వంచిన నడుం ఎత్తకుండా పనిచేసేడు వట్టినేకూర్చుంటే ఆ మనిషికి తోచదు బద్ధకంగా నిద్రలేచి పదికొట్టేసరికి నీరసంగా పక్కమీదికి చేరే స్వభావం గలవాడు కాదు ఒక్క క్షణం వ్యర్థం చేయడం జరిగితే ప్రాణం కొట్టుమిట్టాడి పోతుంది

ఆ రెండేళ్ళూ నిద్రకూడా సరిగా పోలేదు రాత్రి పొద్దుపోయే వరకూ అతని గదిలో దీపం వెలుగుతూనే వుంటుంది కిటికీల వద్ద నలుగురో, అయిదుగురోచేరి ఏదోపుస్తకం చదువుకుంటూ కనిపిస్తారు ఈ రెండేళ్ళలోనూ మార్క్సు వ్రాసిన 'కాపిటల్' మూడోభాగాన్ని క్షుణ్ణంగా చదివేడు పెట్టుబడిదారీ విధానంలో నొప్పి కలగకుండా జలగలా పీల్చి పిప్పిచేయడం ఎల్లా జరుగుతుందో వాళ్ళకి అర్థం అయింది

కోర్చాగిన్ పనిచేస్తున్న ప్రాంతంలోనే పనిచేయడానికి రజ్వాలిఖిన్ వచ్చేడు జిల్లా కామ్‌సోమాల్ సంస్థకు కార్యదర్శిగా నియమించవలసిందని గుబెర్నియాకమిటీ సిఫార్సు వుత్తరం ఇచ్చి అతనిని పంపింది అతడు వచ్చిన వేళకి కోర్చాగిన్ ఏదో పనిమీద వెళ్ళేడు అతడు మరల వచ్చేసరికి బ్యూరో రజ్వాలిఖిన్‌ను జిల్లాలోకి పంపించింది

ఒక నెలరోజులు పోయేక పావెల్ రజ్వాలిఖిన్ జిల్లాకు చూడడానికి వెళ్ళేడు పెద్దగా సాక్ష్యం లేకపోయినా కొత్త కార్యదర్శిని గురించి అనేక కథలు వినిపించేయి అతడు త్రాగుడు ప్రారంభించేడు జోహుకుమ్‌గాళ్ళని చుట్టూ చేర్చుకొన్నాడు పార్టీ పనిమీద శ్రద్ధాభక్తులున్నవాళ్ళని గదిమేస్తున్నాడు ఆ వివరాలన్నింటినీ అతడు బ్యూరో ముందుంచేడు అంతా విన్నాక కూడా బ్యూరోలో కొందరు రజ్వాలిఖిన్‌ను గట్టిగా మందలించి వదులుదామనేసరికి పావెల్‌కు ఎంతో తామసం కలిగింది లేచేడు

"అతనిని మళ్ళీ పార్టీలోకి తీసుకోకూడదనీ, బహిష్కరించాలనీ నా అభిప్రాయం"

ఆ ప్రతిపాదనకు అందరూ నిస్తబ్ధులయ్యేరు అదీ చాలా కఠోరశిక్ష అని అభిప్రాయపడ్డారు కాని పావెల్ తన పట్టుదల విడవలేదు

"ఆ చవటని పార్టీనుంచి త్రోసెయ్యడం అవసరం మానవుడుగా అభివృద్ధి పొందేటందుకు అతనికి అన్ని అవకాశాలూ వున్నాయి కాని కామ్‌సోమాల్స్‌లో కలియలేకపోయాడు"

పావెల్ బెరెజ్డోవ్‌లో జరిగిన ఘటనను వివరించేడు

రజ్వాలిఖిన్ ఉగ్రుడయ్యేడు

"వ్యక్తిగత కక్ష తీర్చుకొనేటందుకు పావెల్ పూనుకొన్నాడు వట్టి నీలాపనింద విని ఇదంతా ప్రారంభించేడు తనకేమన్నా సాక్ష్యంవుంటే ఎదుట పెట్టమనండి కోర్చాగిన్ ఏదో దొంగవ్యాపారం చేస్తున్నాడని నేనంటే, ఆ మాట పట్టుకొని అతనిని పార్టీనుంచి బహిష్కరిస్తారా? ఏమన్నావుంటే వ్రాతమూలకమైన సాక్ష్యం తెమ్మనండి"

"ఏం పర్వాలేదు కావలసిన సాక్ష్యం అంతా తీసుకొస్తా"

రజ్వాలిఖిన్ గది విడిచిపోయేడు ఓ అరగంట సేపు పావెల్ తన సాక్ష్యాధారం చూపి, బ్యూరోను వప్పించేడు కామ్‌సోమాల్‌లో వుండదగనివాడుగా నిర్ణయించి రజ్వాలిఖిన్‌ను బ్యూరో బహిష్కరించింది

* * *

వేసవి సెలవులిచ్చేరు ఒకరితర్వాత ఒకరు పావెల్‌తోటి కార్యకర్తలందరూ సెలవుల మీద వెళ్ళేరు ఆరోగ్యం బాగుండనివాళ్లు సముద్రతీర ప్రాంతాలకు వెళ్ళేరు శానిటోరియములలో వుంచేటందుకు కావలసిన ఆర్థిక సదుపాయాలు సమకూర్చుకోవడంలో వారికి పావెల్ సహాయపడ్డాడు పనికి నలిగి, నీరసపడి వాళ్లు సెలవుదొరికేసరికి పరుగెత్తిపోయేరు వారుచేయవలసిన పనికూడా పావెల్ మీదనే పడింది కాని, ఏ పని మానుతుంది? పావెల్‌కు ఒక్కరోజు కూడా విశ్రాంతి లేదు

వేసవి గడిచిపోయింది ఆకురాలుకాలం, శీతాకాలం వస్తుందంటేనే అతడికి భయం అవుతూంది గాలిమారడంతో శరీరంలో బాధలు మళ్ళీ హెచ్చుతాయి

ఆ ఏడాది వేసవి ఎప్పుడువస్తుందాయని అతడు రోజులు లెక్కపెట్టుకున్నాడు పైకి చెప్పడానికి ఒప్పుకోకపోయినా ఏటేటా తనశక్తి దిగజారిపోతుందనేది అతనికి అర్థం అయింది తానున్న స్థానంలో పనిచాలా వుంది ఇంక చెయ్యలేనని కాడిక్రిందపడేసి పనిచెయ్యలేని స్థితిలో వున్నట్లు సర్టిఫికెట్ తీసుకొనిపోవడమో లేక కదలగలిగినంతవరకూ అక్కడేవుండి పనిచెయ్యడమో తప్ప మారుదారిలేదు అతడు కదలగలిగినంతవరకు తనపని మానరాదనే అనుకున్నాడు

ఒక రోజున ఏరియా కమిటీ (పార్టీ) మీటింగు జరుగుతుంది డాక్టర్ బార్టెలిక్ సభలో పావెల్ పక్కనే కూర్చున్నాడు ఆయన ఏనాడో బోల్షివిక్‌పార్టీలో చేరిరహస్య కార్యకర్తగా పనిచేసినవాడు ప్రస్తుతం ఆ ప్రాంతంలో ప్రజారోగ్యశాఖ డైరెక్టరుగా వుంటున్నాడు

"కోర్చాగిన్! నువ్వు ఆరోగ్యంగా కనబడ్డంలేదు ఎలా వుంటున్నావు? మెడికల్ కమీషన్ నిన్ను పరీక్షించిందా? పరీక్షచేయించుకోలేదు అనుకున్నా అబ్బాయి! నీవొళ్ళంతా మరమ్మతు చేయవలసివున్నట్లు కనిపిస్తూంది గురువారం నాడు ఓమారు రా పరీక్షచేస్తాం"

పావెల్ వెళ్ళనేలేదు అతనికి తీరికలేదు కొన్నాళ్ళుచూసి ఆయనేవచ్చి పావెల్‌ను మెడికల్ కమీషన్ ముందుకు లాక్కుపోయేడు ఆ కమిషన్‌లో ఆయనొక సభ్యుడు నరములకు సంబంధించిన వ్యాధులలో ఆయనకు ప్రత్యేక నైపుణ్యం వుంది మెడికల్ కమీషన్ ఆయనను పరీక్షించింది" దీర్ఘకాలం సెలవుఇచ్చి క్రిమియాలో వుంచాలి వైద్యం చేయించాలి లేకపోతే చాలా ప్రమాదకరం"

కమిషన్ నిర్ణయాన్ని బార్జెలిక్ పార్టీ బ్యూరోముందు వుంచేరు కోర్చాగిన్‌ను వెంటనే విడుదలచేసి, సెలవు ఇవ్వాలనే ప్రతిపాదన ఏకీగ్రీవంగా ఆమోదించబడింది

మరో మూడువారాల్లో పావెల్ సెలవుమీద వెడతాడు అదే అతని జీవితంలో తీసుకొనే మొదటి సెలవు యూపటోరియా శానిటోరియంలో అతనికి మంచం కేటాయింపు జరిగింది

ఈ మూడువారాలు అతడు మరింత కష్టపడి పనిసాగించేడు ఏరియా కామ్ సోమాల్ విస్తృత సమావేశం జరిగించేరు సగంసగంవున్న పనులు పూర్తిచేసెయ్యడానికి పూనుకొన్నాడు

సముద్రతీర ప్రయాణసమయం దగ్గరపడింది సరిగ్గా ఆ రోజుల్లోనే చాలా అసహ్యకరమైన ఘటన ఒకటి జరిగింది

ఆ రోజున పార్టీ ప్రచారశాఖ కార్యాలయంలో మీటింగు వుంది తనపని పూర్తి అయ్యేక పావెల్ అక్కడికి వెళ్ళేడు వెళ్ళేసరికి ఆఫీసులో ఎవరూలేరు ఇతరులు వచ్చేదాకా ఏదో పుస్తకం తీసుకుని, బీరువా వెనకాల కిటికీవద్ద కూర్చున్నాడు మరి కాస్తసేపటికి నలుగురూ వచ్చేరు బీరువా అడ్డంవుండడంచేత అతడికి వాళ్ళూ వాళ్ళకి అతడూ కనబడ్డంలేదు కాని ఫయిలోకంఠం గుర్తుపట్టగలిగేడు అతడాప్రాంతీయ ఆర్థిక శాఖలో పనిచేస్తాడు పొడుగయినవాడు మనిషి చూడముచ్చటగా చురుగ్గావుంటాడు తాగుతాడనీ, ఆడవాళ్ళవెంట పడతాడనీ చెప్పుకుంటారు

ఫయిలో ఒకప్పుడు పార్టిజాన్ దళాలలో పనిచేసేడు ఆ రోజుల్లో మాఖ్నోమనుష్యుల్నీ, మరొకళ్ళనో తరిగేసేనని తెగగొప్పలు చెప్పుకొంటూంటాడు ఆతనిని చూస్తేనేచాలు పావెల్‌కు సరిపడదు ఒకనాడు ఒక కామ్‌సోమాల్ పడుచు ఏడుస్తూ వచ్చి పావెల్ వద్ద అతనిమీద ఫిర్యాదు చేసింది

"ఫయిలో! ఎలావున్నదేం వ్యవహారం?"

ఆ ప్రశ్న వేసినవాడు గ్రిబోవు అతడు ఫయిలో ప్రియమిత్రులలో ఒకడు ఏమీ తెలియదు మూర్ఖుడు సంకుచిత స్వభావుడూ, అయినా అతడేలాగయాడో ప్రచారకుడయ్యేడు

"ఒరేయి, నిన్ననోపిట్టనిపట్టుకొన్నా కొరోతయేవాని ఎరుగుదువుగా అది లొంగేఘటం కాదన్నావు జ్ఞాపకం వుందా చూడు మనం రమ్మంటేరాని ఆడది వుంటుందేం?"

మరో బూతు అభినయంతో ఫయిలో తన విజయ వార్తను మిత్రులకు అందించేడు

ఆ మాట వినేసరికి పావెల్ మండిపోయేడు కోపంతో వణికిపోయేడు కొరోతయేవా మహిళాశాఖ అధ్యక్షురాలు తనతోపాటే ప్రాంతీయ కమిటీలోకి వచ్చింది ఉత్సాహ వంతురాలనీ, పనికి విసుక్కోదనీ, మంచి స్వభావం గలదనీ పావెల్ ఎరుగును ఫయిలో మాట్లాడినది ఆమెను గురించేనని అతడు అర్థం చేసుకొన్నాడు

ఇంతలో మరొకవెరో ఫయిలో నిజాయితీని శంకిస్తున్నట్లు నటిస్తూ రెచ్చగొట్టేరు

ఫయిలో ఆత్మసంతృప్తి కనబరుస్తూ పకపకనవ్వేడు శ్రోతలంతా రెచ్చగొట్టి, అతడు చెప్తూంటే నోళ్ళు తెర్రబెట్టి వింటున్నారు

కోర్చాగిన్ లేచేడు పిడికిళ్ళు బిగించేడు గుండెలు గుబగుబలాడిపోతున్నాయి

పావెల్ మహాకోపంతో అదరిపోతూ వచ్చేడు

"వెధవా?"

"నేను వెధవనా? చాటున కూర్చుని ఇతరులాడుకొనే మాటలు వింటున్న నువ్వెవరివి?"

పావెల్ ఇంకా ఏదో అన్నాడు ఫయిలో త్రాగిన నిషాలో వున్నాడు వెంటనే చొక్కా కాలరుపట్టుకొని గుంజడం మొదలుపెట్టేడు

"తిడతావటరా?" అంటూ ఒక్కగుద్దు గుద్దేడు

పావెల్ పక్కనున్న ఒక కుర్చీ ఎత్తికొట్టేడు ఆ దెబ్బతో ఫయిలో నేలకరిచేడు అదృష్టవశాత్తూ ఆ సమయంలో పావెల్ దగ్గర రివాల్వరు లేకపోయింది గాని, ఫయిలో ఖతం అయిపోయేవాడే

ఏమైతేనేం, తెలివితక్కువ పని జరిగిపోయింది క్రిమియాకు బయలుదేరవలసిన రోజున అతడు పార్టీ కోర్టుముందు విచారణకు నిలబడివలసి వచ్చింది,

నగరంలోని సినిమా హాలులో పార్టీ నాయకులంతా సమావేశం అయ్యేరు ఈ ఘటనమీద పెద్దపెద్ద చర్చలు ప్రారంభమైనాయి పార్టీ నీతి నియామాలు, వ్యక్తిగత సంబంధాలు గురించి తీవ్రమైన వాదోపవాదాలు జరిగేయి అసలు సమస్య మూలపడింది దానికి నంబంధించిన సాధారణ నమన్యలన్నీ బయటకువచ్చేయి ఫయిలో మహాదురుసుతనంగా వ్యవహరించేడు అపహాస్యంగా నవ్వుతూ తన తల పగల కొట్టినందుకు ప్రజాకోర్టులో కోర్చాగిన్‌కు జైలుశిక్ష వేయిస్తానని బీరాలు ప్రాంభించేడు ఎవరు ఏ ప్రశ్న అడిగినా సమాధానం చెప్పడానికి నిరాకరించేడు

"నన్ను అడ్డం పెట్టుకొని నోటిదురద తీర్చుకుందామనుకుంటున్నారేం? ఉహు, మీకు తోచిన నేరాలు ఆరోపించండి నామీద ఇక్కడున్న అడవాళ్ళందరికి కోపమే వాళ్ళముఖాలు కూడా చూడనని అక్కసు మీరేమిటి అడుగుతున్నారు ఊకేసే అబద్ధం ఇదే 1918 రోజులయితే ఆవెుగ్రిపీనుగ కోర్చాగిన్ గాడి పని చెప్పి వుండేవాడిని ఇప్పుడు కాలం మీది చావండి "

ఫయిలో ఇంకేమీ చెప్పడానికిష్టపడలేదు ఇంకొక్క క్షణం కూడా అక్కడ నిలబడలేదు పార్టీ కోర్టు అధ్యక్షుడు పావెల్‌ను పిలిచేడు ఏం జరిగిందో చెప్పమన్నాడు పావెల్ అతికష్టం మీద ఆత్మ నిగ్రహించేసుకొని తొందరపడకుండా చెప్పడం ప్రారంభించేడు

"ఇదంతా నేను ఆత్మనిగ్రహం చూపించలేకపోవడంచేత వచ్చింది ఆలోచనకు పని చెప్పకుండా చేతులు మాత్రమే వుపయోగించే రోజులు గడిచిపోయేయి ఏదోపొరపాటున జరిగిపోయింది ఆ కోపంలో ఫయిలోను కొట్టేశాను గడిచిన కొద్దియేళ్ళ ఈ మధ్య ఇలాగ దుందుడుకుంతనంగా నాకు నేనై చర్య తీసుకోవడం ఇదే మొదలు వాడిని కొట్టడం తప్పుకాదు గాని, కొట్టడం నా పొరపాటే ఫయిలో లాంటివాళ్ళని చూస్తే మంట పుడుతుంది. కమ్యూనిస్టు విప్లవకారుడు అతడిలా పశువులాగా వ్యవరించగలుతాడంటే నమ్మలేకుండా వున్నాను నేనుచేసినది తప్పే అయినా దాని మూలంగా మన కమ్యూనిస్టులు వ్యక్తిగత జీవితంలో ఎలావుండాలనేది నలుగురి చర్చలోకి వచ్చింది అంతవరకది మంచిది "

అత్యధిక సంఖ్యాకులు ఫయిలోను పార్టీ నుంచి బహిష్కరించాలని చెప్పేరు అబద్ధపు సాక్ష్యం చెప్పినందుకు గ్రిబోవ్‌ను గట్టిగా చివాట్లు పెట్టేరు ఈ మాటు మళ్ళీ అల్లాంటి పనిచేస్తే పార్టీలోంచి బహిష్కరించాలని తీర్మానించేరు ఆరోజున ఆ సంభాషణలో పాల్గొన్న వారంతా తమ అపరాధాన్ని స్వీకరించేరు అందుచేత హెచ్చరికలు చేసి వదిలేసేరు

* * *

పావెల్ నరాల బలహీనతను, అతని అనారోగ్యస్థితిని గురించి డాక్టరు బార్డెలిక్ సభముందు చెప్పేడు అటుతర్వాత పావెల్ పనిని ఖండించాలని ఎవరన్నా చెప్పినా సభవారు స్వీకరించే స్థితిలో లేరు, అతనిమీది కేసును తీసేసుకొన్నారు పావెల్‌ను విడుదుల చేసేరు

కొద్దిరోజులకు పావెల్ ఖార్కోవ్ బయలుదేరేడు తనను పనినుంచి విడుదల ముచేయవలసిందని అతడు పదేపదే కోరగా ప్రాంతీయ కమిటీ చిట్టచివరకు అంగీకరించింది తనిని యూక్రేనియన్ కామ్‌సోమాల్ సంస్థకు వప్పచెప్పింది మంచి కితాబు ఇచ్చేరు కిమ్ కేంద్ర కమిటీ కార్యదర్శులలో ఒకడు ఖార్కోవ్‌చేరగానే పావెల్ అతనిని కలుసుకొని ంగిన కథ అంతా చెప్పేడు

అకిమ్ పావెల్ తెచ్చినపత్రం తీసుకొన్నాడు "పార్టీ యెడ అంతులేని విశ్వాసం" న్నదని దాంట్లో వ్రాసివుంది ప్రక్కనింకో వాక్యం

"మంచి ఆలోచనాపరుడే, కాని ఒక్కొక్కప్పుడు ఆత్మనిగ్రహాన్ని కోల్పోతుంటాడు యనలో ఏర్పడిన నరాల బలహీనతే దీనికి కారణం "

అకిమ్ దానిని చదివేడు

మంచి కితాబే ఇచ్చేరు కాని, ఆ ఘటనతో దాని గొప్పతనం కాస్తాపోయింది ారిల్లే ఏంచేస్తాం? ఎంతో జాగ్రత్త అయినవాడికి కూడా అలాంటివి తటస్థపడతాయి ాగువకువెళ్ళు ఆరోగ్యం కుదటపడ్డాకరా అప్పుడు నీకిచ్చే పనేమిటో ఆలోచిద్దాం "

ఆకిమ్ అతనికెంతో ఆప్యాయంగా వీడ్కోలిచ్చాడు

* * *

కేంద్ర కమిటీ ఆధీనంలో వున్న కమ్యూనార్డ్ శానిటోరియానికి పావెల్ చేరేడు గులాబీవనం మధ్య జలయంత్రాలు చిమ్మే నీటిధారల మిలమిలలో తెల్లని శానిటో రియం భవనాలున్నాయి వానిచుట్టూ ద్రాక్షా పందిళ్ళు ఆ ప్రదేశం అంతా వేసవి సెలవుల్లో ఆరోగ్యం చేకూర్చునేటందుకు వచ్చినవారితో నిండివుంది ఒక లేడీ డాక్టరు పావెల్ పేరును రిజిష్టరులో వ్రాసుకొంది ఆ పెద్ద భవనంలో ఒక చివరగావున్న విశాలమైన గది నొకదానిని ఆయనకు కేటాయించేరు గది అంతా అతినీటుగా వుంది పక్కట్టలు తెల్లగా మెరిసిపోతున్నాయి వాతావరణం అతి ప్రశాంతంగా వుంది

పావెల్ వస్తూనే స్నానం చేసి బట్టలు మార్చుకొన్నాడు బీచ్‌కి బయలుదేరేడు అతడు కూర్చున్నచోటికి ఎదురుగా కనుచూపుమేర వరకూ చలవరాయి పరిచినట్లుగా సముద్రం ప్రశాంతంగా కనబడుతుంది దూరాన దిగంతాలు కలిసినచోటు ఎర్రని సూర్యకాంతి నీటిమీద జాలువారుతుంది

ఒక తరంగం నెమ్మదిగా దొర్లుకుంటూవచ్చి అతని పాదాలను తాకి తిరిగి పోయింది

# ప్రకరణం 7

కేంద్రకమిటీ శానిటోరియానికి వెనకనే సెంట్రల్ పోలీక్లినిక్ వుంది శానిటోరియంలో వుంటున్నవాళ్ళు బీచినుండి తిరిగే వచ్చేటప్పుడు పోలిక్లినిక్ ఆవరణకు అడ్డుపడి రావడం మామూలు పోలిక్లినిక్ అవరణ గోడపక్కన ఒక ఖర్జూరపుచెట్టుంది దాని క్రిందనున్న రాతిసోఫా మీద పావెల్ ఒక్కడూ ఆ ప్రశాంత వాతావరణంలో విశ్రాంతిగా కూర్చుంటూ వుంటాడు

తుండు పక్కనే ఆరవేసేడు దానిప్రక్కనే కుర్చీమీద ఫర్మానోవ్ వ్రాసిన 'తిరుగుబాటు' నవలవుంది

శానిటోరియంలోకి వచ్చేక కూడా అతని తలపోటు తగ్గలేదు అతని జబ్బు ఏమిటో డాక్టర్లకు అంతుచిక్కలేదు ఈ బాధలకు మూలం ఎక్కడుందో పట్టుకోవాలని వాళ్ళింకా తంటాలుపడుతూనే వున్నారు అస్తమానం ఎవరోఒకరు పరీక్షిస్తూనే వున్నారు ఆ పరీక్షలకు విసుగు పుడుతూంది కూడా

ఈవేళ అటువంటి పరీక్షలేమిలేవు భోజనానికి ఇంకో గంట వ్యవధివుంది అందుచేతనే విశ్రాంతిగా కళ్ళుమూసుకొని పడుకోగలిగేడు ఇంతలో ఎవరో వస్తున్నట్లు అడుగుల చప్పుడయింది అతడు కళ్ళు తెరవలేదు "నిద్రపోతున్నాననుకొని వాళ్ళే లేచిపోతారులే" అనుకొన్నాడు కాని ఆ ఆశ ఫలించలేదు పక్కనేవున్న కుర్చీ కిర్రుమంది వచ్చినవారు ఎవరో దాంట్లో కూర్చున్నారు సన్నని పరిమళం గాలిలో తేలివచ్చింది కూర్చున్నవారెవరో ఆడుదన్నమాట

"నిద్రాభంగం చెయ్యలేదుగదా?"

ఆమె కుర్చీలోవున్న పుస్తకం తీసి పుటలు తిప్పింది

"మీరా,"

"ఊ "

పావెల్ అయిష్టంగా అటు ఇటు కదిలేడు తన్ను వదిలిపోకుండావుందేం ఖర్మం? మంచి విశ్రాంతే

పావెల్ లేచి పోవాలనుకొంటుండగా వెనకనుంచి మరొక కంఠం వినిపించింది

"ఏమిటి దొరా! ఏంచేస్తున్నావు?"

పావెల్ కళ్లు పూర్తిగా విప్పేడు బీబి దుస్తులలో ఒక పడుచు కుర్చీచేతిమీద ఆనుకొని కూర్చుంది ఆమె కోర్చాగిన్ ముఖంవంక పరీక్షగా చూసింది

"కామ్రేడ్! మిమ్మల్ని ఎక్కడో చూసిన గుర్తు, వీధి ఖార్కోవ్‌కాదూ?"

"ఔను "

"మీ రెక్కడ పనిచేస్తున్నారు?"

ఈ సంభాషణను తెంచెయ్యాలనుకొన్నారు, పావెల్

"పెంటా, తుక్కూ ఊడ్చే శాఖలో"

ఆమె పక్కున నవ్వేసరికి కోర్చాగిన్ వులికిపడ్డాడు

"మీరు కోపంగా వున్నట్లున్నారు?"

ఆ విధంగా వారిద్దరిమధ్యా స్నేహం కలిసింది ఖార్కోవ్ పట్టణకమిటీ బ్యూరోలో దోరారోడ్కినా సభ్యురాలు

* * *

ఒక రోజు మధ్యాహ్నం తలాసా శానిటోరియంలో ఆరుబయలు డాన్సు జరుగుతున్న సమయంలో పావెల్‌జార్కూను చూసేడు అందులోనూ చిత్రం ఏమిటంటే "ఫాక్సుట్రాట్" నాట్యంలో ఇద్దరూ ఒకరికొకరు సందర్భపడడం

"నాట్యం చేస్తుంటే ఆ వద్దనడం ఏమిటి!"

యూరపులో డ్యాన్సు చేయడంలేదా?"

"మహా అన్యాయం,"

కమ్యూనార్డ్ శానిటోరియంలో విశ్రాంతి తీసుకొంటున్న చెరెపోవాట్సు, కామ్ సోమాల్ కార్యదర్శి సెర్యోజా జుబానోవ్ వేళ్ళు నోట్లోపెట్టుకొని చెవులు గింగుర్లు ఎత్తేలాగ ఈల వేస్తేడు ఆయనవెనక మరికొందరు ఆ గొడవతో నాట్యానికి దిగిన జంట వేదికనుంచి జారుకుంది ఆ వినోద ప్రదర్శనాల అధిపతి వచ్చి తమ ట్రూపు వెళ్ళిపోతుందని ప్రకటించేడు

"పెంట వొదులుతుంది "

నలుగురూ పకపకనవ్వేరు

పావెల్ ముందుకువెళ్ళి జార్కును కలుసుకున్నాడు ఇద్దరూ పావెల్ గది కెళ్ళేరు కూర్చుని చాలసేపు బాతాఖానీ వేసేరు పార్టీ ప్రాంతీయకమిటీ ఒక దాంట్లో ఆందోళన, ప్రచారశాఖలో తాను పనిచేస్తున్నట్లు జార్కూ చెప్పేడు "నేను పెళ్ళిచేసుకున్నాను, తెలుసా? త్వరలోనే బిడ్డ తండ్రినికూడా కాబోతున్నాను "

పావెల్ ఆశ్చర్యం ప్రకటించేడు

"పెళ్ళిచేసుకొన్నావూ? ఎవరిని?"

జేబులోంచి ఫోటో తీసి జార్కూ అతనిచేతికిచ్చేడు

"గుర్తుపట్టగలవా?"

జార్కూపక్కన అన్నాబోర్హార్ట్

పావెల్‌కు మరింత ఆశ్చర్యం కలిగింది

"దుబావా ఏమయ్యేడు?"

"మాస్కోలో వుంటున్నాడు పార్టీలోంచి బహిష్కరించేక యూనివర్సిటీ నుంచి వెళ్ళిపోయేడు ఇప్పుడు బౌమన్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్‌లో వుంటున్నాడు అతడిని మళ్ళీ తీసుకొన్నారన్నారు అదే నిజం అయితేచాల చెడుగేనంటాను పూర్తిగా చెడిపోయేడు మనిషి

ఇది జరిగిన మూడోరోజుకల్లా శానిటోరియం ఇంచుమించు ఖాళీ అయిపోయింది పావెల్‌కూడా నియమితకాలం ముగియకుండానే బయలుదేరేడు

కామ్‌సోమాల్ కేంద్రకమిటీకూడా ఆయనను ఆపడానికి ప్రయత్నించలేదు పారిశ్రామిక కేంద్రాలలో ఒకచోట అతనిని కామ్‌సోమాల్ కార్యదర్శిగా నియమించేరు వారం తిరగకుండా అక్కడ పట్టణశాఖ సమావేశంలో అతడు వుపన్యాసం ఇచ్చేడు

ఆ సంవత్సరం ఆకురాలుకాలంలో పావెలూ, మరిద్దరు పార్టీకార్యకర్తలు ప్రయాణం చేస్తున్న కారుమంచులో జారి ఒక గోతిలోపడింది

కారులో వాళ్ళంతా గాయపడ్డారు పావెల్ కుడిమోకాలు చితికిపోయింది కొద్దిరోజులు తర్వాత ఆయనను ఖార్కొవ్‌లోవున్న సర్జికల్ ఇన్‌స్టిట్యూట్‌కు చేర్చేరు డాక్టర్లు ఎక్సరే పరీక్ష చేసేరు చివరకా కాలుకు వెంటనే ఆపరేషన్ జరగాలని నిర్ణయించేరు

పావెల్ సరేనన్నాడు

నర్సు భోజనం తీసుకువచ్చింది పావెల్ తిప్పేసేడు మంచంమీదే కూర్చుని ఉత్తరాలు వ్రాసుకొన్నాడు మోకాలుబాధకి ఆలోచనలు తోచడంలేదు ఆ బాధమూ లంగానే తిండి తినాలనిపించలేదు

* * *

అపరేషన్‌గది మూతులమీద, ముక్కులమీదా గాజ్‌గంతలతో వున్న జనం నికెల్ పనిముట్లు మెరిసిపోతున్నాయి ఒక పొడుగాటిబల్ల దాని క్రింద పింగాణీబేసిన్

పావెల్ బల్లమీద పడుకొంటున్నప్పటికింకా డాక్టరు చేతులు రుద్దుకుంటున్నాడు ɔగిలిన వాళ్ళు ఆపరేషన్‌కు కావలసిన ప్రయత్నాలు హడావిడిగా చేసుకుపోతున్నారు ొవెల్ వెనుతిరిగి చూసేడు నర్సు పిన్సెట్‌లకూ, లాన్సెట్‌లనూ నీటుగా అమరుస్తుంది

వార్డు డాక్టరు బాజనోవా అతనికాలు కట్టువిప్పుతూంది "వెనక్కి చూడకు, ార్చాగిన్! బెదురుపుడుతుంది "

పావెల్ వెక్కిరింతగా నవ్వేడు "ఎవరికి, డాక్టరు!"

కొద్ది నిముషాల తర్వాత తలకొక బుట్టలాంటిది తగిలించేరు అది చాలా బరువుగా వుంది వెలుపల నుంచి డాక్టరు గొంతు వినిపిస్తూంది

"క్లోరాఫారమ్ ఇస్తున్నాం ముక్కుతో గాలి గట్టిగా పీల్చు అంకెలు లెక్కపెట్టు "

బుట్టమూతలోంచే పావెల్ సమాధానం ఇచ్చేడు

"అలాగే కాని ఒళ్ళెరగని దశలో ఏమన్నా అన్నా క్షమించండేం "

డాక్టరు చిరునవ్వు నవ్వుకున్నాడు

క్లోరోఫారం చుక్కలు ఉక్కిరిబిక్కిరిచేసే తియ్యని వాసన

పావెల్ గట్టిగా పీల్చుకున్నాడు స్పష్టంగా వుచ్చరించడానికి ప్రయత్నిస్తూ లెక్కబెట్టడం ప్రారంభించేడు విషాదాంత నాటకం ప్రథమాంకం ముగిసింది

* * *

అర్టెమ్ కవరుచించేడు మనస్సులో ఏదో బెదురుగా వుంది చేతులు వణకుతుండగా కాగితం పైకితీసేడు ఆదుర్దాతో మొదటిపంక్తులు గబగబ చదివేడు తర్వాత కాగితం అంతా ఒక్కమారు తిరగేసేడు

"అర్టెమ్! మనం ఒకరినొకరం తరచు జాబులు వ్రాసుకోవడమేలేదు ఏడాదికోమాటో, రెండుమాట్లో, అంతేకాని, ఎన్నాళ్ళకోమారు వ్రాసుకుంటామన్నది ముఖ్యంకాదు బంధనాలు తెంచేసుకొనేటందుకు నువ్వు కుటుంబంతో సహా షెపెటోవ్కా నుంచి కజాటిన్ రైల్వే యార్డులకి కాపురం మార్చినట్లు వ్రాసేపు స్త్యోషాదీ, ఆమె బంధువులదీ చిన్న రైతుల మనస్తత్వం. అదే నీకు బంధనంగా వుంది స్త్యోషా లాంటివాళ్ళని మరమ్మతు చేయడం కష్టం మకాం మార్చినా నీ ఆశయం సఫలమవుతుందనే నమ్మకం నాకులేదు వయస్సు వచ్చిం తర్వాత చదవడం కష్టంగా వుందంటావు కాని, బాగానే చదువుతున్నట్లు కనిపిస్తూందే ఫ్యాక్టరీని విడిచిపెట్టనసీ,

సిటీ సోవియట్ ఛైర్మన్ అధికారం తీసుకొననీ నిరాకరించడం సరియైనపనికాదు సోవియట్ అధికారం ఏర్పడ్డానికై నువ్వు కూడా తుపాకీ పట్టలేదా ? అలాంటప్పుడు అధికారపదవి తీసుకోడానికేం? రేపు పట్టణ సోవియట్ అధ్యక్ష పదవి తీసుకో పని చెయ్యి

"ఇంక నా విషయం నాజబ్బు ఏమిటో అర్థంకావడంలేదు తరుచుతరుచుగా హాస్పిటళ్ళకి చేరుతున్నా ఇక్కడికి రెండుమాట్లు తిరిగి చెక్కులు తీసేసేరు రక్తం బలం క్షీణించింది కాని, ఇదంతా ఎప్పుడు ముగుస్తుందో ఎవ్వరూ చెప్పడంలేదు

"పనికి రాకుండా పోవడం కన్న జీవితంలో దురదృష్టకరమైనది లేదని నా భావం అటువంటి అవసరం ఏర్పడుతుందన్నా నా మనస్సు వొప్పుకోడంలేదు అందుకే వాళ్ళు ఏం చేస్తామన్నా నేనేమీ మాట్లాడ్డంలేదు అయినా పెద్దగా ప్రయోజనం లేకుండా వుంది మబ్బులు మూసుకుపోతున్నాయి అంతకంతకి మొదటి ఆపరేషన్ అయ్యేక నడవగల ఓపిక రావడంతోనే పనిలో చేరేను కాని, ఎంతోకాలం గడవకుండానే మళ్ళీ లాక్కొచ్చేరు ఇప్పుడింక యుపటోరియా శానిటోరియానికి పంపుతారట రేపు బయలుదేరుతున్నా కాని, ఆర్టెమ్, నా గురించి అదుర్దాపడకు అంత సులభంగా ప్రాణంవొదిలే ఘటం కాదిది ఇంకా ముగ్గురికి సరిపడా ప్రాణశక్తి వుంది మనిద్దరం మళ్ళీ కలుస్తాం పనిచేస్తాం నీ ఆరోగ్యం సంగతి మరచిపోకు తలకు మించినవని ఎత్తుకోకు ఏమంటే మనశరీరాలు మరమ్మతులకొచ్చేయంటే పార్టీకి విపరీతంగా ఖర్చవుతూంది మనం సంపాదించిన అనుభవాలూ, చదువుకుని సంపాదించిన జ్ఞానమూ హాస్పిటళ్ళకు బలిపెట్టవలసిందేనా? అభివందనలు

"పావెల్"

అర్టెమ్ ఈ జాబు చదువుతున్నప్పుడే అక్కడ పావెల్ డాక్టర్ భాజనోవావద్ద సెలవు తీసుకొంటున్నాడు

భాజనోవా అతనితో కరచాలనం చేసింది

"అయితే రేపు క్రిమియా ప్రయాణం అన్నమాట మరి ఈ రోజంతా ఏంచేస్తావు ?

"కామ్రేడ్ రోద్గినా ఇప్పుడిక్కడికి వస్తుంది తన యింటికి తీసుకెళ్ళి తన వాళ్ళతో పరిచయం చేస్తానంది రాత్రి అక్కడే వుంటాను రేపు ఆవిడే స్టేషన్లో దిగబెడుతుంది

బాజనోవా దోరాను ఎరుగును పావెల్ కోసం ఆమె చాలమార్లు హాస్పిటలుకు వచ్చింది

"కాని, కామ్రేడ్ కోర్చాగిన్, మా నాన్నగారికి చూపిస్తానంటే వొప్పుకున్నావు ఆ మాటే మరచిపోయేవన్నమాట నీ జబ్బు సంగతి ఆయనకు చెప్పేను ఆయనకూడా చూస్తానన్నారు ఈవేళ సాయంకాలం వీలుపడదూ?"

పావెల్ వెంటనే ఒప్పుకొన్నాడు

ఆ సాయంకాలం బాజనోవా తన తండ్రిగదిలోకి పావెల్‌ను తీసుకెళ్ళింది

ఆయన చాలా ప్రసిద్ధికెక్కిన శస్త్ర చికిత్స నిపుణుడు కూతురు హాస్పిటలు నుంచి ఎక్స్ రేచిత్రాలూ, రోగ వివరణలూ అన్నీ తీసుకువచ్చింది అన్నీ చూసినాక ఆయన లాటిన్ భాషలో ఏదో వ్యాఖ్యానించేడు ఆ మాట చెవినబడగానే బాజనోవా నిర్ఘాంతపోవడం పావెల్ కంటబడింది తనమీద వొంగి పరీక్షిస్తున్న ముసిలి డాక్టరు బట్టతల వంకా, పక్కనే నిలబడి చూస్తున్న ఆయన కూతురు వంకా మార్చిమార్చి చూసేడు

పరీక్ష ముగిసేక పావెల్ లేచి బట్టలు వేసుకొన్నాడు డాక్టరు సెలవు తీసుకొన్నాడు తనకేదో సమావేశంలో పాల్గోవలసివున్నదనీ, తన పరీక్షా ఫలితాన్ని తనకూతురు చెప్తుందనీ చెప్పి వెళ్ళిపోయేడు

బాజనోవా అతనిని తన ఆఫీసుగదిలోకి తీసుకెళ్ళింది అక్కడున్న సోఫాలో పావెల్ కూర్చుని, ఆమె ఏం చెప్తుందో అని కనిపెట్టుకొని వున్నాడు

ఆమె తండ్రి చెప్పిన విషయాన్ని చెప్పడానికి సాహసించలేకుండా వుంది ఎల్లాచెప్పాలా అని తటపటాయిస్తుంది పావెల్ శరీరాంగాలలో వ్యాపిస్తున్న వాపు చాల భయంకరం దానినింతవరకు ఏమందూ ఆపలేకుండా వుంది ఆమె తండ్రి పావెల్‌కు అపరేషన్ చేయడం తప్పు అంటారు "ఈ పడుచువాడి శరీరాంగాలన్నీ బిగిసిపోతాయి కదల్చలేడు ఆ ప్రమాదాన్ని వారించగల శక్తి మనకు లేదు. "

అదీ ఆయన నిర్ధారణ

డాక్టరు హోదాలోగాని, స్నేహందృష్ట్యాగాని అసలు సంగతి అంతా అతనికి చెప్పడం మంచిదికాదని ఆమె స్థిరపరచుకుంది అందుచేత అతిజాగ్రత్తగా తూచితూచి మాట్లాడింది

"కామ్రేడ్ కోర్చాగిన్ ! యుపటోరియాలో మట్టివట్టీలు వేయడం వలన మంచి ఫలితాలే వుంటాయని నా అభిప్రాయం మళ్ళీ ఆకురాలుకాలం వచ్చేసరికి నువ్వు పనిలో వచ్చి చేరగలుగుతావనే నా నమ్మకం "

అంతసేపూ అతడు తనవంక చాల పరిశీలనగా చూస్తూనేవున్నాడన్న విషయాన్ని ఆమె గమనించలేదు

"నువ్వు చెప్పిందాన్ని బట్టి నువ్వు చెప్పకుండా దాచినదాన్ని బట్టి చూస్తే పరిస్థితి అంతబాగలేదని తోస్తూంది నా దగ్గరేమీ దాపరికంవద్దని చెప్పేను మరచిపోయేవు నాకుతెలియకుండా ఏమీ దాచనక్కర్లేదు భయపడి మూర్ఛపోతాననో, నిరాశపడి పీక వుత్తరించుకుంటాననో అనుకోకు కాని నా భవిష్యత్తు ఏమిటో నేను తెలుసుకొని ఉండడం మంచిది "

ఏదో వేళాకోళం మాటలలోపెట్టి సమాధానం ఇవ్వకుండా తప్పుకోవాలని బాజనోవా చూసింది పావెల్ ఆమె నుంచి ఆ రోజున ఏమాటా లాగనేలేకపోయేడు

వెళ్ళిపోయేటప్పుడు డాక్టరు అతనితో కరచాలనం చేసింది

"మన స్నేహాన్ని మరచిపోకు కోర్చాగిన్! మన భవిష్యత్తులు ఎలా వుంటాయో ఏం చెప్పగలం? ఎప్పుడైనా నా సహాయంగాని, సలహాగాని కావలసివస్తే తప్పక వ్రాయి నే చేయగల సహాయం అంతా చేస్తాను "

అతడు కర్రమీద బరువుగా ఆనుకొంటూ, ఎంతో కష్టంమీద వాకిట్లో వున్న బండిలోకి ఎక్కుతూంటే బాజనోవాచూస్తూ ఒక్క నిట్టూర్పు విడిచింది

* * *

పావెల్ యపటోరియా చేరేడు ఎండలు తీక్షణంగా వున్నాయి డిప్ప టోపీలతో జనం హడావిడిగా అటూ ఇటూ తిరుగుతున్నారు పది నిముషాలలో కారు ఆగంతుకులను ఒక రెండస్థుల భవనం ముందు దింపింది అదే మైనాక్ శానిటోరియం

డ్యూటీలో వున్న డాక్టరు వెంటనే పావెల్‌ను 11వ నెంబరు గదికి తీసుకెళ్ళేడు యూక్రేనియన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ అతనికోసం ఒక గదిని రిజర్వు చేయించింది

"మిమ్మల్ని కామ్రేడ్ ఎబ్నర్ గదిలో వుంచుతా ఆయన జర్మనీదేశస్థుడు తనగదిలో తోడుగా రష్యను నెవరినైనా వుంచమని కోరేడు "

జర్మనువాడు రక్తంలేక పాలిపోయివున్న సన్నచేతిని పావెల్ వంక చాచేడు

మరుక్షణంలో ఇద్దరూ చిరపరిచితుల్లాగ కబుర్లు చెప్పుకొంటున్నారు పావెల్ అతని మంచం పక్కకు తన కుర్చీలాక్కుని కూర్చున్నాడు వారి సంభాషణలో మాటలు తక్కువా, అభినయం ఎక్కువా ఈ 'అంతర్జాతీయభాష'లో మాట్లాడుకుంటూ వారు చ్వాలసేపు అలాగే కూర్చుండిపోయేరు

ఎబ్నర్ జర్మన్ శ్రామికుడు 1923లో హాంబర్గ్‌లో వచ్చిన తిరుగుబాటులో పాల్గొన్నాడు అప్పుడు జరిగిన కాల్పుల్లో ఒకగుండు తుంటిమీద తగిలింది అప్పటికి గాయంమానినా ఈ మధ్య మళ్ళీ పచ్చిచేసింది మంచంపట్టేడు అతడు ఎంతబాధపడుతున్నా పైకి ఎప్పుడూ చిరునవ్వుతోనే వుంటాడు. దానిని చూసే పావెల్‌కు ఆయనయెడ ఎంతో అభిమానం, ఆసక్తి కలిగింది

ఆయనా, తానూ ఒకేగదిలో వుండడం పావెల్‌కు నచ్చింది ఉదయం నుంచి పడుకొనేదాకా రోగాలు ఏకరువుపెడుతూ, మూలిగి చంపే మనిషికాదు, ఈయన పైగా ఆయనతో వుంటే కష్టాలు మరిచిపోతారు

ఎబ్నర్ ఒక పడకకుర్చీలో పడుకొని వుంటాడు పావెల్‌కు నడవడానికి నిషేధం వుంది అతడు మరొకదాంట్లో వొరిగేడు ఇస్తోనియాజాతికి చెందిన వీమన్ మూడోవాడు భేతాళుడంతమనిషి వ్యాపార, వాణిజ్యశాఖలో పనిచేస్తూండేవాడు ఆయన మార్తాలారిన్ అనే లెట్టిష్‌వనిత, చూడ్డానికి పద్దెనిమిదేళ్ళ పడుచులా కనబడుతుందామె అయిదో వాడు లెదెనేవ్ మంచి ఎముకపుష్టి వున్న సైబీరియావాడు అతనిజుట్టు అప్పుడే నెరిసింది అక్కడున్న అయిదుగురూ అయిదుజాతులవాళ్ళు జర్మన్, ఎస్తోనియన్, లెట్టిష్, రష్యను, యూక్రేనియను, మార్తా, వీమన్‌లు జర్మన్‌భాషను బాగా మాట్లాడగలరు

లెదెనేవ్ రాకపూర్వం శానిటోరియంలో చదరంగం పండితుడు పావెల్ ఒక్కడే అంతకుపూర్వం వీమన్ చదరంగంలో నిపుణుడు అతనిని పావెల్ ఓడించి పండితుడనిపించుకొన్నాడు ఆ వోటమితో ఆ ఇస్తోనియన్ తల్లక్రిందులయిపోయేడు చాల రోజుల వరకూ పావెల్‌తో మనసిచ్చి మాట్లాడనుకూడాలేదు కాని హఠాత్తుగా ఓ రోజున ఒక పొడుగాటి వ్యక్తి శానిటోరియంలో చేరేడు కోర్చాగిన్‌తో చదరంగానికి కూర్చున్నాడు

తనతెలివీ, నేర్పూ అంతా ఉపయోగించి పావెల్ మూడుగంటల పాటు పెనుగులాడేడు కాని లాభంలేకపోయింది

వారిద్దరిలో ఒక సమానత్వం వుంది కోర్చాగిన్ పుట్టినేడాదే లెదెనేవ్ బోల్షివిక్ పార్టీలో చేరేడు పాతతరం బోల్షివిక్కుల కొకరూ ప్రతినిధులుగా వారిని పేర్కొనవచ్చును లెదెనేవ్ తన జీవితం అంతా రాజకీయ పోరాటాలలోనే గడిపేడు ఎన్నోఏళ్ళు రహస్య జీవితంగడిపేడు చాలఏళ్ళు జైళ్ళల్లో వున్నాడు విప్లవానంతరం అతిప్రధానమైన ప్రభుత్వోద్యోగంలో చేరేడు రెండోవాడు మంచిపడుచుదనంలో వున్నాడు అతడు పనిచేసింది ఎనిమిదేళ్ళే అయినా ఒక జీవితకాలంలో చేయగలపనిని ఆ ఎనిమిదేళ్ళ అల్పవ్యవధిలో పూర్తిచేసేడు ఈ వేళ ఆ వృద్ధుడూ, ఈ యువకుడూ కూడా జీవితంలో మహా అనుభవాలను గడించి ఆరోగ్యంచెడి శానిటోరియం చేరేరు

ఎబ్నెర్, కోర్చాగిన్‌లు వుండేగది సాయంకాలం వేళల్లో ఒక మాదిరిగా క్లబ్బులా వుండేది రాజకీయవార్తలన్నీ అక్కడికి వచ్చేవి నవ్వులూ, కబుర్లతో గది ప్రతిధ్వనించిపోయేది వీమన్ సంభాషణల మధ్యన ఏదో మోటుసరసం ఆడేవాడు వెంటనే మార్తా ఓవేపునా, కోర్చాగిన్ ఒకవేపునా పట్టుకొనేవారు ఏదో సూటిపోటి మాటతో మార్తా అతనినోరు నొక్కేది కాని, ఆటువంటిది ప్రయోజనం లేకుండా పోయినప్పుడు కోర్చాగిన్ అ౦ ుకునేవాడు

పావెల్ శానిటోరియంలో ఒక నెలరోజులున్నాడు వెళ్లిపోయేరోజులు సమీపించేయి హఠాత్తుగా వున్నట్లుండి అతనిస్థితి చెడింది డాక్టర్లు అతనిని మంచం దిగవద్దన్నారు అతని స్థితిచూసి ఎబ్నర్ చాల బాధపడ్డాడు అంత వుత్సాహం, పట్టుదలావున్న ఆ యువకుడు అంత చిన్నతనంలోనే ఆరోగ్యం కోల్పోవడం చూసి అతడు చాల విచారపడ్డాడు కోర్చాగిన్‌ను గురించి డాక్టర్లు చెప్పిన మాటలు మార్తా ద్వారా విన్నాక అతడు మహావిచారపడ్డాడు

అటు తర్వాత శానిటోరియంలో వున్నన్నిరోజులూ పావెల్ల్ మంచంమీదనే వుండిపోయేడు తాను పడుతున్న బాధ పక్కవాళ్ళకి కూడా తెలియకుండా దాచేడు కాని మార్తా అతని ముఖంలోని వెల్లదనం చూసి గ్రహించేసింది .మరో వారానికి పావెల్ శానిటోరియమ్ నుంచి వెళ్ళిపోతాడనగా యూక్రేనియన్ కేంద్ర కమిటీ నుంచి అతనికోలేఖ వచ్చింది శానిటోరియం డాక్టర్లు పావెల్ పనిచేయగల స్థితిలోలేదని వ్రాసినమీదట కేంద్ర కమిటీ అతనికి మరో రెండు నెలలు సెలవిచ్చింది ఆ జాబుతోటే ఖర్చులకు డబ్బు కూడా పంపించేరు

ఇంకో వారంరోజులకు తన శానిటోరియమ్ మిత్రుల సెలవు తీసుకొని పావెల్, పడవ ఎక్కేడు ఎబ్నర్ అతనిని కౌగలించుకొని, సోదరుడిలా ముద్దుపెట్టుకొన్నాడు ఆవేళకి మార్తా లేకపోయింది ఆమెతో చెప్పకుండానే అతడు బయలుదేరేసేడు

మర్నాడు పొద్దుటే పడవదిగి రేవులో బండిచేసుకొని పావెల్ తన తల్లి స్నేహితురాలియింటికి వెళ్ళేడు వాళ్ళదో చిన్నయిల్లు ఇంటిచుట్టూ చిన్నతోట వుంది

కుత్సవ్ కుటుంబంలో అయిదుగురు సభ్యులున్నారు అల్బినా గృహ యజమానురాలు వయస్సు మళ్ళిన మనిషి. కొంచెం లావుగా, నల్లగా వుంటుంది ముసలి ముఖంపడినా మనిషిని చూస్తే పడుచుదనంలో అందమైనదేననిపించే లక్షణాలు కనిపిస్తాయి ఆమెకిద్దరూ కూతుళ్ళు లోలా, తాయా వాళ్ళపేర్లు లోలాకు ఒకకొడుకు చిన్న పిల్లడు అయిదోవాడు ముసలికుత్సమ్ కోపిష్టి మోటుమనిషీను

కుత్సమ్ కోఆపరేటివ్ స్టోర్సులో పనిచేస్తున్నాడు చిన్నపిల్ల తాయా ఆనాటికి ఏ పనిదొరికితే అపనిచేస్తూంటుంది పెద్దామె లోలా టైపిస్టు ఈ మధ్యనే మగడినుంచి వేరుబడిపోయింది ఆతడో శుద్ధ తాగుబోతు అస్తమానం కొడుతూండేవాడు ఇప్పుడామె ఏపనీ చెయ్యడంలేదు ఇంటివద్దనేవుంటూ తల్లికి ఇంటిపనుల్లో సాయంచేస్తూంది ఈ ఇద్దరుకూతుళ్ళూకాక ఆల్బినాకు జార్జి అనే కొడుకు ఉన్నాడు పావెల్ వచ్చిననాటికాతడు లెనిన్ గ్రాడ్ వెళ్ళేడు కుత్సమ్ కుటుంబంఅంతా పావెల్కు మహాదరంతో స్వాగతం ఇచ్చింది ముసిలివాడు మాత్రం అనుమానదృష్టులతో అయిష్టం కనబరిచేడు

అల్బినా ప్రశ్నలన్నింటికి పావెల్ ఓర్పుగా సమాధానాలిచ్చేడు వాళ్ళని అడిగి కుటుంబసంగతులు అన్నీ తెలుసుకున్నాడు

ఆ రాత్రి చాలా పొద్దుపోయేవరకూ కుత్సమ్ కుటుంబాన్ని గురించి ఆలోచిస్తూ పావెల్ నిద్రపోలేదు యాదృచ్ఛికంగా వచ్చి, ఆ కుటుంబపు గొడవల్లో చిక్కుకున్నాడు ఈ గందరగోళంల్లోంచి బయటపడేటందుకు తల్లికీ, కూతుళ్ళకూ తానేవిధంగా సాయం చెయ్యగలనా అని అలోచించేడు తన బ్రతుకే ఓ దారిన పడలేదు

ఆ కుటుంబంలో వాళ్లు సుఖపడాలంటే ఒక్కటేదారి ఎవరికివారు విడిపోవాలి తల్లీ, కూతుళ్ళూ ముసలాడి దగ్గర నుంచి పోవాలి కాని, అదంత సులభంగా అయ్యే

పనికాదు ఆ కుటుంబంలో విప్లవాన్ని తీసుకొచ్చి నిభాయించగలశక్తి అవకాశం పావెల్‌కు లేవు నాలుగు రోజులుండి తన దారిన తాను పోతాడు

* * *

కొద్దిరోజులు పోయేక పావెల్ ఖార్కోవ్ వెళ్ళిపోయేడు తాయా, లోలా, అల్బినాలూ, ఆమె చెల్లెలు రోజా స్టేషన్ వరకూ వచ్చి అతనికి వీడ్కోలిచ్చేరు తన కూతుళ్ళని మరచిపోవద్దనీ, వాళ్ళకేదన్నా దారి చూపవలసిందనీ అల్బినా అతనితో పదేపదే చెప్పింది ఆత్మీయుడు విడిచిపోతున్నట్లు అతడు తెల్లని రుమాలూ, తాయా కట్టుకొన్న చారల గౌనూ కనబడేంత వరకు పావెల్ కిటికీలోంచి తలతియ్యలేదు

ఖార్కోవ్‌కు చేరాగానే అతడు పెట్యానివాకోవ్ గదికి వెళ్ళేడు ఆ సమయంలో డోరాని ఇబ్బంది పెట్టాడానికి మనస్కరించలేదు కొంచెం సేపు విశ్రాంతి తీసుకున్నాక కేంద్రకమిటీ ఆఫీసుకువెళ్ళేడు అక్కడ అకిమ్ వచ్చేవరకూ కూర్చున్నాడు అతడు వచ్చేడు ఇద్దరూ మాట్లాడుకున్నారు తనకు వెంటనే పనివ్వాలని పావెల్ డిమాండు అకిమ్ తల అడ్డంగా తిప్పేడు

"పావెల్ ! అదేం కుదురుదు మెడికల్ కమిషన్ నిర్ణయం చూసేం దానిని బట్టి నీకు పనిచెప్పవద్దనీ, వైద్యం కోసం న్యూరొ పాథలాజికల్ ఇన్‌స్టిట్యూట్‌కి పంపాలనీ కేంద్ర కమిటీ నిర్ణయం తీసుకుంది "

"కమిషన్ వాళ్ళేదో అంటేమాత్రం నాకేమిటి? నిన్ను బతిమాలుకుంటున్నా అకిమ్! నాకేదో ఒక పనిచ్చిచూడు ఒక హాస్పిటలనుంచి మరో హాస్పిటల్‌కు తిరగలేక నా ప్రాణం చావొస్తుంది "

అకిమ్ లొంగకూడదనే ప్రయత్నించేడు "డాక్టర్లు చేసిన నిర్ణయమా, మరొకటా? పావూషా! చూడు నీ బాగుకోసమే చెప్పేరంటావా?"

పావెల్ వదలలేదు చివరకు అకిమ్ లొంగక తప్పలేదు

మరునాడే పావెల్ కేంద్రకమిటీ స్పెషల్ డిపార్టుమెంటులో పని ప్రారంభించేడు పని అంటూ ప్రారంభిస్తే క్రమంగా బలం కలుగుతుందని అతని వూహ కాని, అదంతా వట్టి పొరపాటు అభిప్రాయమని త్వరలోనే గ్రహించేడు టేబిల్ దగ్గర ^కబిగిని ఎనిమిది గంటలూ పనిచేస్తున్నాడు మధ్యలో భోజనానికి కూడా లేవడంలేదు

మూడో అంతస్థు నుంచి అన్ని మెట్లూ దిగి వీధిలో ఆ చివర వున్న ప్రభుత్వ భోజన గృహానికి పోలేకనే అతడు 'లంచి కట్టిపెట్టేడు ఉన్నట్లుండి ఓ కాలో, చెయ్యో మొద్దుబారిపోతుంది కొద్దినిముషాలవరకూ కదలలేడు ఇంచుమించు రోజంతా జ్వరంగానే వుంటున్నాడు ఒక్కొక్కరోజున పక్కమీదలేచ్చి కూర్చోనుకూడా సాధ్యంకాదు ఆ బాధ తగ్గి

లేవగలిగేసరికి ఆఫీసు వేళలుకూడా మించిపోతున్నాయి చివరకు ఓ రోజున ఆఫీసుకు వేళకురాలేదని హెచ్చరించేరు దానితో తానింక పనిలో వుండడం సాధ్యం కాదన్నీ పావెల్ గ్రహించేడు

అతని దశకు అకిమ్ చాలా విచారపడ్డాడు తన జీవితాన్నంతనూ పార్టీకే అంకితం చేసిన ఈ యువకుడు పార్టీ కార్యక్రమాలకు దూరంగా వుండాలంటే ఎంత బాధపడుతున్నాడో అనిపించింది అతనికి చేయగల సాయం చెయ్యాలనిపించింది మూల కూర్చుండమంటే కూచోగలడా?

"అలాగే, పావెల్! గందరగోళపడకు రేపు సెక్రటేరియట్ సమావేశం వుంది నీ సంగతి కామ్రేడ్స్‌కి చెప్తా నేను చెయ్యగలది ఏమాత్రం వున్నా చేసితీరుతాను సరా?

పావెల్ అతికష్టం మీదలేచి, అకిమ్ చేయిపట్టుకొన్నాడు

ఇంక మూలబడి, అణగారిపోవలసినవాడినేనంటావా, అకిమ్!"

అకిమ్ చేయి తన గుండెలమీద పెట్టుకొని మళ్ళీ ప్రారంభించేడు.

"ఊపిరున్నంతవరకు నన్ను పార్టీకి దూరంగా వుంచడం ఎవరితరమూకాదు చచ్చిపోతే అది వేరుమాట ఈ విషయం గుర్తుపెట్టుకో." అకిమ్ ఏమీ అనలేదు పావెల్ ఉత్తరకుమార ప్రజ్ఞలుకావని అతడెరుగును యుద్ధంలో అపాయకరంగా గాయపడ్డ వీరుడి కేక అది కోర్చాగిన్ లాంటి వాళ్ళు మరొకలా వుండలేరని అతడెరుగును

రచనా కార్యక్రమానికి పనికివచ్చేటట్లుంటే అతనినొక పెద్ద పత్రికా కార్యాలయంలో నియమించదలచినట్లు అకిమ్ రెండు రోజులుపోయేక పావెల్‌తో చెప్పేడు పత్రికా కార్యాలయంలో పావెల్‌కు ఎంతో మర్యాద చేసేరు పత్రిక అసిస్టెంటు ఎడిటర్ వెనకటితరం పార్టీ కార్యకర్త, యూక్రేనియన్ పార్టీ సెంట్రల్ కంట్రోల్ కమీషన్ అధ్యక్షుడూను ఆయన పావెల్‌తో మాట్లాడేడు

"కామ్రేడ్! నువ్వేం చదువుకున్నావు"

"ఎలిమెంటరీ స్కూలులో మూడేళ్ళు చదివేను"

పార్టీ నడిపిన రాజకీయ పాఠశాలలు వేనికన్నా వెళ్ళావా?"

"లేదు"

"కొంతమంది ఇవేమీ అక్కర్లేకుండానే మంచి జర్నలిస్టులు కాగలుగుతారు కామ్రేడ్ అకిమ్ నిన్ను గురించి చెప్పేడు ఇంటిదగ్గరే కూర్చుండి చేయగలపనినే ఇస్తాము చేయడానికి కావలసిన సౌకర్యాలు కలిగిస్తాము కాని, ఈ పనికి కొంత పరిజ్ఞానం కావాలి ముఖ్యంగా సాహిత్యం, భాష తెలిసివుండాలి

ఇక్కడ కూడా పరాజయాన్నే ఎదుర్కోవలసివచ్చిందని అతడు గ్రహించేడు ఒక్క అరగంటసేపు సంభాషణలో తనకున్న చదువు చాలదని తేలిపోయింది చూడ్డానికి అతనిచేత ఒక వ్యాసం వ్రాయించేరు దాంట్లో స్పెల్లింగు తప్పులూ, రచనా దోషాలూ ఎర్రపెన్సిలుతో గుర్తుపెట్టి తనచేతికిచ్చేరు, తప్పులు మూడు నాలుగు డజన్లున్నాయి

ఎడిటరు అతని నోదార్చేడు

"కామ్రేడ్ కోర్చాగిన్! నీకు సమర్థత వుంది కాని, కష్టపడి బాగా వ్రాయడం అలవాటు చేసుకో నీకు వ్యాకరణం రాదు నీ వ్యాసం చూస్తే రష్యనుభాష కూడా బాగా రాదనిపిస్తుంది అదో ఆశ్చర్యంకాదు పాపం, నీకు చదువుకొనేటందుకు వ్యవధే దొరకలేదాయె కాని ఏంచెయ్యం నిన్ను ఉపయోగించుకోగల అవకాశం మాకులేదు నీకు సామర్థ్యం వుందన్నా ఎందుచేతనో తెలుసా? నీ వ్యాసంలో విషయాలు బాగున్నాయి వ్రాతను సంస్కరిస్తే బాగుంటుంది కాని, మాకా వ్యవధానం లేదు ఇతరుల వ్యాసాలనూ, వ్రాతలనూ సంస్కరించగల వ్యక్తులు మాకు కావాలి "

కోర్చాగిన్ కర్రమీద ఆనుకొని అతి భారంగా లేచేడు కుడికనుబొమ్మ అదిరింది

"అర్థమయింది నాకు జర్నలిజమ్ ఏమీ తెలియదు బొగ్గు వెయ్యడం పనిబాగా తెలుసు కొంతవరకు ఎలక్ట్రీషియన్‌గా పనిచెయ్యగలను గుర్రపుస్వారి బాగా తెలుసు కామ్‌సోమాల్ యువకులచేత పని చేయించగలను కాని, మీ పని నావల్ల అవుతుందనుకోను "

అతడు అభివాదం చేసి వెళ్ళిపోయేడు,

వసారా మూలలో తూలిపోయేడు కిందపడేవాడే కాని ఎదురుగా వస్తున్న ఒక మహిళ అతనిని పట్టుకొంది

"ఏం కామ్రేడ్! అనారోగ్యంగా వున్నట్లున్నావే "

మరల మామూలు స్థితికి వచ్చేసరికి చాలాసేపు పట్టింది అంతవరకూ ఆమె అతనిని అలాగే పట్టుకొంది నెమ్మదిగా ఆమె చేయి విదిలించుకొని, కర్రమీద జేరబడి నెమ్మదిగా వెళ్ళిపోయేడు

మాస్కోకి వచ్చి విశ్రాంతి తీసుకోవలసిందని కోరుతూ మార్తా జాబు వ్రాసింది అతడు మాస్కోకి వెళ్ళాలనుకొంటున్నాడు అఖిల యూనియన్ పార్టీ కేంద్రకమిటీ అయినా తనకు ఏదో చిన్నపని కూర్చుని కదలనక్కర్లేకుండా చెయ్యగలది ఇస్తుందేమో ప్రయత్నించాలని ఆశ పీడిస్తుంది మాస్కో వెళ్ళేడు వైద్యసహాయం తీసుకోమనీ, మంచి హాస్పిటలులో ఏర్పాట్లు చేస్తామనీ అక్కడా అదే మాట పావెల్ నిరాకరించేడు

మార్తా, ఆమె స్నేహితురాలు నాద్యాపెటర్సన్‌లు కలిసివుంటున్న ఇంటివాటాలోనే పావెల్ మకాం చేసేడు

అతడక్కడ పందొమ్మిది రోజులున్నాడు ఆ ఆడవాళ్ళిద్దరూ పనిలోకి పొద్దున్నేపోయి రాత్రి తిరిగి వచ్చేవారు మార్తా దగ్గర మంచిపుస్తకాలు బోలెడున్నాయి పావెల్ పగలంతా చదువులో కాలక్షేపం చేసేడు సాయంకాలం ఆ పడుచులుండేవారు వాళ్ళస్నేహితురాళ్లు వచ్చేవారు అందరూ కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేసేవారు

కుత్సుమ్ కుటుంబం అతనిని తమ వూరు రమ్మంటూ జాబు వ్రాసేరు వాళ్ళ ఇంటివద్ద పరిస్థితులు మరింత పాడుగా వున్నాయనీ, అతని సలహా సహాయాలు కావాలనీ వాళ్ళు కోరేరు

ఒకరోజు ఉదయమే గుస్యాత్నికోవ్ వీథిలోవున్న మార్తా ఇల్లు వదలి పావెల్ రైలు ఎక్కేడు శిశిరర్తువర్షాల బురదలోంచి రైలు అతనిని అతివేగంగా దక్షిణ దిశగా వెచ్చని సముద్రతీర ప్రాంతాలకు తీసుకుపోయింది. పావెల్ కిటికివద్ద కూర్చుని తన ప్రక్కనుంచి వెనక వేపుగా దూసుకుంటూ పరిగెత్తిపోతున్న టెలిగ్రాఫ్ స్తంభాల కేసి చూస్తున్నాడు

# ప్రకరణం 8

పట్టణం వెలుపల దూరంగా వున్న ఈ పాతపార్కులో నిశ్శబ్దంగా వుంటుంది పండి రాలిపోయిన మావుల్ ఆకులు గడ్డి మొలిచిపోయిన పార్కు బాటలమీద నిశ్శబ్దంగా దొర్లింతలు పెడుతున్నాయి

పావెల్ పట్టణంలోంచి ఒక పర్షియన్ వాని గుర్రపు బండీలో వచ్చి ఇక్కడ దిగేడు బాడుగ డబ్బులు ఇచ్చేస్తుంటే వాడింక వుండబట్టలేకపోయేడు

ఇక్కడికెందుకొచ్చేరు బాబూ! ఒక్క ఆడపిల్ల కనబడదు ఓ వినోదం వుండదు నక్కలుతప్ప ఏమీ కనబడవు ఇక్కడేం చేస్తారు?"

పావెల్ అతనికి డబ్బులిచ్చి పంపేసేడు

పార్కు నిర్జనంగా వుంది సముద్రం వొడ్డున ఒక రాతి బండమీద బెంచివుందని అతడు గమనించేడు నెమ్మదిగా అక్కడికిపోయి కూర్చున్నాడు సూర్యుడి వేడి నులివెచ్చగా తగులుతుంది

తనజీవితంలో వస్తున్న నూతన ఘట్టాల్నిగురించి ఆలోచించి వధకం నిర్ణయించుకోవడంకోసం అతడక్కడికి వచ్చేడు పరిస్థితులను సమాలోచనచేసి నిర్ణయాలకు రావలిసిన సమయం వచ్చింది

అతనిరాకతో కుత్సుమ్ కుటుంబంలో గొడవలు పెచ్చుపెరిగేయి అతడు వచ్చేడని వినగానే ముసిలాడు ఉగ్రుడైపోయేడు పెద్ద రభస లేపేడు ప్రతిఘటనను ప్రారంభించవలసిన బాధ్యత కోర్చాగిన్ మీద పడింది అతని వెనక తనభార్యా కూతుళ్ళూ తనను ఎదుర్కోవడంతో ముసలాడికి మతే పోయింది పావెల్ ఇంట్లో అడుగుపెట్టిన రోజునే ఆ కుటుంబం రెండు శత్రు శిబిరాలుగా మారిపోయింది ముసలి వాళ్ళుండే ఇంటిభాగానికి తాళం పడింది రెండోభాగంలో ఒక చిన్నగదిలో పావెల్ అద్దెకు దిగేడు అతడు ముందుగానే అద్దె చెల్లించేసేడు ఈ యేర్పాట్లు చూసి, ముసిలాడు స్తంభించిపోయేడు కోపం వచ్చింది తన కూతుళ్ళు తను చెప్పిన మాట వినడం లేదు గనక వాళ్ళని పోషించవలసిన బాధ్యత తనకు లేదు పొమ్మన్నాడు అల్బినా యుక్తి యుక్తంగా మగడితోనే వుంటుంది ముసిలాడు తనవాటా

వదలి ఈవల అడుగుపెట్టాడు పావెల్ ఎక్కడ ఎదురుపడతాడోనని ఆవైపు తలఎత్తి కూడా చూడడు అంత ద్వేషం కాని వీధిలో మాత్రం గొడవ చేస్తున్నాడు ఇంట్లో పెత్తనం తనదేనని నిరూపించడానికి అదో మార్గం

అరచేతిలో గడ్డం ఆనించుకూర్చుని పావెల్ ఏమేమో ఆలోచిస్తున్నాడు చిన్ననాటి నుంచి నేటివరకూ అతనిజీవితం అంతా కళ్ళముందు కనిపించినట్టయింది తానీ ఇరవై నాలుగేళ్ళ జీవితాన్నీ ఎలా గడిపేడు? గర్వపడదగిన విధముగా తన జీవితం నడించిందా? ఒక్కొక్క ఏడాదే జ్ఞప్తికి తెచ్చుకున్నాడు ఆయా ఘటనల మీద నిష్పక్షపాతంగా తీర్మానం చేసేడు మొత్తం మీద చూస్తే తాను సిగ్గు పడవలసిన విధంగా జీవించి వుండలేదనిపించి అమ్మయ్య అనుకున్నాడు తప్పులయితే చాలా చేసేడు పడుచుదనపు అనుభవ శూన్యత వలన చేసిన తప్పులే అవి ముఖ్యంగా అజ్ఞాన వశాన జరిగేయి కాని, అన్నింటికన్నా గర్వపడదగిన పని అతడు చేసేడు సోవియట్ విప్లవపోరాటంలో అతడు పాల్గొన్నాడు ఎర్రజెండా రక్తము అతని నెత్తురుబొట్టు కూడా తోడ్పడ్డాయి

కదల లేని మెదలలేని స్థితి వచ్చేవరకూ పార్టీ కార్యకర్తల మధ్యనే ఉన్నాడు ఇప్పుడైతే జబ్బుపడిపోయేడు అగ్రశ్రేణిలో నిలబడలేడు హాస్పిటళ్ళకు చేరడం తప్ప, అతడు చేయగలవేమీ లేదు వార్సాను ముట్టడించిన రోజులు అతని మనస్సులో మెదిలేయి మంచిపట్టులో అతడు దెబ్బతిన్నాడు గుర్రంమీదినుంచి పడిపోయేడు అతని మిత్రులు లేవదీసేరు గాయాలకు కట్లుకట్టేరు స్ట్రెచరు వాళ్ళకి వప్పచెప్పారు అటు తరువాతనే వారు శత్రువు వెంటబడ్డారు ఆ సైనికుడి కోసం స్క్వాడ్రన్ నిలిచిపోలేదు ఒక మహాదాశయ సాధనకోసం పోరాటం జరుగుతునప్పుడంతే ఎవరి కోసమూ, ఎవ్వరూ ఆగడానికి వీలులేదు కాళ్ళు పోయిన గన్నర్‌లు ఫిరంగి బళ్ళమీద ప్రయాణించడం అతడు అనేకమార్లుచూసేడు, వాళ్ళ పేరు చెప్తే శత్రువులు వణికిపోతారు మహాధైర్యం, మంచి గురీను శత్రువుల పంక్తుల మీద వాళ్ళు మృత్యువును నాట్యం చేయిస్తారు వాళ్ళని పటాలాలు ఎంత అభిమానిస్తాయి ? కాని అటువంటి వాళ్ళసంఖ్య బహుస్వల్పం, తానా సంఖ్యలోవాడు కాదు

ఇప్పుడు తాను పరాజయం పొందినట్లు తేలిపోయింది ఇంక పార్టీ కార్యకర్త లలో ఒకడననుకొనేటందుకు ఆవకాశం లేకుండా పోయింది ఇప్పుడేం చేయటం? తన భవిష్యత్తు ఇంకా దారుణంగా వుంటుందని బాజనోవా చెప్పేసింది తన కింక మిగిలినవి బాధలే ఏమిటి చెయ్యడం? ఆ ప్రశ్న, సమస్య అతని కళ్ళముందు పెద్ద అగాధంలా కనపడుతుంది

తన జీవితంలో తాను కోరిందొక్కటే యుద్ధరంగం నుండిపోయి మూలపడవలసిన స్థితి రాకుడదనేదొక్కటే అతని కోరిక కాని, అది విఫలమయింది. ఇంక బ్రతికి ప్రయోజనం ఏమిటి? ఏమి ఆనందం వుంది? రోజులు గడపడం ఎలాగ? తినడం, తాగడం కోసమేనా మన బ్రతుకు? కార్మేడ్సు అంతా ముందుకు పోతుంటే దారితొలగి చూస్తూ నిలబడవలసిందేనా? పోరాడుతున్న వాళ్ళకి తన బరువొకటా? తన ఆశలను విఫలం

చేసిన ఈ శరీరాన్ని నేలగలపడం ఉత్తమోత్తమం కాదా? ఒక్కగుండు దెబ్బతో వొదిలిపోతుంది సమయం ఆసన్నమైనప్పుడు చావడం కన్న మంచిగా బ్రతికిన దానికి వేరేగుర్తు ఏముంటుంది తన బాధలను విముక్తం చేసుకొన్న సైనికుడినెవరు తప్పుపడతారు?

అతడు జేబు తడుముకున్నాడు బ్రౌనింగ్ పిస్టిలు మడమ చదునుగా చేతికి తగిలింది నెమ్మదిగా దానిని వెలికితీసేడు

"చివరకీగతి పడుతుందనుకున్నానా?"

నల్లని రివాల్వరు గొట్టం అతనివేపు చూసింది అతడు పిస్తోలు ఒడిలో పెట్టుకొన్ని తన పరిస్థితిని పర్యాలోచించేడు

"తెలివి తక్కువ పనికాక మరేమిటి? చావడానికేం, ఎవడేనా చావగలడు పెద్ద కష్టం కాదు అది వీరత్వమూ కాదు జీవితంలో కష్టమనిపించినప్పుడెప్పుడేనా కాల్చుకు చావవచ్చు కాని కష్టాల, నష్టాలనధిగమించి సుఖమయ జీవితాన్ని అమర్చుకోవడంలోనే వుంది గొప్పతనం కష్టాల, నష్టాల ఉక్కు చట్రంలోంచి బయటపడాలి దాని కోసం నువ్వేమన్న కృషీ, ప్రయత్నంచేసేవా? నొవోగ్రాడ్ వోలిన్ స్కీవద్ద ఆ రోజున పదిహేడుమార్లు ఎదురు దాడిచేసేం ఎన్నో వ్యతిరేక పరిస్థితుల్లో చివరకు నెగ్గేం అంతకంటె ఎక్కువ కష్టమాయిది రివాల్వరు అవలపెట్టేయి రెండో మనిషికిది తెలియనివ్వకు కష్టంగా వున్నప్పుడే జీవించడం నేర్చుకోవాలి ఇతరులకుపయోగం అయ్యే విధంగా జీవించు "

అతడు లేచి, రోడ్డువెంబడే క్రిందికి దిగేడు ఒక బండివాడు అతనిని ఎక్కించుకొని పట్టణందాకా తీసుకొచ్చేడు పావెల్ అక్కడ బండిదిగి నడక ప్రారంభించేడు దారిలో వార్తాపత్రిక కొన్నాడు ఆ రోజున దెమ్యాన్ బెద్నూక్లబ్‌లో సిటీ పార్టీ కమిటీ మీటింగు జరుగుతుందని దానిలో ఓ వార్త కనపడింది పావెల్ అటుతిరిగేడు అతడారోజున ఇంటికివచ్చే సరికి రాత్రి బాగా పొద్దుపోయింది పార్టీ మీటింగులో అతడుపన్యసించేడు అతని జీవితంలో అదే ఆఖరు బహిరంగసభ వుపన్యాసమవుతుందని అతనికేం తెలుసు?

* * *

అతడు ఇంటికి వచ్చేటప్పటికి తాయా ఇంకా నిద్రపోలేదు పావెల్ చాలా రాత్రివరకూ ఇంటికి రాకపోయేసరికి అమె మనస్సు పరిపరివిధాలుపోయింది ఏమయిపోయేడో అనుకుంది ఎప్పుడూ ఉత్సాహంతో దీపించే అతనికళ్ళు ఆరోజు వుదయం ఎందుచేతనో విచారంగా వున్నాయి అతడు తనస్థితి ఇదియని ఎప్పుడూ, ఎవరితోనూ చెప్పడు కాని, ఆ రోజున అతని చూపుచూసేక ఏదో చాలాబాధలో వున్నాడనిపించింది

తల్లిగదిలో గడియారం రెండుగంటలు కొట్టింది మరికాసేపటికి వీధిగేట్ చప్పుడయింది గౌను తొడుక్కుంటూనే అమె తలుపు తీయడానికి వెళ్ళింది లోలా తనగదిలో నిద్రపోతూ, ఏదో పలవరిస్తుంది

పావెల్ చావడిలోకి రావడంతో తాయా మనస్సు తేలికపడింది

"ఏమయ్యేరో అని కొట్టుమిట్టాడిపోతున్నా"

"ప్రాణం వున్నంత వరకూ నాకేం భయంలేదు తాయా! లోలా నిద్రపోతుందా? ఈవేళ ఎందుచేతనో నిద్రరావడంలేదు నీతోటి మాట్లాడాలి లోలా లేస్తుందేమో నీగదికి వెడదామా?"

తాయా సందేహించింది అప్పటికి బాగా రాత్రి అయిపోయింది అవ్వేళప్పుడు అతడిని గదిలోకి రానివ్వడం బాగుంటుందా? అమ్మ ఏమంటుందో? కాని ఇతడేమనుకొంటాడో ఏం చెప్తాడబ్బా! అనుకుంటూనే ఆమె తనగదిలోకి దారితీసింది గదిలోని మసక వెలుతురులో అతడామెకు ఎదురుగా, చాలా దగ్గరగా కూర్చున్నాడు "తాయా! నే చెప్పవలసింది మనజీవితం ఒక్కొక్కప్పుడు తమషా పల్టీలు కొడుతుంటుంది వాటిని గురించి ఆలోచించడం కూడా ఆశ్చర్యమనిపిస్తుంది గడిచినకొద్ది రోజులుగా నా మనస్సు బాగుండలేదు ఇలా ఎంతకాలం బ్రతకడమో అర్థం కావడంలేదు నా జీవితంలో ఇంత నిరాశ ఎప్పుడూ ఎరగను ఈవేళ నాలోనేనే 'రాజకీయ కమిటీ' సమావేశం జరిపించేను ఎంతో ప్రధానమైన తీర్మానం చేసుకొన్నా అదేమిటో చెప్తాను విను ఆశ్చర్యపడొద్దు"

గడచిన కొద్దినెలలుగా తానుపడుతున్న బాధనీ, ఆరోజున పార్కులో తన మనస్సులో పడ్డ మధననూ అతడామెకు చెప్పేడు

"ఇదీ నా స్థితి ఇంక ఆ ప్రధాన విషయం ఏమిటో చెప్తావిను మీ కుటుంబంలో తుఫాను ఇప్పుడే ప్రారంభమవుతుంది ఇక్కడినుంచి వెళ్ళిపోదాం వీలయినంత దూరం వెళ్ళిపోదాం మన జీవితాన్ని సరికొత్తగా ప్రారంభిద్దాం ఒకమారు ఒక నిర్ణయం చేసుకొన్నాక దానిని తుదముట్టసాగించే స్వభావం నాది నీదీనాదీ జీవితాలు ఇప్పటిమట్టుకు సుఖంగా లేకపోవచ్చు కాని వాటికి జీవం పోస్తానులే నేచెప్పింది అర్థం అయిందా? నా జీవిత సహచరివిగా, నాభార్యగా వుండటానికి అంగీకరిస్తావా?"

అతని మాటలను శ్రద్ధగా వింటూ కూర్చున్న తాయ్యా ఆ చివరి మాటలు విని వులికిపడింది

"నువ్వు ఇప్పటికిప్పుడే సమాధానం ఇవ్వాలనడం లేదు ఆలోచించు బాగా ఇలాంటి విషయాలలో ఇంతమోటుగా వ్యవహరిస్తున్నానని నీకు ఆశ్చర్యం అనిపించవచ్చు కాని, నీకూ నాకూ 'కోర్టింగూ' వగైరా అభినయాలనవసరం నా చేయి అందిస్తున్నా దానిని అందుకొనడం వల్ల విచారించవలసిన పరిస్థితి కలగనివ్వను మనిద్దరం ఒకరికొకరం బాగా వుపయోగపడగలం నేననుకుంటున్నదీ, నిర్ణయించుకొన్నదీ యిది, నువ్వు నిజమైన బోల్షివిక్కువయ్యే వరకూ మన ఈ సంబంధం అమలులో వుంటుంది నిన్ను బోల్షివిక్కును చెయ్యలేకపోతే నేను ఒక పైసాకు కూడా కొరగాననవచ్చు ఆ రోజువరకూ మనం

కలిసివుందాం  పెద్దదానివయ్యేక నిన్నీ బంధనాలనుంచి విముక్తి చేస్తా  అప్పటికెలా వుంటుందో, ఏమో  నేను పూర్తిగా పనికిరాకుండానే పోవచ్చు  అటువంటి పరిస్థితే ఏర్పడితే నాకు కట్టుబడి వుండనక్కర్లేదు "

అతడు కొద్దినిముషాల కాలం నిశ్శబ్దంగా కూర్చుని మళ్ళీ ప్రారంభించేడు

"సరే  ప్రస్తుతానికి లేద్దాం "

అతడామె చేతిని పట్టుకొని కొద్దిసేపు మాట్లాడకుండా నిలబడిపోయేడు  ఆమె అంగీకరించినట్లే భావించేడు

"నన్నెప్పుడూ వదలిపోవని ప్రతిజ్ఞ చేస్తావా?"

"మాట తప్ప నేనివ్వగలది ఏముంది, తాయా? నావంటివాళ్ళు తమ మిత్రులకి ద్రోహం తలపెట్టరని నమ్మ     వాళ్ళుకూడా నన్ను ద్రోహం చెయ్యరనే అనుకుంటాను "

"ఇంత హఠాత్తుగా ఇప్పుడే నీకు సమాధానం ఇవ్వలేను "

"పావెల్ లేచేడు "

"తెల్లవారిపోవచ్చింది  వెళ్ళిపడుకో "

అతడు తన గదిలోకి వెళ్ళేడు  బట్టలు కూడా మార్చుకోకుండా అలాగే మంచం మీద వొరిగేడు  పడుకున్న మరుక్షణంలో నిద్రపట్టింది

* * *

పావెల్ గదిలో కిటికీ ప్రక్కగావేసిన టేబిల్ నిండా పుస్తకాలు పేరుకుపోయేయి నగరపార్టీ లైబ్రరీ నుంచి తెచ్చుకొన్న పుస్తకాలు పత్రికలు, నోట్ బుక్కులు బొత్తులు బొత్తులుగా పేరుకున్నాయి  ఒక మంచం, రెండుకుర్చీలు, తాయాగదికి అతనిగదికీ మధ్యనున్న ద్వారాన్ని కప్పుతున్న పెద్ద చైనాపటం  అంతే ఆ గదిలోవున్న సామాన్లు  స్థానిక పార్టీ కమిటీవారు పావెల్‌కు పుస్తకాలు, పత్రికలు కావలసినవన్నీ పంపుతామన్నారు  పట్టణంలో పెద్ద పబ్లిక్ లైబ్రరీవుంది  దాని మేనేజరుతో చెప్పి పావెల్‌కు ఏ పుస్తకం కావలసినా పంపమన్నారు ఇంక ఏకపార్శికే  తెల్లవారింది మొదలు రాత్రి ఎంతో వేళయ్యే వరకూ అతడు చదువుతూ, వ్రాస్తూ కూర్చోడం చూస్తుంటే లోలాకు ఎంతో ఆశ్చర్యంగా వుంది  భోజనానికి ఏంలేచేవాడో, మిగిలిన కాలం అంతా చదువుతూనేవుండేవాడు  సాయంకాలంపూట అక్క చెల్లెళ్ళనిద్దర్నీ కూర్చోబెట్టుకొని తాను చదివినదంతా వాళ్ళకి చెప్పేవాడు

అర్ధరాత్రి దాటేక ఘుసలికుత్సుమ్ ఎప్పుడన్న వాకిట్లోకివస్తే పావెల్ కిటికి తలుపుల్లోంచి వెలుతురు రేఖలు కనబడేవి, మునివేళ్ళమీద  అటువెళ్ళేవాడు  తలుపు చెక్కల సందుల్లోంచిచూస్తే డ్రాయరువద్ద, దీపంప్రక్క పుస్తకం మీద వొరిగివున్న తల కనబడేది ముసలివాడు గొణుగుడు ప్రారంభించేవాడు

"పెద్ద మనిషైనవాడు ఈవేళప్పుడు నిద్రపోతాడేగాని ఇలా చమురు ఖర్చు చేయడు తానే ఇంటిపెద్దనన్నట్లుందే వీడి వ్యవహారం వీడొచ్చినప్పటినుంచి ఆడపిల్లలిద్దరూ చెప్పినమాట వినకుండా అయ్యేరు "

అతడు గొణుక్కుంటూ తనగదిలోకి పోయేవాడు

ఎనిమిదేళ్ళకి ఈనాడు పావెల్‌కు కావలసినంత తీరుబడి దొరికింది ఏ బాధ్యతా నెత్తిమీద లేదు తనకు దొరికిన వ్యవధానాన్ని అతడు చదువుకు వినియోగించేడు రోజుకి పద్దెనిమిదిగంటలు చదివేడు అతని ఆరోగ్యం అంత పరిశ్రమను భరించగలదా అంటే చెప్పడం కష్టం

ఒక రోజున తాయా మామూలుగా అన్నట్లే చెప్పినమాట పరిస్థితులను పూర్తిగా మార్చేసింది

"మన గదుల మధ్యనున్న తలుపుకి అడ్డంగా డ్రాయరుంటే తీసేసేను ఎప్పుడైనా ఏదన్నా మాట్లాడవలసివుంటే సరాసరి వచ్చేసెయ్యి లోలా గదిగుండా రానక్కర్లేదు "

పావెల్‌కు ఎంతో వుత్సాహం కలిగింది తాయా సంతోషంతో చిరునవ్వు నవ్వింది ఉభయుల మధ్యా బంధుత్వము స్థిరపడింది

* * *

కిటికీ తలుపుచెక్కల సందుల్లోంచి వెలుతురింక కనబడ్డంలేదు కూతురు కళ్ళల్లో దాచినా దాగని ఆనందరేఖల్ని తల్లి గమనించింది రాత్రులు నిద్రపోవడం లేదని కళ్ళక్రింద ఏర్పడిన నల్లనినీడలు చెపుతున్నాయి ఆమె పాటలూ, గైటర్ వాద్యధ్వనులా ఆ చిన్నయింట్లో తరుచుగా వినబడుతున్నాయి కాని, తాయా పరిపూర్ణంగా ఆనందిస్తుందనడానికి వీలులేదు దొంగచాటు కాపురానికి స్త్రీతత్వం తిరుగుబాటుచేస్తుంది చిన్న చప్పుడైతే తల్లి వస్తుందేమోనని భయపడుతుంటుంది తలుపు గడియ పెట్టుకొంటున్నావేం అని అడిగితే ఏం చెప్పడం? ఆమెకదే పెద్దబాధగా వుంది పావెల్ ఆమె భయాలు పోగొట్టడానికి చాలా ప్రయత్నించేడు

"ఎందుకంత! భయం? ఎవళ్ళేమనుకోవడానికి ఏముంది? మనిద్దరం దంపతులం మనగదిలోకి ఎవ్వడికీ రావడానికి వీలులేదు "

ఆ మాటలతో సంతృప్తి పడి తాయా అతని రొమ్ముపై తలపెట్టుకొని కౌగలించుకొని పడుకొనేది ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసక్రమాన్ని వింటూ, తాను కదిలితే ఆమెకెక్కడ నిద్రాభంగం అవుతుందోనన్నట్లు అతడు కదల మెదలకుండా అలాగే వుండేవాడు

తాయా కళ్ళల్లో ఆనందరేఖల వెనకనున్న కారణాన్ని మొదట గమనించినది లోలా ఆ రోజు నుంచి అక్కచెల్లెళ్ళ మధ్య దూరం ఏర్పడింది త్వరలోనే తల్లీ గ్రహించింది ఆమెకు చాలాకష్టం కలిగింది కోర్చాగిన్ ఇలాంటిపని చేస్తాడా అనిపించింది

"అతనికిది తగిన పెళ్ళాంకాదు చివరికీ సంబంధం ఎలా పరిణమిస్తుందో" అని ఆమె లోలా వద్ద భయం ప్రకటించింది

ప్రచార కార్యక్రమం వప్పచెప్పవలసిందని వేధించగా పార్టీకమిటీ పావెల్‌కు అధ్యయన తరగతులు నడపమని వప్పజెప్పింది ఈ యువకులకు విద్యావిజ్ఞానాలు కలిగించడంలో అతని రోజులు గడిచిపోతున్నాయి

మళ్ళీ చుక్కానిపట్టు దొరికింది అతని జీవిత నౌక దారినపడింది మధ్యలో మునిగిపోతుందేమో ననిపించేటంతగా వరిగింది కాని ఇప్పుడాదశ దాటింది చదువు కోవడం తద్వారా కార్యరంగంలో కురకడం అనే ఆశ సఫలం అయ్యే లక్షణాలు కనబడ్డాయి

కాని బ్రతుకు అతని బాటలో ముళ్ళకంచెల్నే నాటుతుంది ఒక్కొక్క ఆటంకం అతని గమ్యాన్ని దూరంచేస్తుంది

తాయా తమ్ముడు జార్జి ఒకరోజున ఉన్నట్లుండి లెనిన్ గ్రాడ్ నుంచి భార్యను వెంటబెట్టుకొని వూడిపడ్డాడు అతని భార్య తండ్రి ఆ వూళ్లోనే ఒక బారిష్టరు అత్తవారింటనే మకాంపెట్టి అతడు డబ్బుకోసం తల్లిని వేధించడం మొదలుపెట్టేడు

కుత్సుమ్ కుటుంబంలో అదివరకేవున్న పేచీలు జార్జి రాకతో మరీ వక్రించేయి అతడు వస్తూనే తండ్రి పక్షం వహించేడు అతని మామగారి కుటుంబం వాళ్ళకి సోవియట్ ప్రభుత్వం యెడ అయిష్టం వాళ్ళతో కలిసి కోర్చాగిన్‌ను ఇంటినుంచి తరిమెయ్యడానికి కుట్రలు ప్రారంభించేడు

జార్జి వచ్చిన మరో రెండు వారాలకి లోలాకు మరోవూళ్ళో ఏదో ఉద్యోగం దొరికింది పిల్లవాడినీ, తల్లినీ తీసుకుని ఆమె వెళ్ళిపోయింది తర్వాత పావెల్, భార్యతో కలిసి దూరంగా వున్న మరో సముద్రతీర నగరానికి వెళ్ళిపోయేడు

* * *

ఆర్టెమ్‌కు తమ్ముడి దగ్గరనుంచి ఉత్తరాలు తరుచుగా వస్తూండవు ఏదో ఎన్నో నెలలకో పుత్తరం సిటీ సోవియట్ టేబిల్ మీద అతనిపేరుతో ప్రత్యక్షం అయినప్పుడు పరిచితమైన ఆ వ్రాత చూడగానే గుర్తుపట్టేస్తాడు అమితమైన ఆనందం పొందుతాడు

ఈ వేళ అటువంటి ఉత్తరం అతని చేతులకు వచ్చింది

"పావెల్‌ది వాడిక్కడుంటే ఎంత బాగుండేది? ఎంత సాయంగావుండే వాడు!" అనుకొన్నాడు

"ఆర్టెమ్, ఈ మధ్య నాకు సందర్భపడినవన్నీ వ్రాయాలని కూర్చున్నాను అలాంటివి నీకు తప్ప మరెవరికి చెప్పుకోను నా సంగతి నువ్వెరుగుదువు నన్ను అర్థం చేసుకుంటావు అందుకే నీకు వ్రాస్తున్నా

"నా ఆరోగ్యం అంతకంతకి చెడుతుంది ఒకదెబ్బ నుంచి తేరుకుని నిలబడే సరికి మరోదెబ్బ అది మొదటి దానికన్న భయంకరంగా తగులుతుంది నేను దాని ముందర నిలబడలేకున్నా మొదట నా ఎడమచెయ్యి పడిపోయింది అది చాలదన్నట్లు ఇప్పుడు కాళ్ళకి వచ్చింది నా గదిలో అతికష్టం మీద అటూ యిటూ నడుస్తున్నా తప్ప మరో చోటికి పోవడంలేదు ఇప్పుడు అదీ కష్టం అయింది మంచం మీది నుంచి ముందుకు పోలేకున్నాను ఇంకా బాధలున్నాయనిపిస్తుంది రేపెలావుంటుందో నాకే తెలియదు

"ఇప్పుడు ఇల్లువదలి బయట పాదచలనం చేయడంలేదు నా కిటికీలోంచి చూస్తే సముద్రం ఎదురుగా కనిపిస్తుంటుంది నేను చూస్తున్న ప్రపంచం అంతా అంతే శరీరం చెప్పినమాట విననిస్థితి ఏర్పడితే అంతకన్న దౌర్భాగ్యం వేరుండదు అందులోనూ మహా తుఫానులో తోసుకుని ముందుకుపోతున్న నీవంటి యోధుల మధ్య జీవించాలని కలలుగనే బోల్షివిక్కుకి అది మరీ దుర్భరం

"ఇప్పటికీ అగ్రశ్రేణిలో నిలబడగలననీ, అందరితోపాటు ఈ పోరాటంలో పాల్గొనగలననీ ఆశచావలేదు ఆ ఆశ పోగొట్టుకోవడం న్యాయం కూడా కాదు పదేళ్ళుగా కామ్‌సోమాల్ పార్టీ నాకు పోరాట పద్ధతులు నేర్పేయి "బోల్షివిక్కులు సాధించలేనిది లేదు" అన్నారు నాయకులు ఆ మాట నాకెందుకు వర్తించదు?

"ఇప్పుడైతే నా కాలం అంతా చదువుకోవడంలోనే గడచిపోతుంది పుస్తకాలు తెగచదువుతున్నా అర్టెమ్! చదివినంత వరకు బాగానే చదివేను ప్రాచీన గ్రంథాలన్నీ చదివేను కమ్యూనిస్టు యూనివర్శిటీ నడుపుతున్న పోస్టల్ పాఠాలతో మొదటి సంవత్సరం పరీక్షలలో పాసయ్యేను సాయంకాలాలప్పుడు కమ్యూనిస్టు యువకులకు అధ్యయన తరగతి ఒకటి నడుపుతున్నాను ఈ యువకుల ద్వారానే పార్టీ కార్యక్రమాలతో సంబంధం పెట్టుకుంటున్నా సరే తాయా ఒకామె వుంది ఆమెకు రాజకీయాలూ, ప్రాపంచిక విషయాలు నేర్పడానికి నా శక్తి యావత్తూ వుపయోగిస్తున్నా ఆమె నన్ను ఎంతో ప్రేమగా కాపాడుకొస్తుంది మేమిద్దరం మంచి స్నేహంగా వుంటున్నాం మా యింట్లో పెద్ద ఖర్చులేం లేవు నాకు ముప్పయి రెండు రూబుళ్ళు పెన్షన్ వస్తుంది తాయా కొంత సంపాదిస్తుంది రెండూ కలిపితే మా జీవితం బాగానే వెళ్లిపోతుంది పార్టీలోకి నేనెలావచ్చేనో, తాయా కూడా అలాగే వస్తుంది కొంత కాలం ఎవరింట్లోనో పనిమనిషిగా చేసింది ఇప్పుడు ఒక ప్రభుత్వ హోటల్‌లో పళ్ళేలు కడిగేపనికి కుదిరింది ఈ వూళ్ళో పరిశ్రమలు పెద్దవేం లేవు

"మొన్ననే మహిళా సంఘం ప్రతినిధిగా ఎన్నుకున్నారు అధికార పత్రం చూసుకొని ఎంత సంబరపడిందని? ఆవిడ విషయంలో అది వట్టి కాగితం ముక్క కాదు ఆమె ఒక కొత్త మనిషే అయిపోయింది ఆమె అభివృద్ధికి నేను చెయ్యగలదంతా చేస్తున్నాను ఏదన్నా పెద్ద ఫ్యాక్టరీలో ఆమెకు పని ఇప్పించాలి అంత మంది కార్మికులలో ఒకర్తెగా ఆమె రాజకీయాలలో పరిపక్వం కాగలుగుతుంది

తాయా తల్లి ఇక్కడికి రెండు పర్యాయాలు వచ్చింది ఆమె తనకు తెలియకుండానే కూతుర్ని వెనుకటి జీవిత పద్ధతులవేపు లాగాలని ప్రయత్నించింది తను బ్రతికిన పాడు బ్రతుకే కూతురూ బ్రతకాలనడం మంచిదికాదని అల్బినాకు నచ్చచెప్పడానికి ప్రయత్నించేను కాని, దాని వలన ఫలితంలేదు చివరకు ఆమెతో పేచీ తప్పదని అనిపిస్తుంది నమస్తే

"పావెల్".

* * *

పాత మాత్సెస్తాలో అయిదోనెంబరు శానిటోరియం ఒక పెద్దకొండ మీద కట్టేరు ఈ శానిటోరియం మూడంతస్థుల భవనం దానిచుట్టూ దట్టమైన అడవి దానిగుండా సముద్రంకంటే ఏటవాలుగా వున్న రోడ్డు శానిటోరియం చుట్టూ వేడినీటి వూటలు, కిటికీతలుపులు తీస్తే నీటివూటల మీది నుంచి గంధకపువాసన గుప్పునకొడుతుంది గదిలో పావెల్ కోర్చాగిన్ ఒక్కడే వున్నాడు రేపు మరో ఇద్దరు రోగులు వస్తారన్నారు గదిబయట అడుగులు చప్పుడు వినిపించింది ఏదో పరిచితమైన కంఠం కూడా చాలా మంది మాట్లాడుతున్నారు క్రమంగా గుర్తు తెలిసింది "లెదెనేవ్ ఇన్నోకెంటీ పావ్‌లోవిచ్ అతడే "

పావెల్ తన మిత్రుణ్ణి పేరుపెట్టి పిలిచేడు మరుక్షణంలో ఎవరో పిలుస్తున్నారంటూ లెదెనేవ్ గదిలో అడుగుపెట్టేడు మంచం పట్టెమీద కూర్చుని మహా సంతోషం ప్రకటించేడు

"కోర్చాగిన్ ఇంకా దిట్టంగానే వున్నాడన్నమాట బాగుంది ఏమిటయ్యా కబుర్లు ఇదిగో ఇంతే ఇక మంచం దిగబోనని మాత్రం చెప్పకు అదేం లాభంలేదు నా సంగతేమయిందో చూడు నన్ను కూడా గూట్లోకెక్కించెయ్యాలని డాక్టర్లు ఎంతో ప్రయత్నించేరు కాని వాళ్ళతరమా ?"

లెదెనేవ్ పకపక నవ్వేడు

కాని ఆ నవ్వు వెనక విచారం, దు ఖం ఇమిడి వున్నాయని గ్రహించడం పావెల్‌కు కష్టం కాలేదు

రెండు గంటలసేపు ఇద్దరూ కబుర్లు చెప్పుకున్నారు మాస్కో వార్తలన్నీ లెదెనేవ్ ఏకరువు పెట్టేడు సమిష్టి క్షేత్రాన్ని నిర్మించాలనీ, గ్రామ జీవితాన్ని నూతన పద్ధతులలో తీర్చిదిద్దాలనీ పార్టీ నిర్ణయించినట్లు ఆయనే చెప్పేడు ఆ వార్తలు పావెల్‌ను ఎంతో ఉత్సాహపరిచేయి

లెదెనేవ్ ఒక్కమారు నుదురు తుడుచుకొని సన్నగా అన్నాడు

"అదంతా అలా వుంచు నీ సంగతేమిటి ?"

వారు విడిపోయిన తర్వాత జరిగిన ఘటనలన్నింటినీ పావెల్ క్లుప్తంగా మిత్రుడికి చెప్పేడు

* * *

డాబామీద చెట్ల నీడలో ఒక బల్లచుట్టూ శానిటోరియంలోని రోగులంతా చేరి కూర్చున్నారు వాళ్ళల్లో ఒకడు ప్రావ్దా చదువుతున్నాడు అతని నల్లనికోటూ, మాసినలిగిన టోపీ, మాసినగడ్డమూ, గుంటలు పట్టివున్న నీలికళ్ళూ ఆ ఆకారం అంతా అతడు చెయ్యితిరిగిన గనిపనివాడని తోపింపచేస్తుంటుంది క్రిషన్ చెర్నోకోజోవ్ గనుల్లో పనిమాని పన్నెండేళ్ళయింది

ప్రాంతీయ పార్టీ బ్యూరోలో చెర్నోకోజోవ్ సభ్యుడు ప్రధానమైన ప్రభుత్వోద్యోగంలో వున్నాడు ఏదో జబ్బు అతనిని తినేస్తూంది కాలుకుళ్ళింది ఇక్కడికి ఆరు నెలల్ నుంచి ఒకట్లే బాధ మంచం దిగడంలేదు

ఆయనకెదురుగా ఏదో ఆలోచనలోపడి సిగరెట్టును వూదేస్తూకూచుంది జిగారేవా ఆమె పూర్తిపేరు అలెగ్జాంద్రా అలెగ్జియేవ్నా జిగారేవా ఆవిడ వయస్సు ముప్పయ్యేడేళ్ళు తన పద్దెనిమిదో యేటనే పార్టీలో చేరింది

అక్కడున్న వారిలో మరొకతనిపేరు పాన్‌కోవ్ అతడు తలవంచుకొని ఒక జర్మన్ పత్రిక చూచుకుంటున్నాడు మధ్య మధ్య తలెత్తి కళ్ళజోడు సవరించుకుంటున్నాడు ముప్పయేళ్ళవాడు, వస్తాదులావుంటాడు అటువంటి వాడికి కాలు ఈచుకుపోయింది మంచి వ్రాయసకాడు పత్రికా సంపాదకుడు

పావెల్ కూర్చున్న కుర్చీవేపు తల ఎగరవేస్తూ జిగారేవా చెర్నోకోజోవ్‌ను ప్రశ్నించింది

"నీ గదిలో వుంటున్నది ఆయన అన్నమాట!"

పేపరు చదువుకుంటున్నవాడల్లా చెర్నోకోజోవ్ తలెత్తి చూపేడు అతని ముఖం ప్రపుల్లమయింది

"అవును కోర్చాగిన్ అతడే షఉరా నువ్వుతప్పకుండా అతనితో పరిచయం పెట్టుకోవాలి పాపం, జబ్బు పడిపోయాడు కాని, ఎంతో సాయపడేవాడు కామ్‌సోమాల్ జనంలో మొదటి తరానికి చెందిన ఘటికుడు అతనికి సాయపడాలనే నిర్ణయానికి వచ్చేను మనం కొంచెం చేయందిస్తే అతడింకా పనిచేస్తాడు "

చెర్నోకోజోవ్ మాటలు పావెల్ చెవినిపడ్డాయి

"జబ్బేమిటి ?"

"అంతర్యుద్ధ ఫలితం వెన్నెముకకు సంబందించిన జబ్బట ఇక్కడి డాక్టరుతో మాట్లాడేను పక్షవాతం శరీరానికంతకూ వ్యాపించే ప్రమాదం వుందన్నాడు "

"నేను పోయి తీసుకొస్తావుండు" అని జిగారేవా బయలుదేరింది

అది మొదలుకొని వారిద్దరికి కూడ స్నేహం కలిసింది జిగారేవా, చెర్నోకో జోవ్‌లు తన జీవితాంతం ఎంతో సన్నిహితులుగా వుంటారనీ, జబ్బుపడి కదలలేని దశలో ప్రాపుగానుంటారనీ కోర్చాగిన్ ఆ క్షణంలో ఎరుగునా?

* * *

జీవన ప్రవంతి యధాప్రకారం దొర్లిపోతుంది తాయా పనిచేస్తుంది పావెల్ చదువుకొంటున్నాడు మళ్ళీ అధ్యయన తరగతులు ప్రారంభిద్దామనుకొన్నాడు కాని ఇంతలో మరో వడిచుట్టు వచ్చింది రెండుకాళ్ళూ పడిపోయేయి ఒక్క కుడిచెయ్యి మాత్రమే అతని స్వాధీనంలో వుంది పళ్ళుబిగించి లేవడానికి మహా ప్రయత్నం చేసేడు కాని సాధ్యం కాలేదు ఇంక కదలలేనని గ్రహించేడు అతనికి సహాయం చేయలేకపోతున్నానేయన్న బాధను పైకి కనబడకుండా తాయా దాచుకొంటుంది పావెల్ క్షమార్పణ కోరుతున్నట్లు చిరునవ్వుతో పలకరించేడు

"తాయా ! మనిద్దరం ఇంక విడిపోదాం మన ఏర్పాట్లలో ఈ విధంగా అయిపోతానేమోననే ఆలోచనరాలేదు ఆ విషయంలో ఏం చెయ్యాలో ఈవేళ కూర్చుని ఆలోచిస్తా "

ఆమె అతనినింక మాట్లాడనివ్వలేదు అతని గుండెల మీద తలపెట్టుకొని వెక్కివెక్కి ఏడ్చింది

తన తమ్ముని నూతన పరిస్థితి వార్త తెలియగానే అర్టెమ్ తల్లికి వ్రాసేడు మేరియా యాకోవ్‌లేవ్నా ఎక్కడి పని అక్కడ వదిలేసి వెంటనే కొడుకు దగ్గరికెళ్ళింది ముగ్గురూ కలిసి వుంటున్నారు మొట్టమొదటి నుంచీ ముసలితల్లీ, కోడలూ అరమరికలు లేకుండా సఖ్యంగానే వున్నారు

తాయా సిటీ సోవియట్‌లోకి ఎన్నికయింది ఆ వార్తనెంతో వుత్సాహంతో వచ్చి చెప్పింది ఆ రోజు మొదలుకొని పావెల్‌కు ఆమె కనబడడమే తగ్గిపోయింది పగలంతా శానిటోరియంలోని వంటశాలలో పనిచేసేది పళ్ళేలు కడిగే పనికి అక్కడ కుదురుకుంది అక్కడి పనికాగానే తిన్నగా సోవియట్‌కు వెళ్ళేది తిరిగి వచ్చేసరికి ఎంతో రాత్రయ్యేది బాగా అలసిపోయివుండేది కాని, అక్కడ పనిలో కలిగిన అనుభవాలు ఆమెనెంతో వుత్సాహపరిచేవి ఇంతలో పావెల్ మీద మరో ఆపద వచ్చిపడింది దురదృష్టం అతన్ని మరో దెబ్బతీసింది మొదట కుడికన్నులో మంటపోటు ప్రారంభమైంది త్వరలోనే అది ఎడమకన్నుకు కూడా పాకింది కళ్ళు పొరలు వేసినట్లయ్యేవి ఏమీ కనబడ్డంలేదు గుడ్డితనం ఎంత భయంకరమో పావెల్‌కు మొట్ట మొదటి మారుగా అర్థమయింది

ఈ కష్టదినాలలోనే ఒక రోజున తాయా మహోత్సాహంతో ఇంటికి వచ్చింది

"పాఫ్లూసా ! నన్ను పార్టీలో కేండిడేటు సభ్యురాలినిగా తీసుక [illegible] "

ఒకమారు వచ్చి తనను చూడవలసిందని కోరుతూ ఆ మరునాడే పావెల్ జిల్లా పార్టీ కమిటీ కార్యదర్శికి జాబు వ్రాసేడు

ఆ సాయం కాలమే బురదకొట్టుకొని వున్న కారొకటి గుమ్మంలో ఆగింది మరుక్షణంలో వాల్మర్ గదిలో అడుగుపెట్టేడు అతడు నడివయసువాడు పెద్ద దుబ్బుగడ్డం వస్తూనే పావెల్‌తో కరచాలనం చేసేడు

"ఎలా వుంది ? నీ పద్ధతేం బాగులేదుసుమీ, ఈ పాటికి మంచం వొదులు ఏదో వూరుకి పంపుతాం ఏమంటావు? అంటూ నవ్వేడు

తాను వెళ్ళవలసిన మీటింగు మాటకూడా మరచి అతడు రెండుగంటల కాలం అక్కడే కూర్చుండి కబుర్లు చెప్పేడు తాను చెయ్యగలదే ఏదోపని ఇవ్వమంటూ పావెల్ ప్రార్థిస్తుంటే ఏం చెయ్యడానికీ తోచక గదిలో అటూ ఇటూ పచారు ప్రారంభించేడు

"అధ్యయన తరగతుల మాట ఎత్తకు ఎంతకాలం విశ్రాంతి తీసుకో నీ కళ్ళ సంగతి చూస్తాం ఏమన్నా కుదిరే అవకాశం వుందేమో, ప్రయత్నిద్దాం మాస్కో వెళ్ళి ఎవరినన్నా స్పెషలిస్టును చూస్తే? ఆలోచించు "

మాట మధ్యలోనే పావెల్ అడ్డంవచ్చేడు

"కామ్రేడ్ వాల్మర్! జనం మధ్య వుండాలని నా కోరిక ప్రస్తుత స్థితిలో అది మరీ అవసరం ఒంటరిగా వుండలేను ఏ మాత్రం అనుభవంలేని చిన్న వాళ్ళని నా దగ్గరికి పంపించు పల్లెటూళ్ళలో కుర్రాళ్ళు మరీ అతివాదపోకడలు పోతున్నారు అప్పుడే కమ్యూన్‌లు నిర్మించాలని పూనుకొంటున్నారు కామ్‌సోమాల్స్ సంగతి నీకు తెలుసుగా ? పట్టివుంచే వాళ్ళు లేకపోతే వెనక ఎవరన్నా వున్నదీ, లేనిదీ చూసుకోకుండా తోసుకుపోతారు ఒకప్పుడు నేనూ అలాగే వుండేవాడిని "

పచారు చేస్తున్న వాడల్లా వాల్మర్ గది మధ్యలో నిలబడిపోయేడు.

"నీకీ సంగతి ఎలా తెలిసింది? నా దగ్గరికీవేళే వచ్చిందీవార్త "

పావెల్ చిరునవ్వునవ్వేడు

"నా భార్య చెప్పింది, బహుశా ఆమెను ఎరిగేవుంటావు నిన్ననే ఆమెను పార్టీలోకి తీసుకొన్నారు "

"జ్ఞాపకం వచ్చింది నీ దగ్గరికి లెవ్‌బెర్సెనేవ్ పంపిస్తాం అంతకంటె మంచి కామ్రేడ్‌ని చూడవు నీకు సరిపడే మనిషి. మీరిద్దరూ భేషుగ్గా కలిసిపోతారు హైఫ్రీక్వెన్సీ ట్రాన్స్మిటర్లు మీరిద్దరూ నేనొకప్పుడు ఎలక్ట్రీషియనుగా పనిచేసేనులే దానికి సంబంధించిన మాటలు దొర్లిపోతుంటాయి లెవ్ ఓ రేడియో అమర్చిపెడతాడులే అలాంటి వాటికి అతడు పులి వాళ్ళింట్లో ఇయర్‌ఫోన్లు తగిలించుకొని తెల్లవార్లూ కూర్చుంటూవుంటాను. మా ఆవిడ చివరకు అనుమానపడేటంత వరకు వచ్చింది వేళకానివేళల్లో ఇంటికి రావడంలో వుద్దేశమేమిటని నిలేసింది "

కోర్చాగిన్ చిరునవ్వు నవ్వేడు

"బెర్సెనేవ్ ఎవరు ?"

"మన వకీలు నిజం చెప్పాలంటే నాకు బ్యాలట్ నాట్యం ఎంతపాటి చేతనవునో అతడికి వకాలత్ అంతేచేతనవును ఈ మధ్యదాకా ఒక ముఖ్యమైన వుద్యోగంలో వుండేవాడు 1912 నాటి నుంచీ మన ఉద్యమంలో వున్నాడు విప్లవం నాటి నుంచీ పార్టీ సభ్యుడు ఊపిరితిత్తులు బాగా చెడిపోయేయి ఇక్కడికి వచ్చి విశ్రాంతి తీసుకోవడమా చచ్చిపోవడమా అంతే వచ్చేడు మహా హుషారైనవాడు అతడెప్పుడైనా మరణించినా జిల్లా కమిటీ ఆఫీసుకి కోర్టుకీ మధ్య ఏ రోడ్డుమీదనో మరణించవలసినవాడే

పావెల్ అతని వాక్ప్రవాహాన్ని ఆపేడు

"ఆయన అభిప్రాయం సరైనదే అయిదేళ్ళు మూలబడి బ్రతికేకంటే ఒక్క ఏడాది పనిచేయడం మేలంటాను మనం ఒక్కొక్కప్పుడు మనశక్తి యుక్తుల్ని దుర్వినియోగం చేసేస్తుంటాం అది వీరత్వం అనను చేతగానితనమూ, బాధ్యతారాహిత్యమూ అంటాను నా ఆరోగ్యం గురించి అశ్రద్ధ చేసినందుకు ఇప్పుడు విచారిస్తున్నా అది అంతా అశ్రద్ధేగాని, వీరత్వంకాదు ఆ తెలివి తక్కువ దుస్సాహసానికి పాల్పడి వుండకపోతే ఇంకా కొన్నేళ్ళు పనిచేయగలిగేవాణ్ణే నిజం చెప్పాలంటే అతివాద ధోరణి బాలారిష్టాలలో ఒకటంటాను "

"ఇప్పుడేమన్నా అంటాడు కాని కాస్తవూపిరి చేరితే మళ్ళీ ఆ మాట వొక్కటీ గుర్తుండదు" అనుకొన్నాడు వాల్మర్

మర్నాడు సాయంకాలం లెవ్‌బెర్సెనేవ్ వచ్చేడు పావెలూ అతడూ అర్ధరాత్రి వరకూ కూర్చుని కబుర్లు చెప్పుకొన్నారు ఎన్నేళ్ళ క్రితమో తప్పిపోయిన సోదరుడు మళ్ళీ కనబడినప్పుడు కలిగినంత ఆనందం ఇద్దరికీ కలిగింది

పొద్దుటే కొందరు వచ్చి కోర్చాగిన్ ఇంటికప్పుమీద రేడియో కోసం ఒక తీగ లాగుతున్నారు ఇంట్లో లెవ్ రేడియో సెట్ అమరుస్తూ పావెల్‌తో తన అనుభవాలన్నీ చెప్తున్నాడు పావెల్‌కు కళ్ళులేకపోవడంచేత లెవ్ ఎలావుంటాడో ఎరగడు తాయా అతని ఆకారాన్ని వర్ణించింది మంచి పొడుగైనవాడనీ, రాగిజుట్టూ, నీలికళ్ళూను ఆవేశపరుడు అనీ చెప్పింది, మొదట మాట్లాడినప్పుడు అతని ఆకారాన్ని పావెల్ ఋవగే వూహించుకున్నాడు

చీకటిపడేవేళకి గదిలోని మసకచీకట్లో రేడియో తాలూకు మూడు వాల్వులూ మిలమిలలాడడం ప్రారంభించేయి లెవ్ 'ఇయర్‌ఫోను'లను పావెల్ చేతికిచ్చేడు మొదట ఏవేవో కూతలూ, అరుపులూ ఒకటే గొడవగా వినిపించింది ఓడరేవులోని ట్రాన్స్‌మీటర్లు 'బీప్, బీప్' అంటూ చెవిలో ఒకటే హోరు ఎక్కడో సముద్రం మీద వున్న ఓడవొకటి 'కట్‌కట్, కట్‌కట్' అంటూ వైర్లెస్ సంకేతాల్ని పంపుతుంది నెమ్మదిగా 'బటన్' తిరిగింది ఆ గందరగోళం మధ్యన స్టేషన్‌ను పట్టుకొంది

సన్నగా, స్పష్టంగా మాట వినిపించింది

"మాస్కో రేడియో స్టేషను మాస్కో మాస్కో"

రేడియో సెట్టు చిన్నదే అయినా, రమారమి అరవై స్టేషన్లు దానిమీద వినిపిస్తున్నాయి ప్రపంచంలోని అన్ని ప్రాంతాలూ పావెల్‌కు అందుబాట్లోకి వచ్చేయి అతడికి దూరమైపోయిన ప్రపంచమూ, జీవితమూ 'ఇయర్‌ఫోన్ల' గుండా అతనికి సన్నిహితం అయ్యేయి మరోమాటు జీవితపు నాడి దొరికింది

పావెల్ ముఖంలో కనబడిన దీప్తిని చూసేక, బెర్చెనేవ్ అంత నీరసంలోనూ సంతృప్తి పొందేడు

ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది తాయా నిద్రలో ఏదో కలవరిస్తుంది ఈ మధ్య ఆమె అతనికి కనబడడమే అరుదయింది నీరసంగా, చలికి వణికిపోతూ ఎప్పుడో ఓ రాత్రివేళ ఇంటికి వస్తుంది అంతకంతకి ఆమెకు పని ఎక్కువవుతుంది ఖాళీ రోజంటూ ఉండడమే లేదు ఆ విషయం మీదనో ఓ రోజున బెర్చెనేవ్ అన్నమాటలాతనికి జ్ఞాపకం వచ్చేయి

"భార్యాభర్తలిద్దరూ పార్టీ సభ్యులే అయితే వాళ్ళు ఒకరినొకరు కనబడ్డం కూడా వుండదు కాని దాని వలన రెండు ఉపయోగాలున్నాయి ఒకరిమీద ఒకరికి మోజు తగ్గదు దెబ్బలాడుకునేందుకు వ్యవధి వుండదు "

అతడేం అభ్యంతరం చెప్తాడు? అంతే జరిగేది తాయా సాయంకాలం ఇంటికొచ్చి తనతోనే కూర్చున్న రోజులున్నాయి ఆ రోజుల్లో వారిద్దరి మధ్యా ఈనాడున్నంత ఆదరమూ, అభిమానమూ లేవు ఆనాడామె అతని భార్య సహధర్మిణి కాని, ఈ వేళ ఆమె అతని శిష్యురాలూ, పార్టీ కామ్రేడూను "

తాయా రాజకీయంగా అభివృద్ధి పొందిన కొలదీ ఆమె తనతో గడిపే ఘడియలు తగ్గిపోతాయి తప్పదు అనుకొన్నాడు

మళ్ళీ అతనికి అధ్యయన తరగతి నొకదానిని వప్పచెప్పేరు మళ్ళీ యువకులు రాకపోకలు, మాటలు, పాటలు, చర్చలతో ఆ ఇల్లు సందడితో ఉంటుంది వాళ్ళతో కాలం గడుపుతూంటే పావెల్‌లో నూతనోత్సాహం పుట్టుకువస్తుంది

వాళ్ళు లేని సమయంలో అతడు రేడియో వింటూ ఉంటాడు భోజనం వేళ 'ఇయర్‌ఫోన్'లు తీయించడం అతని తల్లికి ఇంచుమించు అసాధ్యంగా వుంటుంది

కళ్ళులేని లోపాన్ని రేడియో తీర్చింది ఏదో తెలుసుకోవాలనీ, వినాలనీ, నేర్చుకోవాలనీ అతనికొకటే ఆశ ఆ ఆశతోనే అతడు తన శరీర కష్టాలను మరవ గలుగుతున్నాడు కళ్ళ బాధ, కాళ్ళబాధ ఏదీ కనబడ్డం లేదు

పావెల్ తర్వాతితరం కామ్‌సోమాల్స్ మాగ్నిటోగ్రోస్క్రాయ్‌లో సాధించిన విజయాల వార్తలు రేడియో వినిపించినప్పుడు అతడెంతో ఆనందించేడు

మంచుతుఫానులు, శరీరాన్ని బిగతీసేసే ఉరల్ పర్వతాల చలి ఎలా ఉంటాయో మనస్సులోనే వూహించుకొన్నాడు హోరున గాలి విసురుతుంటే, మంచుతుంపులు సుడులు తిరుగుతుంటే ఆరుబయట పెద్ద పెద్ద ఫ్యాక్టరీ బిల్డింగుల కప్పుల మీద, ఆర్కులైట్ల వెలుతురులో పనిచేస్తున్న యువ కమ్యూనిస్టులు అతని కళ్ళముందు మెదిలేరు ఆ కర్మాగారం, యంత్రాలూ మంచుతుఫానులో పాడైపోతుండేందుకు వాళ్ళు అంతకష్టానికీ సిద్ధపడ్డారు వాళ్లంతా రెండో తరానికి చెందిన కామ్సోమాల్స్, వారితో పోల్చిచూస్తే తామంతా ఆ అడవిలో రైలుమార్గం వేయడానికై పడ్డకష్టం ఒక కష్టమా అనిపించింది దేశం, దేశంతోపాటు ప్రజ ఎంత అభివృద్ధి పొందేరు?

ద్నీపర్ నదిలో? ఉక్కు చట్రాన్ని విరగతోసుకొని నీరు మనుష్యుల్నీ, యంత్రాల్నీ విసరిపారేసింది ఆ గండి పూడ్చడానికి కామ్సోమాల్ యువకుల్ని పిలిపించేరు ఉరికించేరు రెండు రోజులు మహా పోరాటం జరిపి ఆ యువకులు ప్రవాహాన్ని అదుపులోకి తెచ్చేరు ఈ పోరాటంలో కామ్సోమాల్ సంస్థకు చెందిన కొత్తతరం యువకులు ముందుండి పనిచేసేరు ఆ వీరులలో తన మిత్రుడు ఇగ్నాత్ ప్రాంకాటోవ్ పేరు గూడా వినపడ్డప్పుడు పావెల్ ఉత్సాహానికి మేరలేకపోయింది

# ప్రకరణం 9

పావెల్ కోర్చాగిన్ మాస్కోకు వచ్చి అప్పుడే ఏణ్ణర్థమయింది ఈ పద్దెనిమిది మాసాలు అతడు అంతులేని బాధపడ్డాడు

కంటి డాక్టర్ ప్రొఫెసర్ అవెర్బాచ్ నిజపరిస్థితిని పావెల్‌కు స్పష్టంగా చెప్పేసేడు చూపు వస్తుందనే ఆశలేమీ లేవన్నాడు భవిష్యత్తులో వాపుతీస్తే కనుగుడ్లు ఆపరేట్ చేయవచ్చును ఈ లోపున వాపు వ్యాపించకుండా చూడడానికి ఒక ఆపరేషన్ జరగాలి అన్నాడు

ఆపరేషన్ పావెల్ అంగీకారం కోరేరు, అవసరమనుకుంటే ఏం చేసినా సరేనని అతడన్నాడు

థైరాయిడ్ తిత్తిని ఆపరేట్ చేయడానికి అతనిని బల్ల ఎక్కించేర్లు గంటల తరబడి ఆపరేషన్ సాగింది ఈ లోపున మూడుమార్లు మృత్యుచ్ఛాయలు అలుముకొన్నాయి కాని, పావెల్‌ది గట్టిప్రాణం ఏమవుతుందో ఎలావున్నాడోనని ప్రాణం కొట్టుకుపోతూ, తాయా వచ్చింది ఎదురుగా పావెల్ ప్రశాంతంగా, చిరునవ్వుతో కనిపించేడు. అతను పడిన బాధ ముఖంలో కనిపిస్తున్న వెల్లబాటునుబట్టి అర్థం చేసుకోవలసిందే.

అమెను చూడగనే అతడు ధైర్యం చెప్పేడు

"ఏం ఫర్వాలేదమ్మా! నన్ను చంపడం అంతతేలికేం కాదులే ఈ ధన్వంతరుల మాటలు బోలు అయ్యేటట్లు చేయడానికేనా నేను బ్రతికివుంటాను నా రోగం, ఆరోగ్యం గురించి వాళ్ళు చెపుతున్నవన్నీ నిజమే, కాని, ఏపనీ చేయలేనంటున్నారే అదిమాత్రం పొరపాటు చూస్తూ వుండు"

నూతన జీవితాన్ని నిర్మించుతున్న పార్టీ సభ్యులతో పాటుగా పనిచెయ్యాలని అతని దృఢ సంకల్పం తాను చెయ్యవలసిందేమిటో అతడు నిర్ధారణ చేసుకున్నాడు

* * *

శీతాకాలం వెళ్ళిపోయింది వసంతరుతువు వచ్చింది అప్పుడే పావెల్‌కు మరో ఆపరేషన్ జరిగింది మనిషి బహు నీరసంగా వున్నాడు ఆపరేషన్లు ఇంక వద్దనుకొన్నాడు

రోగం బాధకన్న రోగుల మూలుగులు, ఏడ్పులు వినడం చాలా కష్టంగా వుంది హాస్పిటలులో ఇంక వుండరాదనుకొన్నాడు

డాక్టర్లు మరో ఆపరేషన్ చేస్తామన్నారు కాని పావెల్ నిరాకరించేడు

"వద్దు ఇంక చాలునులేండి వైద్య విజ్ఞానం కోసం నా రక్తం ధారపోసింది చాలు మిగిలింది నాకుండనివ్వండి దానిపని వుంది "

ఆ రోజుననే అతడు పార్టీ కేంద్రకమిటీకి జాబు వ్రాసేడు వైద్యం కోసం తిరగడంలో ప్రయోజనం ఏమీలేదనీ, తన భార్య ఇక్కడే పనిచేస్తోంది కనక తాను కూడా మాస్కోలోనే వుండిపోతాననీ వ్రాసేడు పార్టీని సహాయం కోరడం ఇదే ప్రథమం పార్టీ అతని కోరికను అంగీకరించింది మాస్కో సోవియట్ ఆయనకు యిల్లు చూపించింది ఇంకెప్పుడూ అడుగు పెట్టకూడదనుకొంటూ పావెల్ హాస్పిటలు నుంచి లేచివచ్చేడు

క్రోపాట్కిన్‌స్కాయాలోని ఒక పక్క వీధిలో పావెల్ బస ఆ వీధి ప్రశాంతంగా వుంటుంది ఇల్లు కూడా నిరాడంబరంగా వుంది ఆ చిన్నయిల్లే అతనికి భవ్య ప్రాసాదంలా అనిపించింది మధ్యలో అర్ధరాత్రి తెలివివచ్చినప్పుడు పావెల్ ఎంతో ఆశ్చర్యపడుతుంటాడు హాస్పిటలుకు పోవలసిన అవసరం వుండదని నమ్మకం కష్టంగా వుంది అతనికి

తాయా ఇప్పుడు పార్టీ సభ్యురాలయింది మంచి పనిమంతురాలు ఆమె జీవితం అంత సంతోషకరంగా లేకపోయినా ఆమె ఫ్యాక్టరీలో పేరుమోసిన పనివాళ్ళల్లో ఒకర్తెగా లెక్క పెద్ద వేషభాషలు ఎరగని ఆ పడుచుమీద తోటి పనివారికెంతో ప్రేమా, అభిమానమూను వారామెను ఫ్యాక్టరీలోని ట్రేడ్ యూనియన్ కమిటీకి ఎన్నుకున్నారు మంచి బోల్షివిక్‌గా పరిణతిపొందుతున్న భార్యను చూచుకొన్న సంతోషంలో పావెల్ తన కష్టాలను మరిచిపోతున్నాడు

* * *

ఒకనాడు బాజనోవా ఏదో పనిమీద మాస్కోవచ్చి కోర్చాగిన్‌ను చూడడానికి వచ్చింది ఇద్దరూ చాలాసేపు మాట్లాడుకొన్నారు త్వరలోనే పార్టీ సభ్యుల మధ్య పనిచేయడానికి వస్తున్నానంటూ అతడెంతో ఉత్సాహపడ్డాడు

పావెల్ తలలో నెరసిన వెంట్రుకలు బాజనోవా కంటబడ్డాయి

"నువ్వు చాలా బాధపడ్డావు తెలుస్తూనేవుంది కాని, నీ వుత్సాహం ఏ మాత్రం తగ్గలేదు అంతకన్న కావలసింది ఏముంది ? గడచిన అయిదేళ్ళూ నువ్వొక లక్ష్యంతో సాధించేసేవు ఆ సాధన గమ్యాన్ని చేరుకొనడానికై వుత్సాహపడుతున్నావు బాగుంది ఏమిటి నీ పథకం?"

పావెల్ చిరునవ్వు నవ్వేడు

"రేపు నా మిత్రులు ఒక స్టెన్సిల్, అట్ట తీసుకొస్తున్నాడు దాని సహాయంతో పంక్తిమీద పంక్తి పడకుండా వ్రాయొచ్చు అటువంటి సాధనం ఒకటిలేకపోతే నేను వ్రాయలేను ఎంతో ఆలోచించగా, ఆలోచించగా ఆ వుపాయం తట్టింది అట్ట చివరిభాగం గట్టిగా వుంటుంది కనుక నా చేతిలోని స్టెన్సిలు తిన్నగా నడిచిపోతుంది గాని, దారితప్పడం జరగదు ఏం వ్రాస్తున్నదీ చూడకుండా వ్రాయడం చాలా కష్టమే కాని, అసంభవం మాత్రం కాదు ఒకమారు ప్రయత్నించి చూసేను నాకు తెలుసు దానికి అలవాటు పడాలంటే కొంతకాలం పడుతుంది కాని నెమ్మదిగా వ్రాయడానికి అలవాటుపడ్డాను. ప్రతి అక్షరం ఎంతో ఆలోచించి వ్రాయాలి వ్రాసేను ఆ కష్టఫలితం సంతృప్తికరంగానే కనిపించింది "

పావెల్ వ్రాత ప్రారంభించేడు

కోట్‌వ్స్కీ డివిజన్ వీరకృత్యాలను గురించి నవల వ్రాయాలని సంకల్పించేడు ముందే దానికి పెట్టేపేరు మనస్సులో మెదిలింది యోధసంతానం

అతడు తన కాలాన్నంతనీ ఆ పుస్తకం వ్రాతకే వినియోగిస్తున్నాడు నెమ్మదిగా ఒక్కొక్క పంక్తిచొప్పున పుటలు బయటపడ్డాయి చుట్టూ ఏం జరుగుతున్నా గమనించని నిష్ఠలో అతడు దానిని వ్రాస్తున్నాడు కల్పిత పాత్రలలో లీనమయిపోయి, వారి కష్టసుఖాలను పంచుకుంటూ అతడు వ్రాసుకుపోతున్నాడు ఒక కళాఖండాన్ని సృష్టించేటందుకు రచయితలు పొందేబాధ, చికాకు అతడి కనుభవమయ్యేయి తాను ఎంతో రసాత్మకంగా వున్నాయనీ, మరచిపోలేమనీ అనుకున్న ఘట్టాలు కాగితం మీదికి ఎక్కేసరికి పేలవంగా కనిపించేయి

తాను వ్రాసిన ప్రతిమాటా అతడు గుర్తుపెట్టుకోవాలి చిన్నచప్పుడైతే అతని ఆలోచనాసూత్రం చటుక్కున తెగిపోతుంది పని నిలిచిపోతుంది కొడుకు తపన చూసేసరికి తల్లికి ఎంతోభయం, ఆందోళనా కలుగుతున్నాయి

ఒక్కొక్కప్పుడు పేజీలకు పేజీలు, ప్రకరణాలకు ప్రకరణాలు గట్టిగా వప్పచెప్పుతున్నట్లు చదివేవాడు అటువంటి సమయంలో కొడుక్కు మతిపోవడం లేదుగదాయని తల్లి ఎంతో ఆందోళనపడేది అతడు పనిచేసుకొంటున్నప్పుడు ఏమీ అనేదికాదు కాని పనిపూర్తి చేసేక క్రిందపడివున్న కాగితాలను ఏరిబొత్తుపెట్టేటప్పుడు చిన్నగా అనేది

"మరోపని చేయకూడదట్రా పావ్లూషా ! ఇల్లా రోజంతా వ్రాస్తూ కూర్చుంటే "

ఆమె భయాలు చూసి అతడు పకాలున నవ్వేడు తనకు మతిపోలేదనీ భయపడవద్దనీ అనేవాడు

* * *

పుస్తకంలో మూడు ప్రకరణాలు పూర్తిచేసేడు వాటిని ఒడెస్సాలో వున్న తన సహయోధులకి పంపించి, వారి అభిప్రాయం తెలుపమన్నాడు కొద్ది రోజులకే వారు అతని పనిని మెచ్చుకుంటూ జాబు వ్రాసేరు మెచ్చుకోలు వచ్చింది కాని వ్రాతప్రతి రాలేదు అది పోస్టులో ఎక్కడో గల్లంతు అయింది ఆరునెలల కష్టపడి చేసిన పని కొరగాకుండా పోయింది అది ఎంతబాధ? తన దగ్గర వున్న ఒక్క ప్రతీ ఎందుకు పంపేనా అని తర్వాత అతడెంతో విచారపడ్డాడు ఆ వార్త విన్నప్పుడు లెదెనేవ్ అతనిని కోప్పడ్డాడు

"అంత అజాగ్రత్తగా ఎందుకున్నావంట సరేలే ఏదో జరిగిపోయింది అయిపోయిన దానికి అనుకుని లాభం ఏమిటి? మళ్ళీ ప్రారంభించు "

"కాని, ఆరు నెలల కష్టం నష్టపోయేను రోజూ ఎనిమిదేసి గంటలు కొట్టుకున్నా అబ్బ "

మిత్రుణ్ణి సముదాయించడానికి లెదెనేవ్ ఎంతో కష్టపడ్డాడు

మళ్ళీ ప్రారభించడం తప్ప ఏం చేస్తాడు? లెదెనేవ్ అతనికి కాగితాలు తెచ్చియిచ్చేడు వ్రాతప్రతిని టైపు చేయించేటందుకు ఏర్పాట్లు చేసేడు ఆరు వారాలలో మొదటి ప్రకరణం పూర్తి అయింది

కోర్చాగిన్‌లువున్న యింట్లోనే మరోవాటాలో అలగ్జెయావ్‌ల కుటుంబం నివసిస్తుంది ఆ యింటివాళ్ళ పెద్దకొడుకు పేరు అలగ్జాండరు కామ్‌సోమాల్ జిల్లా కమిటీలలో ఒకదానికాతడు కార్యదర్శి అతనికో చెల్లెలుంది ఆమె పేరు గాల్యా బహుచురుకైనది పద్దెనిమిదేళ్ళ పడుచు ఫ్యాక్టరీ ట్రైనింగ్ స్కూలులో చదువుకుంది తనకు 'కార్యదర్శి' వ్రాతపని చూసిపెడుతుందేమో అడగమని పావెల్ తన తల్లిని గాల్యావద్దకు పంపేడు ఆమె ఒక రోజున వచ్చింది పావెల్ ఒక నవల వ్రాస్తున్నాడని విని చాలా ఆనందపడింది

"కామ్రేడ్ కోర్చాగిన్ ! నీకు సాయపడతా వాటా కొంపల్లో ఆరోగ్య విధులను అనుసరించాలంటూ నాన్నగారికోసం సర్క్యులర్లు తయారు చేయడం కన్న ఈ పని సరదాగా వుంటుంది "

ఆ రోజు నుంచి పావెల్ వ్రాత రెట్టింపు వేగంతో నడిచింది ఒకనెల పోయేక జరిగిన పని చూసుకుంటే అతనికే ఆశ్చర్యం వేసింది గాల్యా ఉత్సాహంతో పనిచెయ్యడమూ, ఆమెకు ఆ పనియెడల గల సానుభూతీ అతనికెంతో తోడ్పడ్డాయి ఆమె చేతిలో కలం కాగితం మీద గరగరలాడుతూ పరుగెత్తిపోతుంది వ్రాసిన భాగంలో ఏదన్నా నచ్చిన ఘట్టం వస్తే దానిని ఒకటికి పదిమాట్లు చదివేది ఎంతో ఆనందపడేది పావెల్‌ను అభినందించేది ఆ ఇంట్లో ఇతరులెవ్వరికీ అతనికృషి సఫలం అవుతుందనే ఆశలేదు అదో కాలక్షేపంగా మాత్రమే భావిస్తున్నారు అతని మీద విశ్వాసంగలది ఒక్క గాల్యా మాత్రమే

ఏదో పనిమీద పట్టణం విడిచి పోయిన లెదెనేవ్ కొన్నాళ్ళకు తిరిగి వచ్చేడు పావెల్ వ్రాసినంతవరకు చూసేడు

"పూర్తిచెయ్యి నీ కృషి గట్టెక్కుతుంది ఆనందపడగలుగుతావు పార్టీ సభ్యుల మధ్య నిలిచి పని చెయ్యాలని నువ్వు కన్న కలలు త్వరలోనే సఫలం అవుతాయి నిరాశపడక్కు—

పావెల్ ఉత్సాహం చూసి ముసలివాడు సంతృప్తితో వెళ్ళేడు.

గాల్యా ఒక్క రోజు కూడా మానకుండా వస్తుంది మరపురాని గత జీవితపు ఘట్టాలను పునరుస్మీలితం చేస్తూ ఆమె చేతికలం కాగితాల మీద పరుగులు తీస్తుంది ఏవేవో జ్ఞాపకాలతో ఉక్కిరిబిక్కిరయిపోతూ అతడు కూర్చుండి పోయినప్పుడు అతని కళ్ళకేసి చూస్తూ గాల్యా అతని మెదడులో పరుగెత్తుతున్న ఆలోచనలను పసిగట్టడానికి ప్రయత్నిస్తుంటుంది అంత నిర్మలంగా వున్న కనుగుడ్లు ఏమీ చూడలేకపోవడం ఏమిటో అనుకోనేది.

ప్రతి రోజూ పనంతా అయ్యేక ఆ రోజున వ్రాసిన దానిని ఆమె అతనికి చదివి వినిపించేది అతడెంతో శ్రద్ధగా విని కనుబొమ్మలు చిట్లించేవాడు

"ఏం కామ్రేడ్! బాగానేవుందే? బాగులేదా ?"

"లేదు గాల్యా! నచ్చలేదు "

తనకి నచ్చని భాగాలు మళ్ళీ తానే వ్రాసుకొనేవాడు ఒక్కొక్కప్పుడు విసుగు పుట్టేది స్టెన్సిలు పారేసేవాడు జీవితం మీద విసుగుపుట్టి కలం విరిచేసి గిరాటు పెట్టేవాడు

పుస్తకం ముగియవస్తున్న కొద్దీ, ఏవేవో ఉద్రేకాలు ఉవ్వెత్తున తోసుకువచ్చేవి ఎంతో విచారం కలిగేది ప్రపంచంలో ఆనందం, ఆత్మీయత అనుభవించే అవకాశం తనకెందుకు లేకపోవాలని బాధకలిగేది కాని, ఆ ఆవేశాలకు లోనయితే ఫలితాలు మరీ పాడుగా వుంటాయి

ఫ్యాక్టరీ నుంచి తాయా ఇంటికి వచ్చేసరికి చాలా పొద్దుపోతుంది. అప్పటికి అతడింకా పనిచేస్తూనే వుంటాడు వచ్చి అత్తగారితో నాలుగు మాటలాడుతుంది తమ సంభాషణ కొనసాగితే పావెల్ పని చెడుతుందని ఆమె భయం. అందుచేత నెమ్మదిగా పోయి పడుకుంటుంది

* * *

ఎట్టకేలకు ఆఖరు ప్రకరణం వ్రాసేడు కొన్ని రోజులు వరసగా వ్రాసిందంతా గాల్యా చదివి వినిపించింది

రేపు వ్రాతప్రతిని లెనిన్ గ్రాడ్ ప్రాంతీయ పార్టీ కమిటీ సాంస్కృతిక శాఖకు పంపుతాడు వాళ్ళకి నచ్చితే ప్రచురణకర్తలకిస్తారు అప్పుడు

ఆ ఆలోచనకే అతని హృదయం ఉద్విగ్నం అయింది. అదే సక్రమంగా వుంటే మళ్ళీ కొత్త జీవితం ప్రారంభిస్తాడు కొన్ని ఏళ్ళపాటు అవిశ్రాంతంగా కృషి చేసి సాధించిన జీవితం అది

పుస్తకం భవిష్యత్తుతో పావెల్ భవిష్యత్తూ తేలిపోతుంది వ్రాతప్రతిని వాళ్ళు తిరగ్గొట్టేస్తే దానితో అతని పని ఆఖరు కొన్ని భాగాలు బాగులేవంటే వాటిని మళ్ళీ తిరగ వ్రాయొచ్చు

అతని తల్లి వ్రాతప్రతిని పార్శిలుగా కట్టి పోస్టు ఆఫీసుకు పట్టుకెళ్ళింది ఆనాటి నుంచీ ఎంతో ఆతురతగా ఎదురుచూడడం ప్రారంభమయింది పావెల్ తన జీవితంలో ఎన్నడూ, ఏ వుత్తరం కోసమూ ఇంత ఆతురత చూసి వుండలేదు ప్రొద్దుటి టపా, సాయం కాలం టపా, మళ్ళా ప్రొద్దుటి టపా, కాని లెనిన్ గ్రాడ్ నుంచి సమాధానం రాలేదు

ప్రచురణకర్తలు మూకీభావం వహించడంతో ఇంక లాభంలేదనే అనిపిస్తుంది రోజు రోజుకీ నిరాశ హెచ్చుతుంది పుస్తకం ఎందుకూ పనికిరాదనంటే తన బ్రతుకు వ్యర్థమేనని పావెల్‌కు కూడా అనిపించింది ఆ ఆశాభంగాన్ని అతడు భరించలేడు అంతపని వ్యర్థమైతే బ్రతికి లాభం ఏమిటి ?

అటువంటి సమయాలలో పార్కులో మిట్టగుర్తు వచ్చేది అతని ఆయుస్సులో ఒకే ఒక ప్రశ్న మెదులుతుంది

ఈ ఉక్కుబోనును విరగకొట్టి పార్టీ సభ్యుల మధ్య నిలబడగలిగేటందుకై నా యావచ్ఛక్తి వినియోగించేనా?"

"చేసేను చేగలదంతా చేసేను " అనుకొనేవాడు

ఆ అనిశ్చిత స్థితి దుర్భరమైపోయింది మేరియా కొడుకుకంటే ఎక్కువగా లెనిన్‌గ్రాడ్ వుత్తరం కోసం ఎదురుచూస్తుంది ఆమె ఒక రోజున పరుగెత్తుకువచ్చి శుభవార్త వినిపించింది

"లెనిన్ గ్రాడ్ నుంచి టెలిగ్రామ్ "

అది ప్రాంతీయ కమిటీ పంపిన టెలిగ్రాం

"నవల చాలా బాగుంది ప్రచురణకిచ్చేం అభినందనలు "

అతని హృదయం ఎగిరి గంతేసింది అతని కోరిక సఫలమయింది ఉక్కు బోనును విరిచేసేడు నూతనాయుధం చేత బట్టి పార్టీ సభ్యుల మధ్యకు వచ్చి నిలిచేడు

# ఇందులోని కొన్ని మాటల అర్థాలు

**అకార్డియన్·**

హార్మోనియం వంటి ఒక సంగీత సాధనం

**అటామన్లు·**

'పెద్ద' అని అర్థం హెట్మన్, అని జర్మన్ ప్రాంతాల్లో పిలుస్తారు కుల పెద్దలు, జాతిపెద్దలు ఆటామన్లుగా పిలువబడతారు తర్వాత రాష్ట్రాధికారులు కూడా ఈ పేరు ఉపయోగించారు

**పెట్లూరా ·**

సోవియట్ విప్లవదినాల్లో యూక్రైన్ రాష్ట్రంలో చీఫ్ అటామన్‌గా తన్నుతాను ప్రకటించుకొన్న బూర్జువా జాతీయవాది

**రెడ్‌గార్డ్ :**

రష్యాలో బోల్షివిక్ విప్లవం వచ్చిన మొట్టమొదటి రోజుల్లో ఫ్యాక్టరీలలోనూ, గ్రామాలలోనూ, పేటలలోనూ, ఆత్మరక్షణ దళాలు ఏర్పరచబడ్డాయి ఈ దళాలను 'రెడ్‌గార్డ్ దళాలు' అనేవారు బోల్షివిక్‌లు ఏర్పరచిన యీ రెడ్‌గార్డ్ దళాలకు పోటీగా స్వార్థప్రయోజనపరుల వర్గాలు కొన్ని దళాలను ఏర్పాటు చేసేరు వారిని వైట్‌గార్డ్ దళాలు అంటారు రెడ్‌గార్డ్ దళాలే క్రమంగా ఎర్రసైన్యంగా మారాయి

**వెర్‌స్టు :**

రష్యన్ దీర్ఘమానం 3500 అడుగల పొడుగు,లేక ఇంగ్లీషు మైలులో రమారమి 2వంతులు

**వైట్‌గార్డ్ :**

రెడ్‌గార్డ్ చూడు

**సామోగా :**

వంటసారా

**సామోవర్ :**

మన ఇళ్ళలో నీళ్ళు కాచుకునేటందుకై ఉపయోగించే బాయిలర్ మాదిరిగా ఉంటుంది దీనిని రష్యనులు టీ కాచుకొనేటందుకుపయోగిస్తారు

**సెర్యోజికా :**

"క" అనే అక్షరంతో చేర్చి సెర్యోజికా, మిష్కా, పాష్కా, అని ముద్దుగా పిలవడంలో ఉపయోగిస్తారు

**సోషలిస్ట్ రివల్యూషనరీ :**

ఇదొక బూర్జువా జాతీయవాద పార్టీ హెచ్చుగా యూక్రైన్‌కు పరిమితం స్వతంత్ర కోసక్ రాష్ట్రం అనే నినాదం యిచ్చి వీరు బోల్షివిక్ విప్లవాన్ని ప్రతిఘటించారు

92694
500 044

KAKALU TEERINA YODHUDU

సోవియట్ సాహిత్యంలో నికొలాయ్ ఒస్త్రోవ్‌స్కీ నవల 'కాకలు తీరిన యోధుడు'కు ప్రత్యేక స్థానం వుంది. ఈ పుస్తకం రాయడం ఒక్కటే కాదు. అసలు ఆయన రచన వ్యాసంగమే ఒక వీరకృత్యం. ప్రజా విముక్తి కోరే చైతన్యవంతులైన వారందరికీ నిరంతర ఉత్తేజం కాకలు తీరిన యోధుడు. నికొలాయ్ ఒస్త్రోవ్‌స్కీ సాహసిక జీవితపు కథా రూపమైన ఈ నవలను ప్రసిద్ధ తెలుగు రచయిత మహీధర రామమోహనరావు అనువదించారు.

ప్రజాశక్తి బుక్‌హౌస్